2-1

శ్రీకలాభిలాషక కావ్యమాలిక. ౧౪

సంపాదకుఁడు, మారేపల్లి రామచంద్రశాస్త్రి.

శ్రీ హయగ్రీవాయనమః.

శ్రీ వేమన గ్రంథాలయము,
తెలప్రోలు.

మధురామాయణము.

దిఇ

కుమారవిజయ గంగాపరిణయ మైరావణచరిత్రాది

ప్రబంధకర్తయు

[illegible] యమ్. హైస్కూలునం దాంధ్రపండితుఁడును నగు

[illegible]శా లక్ష్మీనరసయ్యశర్మచే

విరచితము.

విజయరామచంద్ర ముద్రాక్షరశాలయందు

తద్గ్రంథకర్త మిత్రులతోడ్పాటున

ముద్రితము.

1914.

శ్రీ

కలాభిలాషక కావ్యమాలిక.

నిత్యపోషకులు.

కీర్తిశేషులైన విన్నకోట అప్పలనరసింహులు సెట్టిగారు,
విశాఖపట్టణము.

మ. రా. రా. బొడ్డు రామయ్య సెట్టిగారు,
విశాఖపట్టణము.

" ఆరుట్ల రామదాసునాయుఁడుగారు,
విశాఖపట్టణము.

" శ్రీధరాల వేంకటరమణయ్య సెట్టిగారు,
విశాఖపట్టణము.

" బూరి జగన్నాయకులునాయుఁడుగారు,
హర్షబాదు, గంజాముజిల్లా.

నిత్యసహాయకులు.

మ. రా. రా. వరిగొండ వేంకటనరసింహముపంతులుగారు,
ములగపాక.

" త్రిపురాన శ్రీనివాసరావునాయుఁడుగారు,
విశాఖపట్టణము.

" తోట రాజయ్య సెట్టిగారు,
సిరువంచ.

" రావుబహద్దరు కేసానపల్లి నరసింహారావుపంతులుగారు,
విశాఖపట్టణము.

సంపాదకీయ పీఠిక.

శ్రీ

మధురరామాయణము శ్రీకళాభిలాషక కావ్యమాలికలో ౧౦, ౧౨, ౧౪ పుష్పములుగా వెలువడినది. ఇది ౧౯౧౦-౧౯౧౪ సంవత్సరములలోపల రచింపఁబడినది. దీని శైలి సులభము; స్త్రీబాలురకుకూడ పనికివచ్చును.

గ్రంథకర్తగారు నాకుహితులు. వారు తమగ్రంథ భాగములను మాకావ్యమాలికలో చేర్చుకొనఁగోరఁగా కథాగౌరవమునుబట్టియు, సులభశైలినిబట్టియు అనేకులకు పనికివచ్చునని సంతోషపూర్వకముగా అందులకంగీకరించితిని. భాగములన్నియు కలసి ఉండినయెడల చదువరులకు సులువుగా ఉండునని ఇప్పుడు గ్రంథమంతయు ఒక్కసంపుటముగా తయారు చేయింపనయినది.

గ్రంథకర్తగారు తమగ్రంథస్వాతంత్ర్యము నాకిచ్చివేసినందులకు ఆయన నెంతయు నభినందించెద.

ది॥ 3-12-14,
విశాఖపట్టణము.

మారేపల్లి రామచంద్రశాస్త్రి.

పీఠిక.

ఓ యార్యవర్యులారా!

చ. సురలకు భోజ్యవస్తువయి సూరిజనస్తవనీయమై దివిన్
బరగెడు చంద్రబింబమును స్వైరిణులారసి రోసగింపరే
నిరుపమమైన యీకృతి గణింపని యిప్పటిలోకులెవ్వరున్
నిరసనభావమున్ గొలుప నీరసమే యమృతోపలబ్ధికిన్.

చ. వసనమునన్ మరుంగిడిన బల్వడి వెల్వడి యస్మరుంగునల్
దెసలసువాసనల్ గొలుపు తీవియలంగల పూలె పూలు నా
నసహనునజ్ఞతాచ్ఛదన మవ్వలిక్రిం దొలగించి కర్తల
భ్యసరళ మోక్షరాజ్యసుల భప్రదమౌ కథ యీకృతే మహిన్.

వ. అనితలంచి శ్రీమద్రామాయణాది రామాయణములు పండితులకు గాక యితరుల కర్థంబగుటయే కష్టంబని యిమ్మహాకావ్యంబు స్త్రీ బాలురకైనను సులభముగా దెలియునటుల చిన్నపదములతో నాలుకాండంబులు పద్య గద్యములుగా వ్రాసిముగించితిని. కొన్నాళ్లుండ భగవదనుగ్రహంబున నీయదుగున వ్రాయుకొందఱి మహాదాతలయొక్కయు మఱికొందఱి స్నేహితుల యొక్కయు తోడ్పాటున యావద్గ్రంథము ప్రచురమునకు వచ్చెను. అందు సుందరకాండము పారాయణగ్రంథముగా మొదట వెలువడెను. తదుపరి బాలకాండము మొదలు కిష్కింధకాండమువఱకు ముద్రించబడుచుండగా శేషించిన యుద్ధకాండమును నావిన్నపము మన్నించి మ. రా. రా. వరదా కామేశ్వరరావు నాయుడుగారు. ఇంకొకరిజోక్యములేకుండ వ్యయమెల్లభరించి తాము ముద్రింపించిరి, అందుమొదటఫుటలలో వారివంశానుక్రమణిక పద్యరూపమున నుదహరించితిని. కొన్నిప్రతులు షట్కాండములతో పూర్తిగానున్నవి. కొన్ని ప్రతులు సుందరకాండముతక్క మొదటి నాల్గుకాండ ములొకపొత్తముగను, యుద్ధకాండమొకపొత్తముగను, ప్రచురింపబడెను.

వెండియు పరోపకారమందె బుద్ధినిలిపి ప్రవర్తించు శ్రీకళాభిలాషక సమాజాధిపతిగారగు బ్రహ్మశ్రీ మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు గ్రంథముప్రచురింప నపేక్షించు నావిన్నపమును మన్నించి తమ కావ్యమాలికలో గ్రంథము చేర్చికొను నందులకు సదా వందనము లర్పించుచుండెద.

ఇందు ముఖ్యసహాయకులు.

మ. రా. రా. విన్నకోట దుర్గారావు సెట్టిగారు.

మ. రా. రా. విన్నకోట జగన్నాథరావు సెట్టిగారు.

కీర్తిశేషులును సబ్ రిజిస్ట్రారుగారు నగు విన్నకోట రామమూర్తిసెట్టిగారి కుమారులు ప్రెస్‌ప్రొప్రైటర్లు, ధర్మప్రచారులు, సజ్జనకీర్తనీయులు; వీరు నన్నేవిధంబుననైన నొప్పింపక నా గ్రంథమునకు మిక్కిలిసహాయకులై యీ గ్రంథము నంతయు తమపనిగా ముద్రింపించి ప్రచురింపించిరి.

మ. రా. రా. వాకాడ రామస్వామినాయుడుగారు.

పారల్ కంట్రీ యెమిగ్రేషన్ సబ్ యేజంటుగారు. ధర్మశీలురు సత్కార్యనిర్వాహ్యులు. గజపతినగరం తా॥ గిటిపల్లిగ్రామములో శ్రీరామస్వామివారి యాలయోద్ధారకులు, హరికథోపన్యాసులగు శ్రీకుమ్మపాల నారాయణదాసుగారి యుద్యమంబున వీరే మొట్టమొదట సుందరకాండము ముద్రించు సహాయకులలో మొదటివారు.

బ్రహ్మశ్రీ అయ్యంకి సుబ్రహ్మణ్యయ్యగారు.

కీర్తిశేషులయిన అయ్యంకి సంజీవయ్యగారి పుత్రులు, యం. యస్. రయిల్వే రనింగ్ షెడ్ హెడ్‌క్లార్కుగారు. భగవచ్చింతనాసక్తతత్పరులు ధర్మకార్యాసక్తులు వీరు ఇందు మొదటి నాలుగు కాండముల ముద్రణ సహాయకులలో మొదటివారు.

మ. రా. రా. బుద్ధవరపు జగన్నాథరావు పంతులుగారు.

శ్రీరాజా గజపతిరావుగారి యిలాకాయుద్యోగులు సత్యవాక్యులు.

మ. రా. రా. పద్మనాభం నరహరులుశెట్టిగారు.

వీరు ధన్వంతరులు వైశ్యులు సిద్ధులనుబడు దయాళురు వైద్యంబున మిగుల ప్రతిష్ఠవహించినవారు బుచ్చన్నశెట్టిగారి కుమారులు, దొండపర్తి.

మ. రా. రా. గరుడా లక్ష్మీనరసయ్యశెట్టిగారు.

యోగ్యులు దైవకార్యతత్పరులు దానగుణప్రవర్తకులు. అయోధ్యరామయ్యగారి కుమారులు.

సహాయకులు.

మ. రా. రా. లాభి హనుమంతునాయుడుగారు.

డి. డి. ఆర్. పరీక్ష

రిక్రూట్టుమెంటు ఆఫీసరుగారు ఉద్యోగమునందు గవర్నమెంటున మి క్కిలి మెప్పనపొందినవారు త్యాగభోగసంశీలురు ధర్మకార్యబుద్ధిప్రాచర్యులు.

మ. రా. రా. లింగం కృష్ణభూపతిదేవుపంతులుగారు.

కీర్తిశేషులయిన లక్ష్మాజీపంతులుగారి కుమారులు పితృఖ్యాతి ప్రతిష్టనిలుపు ధైర్య స్థైర్యములు శాంతగుణములు దాతలు.

మ. రా. రా. కలగర్ల వెంకటరామయ్యశెట్టిగారు.

వీరు పాండిత్యములయందును జ్యోతిశ్శాస్త్రమునందును బుద్ధిప్రచరణగలవారు. ప్రతిష్టగల వంశస్థులు సత్యదానభోగసమానులు

చ. సకల జయాశయమ్ము లరసిమ్ము గ్రహించి ఘనుండిలామత
ల్లికిని మజీవనంబన ఫలించినమీదన మేనుమీకుఁ ద
ప్పక యిటు ... రుచి భావన నైజగతి న్వెలుంగు నం
టకుఁ ... యిక ... ద్యము హృద్యమభేద్యమందుఁడీ.

ఇమ్మహాకావ్యంబునందెక్కడేని తప్పులున్న నొప్పులుగనె గణించి నన్ను మన్నించగలందులకుఁ బండితజనాళికి సవిధేయుఁడనై పెక్కులు వందనంబు లొనరింపుచున్నాఁడ.

ఇట్లు

విధేయుఁడు,

బెహరా లక్ష్మీనరసయ్యశర్మ.

TPL 0824 B/62.

పండితాభిప్రాయములు.

ప్రసిడెన్సీ కాలేజి తెనుగుపండితులు ఆంధ్రవాల్మీకి రామాయణకర్తలు బ్రహ్మశ్రీ శ్రీ వేదమూర్తులయిన హావిలకొలను సుబ్బారావుపంతులుగారు దయచేయించియంపిన లేఖ నిందు బొందుపరచుచున్నాడ.

....

....

తమకు పంపిన పద్యములఁ జదివితిని మిక్కిలి చక్కఁగానున్నవి. అవి మీకద్భుత పాండిత్యము కలదనియుఁ జాటించుచున్నవి. కవిత్వము సరళముగను, మధురముగను, ధారాశుద్ధిగలవిగనున్నవి. ఇన్నిటికిని మెఱుఁగిచ్చునది రామకథ. దైవభక్తి చేతను, మాతృభాషారక్తి చేతను మిక్కిలి పరిశుద్ధమైన భాషయందు గ్రంథము వ్రాసినందునకై మీరునా..

ఇట్టులే లోకోపకారముగ నింకను కృతులురచియించి భాషావధూటి నలంకరింతురుగాక యని కోరెద.

ఇట్లువిన్నవించు భవద్విధేయుడు,
వా॥ సుబ్బారావు.

బ్రీ॥ కురుగంటి సూర్యనారాయణశాస్త్రిగారు,
కైకలూరు, కృష్ణజిల్లా.

ఉ. మధుమధురోక్తిగుంభనల మాధురిమాధురి మాధురీణమౌ
మధురఘురామసచ్చరిత మాధ్వనిసాధ్వనిగానెఱింగిమీ
రధరము నానకుండ కఁడిదంతయు ముక్తివధూటికేళిభా
మధురము లక్ష్మీనర్సకవి మార్గమనర్గళమిందుఁ బొందుఁడీ.

మ. మధురామాయణమన్న పేరఁగృతినిమ్మైజేసెమృద్వీకసం
శిధిలంబయ్యెడు లాగునన్ బెహార లక్ష్మీనర్సయాఖ్యుండు త
త్కథసంక్షేపమయైన రుచ్యము వివిక్తంబర్థనీయంబు మీ
రధికాసక్తులరౌచు నోసుజనులారా చూడుఁడీ కబ్బముల్.

కురుగంటి సూర్యనారాయణశాస్త్రి,
గౌర్నమెంటు గర్ల్సుహైస్కూల్ సంస్కృతాంధ్రపండితులు,
విశాఖపట్టణము.

శ్రీ వేమన గ్రంథాలయము,
తేలప్రోలు.

బ్ర॥ భాగవతుల రామమూర్తిశాస్త్రిగారు,
విజయనగరము.

మ. బెహరాలక్ష్మినృసింహసత్కవికృతిన్ శ్లోకోక్తి సందర్భముల్
బహుళాంధ్రామర వాగ్విశేషరచనా ప్రాగల్భ్యముల్ సద్రసా
వహగంభీరకథా సుధోజ్జ్వలతయున్ వాక్యానుసంధానమున్
ముహురాస్వాదనసేయఁజేయ మధుపుష్పాంగుల్ గవీంద్రాళికిన్.

భాగవతుల రామమూర్తిశాస్త్రి,
గొర్నమెంటు గర్ల్స్ హైస్కూల్ సంస్కృతాంధ్రపండితులు,
విశాఖపట్టణము.

బ్ర॥ డి॥ తమ్మయ్యసిద్ధాంతిగారు,
పర్లాకిమిడి.

ఆ.వె. వామలూరు కాని రామాభిషిక్తుండు। తరుచరుండు కాని తత్త్వవేద్యు
డరయ బెహర లక్ష్మినరసయ్య యోగాఢ్య। ముకురదృశ్యశైలముగ నొనర్చె.

డి॥ తమ్మయ్యసిద్ధాంతి,
పర్లాకిమిడి శ్రీరాజాస్థానపండితులు.

మ॥ మగటపల్లి బుచ్చికామకవిగారు,
విశాఖపట్టణము.

సీ. శ్రీబెహరాన్వయ క్షీరపాథోరాశి సంజాతపూర్ణిమా శశధరుండు
సతతనారాయణ చరణాబ్జయుగళ సంస్మరణ సమున్నత మానసుండు
సకలసత్కవిజన స్తవనీయ మహనీయ కవితాప్రభావసంకలితయశుఁడు
వినయవివేకాది వినుతసుగుణౌఘసహిత లక్ష్మీనరసయ్యవిబుధుఁ
డాంధ్రమున మధురామాయణాఖ్యవలరు। గ్రంథమువిరచించె నారవిసుధాక
రార్ణవమహీధరితారకంబై వెలుంగ। పరమవైకుంఠసాయుజ్య పదవిఁగోరి.

క. కనుగొని మధురామాయణ। మును బుధపుంగవులు గవులు బొందిరి మోదం
బును మృదుపదవిలసితప। ద్యనికర నిర్మాణశక్తి కరుదందిమదిన్.

క. రామబ్రహ్మము నెదలో। వేమరు ధ్యానించుకతన విరచించెను శ్రీ
రామాఖ్యను బరగెడు మధు। రామాయణమను ప్రబంధరాజం బెలమిన్.

తెనుగుపండితులు, మగటపల్లి బుచ్చికామకవి.



ధ్యానశ్లోకములు,

వైదేహీసహితం సురద్రుమతలే హైమే మహామంటపే। మధ్యేపుష్పకమాసనే మణిమయే వీరాసనేసుస్థితం। అగ్రేవాచయతిప్రభంజన సుతే తత్త్వంమునిభ్యఃపరం। వ్యాఖ్యాంతం భరతాదిభిః పరివృతం రామంభజే శ్యామలం॥ వామేభూమిసుతా పురశ్చహనుమాన్ పశ్చాత్సుమిత్రాసుతః। శత్రుఘ్నో భరతశ్చ పార్శ్వదళయో ర్వాయ్వాది కోణేషుచ। సుగ్రీవశ్చ విభీషణశ్చ యువరాట్ తారాసుతో జాంబవాన్। మధ్యే నీలసరోజ కోమలరుచిం రామంభజే శ్యామలం॥ నమోస్తు రామాయ సలక్ష్మణాయ దేవ్యైచ తస్యై జనకాత్మజాయై। నమోస్తు రుద్రేంద్రయమానిలేభ్యో నమోస్తు చంద్రార్కమరుద్గణేభ్యః॥

శ్రీ హయగ్రీవాయ నమః.

మధురామాయణము

బాలకాండము.

శ్రీమద్బృందారక బృం
దామందార్చిత పదాంబుజామృతరస పా
నామోదార్థిమనోంత
ర్యామిన్మత్స్వామి ఘోటకాస్య భజింతున్. 1

సీ. శ్రీపతిఁగొల్చి గిరీశుని సేవించి భారతీరమణిని బ్రస్తుతించి
గణపతిఁగొల్చి లక్ష్మణ వేంకట నృసింహులను మద్గురుశ్రేష్ఠులను దలంచి
బాణబిల్హణముఖ్య పండితులన్మ్రొక్కి తిక్కనాదుల వినుతించి కుకవి
నిందనం బొనరించి నీకుఁ గృతిగ నిచ్చి చెప్పఁ బూనితిని సంక్షేపముగను
రామకథ పద్యకృతిగ ధరాస్థలంబు
నందు శ్రీమధురామాయణాఖ్యఁ దనర
గొనుమ యర్పించితిని దయం గనుమ తురగ
వదనశశిబింబ సదన రూపజితమదన. 2

వ. అని యిష్టదేవతాభివందనంబును గురుచరణ శరణంబును సుకవి జనాభినందనంబును కుకవి నిందనంబును నొనర్చి మదీయ వంశావతారం బభివర్ణించెద నెట్లనిన. 3

కృతికర్తృవంశానుక్రమణిక

మ. బలహస్తస్థహలాయనోత్థనితమై ప్రాచీదిశం బొల్పు లాం
గలిసంజ్ఞాపగతీరమందఖిల భాగ్యప్రోన్నతిం గాంచు బాం

ధాత్రీసురుల్ తాక్ష్యము
వ్యాప్త కరణా♦ ఖ్యుల్ సత్ప్రచారంబులన్. 4

భరద్వాజ గో♦త్రాబ్ధిచంద్రుఁ •
ఉదయమందె యజుర్వేది♦ యయురతరఘన
శాలి చంద్రశేఖర మహా♦ పాత్రుఁడవని
నామహాత్ముఁడస్మత్ప్రపి♦తా మహుండు. 5

క. కనఁదానిమ్మహి నిత్యుఁ దనయులఁ బైరాగి వేంకట♦ దాశరథుల స
జ్జనసంపూజ్యులహరిపఁ ద్వనజాతార్చనుల యోగ్య♦తామలగుణులన్. 6

మ. ప్రవరాఖ్యోపమ సచ్చరిత్రుఁడగు స♦ద్వైరాగికిన్బాహుజ
స్తవనీయామలకీర్తిశాలి బహుశా♦స్త్రజ్ఞాన సంపన్నుఁడుం
గవితామర్మవిశారదుండు నలరం♦ గ నారామకృష్ణాఖ్యస
త్కవిచూడామణిపుట్టె నంబుధి సుధా♦ ధాముండు నా నెప్పుగన్. 7

సీ. కాశీవరప్రాప్త♦ ఘటికైక ఘటికాశతగ్రంథ కల్పనో♦ దగ్రసాహ
సప్రజ్ఞుఁ డఖిల స♦జ్జనచయామోదితాలంకార రచనా వి♦లాసకల్పి
తైకైకవాసరై♦ కైకప్రబంధ సద్యశుఁడు లక్ష్మణవిజ♦యంబు మఱియు
నలచరిత్రయు జగ♦న్నాథవిలాసము ధర్మాంగదుని చరి♦త్రంబుఁ జేసి
వన్నెకెక్కెను సకల స♦భాంతరములఁ బండితజనప్రదాపితా♦ఖండసూప
హాగమండల మండితుఁ♦డై ధరిత్రి సద్గుణుండు నారామకృ♦ష్ణాహ్వయుండు. 8

క. ఆవేంకటదాశరథి మహావైభవశాలియు కుటీ♦లాత్ముండరి ల
క్ష్మీవంతుఁడు ధీమంతుం డేవంతనెఱుంగఁ డెపుడు♦ శ్రీశుని దయచేన్. 9

సీ. ఆతండు గనె సీత♦మాంబయం దేవురు పుత్రులలోక సం♦పూజ్యయశుల
బంధురశ్రద్ధాను♦ బంధ చమత్కార కవితారసాస్య వి♦జ్ఞానఘనుల
ననవద్యగణిత వి♦ద్యాప్రాజ్ఞతావగత జగత్ప్రమాణ స♦తత్కలనపరులఁ
గమనీయగుణుల గం♦గాధరాభిఖ్య రాధాకృష్ణలక్ష్మణ♦ దాసజగ్గ
యాఖ్యరామకృష్ణులనిల నతనిపుణ్య
వశము చేతఁ దత్తత్కుటుం♦బములు దినది
నక్రమముగఁ బ్రవర్ధమా♦నంబులగుచు
నలరుచుండెను హరికృప♦ ననుసయించి. 10

క. అంత హరిపాదపద్మ సేవానురక్తుఁ
డమిత గణిత విద్యాప్రజ్ఞుఁ డమలగుణుఁడు
జ్యోతిషగ్రంథ మర్మజ్ఞుఁడై తలిర్చె
మజ్జనకుఁడు రాధాకృష్ణ మాహ్వయుండు. 11

సీ. ఆతఁడు సకలగుణాక్రాంత శాంతమయుండు లక్ష్మీనృసింహాఖ్య రామ
చంద్రయాహ్వప్పల స్వామిలక్ష్మీనర్సయాహ్వాయ సూర్యనారాయణులను
పుత్రులనేవురఁ బుత్రిక నొక్కతె నమ్మనాంబనుగనె నక్కుమారి
యుద్యోగలాంఛన ద్యోతమానప్రచండతర సాహసగుణ ప్రతతిభాజుఁ
డైన కుప్పిలి శేషాచలాభిధానుఁ
జతుర ఘటితాఘటితకార్య సన్నిదానుఁ
బరిణయంబంది సకల సంపదలఁ జెంది
యిందిరేశుని కరుణఁ బ్రవృద్ధినొందె. 12

సీ. అక్కుమారులయందు నమరెద్వితీయుండు రామచంద్రయమహాప్రాజ్ఞుఁ డవని
గణితవిద్యాజ్ఞాన కౌశలుం డాంధ్రసంస్కృత పరిశ్రమనమావృతుఁడు పరమ
వైదికసిద్ధాంత బోధనానుష్ఠాన పరిపూర్ణవిజ్ఞాన బహుళయశుఁడు
జ్యోతిషగ్రంథచర్చాజ్ఞానపూర్ణుఁడై సిద్ధాంతియనుపేరఁ జెలఁగుచుండు
సోదరులను విద్యాబుద్ధు లాదరమునఁ
గలుగఁగాఁజేసి లోకవిఖ్యాతిఁ గాంచె
తద్యశశ్చంద్రికా సముదాయమఖిల
దిక్తటంబులఁబర్వ సంధిల్లుచుండ. 13

మ. వ్యవహారాదిక ధర్మశాస్త్రములలోఁ బ్రావీణ్యుఁ డార్యానుకూ
లవివేకాస్పదుఁ డాంధ్రకావ్యరచనోల్లాసుండు భూమీశకా
ర్యవిధిజ్ఞుండు తృతీయనందనుఁడు నా నయ్యప్పలస్వామి ప్రా
భవలీలన్విలసిల్లె నిర్ధరమహాత్వప్రిబల్యనాక్చాతురిన్. 14

మ. బహుళామ్నాయ విదున్మహాయశుని సంప్రాప్త ప్రవీణావితో
ద్వహనంసార వికాసునాయనుజు బోద్ధన్ సూర్యనారాయణు
న్విహితుం దెల్పెద నాంధ్ర సంస్కృతముల న్నేర్చెన్మఱింగ్లీషువి
ద్యహితం బొప్ప బియేబియెల్ చదివి తా నందెం బ్రకాశంబిలన్. 15

మ. తెనుఁగున్ సంస్కృతమించుకించుకయు జ్యో♦తిశ్శాస్త్రసారంబునే
ర్చున నోఢ్రంబు మఱింగిలీషాకలవం♦బుల్ స్వల్పమాత్రంబుల
క్షణముల్ వ్యాకరణంబు నేర్చితి హయా♦స్యానుగ్రహ స్ఫూర్తిచే
మిను ముంగంటిఁ జతుర్థనందనుఁడ ల♦క్ష్మీనృస్యాభిజ్ఞుఁడన్. 16

గీ. చేసితిఁ గుమారవిజయంబుఁ ♦ జెప్పినాఁడ
పదము వైరావణచరిత్ర ♦ పద్యకృతి సు
నచ్చినాఁడ గంగాపం♦ణయము నింక
గృతుల మఱికొన్ని వ్రాసితిఁ ♦ గీర్తివెలయ. 17

గీ. లండనుమిషన్ హయిస్కూలు♦ పండితుండ
నగుచు వైశాఖపట్టణ♦ మందుమనుచు
నుంటినింక నేకృతి ♦ వ్రాయుదునటంచు
నూహలోనుండగా నందు ♦ నొకరునాఁడు. 18

ఉ. నిద్దురనే మెలంగుతఱి♦ నీరజనాభుఁడు శంఖచక్రసం
పద్దళముద్దులొల్కెడను♦ వల్లిక బంగరువల్వచెల్వునన్
నిద్దఁపుసొద్దు సూపగ గు♦ళీకృతకంకణఝంక్వణప్రభా
న్విద్ధుఁడునై కనంబడి జ♦నించిన ప్రేమ వచించెనిట్టులన్. 19

శా. చింతం బొందకు మత్కథాసుధము ని♦క్షిప్తంబునాఁ గావ్యమ
త్యంతశ్రావ్యము గాఁగ చింపఁదగు సా♦హాయ్యానుకూలుండనై
నింతుం దత్పదపద్యగద్యముల వ♦న్నెల్ నిన్నుఁ బ్రఖ్యాతి గా
వింతుం దీరుతు నీదుకోర్కె వినుమా♦ వేనోళ్ల వాక్రుచ్చెదన్. 20

వ. అని మఱియు. 21

గీ. రామనామంబులో దశ♦రథుని గర్భ
మున జనించితి మధుమాస♦ మున మధుఋతు
వునను దాన నీవెనరింపఁ♦ బూనుమకృతి
నవని శ్రీమధురామాయ♦ ణాఖ్య నిడుమ. 22

వ. అని యదృశ్యుండైన నంత మేల్కొని సంతసించి తదనుజ్ఞ మచ్ఛిరంబున నిడి కొని యేనునకర్పంబూనిన యిమ్మధురామాయణమ్మను మహాకావ్యమ్మునకుం గథాక్రమం బెట్టిదనిన. 23

క. శ్రీరాముని జన్మము సీ। తారమణి వివాహమట వి♦తత వాసములం
దారాజధ్వంసమయో। ధ్యా రాజ్యాగమనముఁ గృతిఁ♦ దగ నొనరింతున్. 24

వ. ఎట్లంటేని. 25

—••◆అయోధ్యాపురవర్ణనము◆••—

సీ. సిరులకుఁ బ్రోవుగాఁ ♦ జెల్వారునల యయోధ్యాపురం బెన్నఁగా♦నజునివశమె
కవిబుధగురురాజ ♦ నివహంబుచేఁ ద్రిదివంబు నాగను గను♦బట్టుచుండు
నార్యానుకూల స♦మాయత్తమైయొప్పి కైలాసనగము నా♦ ఘనత కెక్కు
భోగినీభోగ సం♦భోగయుక్తంబునై భోగవతీపుర♦మ్మునఁ దలిర్చు
ననఁగ నేల స్వర్గముమీఁది♦ కరిగె నొండె
నిలువుపాటునఁ గైలాస♦మటుకుఁ జెంది
నిలిచిపోయె నధోలోక♦ మలవరించె
భోగవతి తత్పురశ్రీకిఁ♦ బొగిలి పొగిలి. 26

మ. తెలిముత్తెమ్ములఁ గూర్చు జాలరులఁ దే♦దీవ్యప్రభాకాంచనా
మలరౌప్యాంచిత పూర్ణకుంభముల స♦మ్యఙ్మ్నల వర్ణాంశుకో
జ్వలదుల్లాభవిలాససంపదల నా♦స్థానీయ ముఖ్యోపరి
స్థలమొప్పుంగదు దారకేశ శశి యు♦క్తాకాశ మేమోయనన్. 27

శా. ప్రాగీశాశనిఘట్టనమ్మునకు నో♦ర్వంజాల కచ్చోటికిం
డాగంబోయి సుమేరుభూధరము గూ♦ఢప్రక్రియం దివ్యసౌ
ధాగారాంగణ గోపురాకృతుల చే♦తన్ రమ్యమై నిల్చెనో
నాగం దత్పుర మొప్పెడిం గనక ర♦త్నాలోక సౌకర్యమై. 28

గీ. వేదమునఁ బ్రహ్మఁదలఁపరు♦ విప్రవరులు
శౌర్యమునఁ గుహుఁగొనరు రా♦జన్యకులులు
ధనదు మెచ్చరు వైశ్యులు♦ దానగరిమ
హలిని నిరసింపుదురు శూద్రు♦ లప్పురమున. 29

వ. అట్టి పట్టణమునందు. 30

చ. తరణికులీనుఁడౌ దశర♦థ క్షితిపాలుఁడు సత్యసంధుఁడు
ద్భరభుజ నిర్జితాహిత వి♦భాప్రభవుండు జగన్నుతుండు త

త్పరము భరించి యేలెఁ జగ ముల్లొనియాడఁగ ధర్మమార్గత
త్పరతననేకవర్షములు భాగ్యసుఖాంబుధి నోలలాడుచున్. 31

గీ. ఇట్టులభూవరుఁడు రాజ్య మేలుచుండి
యొక్కనాఁడు చింతాభర మూనియాత్మఁ
గులపవిత్రులు కొడుకులు గలుఁగ కునికి
నేల యీరాజ్యపదవులి కేల బ్రతుకు. 32

దశరథుండు పుత్రకామేష్టిఁ జేయించుటకుఁ దలంచుట.

వ. అనితలంచి సుతులఁబడయ నశ్వమేధయాగమ్మొనర్ప భావించి సుమంత్రాది మంత్రులరావించి యుచితాసనస్థులం జేసి తనదు మనోభిప్రాయం బుగ్గడింప నగ్గించి యమ్మంత్రివరేణ్యులకార్యమ్మున కీయకొనిన నమ్మహీశుండు పురోహితులగు వశిష్ఠాదిమునీంద్రులరావించి మన్నించి వారియనుజ్ఞఁగొని సరయూతీరమ్మున నయ్యాగవాటిక నెలవేర్పరించి వలయు సామగ్రుల నాయత్తపఱపించి తనసతుల మువ్వురతో నిర్విఘ్నంబెట్టుంగంబలికి దీక్షావస్త్రమ్ముల నుండనియోగింపుచున్నంత. 33

సీ. సూతుఁడా దశరథే శునిగోప్యముగ నిట్లుఁ బలుకఁగడఁగె రోమ పాదుఁడనెడు
రాజవర్యుఁడు తన రాజ్యమనావృష్టి భయమునఁ జెడ నచి వప్రబోధి
తుండయిమునియా వి భాండక సుతు ఋష్యశృంగువారస్త్రీల చేతఁ బిలువ
నంపఁగా వారేగి యమ్మునీంద్రుని మోహపాశబద్ధునిఁ జేసి త్వరితముగను
దోడితేమెచ్చి నృపుఁడు త త్పుత్రి శాంత
వానికిచ్చి పెండిలి చేసి వడసెఁ బుత్ర
పౌత్రవృద్ధియు రాజ్యనం పదలు మిగుల
నచటి వ్రజ నాఁటినుండి పెం పందె నరయ. 34

ఉ. కావున ఋష్యశృంగు సము ఖమ్మునకుం దగనీవుపోయి తో
డ్తే వలయున్ లభించును మ దింగల కోర్కెలు నీకు నమ్మును
ర్వీవర ధైర్యధుర్యులుఁ బ్ర వీణులు పుత్రులు నల్వు రార్యసం
భావితులుద్భవింతురు శు భప్రదు నమ్మునియాజకస్థితిన్. 35

చ. అనవిని భూవరుండు హృద యమ్మున సంతసమందియేగి య

ట్లనె కొనితెత్తునంచును భ♦టాళి నుతింప రథాధిరూఢుఁడై
చనియెను బాంధవుల్సచివ♦సత్తములందఱు వెంటఁగూడి రా
ఘనశుభవాద్యముల్మొరయ♦గాయకనృత్యము లుల్లసిల్లఁగన్. 36

ఋశ్యశృంగుఁ దశరథుండు దోడ్తెచ్చుట.

వ. ఇట్లు చనినం గని యెదురుగా వచ్చు రోమపాదు నెఱింగి తత్సత్కృతులనంది తన్మందిరంబునం జేరి కొన్నిదినమ్ములుండి వచ్చుకార్యమెఱింగించిన నతండు సైకొని తనదు పుత్రీరత్నమ్మగు శాంతను అల్లుండగు రోమపాదునిం దోడుకొని చన నానతి నొసంగిన సంతసింపుచు నద్ధ-పతిశ్రేష్ఠమ్ముం దేరు నందాసీనంబు జేసి యతని వీడ్కొని వివిధమంగళ వాద్యధ్వనులతోడ వెడలి బంధుమిత్ర సచివభట సమాయుక్తుండగుచు వెడలి యద్దశరథుం డయోధ్యం జేరి. 37

గీ. సరయువునకు నుత్తరమున♦ జన్నమాచ
రింపఁదగునట్టి చోటు ని♦ర్మించి వలయు
వస్తుసంభారములఁగూర్చి♦ వన్నెకెక్క
బుత్రకామేష్టిఁ జేయింపఁ♦ బూనె నిట్లు. 38

దశరథుండు యాగంబుఁ జేయించుట.

గీ. తగిన యా ఋశ్యశృంగు న♦ధ్వర్యుగాను
నిలిపి మంత్రహోమాగ్నులు♦ వెలుఁగ నాహు
తించి యందుత్తమాశ్వంబు♦ తెగ వధించి
పసుల విశసించి రయ్యజ్ఞ♦ వాటినంత. 39

గీ. ఆజ్యధారాసమృద్ధిమై♦ యమరుచుండె
వేదఘోషలఁ దిక్కులు ♦ పిక్కటిల్లె
మంత్రపూతాగ్నిహోత్రము♦ మండుచుండెఁ
జుట్టును బ్రదక్షిణాకృతిఁ ♦ జోద్యమొప్ప. 40

వ. ఇట్లు యజ్ఞం బొనరించుచుండు సమయమ్మున. 41

గీ. వారు వీరనక యెవచ్చు♦ వారి నెల్ల
భక్ష్యభోజ్యాదివిధులచేఁ ♦ బ్రతిదినంబు

సత్కరించుచు విబుధులా♦శ్చర్యమంద
స్వర్ణదక్షిణ తాంబూల♦ సరణిఁ జరిపె. 42

వ. అట్టియెడ. 43

మ. దనుజాధీశ్వరుఁడైన రావణుని బా♦ధల్ సైపమిం దేవతల్
తన్నివైకుంఠుని మ్రొక్కి తెల్పవిని తా♦శాంతింపుఁడీ యేను మ
ర్త్యుని గర్భమ్మునఁ బుట్టెదన్ ధరణి ప్ర♦త్యున్నావని మిమ్మందఱన్
మనుతుం దారసమయ్యెఁ గాలమనుచున్♦ మన్నించి వీడ్కొల్పినన్. 44

బ్రహ్మాదులు విష్ణుదేవుం బ్రార్థించుట.

క. తమతమ గృహములకుం జని। యమరుల్ శ్రీశునవని నుద♦యం బందఁగ ధ్యా
నముఁ జేయుచుండిరట జ। న్నమున వెడమిదివ్యపురుష♦నాథుఁడు వచ్చెన్. 45

వ. ఇట్లువచ్చి. 46

శ్రీరామలక్ష్మణాదుల జననము.

క. కనకపుఁ బాత్రంబాయస। మును దెచ్చియొసంగి రాజ♦ పుంగవుని వచిం
చెను నీభార్యలకిది యి। మ్మని యంతనె తానదృశ్యుఁ♦ డగుటం గనియున్. 47

క. కడునివ్వెఱఁబడి మెచ్చుచుఁ। బడతుల కప్పాయసంబు♦ భాగంబులుగా
నిడియెం గులవర్ధనులం। గొడుకులఁబడయ న్మునీంద్ర♦ కులమానసఁగన్. 48

క. ఆపాయసాను భవమున। భూపాలుని సతులు గర్భ♦ములు దాల్చిరి లో
కోపకృతికి విష్ణుం। డీపడఁతుల పొట్టలఁ జని♦ యుంప నిలిచెనాన్. 49

వ. అప్పుడప్పడంతులయం దత్యంతాపేక్ష నిరీక్షించుచు నద్దశరథుండుండ నంత
నక్కడ స్వర్లోకమ్మున. 50

గీ. యజ్ఞభాగంబుఁ గైకొని♦ యమరులమర
పురికినరుగ వారల బ్రహ్మ♦ యరసి పలికె
నాదిదేవుఁడు భూభార♦ మణఁప నవని
నవతరించె వానికి సహా♦యమ్ము కాఁగ. 51

క. మీమీ నిజాంశబలముల। భూమిం గపిరూపములను♦ బుట్టఁగవలయున్
నామహిమ జాంబవంతుఁ। న్నేమొదట సృజించినాఁడ నిజమనునంతన్. 52

వ. దేవతలంద ఱందు కంగీకరించి తత్తదంశస్థితిఁ గపుల సృజియింపందలంచు సమయమ్మున. 53

శ్రీ వేమన గ్రంథాలయము, తేలప్రోలు.

గీ. వాలినింద్రుండు సుగ్రీవు ♦ భానుఁడాంజ
నేయుననిలుండు సృజియింప ♦ నెమ్మిఁబుట్ట
వెలుఁగఁగొదువ వానరులట్ల ♦ వెలసిరవని
యీనినట్టులఁ జూపట్టి ♦ రెచటఁగన్న. 54

సీ. గ్రహములుచ్చస్థాన ♦ గతినుండనర్యోటి చైత్రశుద్ధమునఁ గౌ♦సల్యకనియె
నవమితిథిమఱిపు ♦ నర్వసునక్షత్రమున రామచంద్రుని ♦ జనములలర
కైక భరతుఁగనె ♦ ఘనతిథినక్షత్రవారమ్మునందు భూ♦పాలుఁ డలర
లక్ష్మణశత్రుఘ్ను♦లను గాంచెను సుమిత్ర భూలోక పర్వమై ♦ పొనరుచుండ
రాజచంద్రుఁడు హర్షవా♦రాసిమున్గి
తేలుచుండెను మొరసెను♦ దేవదుందు
భుల్ సురలు గురిపించిరి♦ పూలవాన
దేవమానీంద్రు లాశీర్వ♦దించి రపుడు. 55

వ. దశరథక్షితీశ్వరుండు కుమారజన్మోత్సవంబుం బలుతెఱంగులం జేయించి మహీసురాదులకనేక గోహిరణ్యాగ్రహారాద్యుపాయనమ్ములిడి వశిష్ఠురావించి జాతకర్మాదిక్రియలొనరించి రామలక్ష్మణ భరత శత్రుఘ్నులను నామకరణమ్ములుంపించెనంత. 56

గీ. శైశవక్రీడలం బ్రొద్దుఁ ♦ [illegible]పి జరిపి
వేదశాస్త్రంబులను ధను♦ర్విద్య నస్త్ర
శస్త్రవిద్యల గజరథా♦శ్వ ప్రముఖ్య
వాహనారూఢవిద్యలఁ ♦ బ్రబలియుండ. 57

క. కొడుకులఁ గన్గొని యబ్బా! పుడు సంతోషమ్ము చేతఁ ♦ బొంగుచువచ్చెం
బడుచుఁదనము గుఱ్ఱలకని! యెడఁద వివాహములు సేయ ♦ నెన్నుచునుండెన్.

వ. అప్పుడా దశరథుపాలి కరుదెంచి. 59

క. దనుజులమాయలచే నా! శనమగుచున్నట్టినాదు ♦ జన్నము గాపా
డను నీసుతు రాఘవుని! మ్మని విశ్వామిత్రుఁడడుగ ♦ నాతఁడు వగతోన్. 60

విశ్వామిత్రుండు రామలక్ష్మణులం దోడ్కొనిచనుట.

క. మునివర్య చాలు నెట్లి । త్తను రాఘవు నీకు నేమి ♦ తోఁచదు నాని
ట్లనె మౌనిచంద్రుఁడో నృప । ఘనుఁడాతఁడు పిన్నవాఁడె ♦ కని మెఱుకీర్తుల్. 61

క. మనుజుఁడె రాముం డినకుల । మున భూభారంబుమాన్పఁ బుట్టె నరుండై
యనదశరథ రాజేంద్రుఁడు । మనమున సంతోషమంది ♦ మౌనిం బల్కెన్. 62

క. రాముని నొకనినె కాదా । సౌమిత్రిం గూడఁగొనుము ♦ సంయమివర్యా
నీమాటనమ్మి విడిచితి । నేమయిన న్నీదె భార మెచ్చో నైనన్. 63

మ. అనియర్పింపఁగ సంతసించి ముని య♦య్యానీకుఁ జేకూర్తు మే
లనుమానింపకు తోడితెచ్చి మఱి నీ♦కర్పింతు నీపుత్రులన్
ఘనులన్ వత్తును పోయి యంచు వడినా♦త్మాధీశు వీడ్కొంచు ల
క్ష్మణుతోడన్ రఘురాముఁ దోడ్కొని ప్రే♦మం బోయెఁ దోడ్తోడుగన్. 64

వ. ఇట్లుచని యమ్మునిచంద్రుండు రామచంద్రుంగని. 65

తాటకను వధించుట.

క. కొనుమివిగో బలాతిబలము । లను విద్యలు దీననీకు ♦ నాఁకలిదప్పుల్
మొనయవని చెప్పి యిడఁగై । కొని చనియెం దమ్ముతోడఁ ♦ గూడుచు మునితోన్. 66

వ. ఇట్లరుగుచుండ నొక్కమహారణ్యభాగమ్మున. 67

మ. కుటిలభ్రూకుటనేత్రనిర్యదనల♦క్రూరచ్ఛటా జ్వాలితో
త్కటకాంతార భుజావరుద్ధమృగబృం♦దక్రవ్యరక్తార్ద్రదు
ర్ఘటదేహం గని తాటకం దునిమె దు♦ర్వారుండు రాముండు దోః
పటిమన్ మౌని యనుజ్ఞ దేవతలు వి♦భ్రాంతాత్ములై చూడఁగన్. 68

గీ. అప్పుడింద్రాదు లేతెంచి ♦ యమ్మునీంద్రు
నరసి మనకిష్టమౌపని ♦ నాచరించె
వలయు నఖిలశస్త్రాస్త్రవి♦ద్యలను వీని
కిమ్మనుచుఁ దెల్పి పోయిన ♦ నిచ్చె నతఁడు. 69

వ. ఇట్లిచ్చి యమ్మునీంద్రుం డారామలక్ష్మణులం దనయాశ్రమమ్మునకుం గొనిపోయి యజ్ఞంబాచరింపం దలంచునంత. 70

విశ్వామిత్రు యజ్ఞంబుం గాపాడుట.

క. దనుజులమాయల నంటక। ధనువందిచరింతుమయ్య ♦ తాపసవర్యా
యొనరింపుము జన్నంబన। మనమునఁదా సంతసించి ♦ మఖమొనరింపన్. 71

ఉ. నెత్తురువానలన్మఖము ♦ నింపునిశాటులఁ జూచి చూచిరా
జోత్తముఁ డార్చిపేర్చి తన ♦ యుక్కున నెక్కిడి వింటఁ బాణముల్
మొత్తముగానమర్చి గుఱి ♦ బూనినభమ్మున వ్రేయ వ్రక్కలై
నెత్తురు జొత్తిలంబడిరి ♦ నీల్గి సుబాహు ముఖాసురుల్ మహిన్. 72

చ. మునివరుఁ డప్పుడధ్వరము ♦ మున్ముగియించి వచించె రామల
క్ష్మణులను మీసహాయమున ♦ సాగెను నామది కోర్కె నేఁడునా
విసిభవదాజ్ఞతీర్చెమము ♦ పెద్దఁగఁజేయ దలంచి యంటి వి
ట్లనఘ త్వదీయసత్కరుణ ♦ యంతయుఁ దెల్లమయయ్యెఁ జూడఁగన్. 73

క. అనునప్పలుకుల కలరుచు। మునివరుఁ డబ్బాలురను బ్ర ♦ మోదముతో న
క్కునఁ గ్రుచ్చి ముద్దులాడుచు। జనసాధోత్తములు మీర ♦ సాఖ్యల్ ధరణిన్. 74

వ. అనిమఱియు. 75

క. జనకనృపతి మిథిలాపుర। మున యజ్ఞము సేయఁబూనెఁ ♦ బోదము మనమీ
మునులంగూడి తదధ్వర। మ్మునుజూడన్ రండు నడుఁడు ♦ బుధులగ్గింపన్. 76

రామలక్ష్మణులు మిథిలం జేరుట.

క. కలదచ్చోనొక కార్ముక। మలవడ దెక్కిడఁగ నేరి ♦ కైనన్ బలుపున్
గలిగివలను బడదెత్తం। బలువురుచూచియు విడిచిరి ♦ పట్టుదొరకమిన్. 77

వ. అట్టి యవ్వింటిని నయితం బరయవచ్చునని వచించి సకలమునీంద్రచంద్రులం గలసి రామలక్ష్మణులం దోడ్కొనుచు నవ్విశ్వామిత్రుండు మిథిలానగర మార్గమ్ముంబట్టి యనేక ప్రాచీనపుణ్యకథలం జెప్పుచుఁ బుణ్యక్షేత్రమ్ములం జూపింపుచు నప్పురవరమ్మునకేగినఁ దదుపవనమ్ముంజూచి రామచంద్రుండు కౌశికుం గని. 78

క. ఏమౌనిచంద్రునాశ్రమ మీమనకగపడువనంబు నెఱిఁగింపవె వి
శ్వామిత్రమునీంద్రా యనఁ బ్రేమనుడివెనిట్లు రాచబిడ్డలతోడన్. 79

క. గౌతముఁడను ఋష్యాశ్రమ మీతావున నతనిభార్య నింద్రుఁడహల్యన్
ఘాతుకమతిఁ జెఱిచిన నా గ్గౌతముఁ డదియోగదృష్టిఁ గ్గనునివడిగన్. 80

అహల్యాశాపభంగంబుఁ జేయుట.

క. నగరిపునండంబులు దుని యగ శాపంబిచ్చి మగుడ నాతఁడు ప్రార్థిం
పఁగఁ గృపమేషాండంబులు దగిలించియు వానిఁ బ్రోచె దదుపరి నాత్మన్. 81

క. కినిసియహల్యన్ శపియించె ను బాషాణాకృతి న్వసింపఁగ నంతన్
వినియామె ప్రతిహతము వేఁడిన రాముని పదరజము వడినఁ దీఱుననెన్. 82

ఉ. కావున వచ్చిచూడుమని కౌశికుఁడాతనిఁ దోడికొంచు ము
న్బోవఁగ సత్కృపారస విభూషణ రామపదాబ్జధూతసం
భావితరేణుకావితతిఁ పర్వశిలాకృతిఁ బాసి కాంతయై
భూవరు చెంతనిల్చి కరము ల్ముకుళించి యహల్య యిట్లనెన్. 83

గీ. శాశ్వతోన్నత మోక్షరాజ్యంబుఁ గంటి
విడిచితిని శాపభరము పవిత్రమైన
నీదుపదధూతరజమున నృపవరేణ్య
త్వద్దయామృతసారంబుఁ దరమె పొగడ. 84

వ. అని సకలసద్గుణకల్యయగు నహల్య రామలక్ష్మణులను వేడుచ నర్ఘ్యపాద్యా
దివిధుల సత్కరించి యరిగె నంతట. 85

చ. మునివరులార్యమౌని జనము ల్గ్గొనియాడఁగ హోమమంత్రము
ల్పొనరుచునుండ యజ్ఞమును బూనియొనర్పుచునున్న పూజ్యుఁడౌ
జనకనృపాలుచెంగటికి చయ్యనఁ దోడ్కొనిపోయె రామల
క్ష్మణులను కౌశికుండు శివకార్ముకమచ్చటఁ జూపువేడుకన్. 86

జనకుండు రామలక్ష్మణులం గౌరవించుట.

ఉ. వచ్చినవారి నాజనకవల్లభుఁ డారసి ముందుపోయి దో
డ్తెచ్చియుఁ గూర్చుండఁగ విధించి కరమ్ములు మోడ్చి నిల్వనీ

వచ్చినవారిఁ గంటివె భ♦వన్నిలయమ్మున నున్నవింటి కెం
పుచ్చి పడంగ మీటఁదగు♦ నూహను వచ్చిరి రామలక్ష్మణుల్. 87

గీ. దశరథక్షితిపాలునం♦ దనులయోధ్య। కేగి నాయజ్ఞముం గావ♦ నెంచి తోడి
తెచ్చితిని తాటకాదులఁ♦ దెగనడంచి। కోర్కెలీడేరిచిరొకింత♦ కొదువలేక. 88

వ. అని యిట్లుగ్గడించు కౌశికుపలుకులకలరి జనకవల్లభుండో మునివర్యా యీద్వాదశాహమ్ములు తీరునంతదనుక నిందుఁ దయచేసి యుండుం డటుపిమ్మట నట్లనె యొనర్పందగునని విన్నవించికొని వారి నచ్చోనాఁపి యజ్ఞంబంతయు నెఱవేర్చి నంతట. 89

శివధనుస్సును రాముండు ఖండించుట.

మ. విలు దెప్పించి సభాస్థలి న్నిలుపఁగా వీక్షించి రాముండు ని
స్తులమౌలస్తకమాని హస్తమునఁ గ్ర♦చ్చుల్ దీరఁగా నెత్తి స
భ్యులు నిశ్చేష్టులుగాఁగ నెక్కిడినఁ బెం♦ పుందూలి ఖండంబులై
యిలపై దూలెఁ బటాలునన్ ధనువు ధా♦త్రీశుల్వగల్పొనఁగన్. 90

మ. జనకక్ష్మాధిపుఁ డవ్విధంబరసి హ♦ర్షంబంది యిన్నాళ్లకె
బ్బెను నాకోర్కెలుతీర నాదుహిత నీ♦పృథ్వీశునిం గూర్పనౌ
నని భావించి వచించెఁ గౌతముని న♦య్యా నా సుతన్ సీతని
త్తును గాకుత్స్థునకు న్వివాహము నొన♦ర్తున్నీవు మైకొంటచేన్. 91

చ. అనముని చంద్రుఁ డీయకొను♦ నంతనె మంత్రులఁ జేరఁజీరి యి
ట్లనియెను మీరలా దశర♦థాధిపు పాలికయోధ్యకేగి య
జ్జనకు నృపాలునింటఁగల♦ చాపము రాముఁడు ద్రుంచెఁగాన నా
తనికిఁ దదాత్మజన్ సుగుణ♦ ధన్యను సీత నొసంగి తానొగిన్. 92

మ. చనుఁ డెప్పంగను పెండ్లిసేయఁగలవాం♦ఛన్మిమ్ము రప్పింప మ
మ్మనుబుచ్చె న్నిజమంత్రిబాంధవ జన♦మ్ముల్గొల్వ విచ్చేయుఁడీ
యని దోడ్తెండన మంగళధ్వనులు మ్రో♦యన్వారలయ్యాజ్ఞచొ
ప్పున సాకేతపురంబుఁ జేరిరి రథం♦బుల్సింధురంబుల్ నడన్ 93

వ. ఇట్లరిగి యమ్మంత్రులు. 94

సీ. జనకుఁడాడినపల్కు♦లను దశస్యందన క్షితిపుతోఁదెలియ వ♦చింప నతఁడు
సంతసంబంది యా♦సచివోత్తములనెల్ల కానుకలచేఁదన్పి♦ కడఁగియపుడు
హితమంత్రిగురుపురో♦హితబంధువులవెంటఁ గూడిరాఁబయనమై♦ కొమరులరద
మునఛత్రచామర♦ముల వెల్గుచుండఁగాఁ గజరథతురగ ప్ర♦కరము తనర
వందిమాగధులోకవంక♦ సందడింప। వివిధమంగళవాద్యము♦ల్వెలయనడిచి
మిథిలఁజేరంగఁ జనక భూ♦మివిభుండు। తెలిసిముందుగానేగి దో♦డ్తెచ్చిపేర్మి.

రామలక్ష్మణ భరతశత్రుఘ్నుల వివాహోత్సవము.

సీ. తగువిడిదింజూపి♦ తనతోడవచ్చువారిని గౌరవించి యి♦ట్లనియెఁ బఙ్క్తి
రథునికరంటఁగ♦రమ్ములముకుళించి నిలిచి యోనృపచంద్ర♦ నీదుకరుణ
ధన్యుండనైతి సీ♦తను రామునకునిచ్చి పెండిలిసేయఁగాఁ♦ బెద్దలాత్మఁ
దలఁచిరనంగ శ♦తానందు ప్రోత్సాహమున దశస్యందనుం♦ డనువుగాను
లక్ష్మణునకునూర్మిళను మాం♦డవిని భరతు
నకును శ్రుతకీర్తి శత్రుఘ్ను♦నకునొసంగు
డనియెడుగ జనకుండియ♦ కొనుట నప్పు
డేర్పరిచి రొగి సుముహూర్త♦మెల్ల బుధులు. 96

వ. అంత. 97

క. పురిఁగైసేయింపఁ బురం। దరునగరము నాగధాళ♦ ధళ్యంబై సు
స్థిరమంగళాకరంబై। దొరసెం దౌర్యత్రికముల♦తో నెల్లెడలన్. 98

వ. అప్పుడు. 99

చ. పరిణయమాచరించి రిశు♦భక్ష్వను లాగమ పూతహోమముల్
పరిచితపత్రిపుష్పఫల♦ భారము లొప్పెడు పెండ్లితిన్నెఁదా
శరథులసీతనూర్మిళఁగు♦ శధ్వజనందనల న్వశిష్ఠుఁడా
దరమునఁగూర్చి తద్విధి న్వ♦తంత్రముగా నెఱవేర్పఁ భూపతుల్. 100

వ. అట్టిసమయమ్మున. 101

క. అల్లురకుం గోడండ్రకు। నెల్లవిధమ్ములుగఁ గాన్క♦లిడి గ్రామమ్ముల్
బల్లియలు నగ్రహారము। లెల్లరకుఁ బురోహితులకు♦ నిచ్చిరమఱియున్. 102

గీ. ఆర్తజనముల కామోద ♦ మలవరింప। భూహిరణ్యధారశ్వ స ♦ ద్వాహనాది
దానములనిచ్చి తనిపిరి ♦ మౌనివరుల। యాశిషములనయ్యెజంట ♦ లలరిరపుడు.

క. జనకుఁడు కూఁతుల నల్లురఁ। దనివిందీవించిపుచ్చ ♦ దశరథుఁడావెం
టనె సాకేతపురింజే। రనరుగ గాఁదోవఁ బరశు ♦ రాముం డడ్డెన్. 104

దశరథుఁడు రామలక్ష్మణులతో నయోధ్యఁ జేరుట.

గీ. అడ్డినవ్వానిగెల్చి జ ♦ యంబుఁగొన్న। రాముదశరథుఁ డక్కునఁ జేర్చిమూర్ఛి
ముద్దులిడుచు బంధులతోడఁ ♦ బురముఁజేరె। భేరినిస్సాణరవములు ♦ బోరటిలఁగ.

క. నీరాజనముల సేసల। బౌరులుదోడ్కొనుచు రాజ ♦ భవనముఁజేర్పం
రాజమహిషులమ్మువు। రారసి ప్రేమింపమొక్కి ♦ రాత్మజులుస్నుషల్. 105

క. మొక్కినదీవించియుఁగడు। మక్కువసూనులనుస్నుషల ♦ మైయుబ్బంగా
నక్కునవిడి ముద్దాడుచు। నెక్కువ గారాబములఁ జ ♦ రించిరి యంతన్. 106

క. సిరిసంపదలం బొంగుచు। ధరనేలుచునుండె ధర్మ ♦ తత్పరుఁడై ప
ఙ్క్తిరథుం డార్యులుబంధులు। గురుసచివులు భటులు నృపులు ♦ గొంటాడంగన్.*

క. సురపతిముఖ్యామరనుత। చరణాబ్జమరందతృప్త ♦ సద్భక్తజనా
దరణాజగదుద్ధరణా। తురంగమవదనచణా వి ♦ ధుంగత శరణా. 108

మాలిని. అరిదరయుతబాహా ♦ యచ్ఛపీఘ్రాభదేహా
పరిహృతరిపురాజ్యా ♦ పారికాంక్షి ప్రపూజ్యా
పరమపదవిభూషా ♦ పాపసంఘాంధపూషా
స్థిరతరశుభవర్తీ ♦ శ్రీహయగ్రీవమూర్తీ. 109

గద్య॥ ఇది శ్రీమద్ధయగ్రీవ పదారవింద మరంద నిష్యందేందిరా మందానందాయమానమానస శ్రీమదాపస్తంబసూత్ర భారద్వాజగోత్ర పవిత్ర జెహరావంశ పయఃపారావార పూర్ణసుధాకర వేంకట దాశరథి పౌత్ర రాధాకృష్ణయాహ్వాయ పుత్ర విరచిత కుమారవిజయ గంగాపరిణయ మైరావణచరిత్రాది ప్రబంధజాల సరసస్సగుణాలవాల సజ్జనవిధేయ లక్ష్మీనరసయ నామధేయ ప్రణీతంబైన మధురామాయణంబను మహాకావ్యంబునందు సర్వంబును బాలకాండము సమాప్తము.

శ్రీ హయగ్రీవాయనమః.

మధురరామాయణము

అయోధ్యాకాండము.

శ్రీనలినహలాంకుశరే
ఖానీకయుతత్వదంఘ్రికమలంబుల నా
త్మానందంబునఁ బాయక
ధ్యానింతుంగొనుమ శ్రీహయగ్రీవహరీ. 1

వ. అవధరింపు మట్టియెడ. 2

క. మనమున నుబ్బొంగుచు న। జ్జనపాలుఁడు సభనుదీర్చి సచివప్రముఖుల్
వినవాగమృతరసంబుం। బెనుపడఁ దనకోర్కె నిట్లు వివరించెఁదగన్. 3

క. గుణులం బుత్రులఁ బడసితి। ధనధాన్యసమృద్ధిఁ గంటిఁ దగుభోగములన్
మనితి ధరణినేకధ్వజ। మునసేలితి ధర్మమార్గము న్విడకుండన్. 4

గీ. పెద్దకాలంబువచ్చెఁ బృథ్వీభరంబు
నింక నేఁజాలభరియింప నిస్తుగాదు
పుత్రునకు రామునకు రాజపూజ్యునకు స
మస్తధర్మంబు లెఱుఁగుట మహినివినుఁడు. 5

వ. అని మఱియు. 6

మ. అతఁడౌదార్యగుణుండు ప్రాజ్ఞుఁడును న్యాయాన్యాయసంవేది సం
తతవిఖ్యాతభుజాప్రభావుఁడు జయోద్దాముండు గంభీరుఁడు
ధృతధైర్యాంచిత నిర్జితాహిత ధరిత్రీశ ప్రకాశుండు నా
సుతులందందుకు నిట్టు లెంచితిని రాజుంజేసెదం గావునన్. 7

వ. ఎల్లవిధమ్ముల శోభావిశేషమ్ములొదవునటులఁ బురమ్మలంకరింప నియమించుం
డని సుమంతాదిమంత్రుల నియోగింపఁ దదనుజ్ఞానుసారమ్మున నంతవారు. 8

శ. నరపతియనుజ్ఞ శిరమున। ధరియించి పురంబునెల్ల♦ తావులు శోభా
కరముగఁ గయిసేయింపి। చిరి చిత్రవిచిత్రగతుల♦ చే నొఱపారన్. 9

కైక దశరథుని వరంబులడుగుట.

గీ. మేడపైనుండి యప్పుడా♦వేడుకలను
జూచియోర్వక మంథర♦ చారవఁజేసి
చేయుదుర్బోధలెల్లఁ గై♦కేయివిని వి
భునిటులనె నిర్వురొకటిగఁ బో♦నరువేళ. 10

శ. నాఁడిత్తునన్న వరములు। నేఁడొసఁగుఁడు దాటకకసు♦శించుండననో
చేడియయిత్తున వెద్దియొ। వేడుకతోఁదెల్పరాదె♦ విశదముగాఁగన్. 11

గీ. అనినమదిలోను సంతోష♦మంది ప్రభువ
యాడితప్పనివాఁడవీ♦ వప్పుడిపుడు
రామునడవులకంపుట♦ రాజ్యభార
మెల్లభరతునకొసఁగుట♦ నివె వరములు. 12

క. అనిపల్కినపలుకులు రా। జునకుఁ జెవ్ములుకులట్లు♦ సోఁకినఁ దామూ
ర్ఛను జెంది కొంతవడికి। ట్లనియెం దెప్పితెలిచూచి♦ యహహా చెలియా. 13

గీ. ఎంతమోసంబుఁ జేసితే♦ యేమిసేయు
దెట్టులేనుందుఁ గొమరుని♦ నెటులువిడుతుఁ
గాలసర్పంబవైతినా♦ పాలికివు
నిలువవిఁక ప్రాణములుగూట♦ నిజమునిజము. 14

మ. అనిచింతాభర మానసుండగుచు ను♦న్నంత న్వసిష్ఠుండు పం
పినవార్తం గొనిపోవుమంత్రిఁగని పృ♦థ్వీపాలు వాక్యంబుల
ట్లనె కైకేయి రఘూద్వహుంబనుపుఁ డ♦య్యా యిప్పుడిచ్చోటి క
న్ననతండంపఁగ రాఘవుండు చని దై♦న్యాఢ్యుఁదండ్రింగనెన్. 15

క. కనికైకేయికి మ్రొక్కుడు। జననీ నాతండ్రి యీవి♦చారంబేలా

కోనెనా? జరిగినయంశము। వినిపించెం గైకయతఁడు♦ వినియిట్లనియెన్. 16

తండ్రివాక్యము నెఱప రాముఁడీయకొనుట

ఉ. తల్లివినీవుకోరితివి♦ తండ్రివరంబులొసంగె దానినే
నెల్లననన్ వనంబులను♦ యుక్తముగాఁ బదునాలుగేండ్లు మీ
రెల్లనుసంతసింపఁ జరి♦యింతు విచారమదేలనంచుఁ దా
మళ్ళనంతయివ్విధము♦ మానిని సీతయెఱింగి యిట్లనున్. 17

క. నేనును మీతోవచ్చెదఁ। గానలఁ జూడంగననినఁ♦ గాకుత్స్థుండో
మానినిరాజాలవునా। జానకి మిముఁబాసియుండ♦ జాలననంగన్. 18

క. మంచిదెరమ్మంచు న్వచి। యించెన్ సౌమిత్రిఁజూచి♦ యీవతిభక్తి
న్మించి భరతునితోనుండుము। కొంచకయత నాతఁడంపు♦కు న్నయికొనకే. 19

వ. దేవా నీతోడనవస్తు నాకు సెలవిండని ప్రార్థింప నంగీకరించితిఁ దమ్ముఁడ నీయి
ష్టమ్ముచొప్పునవె జరుగనిమ్ము. 20

సీతారామలక్ష్మణులు వనవాసమ్మున కేగుట

చ. అనవినిలక్ష్మణుండు ప్రభు♦వా యెటులబ్బును నీసపర్యలం
చును మదినెంచుచుండఁగడు♦ సూక్ష్మముగా లభియించె నన్నల
క్ష్మణ గురువాక్యమున్నెఱప♦ గాలమువచ్చెను చిన్నవాఁ[illegible]
ననుసుగుణప్రసిద్ధుఁడవు♦ నన్నెడబాయక యుండె దెప్పుడున్. 21

వ. అదియే నాకోరికయవిన మంచిదిమంచిది నీయిష్టమ్మే కానిమ్ము. 22

క. అనిరాముఁడు తమ్మునిఁగై। కొని జానకితోడఁ♦గూడి కొంకకముపురి
మ్మున భూషలవుల్చి ధరిం। చిన వల్కల భసితవిఘల♦చే మునులవలెన్. 23

క. తనరుచు దశరధుపాలికిఁ। జనిరాముం డనియెతండ్రి♦ జాలింబొందం
జనదు పదునాలుగేఁడులు। దినములు పదునాలుగట్లఁ♦ దీర్తుఁద్వదాజ్ఞన్. 24

క. సెలవిండని యయ్యీశ్వరఁ। గలసిమొఱఁగి మరలివేగఁ♦ గౌసల్యకై
కలకు సుమిత్రకు మ్రొక్కియు। వెలువడెననుమతిఁగొనియడ♦వింజరియింపన్.

ఆ.గీ. పౌరజనులువెంట♦ బలసిరాతమసాస
రయువునదులఁ జేరి♦ నయభయాల
బోధఁ జేసివారిఁ♦ బుచ్చెను పురికేగ
నన్నదులను దాటి♦ యతఁడు వడిగ. 26

—సీతారాములు గంగం దాటుట—

గీ. జానకీలక్ష్మణులతోడఁ♦ జదలవాఁక
దాఁటి గుహునుతులందె♦ యద్దారినున్న
యఖిలపుణ్యతీర్థనుల ఋ♦ష్యాశ్రమముల
లోవసింపుచుఁ బూజ్యుఁడై♦ పోవుచుండె. 27

కం. ఘనుని భరద్వాజ మహా। మునిఁగని ప్రణమిల్లుటయును♦ మోదంబున ♦
వెనలిడఁగాఁ గైకొనియా। తనిచేతం దెలిసికొన్న♦ దారింజనుచున్. 28

చ. ఘనశిఖరాళిచే నెఱవు♦ గాఁగను పట్టెడి చిత్రకూటముం
గనిముదమంది యచ్చట సు♦ఖంబుగఁ గొన్నిదినంబులుండు వాం
ఛనుజని సన్మునీంద్రులకు♦ జాగిలిమ్రొక్కి విశేషగౌరవ
మ్మున నాదరించునమ్మునుల♦ పూజనముల్గొని సంతసింపుచున్. 29

ఆ.గీ. ఒక్కపర్ణశాల♦ నొకచోట నేర్పర్చి
కొని తపఃప్రభావ♦మున వసించి
యుండిరమ్ము వీరు♦ భయోపద్రవము లేవి
కలుగకుండ మునులఁ♦ గలసి మెలసి. 30

గీ. అంతఁ గాకాసురుండను♦నసురుఁ డొకఁడు
వాయసాకృతిఁ జని♦ సీతఁ బాధపఱచి
తప్పుఁ జేసితి రక్షింపు♦ ధరణినాథ
యనినుతించిన రాఘవుం♦ డతని మనిచె. 31

వ. మఱియు. 32

ఉ. రాజ్యసుఖమ్ములన్నఱచి♦ రాత్రిఁబవళ్లొక తీరుగాఁడపో
రాజ్యసుఖమ్ములంగొనుచు♦ రమ్యఫలాంబు దళంబులన్నహో

భోజ్యములఁగాఁగఁ గాలమును ♦ బుచ్చుచునుండిరి వారలవ్వనిఁ
భోజ్యసుఖపుత్రులస్వీడిచి ♦ భోరునఁ బౌరుపు లేడ్చుచుండ్రిటఁ. 33

గీ. అంతఁ బఙ్క్తిరథుండు శో♦కార్తి మగ్నుఁ
డగుచుఁ బొరలుచు నులుకుచు ♦ నక్కమోది
కొనుచు నిట్టూర్పువెట్టుచుఁ ♦ దనువు నిలువ
దింతి కౌసల్య యిటురమ్మ ♦ యిదిగో వినుమ. 34

వ. అని సద్గుణసౌశీల్యయగుఁ గౌసల్యం జేరంజీరి యిట్లనియె. 35

—అయోధ్యం దశరథుండు దుఃఖించుట—

గీ. పడఁతినా బాల్యదశయందు ♦ నడవి నొక్క
నాఁటి నడురేయి బాణతూ♦ణములఁ దాల్చి
యేనుఁగును జంపఁగాఁ బోంచి ♦ యేనుదిరుగ
నంతలో నొక్క ఋషిపుత్రుఁ ♦ డటకువచ్చి. 36

క. అచ్చోఁగల యేఁటిజలం। బిచ్చంగొనిపోవఁగుండ ♦ నెత్తుచుముంప
న్వచ్చిన చప్పుడు వినిమద। మెచ్చివధించితిని జంతు♦వేయనుగాహన్. 37

గీ. అప్పుడాతని తలిదండ్రు ♦ లంధులు విని
దిక్కుమాలిన మావైపు ♦ దేటిచూడ
శోకవడుచంపె మాపుత్రు ♦ లోకమంద
తండ్రు పుత్రవియోగానఁ ♦ దనువు విడుదు. 38

క. అనిశపియించిరి తత్ఫల। మునుబొందం దరుణమన్యే ♦ ముదితా వీనుల్
వినఁబడవు కనులు చీక। ట్లునుఁగ మ్మోన్నటిమాట ♦ లోఁగుట్టువడెఁ. 39

క. అనుచుం బ్రాణంబులు డిం। చెను బఙ్క్తిస్యందనుండు ♦ చీఁకటిమైతోఁ
చెను రాజ్యశ్రీవిభవము। దినకరుకిరణములుమాసెఁ ♦ దెగ నవ్వేళన్. 40

క. ఆకౌసల్య సుమిత్రయుఁ బైకొనుదుఃఖమునమూర్ఛఁ ♦ బడి విభుమ్రోలం
దేఁకువచెడిపడియుండి జ। నాకీర్ణంబైనలేచి ♦ శత్యాతురతఁ. 41

వ. ఇట్లు తెలివింబొందిలేచి. 42

చ. శిరములు మోదికొంచు విభుఁ జేతులఁ బుణ్కుచు నో ప్రభూత్తమా
కరములఁ గుచ్చియెత్తి మముఁ గౌఁగిటఁ గూర్పవె యేమి దిక్కు మా
కరయవె కన్నులెత్తి కరుణామృతసారము నీటఁ బైతె నీ
దరిమముఁ జేర్చికొమ్మిఁక నుదాళము నిన్నెడఁ బాసియుచ్చటన్. 43

క. అనియేడ్చుచుండఁ గైకయుఁ। బనవుచు దుఃఖమునవచ్చి బహువిధగతులం
బెనిమిటిపైఁబడి యేడ్వం। గని బంధువులింతనీవె గద చేసితహా. 44

క. నీమదిఁ గగ్గిన కోరిక। లీమీదం దీర్చికొనుట కిఁక నాతంకం
బేమగువా మృత్యువవై। భూమీశుం జంపి కీర్తిఁ బొందితివి కదే. 45

వ. అనియిట్లనేకవిధమ్ముల నందఱుఁ గగ్గులాడుచు ఘోరుఘోరున రోదనమ్ములు చేయుచుండ వశిష్ఠుండు కళేబరంబు సుగంధతైలాదులం గడుభద్రమ్ముగ భద్రపఱచి జయంతాదిమంత్రులచే గిరివ్రజపురంబున నున్న భరతుని రావింప నతండు శత్రుఘ్నసమేతుండయి యరుదెంచి. 46

—కైకను భరతుండు కోపగించుట—

ఉ. కైకవరంబు గోరుటయుఁ గానలకా రఘురామలక్ష్మణుల్
తేఁకువఁ దప్పకేగుటయు దీనమహీపతి దుఃఖభాజనుం
డై కడతేఱుటంత విని యంతనె మూర్ఛిలి లేచి తల్లితో
లోకులు సేయు నిందలకు లోబడి నీవిటు లెంత చేసితే. 47

గీ. ఆఁడుదానవగుట ననసేమి నోరాడ
కుంటిగాని యూరకుంటఁ బాప
రానిపనినిఁ జేసి దానఁ బాపముఁ దెచ్చు
కొంటివి నినుఁ జూడ నంటు నఘము. 48

వ. అని పలుతెఱంగుల భరతుండోపరాని కోపమ్మున నోడక తల్లిం గూఱు వేడిం బొడగని సద్గుణగరిష్ఠుండగు వశిష్ఠుండోదార్చి చిగతంబున కెంతచింతించిన నిఁకఁ బనియేమి నీతండ్రి కగ్నిసంస్కారాదివిధుల నడపుట కర్జంబని బుజ్జగింప నియ్యకొని విస్పష్టంబుగఁ దత్కళేబరం బట్లనె యొనర్చి ద్వాదశాహకృత్యంబులు నిర్వర్తించి చింతాభరదోధూయమానమానసుండయి యున్నంత వశిష్ఠుండు. 49

క. భరతునరాజకసైఁ యా। భరమెన్నండుండఁదగదు♦ దయితుఁడ వీవై
భరియింపుమనఁగ నందఱు। దరినుండగ నిట్టులనె నతండు వినంగన్. 50

క. కులగోత్ర పవిత్రతలం। దెలిసియు మీరిట్లుఁబలుక♦ దీరునె యెఱనా
రలవలె నగ్రజుఁడుండఁగ। నలవియె భరియింపనాకు♦ నవనీభరమున్. 51

గీ. కైకకడుపునఁ బుట్టుటే♦ కాక యితర
తప్పులున్నవె నాయెడఁ♦ దలఁచిచూడఁ
డాఁకెకతననె యీనింద♦ నందవలసి
వచ్చె నాకన నెవరేమి పలుకరైరి. 52

వ. అంత. 53

క. తల్లులువెంట న్నడువఁగ। గొల్లనఁబౌరజనులు భటులు♦ గూడి కొనంగా
నిల్లువెడలి రామునిభువి। నెల్లభరింపంగఁదేఁ జ♦నెన్ భరతుఁడొగిన్. 54

వ. ఇట్లుచని. 55

—భరతుండు శ్రీరాముం దోడి తేఁజనుట—

క. గంగాతీరంబుం జే। రంగనచట గుహుఁడిదేమి♦ రఘురామునితో
డం గయ్యమునకె వచ్చితె। నంగం దానిట్టులనియె♦ నానంగొనుచున్. 56

గీ. రాజ్యభారంబు భరియింప♦ రమ్మని రఘు
రాముఁ బిల్వవచ్చితిని మ♦ఱేమి కాదు
గంగఁ దాటింపుమనఁగ న♦క్కరణిఁజేసి
పిదప నవ్వలిదారిఁ జూ♦పింప నతఁడు. 57

క. చనియద్దారి భరద్వా। జు నాశ్రమంబధిగమించి♦ జోతలచే న
మ్మునినలరించియు దీవెన। లనుగొని వచ్చినపనికి సె♦లవిడంగ వసెన్. 58

గీ. చిత్రకూటాద్రిఁజేరి యా♦చెంత విడిసి
వెంట శత్రుఘ్నుఁడే తేర♦ వెడలి పర్ణ
శాలఁజొచ్చి శ్రీరామ ల♦క్ష్మణుల సీత
నెఱఁగి దీవెనలనుబొంది♦ యొదఁగ లంగి. 59

చ. పలికెనమస్తభోగములఁ ♦ బాసిమహావిపినస్థలంబులం
దలయుచుడయ్యెచుందిరుగ♦ నయ్యెగదా యెటకేగె మీనవో
త్పలరుచి దేహకాంతులు సు♦ధానిధిఁగేరెడి మోములీరులు
న్నలువకు నేమిచేసితిమొ♦ నాఁటిభవమ్మున నేఁటికక్కహా. 60

క. అనిపనవిపనవియేడ్వఁగ। నినకులుఁ డోదార్చిపలికె♦నేలయ వెల్లన్
జనకుండాదిగ సుఖులరె। వినిపింపుమనంగ నతఁడు♦ విహ్వలుఁడగుచున్. 61

శా. అన్నా యోరఘురామ నీవిటు లర♦ణ్యావాసముం జేయరా
నన్నాఁడే మమునందఱన్విడిచి స్వ♦ర్గారోహణుండయ్యెనా
నన్నన్నాయని భూమిపైఁబొరలి మూ♦ర్ఛాయత్తులైలేచియో
యన్నా చేసితి మెంతద్రోహమిది య♦న్యాయంబహో దైవమా. 62

మ. అనియిట్లేడిచి యేడ్చి యాఅడలి యా♦యభ్రాపగం జేరి ల
క్ష్మణ సీతాన్వితుఁడౌచు రాముఁడు మృత♦స్నానంబు గావించు కొం
చును పైతృక్రియలొర్చి తీర్పఁగ వశి♦ష్ఠుండప్డు తోడ్తెచ్చి ని
ల్పిన యమ్మువ్వురితల్లులం బొదివి తే♦లెం దుఃఖవారాశిలోన్. 63

గీ. పదపడి వశిష్ఠుఁడోదార్పఁ♦ గదలి యచట
నుండి యుటజంబునకువచ్చి♦ యోర్వలేసి
దుఃఖమునఁ దండ్రిముచ్చటల్♦ తొడరితొడరి
చెప్పికొనుచుండి రొకకొంత♦ సేపుగూడి. 64

మ. భరతుండాతఱిఁగేలిమోడ్పులను దే♦వా రామభూపాలకా
కరుణింపంగదె పట్టభద్రుఁడయి భా♦గ్యశ్రీలచేమించు ని
ద్ధరఁబాలింపవె రావె పోవుద మయో♦ధ్యం జేర నాఁడస్సుఁడా
తరమే తండ్రియనుజ్ఞ దాఁటుటకు స♦త్యశ్రీకి లోపంబగున్. 65

గీ. కానఁ బదునాలుగేఁడు లీ♦కరణి నడవి
లోవసింపక తీఱదె♦యుంగుదుగదె
బుద్ధిమంతుఁడవీవు నో♦ముద్ధతమ్ముఁ
గుఱ్ఱయనిన మోమును వాంచి♦కొనియె నతఁడు. 66

రాముఁడు భరతునకు పాదుకలొసంగుట.

చ. అపుడు వశిష్ఠుఁడో రఘుకు♦లాగ్రణి భక్తజనానురాగివీ
విపుడిటఁ డిట్లువేఁడె నటు♦లేర్పడఁ గష్టమె యేనెఱుంగుదున్
నిపుణతఁ దప్పకుండ మఱి♦యిన్ననునట్లనె చూచికొంచుఁగా
శ్యపి భరియింపఁ బాదుకల♦నైన నొసంగుమ నత్కృపామతిన్. 67

గీ. అనిననట్లనె కానిండ♦టంచు నొసఁగ
దానిభరతుండు నాదలఁ♦ దాల్చికొంచు
నేగి భద్రగజంబుపై♦నిడి యనుజ్ఞ
గాంచి నిజసోదరాదులఁ♦ గలసి వెడలి. 68

గీ. చని భరద్వాజు దర్శించి♦ జరిగినవనిఁ
దెలిపియనుమతివడసి య♦త్తైరవుదాఁటి
గుహున కిదియెంత చెప్పి♦చేకొనుచు వాని
నుతులఁ జేరె నయోధ్యజ♦నుల్ నుతింప. 69

క. ఈరీతి నయోధ్యాపురిఁ। జేరుడు నంతఃపురంబుఁ♦జేర్చి జననులన్
ద్వారములంగాపిడె భట। వారము శ్రీరామ శూన్య♦పట్టణమునఁ దాన్. 70

పాదుకాముఖమ్మున భరతుండు రాజ్యమేలుట.

గీ. ఉండుటకురోసి యా♦నచివ్రొత్తములయ
నుమతివడసి నందిగ్రామ♦మమరఁ జేరి
పాదుకాముఖమ్మున రాజ్య♦భారమునిచి
రేడుగడయయి ప్రజల♦ భరింపుచుండె. 71

వ. అంత నచ్చటఁ జిత్రకూటమ్మున. 72

గీ. రాఘవుఁడు చిన్నవోయి భ♦రతుఁడుపోవు
దారిపట్టులఁ జూచుచుఁ♦దండ్రి నాత్మఁ
దలఁచి వగచుచు నిదియేమొ♦ తెలియఁబడదు
కలఁకఁ బొందెను డెందంబు♦ నిలువదయ్యె. 73

వ. అనిన యన్యోన్యానురాగమ్ములతో మునులం గలసిమెలసి యుండుతఱి వచింప

నందుఁ గులపతియను ఋషిశ్రేష్ఠుం డోరఘూత్తమా యెంతపరీక్షించిన నీయం దనాచారాశౌచాధర్మంబులలో నేదియుఁ గొంచెం బేని గానంబడ దిక్కడ రక్కసు లిక్కరణి నొనరింపుచుండు రదికతంబున నిప్పు డివ్వటు డిగి యనతి దూరమ్ముననున్న ప్రాచీనమునుల యాశ్రమమ్మున కేగుదు మీవును నట్లనె యొనర్పుమనినఁ జిత్రకూటాద్రిం బాసి కులపతియను ఋషిపుంగవుంగూడి భార్యా సోదరులతోడ రఘూత్తముండు. 74

రాముండు ప్రాచీనమున్యాశ్రమముం జేరుట.

మ. చనియయ్యాశ్రమమంది యత్రిముని భూ♦జాతానుజా యుక్తుడై
ప్రణుతుల్ చేసిన నానియాత్మ జగతిం♦ బాటించి ప్రేమించి పూ
జనసత్కారములందఁ దన్విమలిత్ష్మా♦జాత స్సుమిత్రాత్మజున్
మనముప్పొంగఁగ సత్కరింపుచు రఘు♦క్ష్మాపాలుతో నిట్లనున్. 75

క. అనసూయ యీమె ప్రీతిన్। జనకజ కఖిలేతిహాస♦ శాస్త్రనిదానం
బునఁ దృప్తిం బొందించుం। గనుమ తపస్విని ననంగ♦ గాకుత్స్థుఁ డొగిన్. 76

క. వినుమా జానకి యనసూ। యను దర్శింపుమ యనంగ♦ నతిభక్తిఁ దప
స్వినిఁ జేరి మ్రొక్కె సీతన్। జనకసుతన్ దశరథస్నుషన్ రామసతిన్. 77

గీ. అనినఁ గన్నులనద్దుచు♦ నబల తెలిసె
వచ్చితివె నీవు గూడ నీ♦ వనములకును
భర్తతోఁ గూడి నీ నతీ♦త్వంబు నకును
దెచ్చుకొంటివి వన్నె నా♦ యిచ్చ మెచ్చె. 78

వ. మఱియు. 79

క. పతిగతిగా నమ్మిన దు। ర్గతికెప్పుడు పోలుగారు♦ పతియే దైవం
బతివకిదె మహామంత్రం। బితరం బే మున్నదమ్మ♦ యెఱుగని దిటపై. 80

వ. అని యనేకవిధంబులగు ధర్మంబులం దెల్పుచు నీవివాహక్రమం బిసుమంత యేను నెఱుంగనైనను సవిస్తరమ్ముగ నాకర్ణింపఁ గర్ణంబులు గుతూహలంబు నొందుచున్నయది గాన నాక్రమ్మవ్వవె యొప్పుబోఁడి యని పలుకనొఁగాకని యజ్జానకి. 81

క. జనకునిలాంగలి పద్ధతి। ననుబెకలించికొనిపుట్టి మనిలి నతనిచే
ననువుగ శివువిల్లువిఱుచుట। నినకులమణి పెండ్లియాడె నెఱిగితె తల్లీ. 82

గీ. మఱియు నాచెల్లెలూర్మిళ మహిత యశుని
లక్ష్మణుని పెండ్లియాడెనా లక్ష్యమెంచి
యనఁ దపస్విని యనసూయ తనివిఁ జెందె
నంత సూర్యుఁడ పరదిశ కరుగుటరసి. 83

క. పులుగులు గూండ్లం జేరెఁ। గలువలు వెలుగొందెఁ గుందెఁ గమలాకరముల్
వెలుఁగులు తఱగె దిక్కులు। దలకొనియె న్నింట మృగవితానయు రేఁగెన్. 84

క. మునిజనుల హోమధూమము। లినుమడియై దిశలఁగ్రమ్మె నింతీ నేనుం
గనుమందు నిచటనుండెదె। జనపాలకుఁ జేరనీవు చనుమా వినుమా. 85

గీ. అనినయట్లనె జానకి యరిగివిభున
కంత వచియింప సంతోషమంది రాత్రి
యంతగడిపియు వఱువాతనైనవచ్చి
సమయమెఱిఁగి హోమాదులు జరుపఁబూని. 86

గీ. మునిపదంబుల కెఱఁగ దీవెనలనిచ్చి
యయ్యరాక్షస భరితమౌ యడవికాన
ఫలములకునేగు నత్తపో వరులఁగూడి
చనుమ యింకొక్క కాననమ్మునకు ననిన. 87

గీ. అట్లనే వెంట లక్ష్మణుం డవని పుత్రి
నడచి రాఘవార్యుండుఁగ నడవికేగు
మౌనిచంద్రులతోఁగూడి మాన్యుఁడగుచు
నామునీశ్వరు వీడ్కొనె రాముఁడపుడు. 88

మ. సురరాడుష్ణీషనూత్నరత్న రుచిరా శోభాంఘ్రికంజాతసుం
దరమంజీర ఘణంఘణక్వణన నాదభ్రామణార్ధిద్వరే

శరవశ్లాఘ్య వచః ప్రకీర్ణనిఖిల ప్రాపంచికా డంబరా
శరదభ్రప్రతిభ ప్రభావిభవ వర్ణ్యాలోక సత్ప్రాంబరా. 89

మాలిని. సురుచిరమణిహారా సోమతేజశ్శరీరా
పరిహృతరిపుజాలా ప్రార్థితానందశీలా
వరదకరసరోజా భక్తమందారభూజా
సరసనుగుణవశ్యా సంపదుద్వృద్ధయాస్యా. 99

గద్య॥ ఇది శ్రీమద్ధయగ్రీవ పదారవింద మరంద నిష్యందేందిందిరా మందా నందాయ మానమానస శ్రీమదాపస్తంబసూత్ర భారద్వాజగోత్ర పవిత్ర బెహరావంశపయఃపారావార పూర్ణ సుధాకర వేంకటదాశరథిపౌత్ర రాధాకృష్ణ యపుత్ర విరచిత కుమారవిజయ గంగాపరిణయ పదరూప మైరావణచరితాది ప్రబంధజాల సరససద్గుణాలవాల సజ్జనవిధేయ లక్ష్మీనరసయనామధేయ ప్రణీతంబైన మధురామాయణంబను మహాకావ్యంబునందు సర్వంబును అయోధ్యాకాండము

సంపూర్ణము.

శ్రీ హయగ్రీవాయనమః.

మధురా మాయణము

అరణ్యకాండము.

శ్రీమత్కర పద్మాంకిత
　　చామీకర శంఖచక్ర సౌభాగ్యచర
ద్భూమిక సంశోభిత స
　　ద్భూమండల మండనా ప్రభూతురగాస్యా. 1

వ. అవధరింపు మటుపిమ్మట. 2

గీ. గణ్యము సకలమౌని శరణ్యమసుర
గణనిరోధితాగణ్యము ఘనవిపినవ
రేణ్యముగనియె దండకారణ్యము రఘు
కులవరేణ్యుఁ డత్రిముని వీడ్కొనుచు వేడ్క. 3

రామచంద్రులను ఋషు లాదరించుట

మ. కనియయ్యాశ్రమ శీమసాచ్చియరుగం గా నందు మౌనీంద్రు లి
చ్ఛను వీక్షించియు ముందుగాఁజని నమస్కారంబులం జేసిమా
కనుకూలించెడు పర్వమట్లగుఁగద య్యా మిమ్ముదర్శించుటన్
ఘనులిచ్చోవసియింపుఁడీదినము నాఁగం బోయి రాతీరునన్. 4

గీ. చనిన నప్పార్థివులమౌని చంద్రులుచిత
సత్కృతులఁదన్పి వల్కి రంజలుల నొగ్గి
రాజగురుఁడవు తండ్రివి ప్రభువవీవె
విష్ణువంశమున గల్గు జిష్ణువీవె. 5

గీ. కానలవసించినను గిరి♦గహ్వరములఁ
దిరిగినను జానపదములఁ♦ బురములందు
నిలిచినను నీకు నొక్కటే♦ కలిమి లేమి
భూభరమ్మును ధరియింపఁ♦ బుట్టుకతన. 6

గీ. అట్టి నీయనుగ్ర♦హంబుఁ గోరుచునున్న
వారమయ్య దేవ♦ పరమపురుష
యనుచు నభినుతింప నారేయి♦ యటనుండి
వేగినంత నెయట♦ వేడ్కఁగదలి. 7

శా. ఘోరాకార మృగాభిభూతమయి కా♦కోలాది పక్షివ్రజ
క్రూరారావవిభేదితాఖిలదిశా♦కుంభీంద్ర శబ్దగ్రహం
బై రాత్రించర బాహుపాటిత సమ♦స్తానోకహోరుద్రకాం
తారంబైదగు నొక్కపేరుటడవిం♦ దారేగుచో నచ్చటన్. 8

రామచంద్రుల విరాధుండు బాధించుట

మ. నయనాంతగ్గత రక్తధాతుపరికీ♦ర్ణాడంబరాస్యుండు ని
ర్భయుఁడుగ్రోత్కట దీర్ఘదంష్ట్రిపటలా♦స్పందచ్ఛిదానేకసో
దయరక్తగ్రసనుండహార్యవిజిదుద్యద్దేహసైల్యప్రభా
వ్యయుఁడైనట్టి విరాధుఁడుక్కుచెడగా♦ బాధింప గర్జింపుచున్. 9

చ. కరములు చాచిపట్టి జన♦కాత్మజఁ జంకను బెట్టియార్చుచున్
ధరకదలంగఁ గ్రేళ్ళిడుచు♦ దాశరథుల్ వెఱగందఁ గైకొనం
బరుగిడివచ్చు రక్కసుని♦ పట్టునఁజిక్కి భయంబు నొందు న
త్తరుణిరఘూద్వహుండరసి♦ తమ్మునితో ననె నిట్లుదీనుఁడై. 10

చ. అనుజుఁడనే ధనుర్ధరుఁడ♦ నయ్యునజీవుఁడనయ్యు నూరకుం
టినిగద చూచుచుండియెప♦డెంగద బాధలు సీతవీనిచే
ధనరహితంబు తండ్రిమృతి♦ ధాత్రిజనొప్పిని జెందుటెంతయున్
మనమెఱియంగ నిన్నియొక♦ మాకిలభించె నదేమిపాపమో. 11

గీ. అనిననో రామచంద్ర వీఁ♦డనఁగ నెంత

యింతదుఃఖింపఁబనియేమి♦ యిదిగో చూడు
మనిధనుర్వల్లిసారించి♦ యార్చిపేర్చి
వ్రేయఁగా జానకినిడించి♦ పాయకతఁడు. 12

చ. కరముల రామలక్ష్మణులఁ♦ గట్టిగ నుక్కడిపట్టి నిల్వఁడా
రరుణసుధాంశుబింబయుగ♦ మయ్యుదయాద్రిఁబలెన్ వెలింగి దు
ర్భరకరవాలధారలను♦ బాహువులంబడఁ గూల్చిరొమ్మునన్
శరములుగ్రుచ్చినంబడె ని♦శాచరుఁడుద్ధతిఁదూలి భూమిపై. 13

విరాధుండువచ్చి రామచంద్రులకు హితవుఁజెప్పుట

వ. ఇట్లు విరాధుండుపడి. 14

ఉ. నాదగుశాపమువ్విడిచి♦ నాడఁగదయ్య భవత్కృపన్ మహా
త్మాదయయుంచు మద్దివి♦నందెదగందరువుండనయ్య నే
శ్రీదునిశాపభారమునఁ♦ జిక్కితి నిన్నిదినంబులిట్లు పెం
పేదియె తుంబురాహ్వయుఁడ♦ నిప్పుడు మాప్రభునాజ్ఞ తీఱఁగా. 15

వ. అనిమఱియు నీయరణ్యమనేక క్రూరరాక్షస మాయామయమ్మై యుండుంగా
వున నిచ్చట నుండం బాడిగాదుగాన నిద్దరినున్న శరభంగు నాశ్రమంబున్
జేరుటయకర్జంబేను నిత్తనువుం డించి నానిజాకృతియగు గంధర్వ నాకారం
బున నేగెద నిక్కళేబరం బిచ్చటం బూడ్చివేయుండని విన్నవించుకొని దేహం
బునుడించి తానేగె నంత నక్కళేబరం బచ్చటం బూడ్పించి సీతాలక్ష్మణసహి
తుండై శరభంగు నాశ్రమంబున కేగుచున్నంత నమ్మునిసత్తముం డరసి. 16

చ. ఎదురుగవచ్చి తోడ్కొని♦ యేగిసపర్యల నాచరించి కొ
న్నిదినములుంచె నప్పుడు సు♦తీక్ష్ణుని సత్కృతులంది మెచ్చుచున్
ముదమునమాందకర్ణముని♦ ముచ్చటలవ్వని కుంభజాశ్రమం
బెదురుగఁగానరాసరవి♦ నేగెను దన్నుతులంది యంతలోన్. 17

క. ఖగపతిజటాయువెదురుగ। నగపడురాఘవులమ్రొక్కి♦ యగపతిఁగనబం
దుగుఁ దనమున కలరుచు సాం। పగు పంచవటంబుఁ జేర♦ నరిగియునచటన్.

రామలక్ష్మణులు పంపాతీరమ్మున వసించుట

ఆ.గీ. సరవి నొక్కపర్ణ♦శాల లక్ష్మణుఁడు ర
ఘూద్వహు ననుమతిని♦గొని ఘటించి
దానికెడముగాను దగఁజిన్న యింకొక్క
యిల్లుగట్టుకొని వ♦సించెఁదాను. 19

వ. ఇట్లు వసియించి లక్ష్మణుండు. 20

తే.గీ. అడవిఁగల కందమూలాదు♦ లరసితెచ్చి
ప్రతిదినంబు సీతారామ♦ భద్రులకును
సఁగుచుఁ దత్పరిచర్యలఁ♦ జరుపుచుండె
భక్తిఁదప్పక యెప్పుడా♦ పజ్జనిలిచి. 21

వ. అంత నొక్కదినంబున లక్ష్మణుండు. 22

జంబుకుమారుండు మడియుట

మ. ఫలమూలాఁదులగోయఁ బోవుతఱి సం♦ప్రార్థించు మౌనీంద్రనాం
ఛలనీడేర్పఁగ వేణుకుంజమిలపైఁ♦ జక్కంబడఁగొట్టఁగా
నెలమింబొంది నుతించి రక్తపసులం♦దీక్షించెఁదా రక్తధా
రలజొత్తిల్లుచుఁ జచ్చియున్నయధము♦ రాత్రించరు న్నివ్వెఱన్. 23

వ. ఇట్లు కాంచి. 24

గీ. ఈమునీశ్వరుఁ డెవ్వండొ♦ యేమిసేయ
డెంతపాపంబు వచ్చెనొ♦ కిందువలన
ననుచుఁ గడువిచారమ్ముతో♦డను గుటీర
మునకరిగి యన్నతోవచిం♦చిన నతండు. 25

గీ. వచ్చి యిదియేమనఁగ మౌని♦వర్యులార్య
వినుము జంబుకుమారుఁడన్♦ దనుజుఁ డితఁడు
తండ్రి పగఁదీర్పఁగా నిట్లు♦ తపసివేష
మున వెదురుపొదఁడాగియుం♦ డెనుగడంగి. 26

వ. మఱియు. 27

క. ఇతఁడతిదుర్మార్గుండై। గతిఁగానని హానిజనులఁ♦ గాఱించెడువాఁ
డతులుఁడు లక్ష్మణుఁడివ్వడు। బ్రతికించెన్ మమ్మువీనిఁ♦ బరిమార్చికృపన్. 28

—శూర్పణఖ జంబుకుమారునొద్దకువచ్చుట—

వ. అనిన సంతోషమ్మునఁజని రామభద్రుండు తనదుకుటీరంబుఁజేరి తమ్ముని వి
చారంబువాపి సీతాసమేతుండయి సుఖమ్మున నుండెనంత, నక్కడ నారక్క
సునితల్లియగు శూర్పణఖ కుమారున కాహారంబుఁ బట్టికొనివచ్చి చచ్చియున్న
యక్కళేబరంబుఁజూచి మూర్ఛిల్లిలేచి. 29

గీ. అక్కుమారుని నక్కన♦ నానియాని
యెవరు నిన్నిట్లుచంపిరి♦ యేమిసేయు
దెందుఁజొత్తును నాతండ్రి♦ యెన్నికష్ట
ములనుబొంది నిన్గంటినో♦ ముద్దుకుఱ్ఱ. 30

క. అనిపనవిపనవియేడ్చుచు। మునులకడకు నేగినాదు♦ పుత్రునినెవరి
వ్వనసీమఁజంపిరొ వచిం। పనిచో మిము బలిమిఁబట్టి♦ భక్షింతునిదే. 31

క. అనిగొడలవ్వళింపుచుఁ। గనుఁగవఁ గోపాగ్నులొలుకఁ♦గాఁ గైకొనఁబోఁ
గనిగడగడలాడుచు ని। ట్లనితెల్పిరి మునిచంద్రు లందఱొదుగుచున్. 32

—:శూర్పణఖ ముక్కుసెవులు కోతబడుట:—

క. చంపెనొక రాచబిడ్డఁడు। తెంపఱినై యెటకరిగెనొ♦ తెలియదనంగాఁ
గెంపుఁగదుర మోమునవిపి। నంపుందెరువునసె శూర్ప♦ణఖ చనియెదుటన్. 33

వ. ఒక్కపర్ణశాలంగని యందు నన్యోన్యానురాగంబుల సరససల్లాపంబులఁ బొ
ద్దుఁబుచ్చు సీతారాములయుండంజేరి యిక్కన్నియ నెక్కముద్దగ్రమింగి యీ
సుకుమారమారసుందరుండగు రాజకుమారుని వరియించి సుఖమ్మున నుందునని
డెందంబునన్ దలంచి యిట్లనియె. 34

క. మీరెవ్వరొ తెల్పుఁడియన। నారాముఁడు తెలియఁజేసె♦ నటపైనృపుతోఁ
దారావణు చెల్లియలన్। నారీజనతిలక శూర్ప♦ణఖయను దానన్. 35

చ. వలచినయన్నిమార్గములఁ♦ బ్రాపించఁజూచెద సంగమంబులో
పల నొకపేదకన్నియకుఁ♦ బాల్పడి నీవిటులుంట సౌఖ్యమే
తలఁపుము నేఁడమిద్దియలఁ♦ దల్పమునన్ ననుఁగూడి వేడుకల్
సొలుపరగాకపొందు మను♦బోధనలన్నియు రాముఁడిట్లనున్. 36

క. నినుఁబోలెడు వరుఁడదె ల। క్ష్మణుఁడాతనిఁ బొందుమేగి♦ సర్వసుఖంబుల్
గొనుమని దెల్పిన దానవి। మనమునసనుపొంగి పొంగి♦ మసలక చనుటన్. 37

మ. కనిభూపుత్త్రిపకాలునన్ నగవెనన్♦ గన్నెఱ్ఱగం జేసియా
మెను మిగ్గంగంబెడబొబ్బలంబఱచ భూ♦మీనాథుఁడీక్షించి ల
క్ష్మణునాజ్ఞనముఁజేయ దానువిదమీ♦ కాపుప్పులందీసుకన్ ర
మ్మనిలాలింపుచుఁ గోసెముక్కు సెవులా♦యన్తాసిధారన్వడిన్. 38

వ. ఇట్లు. 39

—:శూర్పణఖ జనస్థానంబునఁ జేరుట:—

గీ. పరిభవంబంది రోజుచు♦ వాయువేగ
మునన భోపేధిఁబట్టి య♦ద్దనుజకాంత
చని జనస్థానమున సము♦స్తాసురాళి
సేవలందు ఖరాసురుఁ♦ జేరినిలిచి. 40

గీ. పొరలి పొరలి యేడ్వఁగ మోస♦పుచ్చి రెవ్వ
రిట్లు నిన్ను స్వప్రంతగ♦ నెఱుఁగఁ బలుకు
మతనిబట్టి మల్లార్చెద♦ ననిన కలతె
ఱంగుఁ దావినిపించె వి♦నంగ నపుడు. 41

పంచపాది॥ మ. ఖరుఁడుగ్రుండయి దండతాడిత భుజం♦గశ్రీఁగనింజాలె దు
ర్వారస్ఫారతారరవంబుఁజేయుచు భట♦వ్రాతంబు రప్పించి యి
త్తకుణీరత్నము చూపునట్టి సగరున్♦ దర్పోద్ధతింద్రుంచి న
త్వరలీలం జనుదెందుపొండని వచిం♦పన్ యుద్ధసన్నద్ధులై
కరమర్థిన్ మును చుప్పనాతినదువం♦గాఁబోయి రయ్యానతిన్. 42

—:ఖరుడంపు సేన రామచంద్రుఁడు ద్రుంచుట:—

గీ. అంత రాముండు వచ్చున♦య్యసురసేన

ననతిదూరానఁ బొడగాంచి♦ యనుజకంటె
వికృతదానవితనవారి♦ వీరదైత్య
వారముంగూర్చికొనిమన♦ పైనిఁగొనుచు
వచ్చెనదెముందుగాఁ బగ♦పట్టియునుచు. 43

క. అగపడని చాపశరములు। తగఁగొనిమొనరుగను గొంత♦ దవ్వేగియమీ
రగవడుదురె నాయెదుటన్। బగమాలిసుఖానఁబోయి♦ బ్రదుకుఁడనంగన్. 44

క. కోపాటోపంబున న। బ్బాపాలుంగదిసిపోరఁ♦ బూనినఁదాబల్
రోపంబుల రూపంబులు। మాపెన్ రక్కసులుమాడ♦ మంటఁగలియఁగా.

ఆ.గీ. అపుడు చుప్పనాతి♦ విపుల దుఃఖంబును
బట్టలేకయుండె♦ బాదికొనుచుఁ
గంటనీరుగాల్వ♦ గట్టగా నేడ్చుచు
జని ఖరాసురుఁగని♦ యనియెనిట్లు. 46

—శూర్పణఖ మగుడ ఖరాసురుం జేరుట—

క. నీవంపిన సైన్యంబుగ। గావించెఁగ భస్మముగను♦ గాస్మక పంక్తిన్
నీవిచ్చోనుండక పొ। మ్మా వారిజయింపశక్తి♦ యలవడకన్నా. 47

వ. మఱియు దానవకులాంతకులయి రామలక్ష్మణసంజ్ఞల దశరథక్షితీశు గర్భం
న మనుష్యరూపమ్మున జనియించిన మహాపురుషులందు రాముండు భూలోక
మాతయగు సీతం బరిణయంబంది తండ్రియనుజ్ఞఁ దీర్పఁ దపసివేషముఁ ద్రో
యనీసోదరులంగూడి వనమ్మునకేతెంచితిరని వింటి నిట్టి మహాపురుషులంగెల్వ
నీభటులనసెంతే యింత మహాపరాక్రమవంతుండవై ప్రసిద్ధిం జెందిన నీసైనం
బోయి యజేయులగు వారిం జయింపనలవియె. కావున నీజనస్థానంబు విడిగి నొం
కేని పలాయితుండవయి బ్రదుకుటయె లెస్సయని పలుక నంత ఖరాసురుండు.

చ. అతులనెచూడు నాబలము♦ నజ్జభవాండము పిక్కటిల్ల న
ద్భుతరథఘోటకద్విపక♦దంబముడంబు గరాగ నేగి మ
చ్చటులధనుర్విముక్త♦ శరజాలముననన్ రఘురాము దార్చి ది
క్తటములఁ గీర్తి నిల్పెదను♦ చాళుము నీమదికోర్కె దీరఁగన్. 49

—ఖరుండు రామునిపై కేగుట, సేనలతోఁ జచ్చుట—

క. అని చతురంగబలంబులఁ। గొనిరాత్రించరుఁడువచ్చు♦ గోలాహలము
న్విని రాముం డనుజునితో। జనకజభద్రంబు♦ చనెద సమరమ్మునకున్. 50

చ. అనవుడు లక్ష్మణుండు జన♦కాత్మజ నొక్క గుహాంతరంబులో
నునిచి బహిఃప్రదేశమున♦ నుండె శరాసన బాణపాణియై
దనుజులమాయ లందకము♦ దమ్మునఁ దత్పరిచర్య సేయుచున్
జనినరఘూద్వహప్రచుర♦ శౌర్యబలమ్ముల నాత్మ మెచ్చుచున్. 51

వ. అంత నచ్చట. 52

మ. ఘనమౌర్వీధ్వని విహ్వలంబగుచు ది♦జ్నాగశ్రుతుల్ చీల్పమా
ర్గణజాత జ్వలనప్రరుద్ధగగన♦స్థ్సాదక్షుఁడై రాముఁడ
ద్దనుజానీకముఁ దాఁకె భీకరభుజో♦త్సాహప్రసారంబుచే
ననిలోద్ధూతమహాభ్రజాతమన దై♦త్యానీకినుల్ కూలఁగన్. 53

మ. ఖరుఁడా సేనను సేదదేర్చియు రఘు♦స్వాధీశు సంధించి దు
ర్భరశాతాశుగజాలముల్ వఱపఁదా♦రాదాకృతిం బేర్చి త
చ్ఛరముల్ డొల్లఁగ జేసి రక్కసుని వ♦క్షఃకుడ్యముం జీల్ప ని
ర్ఘరిణుల్ గ్రావము నాగ శోణితపు ధా♦ర ల్వెల్వడెం బల్వడిన్. 54

ఉ. తేరటుద్రిప్పి సారథి ప♦తిం గొనిపోవగ నంతదూషణుం
డీరసమూని సారసము♦ లెక్కిడియొక్కెడ హుంకరించి దు
ర్వారబలంబు నంగదియ♦ రామఘనంబు శరాంబుధారలన్
వారకముంప సైరిభము♦ భాతిగ నిల్చెఁ జలింపకత్తఱిన్. 55

చ. అలయికఁ దీర్చికొంచు ఖరుఁ♦ డార్చి శరార్చులఁ బేర్చి తాఁకె న
వ్వల నొకచక్కి దూషణుఁడు♦ బాహుబలంబున ముల్కలల్లె న
య్యలఘుఁడు తత్తదాశుగచ♦యాంతరసీమను నిల్చెఁ జుట్టున
గ్గెలఁకుల నేర్చుచుండఁగ జ♦లింపకయుండెడి కొండకైవడిన్. 56

వ. అపుడు. 57

క. గోలగోలమని గొఱియలకదు। పులకరణి దడంబువెడలి♦ పోరఁజూరంబె
బ్బులివలె రేఁగి పటాపం। చలుగ నఱిమియఱిమి రామ♦చంద్రుఁడు చంపెన్. 58

క. తుత్తునియలగుచు శవముల। మొత్తమ్ములు నల్లనాక♦ మునుగుచుఁ దేలెన్
నెత్తురులం ద్రాపుచును వి। యత్తలమున ఘూకచయము♦లల్లనఁ దిరిగెన్. 59

వ. మఱియు. 60

గీ. రుద్రునాకృతి శ్రీరామ♦ భద్రుఁడేచి
రొక్కవ్రేటున ఖరుమూడు♦ ముక్కలుగను
జక్కడంచియు దూషణు♦ నుక్కుమిగిలి
యక్కుఁదెగఁద్రొక్కి చంపి పె♦ల్లార్చినిలువ. 61

గీ. త్రిశిరుఁడను రాక్షసుఁడువచ్చి♦ తెంపఱియయి
యంపవానముంవంగ భ♦యంబు గనక
యడచిబెడిదంపుటలుగులఁ♦ బొడిచి పొడిచి
గడియలో వానిఁదెగటార్చెఁ♦ బుడమిఁ బడఁగ. 62

1933

ఆ. గీ. కరిసెవిరులవాన♦ మొరసెను దేవదుం
దుభులు మౌనితతికి♦ దొరసెఁ దనివి
శ్రీరఘూద్వహు జయ♦శీల మగణ్యమై
యల్లికొనియెదిశల♦ వెల్లిదముగ. 63

వ. తదనంతరంబ యయ్యాశ్రమంబులనున్న సంయమిప్రవరులమందానందం
బుఁ జెంది యారామచంద్రుల నాశీర్వదింపుచు నుండునమయమ్మున నచ్చటనుం
డి లక్ష్మణుండు సీతం దోడికొనివచ్చి రామచంద్రుపదమ్ముల కెఱఁగిన దీవించి సం
తుష్టాంతరంగుండై మునీంద్రులఁ దత్తదాశ్రమమ్ములకనిచి వారలవీడ్కొని
సీతాలక్ష్మణసహితుండయి పర్ణశాలం జేరి సుఖమ్మున నుండె. జనస్థానమ్మున నున్న
కొదువరక్కసు లుక్కుఁదక్కి పలాయితులైరి, కయ్యమ్మునఁ జావఁగఁ దక్కి
నవాఁడగు నకంపనుండను రక్కసుం డొక్కరుండతిత్వరితగతినరిగి రాక్ష
సేశ్వరుండగు రావణాసురుం గాంచి భయమ్మున వచియింప నోరాడక యూర
కుండి యతని యోదార్పన సేదదేరి యిట్లనియె. 64

హతశేషుండకంపనుండు రావణుంజేరుట

గీ. దశరథక్ష్మాధినాథుని♦ తనయుఁడు రఘు
రాముఁడు తనసోదరు సుమి♦త్రాసుతుఁ బ్రియ
జనకజంగూడి మౌనివే♦షమున వచ్చి
పర్ణశాల వసించును♦ బంచవటిని. 65

గీ. ఖరముఖాదిరాక్షసకోటిఁ♦ గలన బొదివి
చంపె మిగతసైన్యము జన♦స్థానము డిగి
పాఱెనుబలాయతంబయి♦ వాని ఘోర
భుజబలోత్సాహసంపదం♦ బొగిలి పొగిలి. 66

గీ. అతనిమార్గణ నలవియే♦ యమునకైనఁ
బశుపతికినైన నిర్జర♦ పతికినైన
ధనువుసారించి సంగరం♦బున మొగంబుఁ
గెంపుఁగదురనిలువనోని♦లింపవైరి. 67

ఉ. అట్టిడలక్ష్మణుండు మొన♦యంగ వశంబె సమీకమందు నీ
వెట్టులనైనవారిని జ♦యించుట యిష్టమయేనినేర్పునం
బట్టియుసీత నెత్తుకొని♦ వచ్చినఁ దద్వరుఁడైన రాముఁడ
ప్పట్టునెచచ్చులక్ష్మణుఁడు♦ ప్రాణములన్వడిడించు నన్నతోఁ. 68

పంచపా. గీ. అనిన మంచిహితవుఁజెప్పి♦తనియు వాని
నాదరించి రావణుఁడు బ్ర♦యాణమై ర
హస్యముగఁబోయి నీచుఁడై♦నట్టి తనదు
పూర్వమంత్రి మారీచుని♦ పొంత కేగి
వినుతులంగొని యతని కి♦ట్లనియె నపుడు. 69

శా. సీతాలక్ష్మణయుక్తుఁడై యడవికిన్♦ శ్రీరాముఁడే తెంచి వి
ఖ్యాతిన్ బంచవటిన్వసించి ఖరము♦ఖ్యానీకినిం ద్రుంచె ని
ర్ఘాతాజిహ్మగపఙ్క్తి వానిగెలువం♦గం గష్టమౌఁ గాననా
సీతం దద్దయితన్ హరింప మడియుం♦ జెన్నారితాఁ దమ్ముతోఁ. 70

రావణుండు మారీచుని దుర్బోధచేయుట.

ఉ. ఇంతకుఁ దప్పలేదు మఱి యింకొక మార్గము వారిఁ ద్రుంపనీ
వెంతకునైన శక్తుఁడవె యెట్టి యుపాయముఁ బన్ని తెచ్చినా
చింతలు వాపెదో యనినఁ జేతులు మోడిచి నీతిఁ దప్పకే
కాంతముగా నతండు పలుకం గడఁగెం గడు భీతి నిట్టులన్. 71

శా. ఓ లంకేశ్వర యెంత మాట మదిలో నూహింపఁ దా మర్త్యుఁడే
జాలిం బొందదె నీమనంబు పులిమీసాల్ ద్రుంపఁగా నగ్నికెం
గేలం బట్టఁగ నాదిలక్ష్మి యది పంకేజాక్షి నా సీత నే
లీలన్నువు భరింతు విట్టితలఁపుల్ లేచాలు చాలింపుమా. 72

క. పరకాంత తల్లిగదయా। ధరణీసుత లోకమాత తగులన్నట్టిక
శిరము పఱియలై చావక। తరమా నిలువంగ నీకు దానఱవింటే. 73

గీ. అనిన మాఱాడకుండ రావణుఁడు మగిడి
తనదు పురమున కేతెంచి దైత్యకోటి
గొలువ నుద్ధోలగమ్మునఁ గొలువుదీర్చి
యుండఁగా శూర్పణఖ వాని యండ కేగి. 74

శూర్పణఖ రావణునితో మొఱ్ఱబెట్టుట.

క. నిలిచిన యావికృతాకృతి। నలజడితోఁ జూచుచుండ నసురుల్వినఁగాఁ
బలుకఁ దొడఁగెఁ గంటన్నీ। రొలుకఁగ నఱ్ఱెత్తియేడ్చి యుచ్ఛ్వాసలతోన్. 75

క. మే మెట్టి బాధ లొందిన। నేమనవిఁక నీప్రభావ మెందుకు నీవుక
నీమంత్రులున్న జాలును। స్వామి యోదనుజరాజ భాగ్యబిడౌజా. 76

క. అనను గ్రుండై రాముం। డన నెవ్వం డతనితమ్ముఁ డభిదానం బే
మినిజాకృతు లెట్టివి యీ। వ్వనమునఁ జరియింప నేమి పనియో దెలుపవే. 77

వ. అనిన నోలంకాధినాథ యీధరావలయమ్మున నయోధ్యాపురప్రభువగు దశ
స్యందన క్షితీశ గర్భశుక్తిముక్తాఫలంబులయి జనియించి రామలక్ష్మణసంజ్ఞ
లం బ్రబలి తండ్రియనుజ్ఞ నెఱవేర్ప రాముండు నిజపత్నియగు సీతంగూడి త

మ్మని నపర్యలందుచుఁ గలసి వనంబున కరుదెంచి యనేకమహర్షుల నుతులం బరితుష్టుండయి పంచవటిం జేరి నన్నిట్టుల విక్పతరూపిణిం జేసి జనస్థానమ్మున నున్న ఖరదూషణాది రాక్షసులనంప వానలనింపిచంపె, మఱియు నతనిత మ్ముం డట్టిడయే ముల్లోకమ్ములం గొల్లంగొను రూపలావణ్యమ్ముల విలసిల్లు నప్ప ల్లవాధరి సీత నంప్రాప్తించెనేని యెల్లసౌఖ్యంబులకుఁ గొఱంతయె, కావునఁ గయ్యమ్మున రామలక్ష్మణులం బరిమార్చి సీతనపహరించి సుఖించుటయకర్జంబు.

గీ. అనిన నమైకొనియతఁడు ప్ర♦యాణమై మ
గుడబిఱాన మారీచుని♦ కడకుఁ బోయి
చుప్పనాతివచించిన♦ చొప్పులెల్ల
నుడివి సీతనుదేఁబోవఁ♦ గడఁగుమనుచు. 79

రామునిశక్తులు రావణునితో మారీచుండు చెప్పుట.

క. మాయాబలుఁడవు నీకెన। యేయెవ్వఁడు దానవిప్ప♦ డీపనికైని
న్నేయంపెదఁ గావింపుమ। యోయయ్యాయనిన నాతఁ♦డొదుగుచుభీతిన్. 80

వ. కేస్తోద్భులఁగుఱంగటనిలిచి పవిత్రంబగు రామునిచరిత్రం బుగ్గడింపందలంచి దశకంఠుంగని. 81

మ. జయశీలుండగు రాముఁగన్గొనకవి♦శ్వామిత్రు జన్నంబు ని
ర్భయుఁడై విఘ్నమొనర్పఁగాఁ జనెడియా♦రక్షస్తతింగూడి యొ
క్కఁతెయుఁ న్నేనును బోయి చాఁబడితిఁ ద♦త్కాండానిలంబెత్తి యొం
తయు దూరమ్ముగఁదేరనానొడలఁ జైతన్యంబుఁ దప్పంగడున్. 82

ఆ.గీ. చిఱుతనాటివాని♦చే చేవలిట్టి వి
యిప్పుడెట్టిబల్మి♦ యేపుఁగల్గి
యున్నవాఁడొ తెలియ♦కున్నది సర్వము
నులతపోబలమ్ము♦ లలవడంగ. 83

తే.గీ. దండకారణ్యమందుఁదా♦ నుండునప్పు
డొక్కనాఁడేను నిర్వర♦ రక్కసులను
గూడిచనిన నయ్యిర్వురు♦ గూలిరతని
బాణముల నేనొకండనే♦ బ్రదికినాఁడ. 84

క. ఆనాటనుండి ప్రాణము। పైనాసన్నాలితపముఁ ♦ బన్నితినిటులం
గానభయాకులునన్ను। న్నావనిమెడకు నవసీకుఁ ♦ బాడియెతండ్రీ. 85

క. ఎటుఁజూచినఁ దానేనై। యటఁగనఁబడు దానగుండె ♦ లవియుఁగ భీతిం
బటిమచెడియె బుద్ధినిలువ। దెటులేఁగుదునయ్యావాని ♦ యెదుటకుఁ బ్రభువా. 86

రావణునకు మారీచుండు బుద్ధిజెప్పుట.

క. ఎవరీ చెడుబుద్ధులు నీ। చెవిఁబోసిరి నూతిమంచి ♦ చెడ్డలునీవై
నవిమర్శింపక పూనుట। నవివేకివె నైతివెంత ♦ యధికుఁడవైనన్. 87

క. సురలందఱు నీదగునను। చరులై వర్తింపరాజ్య ♦ సంపదలందా
మరతంపరగానుండితి। వరయుమ చెడిపోదుదీన ♦ నసురాధీశా. 88

క. వచ్చిన కాలపుమృత్యువు। తెచ్చితి వానీతనటుల ♦ తెంపరివై కా
ర్చిచ్చువనంబున్ వలెఁబోరి। పుచ్చున్ రాక్షసకులంబు ♦ భూపాలుఁడోగిన్. 89

క. కైక నెపంబేపనిగాఁ। గైకొని పిత్రాజ్ఞమీఱ ♦ కయె సత్కృపచే
లోకమ్ములఁ గాపాడఁగ। నీకరణిన్వచ్చిచేరె ♦ నీయడవులలోన్. 90

మ. అనమారీచునితోడ రావణుఁడు కో ♦ పాటోపసందీపితా
రుణనేత్రుండయి పల్కెనే కరణినో ♦ గ్రస్తన్ రాముఁడాచుప్పనా
తిని లెక్కింపక భంగపుచ్చె ఖరునీ ♦ దేశించిమల్లార్చె దూ
షణముఖ్యాసుర సైన్యమేర్చెదనదో ♦ స్సారంబ గణ్యంబుగాన్. 91

క. అట్టినురాత్ముంగదియక। యెట్టులువిడుతు నిదెచూడు ♦ మిప్పుడె తెత్తుం
బట్టియతని భార్యంగని। పెట్టుమ నాతోడరమ్మ ♦ వినునామాటన్. 92

రావణుండు మారీచునిపైఁ గోపగించుట.

క. రాకుంటివేని నిన్నుం। బోకారుతునవిన భీతిఁ ♦ బొందుచునతఁడా
కాకుత్స్థుచేతఁ జచ్చిన। శ్రీకైవల్యమగు నితని ♦ చేఁదెగుకంటెన్. 93

చ. అనితలపోయుచుందిలిను ♦ తాధిపునాత్మ ముదంబునొంద నే
ర్పునఁ గపటంపుమాయలను ♦ బొల్పరగా కగుపర్చుచుండియా

తని వెనువెంటఁ బంచవటి♦ దాపున కేగి చరించె నేణమై
జనకజ యిచ్ఛగింపఁగనుఁ♦ జాటుల దాఁగిలి మూతలాడుచున్. 94

వ. మఱియు. 95

క. ఇటునటుఁ దిరుగుచు మాయా॥ వటిమన్మారీచుఁ డిట్లు♦ పలుదెఱఁగుల న
క్కుటిలాలక సీతకు ఱిం। గటఁ జేరినఁ జూచి లేడి♦ గాభ్రమపడుచున్. 96

రాముఁడు మాయలేడిం బట్ట వేగుట.

ఉ. రాముని బిల్చిచూపి యను♦ రాగపడం గొనివస్తు నన్న నో
స్వామి కురంగవేషమున♦ వచ్చిన దైత్యుఁడు వీఁడు లేడి కా
దేమును చూడమేమనల♦ నెట్టుల నైనను మోనపుచ్చఁగా
భూమిజఁ జేరెఁ దేరఁ జనఁ♦ బోకుమటంచును లక్ష్మణుండనన్. 97

చ. అడిగినయట్టి వస్తువుల♦ నన్నియొసంగుట చేత సీతయీ
యడవి సుఖింపుచున్నది ప్రి♦ యంబుగ వీటసుఖించునట్లనే
పడఁతుక కోర్కెఁ దీరుపని♦ వానిదిజన్మమె పోయితెత్తుఁ ద
మ్ముఁడ విలుదెమ్ము మీవదినె♦ మోనము నొందక చూచుచుండుమా. 98

క. అనిమఱియిట్లనె లక్ష్మణ। దనుజుండే యైనఁ జంపి♦ తపసుల బ్రోతున్
ఘనమగు లేడి యె యైనన్। జనకజ తమిఁ దీర్తుఁ దెచ్చి♦ చక్కఁ దవడిన్ 99

మ. అనివిల్లమ్ములు పూని తానరుగుచో♦ నా లక్ష్మణుండయ్యయో
వినఁడాయెన్మఱిచెప్ప నేమనును దే♦ విం గావఁగా నుంచె వ
చ్చును ముప్పింత నెకన్నెఱంగినను ర♦ క్షోమాయలత్యద్భుతం
బని కాపుండెను సీతడగ్గర నపా♦ యం బేమిరానట్లుగన్. 100

రాముండు మారీచుఁ జంపుట.

వ. అంతనచ్చటఁ జనియా రామచంద్రుండు. 101

చ. శరమును బూని లేడి దెస♦ సాగిన నయ్యది ముందుముందుగా
దొరికిన యట్లు డగ్గరును♦ దొందరపాటును గేలుసాచినన్

జరుగును దూరదూరముగఁ జప్పుడువిన్నను గ్రుళ్లుదాఁటిఁ గ్రొ
మ్మెఱుపును బోలిమాయమగు♦ మెల్లనడాఁగును సందుగొందులన్. 102

క. ఈరీది నగ్గోలంకులఁ। దారుచు దారుచునుఁ బొదలఁ♦ దచ్చరమునకున్
జేరువమై కనుఁబ్రామున్। వారక వెంటాడు వెనుక♦ వచ్చుమెఱుంగున్. 103

మ. అపుడారాముఁడు మాయయేయనుచుఁ గో♦ పాయత్త సందీప్తుఁడై
విపులాజిహ్మగ మెక్కుపెట్టి గుఱివై♦ వేయంగ హాలక్ష్మణా
విపరీతంబగునంచుఁ గూలిపడెఁ బృ♦ ధ్వింద న్నిజాకారమే
రుపడన్ రాఘవుఁడక్కళేబరముఁ♦ దీరుంజూచి విభ్రాంతుఁడై. 104

క. ఆహహా దనుజులమాయలు। సహజమ్ముఁడు చెప్పవినక♦ శ్రమపడితిని నా
గృహిణి నటడించివచ్చితి। సహజన్ముండొకడెయేమి♦ జరిగించిరొగా. 105

క. అనివగచుచునుండఁగ న। ద్దనుజుఁడు ప్రాణంబువిడుచు♦ తఱినానార్త
స్వనమంతనె వీనులసో। కినసీతమఱందిఁజేరి♦ కెరలినచింతన్. 106

—:సీత లక్ష్మణు నిందించుట:—

క. మీయన్నకేమిమోసం। బాయెను హాలక్ష్మణయను♦ నార్తస్వరమ
త్యాయతమై వినవచ్చెం। గాయిదెవుడి కన్నుబెదరఁ♦ గాఁజొచ్చెఁగదా. 107

చ. మనము కలంగఁబాఱె నను♦ మాననుదోఁచెనదేమొ నీవువే
చనివిభుఁ జూచిరమ్మనిన♦ జాగిలిమ్రొక్కుచు నాతఁడిట్లనెన్
జనని విదేహపుత్రిమది♦ సంశయమందకు మాతఁడెన్నఁడ
ట్లనఁడు నిజమ్మునమ్ముమను♦ రాధము నార్తరవంబె వెల్వడన్. 108

క. మిన్నొరగి మీదఁబడినన్। వెన్నడిహరిహరులుతఱుమ♦ వెంపేదిమెతా
ఖిన్నుఁడయి దైన్యవాక్యము। లన్నెపరమాత్ముఁడాతఁడా♦ త్మంగనుమా. 109

క. అనవిని జానకిమనమునఁ। గనలుచు నీయన్నయట్లు♦ కడతేరను వే
చనుమన్న గదలవైతివి। ననునాసించెయొకదా ఘ♦ నంబేసకున్. 110

చ. అనవిని గుప్తకర్ణుఁడయి♦ యాతఁడెవంగడు దుఃఖమందియో
జనని యధర్మమిట్లనసి♦ కౌటులమాయలఁ జేరకుండ న

శ్రీ జీవన గ్రంథాలయము
తెలప్రోలు.

య్యనఘున నుజ్ఞఁగావుగడ♦ మైయిటులుంటి మహేలపాఁడియే
చనియెద నీకు భూతములె♦ సాయము చూడుమ యింక మీఁదటన్. 111

వ. అనిలక్ష్మణుండు వెడలి రామచంద్రుదెస కరుగుచుండు తెఱంగనంతకమున్న
మారీచుంగలసివచ్చి పొదలండాగి సమయమ్మును వేచియున్న రావణుండు. 112

—:రావణుండు సీతంగొనిపోవుట:—

మ. మునివేషమ్మునఁ బర్ణశాలకరుగం♦ బూఁబోఁడి వీక్షించి స
న్మునియే మోయని యర్ఘ్యపాద్యముల చేఁ♦ బూజింపఁగాఁ గొంచునం
తనె క్షేమాదుల గోత్రనామముల సీ♦ తాదేవిచేవించు రా
వణుఁడన్నే నిదె చూడు నాదుఘనరూ♦ పంబంచుఁ జూపింపఁగాన్ 113

మ. కని మూర్ఛిల్లినఁ బెల్లుతోనెఱవుగ♦ గంబట్టి యత్తేరునన్
జనకక్ష్మాధిపు పుత్రినుంచి వడిర♦ క్షస్స్వామి యాకాశ వీ
థిని గొంపోవుచునుండఁగాఁ దెలిసియా♦ ర్తిన్ సీత బల్ గుత్తుకె
త్తి నిజేశున్నదిందలంచుకొని తం♦ ద్రీభూతయై యేడ్చుచున్. 114

శా. అయ్యోవల్లభ యయ్యోమఱఁది క♦ య్యాళించి రక్షింపరా
రయ్యా యిత్తెడ దిక్కునాకెవరు మా♦ యాకారుఁడీరాక్షసుం
డయ్యో నన్నొక మిత్తియెత్తికొని య♦ న్యాయంబుగాఁ గొంచుఁబో
డయ్యెం జొచ్చియు మేనిలోనిలువకుం♦ డంబాసెడిం బ్రాణముల్. 115

క. అంటింబాపపుమాటలు। వెంటనె తత్ఫలముఁ గంటి♦ వెతబడినిన్ బో
మ్మంటిన్ లక్ష్మణ నవిన। కంటన్నీ పలుకు లిప్పు♦ డుంటింబాధన్. 116

—:సీతాదేవి విలపించుట:—

క. ఏటికివచ్చెఁ గురంగమ। మేటికిఁబుచ్చితిని నాథు♦ నేటికిఁ జెవుల
న్నాటెం దైన్యస్వర మపు। డేటికి చెడుతలపు పుట్టె♦ నేమందునికన్. 117

క. ఎవ్వరు నన్విడిపింతు రి। కెవ్వసితోఁ జెప్పుకొందు♦ నిన్నీచునిపై
నెవ్వరు గదియరు కంటికి। నెవ్వరు గనఁబడరు పాపి♦ నెకడఁ జొత్తున్. 118

క. అనివిలపించుచునుండం। గనివచ్చి జటాయువనెడి♦ ఖగపతి తల్లి

జనకజ వెఱవకు విడిపింతును జూడుము వీనిఁబట్టి ♦ త్రుంతునన్నిచుక్. 119

జటాయువు రావణునితోఁ బోరుట.

క. అనుచున్ రావణునోరీ దనుజాధమ విడువువిడువు ♦ దశరథసుతుప
త్నిని నేనుండఁగఁ బోనీ త్తునెవ్రత్తును గుత్తుకలను ♦ దుత్తునియలుగాన్. 120

గీ. ఇంతగర్వంబు నీకేల ♦ యిదిగో కాచి
కొనుమటంచుఁ జంచూపుటం ♦ బునఁ బెనంగి
పక్షవిక్షేపసంజాత ♦ వాతధూత
రథునిగాఁ జేసి తన్నిన ♦ రావణుండు. 121

క. బొటబొట నెత్తురు దొరుఁగన్ గటకటఁబడి యార్చిపేర్చి ♦ ఖగపతిఁ గవియన్
గటములదల్పుచు నాసాపుటములు వడిఁ జించిచించి ♦ పొడువ నతండున్. 122

క. సొమ్మసిలి తేచి నెత్తుట ముమ్మరముగ మునిఁగితేలి ♦ మూల్గుచు నయ్యో
సొమ్ములు విఱుగం దన్నె ఖగమ్మొక్కటి దీనిఁబట్టి ♦ కడతేర్తునిదే. 123

చ. అని వెడబొబ్బలం బొదివి ♦ యాఖగము న్నడబట్టి నుగ్రక్రిం
దనుఁబడఁద్రోయ నంతఁ బరి ♦ తాపము నొందుచుఁ జావకుండ ని
ల్చెను గొనయూర్పులొప్ప నవ ♦ లీల నిశాచరుఁ డాపెఁ గొంచుఁ బోఁ
జనిచని యొక్క కొండపయి ♦ జానకి సొమ్ముల మూల్గవైవఁగన్. 124

క. ఆవస్తువులంగని సుగ్రీవుఁడు దెప్పించియుంచెఁ ♦ గీశోత్తము చే
రావణుఁడు లంకఁ జేరెను దేవేంద్రాద్యఖిలసురలు ♦ తెగు నితఁ డనుచోన్.

వ. ఇట్లు చేసి. 126

గీ. త్రిజటరప్పించి యాసతీ ♦ తిలక నెపుడు
వలయుసామ్రాజ్యములఁ దృష్టి ♦ వఱచుచుండి
యొరులకగపడకుండఁగా ♦ నుంచుమనిన
నరిగె దానగోపురమున ♦ కావెఁ గొనుచు. 127

వ. అంత రావణుండవ్వార్త జనస్థానస్థులగు హతశేషసైనికుల కెఱుకపడం
గొందఱిభటులనంపి తానును మన్మథశరపీడితుండగుచు నంతఃపురంబుంజొచ్చి
సీతం జేరి. 128

—:అంతఃపురగ్రస్తయగు సీతతో రావణుఁడు తనకోర్కెఁ జెప్పుట:—

క. లలనా నావలపుల నిం। పలరం దీరుపుమ దేల♦ యడవులలోఁ గా
యలు నాకులు దిని బ్రదికెడి। పలువం గోరుచును నేడ్వఁ బనియే వినవే. 129

చ. అలరెడి భాగ్యభోగముల♦ నందుము పొందుము నన్ను సుందరీ
కలిగెను నేఁడు నీచెలిమి♦ గాంచెద నెల్లసుఖంబు లెప్పుడున్
గొలుతురు నాదునెచ్చెలులు♦ కూరిమిఁ బట్టఁపుదేవివంచు నిన్
మెలఁగుము నాకులోనయి భ్ర♦మింపకు మాతనిపైని నావుడున్. 130

గీ. సీత మొగ మెత్తి యోనీచ♦ ఖ్యాతిమీఱు
పఙ్క్తిరథుకోడలిని రామ♦భద్రు ధర్మ
పత్నిని సతీమణిని నన్ను♦ బల్మిఁ దెచ్చి
యిట్టిమాటల రట్టడిఁ♦ బెట్టదేల. 131

క. లంకారాజ్యంబును ని। శ్శంకన్ ధ్వంసంబు రామ♦ చంద్రుఁ డొనర్చున్
బొంకం బింకించును నీ। కింకం గతి యేదియోర్చు♦ మింతనె తెలియున్. 132

—సీతాదేవి రావణునిపై కోపించుట—

గీ. కండక్రొవ్వునఁ దెచ్చి త♦ఖండబలుని
రాముని బలం బెఱుఁగవె ఖ♦రాదిముఖ్య
రాక్షసులఁ బట్టి కొట్టెడి♦ ప్రదరమరయు
చున్న యది నీగళమ్ముల♦ నుచ్చిచీల్ప. 133

గీ. అనినఁ బదురెండు నెలలలో♦ జనకరాజ
పుత్రి నన్ను వరింపఁగ♦ బోధపరుపుఁ
డీయకొనకున్న భక్షింపుఁ♦ డిచటనుండి
చనుఁ డశోకవనికిఁ దోడి♦కొనుచు సీత. 134

క. నావిని రాక్షసవనితల్। పావనయగు సీత వెంట♦ వడిఁ దోడ్కొనుచున్
గావించిరి యట్లనె ర। క్షోవల్లభుఁ డిడినయాజ్ఞ♦ చూపాప్పంగన్. 135

వ. అంత నచ్చట. 136

లక్ష్మణుఁడు రాముం జేరఁబోవుట.

క. మారీచుం బరిమార్చి। యారాముఁడు వచ్చుచుండ♦ ననుజుఁడు ఖిన్నుం
డై రా నెదురుగఁ బొడఁగని। భీరుండై దుఃఖమాత్మఁ బెల్లగయంగన్. 137

క. ఘోరారణ్యమ్మునఁ గాం। తారత్నము డించివచ్చి♦ నాఁడను నన్నుం
జేరఁగ వచ్చెం దమ్ముఁడ। ఘోరకృతు లేమిమోన♦ మందించిరొగా. 138

క. అన్నారీరత్నము లే। కున్నం దను వేలయీయ♦యోధ్యారాజ్యా
త్యున్నతు లేలా యీచెవు। లన్నే నిపుడెట్టిమాట♦లన్విందునుగా. 139

క. అనిచింతింపుచు రా ల। క్ష్మణుఁ డంతట వానిఁ జేరఁ♦గ నియేమిది ల
క్ష్మణ జనకాత్మజ సేమం। బున నున్నదె నీదు రాక♦ మును దెల్పఁగదే. 140

క. నావిని సీతకుఁ దనకును। నావిధమంతయును దెల్ప♦ నయ్యో తండ్రీ
నీవైనన్ సైరింపక. కావలసినకోపమెల్లఁ♦ గనబఱచితివే. 141

క, ఆమె సుకర్త్ర న్విడువకు। మామోనము వచ్చునన్న♦ మాటైనన హా
నీమది నాటఁగ లేదే। యేమాయెను సీతయిప్పు♦ డెటనున్నదియో. 141

మ. నిలువం జాలవు గాదు పాపిని ముని క♦న్నంజూతునో లేదొ యే
పలలాదుం డెటువంటిమాయలను దు♦ర్వారంబుగాఁ బన్నెనో
తెలియం బోదని యుమ్మలింపుచును తం♦డ్రీభూత చేతస్కుఁడై
కెలఁకుల్ చూచుచుఁ దమ్ముని న్గలిసి యే♦గెం బర్ణశాలంగనన్. 142

వ. ఇట్లుచని. 143

సీత పర్ణశాలయందు లేమికిఁ జింతించి విలపించుట.

గీ. శూన్యగతినున్న యుటజంబుఁ♦ జొచ్చిచూచి
సీతఁ గానరామికిఁ జింత♦ చేతఁ బొగిలి
చిచ్చుఁ దరికొన్న యడవిలోఁ♦ జిక్కియున్న
పులుఁగుకరణి నేడ్చుచు మది ♦ దెలివిదప్పి. 144

గీ. తమ్ముఁడ యిదియెగద యయో♦ధ్యాపురంబు
భరత నామీఁద గోపంబుఁ♦ బడఁగ నెల

వీకుఁ దమ్ముఁడ నేఁగానె♦ నాకు నన్న
వీ వెగవ యేది యీమెట్టు♦ త్రోవ చెపుమ. 145

గీ. అనిననిటుల మనోభ్రమ♦ నందకయ్య
శాంతినొందిన పనులెల్ల♦ జక్కఁబడును
నీమహాత్మ్యాతిశయములు♦ నీవెయెఱుఁగ
వఖిలలోకాధినాథుఁడ♦ వగుట యరుదె. 146

క, అనియిట్లు హితవైనర్చుచు। జనకజ వెదకుచును బోవు♦ జాడల నొకచో
టను జాఱిపడిన సొమ్ములఁ। గని లక్ష్మణు నిట్టులనియెఁ♦ గాకుత్స్థుఁ డొగిన్. 147

ఉ. తమ్ముఁడ లక్ష్మణా యిదె ని♦దానముగాఁ గనిపెట్టవయ్య యీ
సొమ్ములు సీతవే నిజము♦ చూడుమ రక్కసులామెఁ బట్టి ప్రా
ణమ్ములు దీసి యొక్కమొగి♦ నంజుడు సావడినల్లఁ ద్రావి మో
దమ్మున నందఱుం గిరికి♦ దా యిఁక నేటికి నాశలందఁగాన్, 148

క. అనిపనవిపనవి యేడ్చుచు। ననుజుండును దానుగూడి♦ యవ్వలికేఁగం
గా నయ్యాపిరిఁ దోడనె యుం। డినయట్టి జటాయు వగప♦డి నొకచోటన్. 149

—:రాముండు జటాయువునకు స్వర్గంబిచ్చుట:—

గీ. దానిరక్కసుఁడే యని♦ తలఁచుచుండ
నదిజటాయువనెడి విహ♦గాధినాథుఁ
డనురఘోత్తమ సీత న♦ద్దనుజ రాజు
రావణుఁడు గొనిపోవ నే♦ డ్రోవఁగాచి. 150

ఆ.గీ. పోరిపోరి వానిఁ♦ బోవనీయక యుండ
నఱిగి నాదు ఱెక్క♦ లంట నఱకఁ
బడిన నాతఁడా పె వడిగొని♦ పోయి యా
లంకఁజేరనరిగెఁ ♦ గొంకలేక. 151

క. నీవు విచారింపకు మో। దేవా కయ్యమున వానిఁ♦ దెగ దృంచియు సు
శ్రీవిభవుఁడవై సీతా। దేవిం గైకొందు♦ వెల్లదిశ లలరంగన్. 152

క. అని చెప్పి యా జటాయువు। చనిపోయిన నానికగ్ని♦ సంస్కారములా

ర్తి నొనర్చి యంతఁ జనిచని। దనుజనయోముఖి నిమ్రించి♦ తగునద్దారిన్. 154

వ. వెడలిపోవుచున్న సమయమ్మున రక్కసుండు. 155

గీ. వదనగుహనుండి పైకి వె♦ ల్వడిన ఘోర
కహకహార్భటి దిక్కుల♦ గలివగుల్ప
యోజనాయత భుజముల♦ రాజసుతులఁ
దొడరె జంఘారహితకబం♦ ధుం డొకండు. 156

రాముండు కబంధుఁ గొట్టుట

గీ. తొడరి యయ్యిర్వురను భయ♦పడక రెండు
చేతులం బట్టి త్రిప్పిన♦ భీతులగుచు
నెట్టకేలకు వారును♦ దిట్టచేతి
కొట్టి రాతని భుజములు♦ గుడిసిపడఁగ. 157

వ. అప్పుడు. 158

ఆ. గీ. కదలమెదల లేక♦ కన్నెత్తి చూచుచు
నెవరొ మీరలు వచి♦యింపుఁడనిన
రామలక్ష్మణులము♦ రాక్షసాధమ సీత
వెదుకవచ్చినాము♦ వెతలఁబడుచు. 159

గీ. అనిన దనుజుండు మీకృప♦నైతి శాప
ముక్తుఁడను గాన నీకట్టె♦ ముందుగాను
పూడ్చివేయుఁడు మీకొక్క♦ బోధ దివ్య
దేహమున నే వచింతును♦ దెలియఁగలదు. 160

క. ఔఁగాక నియాకట్టె। న్వేగమె పూడ్వంగ గగన♦ వీధి నిలిచి తా
నీగతిఁ బల్కెను రావణుఁ। డాగరితం గొంచుఁబోయె♦ నయ్యావడిగాన్. 161

కబంధుండు హితోపదేశము చేయుట

ఉ. ఒక్కని తోడు పాటొదవ♦కున్నను వానిజయింపలేరు మీ
రొక్కడ లంకలోనునిచె♦ నుగ్మలి నొక్కటి చెప్పెదన్వినుం

డికక్కడ ఋశ్యమూకమున♦ కేగుఁడి యచ్చట వాలిచేతిపో
రెక్కువయోటసూర్యసుతుఁ♦ డేగి వసించెను మంత్రిసేవ్యుఁడై. 162

ఉ. ఆతనిచెల్మిఁ జేసిన మ♦హాకపిసేననతండు గూర్చునం
తేతగు సేనఁ బోనడిచి♦ తెంపరియై దశకంఠుద్రుంచియా
సీతను దోడికొంచు జయ♦శీలమెలర్ప నయోధ్యఁ జేరి వి
ఖ్యాతిగ రాజ్యభూతులను♦ గాంతువు చింతలడింతు వెంతయున్. 163

వ. అనిమఱియు. 164

చ. సకలఫలద్రుమంబులఁ బ్ర♦శస్తముగాఁ దగుఁ బశ్చిమాశఁ జో
నికటతటంబు నన్వికచ♦ నీరజకైరవ ముఖ్యసత్సుమ
ప్రకరమరంద మత్తమధు♦పభ్రమణస్వర భీతహంసరా
ట్ప్రకటితమౌ సరోవరము♦ పంపయనందగు పేర నొప్పెడున్. 165

గీ. అందుఁ జేరియు సుగ్రీవు♦ ననునయించి
చెలిమి వాటింపఁ గార్యంబు♦ జేయు నతఁడు
సందియము లేదు మీకృపా♦నరణి నేను
దివ్యరూపంబుఁ బొందితిఁ♦ దెలివిఁ గంటి. 166

గీ. అనుమతి నొసంగుఁడీ యేగ♦దను దనువను
వాఁడఁగాఁ మగుఁడను మునీ♦శ్వరుల నెల్ల
బాధపెట్టుచునుండఁగాఁ♦ బార్థివేంద్ర
స్థూలశిరుఁడను నొకతాప♦సుండు గాంచి. 167

క. ఈవికృతాకృతిఁ గోరిన। నీవిటులనె యుండుమన్న♦ నేఁ బ్రార్థింపం
గావై దేహిని వెదుకం। గా వత్తురు దాశరథుల♦ఖండోద్ధతి చేన్. 168

గీ. నీభుజమ్ములు ఖండింప♦ నీనిజస్వ
రూప మప్పుడు వచ్చును♦ రూషిగాను
నమ్ముమని యదృశ్యుండయ్యె♦ నాఁడె యిందుఁ
జెనకి పోరాడ నేఁబోవఁ♦ గినిసి యతఁడు. 169

గీ. తనదువజ్రాయుధంబు చే♦ తనుగళంబు
శిరము కాళ్లకు బొట్టలోఁ♦ జేరునట్లు

గొట్టి బ్రహ్మవరంబుచేఁ♦ బట్టి దంశ
కయెదఁగన్నులు పొట్టమొ♦ గంబమర్చి. 170

గీ. యోజనాయత బాహులు♦యోజనిచ్చి
విడిచిచన నిన్నిదినము♦లవ్విధముగానె
యుండినేఁడు తావక కృప♦ నొందినాఁడ
శాపమోక్షణమంచుఁ దాఁ♦జనియె దివికి. 171

చ. తనుపరి రామలక్ష్మణులు♦ తత్కథితంబగు త్రోవఁబోవుచో
నెదురుగవచ్చి యాశబరి♦యిచ్చిన పండ్లను మెచ్చియామెకా
స్పదముగ మోక్షరాజ్యమిడి♦పంపను జేరి నిలింపులాత్మలో
ముదమును బొంది కన్గొనఁగఁ♦బోయిరి పొందగు ఋశ్యమూకముం. 172

క. శ్రీమద్భరదభ్రరుచి। భ్రామన్మృదులాంగ♦ సుందరావసనాంచ
చ్చామికర కరుణాకర। స్వామిసుర గాస్య♦ భక్తపాలనదక్షా. 173

ఉత్సాహ. భక్తలోక సర్వదేవ పాలకా♦ ప్రభావుకా
ముక్తిమార్గదాయకా ప్రబుద్ధ♦బోధనాయకా
ముక్తదురితపావకా ప్రభూత♦సురుచిరాంశుకా
యుక్తయుక్త భావబోధ♦ నోన్నత ప్రకాశకా. 174

గద్య॥ ఇది శ్రీమద్ధయగ్రీవ పదారవింద మరంద నిష్యందేందిందిరా మందానందాయ మానమానస శ్రీమదాపస్తంబసూత్ర భారద్వాజగోత్ర పవిత్ర వెహరావంశపయఃపారావార పూర్ణసుధాకర వేంకటదాశరథిపౌత్ర రాఘవకృష్ణయపుత్ర విరచిత కుమారవిజయ గంగాపరిణయ వదరూప నైరావణచరిత్రాది ప్రబంధజాలసరససద్గుణాలవాల సజ్జనవిధేయ లక్ష్మీనరసయనామధేయ ప్రణీతంబైన మఘురామాయణంబను మహాకావ్యంబునందు సర్వంబును అరణ్యకాండము

సంపూర్ణము.

శ్రీ హయగ్రీవాయనమః.

మధురామాయణము

కిష్కింధాకాండము.

శ్రీకర సుశ్రీకరరిపు
భీకర కరుణాకర బల♦భిన్మణికాచా
మీకరముకుటోత్కర న
త్యాకారవిహార శ్రీహ♦యగ్రీవహరీ. 1

వ. అవధరింపు మటుపిమ్మట. 2

ఉ. గ్రావసమానధైర్యులు శ♦రాననపాణులు రామలక్ష్మణుల్
నావిరి ఋశ్యమూకమను♦ పర్వతభూమిఁ జరింపఁ జూచి సు
గ్రీవుఁడు మానసమ్మున భ♦రింపని భీతిఁ గలంగఁ బాఱి య
చ్చోవసియింపనోడి తను♦జుట్టిన మంత్రులతోడ నిట్లనున్. 3

గీ. కేలవిండ్లమ్ములం దాల్చి♦ వాలిపనుపఁ
గపటఋషి వేషధారులై♦ కాననములఁ
దిరుగుచున్నారు గన్గొనఁ♦ దెలియుమీకు
ననినవారును గపులును♦ నరసి వెఱచి. 4

చ. పరువునఁ గొండ లెక్కి మఱి♦ పాదపముల్ విఱుగంగఁ ద్రొక్కి న
ద్దిరవులఁ బాఱి రంతు లిడి♦ త్రిమ్మరుచుండఁగ నాంజనేయుఁడ
య్యరుణతనూజుఁ జేరియు భ♦యంపడ నేటికి వాలియట్టి దు
శ్చరితుఁడు కాఁడు వారతని♦ శాసనముం గొనిరారు నమ్ముమా. 5

గీ. ధైర్యసాహసప్రజ్ఞలు♦ తవిలియుండి
యింతమాత్రనె వెఱపొంద♦ నేమి కార్య

మెట్టులగు మీఁది కార్యంబు ♦ లెఱుఁగవయ్య
భీరుసామ్రాజ్యభోగముల్ ♦ చేరవనుట. 6

మ. అనసుగ్రీవుఁడు వాలియాకృతులను ♦ ద్వ్యాపరోపంబులన్
గనినన్ నిల్చెనె ధైర్యమీవిభుఁడు వే ♦ గంబోయి వారెవ్వరో
వనులం ద్రిమ్మర నేమికారణమొ సం ♦ ప్రార్థించి కన్గొంచు ర
మ్మన నాఁగాకని భిక్షుకత్వమున డా ♦ యం దాఁజనెన్ వేశ్మిడెన్. 7

వ. ఇట్లుచని రామలక్ష్మణులం బ్రియవాక్యమ్ముల నగ్గించుచు హనుమంతుండు. 8

హనుమంతుండు రామచంద్రులకడ కేగుట.

క. రూపవిజిత మారులు శర। చాపనిశాతాసిముఖ్య ♦ సాధనపాణుల్
రూపితసంయమివేషుల। నౌపమ్యసలక్షణులు గు ♦ ణాకరుల హాహా. 9

క. వనులం దిరుగఁగ నేటికి। వినిపింపుఁడు మీర లెవరొ ♦ వినవేఁడితినే
హనుమంతుండన సుగ్రీ। వునిబంటన్ వచ్చితిం బ్ర ♦ భుననుజ్ఞగనన్. 10

వ. అనినవిని లక్ష్మణుం డిట్లనియె. 11

చ. దశరథరాజపుత్త్రులము ♦ తండ్రియనుజ్ఞను దీర్పఁగాఁదపో
వశగతినిల్లుగానలకు ♦ వచ్చితి మాతఁడు రాముఁడార్యహృ
ద్వశకుఁడు నేను లక్ష్మణుఁడ ♦ వింటివె యవ్విభుపత్ని సీత న
ద్దశముఖుఁడేము లేసతతి ♦ దార్కొని యెత్తుకపోయె నొక్కటన్. 12

ఉ. ఆయమనీయరణ్యముల ♦ నంతటరోయుచు వచ్చుచుండఁగా
నీయెడ కేగినన్ రవిజుఁ ♦ డచ్చటనుండును వానిస్నేహముల్
జేయఁగ నెల్లకార్యములు ♦ జేకుఱునంచు వచించి శ్రీసుతుం
డాయతశాపముక్తుఁడయి ♦ యభ్రపథమ్మున నేగెఁ దేరుతోన్. 13

వ. అనిమఱియు లక్ష్మణుండు. 14

ఉ. శోకశరణ్యుఁడీ రఘుకు ♦ లుం డిపు డన్యశరణ్యుఁ గాఁగొనం
బ్రోచుచువచ్చెఁ జూడుమని ♦ పైఁబడి యేడ్వఁగ నూరడించియు
స్తోకబలుండు వాలికపి ♦ సూనునిపై కడు తొ్రక్కి వాని సు
శ్రీకరరాజ్యభోగములఁ ♦ జేడెఁ బ్రగహించ నంచు చేన్. 15

క. సుగ్రీవుండును దుఃఖో। దగ్రుండై వచ్చియిటనె♦ డాఁగియున్నాఁ
డగ్రిమ మీకాతనికి స। మ్యగ్స్నేహంబొనర్తు♦ మదివెఱవకుఁడీ. 16

రాముండు సుగ్రీవునితో స్నేహమొనర్చుట

వ. అనిమఱియు హనుమంతుండు. 17

శా. ఆమీఁదం జగముల్ జయింపఁగల ర♦య్యామీకులోపంబె నా
నామాటల్ విని లక్ష్మణుండనె నతం♦ డాలింపుచుండంగ శ్రీ
రాముంగన్గొనినేఁడు సఖ్యమొనగూ♦ర్పన్వచ్చె సామీరి య
బ్భూమీజన్వెదుకంగ వానరబలం♦బుంబంచు సుగ్రీవుఁడున్. 18

చ. అనవిని రాముఁడాత్మఁ బ్రియ♦మందుచు మారుతి సత్కరించి యి
ట్లనె మిహిరాత్మజుండతఁడ♦హర్పతివంశ్యులమేము మాకునా
తనికిఁ జెల్మిఁ గూర్పఁదగు♦ దాతవు నీవయియుండ లోపమే
యనిలతనూజ యన్న హృద♦యమ్మున నుబ్బుచుఁ గార్యకర్తయై. 19

వ. వారలంగొడికొనుచు సముచితసంభాషణమ్ముల మనమ్మానందంబుం బొందఁ
బొద్దుపుచ్చుచు ఋశ్యమూకం బుత్తరించి మలయాద్రిం జేరిచి యంత హనుమం
తుండు. 20

చ. ఇనజునిఁ జేరి యిట్లనియె♦నెంగ కపినాయక నేఁడు రామల
క్ష్మణులను నీకు సఖ్యమున♦కై గొనివచ్చితి నీమనోరథం
బొనరుట కేమి భాగ్యము జ♦యోన్నతిఁ గాంచెదువందు రాముఁడ
న్నను పితృవాక్యపాలకుఁడ♦ నాదిగుణుండును సత్యసంధుఁడున్. 21

గీ. ధర్మవిదుఁ డాశ్రితజన వ♦త్సలుఁడు సద్గు
ణాకరుండు కృతజ్ఞుండు♦ నధికబల ప
రాక్రమాక్రముండుని♦ రంతరాంత
రాయశాంతుండు సామాన్యుఁ♦డే యతండు. 22

గీ. అట్టివానినెయ్యపుఁ జెల్మి♦ పట్టువడియె
నీకు నేమికొఱంత గ♦ణించిచూడు
మాతఁడీయడవులఁ బిత్రు♦నాజ్ఞఁ జేరి
సతినిఁ గోల్పడె నొకక్రూర రా♦క్షసునివలన. 23

గీ. అక్కటా తన నిన్నుఁ జూడంగ♦ నరుగుదెంచెఁ
గాననమ్ముఁ డవయి నీవు♦ వానికెదురు
గాఁ జని యభివందన పూర్వ♦కమ్ముగాను
సత్కరింప నర్హుఁడవన్న♦ నమ్మతించి. 24

ఆ. గీ. వారివలన భీతి♦ వాసి సామీరిని
గూడి యినజుఁడేగి♦ కోర్కెలలర
ప్రథనకర్కశు రఘు♦రాము సాగిలి మ్రొక్కి
నిలిచి కేలు మోడ్చి♦ పలికె నిట్లు. 24

మ. అవనీనాయక నీప్రతాపజయ స♦త్యాచారధర్మంబుల
ట్టివె సామీరి వచింప నిప్పుడవి విం♦టిన్ వేడ్కనీదర్శనం
బవుటంగంటి సమస్తరాజ్యసుఖ భా♦గ్యశ్రీలనన్యోన్యలా
భవిశేషమ్ములు నీకు నాకుఁగలువం♦ బ్రార్థించితిం జెన్నొకె. 25

గీ. భూపకులవర్య నమ్మిక♦ పుట్టఁగరము
చాపుమనఁగ నాఁగాకన♦ జనవరుండు
దానును బరస్పరముగ మ♦స్తకములంట
బట్టియాలింగనక్రియఁ♦ బడసి రపుడు. 26

వ. మఱియు. 27

చ. అనిలజుఁడింధనంబు లెన♦ యంగ మథించుటఁ గల్గునగ్నిన
ర్చనలిడి మండనూఁదుటఁ బొ♦సంగి ప్రదక్షిణ పూర్వకమ్ముగా
గనుజనివచ్చు గీలలను♦ గ్రాలెడు తజ్జ్వలనంబు సాక్షిగా
ననరిచి రాత్మలం బ్రమద♦ మొందుచు సఖ్యము ముఖ్యమై తగన్. 28

వ. ఇట్లన్యోన్యానురాగమ్ముల ముఖ్యసఖ్యమ్ముం జేసి యొకరినొక రీక్షించుచుండ
సమక్షమ్మున రఘుక్షితీశుంగని సుగ్రీవుండు. 29

సుగ్రీవుండు రామునకభయంబిచ్చుట.

గీ. వాలిబొందకు సీత సీ♦పాలికి నవ
లీలభూపాల తెత్తు నీ♦కేలతాలు

మేలసునుకొనగలవు♦ నమేళనంబో
నన్నుఁ గోరికలందీర్తు♦ నేర్తుఁబగళ్ళ. 30

వ. అని మఱియు. 31

చ. జనకజ మింటిదారిని ద♦ శాననుఁ డెత్తుకపోవుచుండఁగా
మనముఁ బెగల్చు దుఃఖమున♦ మాఱలుగుస్వినకండ నేడ్చుచుం
జనిచని ఋశ్యమూకనగ♦ సానువునంబడవైచె సొమ్ము లె
ల్లను గొనజెంగునన్ముడిచి♦ లజ్జ మెుగఁబట్టుత్రిప్పివేయుచున్. 32

క. ఆముల్లె భద్రపఱిచితి। స్వామీ విశదపడఁ జూడ♦ వచ్చునటంచు
న్రాము నెదుట నుంపింపం। గా ముల్లెన్విప్పిచూచి కాకుత్స్థుఁడెదన్. 33

ఉ. హాయను సీతసీతయను♦ హాజనకాత్మజ యెందుఁబోయితే
నాయమె నాయమే యనుది♦ నమ్మెుక వత్సరమయ్యె నయ్యయో
నాయెడ నున్న నెయ్యము గ♦ నంబడ నంపితె నీదుభూషల
య్యోయను మూర్ఛమున్గ దెలి♦ వొందును గుందును గ్రందనుండగున్. 34

వ. అనంతరంబ కఱంగటఁ గటకటంబడి కన్నీటిధారలన్ దొప్పదోఁగుచున్న
తమ్మునింగని రామచంద్రుఁడు. 35

పంచపాది చంపకము.

కనుఁగవవిచ్చిచూడుము స♦ గంబయి భూషలకాంతితగ్గనా
జనకజఁ బాసిమావలెనుఁ♦ జయ్యన దైత్యుఁడు కంటఁబట్టచో
సునిశిత విక్రమక్రమణ♦ సూచనలేర్పడ నిష్టుమార్తు మా
ర్గణతతి వెల్లిగొల్పుచును♦ గల్లములెల్లను డొల్లజేసి పు
త్తునజహారాదులడ్డపడఁ♦ దూరనఁ బారుచుఁ గేరిదాటుచున్. 36

వ. అని మఱియు. 37

ఉ. రక్కసుఁడెత్తికొంచుఁ జన♦ ప్రాణము నిల్వక యెంతయేడ్చితో
చక్కెరబొమ్మ కొమ్మ కను♦ జాడల నూపదెదేల రాఁగదే
చక్కని యుత్తరీయమ♦ నిశాచరుఁడేచెన రాచబిడ్డపై
నెక్కడనైనఁ దెల్పఁగద♦ వే సుకుమారికి దూరమైతివే. 38

వ. అని విలపించుచు రక్కసులెక్కడఁ బట్టిభక్షింతురోయని యనుకొనుచుండ
నంత సుగ్రీవుండు. 39

సుగ్రీవుఁడు రాముని బోధించుట

మ. నరపాలోత్తమ శోకమున్విడువుమా♦ నామాట మన్నించుమా
ధరణీపుత్రి సురారి రాజపురికై♦ త్యక్తశ్రీలమక్ష్యంబునన్
గరమార్తింబడి తూలియున్నయది శ♦ క్యంబౌనె యెవ్వాని క
త్తరుణిన్ముట్టఁగ నీపదాబ్జయుగళ♦ ధ్యానంబునందుండఁగన్. 40

ఉ. పుత్తను సైన్యమున్విడుకఁ♦ బొత్తన గూర్తును నీకునాకెకున్
దత్తరపాటుఁజెందకు మ♦ ధైర్యమవార్యపు శౌర్యవీర్యసం
పత్తుల నుజ్జగించునను♦ వాక్యము పెజ్జలు చెప్పవింటివే
యుత్తము నాపదల్గడియ♦ యుండునె క్రిందగుఁజెందునైవడిన్. 41

చ. తృణమయమైన త్రాటినొక♦ దీపమునన్వెలిగించికొంచు వా
ర్ధిని జముఁడేర్పఁగోజల ని♦ ధిస్థితిఁదగ్గునె యెన్నడేఁని భీ
షణతరభాను నంశువుల♦ సంపదలాఱునె మీఁదికెత్తి దూ
ఱినెగయఁ జిమ్మఁబూనిన ఫ♦ లించునె గొంతెమ కోర్కెలెవ్వియున్. 42

క. కావున రావణుకోరిక। లేవియగున్ఫలమిఁక♦ దేటికివెఱవన్
దేవాయని యశ్రులు సు। గ్రీవుఁడు తనకేలనొత్త♦ రీతింగనితాన్. 43

క. అనెనో కపికులవర్యా। నినుఁబోలిన బంధుఁడెవఁడు♦ నీహితవున నా
కును నాపది దుఃఖము నీ। తను వెదుకఁగ నెట్టులగునొ♦ దయతలఁపగఁదే. 44

క. నీవాంఛలఁదీరుతు నవి। యేవియొ వచియింపుమయ్య♦ యిప్పుడయన సు
గ్రీవుఁడు గాంతున్ రాజ్య। శ్రీవిభవంబితని కతనఁ♦ జెందుదుసుఖముల్. 45

క. అనియనుకొని తనమంత్రుల। యనుసరణిం బలికెనిట్టు♦ లందఱువిన నీ
వును నేనుంగలసిన నిం। ద్రునినైనంగెల్వ నరిది♦ రూఢిగవింటే. 46

గీ. సీతవెదికెడిపనియెంత♦ సీతజీవు। నిగను రావణుఁజేయుట♦ నగ నదెంత
నన్నునేఁ జెప్పికొననేల♦ నాగుణంబు। లెట్టివో యెఱులవలన♦ నెఱుగఁగలవు.

క. నేవేసితోఁజెలిమిం। గావించుట సురలకోను♦ గాంచితివన్నా

గీ. నేను బాలింపుచున్నంత♦ లోనె యాతఁ
డాగిరిగహ్వరంబు వెడలి♦ యరుగుదెంచి
మించి నాభార్యను బరిగ్ర♦ హించినన్నుఁ
వైకిఁ దఱిమె రాజ్యమునుండి♦ వట్టుఁబట్టి. 64

వ. అని మఱియు. 65

క. ఆమాయావిజనకునిన్। భీమోగ్రాకారు దుందుభిం ద్రుంచియు ను
ద్దామ ప్రౌఢిదలిర్పఁగ। గామీటె న్వాలి గోటఁ గండలు దొరుగన్. 66

క. మీటినఁ దద్గాత్రమ్మొక। వేఁటున యోజనము పొడవుఁ♦ బెల్లెగయఁగ న
ప్పాటున నెత్తురు దొరిగెను। గాటముగా ఋశ్యమూక ఘనశైలమునన్. 67

క. మాతంగుండను నొకముని। యాతటమున నుండి చూచి♦ యనిమెమహోగ్రం
బై తవుల నిట్లొనర్చిన। ఘాతుకుఁడిగ్గిరిని నెక్కఁగాఁ♦ గడతేఱుఁగ. 68

వ. అని యమ్మునీంద్రుఁ డిచ్చిన శాపభరమ్మున కుమ్మలింపుచు నిగ్గిరిం జేరకుండు నని
తలంచి వాలికొల్తలలకోర్వక యిటులం డాగియుంటి మీచిత్తంబున్న తెఱంగె
ల్లఁ దెల్లంబుగ విన్నవించుకొంటినని మఱియు. 69

క. దుందుభికళేబరము మీ। టందగు నవ్వాలిఁ♦ జంపుటకు నర్హుండం
చుం దలఁపననినఁ గొనగో। టం దశయోజనము లరుగ డాయుచు మీటెన్. 70

వ. అంత. 71

మ. కని సుగ్రీవుఁడు నంతసింపక ర♦ఘూత్తము పాల శుష్కించిపో
యిన శల్యంబుల తెట్టగా నిమఱియం♦ దేమున్నదో యయ్యయ
న్ననుదోశ్శక్తిని సప్తతాలములపై♦ నాటంగ నొకమ్ము వై
చినఁ బర్ణమ్ములు దుల్చి వచ్చి పొదిచొ♦చ్చెన్ భూగిరుల్ వ్రచ్చుచున్. 72

వాలిసుగ్రీవుల ప్రథమయుద్ధము

వ. అప్పుడు సుగ్రీవుం డానందంబునం బొంగి రామ నోమహాత్మా నీవెంతకైనను
సమర్థుండవే యని వినుతింప రాముండతని నాలింగనమ్ము నర్చి నీకపిబలమ్ముతో
డం గూడి కిష్కింధాపురమ్ముం జొచ్చి వాలి యుద్ధమ్మునకు వచ్చునటుల చేయు

ము. నేనును నీతోడ నివచ్చి పయిని డాఁగియుండి సమయమ్ము వేచి వాని బరిమార్తునని చెప్పి తానును వెడలివచ్చి యొక్క తరుషండం బాశ్రమంబుగ నేర్పఱిచికొనియుండె, సుగ్రీవుండును గిష్కింధకుం బలమ్ములతోడం జేరి యార్చినంత.

మ. లలినా నాదము దిగ్విభిత్తుల గల్పన్వాలియాలించి ని
స్తులబాహార్బటి నార్చి పేర్చి కడఁకన్ సుగ్రీవుపై దాఁటి బె
బ్బులి లేగం బలె బట్టి బాధపఱుప న్మూర్ఛిల్లి తా లేచి గుం
డెలమధ్యంబిడి గుద్దులం బొడిచి కాంక్రిందింపంగ నవ్వాలియున్. 74

చ. తొడిబడకుండఁ బట్టి యిలఁ ద్రోముచు రువ్వుచు నప్పళించుచున్
బడిబడి యెత్తివైచుచు గుబాలున ఱొమ్మునఁ గుమ్మిరుమ్ముచున్
బొడువఁగ నోర్వలేక పెడమోమిడి యయ్యినజుండు రాముని౦
బొడగనఁ దానుసందియము బొందుచు నెవ్వరి నేయకుండినన్. 75

చ. ఇనజుఁడు రక్తధారలు మెయిం బ్రవహింపఁగ రాముఁ జూచుచున్
జనియెను ఋశ్యమూకమను శైలముఁ జేరఁగ నంత రామల
క్ష్మణులటకేగఁ జూచి యనసాగెను నమ్మిక యింత చేసిన
న్నణఁచెడి వాలినేమి యన వైతివి ద్రోహివి చాలు రాఘవా. 76

క. దయతలఁచి వాలివిడువఁగ। నయమే వచ్చితిని యిట్లు నాథుఁడ నగుచున్
బయిపయిఁ జూచుచుఁ జూపిన। దయయిదియే దీనికన్న ధర్మము కలదే. 77

గీ. అనినను సిగ్గుపెంపు చేతను మొగంబు
వాంచికొని పలెక్కఁ బోలిక పట్టలేక
యూరకుంటి నీకతనికి నుడలు తొడలు
శిరములురము లొకటియై యే కరణిఁ బోల్తు. 78

గీ. ఎల్లి కయ్యమ్మునకు నీవు వెళ్లునపుడు
లక్ష్మణుఁడు గజపుష్పమాలను గళాన
వేయునది గుఱిగాఁ గొంచుఁ బోయితేని
వాలిఁ గూలుతు నొకకోల లీలఁ గనుమ. 79

వాలికి తారబోధచేయుట.

గీ. అనినఁ దత్పుష్పమాల నట్లనె ధరించి
వాలితో యుద్ధమొనరింప వానరాళిఁ

గలసి మరునాఁడుచనియె♦ నక్కపివరుండు
మొనసి మునుపటివలెనె♦ రాముండుచనియె. 80

వ. ఇట్లుచని కిష్కింధంజేరి రండు రఘురాముం డత్తరుషండంబు నాశ్రయించి
యుండ యుద్ధమ్మునకు సుగ్రీవుండు కాలుంద్రవ్విన. 81

ఉ. వాలిసమగ్రకోపుఁడయి♦ భానుజుపైఁదొడరంగఁబోవ న
వ్వాలికిఁదార యడ్డపడి♦ వల్లభయుద్ధము నేఁడుచేయఁబో
మేలొనఁగూడ దేమనిన♦ మించినదెబ్బల నిన్న వ్రాఁబు యీ
నేళ నెవచ్చుకెల్లఁగని♦ పెట్టఁగలై నుకరుంటనేగ దా. 82

గీ. అాఁగదునివల్లవింటినే♦ నావిధమ్ము
లార్తినొందుచు రఘురాము♦ నాశ్రయించె
నటరఘూద్వహుఁదొడరఁగా♦ నానెశూలి
కైన హరికైన విందుకైన♦ కైన వింటె. 83

ఆ. గీ. అట్టివానిచెల్మిఁ♦ బట్టి యిట్టులవస్సెఁ
బోవఁగూడదిపుడు♦ బుద్ధికలిగి
యినజుపాలతనికి♦ నేర్పడ నిచ్చియు
మనుట మేలునుమ్ము♦ మనకుఁ బ్రభువ. 84

వ. అట్లుగాదేని. 85

గీ. కానకఁగొనిపోయి శరణన్నఁ♦ గాచు రాముఁ
డట్లుగాదేని నిఖిల రా♦జ్యంబు విడిచి
దూరదేశమ్ములంజేరఁ♦ బాఱమేలు
గాని సీతమ్ముఁబాధింపఁ♦ గాదుమేలు. 86

గీ. అనిన నన్నెల శ్రీరాముఁ♦డని నడంచు
నతనికేనేమిచేసితి♦ నన్యుమెగ్గ
ధర్మవిదుఁడార్యవంగ్యుఁడౌ♦ దార్యవంతుఁ
డిద్ధతేజుండు లోక స♦మృద్ధయశుఁడు. 87

చ. ఇనజుఁడు యుద్ధరంగమున♦ నీగి మఱిస్వసి పార్తిపుఁగానమిక్ష

మనమున నవంతుదుస్ మిగుల మానము మాలుప రామచంద్రుఁ జే
రెను ఘనమేమి యేనటుల భృత్యుని పోలిక సేవ కాస్థితిన్
గనెద నెయన్య వీరునిఁ దెగం బరిమార్చెదఁ గాక దర్పదన్. 88

మ. అనుచుం దారను వీడుకొల్పి తన బాహాశక్తి విఖ్యాతిగా
నిజజుం డైకొని వీఁక దాఁకుటకుఁ దా నేతేర సుగ్రీవుఁడా
య్యనఁ బైపైఁ గయిదోయినంటకయె చుట్టాడంగ రాముండు బా
ణనిపాతమ్మున వాలిఁ గూలిచెను బ్రాణమ్ముల్ గలంగం గడున్. 89

వాలి రాముని దూరనాడుట

వ. ఇట్లు నేలం గూలిన వాలి కనుంగవ నశ్రువులొల్క నేడ్చుచు రాఘవుం గని యి
ట్లనియె. 90

మ. కలనన్ శత్రునితోడఁ బోరఁ గడఁగం గాఁ బొంచి నన్నేటికి
ట్టులు చెండాడితివయ్య యేమి కడగండ్లం బెట్టితిన్నీకుఁ గే
వలమన్యాయము గాదె చావునకు నావంతైనఁ జింతింపఁ గో
మలు నానందను నంగదు న్విడిచి రామా యెట్టులేనుందునో. 91

గీ. అనుచుఁ దనయుని రప్పించి తనదు కంటఁ
గాఱు నశ్రుల నతని మొగంబుఁ దడిపి
కుఱ్ఱ యిటపైని నినుఁ జూడఁ గోర్కెలెల్లఁ
దీర నేఁడె ముద్దాడెదఁ దేటిచూడు. 92

వ. అని దుఃఖోద్రేకమ్మునఁ బలువిధమ్ములఁ గుమారు నక్కునం గూర్చి పరితపింపును
రామచంద్రు నవలోకించి. 93

చ. జనకజఁ గొంచుఁ బోయిన దశాననుఁ డన్నను నేను గాను మిం
చిన సకలేష్టభోగముల చేఁదగు రాజ్యవిభూతిఁ బాయఁ ద్రో
క్కిన భరతుండఁ గాను దిలకింప ధరావతి భోజ్యమైన పం
చనఖమృగంబుఁ గాను ననుఁ జంపిన నేమి ఫలంబు రాఘవా. 94

గీ. జనకజాతను దేరఁ బుచ్చిన దశాస్యు
వాలమునఁ జుట్టిపెట్టి నీపాలి కపుడె

తెచ్చిపెట్టెనె యందున్న♦ తెంపలీ నయి
సీతఁగొని తెచ్చి నీదరిఁ♦ జేర్పనటవె. 95

అని ప్రాణమ్ము లంతకంఠకు బలమ్ముతగ్గుచున్న నింకెద్దియు ననసేరక మిన్న
కున్న వాలింగని రామచంద్రుండు. 96

అనుజుభార్యఁ బరిగ్రహిం♦ చిన ఖలుండ
వడవిఁదిరిగెడి జంతువ♦ వౌటరెండు
దెఱఁగులను నిన్ను నేను వ♦ధించుటెల్ల
రాజధర్మ మెఱుఁగుదేను♦ రాజునగుట. 97

పొంచియైన స్వతంత్రించి♦ మించియైన
మృగయుఁడడవుల మృగములఁ♦ దెగనడంచు
నీవు శాఖామృగంబవు♦ నిన్నుఁద్రుంప
రాజనగు నాకు తగుధర్మ♦ మేజగాన. 98

ఎన్ని పాపంబులం జేసె♦ నేని రాజ
బాణహతిఁ జచ్చినను మోక్ష♦ పదవికలదు
గానఁ జచ్చితివీవు నా♦ కార్ముకమున
స్వర్గపదమందగలవు వి♦చారమేల. 99

అనవిని వాలి యారఘుకు♦ లాగ్రణి నీశరఘాత ఘోరవే
దనకు సహింపలేక కల♦ ధర్మముదప్పియు నిన్ను నంట నం
టిని చెడుమాట లాత్మఁ గరు♦ ణింపుమ కోపము చేయఁబోకుమా
యనుచుఁ గరమ్ములన్మొగిచి♦ యంఘ్రులఁ దాఁకుచు సోలుచుండగన్. 100

అప్పుడంగదాది వానరశ్రేష్ఠులుం దారమొదలగు గపికులస్త్రీలును చేతులం
గుండియలన్మోఁదికొనుచు దుఃఖావేశమ్మున రోదనమ్ముచేయుచుండ నందుఁదా
రప్రాణాతురుండగు వాలిం గేలం గాంగలింపుచు నిట్లు విలపించె. 101

తారావిలాపము

అనుజుని భార్యం జెఱచితి। వనుజుని పురినుండి వెడల♦ నడచితి వేసెం
తని బోధించిన వినక తు। లనందోదరి తొడరి యిట్టి♦ లాభము గంటే. 102

వ. అనిమఱియు సుగ్రీవుంగని. 103

క. అగ్రజుఁ జంపించితివి స। మగ్రముగా రాజ్యమేల ♦ మఱిసందియ మే
సుగ్రీవా నీపంతము। దగ్రతనెఱవేర్చికొంటె ♦ తగవరివిగదే. 104

వ. అనుచు రామచంద్రుంగని. 105

ఆ. గీ. అడవిలోను గాయ ♦ లాకు గూరలుదిని
ప్రొద్దుపుచ్చువానిఁ ♦ బొంచిపొడువ
నేల సీతవెదుక ♦ నెల్లదిక్కులకు భ
టాళినంపఁడె భవ ♦ దాజ్ఞ దాను. 106

క. నేనుశపించిన నంటక। మానునె నేసాధ్వినగుట ♦ మదినెఱుగుదుగా
జానకినెడబాయుచు నీ। ప్రాణమ్ములు విడుతువయ్య ♦ పార్థివచంద్రా. 107

గీ. అసురవరుఁ జంపితెచ్చిన ♦ నైనఁగాని
నీకుదక్కదు జానకి ♦ నిశ్చయంబు
భూమిఁజొరనిమ్మనుచుఁ జొచ్చి ♦ పోవునిజము
దాన దుఃఖించివిడిచెదు ♦ ప్రాణమీవు. 108

వ. అని తారశపియింప నంత నించుక తెల్విఁగొని వాలి రామచంద్రుంజూచి. 109

గీ. కనక శతపత్రమాల నా ♦ ఖండలుండు
నాకొసఁగె నీవుకొనుమిందె ♦ నరవరేణ్య
యిమ్ము సీతమ్మనకునొండె ♦ యెలమిమీఱ
నిడుమ సుగ్రీవునకునొండె ♦ యిదిగొదీని. 110

క. అనియిడఁదద్దామమ్మున్। గొని యాసుగ్రీవు నఱుతఁ ♦ గొల్పియు నవ్వా
లిని నింద్రపదవినొందుమ। చనుమ మదస్త్రంబమోఘ ♦ సంపదలిడదే. 111

వ. అని వచియింప నానందంబంది యయ్యింద్రనందనుండంగదు నూరార్చి. 112

క. ఇనజున ననుజ్ఞన్ మీఱక। మనుమా నాతండ్రినిన్ను ♦ మనుచునతండే
మని చెడివిధమున నిటపై। నను మరువుమ వచ్చెఁజావు ♦ నాకిదెగనుమా. 113

—:మృతుండైన వాలి కగ్నిసంస్కారాదు లొనర్చుట:—

వ. అనుచుం బ్రాణమ్ములండించిన నందఱొక్కమ్మడి ప్రక్కలొపె భోయిన నమ్మచుం

డే లక్ష్మణుండా సుగ్రీవునింగని యేల విలపించెదవయ్యంగద తారాదులం బుజ్జగించి వారును నీవునుం గలసి వాలికిం దహనాదిక్రియలొనర్పుమనిన వలయు సమస్తపదార్థమ్ములం నాంజనేయునిచేఁ దెప్పించి యక్కళేబరంబు వస్త్రమాల్యాభరణ గంధపుష్పాదుల నలంకరింపించి యుక్తక్రమంబునం గొనిపోయి చితిం బెట్టి యగ్నిసంస్కారమొనర్చి పంపాసరోవరమ్మున కృతస్నానులై తిలోదకమ్ములిడి పురమ్ముం జేరి ద్వాదశాహః కృత్యమ్ములు నిర్వర్తించి పరిపూతస్నానుండై సుగ్రీవుండంగదుం గూడి భటులు వెంటను బలసి నడువ రామచంద్రుపాలికేతెంచి ప్రాంజలులయి నిలిచియుండ నాంజనేయుండిట్లనియె. 114

క. జనవర సుగ్రీవుఁడు మీ। యనుమతిఁ బరలోకవిధుల♦ నవ్వాలి కొన
ర్చెనియతినుండెన్ రాజ్య। మ్మునకభిషిక్తునిగఁ జేయఁ♦ బూనినదుపవే. 115

వ. అనిన హనుమంతుని పలుకుల నాకర్ణించి యెదుట నిలిచియున్న సుగ్రీవుంగని రామచంద్రుండు. 116

ఉ. ఇప్పుడు వాల్గువత్సరము♦ లివ్విపినమ్ముల నుంటఁ దక్క నే
నెప్పుడునైన గ్రామముల♦ నిక్కలఁ జేరఁగ రానుకమ్మునీ
విప్పుడు పట్టభద్రుఁడ వ♦ హీనధరారమనొంపు మంగదున్
జెప్పినచొప్పు దప్పక యొ♦ చేయవలెన్ యువరాజుగాఁ దగన్. 117

క. చనుమా కిష్కింధా పుర। మునకుం దరుణంబువచ్చె♦ బుధులానందిం
పనియతిఁ దప్పక రాజ్యం। బొనరింపుము నేను రామి♦ నుందకువగలన్. 118

గీ. వర్షకాలంబు చనునంత♦ వఱకుఁ బగఱ
నణఁపఁగాఁ జనరాదంత♦ దనుక ననుజు
తోడ నిగ్గిరిగుహనుండుఁ♦ దొదపు సమయ
మరసి రమ్ము సేనలఁ గూడి♦ జరుగుమిపుడు. 119

—:సుగ్రీవుని పట్టాభిషిక్తుం జేయుట:—

వ. అనిన నట్లనెయని రామునను జ్ఞంగొని సుగ్రీవుండు సకలవానరవీరులు గొలువ సమస్తవిధమ్ముల నలంకృతంబయి శోభిల్లు కిష్కింధాపురమ్ముం జేరి తఙ్-రూపదేశానుసరణిఁ బరిపూతస్నానుండయి వివిధమాల్యాంబరాభరణ విశేషమ్ముల నశేషమ్ముగ నొప్పులగుచుఁ దత్పూచిత సింహచర్మాస్తరణ సింహాసనారూఢుం

డయి భేరీమృదంగాది శుభవాద్య వినోదమ్ముల నుప్పొంగుచు హాహాహూహూము ఖ్యు లంబరంబుం గప్పనుండ వారకాంతావధూటుల యాటపాటలుం బాటి ల్లునుండఁ బుణ్యతీర్థోదకమ్ములం గజగవయ గవాక్షప్రముఖు లభిషేకంబు చే యఁ బట్టాభిషిక్తుండై యున్న యయ్యినజునకుఁ గనకదండమండిత ధవళాతప త్రంబు నాంజనేయుండును ఛత్రచామరంబులు నలుండును దారుండునుఁ బట్టి నిలువ రాజ్యాభిషిక్తుండైన సుగ్రీవుం డంగదు నాలింగనంబు చేసి రాఘవునను మతియావ రాజ్యబట్టంబుం గట్టె, నందఱందు నానందంబొందఁ దారం బెం డిలియయి సుగ్రీవుం డార్యాను మోదమ్మున రాజ్యపరిపాలనంబు చేయుచుండె నంతట. 120

ఉ. ఆమలయాద్రి సీమమల◆ యానిలకంపిత చిత్తపస్కుఁడా
రాముఁడు జానకిందలఁచి◆ భ్రాంతిఁగలంగినఁ జూచిలక్ష్మణుం
డోమిహిరాన్వయాఢ్య మది◆ నోర్చుమరక్కసుఁ జంపుటెంత యా
భూమిజదెచ్చుటెంత జగ◆ ముల్వడకుంగద నీదుశక్తికిన్. 121

—:రాముఁడు సీతందలంచి చింతించుట:—

క. అనవిని శాంతినొందుతఱి◆ నంతనె శారదనె వర్షకాలమ
య్యినపరిహూహ నావ్యవహి◆ తేంద్రియ గుర్విణిపోలె సత్సరో
గణ రసపూరితోదరవి◆ కాసితపుష్కరలక్ష్మి సర్వభూ
జననయనానురాగతఁ బొ◆ సంగెను గంకణఝుంకృతస్థితిన్. 122

. చల్లని తెమ్మెరల్ విరిసె◆ శంపలగుంపులు నింపెసంగె గ
ర్జిల్లెను ఘానభస్ములు బ్ర◆ వృష్టిజలాయన మెల్లదిక్కుల
న్వెల్లువలౌచు నుక్కుమీఁగి◆ వెల్వడ ధారుణి యొక్కఁజూడ న
ప్పల్లవపాణి సీత వదు◆ పాటులనారసి యేడ్చునో యనన్. 123

అంత లక్ష్మణుంగని రామచంద్రుండు. 124

ఆ. వానఁదడిసి నేనిట్టు లు◆న్నాను భాను
జుండు భార్యాసమేతుఁడై◆ యుండె సుఖము
గాను జిరకాలమునకు సం◆గమముఁగల్గె
గానఁ గొన్నాళ్ళటులనుండఁ◆ గాఁ బొసంగు. 125

సీ. అనిన లక్ష్మణుఁడో స్వామి♦ యినసుతుండు
తావకాజ్ఞ దాఁటక శర♦ త్కాల సమయ
మెఱిఁగించిన యంతనె♦ యెల్ల సైన్య
ములను గూరిచికొనివచ్చి♦ మ్రోలనిలుచు. 126

వ. అంతనతఁడు వైరింపవలయునని బుజ్జగింప నతండవుఁగాకయని యూఱడిల్లి జనజందలంచి మనస్సునఁ జింతస్సునుంగుచుండునంతఁ గొన్నిదినమ్ములకు శరత్కాలంబాసన్నంబయ్యె నప్పుడాంజనేయుండు సుగ్రీవుపాలికేగి. 127

ఉ. రామునికార్యముల్ మఱచి♦ రాజ్యము మంత్రులయందుఁబెట్టి బల్
కాముకవృత్తిలోఁదిరుగఁ♦ గంటివి పాఁడియె మేలుచేయ స్రా
త్రామునిఁజంపి నీకిడియె♦ రాజ్యము పూజ్యుఁడవైతి వప్పుడీ
వేమనియంటివో మఱుఁగ♦ వే యవియుండెనె యిప్పుడాత్మలోన్. 128

చ. తరుచరవర్య రాఘవుఁ డ్రబ♦ తాపమెఱుంగుదు వానితోడ నె
కర్రరణిసఁ బలిక్రతోయటుల♦ కార్యమొనర్పకయున్న లోకులు
ద్భరగతి బ్రువ్వరేమదిఁ గృ♦ తఘ్నతఁదప్పకు ముప్పుగాదె స
త్వరగతి జానకిన్వెదుక♦ వానరవీరుల నంపకుండినన్. 129

క. శరదాగమమంతంబౌ। దరుణంబయ్యె నిఁకనిడ్డు♦ తరుచరవర్యా
జరుపుము కార్యసిద్ధినా। మరుదాత్మజు హితవులకు♦ సమాశించివడిన్. 130

గీ. నీలునింజూచి యిట్లనె♦ నీవు వేగ
వినతులను దండపాలకు♦ లను సమగ్ర
బలుల నితరదిక్కులనుండి♦ వానరకుల
మిటకు వచ్చునట్లుగఁబిల్వ♦ నిపుడె పనుపు. 131

క. ఏడుదినమ్ములపైనె। వ్వాఁడిచటికి రాకయుండు♦ వానింద్రుంతుం
బీడించి యనుచునేగె। న్వేడుక నినజుండు తనదు వేశ్మము♦ చొరఁగన్. 132

వ. అంతనచ్చట రాముండు లక్ష్మణుంగని. 133

గీ. కలఁకదీఱెఁగాసారముల్♦ జలదమార్గ
పథము వాసెరేగెను దూళి♦ బాటలెల్ల

బంకమడఁగఁ బ్రవాహమ్ము♦ లింకె దద్దు
రస్వరంబులు డొంకె♦ శరత్తు జొచ్చె. 134

చ. ఇనజుని రాక గాన బడ♦ దెంతని యోచియుంచుఁ జింత దా
మనమున నింకనైన నను♦ మానము నొందక భాగ్యభోగముల్
గొనుచు సుఖించెఁగాని మన♦ కుంగల కోరిక దీర్పఁడయ్యెఁ జే
సినయుపకారమెల్ల మఱ♦ చెంగద భానుజుఁడయ్యొ లక్ష్మణా. 135

చ. ఘనుఁడని చేసితిం జెలిమిఁ♦ గాపురుషుండని యేనెఱుంగనై
తిని తనకోర్కె దీఱఁగనె♦ త్రిప్పి మొగంబిటు చూపఁడయ్యె నే
మనెదఁ గృతఘ్నబుద్ధికిఁ బ్ర♦ యాసము నన్వనిసేఁ జరింప నా
తనికి రుచించెనెట్లొగద♦ భాగిణి రాజ్య సుఖానుభోగముల్. 136

క. కావున నేఁ బలికినగతి। గా వచియింపుము కడంగి♦ కడువడిగని సు
గ్రీవుని మోమోటింపక। పైవారలలోను మోము♦ వాంచికొనంగన్. 137

రాముఁడు లక్ష్మణుని సుగ్రీవుపాలికిఁ బంచుట

క. ఉపకారమొందియును బ్ర। త్యుపకారముఁ జేయకుండ♦ నుండు కృతఘ్నుం
డపగతుఁడైనన్ దినఁద। ద్వపువంటవు ముట్టవనుము♦ శ్వానములైనన్. 138

క. మెప్పింప నెదుట నీశులు। చెప్పి యిపుడు తప్పుకొనుట♦ చేతన్నీకున్
ముప్పున్నది మత్తత మెయిఁ। గప్పుట చేఁగాన వైతొ♦ గాంచెదవనుమా. 139

శా. లోకారాధ్యుఁడు వీఁడు రాఘవుఁడు ము♦ ల్లోకంబులికోర్కెల చే
జోకార్పంగలవాఁడు చూచితివిగా♦ మున్వాలిఁ గూల్పంగ బల్
వీఁకం దర్పర ముద్గమింపుచు రణో♦ ర్విన్నిన్ను రమ్మందివ కే
రాకుం డెంబోదిలోని కిప్పటికి నీ♦ ప్రారబ్ధ మెట్లుండునో. 140

శా. ఆకాకుత్స్థుని కార్యము న్నొకపి రా♦ జ్యస్వామివై సర్వసు
శ్రీకిన్ లోపములేక గౌరవముగా♦ జీవింపు సుగ్రీవ యు
ద్రేకంబేగద వాలికింతపని చే♦ సెన్వాలిపోఁ గూడనీ
వాకీనాశుని చెంతనుండుటకు నూ♦హంగల్గి యున్నాఁడవే. 141

క. అనిపలుకుమనుచు రాముం। డనువగ లక్ష్మణుఁడు గేల♦ నమ్ములఁ గొని వా

నీని బీఁచమడంతును నూ! చ్చిన పైసైన్యంబుఁ బుచ్చ♦ సీత న్వెదుకన్. 142

వ. అని కోపావేశుండయి రోజుచున్న తమ్ముంగని శాంతవచనమ్ముల రాముం
డట్లనియె. 143

ఉ. తమ్ముఁడ యట్లు చేయకు♦ ప్రధానుఁడతండు మఱెవ్వరట్టి కా
ర్యమ్మొనరించువారుమన♦ కయ్యెయొ శాంతిని జెంది కార్యమున్
వమ్మయి పోవకుండ నిలు♦పందగు భానుజుతోనె మాకుఁ గా
ర్యమ్ము నిజంబెఱుంగుమగ♦దా సుగుణుండవు కార్యకర్తవున్. 144

వ. అనిన నాఁగాకని రామచంద్రుని వీడ్కొని సుమిత్రాసుతుండు. 145

మ. కరమందాశుగ కార్ముకమ్ములలరం♦ గంగ్రోధ తామ్రాక్షుఁడై
ధరకంపింపఁ బదోద్ధతిన్నడిచి యు♦ద్యల్లీలఁ బోఁదశ్వర
స్వర కాంతారమునన్ జరించు కపులా♦ సౌమిత్రినీక్షించి డ
గ్గర నాత్మన్ భయమంది పాఱిరి కడం♦ కం దెల్ప సుగ్రీవుతోన్. 146

వ. ఇట్లు చని. 147

గీ. లక్ష్మణుండుగ్రుఁడగుచుఁ గే♦లను ధనుశ్శ
రములు గ్రాలవచ్చెనన న♦ర్కాత్మజుండు
తారయును దాను నైకప♦త్యంబువిడక
మోఁనసియుండుట వినిపించు♦కొనక పోయె. 148

గీ. అప్పుడిత్తెఱంగు♦ నంతయు నెఱుఁగక
మంత్రులతనితో స♦మరమొనర్ప
భటులనంప వాఁడ♦ పాషాణతరువులఁ
బరిగొనంగఁ దాను♦ సరకుగొనక. 149

క. ఆగుణతనూజు పురంబుం! జొరఁగా సౌమిత్రియెదుట♦ శోభనవీథీ
ద్భగ గీతాస్వర సుశ్రీ! కర సౌధముఁ గాంచిమించె♦ గడు నివ్వెరతోన్. 150

వ. మఱియు ననేకశోభావిశేషమ్ములందనరు దత్పురాంతర్భాగం బంత యుంగల
యుంగనుంగొని వెఱంగుంబొంది. 151

ఉ. రాముని దుఃఖమయ్యినజు♦ రాజ్యసుఖస్థితి నేచరోజుదున్
మోమెఱు పార లోపలికిఁ♦ బోవుచు నంగదుఁజూచి యిట్లనెన్

రామనృపాలు తమ్ముఁడను◆ లక్ష్మణుఁడన్ నృపునాజ్ఞ వచ్చితిన్
దామరసాప్తజుంగన సి◆ దానముగా వచియింపు మేసమా. 152

ఉ. అనవిని యంగదుండినజ◆ నందనుఁజేరి కపీంద్రచంద్ర ల
క్ష్మణుఁడరుదెంచెఁ గోపమున◆ మండుచు నల్లదె నిల్చియున్నవాఁ
డసరనిజాండు చింతిలుచు◆ నంగదుతోఁ గపిసేనఁగోటచు
ట్టు నిలువఁబంపుమన్న నతఁ◆ డుంబొనరించెను దద్విధమ్ముగన్. 153

వ. అప్పుడు సుగ్రీవుండు. 154

క. మంత్రాలోచనఁ జేయన్। మంత్రులతోఁ గూడియొక్క◆ మఱువుననుండన్
మంత్రులు వినుచుండంగ న్వా। తంత్రించియునందు మారు◆త సుతుండు వడిన్.

—◆◆ ◆సుగ్రీవునకు హనుమంతుండు హితవుచెప్పుట.◆ ◆◆—

గీ. ఫలయివియన్ని నీమొగ◆ సాలఁజేరి
సిలిచియున్న సౌమిత్రి స◆ న్నిధికిఁబోయి
తోడి శేవైతివయ్యాయో◆ కూడునటవె
యింతకన్న నగౌరవం◆ బేమికలదు. 156

క. రాముండిచ్చిన పదవియె। నీమనుపటి రాజ్యలక్ష్మి◆ నీవెఱుఁగవె య
బ్భూమిజవెదుకంబుచ్చిన। సౌమిత్రి యిటేలవచ్చుఁ◆ జాలుంజాలున్. 157

క. ఇతఁడన్నన్ సామాన్యుఁడె। బ్రతుకుము గుఱుతెఱిఁగి రాజ్య◆ పదవింగొనుచున్
మతిలేదా యిటపై నే। గతిఁజెందెదో యిట్టులైనఁ గనిపెట్టుమెదన్. 158

క. అనిపలికిన మాటలకా। యినజుఁడుగడు సిగ్గుజెంది◆ యిట్లనె మంత్రుల్
వినననిలజుతోడుత నా। ననమల్లన ముడిచికొనుచు◆ నాటినవ్యథచేన్. 159

క. నోనాడలేదు రామున। కేనాడపరాధిఁగాన◆ దేమియొచూడం
గా నాపైకీలక్ష్మణుఁ। డీనాటికివచ్చెఁ గోప◆ మెత్తినఖుండన్. 160

క. నరపతిచేసిన యుపకృతి। ధర నెప్పుడు మఱువనాకుఁ◆ దండ్రియతండే
ధరణిజతల్లి యతనికడ। నిరవుగనాడిన ప్రతిజ్ఞ◆యిదె యొనగూర్తున్. 161

వ. అనిపలుకుచు సుగ్రీవుడుండె నంత మంత్రిసమానీతుండై లక్ష్మణుండు తత్పట్ట
ణమునంగల విశేషమ్ములన్నియుంగలయంగనుంగొని సుగ్రీవుండున్న నగరున
కేతెంచిన నతండు. 162

లక్ష్మణుండు సుగ్రీవునితో సంభాషించుట.

చ. కనిమది భీతిడిల్లపడి♦ కాంతలుమంత్రులుఁ దాను ముందుగాఁ
జని నృపపుత్రుఁ మ్రొక్కి తన♦ సన్నిధి చేతులు మోడ్చికొంచు ని
ల్చినయమితార్ఘ్యపీఠము వ♦ సింపగఁజూపిన లక్ష్మణుండు న్మ
కొనకవచించె భానుజున♦ కుంగడు కోపపరీతచిత్తుఁడై. 163

గీ. రామచంద్రుండు దుఃఖాబ్ధి♦ లోమునింగి
యుండ నీదునకార్యరంబు♦ లొంద నాకు
వీలె నీకుఁజెల్లును గాని♦ మేలుమఱచి
మెల్లభాగ్యభోగమ్ముల♦ నుల్లసిల్ల. 164

వ. అనిన సుగ్రీవుండు భీతిం జెంది. 165

చ. బడిబడి సాగిమ్రొక్కుచును♦ బ్రార్థనచేయుచు నాదునేరమున్
గడుపుమ యర్ఘ్యపాద్యములు♦ గైకొనుమా విభుకార్యమెంత యే
ర్పడ వినుమిప్పుడే భటులఁ♦ బంపుదుఁ గూరిచి స్వామిచెంత నే
నుడివినచొప్ప దప్పుహసె♦ నోటికిఁజేటని యేనెఱుంగనే. 166

చ. అనవిని లక్ష్మణుండు నృపు♦ నాజ్ఞనువచ్చితిఁ గార్యమైన మీఁ
దనునను నీదునత్కృత్యులఁ♦ దన్నుమ యప్పుడునంతసింతు నా
ఘనుఁడగు రాముఁడీసరము♦ గాఁదన వాక్యములట్లబల్కుమం
చునుడివెఁ దద్విధమ్ము విను♦ చొప్పడఁజెప్పెద నిప్పుడొప్పగన్. 167

వ. అని చెప్పందొడంగె నట్లనిన. 168

క. ఉపకారమొందియును బ్ర। త్యుపకారముఁ జేయకుండ♦ నుండుకృతఘ్నుం
డపగతుఁడై నందినఁ ద। ద్వపువంటవు ముట్టవనుము♦ శ్వానములైనన్. 169

క. మెప్పింప నెదుటనీతులు। చెప్పియిపుడు తప్పకొనుట♦ చేతన్నీకున్.
ముప్పన్నది మత్తతమెయిఁ। గప్పటనేఁ గానవైతొ♦ కాంచెదువనుమా. 170

లక్ష్మణుండు సుగ్రీవునిపై నాగ్రహించుట.

శా. లోకారాధ్యుఁడు వీఁడు రాఘవుఁడు ము♦ లోకమ్ము లిక్కోపలచేఁ
శోకార్తుంగలవాఁడు చూచితివిగా♦ మున్వాలిఁ గూల్పంగబల్

వీఁకం దచ్ఛర ముగ్రమింపుచు రణో♦ ర్విన్నిన్ను ద్రుమందింపకే
రాకుండెం బొదిలోనికిప్పటికి నీ♦ ప్రారబ్ధమెట్లుండునో. 171

శా. ఆకాకుత్స్థుని కార్యమున్న యపి రా♦ జ్యస్వామివై సర్వసు
శ్రీకిన్ లోపములేక గౌరవముగా♦ జీవింపు సుగ్రీవయ
త్నేకం బేకద వాలి కింతపనిఁ జే♦ సెన్వానితోఁగూడి నీ
వాకీనాశునిచెంతనుండ దగునా♦ హాంజెంది యున్నాఁడవే. 172

వ. అనియిట్లుగ్గడించెనని చెప్పి మఱియు. 173

క. ఉపకృతి మఱచినవాఁడవు। కపటివి నిన్ బట్టిత్రుంతుఁ♦ గనుమాయివె నా
విపుల శరమ్ములటంచుం। గుపితుండై లక్ష్మణుండు♦ గుణమెక్కిడుచోన్. 174

గీ. ఘోరమనియేడ్చుచును దార♦ భూపవర్య
చంపఁగాఁదొడంగకుమ సై♦రింపవయ్య
యినజుఁడపరాధి కాఁడు మీ♦ రిడినమొక్క
మీరుత్రుంపధర్మంబె దో♦ స్సారమటవె. 175

క. మీయుపకృతిఁ దామఱవఁడు। చేయును మీకడను దాను♦ జేయుప్రతిజ్ఞన్
బాయక కపులంబిల్వ న। జేయులఁ దిక్కులకుఁబుచ్చె♦ శీఘ్రమె తేరన్. 176

గీ. ఆఁపుమా కేలఁగోల ద♦ యాలనాల
ధనకనక వస్త్రవాహన♦ దారకలిత
రాజ్యమిన్నాళ్లకబ్బ కా♦ రణము చేత
విస్మృతింజెందెఁ గానసే♦ వింతుఁబ్రోవు. 177

చ. అవినయుఁడాప్త విస్మృతుఁడ♦ హంకృతచిత్తుఁడు గాఁడు భాగ్యభో
గవివశుఁడార్యనిందితుఁడ♦ కారణుఁడజ్ఞుఁడు హింసకుండు కాఁ
డవగుణుఁడున్మదావృతుఁడు♦ నన్యవిదూషకుఁడెప్డు కాఁడు భూ
పవరు ననుజ్ఞఁదప్పఁడుది♦ వాకరపుత్రుఁడు కోపమేటికో. 178

చ. అని యిరుగేలుఁబట్టుకొని♦ యాతనిఁబ్రార్థనఁజేయ నాత్మఁదా
ననుచితమంచు శాంతపడి♦ యమ్మను డంగివచించెనిట్లు నో
యినజబలీముఖాళిఁగొని♦ యేగిరఘూద్వహుఁజేరి వాని వం
దనములఁ దన్పిచేసితిని♦ తప్పు క్షమింపుమటంచు వేడుమా. 179

చ. అనవిని భానుజుండు కరు♦ ణాకర లక్ష్మణయేను కండపో
యిననను నేమి చేయుదు నె క♦ దే భరియింపను నన్ను నీదు వెం
టనుగొనిపొమ్ము వచ్చెదభ♦ టావళితోనన లక్ష్మణుండు న
ట్లనెయని వానిసద్గుణము♦ లన్నిగణింపుచు నాత్మమెచ్చుచున్. 180

గీ. నీదుసుగుణంబు దెలియక♦ నేననేక
వరుషముల నాడితిని సిగ్గు♦ వడితినిపుడు
మైత్రిసైరింపు నన్ను నో♦ మిత్రపుత్ర
యనిన నినజుండు సంతోష♦ మున మునింగి. 181

క. మీదాసుఁడ మీబంటన్। మీదయ నిప్పదవిగంటి♦ మించితిఁ గీర్తిన్
ఖేదంబంతయుఁ బాసి వి। నోదమ్మున నుంటి నజ♦ నుల్ గొండాడన్. 182

సుగ్రీవుండు సేనాసహితుండై లక్ష్మణునితో రామునిపాలికేతెంచుట.

వ. అని యన్యోన్య సల్లాపమ్ముల లక్ష్మణసుగ్రీవులున్న సమయమ్మున సర్వదిక్పర్వ
త నదీనదారణ్యమ్ములం బాసి పరువులిడుచు వన్యఫలములుపహారమ్ములు గాఁ గొ
నుచు బ్రహ్మాండభాండంబు వ్రయ్యనార్చుచు లెక్కకెక్కుడగుఁ గపిశ్రేష్ఠు
లొక్కమొగిఁ జక్కటికేతేర సుగ్రీవుండానందింపుచు రామచంద్రు కార్యసా
ఫల్యంబా మొంగదాయని యుబ్బుచు నంపఱుఁ దనదువెంటందవిలి రాననుజ్ఞ
నొసంగి యమ్ముండట. 183

ఉ. అమరఁబ్రయాణభేరి మొర♦ యన్ జయశబ్దములుర్విఁ బర్వన
ర్యమసుతుఁ డొక్కతేరిపయి♦ రాజకుమారునిఁ గూడి వానరుల్
ప్రమదముతోడ నార్వరఘు♦ రామునిఁ జేరి రథంబుడిగ్గి హ
స్తములు మొగిడ్చి మ్రొక్కిడి♦ సన్నిధినిల్చినఁ జూచి వేడుకన్. 184

గీ. కౌఁగిలింపుచు రాముండు♦ గౌరవించి
కూరుచుండంగ నియమించి♦ కొదువభటుల
చెంతఁ గూర్చుండఁ జెట్టి యా♦ సీనుఁడైన
యినజుఁగులు కోపావేశ♦ మునవచించె. 185

గీ. నయుఁడవయ్యును మిగుల దు♦ ర్ణయుఁడవైతి
వాప్తకార్యంబుఁ దలపక♦ యాలిఁగూడి

నొుడ తెఱుంగక సుఖయించి♦ యుంటివెటుల
కార్యకర్తకు సుఖనిద్ర♦ కలదె చెపుమ. 186

గీ. రాజ్యమబ్బిన ఫలమె ధ♦ ర్మంబు నీతి
సత్యము శమంబు జ్ఞానంబు♦ శౌచమాప్త
హితముఁ గలిగి యుండవలె దు♦ ర్మతులకెల్ల
గలుగునెఁ గీర్తి ప్రతిష్ఠలు♦ గలుగుటెట్లు. 187

గీ. కోరిపిలువనంపినఁ గాని♦ చేరవైతి
వడవినే నిట్టి బాధల♦ నందుచుండ
నెఱిగియుండియు యెల్లు స♦ హించితయ్య
యర్యమతనూజ రాజ్య♦ భోగాదులంద. 188

చ. అనభయ మాత్మఁబోవిడిచి♦ యర్యమపుత్రుఁడు గేలుమోడ్చి యి
ట్లనియె నృపాలతావక ద♦ యారసమేకద నాకునిచ్చె జీ
వనము సతీసుతాధిక శు♦ భమ్ములుసుస్థిర రాజ్యభోగముల్
వనచరకోట్లతో నిపుడు♦ వచ్చితిఁ బుచ్చుమ రోయజానకిన్. 189

వ. అనవుడు రాముండానందశరధిం దేలుచు నోసుగ్రీవా కాలాతీతంబగుటంగన
లి యిట్లంటింగాని నీయట్టి బంధుండుమిత్రుండు నాకుగలండే యని కడునెయ్య
మ్మునఁ గౌఁగిలించి సీతాన్వేషణసమర్థులగు బలీముఖుల నీవె వెదుకఁ బుచ్చుమని
యనుమతి నొసంగిన నీతండుప్పొంగియంత. 190

—:సీతాన్వేషణమునకై నలుదిక్కులకు వానరవీరులను బంపుట:—

క. వినతుండు పెద్దగాఁ దూ। ర్పునకు శతసహస్రసైన్య♦ మునఁబంచెను సీ
తను వెదుకఁగఁ దెలియంగా। వినిపించి తదీయమార్గ♦ విధములనెల్లన్. 191

వ. వెండియు సుగ్రీవుండు హనుమంతుంగని. 192

గీ. రాము కార్యంబు నెఱపి ధ♦ రాతలంబు
నందు విఖ్యాతిఁగొను కాల♦ మనునయించెఁ
గాన జనుమ దక్షిణదిశ♦ గానుజాంబ
వత్సుషేణాంగదాదులు♦ బలసికొలువ. 193

క. దివిభువిఁ బాతాళమ్మున। నవరోధము లేకతిరిగి♦ యురుదెంజెడినాఁ
డవనిజ నమ్మితినిను రా। ఘవుకడఁ జేసితిఁ బ్రతిజ్ఞ♦ గర్వాంధుఁడనై. 195

క. అనిసుగ్రీవుం డద్ది। క్కునకుంజన దారిఁదెల్పి♦ కొంకక నెలలో
జనుదెమ్మని యాజ్ఞాపిం। చిననంతట రాఘవుండు♦ చిఱునగవొలయన్. 196

మ. పవమానాత్మజుఁ జూచి యిట్లనియె నీ♦ బాంధవ్యమేపారఁ గా
ర్యవిశేషమ్మొనరింపఁ గా నరుగుమ♦ య్యాయగ్ని వారాసులన్
భువిపాతాళనభోంతరాళములనే♦ మోసంబులేకుండ వ
త్తువుపాయమ్మున సంచరించి నినుమె♦ త్తుంజూత్తు వాష్పాంబుధిన్. 197

వ. అనిమఱియు. 198

చ. జనకజఁ గాంతునీకతన♦ జానకినిన్నని గౌరవింపఁగాఁ
గొనుమిదె నామవర్ణములఁ♦ గూర్చిన యూర్మికయంచు నీయఁగా
ననిలజుఁడాత్మసంతసము♦ నందుచుదాని దలన్ ధరించి య
య్యినజుని రాముమ్రొక్కిచని♦యెం గపిసేనలఁ గూడివేడుకన్. 199

వ. పెండియు సుషేణాదికపులఁ బశ్చిమదిక్కునకును, శతబలిప్రముఖుల నుత్తరది
శకు నయ్యినజుండు తత్తద్దిశామార్గమ్ములన్నియుం దెలియ విశదపఱిచి సీతన్వె
దుక నియమించి యాంజనేయాదులకుంబోలె నొక్కనెలలో రాకుండిన దం
డధరుపురికిం బంపుదునని శాసించి యనిచెనంత హనుమజ్జాంబవదాదు లత్తె
ఱంగునం జనిచని యమ్మొందట స్వయంప్రభయుండు నొక్కకొండగుహాంతరి
యందును వెదకివెదకి గానక ప్రాయోపవిష్టులై దర్భశయ్యలంబడియుండి త
మలోఁ దాము. 200

—:హనుమదాదులు సంపాతిం జూచి వెఱచుట:—

గీ. ఇనజుఁడేర్పర్చు దినములు♦ చనఁగఁ జొచ్చె
నెచ్చటను సీత కానరా♦ దిప్పుడరుగ
కున్న నరిగిన ముప్పైయె♦ యుందునేమి
చేయుదమటంచుఁ జింతఁగా♦ సిల్లుచుంట. 201

వ. అప్పుడు. 202

క. లోకారాధ్యుం డితఁ డెఱుఁగఁ డాకట నేనుంట నెఱిఁగి యాహారముగా
నాకొనగూరిచె ముందటఁ జేకొని భక్షించి తృప్తిఁ జెందెదననుచున్. 203

వ. ప్రాయోపవిష్టులై పడియున్న వానరులచెంతకు సంపాతియను పక్షి చేరి నిల్చి
నఁ దద్వాక్యమ్ము లాకర్ణించి యంగదుండు వానరులం గని. 204

క. మనలఁ భక్షించెద నని చ నొకఖగంబది గోవచ్చెఁ జూడుఁడి యిపుడె
ననెఱుంగ మిట్టియాపద బోనగూడెం బ్రదుక నెట్టు లోయని మఱియున్. 205

గీ. కైకవరము చేతను ఘోర కాననముల
దిరిగె రాముఁడు దశరథే శ్వరుఁడు వచ్చె
సీత గోల్పోయె రావణు చేత నా జ
టాయువు మడిసె వాలియు డంగెఁ గలన. 206

గీ. మృత్యువాసన్నమాయె న మ్మిత్రికతన
వనకు గూడ నదెంతటి మగువ యోగ
దాశరాత్మజుఁడు సృజించె దానిసెన్ని
ప్రాణులకొనర్చె మోసము పాపజాతి. 207

వ. అనియనుచున్నంత సంపాతి వానరులవలనఁ దనతమ్ముండగు జటాయువు రా
వణుచే జమునింజేరిన వార్తవిని దుఃఖించి స్నానంబుచేసి తిలోదకమ్ములిడి వా
నరులతోఁ దనవృత్తాంతంబు గొంతవిన్నవించి సీత లంకయందు రాక్షసాంగ
నామధ్యంబునఁ జిక్కియున్న యది మీకవశ్యంబు చూడనగుఁగాన మీరలాశ్వా
సాత్యచేసికొన నర్హంబని బుజ్జగించి దక్షిణసముద్రతీరంబీయెడనే యున్నయది
యని తెరువెఱింగింపంజని యత్తీరస్థాన నందఱునిలిచి యాసముద్రముదాఁ
టుటకుఁ దమతమ కొలందులెఱింగింపుచున్నంత నెవ్వనివలనఁ దత్కార్యం
బు కొనసాగమికి జాంబవంతుండాత్మంజింతిలి హనుమంతుంగని. 208

జాంబవత్ప్రముఖులు సముద్రంబు దాటుటకు, హనుమంతుని ప్రేరేపించి పొగడుట

ఉ. సాహసశౌర్యధైర్యములఁ జాలిర ఘూద్వహు కార్యమెల్ల నం
దేహములేక మింపలు పిధించుట చెల్లునె మాతరంబె యీ

గ్రాహముఖోగ్రజంతువులఁ♦ గ్రాలుబయోనిధి దాఁటనీభుజో
త్సాహ విశేషసంపదకు♦ సాటియె మాభుజశక్తులెన్నఁగన్. 209

చ. కలిగిన శాపకారణము♦ గానిజరూపము డించిపుంజ క
స్థలయను దేవకాంత కపి♦ జాతమునం దుదయించు నంజనా
లలనకు వాయుదేవుని క♦ ళన్ జనియించి తదౌష్యమొప్ప న
త్ఫలమని భానుమ్రింగవడిఁ♦ బాఱితివీవెగ మారుతాత్మజా. 210

చ. అనవపునంచునుబ్బి జన♦ కాత్మజ వస్తునుజూచి యొక్కదా
టున దరియింతునంబుధిఁ బ♦ టుత్వబలంబులు వన్నెకెక్క ని
ప్పనియననెంత నాకమర♦ పర్వతమంతటిలోన చుట్టివ
త్తును బలుమార్లు తోయజ♦ హితుండు కరంబెదసిగ్గుఁజెందఁగన్. 211

చ. కులగిరులంబెకల్తుఁ గొన♦ గోటధరాతలముంతు నంబుధిం
గలఁతువలంతినై దివికిఁ♦ గందుకలీలను జెంగలింతు ది
క్కులనమకూర్తు నొక్కయెడ♦ కున్ జరగాగ్రసమగ్రఘట్టనం
బుల నొరగింతు శేషఫణ♦ ముల్ గ్రహతారలఁ జిక్కుపర్చెదన్. 212

శా. లంకన్ దోకనుజుట్టితెచ్చి యవలీ♦ లన్ రాముచోఁబెట్టి ని
శ్శంకంగూర్తును సీతనామహితదో♦ స్సారంబు విఖ్యాతి కా
లంకాధీశుని బిట్టడంతు విజయో♦ ల్లాసంబుచే మింతు మీ
రింకన్ జింతిలనేల సంతసముతో♦ నీక్షింపుఁ డిప్పట్టునన్. 213

వ. అనిపలికి. 214

మ. హలపద్మాంకుశ శంఖచక్రముఖరే♦ ఖాలీఢపాదాంబుజో
జ్జ్వలసందర్శన సన్నికర్షిత మహా♦ జ్ఞానానుజీవిప్రజా
దళితారాతితనుప్రశవస్రుధిర సి♦ క్తార్యాదిదివ్యాయుధ
స్ఫలసద్బాహు చతుష్టయావిదిత వే♦ దాంత ప్రకాశోదయా. 215

మాలిని. వనకరుచిర చేలా♦ ఖండితారాతిజాలా
మునిహృదయవిలోలా♦ పుణ్యరక్షానుకూలా
తనుజిత హిమశైలా♦ తత్వవిజ్ఞానశీలా
వినమితజనపాలా♦ వీరలక్ష్మీవిశాలా. 216

గద్య॥ ఇది శ్రీమద్ధయగ్రీవ పదారవింద మరంద నిష్యందేందిందిరా మందానందాయ మానమానస శ్రీమదాపస్తంబసూత్ర భారద్వాజగోత్ర పవిత్ర బెహరా వంశ పయఃపారావార పూర్ణ సుధాకర వేంకటదాశరథిపౌత్ర రాధాకృష్ణయ పుత్ర విరచిత కుమారవిజయ గంగాపరిణయ పదరూప మైరావణచరిత్రాది ప్రబంధజాల సరససద్గుణాలవాల సజ్జనవిధేయ లక్ష్మీనరసయ నామధేయ ప్రణీతంబైన మధురామాయణంబను మహాకావ్యంబునందు సర్వంబును కిష్కింధాకాండము

సంపూర్ణము.

శ్రీ హయగ్రీవాయనమః.

మధురరామాయణము

సుందరకాండము.

(పారాయణగ్రంథము.)

శ్రీమద్విశదాబ్జాస్త్ర
నా మహితగుణా నిగమగ♦ణాభరణా స
ర్వామర సన్నుతచరణా
కోమల ముని హృదయసదన♦ ఘోటకవదనా. 1

వ. అంత మఱియు. 2

ఉ. అనిలజుఁడబ్ధిదాఁటెద ధ♦రాధిపుఁ గూర్చెద సీతఁదెచ్చి య
య్యనజుని మెప్పుగాంచెద భ♦రించెద మిమ్ములనంచుఁ దెల్పినన్
వనచరులాత్మ సంతసిలి♦ నాసపు నిర్జరులెల్లఁ గొల్చు రీ
తినిఁ గడుభక్తి నాతని ను♦తింపుచు నిచ్చలు దీర వేడుకన్. 3

ఉ. కనకమయాంగదంబులును♦ గాంచన కుండలము ల్కిరీటమున్
దనియ నలంకరింపఁగ స♦దాగతి పుత్త్రుఁడు దివ్యతేజుఁడై
మెనయుదు, నెక్కె నాప్తులు గ♦వుల్ దనవెంటను రానగేంద్రమున్
జనితమణిప్రసాంద్రము వ♦సన్మరుదింద్రము నమ్మహేంద్రమున్. 4

వ. ఇట్టు లమ్మహేంద్ర శైలారోహణంబుం జేసి యచ్చట. 5

హనుమంతుండు సముద్రము దాటుట.

చ. తరువులనెక్కి సత్ఫలవి♦తానము దుల్చుచుఁ బ్రస్థరంబులున్
దొరుగఁగఁద్రోయుచున్ బొదల♦జూరుచు దారుచుఁ గేలుసాచి దు
ర్భర శరభాదిజంతువుల♦ బాఱిముచుఁ బాముల కోరలూడ్చుచున్
దిరిగె ననేకమార్గములఁ♦ దెంపరియై హనుమంతుఁ డయ్యెడన్. 6

గీ. ఖవథగోత్రైఖభంగ సం♦ఘాతకులంబు। గ్రాహనక్రాది జలజంతు♦ రాజితంబు
భూరినాదావరుద్ధ ది♦గ్వారణంబు। ఛాలితాంభంబు గాంచెను♦ సాగరంబు. 7

మ. కని దాటంగనిదెంత నాకనుచుఁ బొం♦కం బంకురింపంగ రా
ముని సుగ్రీవుని నగ్నివాయువుల నం♦భోనాథు నీశాన్య భా
నునిశానాథు ధనాధినాథువిధు జి♦ష్ణున్విష్ణు నీశాను నా
త్మ నమస్కారమొనర్చి పేరిచి జగ♦త్ప్రాణాత్మజుం డుద్ధతిన్. 8

శా. చోరున్ రావణు బిట్టడంతునని యా♦స్ఫోటించి క్రేకార్చి యా
శారంధ్రంబులగల్చి పాదములు ని♦స్తంద్రక్రియంగూర్చి దు
ర్వారప్రక్రియ నూచిబాహువులు వ♦క్త్రంబెత్తి లంకాపుర
ద్వారంబెంచుచు దాటె నింగికి మహీ♦ధ్రం బుర్విలోఁ గ్రుంకఁగన్. 9

శా. ఆకాశాధ్వగుఁడైన వాయుసుతు స♦ఖ్యంబంద నంద్రంబుపై
నాకున్మున్నగ నంపవచ్చు నతని♦ న్నామీరి వీక్షించినే
బోకుండడ్డగ వచ్చె రక్కసుఁడు నా♦ముష్టిప్రహారంబుచే
వీఁకంగూల్చెదనంచు వ్రేయఁబడియెం♦ బెన్మూర్ఛపైగప్పఁగన్. 10

హనుమంతుండు మైనాకుని గౌరవించుట

వ. ఇట్లు వడిన మైనాకుండు మూర్ఛందేలి దివ్యాకృతి నాకసమ్మున నిలిచి. 11

క. నే మైనాకసమాఖ్యుఁడ। భూమీధ్రవరేణ్యుఁడన్ స♦ముద్రు వనుజన్
బ్రేమము నెరుపన్వచ్చితి। నీమీఁద న్మైనయనెవరు♦ నేర్తురె హనుమా. 12

చ. అనిమతివక్షె లోకహితుఁ♦డైన రఘూద్వహు కార్యకారివై
చనియెడివాఁడవేమనుదు♦ సాగరమెల్లఁ దరించి పోవ యో
జనశతమయ్యె యొక్కగడి♦ సాగిలి యిమ్మెడ సత్ఫలంబులం
దిని చనుమంచు వేడితిని♦ తీర్పుము నామది కోర్కె నావుడున్. 13

గీ. ప్రొద్దుపోవచ్చెఁ గార్యంబుఁ♦ బొందుపరుపఁ
బోవలెను వేగ లంకకు♦ భూధరేంద్ర
యలరితిని నీబహూకృతి♦ కనుచుఁ గరము
బూని ధరనంటి చనెఁ బవ♦మాన సుతుఁడు. 14

ఉ. ఆగిరివర్యుచెంత కమరాధిపుఁ♦ డప్పుడువచ్చి మెచ్చి నీ
వేగి సపక్షయుక్తిఁ జరి♦యింపుమ యెప్పటరీతినంచు నా

ప్రాగధిపుండు తత్పురవ♦రమ్మును జేర సురల్ సమీరపు
త్రాగమనంబు నెల్లవిని♦ తద్బతమిన్సుర సాఖ్యకన్యకన్. 15

సురసాసింహికానికారణము.

క. రావించి నాగజననీ! నీవాకాకుత్స్థకార్య♦ నియతింజను న
ప్పావని చేవఁగనుంగొనఁ! గావలె నరుగుముడు వీధి♦గాఁదన పైకిన్. 16

క. అనఁ జని తనమాయలచే! తను బలుతెరఁగులను నానిఁ♦ దవిలిన నాతం
డును బట్టువడక దివిసే! గెను దప్పించికొని లంకఁ♦ గినుకం జేరన్. 17

వ. అప్పుడ న్నాగజనని సురలంజేరి మారుతియజేయుండని దెలుప నందఱు నం
తసిలుచుండి రంత నమ్మినుదారి నింకొక జాడంజనుచున్న వాయుతనయున
కడ్డంబుగవచ్చి ఛాయాగ్రాహిణియైన సింహికంజంపి సువేలాచలంబుంజేరి
యచ్చట నలయికదీర నొక్కనిముసంబు విశ్రమించి యున్నుండట. 18

హనుమంతుండు లంకంగాంచుట.

ఉ. కోటలగడ్తలంగడులు♦ గోపురముల్గుడులం గణమ్ములున్
గోటలు మేడమిద్దియలు♦ దొడ్డులు చావడులిండ్లు వప్రముల్
ఘోటకశాలలుం బసుల♦కొట్టము లాలయమ్ము ల్సభాస్థలుల్
నాటకమందిరమ్ములు ధ♦నాలయముల్ జలయంత్ర పుత్రికల్. 19

చ. పొగడల సన్నజాజులను♦ పొన్నల గున్నల గుజ్జుమావులన్
నెగడిన తోటలం దిరుగు♦ నెమ్మలయాటలు పల్కుఁ జిల్కలా
దిగగలపుల్గులంగనుచుఁ♦ దేటులు జోపఁగ నుల్కుతమ్ముల
న్వగలెడు నంచలొప్పుఁ గరు♦వంపు గొలంకులఁ జూచి మెచ్చుచున్. 20

వ. మఱియు నాహనుమంతుండు తనమనమ్మున. 21

మ. సిరికిందావలమై సురేంద్రపురి మిం♦చెం గ్రూరదైత్యాళిచే
బుగులింబెంజముప్రోలి నిందుఁజొర ము♦ప్పుంజెందు నిందుం గెవా
నగుఁడెవ్వాఁడు చనంగనేర్చు దనుజుల్♦ నన్నట్టివారింపఁజూ
తరదేమో యెటులౌను సీతఁగన నెం♦దుం జొత్తు నిప్పట్టునన్. 22

చ. అనిలునకైన ధూమమున♦కైనను నామెయి యంటకుండ ని
త్తనువును సంకుచించికొని♦ దాటెదలంకకు సీతఁజూచి వ

త్తును దనుజుల్ వెర్రంగుపడఁ దూరెద దాఁరెద సందుగొందులన్
జనకజరోయఁబూనెదను సందియమందగ నేల యిచ్చటన్. 23

మ. అసిధైర్యంబుననున్నయంతరవి యస్త్రాదిం గనంబోయెనీ
హనుమంతుండు మదీయవంశజుని కార్యార్థంబుగావచ్చె న
ప్పని నేనున్నను గాదటంచుఁజనె నా బ్రహ్మాండలోకంబు గ
న్గొను జెంజీకటి సీత దుర్దశను దెల్పన్నాఁగ సాంద్రంబుగాన్. 24

వ. అప్పుడు. 25

మ. అణుమాత్రాకృతి లంకఁజేరఁ జనగా నమ్మారుతింగాంచి లం
కిణియన్ రాక్షసి యార్చిపేర్చి కరము గ్గీలించి ఘట్టించి రా
వణసంరక్షిత రాజ్యమిందుఁ జొరనెవ్వాఁడైన భీతిల్లకుం
డునె నీవెవ్వఁడవేల వచ్చితివి చేటుంబొందె దిప్పట్టునన్. 26

హనుమంతుండు లంకిణిం గొట్టుట.

మ. అనవిందాద్రుల నార్చిపేర్చగల బాహాశక్తియుక్తుండ నా
కనగానెంత చొరంగ నిప్పురము డాయంజొచ్చితే నిన్నుమా
ర్తును జెన్నొందిగ నేల మిట్టిపడె దుర్ద్యోగింపుతప్పించి కొం
చును బోనెవ్వతెవీవు వచ్చితిని నేఁజూడంగ నిచ్చోద్యముల్. 27

శా. ఆమాటల్ విని నేను లంకిణి సమాఖ్యన్ లంకఁగాపుందు న
న్నేమీపలెక్కదవిట్లు చూడకయె నిన్నీమాత్రఁ బోనిత్తునే
నీమేనుం గ్రసియింతునో దనముగా నిశ్శంకనంచు న్మహా
గ్రీమద్దారుణ నేత్రమైగదియ రా నయ్యాంజనేయుండొగిన్. 28

చ. కనలుచు గుండియం బొడుచుగాఁ బడి చొంగలు గ్రక్కుకొంచు ని
ట్లనియె నజుండు నాకు దెలియంగ వచించెను మున్ను రామచం
ద్రుని సతి నారయం గపివరుం డిటకుం జనుదెంచు నిన్ను ద్రిం
చును దొలిముద్దగాఁ బిదపఁ జారగొనుం బురిఁ జంపు నందఱన్. 29

చ. అని వచియించె నప్పగిది నయ్యెనజేయుఁడ వీవు నాదువా
తను బడిగెల్చు కొంటివిగదా యిఁకనిన్నుఁ గడంకనేరికై
ననువశమయ్యు నీదగు మనఃఫలసిద్ధినిఁ గాఁతుపన్న నా
త్మను ముదమంది ఆనరిగెదా నవిఁగాచి సువర్ణలంకకున్. 30

వ. అంత. 31

గీ. రాముదేవివెదుకు జగ♦త్ప్రాణసుతున। కఖిలలోకంబులగుపింప♦ నమరుఁ ద్రో
వీధినెత్తినదివ్వెనా♦ వెలిఁగెఁ దూర్పు। గొండమీఁద సుధానిధి♦ మండలంబు. 32

హనుమంతుండు లంకంజేరి సీతను వెదుకుట.

క. కనుఁగొని మారుతి నంతన। మునఁ బొంగియు రాజమార్గ♦మున నేగుచు రో
సెను హర్మ్యవప్రగోపుర। ఘనమందిర విపణులందుఁ♦ గాకుత్స్థసతిన్. 33

వ. మఱియు. 34

ఉ. మళిఁగెలరథ్యలన్వరణ♦ మందురలంబురి ఖేయమండప
మ్ముల రథశాలలన్నికట♦ భూముల సంజవనాది సీమలం
దలిదుల మేడలన్ నృపుల♦ తల్పములన్ సురసిద్ధసాధ్య య
క్షుల చెఱసాలలం గిరులఁ♦ గుంజరశాలలఁ జిత్రశాలలన్. 35

గీ. వెదకివెదకి జానకిఁగాన♦ కెదఁగలంగి। యింకవఱి కొంతదూరాన♦ కేగివిగత
వస్త్రలై నిద్రఁబురుషుల♦పైనిఁ బొరలి। యున్న కాంతాగృహమ్ముల♦ నరసి నూగి.

గీ. మఱచి నిద్రించు తెరవల♦ తెఱఁగుఁజూడ
నెంతపాపంబు నాకని♦ చింతఁబొగిలి
తుదకు నన్యచింతన మదిఁ♦ దోపకున్న
నేలవచ్చు దోషమ్మని♦ యెంచుకొనియు. 37

మ. చనుచు న్ముందటఁగాంచె రత్నకనకాం♦చన్నీల సంక్రాంతమున్
ఘనమార్గోన్నతమార్యపూజితము ము♦క్తాహారసంశోభిత
మ్మనుయక్షేశ్వర దత్తముజ్జ్వల తరం♦బుం గంధపుష్పాక్షతా
ర్చన మంతర్గృహ సౌధసుందర విరా♦జత్పుష్పక శ్రేష్ఠమున్. 38

గీ. అందు నిద్రించు స్త్రీలలో♦ నవనిజాత
వెదకి కానక మరలి యా♦వెనుక నరిగి
యరిది దొరయు రావణుని సుం♦దరతరంపు
నగరునరసి చప్పుడుగాక♦ నడిచి చొచ్చి. 39

మండోదరిని సీతగా భ్రమపడుట.

సీ. నునుహొన్ను పుట్టమ్ము♦ ననుమించుతీవియ గలకాఱుమబ్బునా♦ నలరుమేను
ఎఱ్ఱగందములపూఁత♦ మొసకంచెన. గుసంజ కెంజాయగుంపులఁ♦ ద్రోసిసేయు

పెదవులం బేలసి రా♦పిడి లీటువారెడి పదిన్నోళ్ల కోలలు♦పై కిరివియు
కుండలమ్ములరుచు♦ ల్గండభిత్తుల నింపు ముద్రికల్ వేళ్లల♦ మొనయుచుండు
అసురవల్లభుఁ గాంచెఁ బ♦ ర్యంకమందు
గొన్న నల్లమెత్త మెయి చేర్చి♦ సన్నుతాంగి
మైన మందోదరిం గూడి♦ యలవుదీర
నెడతెలుంగక శయనించి♦ యుండఁ జేరి. 40

ఉ. కనుఁగొని కంటి సీతనిదె♦ కాముకుఁడీతఁడౌ రావణుండౌ కా
గన నెరుఁడైన నిప్పదపి♦ నందనె నిర్ధరబుద్ధురే సురాం
గనలని వానిడగ్గరియుఁ♦ గాంచనభూషణ భూషితాంగ న
వ్వనితను గన్నులారఁగని♦ పల్కె మనమ్మున సిగ్గు నెచ్చుచున్. 41

మ. కనులారంగ నకుండ నిచ్చెలియ నా♦కాకుత్స్థ నిల్లాలియా
నని భావించితి నెంతమాటయిది య♦న్యాయంబు ప్రాణేశుఁ బా
సిన యా సాధ్వి ఫలంబులన్నను పునే♦ శృంగార భూషాంబరో
దనముల్గోరునె యన్యతల్పమున ని♦ద్రం జెందునే పొందుగన్. 42

గీ. కాన నిది పంక్తికంఠుని♦ కాంతయౌను। సీత కాదు నిజము భ్రమించితిని నేను
తెలివిలేమినటంచు న♦త్తెరవు విడిచి। యరిగి పాకశాలాంతర♦మందు చొచ్చి. 43

సీ. మెగముల నంజుడుల్♦ మేటిమేటులు గాను బడియున్న తావులఁ♦ గడచి గడచి
ననదేనియల నింపి♦ నగ్గడలను నిల్పు కనకకుంభమ్ములఁ♦ గడచి గడచి
భోజ్యలేహ్యములు♦ పూపమోదక సూపముల నిండియున్న చో♦టులను గడచి
క్షీరాజ్యగవ్యసం♦పూరిత కాంచన భాండస్థలమ్ముల♦నుండి జరిగి
మృదులనారంగ గోస్తనీ♦ కదళీ కాప
కుళ పనస చూత ఖర్జూర♦ ఫల విశేష
ములవెలింగెడి తావులఁ♦ గలయఁ జూచి
పుడమికొమిఱె యెచ్చోట గ♦న్పడమి నొచ్చి. 44

—:సీతను పాకశాలలోను వెదకుట కానరామికి వగచుట:—

క. గరుడోరగ కిన్నర కిం। పురుష సురాంగనల నెల్లఁ♦ బొడగాంచితి న
ద్ధరణిజఁ గనలైతి నిశా। చరుల యొయ్యోపట్టి యామెఁ♦ జంపిరదేమో. 45

వ. అనిమఱియు. 46

క. నడుదారి జడధిఁగని భయ। పడి మడిసెను కోర్కెదీర వమిఁగినిసిదశా
స్యుఁడు ద్రుంచెను తలిపై ద్రెమ। విడిచెను ప్రాణంబు లెట్టి వేతలఁ గనెనో. 47

సీ. పుడమిపట్టిని నేను బోడగానకేగిన జాగము లేమిచు శ్రీరాముఁడన్న
చావును బోడగాంచి సౌమిత్రిమృతినొందు భరతశత్రుఘ్నుల వార్తఁదెలిసి
కాలధర్మము నొంద గలరు తల్లులు చత్తురర్యమకుల మెల్ల నడగిపోవు
కాకుత్స్థమరణంబుఁ గాంచి సుగ్రీవుండు గడతేరు భార్యయు మడిసిపోవు
నంగదుఁడు చచ్చు వానరు లంతరింతు। రుభయకుల నాశనంబగు నుర్విఁ జేరు
లేక యెట్లుఁ గాంతును మైథిలిని రఘుక్షి। తీశ సుగ్రీవుల కడకే నెల్లుబోదు. 48

ఉ. ఎచ్చట దాచెనో దనుజు లిప్పురిఁ ద్రోకను జుట్టఁబెట్టినై
వచ్చిన రావణుండదర నీడిచికొంచును బోయి రాముతోఁ
దెచ్చితి లంకచూడుమ సతిం జనకాత్మజఁ జూచికొమ్మ నా
కెచ్చటఁ గానరాదని వచించెద రావణు వక్కలించెదన్. 49

వ. అని వితర్కింపుచు నొక్క గోపురాగ్రంబు పై కెక్కి నగ్గలంకు లంగలయం
జూడ నొందుచో నయనాభిరామంబగు నొక్కయారామముం గని యందు జ
నకజాత సీతయుండదగునని తలంచి నిరీక్షింపఁ గుసుమఫలపత్ర విశేషమ్ముల
నలరు నశోకవృక్షమూలమ్మున నధిష్టించి మొగమ్ము ముడిచి నేత్రమ్ముల స్రవించు న
శ్రువులం దుడిచికొనుచు రాక్షసాంగనల మధ్యస్థమైయున్న యయ్యామం గన్న
లారంగని యకన్నియ పూతయగు సీతయేయగునని నిశ్చయించి యగ్గోపు
రంబునుండి దిగ్గునడిగ్గి యారామంబుం జేరి. 50

——:హనుమంతుం డశోకారణ్యమ్మున సీతం గాంచుట:——

సీ. ఎలతమ్మిపసమ్మెద లింక గ్రక్కినతేనె చాలునాఁ జెక్కుల పాలిపోవ
నును దుమ్ముగ్రమ్మెడి తనువుఁ గీలూడు శబలశలాక విధాన నిలదొరంగ
దుర్దశ వ్యాళముల్ తొక్కి నెత్తినియెక్కి నడచె నాదురుమెల్ల జడలుకట్ట
నినరస్నిఁ గసుగందు నివురునానధరంబు నూర్పువేఁడిబొసంగు నురవుఁ దవ్వ
రామరామయటంచు నాక్రందనంబు। చేయుగస్నియఁ గన్గొని సీతయే ని
జంబటంచును మనమున సంతసిల్లి। యొరులకగువడకుండ నత్తరువు నెక్కె.

చ. జనకజఁ గంటిఁ దీరెను విచారము కోరిక లబ్బె నీమెతా
ల్చిన రవణమ్ములాన్నపుడు చెప్పినయట్టివె మింటిదారిగా

జనునపుడన్న గాగ్రమున♦ జాఁగవైచినయట్టి వస్త్రభూ
షణములు సెంచగానివియు♦ సందియమాసరియాట కెంతయున్. 52

గీ. కానసీతయే నిజమయ్యె♦ఖండబలుని। రామునింబాసి దుఃఖాబ్ధి♦లోమునిఁగి
రాక్షసస్త్రీలమధ్యఁ గు♦రంగివ్యాఘ్ర। ములనడుమఁబెగడినరీతిఁ♦ బొగులుచుండె.

సీ. ఎల్లపదవులువిడిచి ప్రా♦ణేశుతోన
రణ్యముల నయోధ్యంబోలె♦ బ్రదుకుచున్న
సాధ్విప్రియుఁబాసి వలవంత♦సమయుచున్న
యదివశమె విధిగతిదాట♦నక్కటకట. 54

వ. అనియిట్లు చింతింపుచు నవనిజంగలసి సంభాషింపం దరుణమ్మిదికాదని యణుమాత్రరూపమ్మున నక్కొమ్మలం బొదివికొని డాఁగియున్నసమయమ్మున నవనీజాతహృదయమ్మపహరింప వివిధమాల్యాభరణ భూషితుండయిన రావణుండు కొందఱు సుందరీమణులు కరన్యస్త దీపికాయత్తలై యిరుగెలంకుల నడచుచుండ సీతంజేరి. 55

—:రావణుండు కామాంధుండై సీతయొద్దకువచ్చుట:—

చ. కనుఁగవవిప్పిచూడుమ సు♦ఖంబొనగూర్పమ నిన్నుఁగోరి వ
చ్చిన నను గౌరవింప విధి♦చెల్లునె పల్లవపాణి పూలపా
న్పునఁ బవళింపఁగాఁ జనుమ♦భోగములందఁగ నిచ్చగింపుమా
మనుజునిపై భ్రమింప కను♦ మానము బొందకు మిందునుండఁగన్. 56

గీ. అడవినాకుఁ గూరల దేహ♦యాత్ర నడుపు
నరువలన సుఖంబెద్దియో♦ తరుణినీకు
కలిమి బలుములనెందెదు♦ కాలమిపుడు
వచ్చియుండ వెనుకజూడ♦ వచ్చునటవె. 57

చ. కలవదె పూలతల్పములు♦ గాంచనహర్మ్యము లాడిగంపుఁగాం
తలుమ్మదుపుష్పగంధములు♦ దక్కనిగారఁపుఁ బట్టుపుట్టముల్
ఫలములు నాజ్యగవ్యములు♦ బాలును మీగడ కండచక్కెరల్
గలపములాసవమ్ములును♦ గాంతసుఖంపకయేల కుందెదే. 58

మ. సురయక్షోరగ కిన్నరాంగనలు నా♦గోటంగలారైన నీ
కరణిం జక్కనివారుగాని కతనన్♦ గామించితిన్ వచ్చితిన్

నీయు స్వప్నంబును గంటింగాన రామునకే జయంబగు నిస్సంశయమ్మని పలి
కి యింకను సీతం బాధింపక నయభయమ్ముల నుడిగి యుంటం దగునని సంకు
ల కియ్యకొని యయ్యమజోక్యమ్మునకుం బోకయుండి రంత యియ్యంగన లుం
టం గొమ్మలమాటునం డాగి యమ్మారుతి కొంతవడికి సమయమ్ము న్వేచియుండిత
తి యొనకూడ సంతసింపుచు హనుమంతుండు. 77

—హనుమంతుండు జానకితో మాటలాడుట—

క. హరువిల్లువిరిచి జనకే। శ్వరు పుత్రిం బెండ్లియాడి♦ నయమివరున
ధ్వరముగ్గావం దాటక। బరిమార్చిన రాము బంట♦ వాయుసుతుండన్. 78

క. హనుమన్నాముండ రాముం। డనుపంగా సీత వెదుక♦ నరుదెంచితి రా
వణుఁడు డవినున్న యాయముఁ। గొనివచ్చిన వార్త దెలిసి♦ కొనిఖగపతిచేన్. 79

వ. మఱియు సవిస్తరంబుగాఁ దెలుపంగడంగి యిట్లనియె. 80

సీ. తరణిసద్వంశ్యుండు♦ దశరథుండను రాజు క్ష్మాచక్ర మేకధ్వ♦జముగ నేలె
నతనికిఁ బుత్రులు♦నై రామలక్ష్మణ భరతశత్రుఘ్నులు♦ ప్రబలిరందు
రాముండు జానకీ♦ సౌమిత్రులం గూడి కైకవరమ్మునఁ♦ గాననముల
కరిగియచ్చోట మా♦యాకురంగము వెంటఁ జనఁగ దశాస్యుండు♦ జనకపుత్రి
మాయలను బన్నికొనిపోవ♦ ముగుడఁ బక్షి
వాలకరుదెంచి యాసీత♦ జాడఁ గాన
కడలి యయ్యిర్వురడవులఁ♦ గడచి గడచి
కడకుఁ జేరిరి ఋశ్యమూ♦కంబు పొంతఁ. 81

వ. ఇట్లు చేరి రందు రాముండు. 82

సీ. ఇనజునతో సఖ్య♦ మొనరించి యాతని కభిమతంబుగ వాలి♦ ననినడంచి
కిష్కింధఁ గృపనొసం♦గిన మెచ్చి హర్షించి యానురప్పించిన♦ వానరాళి
నఖిలదిక్కులసీత♦ నరయంగఁ బుచ్చె నందే నిక్కరుండనే♦ యిత్తెరంగు
బట్టివచ్చితిని సం♦పాతి పలుకులువిని సంద్రంబు లంఘించి♦ సరవిలంక
చొచ్చి యెల్ల చోఁగలయంగఁ♦ జూచిచూచి। తుదకు గంటిమిమ్ములనిట♦ నెదదలిర్ప
సుఖులు రామలక్ష్మణులీవు♦ సుఖివె వారు। నినజుఁడును నిన్ను నడిగిరి♦ జననివింటె

ఉ. అనవిని జానకీరమణి♦ యంతట గుండియ జల్లనంగ నా
త్మనుగడు నివ్వెఱంబడుచుఁ♦ దద్ద్రుమశాఖను బొంచియున్న పా

వనిఁగని నేఁడు స్వప్నమున నానరుఁ గంటి నదేమి చేటొహో
యని వెగడొంది వీఁడసురుఁడో కాఁడొను బలీముఖుఁడొను యెఱుంగరాదుగా. 84

చ. అనితలపోయుచున్నతఱి నాతఁడు తద్ద్రుమ శాఖడిగ్గియా
జనకజచెంత నిల్చి నలుచానవె పార్వతివో వచింపుమీ
వ్వనినిటులుండ నేమియనఁ బ్రాకృతకర్మము వచ్చెనిట్లు రా
మునిసతి సీత నజ్జనకు పుత్రి దశాస్యుఁడు తెచ్చె వంచనన్. 85

గీ. అనినఁ గంటి సీతనటంచు హర్షమంది మ్రొక్కి యోతల్లి దుఃఖార్తమునుగఁ దగదు
తాళుమింతనె వచ్చు భూపాలుఁడిటకు నిన్నుఁగొనిపోవు రావణు మన్నిగొనును.

గీ. ఇనజుఁ జెల్మి జేసి కపుల నెల్లదిశల నిన్వెదకఁ బుచ్చె వారిలో నేనుఁ గండ
నిట్లు లంకాపురంబెల్లఁ జట్టఁబెట్టి వచ్చి యిచ్చటఁ గంటి గన్పండువయ్యె. 87

గీ. అనిననివి యెల్లమాయయే యానుదనుజ నాథుఁడిట్టి వేషమ్మున నన్ను మోస
పుచ్చనంపించెనని యెంచి బుద్ధినెట్టి వారు రామలక్ష్మణు లీవె వండవనిన. 88

ఉ. శ్యామసువర్ణమూర్తులు ధరాధిపులా రఘురామ లక్ష్మణుల్
భూమిభరమ్ము మాన్పుటకు బుట్టిరి యిట్లు దయామయుల్ మహో
ద్దామపరాక్రమక్రమణ ధన్వులు సత్యరతుల్ జిగీషులిం
కేమని చెప్పుదుం జనని యే హనుమంతుఁడ వాయుపుత్రుఁడన్. 89

హనుమంతుండు ముద్రిక జానకికిచ్చుట.

శా. ఇచ్చెన్ముద్రిక నీకొసంగుమని భూమీశుండు నా చేతికి
విచ్చెం గైకొనవమ్మ యంచు నిడఁగా నెంతో ముదంబందిక
న్విచ్చున్నెచ్చను ముద్రికంగొనుచు భావించుం బ్రభుం జోలెహో
వచ్చెన్ముద్రిక నేఁడు వల్లభుని సద్వార్తల్ వచింపన్ దయన్. 90

మ. అనుచున్ముద్రికఁ గంటనద్దుకొని సన్నా రామునిం గూర్చి వ
చ్చిన నీసత్కృప కేమనందుఁ దొలినే చేఁగాదె వైవాహమ
య్యెను నీసత్కృతులొందియుంటిఁ గదఁ బృథ్వీశుండు నన్నాత్మఁగో
రునె ప్రేమించునె యెప్డు తెల్పఁగదె పేరుంబొందునో యుగ్రమా. 91

వ. అనిపలికి హనుమంతుం గని. 92

ఉ. వచ్చితివయ్య నన్నుప వానరవర్య మహాబలుండ వీ
వెచ్చటఁ జిక్కనొందక తరించితివంబుధి లంక చొచ్చిబల్

మచ్చికసంచరించితివి♦ మారుతినీ దృఢసాహసస్ఫూల
న్మెచ్చితి రాము కార్యమున♦ మించిన నీనిపుణంబుఁ గాంచితిన్. 93

ఉ. పుట్టితివర్య మాన్యయులఁ♦ బోవఁగ రాముఁడు వచ్చు నెప్పుడి
ప్పట్ట నకెట్లి నన్గొను న♦వశ్యము దెల్పవె ప్రేమయున్నదే
రట్టడిజెట్టరక్కసుల♦ రాపిడి నెట్టులనోర్తు నయ్యనీ
కట్టెదుటం గనుంగొనితి♦ కాదె యొనర్చు దశాస్యుకృత్యముల్. 94

హనుమంతుండు సీతనోదార్చుట

చ. అనవిని వల్కెనో జనని♦ యారఘురాముఁడు నిన్ను నాఁడు బా
సిన మొదలెవ్వియుండినదు♦ సేయఁడు నిద్దుర గర్భశాయియై
మనమున నెవ్వగం బొగులు♦ మంచిఫలమ్ములు చూచినప్పుడె
ల్లను విలపించు నిన్నెదఁద♦లంచి వచింప తరంబె దుఃఖముల్. 95

ఉ. ఇంచుక తాళుమాజనని♦ యింతనె యంబుధిగట్టివచ్చి కా
రించి సమస్త రాక్షసుల♦ ప్రేవులద్రవ్చు దశాస్యువక్త్రముల్
చించును నిన్నుఁదోడ్కొని♦ చేరునయోధ్యసుఖింతు వంతకుం
మించిననాడు వీపుపయి♦ వెళ్లననెక్కుమ కొంచుఁ బోయెదన్. 96

చ. అనవిని యాంజనేయ భవ♦దాకృతి యెంతభరింతు వెళ్లునన్
గొనిచన నన్ను నోజనని♦ కోరికె నాతొలిరూపుఁ జూడఁగ
న్గొనుమి దెయంచు నంబుధులు♦ గుల్ఫములందఁగఁ దారకాళికో
ప్పునననలట్లనెప్పఁగఁ బ్ర♦పూరిత రూపము చూపెజూపగన్. 97

చ. జనకజచిత్రమందితగు♦ సాహసుఁడీతఁడసాధ్యుఁడెందు నౌ
నని తలయూచి చాలునిఁక♦ నంగమునంతయు సంకుచించుమా
యున నతఁడట్లడంగి తన♦ యందనునిల్చిన నాంజనేయనీ
కెనయగువీరులేరి ఘటి♦యింప సమర్థుఁడ వెట్టికార్యముల్. 98

గీ. అయిన నేనెట్లు నీవీపు♦నందునెక్కి। వచ్చునెడదారిఁ గడలిలోఁ బడితినేని
పట్టి జలజంతువులుమ్రింగ♦భంగమగును। గార్యమీవేగి దోడ్తెమ్ము♦ కౌసలేయ.

క. వడిఁజను మారక్కసులకు। వడకుండఁగ జూచిరేని♦ బాధింతురు ని
న్నడఁతురు విడువక కడకున్। జెడునిప్పనినొల్లఁదెలియఁ♦ జెప్పితివింకే. 100

వ. అనిమఱియు. 101

గీ. పరపురుషు నెఱుంగని నా♦ దరిని నిలుచు
రావణుంగని వెఱచి మూ♦ర్ఛను మునుంగ
భూమి భేదించి తనహస్త♦ములను బల్మి
నరదమందిడి తెచ్చెన♦న్నతఁడు గదిసి. 102

గీ. అనవుఁడమ్మాటకాత్మ దా♦ నలరి మెచ్చి। తల్లి నీదు శీలంబు స♦త్యంబుధర్మ
గుణము దగ వుదపమ్ము♦గణన సేయు। వశమె వచియింతునిపియెల్లఁ♦బ్రభువుతోడ.

గీ. పోవలెను నీదువార్త రా♦మునకుఁ దెల్ప। జాలపరచిన పనిలేదు♦ సాధ్వి యతఁడు
నమ్మునట్లు వచింతు నా♦కిమ్ము లెమ్ము। నెఱుకకై యానవాలుగ♦నెద్దియైన. 104

సీత ఆనవాలుగా చూడామణి మారుతి చేతికిచుట

సీ. అనవిని జానకి♦ యాచిత్రకూటాద్రిఁ దాపసాశ్రమమున♦ భూవునంక
శయ్యనేనుండఁగా♦సడిలేక యొక కాకమరుగు దెంచియుమత్కు♦చాంతరమునఁ
బొడువ నెత్తురుగ్రమ్మఁ♦ బొడగని రాఘవుం డిషికమ్ము మంత్రించి♦ యెంచివైవ
నదియొకర్బ్రహ్మాస్త్ర♦మయిపోయి యవ్వాయసమ్ముఁ ద్రిప్పెను ద్రిలో♦కమ్ములెల్ల
అంత దానిఁ దరింపలే♦క డలిమగుడ। కాకమరిగి వేడిన నమో♦ఘమ్ము నాశ
రమ్ము దానికిఁ దావకాం♦గమ్ము నొకటి। యిచ్చిచనుమనఁ బ్రభు నాజ్ఞ♦ నిచ్చెఁగన్న.

వ. ఇటుల నొక్కనయనం బయ్యస్త్రమ్మున కిచ్చి వాయసంబరిగిన నాటివృత్తాంత
మునుగండతలంబున విభుండు లిఖయించుమనశ్శిలాపత్ర రేఖయు నెఱింగించి.

క. తనచీర చెఱంగునఁ గ। ట్టిన చూడామణిని గడువ♦డిన్విప్పియొసం
గినఁ గంటనద్దికొనుచున్। గొని మ్రొక్కె ధరాత్మజాత♦కున్ భయభక్తిన్. 107

వ. ఇట్లు సాష్టాంగదండప్రణామంబు లాచరించి శ్రీరామచంద్రు పాదారవింద
మ్ములు డెందమ్మునందిడికొని వాయునందనుండు ప్రయాణోన్ముఖుండగుటయుం
జూచి సీత యిట్లనియె. 108

క. రామునకు నాదు మ్రొక్కుగ। బ్రేమనటన్ మ్రొక్కుమీవు♦ పేర్కొనుమా శ్రీ
రామునిముందర నిటనా। బాములు కపివీరమఱియు♦ బల్కుమయిటులన్. 109

క. ఖలుఁడొకఁడు తనదు సతిఁగొనఁ। దెలిసియె పతియూరకుంట♦ తేఁకువయేలో
కులు నిందింపరె క్షత్రియ। కులపౌరుషములను విడువఁ♦గూడునె ధాత్రిన్. 110

వ. అని పల్కుమని పిమ్మట. 111

క. జననీజనకుల చంద। మ్మున మాదంపతులఁ జూచు♦ముద్దుమరది ల
క్ష్మణుఁ గుశలం బడిగితినని। వినిపింపుము నాదుపలుకు♦ హితమున హనుమా. 112

గీ. నోటఁదను నాదు క్రూరఁపు♦మాటల ఫల। మెల్లఁగంటినను మమన♦ మెంత నుచ్చె
నోగ దానికు నాఁడు నా♦యోగ మిట్టు। లున్న యది కోపమాత్మలో♦నుడుగు మనుమ.

వ. అనిమఱియు. 114

క. ఇనజుని కుశలంబడిగితి। ననుమాయింకొక్కమాస♦ మాగద నెట్లై
ననురాముని రప్పించుమ। చనెదవు నీవిపుడు మగుడ♦ నైపఱ వెతలన్. 115

వ. అని విచారించుచున్న జానకి నూరడించి పునఃపునర్వందనంబు లొనర్చి వీ
డ్కొని యటనుండి జరుగుచు మనమ్మున నూరక పోనేల కొంత పౌరుషమ్మగు వ
రతుగాకయని కృతనిశ్చయుండై ప్రబల బలశౌర్యస్థైర్యమ్ముల విజృంభింపు
చు నశోకారామమ్మునుం గదిసి. 116

హనుమంతుం డశోకారామము ధ్వంసము చేయుట.

గీ. ఫలదళమ్ములఁ గ్రొందలి♦రులనుదుల్చి
నసలఁద్రెంచియు మ్రాఁకుల♦నంగ ద్రొక్కి 7
పాదలవిదళించి తీవెల♦ మొక్క పుచ్చి
కొలఁకులగలంచి నగ్గెలంకులఁ జరించి. 118

క. పిడుగులవడుపునఁ జెట్టులు। వడ మోదుచు నింగికెగసి♦ బర్విడిదాటం
బడెఁజాపకట్టపోలెన్। బడిబడి వనమెల్ల నుక్కు♦ పగిదిధ్వనింపన్. 11

క. తరువులు విరిగెడి చప్పుడు। పరికొని క్రేకాప్పపక్కి♦బలగఁపునులివుల్
తరుచరవర్యుని హుంకృతి। శరయుమదికుక్ష్యములను♦ భేదించెఁగడున్. 119

గీ. మిట్టిపడి వనంబెల్లను♦ బట్టబయలు
సేయు బవనతనూజు నీ♦క్షించి రాక్ష
సులు బెదరిపడి యిట్టట్టుఁ గలయఁబారి
చని జనకపుత్రితోడ ని♦ట్లనిరి కనక. 120

క. ఒడలెఱుగక తమకమ్మున। బడిబడి వనమెల్లపెఱికి♦ వైచెన్నితో
నడిలేక మాటలాడెను। న్నడువవె మీఁడెవ్వశోక♦నుంగాను మదవిన్. 121

వ. అనిన సీత యిట్లనియె. 122

క. మీమాయలే నెఱుంగుదు। నేనూ యామాయలు దనుజ♦ లింతిన్నన్నున్
మోమోటపడక చెలుపం। గా మదినూహించియిట్లు♦ గాపించితిరో. 123

వ. అనిపల్కిన విస్మయభ్రాంత స్వాంతులగుచుఁ గొందఱయ్యంగన చెంగటం గా
పుండం గొందఱుపఱచి రావణాసురుంజేరి కేల్మోడ్పులన్నిలిచి. 124

చ. దివిజవరేణ్యు నాజ్ఞఁ జను♦దెంచిన దూతయొ యక్షదూతయో
యవనిజరోయఁగా నను పు♦నారఘురాముని దూతయో యొకం
డు వనచరుండు వచ్చియుఁ గ♦డున్ వడిసీతనుజూచి మాటలా
డివనము శింశుపాతరువు♦డించి సమస్తముచూల్చె నుద్ధతిన్. 125

—రావణుండు మారుతిపైకి రాక్షసులంబంపుట—

ఉ. అనవిని రావణుండు హృద♦యమ్మున మండుచు దంష్ట్రికరా
ననములు కెంపునింపఁగ ఘ♦నధ్వని నాఱిచి సొందుపట్టివా
నినియిటు తెండు నాయెదుట♦ నిల్పుఁడటంచు మహోగ్రరాక్షసా
ళిని బనుపంగ రోయుచు బ♦లీముఖుఁ బట్టఁగ వారలుగ్రులై. 126

గీ. పరశుతోమరముద్గర♦ పరిఘభిండి
వాలముఖ్యసాధనములఁ♦ గేలఁగూర్చి
గానడఁచి చిచ్చునంబడఁ♦ గడఁగుమిడుత
లట్లఁబావనిపై గడి♦యంగ నతఁడు. 127

వ. ఆరాక్షసులంగని కోపాటోపమనస్కుండగుచు. 128

మ. ఘనరాగధ్వని నార్చి వార్ధులుగలం♦ గంబాఱ దిక్కుడ్యముల్
పెనుపారన్ భువి వ్రీలఁ జుక్కలదరం♦ జెందూళిలోకస్థులె
ల్లనుగప్పన్ విలయాహితుల్యమగు వా♦లంబుద్ధతిం ద్రిప్పఁ జే
ర్చినఁ జెల్లాచెదరయ్యెలంకదనుజ♦ ల్బేడ్పాటునం గుయ్యిడన్. 129

వ. మఱియు విజృంభించి. 130

ఉ. పనిచిరి రామలక్ష్మణవి♦భావసుపుత్రులు నన్ను నేను సీ
తనువెదకన్ సముద్రమును♦ దాటితి వచ్చితి లంకఁ జొచ్చితిన్
మనుజవరేణ్యుబంట హను♦మంతు సమాఖ్యుఁడ లంకఁగాల్చి సీ
తనెఱిఁగి సంద్రముం గడచి♦ దాశరథిం గొనివత్తు నిమ్మెయిన్. 131

సీ. ఇనజుఁడు సేనఁగూర్చికొని♦ యిచ్చటఁజేరిన యంతలోన రా
వణుఁబరిమార్చి రాజ్యవిభ♦వమ్ములు బూడిదపాలు చేసి వు
చ్చును మఱియేడ రాజ్యమిఁక♦ జూడగమీప్రభువేడ మీకువ
చ్చెను మృతిజెందుకాలమున♦శంతురు ప్రగ్గడలేల పొందుసాన్. 132

గీ. పరశుముద్గరముసలతో♦ మరముఖాది
సాధనమ్ములఁబైకొని♦ సమయఁబోవ
గాధ్వజస్తంభగతపక♦ ఘమున నవిల
జుండు గండడంగించె బ్రహ్మాండ మదర. 133

క. ఇటుచూచిన నటుగన్పడు। నటుజూచిన నిటనెనిల్చు♦ నటునిటుదానై
పటుచటుల స్ఫుటపటిమన్। పటపటమనిఘటములటులఁ♦ బగిలించెఁదలల్. 134

వ. ఇట్లు వనచరుబాఱింబడి కొందఱు మడిసిరి. మఱికొందఱాత్మలన్భయమ్ము
లలముకొనం దిక్కులం జెదరిపాఱిరి. కొందఱు గుందుచు రావణుంజేరి యు
త్తరంగెఱింగింపఁ గ్రోధతామ్రాక్షుండగుచు నంబుజ సంభవాత్మజుండగు జం
బుమాలిఁగని యిట్లనియె. 135

——హనుమంతుండు జంబుమాలిం జంపుట——

క. వానరుఁడొక్కరుఁడు మనయు। ద్యానవనంబెల్లఁజెఱిచె♦ నలయించెను మ
త్సేనన్వేగిక దిసి। వానింబరిమార్చిరమ్ము♦ వలఁతివినెందున్. 136

వ. అని నియోగించిన. 137

మ. ఘనకోదండము బాహుదండమునను♦ తక్కంత్రక్రియం గ్రాలభీ
షణనేత్రారుణ మాలికావ్యవహితా♦స్యక్రూరరోచిచ్ఛటల్
మెనయన్ రక్తవిభూషణాంబరరుచుల్♦ భూయిష్ఠనై నిండఁగన్
గుణటంకార విభేదితాఖిలదిశా♦ కుడ్యుండునై మండుచున్. 138

క. చనియర్థ చంద్రబాణ। మ్మున వక్త్రము నుంచి శిరము♦ భుజములుగాడన్
జానిపెన్ బదిములుకలు బా। వనిపై నంతటనతండు♦ వనుపడుబన్నన్. 139

క. ఘోరమహీధ్రము నొక్కటి। దారుణగతిఁ జీల్చితెచ్చి♦ దైత్యునివ్రేయన్
నారాచదశకమున వి। దారించెను రక్కసుండు♦ దానింగడిమిన్. 140

వ. అంతట. 141

మ. చటులోగ్రస్ఫుట రోషదీప్తుఁ డగుచుఁ జైత్యాచక్రమల్లాడను
స్ఫుటగర్జాకృతి నార్చి పేరిచి ధ్వజ♦స్తంభస్థదండంబునన్
గుటిలుఁ రక్కసు మోది సారథిని ను♦గ్గుం జేసి యశ్వమ్ములన్
భటులన్ గుప్పునఁ గూల్చె నుక్కుమిగిఁ గ♦ల్పాహిప్రభన్ రేగుచున్. 142

వ. ఇట్లు జంబుమాలిం జంపి కపివరుండు తోరణస్తంభంబునం జేరి యుండెనంత
నివ్వార్త్తం దెలిసి దనుజవల్లభుం డుద్దీపితకోపుండయి మంత్రిసుతసప్తకమ్ముఁ
రావించి పనుప నేతెంచి వారును దద్విధమ్మున నడఁగిన విని రావణుండు మండిప
డును యూపాక్ష విరూపాక్ష దుర్ధర ప్రఘస భాసకర్ణులను సేనానాయకులంగ
ని యిట్లనియె. 143

క. క్రీతులకీలావుంగల। వేలాలియియాలోకమందు♦ నే నెఱుఁగుదు గం
జాతాప్తకుమారాదుల। సాతతభుజశౌర్యవిక్ర♦మాయతతనులన్. 144

విరూపాక్షాది సేనాధిపతుల ద్రుంచుట.

క. వారలకీరీతి నభః। స్ఫారం బిచ్ఛాన్వరూప♦ సాహసశౌర్యో
దారోత్సాహజవమ్ముల। నారయఁగాఁ గలవె యెవ్వ♦ నాటుడుచూడన్. 145

గీ. నాకుఁ గీడొనరింప మ♦నమ్మునందు
దలఁచి ఘోరతపమొనర్పఁ♦ దత్తపమ్ము
వలన వృషుఁడు కల్పించిన♦ భయదభూరి
సత్త్వవిగ్రహాయత్త పి♦శాచమొక్కొ. 146

క. దనుజుల వనచరరూప। మ్మున ద్రుంపన్నన్నదానె మోసమొనర్పన్
మునిసురగంధర్వాదులు। పనిచిన కృత్తియొ యెఱుంగ♦వడ దాత్మఁగనన్. 147

వ. అని పలికి మఱియు నిక్కంబుగ నింద్రుండె మమ్ముం గెలువ నుపాయమ్మిదంబొ
డగట్టక యిబ్బలు భూతమ్ముం గల్పించి యంపెం గాన మీరలరిగి వానరుండని
యనాదరణంబుఁ జేయక ప్రయత్నమూలమ్మునం బరిగొనుండనిన రథగజతుర
గ సేనాసమన్వితులయి బలసి చని యత్తోరణస్తంభంబునందున్న కపింగని
నగ్గలంకుల నస్త్రశస్త్రమ్ములం బొదివి రాసమయమ్మున దుర్ధరుండు. 148

క. శితసాయకములను సదా। గతిపుత్త్రుం బొదువఁదాన♦ ఖండితసత్త్వ
స్థితిమింటి కెగసి దిక్పూ। రితగర్జాధ్వనిని నార్చె క్రీలజగమ్ముల్. 149

క. ఆతనితోఁ జేసిన యు। ద్ధాతతి నందేరుతోడ♦ ధరఁబడఁ దన్నన్
జేతుల్ తొడ లురము శిరం। బాతతగతి నుగ్గునూఁచ♦ మైబడి త్రెళ్లెన్. 150

వ. అంత. 151

క. యూపాక్ష విరూపాక్షులు। కోపమ్మున మింటి కెగయ♦ నూర్ధ్వోన్నత బా
హాపటిమ స్ఫూర్తిచెం ద। గ్రూపములగు వడకయుండఁ♦ దుత్తుమురులుగాన్. 152

క. తనుపరి హతశేషులపై। గదగొని కుప్పించి దాటి♦ కపివరుఁ డడఁచన్
జొదలిన నెత్తురు పేరులు। గుదెవడు శవపఙ్క్తులెల్ల♦ కోనలఁ దేలెన్. 153

వ. ఇట్లుగ్రంబయిన సైన్యంబంతయు న్మట్టి మట్టాడి పట్టపగలింటి గాములరేనిం బో
లెఁ దోరణస్తంభంబుం జేరి యమ్మారుతి తేరిచూడరాక వెలుంగుచుండె నప్పు
డిత్తెరంగంతయు హతశేషులవలనం దెలిసి కలతంజెంది పలలాదనప్రభుం డ
క్షకుమారు రావించి బనుప నతఁడు యుద్ధసన్నద్ధుండయి వెడలివచ్చి. 154

అక్షకుమారుండు మడియుట

ఉ. అసమపరాక్రమ క్రముఁ♦ డక్కపివీరు నెదిర్చి పేర్చి న
లైసల నిశాతబాణములఁ♦ దెంపటిమై చొనుపంగఁ దానునై
రసమునఁ జూచిచూచి యొక♦మ్రాఁకునఁ దచ్చరపఙ్క్తి నొంచి యా
కసమున కేగ రక్కసుఁ డ♦ఖండ జవమ్మున దాటి వానితోన్. 155

వ. ఇట్లు మింటంజేరి. 156

మ. స్ఫుటబాహాపటిమన్ బృషత్కముల నా♦స్ఫోటించి వ్రేయన్మహా
త్కటతన్మార్గణ ఘానువహ్ని నిచయాం♦తర్మగ్న సందీప్తుఁడై
పటుకృష్ణారుణ మేఘమధ్యగత స♦ప్తాశ్వుండనా వానరుం
డటనొప్పెన్ విదళించె నస్త్రులు కులం♦టం గేలునం బ్రామచున్. 157

ఉ. వెండియు నాత్మనీతఁడు ప్ర♦వీణుఁడు కాఁడని యూరకున్న ను
ద్దండతరాగ్రహప్రబల♦ దర్పమునం గదియంగవచ్చెనా
చండపరాక్రమం బెఱుఁగఁ♦ జక్కడఁతుం దృణలీలనంచు దో
ర్దండపటుత్వసంపగ ర♦థమ్మడఁచెన్ భువినశ్వముల్ వడన్. 158

గీ. రథమునుగ్గనడించి యా♦రక్కసుండు
నోహటింపక యుగ్రుఁడై♦ యురికి కాంత

ఖడ్గకోదండపాణియై♦ గగనవీథి
కెగసి మగుడ నక్కపివీరుఁ♦ డెదురునంత. 159

సీ. ఖగపతియాఁకగంబుఁ♦గదియుచందమ్మున నక్షునిఁగడకాళ్ల♦ నణచిపట్టి
పుడమికిలంఘించి♦ తొడలు గుండియలద్రొక్కి నెత్తురుల్ గ్రక్కఁగా♦ నెత్తివైచి
యెమ్ములువిరుగంగఁ♦ జిమ్మియునంగ సంధులువీడ నడచియుఁ♦దొడవులూడ్చి
శిరము భుజమ్ములు♦ కరములు కడకాళ్లు పొడిపొడిగాఁజేసి♦ పొడిచి పొడిచి
చంపితత్సేనపైఁబడి♦చదిపివుచ్చి
గరుడగంధర్వకిన్నరా♦ఖండలాది
సురలుమౌనులు వెఱగంది♦ చూడవిజయ
మంది తోరణమునకేగి♦ యతఁడు నిలిచె. 160

వ. అంత నిత్తెరంగంతయు హతశేషులవలన విని దనుజవల్లభుండు మనమ్మున నుమ్మలించి యెట్టకేలకుం దెలివినొంది యింద్రజిత్తును రావించియున్న తెరంగంతయుఁ దెల్పి నీవతిబలపరాక్రముండ వే నెఱుంగుదుంగాన నీవరుగుమనిన యనుజ్ఞంగొని యుద్ధసన్నద్ధుండై. 161

ఇంద్రజిత్తు హనుమంతుని నెదిరింపఁబోవుట.

శా. జ్యానాదంబును నేమికారవము ది♦క్సంఘుల్వగుల్పంజ తు
స్స్యనోద్ధూత పరాగభూతతమము♦త్సృజ్యాస్త్రశస్త్రవ్రజా
సూనాంశుస్థితికీర్ప నింద్రజియగ♦ణ్యుం దోరణస్థుం గపిన్
బోనీకుండుడు పట్టుడంచు గదియం బోవానరుండుద్ధతిన్. 162

క. ఊరువడిబెనగిన నిర్వురు। నిరుపమబలయుక్తులమరు♦ నేర్పునఁ బోరన్
ధరకంపింపఁ బరోధుల్। తెరలెన్ రవిమండలంబు♦ దిరుగుడువడియెన్. 163

మ. తరువుల బాణముల్ జదిపి♦ దాటులపోటుల నానిశాటి ని
ర్భరగతి నుంచఁదాఁగనలి♦ బాణపరంపర మారుతాత్మజుం
దురటిలజేయ దూఁకిగతి♦ నూరుచు దాటుచు మింటికేగిక
స్మరఁగిచరించె వానరుఁడు♦ భూరిగుణధ్వని నార్చిదైత్యుఁడున్. 163

గీ. అన్యశరములు బనిసేయ♦ వనుచు నాత్మ
నెంచి బ్రహ్మాస్త్రముం బ్రయో♦గించునంతఁ
బట్టువడి చేష్టలుండక్క♦ పవనసుతుఁడు
పుడమి గ్రక్కదలంగ వడి♦బడియెఁ బ్రీలి. 164

సీ. అట్లు వ్రీలుచు నేల♦ ననిలాత్మజుఁడు బడి యక్కటా యిది యేమొ♦ యజహరాది
దేవపాలితుఁడ నా♦దిక్కొరుల్ చేర రాద♦టంచుఁ జింతిలి కడ♦ కాత్మ నెంచి
బ్రహ్మాస్త్రమగుటచేఁ♦ బట్టువడితి బ్రహ్మవరము దీరఁగఁ గాక♦ వశమె చెనక
ననియెఱింగియును బ్ర♦హ్మాస్త్రమంత్రము పఠించిన నదివిడివోవ♦ సిగ్గుఁజెంది
యింద్రజిత్తు విచారించె♦ నెల్లరక్క-
సులు దొరికెఁ గోఁతి యనిపట్టి♦ చుట్టిచుట్టి
మోకులం గట్టి రావణు♦ మ్రోలనేసి
తలఁపునం గట్టువడియుండెఁ♦ దరుచరుండు. 165

వ. అంత రక్కసులందఱు నెడకట్టులం గట్టి హనుమంతుంబట్టి తమ్మునోఁదాము.

బ్రహ్మాస్త్రమునకుఁ జిక్కి హనుమంతుండు రావణునిం జూడ నేగుట.

గీ. ఇదె దొరికెఁ గోఁతి యొండొఱు♦ జదిపెఁబట్టి
యిప్పుడే మెఱుంగని యట్టు♦ లీడిగిలుచు
బడిమెఁ బొడువుఁడు పొడువుఁడు♦ విడువకుండు
డనుచు రావణు దరికీడ్చు♦ కొనుచుఁ జనిన. 167

గీ. అకట బ్రహ్మాస్త్రమున నైన♦ నడపజాల
నైతి నీకోఁతినని రావ♦ణాత్మజుండు
సిగ్గుఁజెందుచు దశకంఠు♦ చెంతఁ జేర్చెఁ
గపినిఁ గొనితెచ్చి నిలిచె మొ♦గంబువాంచి. 168

వ. అప్పుడచ్చటి రక్కసు లొక్కుమ్మడిఁ గ్రిక్కిరిసి యిక్కపియే యిందఱు రక్కసుల నుక్కడించెనని వెక్కసపడువారు కొందఱును మిటిమలువిఱిచి మూతిం బొడసుంకించువారు కొందఱును నై పలుదెఱంగుల బీడించుచున్నఁ గపివరుం డేమియు ననక యొదిగి కనులందేలవైచుచుండి కర్పూరటంగనకరత్న ఖచితాంచిత కిరీటాద్యలంకార సంశోభితుండై వెలుంగు రావణుం గాంచి తత్సభాభిరామవ్యక్తుల కాత్మంగడు నివ్వెరంబడుచు నగ్గుణుండగుటం జెడితోఁగాని సుగుణవివేకుండై యీనేస ముల్లోకమ్ములేలం గలవాఁడగుంగదా యని విచారించుచుండ రావణు ననుమతిఁ బ్రహస్తుండు. 169

క. నీవెవ్వఁడ విచ్చోటికి। రావలసిన కార్యమేమి♦ ప్రాణసమానం
బౌవన మేటికి విఱిచితి। వేవానర యెవరుపుచ్చి♦రో తెల్పుము నా. 170

క. హనుమన్నాముఁడ సుగ్రీ। వుని సచివుఁడ రాముబంట♦ భూపుత్రిని నీ
తను వెదుకవచ్చితిఁ వా। ర్ధిని దాటితి లంకఁజొచ్చి♦తిన్ ద్రిష్టరికిన్. 171

వ. అని రావణుంజేరి సీతంగంటి నూరకపోదగదని విచారించి. 172

క. నినుఁజూడ నుండుపనిఁ జే। సిన కాదని వనమునెల్ల♦ జెండితినజుఁడి
చ్చిన వరవిముక్తిఁ దొరికి। తిని బ్రహ్మాస్త్రమున కనుమ♦తింపక యున్నన్. 173

క. ననుముట్టవశంబే తో। డ్తునె విడనయ్యస్త్రబలము♦ తాల్మిం గట్టం
బెనుబలము కలిగియుండియు। జెనకక యిటులుంటి నుదిగి♦ జెప్పితి నిజముల్.

వ. అనిమఱియు దనుజాధమా దశరథరాజపుత్రుండగు రాముండు తండ్రియాజ్ఞ
నెరప సీతాలక్ష్మణసయితుండై దండకారణ్యంబుఁ బ్రవేశించి ఖరదూషణాది
రాక్షసుల నుగ్గుంజేసి పత్నింగోల్పోయి ఋశ్యమూకంబుంజేరి వాలిందుృం
చి సుగ్రీవునకుం గిష్కింధాపట్టముంగట్టి బలువీరులగు వానరుల సేనంగూర్చి స
కలదిక్కులకనిచె నందు నేనొకండ నిందుంజొచ్చి లంకనెల్ల సీతన్వెదకి యి
వ్వనమ్మునం గంటిఁ బరదారాపహరణంబు నరకమ్మునకు మూలమ్మని యెఱుం
గుము యిట్టిపనిని నీబుద్ధికెట్టులు సేయ నమ్మతించె నిటువినుము. 175

హనుమంతుండు రావణునకు బుద్ధిచెప్పుట

సీ. పాదాగ్రనిహతిచేఁ♦ద్వద్బాహుగర్వంబణంచిన హరువిల్లు♦ ద్రుంచినైచె
వడివాలముననిన్ను♦ బట్టిబంధించిన వాలిని నొకకోలఁ♦ గూలనేసె
కలననిన్వలగొన్న♦ వలతి నర్జును భంగపుచ్చిన పరశురా♦ముని జయించె
ఖరశరమ్ముల దుత్తు♦మురుగా ఖరాదుల బదునాల్గువేవురఁ♦ జదిపెనొకడ
యట్టివిలుకాని కపరాధ♦ మాచరించి
బ్రహ్మరుద్రేంద్రులైనను♦ బ్రదుకగలరె
తన్నిశాతాశుగోద్భూత♦ తతవిధూత
జాతవేదః ప్రతతిఁజిక్కి♦ చావకున్న. 176

చ. ఘనుఁడగు రామసాయక శి♦ఖల్ మినుదారిని రాపులాడుచున్
దనువులఁగూర్పరమ్ముల బ♦దమ్ముల శీర్షములంగ సంధులా
ననములబృష్టమాంత్రము ల♦ణంచుచు వ్రచ్చుచుఁ జించుచుంగడున్
దునియలుసేయుచు న్నొగడఁ♦గూలగతిం జగముల్ చలింపవే. 177

శా. ఆసౌమిత్రి నెఱుంగవే యతని బా♦హాంచద్ధనుర్వల్లికా
భాసాజిహ్మగపాతఘాతములస♦హ్యాఖండనై నిల్తువే
గాసింబొందక యెంతనీవనగ శ్రీ♦కంఠాద్యమర్త్యాళికా
నేసాధ్యంబట నిల్వ గర్వమున నీ♦పిల్లలకో తుళ్లెదా. 178

గీ. కరితురగ రథస్యందన♦ భరిత రాజ్య
మేర్చి నిన్ను నీకులము నీ♦యిష్టబంధు
మిత్రపుత్ర కళత్ర స♦త్పౌత్రసహిత
ముగ వధింపఁజాలుదు నేన♦ ముష్టినిహతి. 179

క. ఇనజునెదుట రాముఁడు రా। వణుఁ బరిమార్తుననఁగనుఁ♦ బలికిన ప్రతినన్
విని నిన్ను నంటకుంటిని। మనుమంతవఱకు సుఖంబు♦ మఱికలదె పమున్. 180

గీ. అజుఁడు నీకొసంగిన వర♦మమర యక్ష
రాక్షసాహిగరుడ కిన్న♦ర వ్రజంబు
చే మడియకుండ గాని వ♦చింతు వినుము
మర్త్యకపులచేతను గాదు♦ మఱచితేమొ. 181

క. మనుజుఁడు రాముండినజుఁడు। వనచరుఁడీ యిర్వురనిని♦వధియింతురనిన్
మనమున సందియమందం। జనదిదె నేఁబోవునంత♦సమకూడుఁగదున్. 182

ఉ. నిగళము నీపదంబులకు♦ నీగళపాశము కాళరాత్రినీ
నగరికి నీకులంబునకు♦నాశకరంబగు మిత్తి సీతనీ
కగునటె సంగ్రహింప విన♦యమ్మున రామునకిచ్చి తత్కృపం
దగఁగాని నేర్పునం బ్రదుకు♦మా కరుణాకరుఁడౌటఁ బ్రోచెడున్. 183

గీ. అట్లు కాదేని నిన్ను నీ♦యఖిలరాజ్య
భోగములు బూడిదంగప్పి♦ పుచ్చుదన్ని
శాతబాణాగ్నిశిఖలు వ♦శంబె సైప
నా పురాంతకాద్యఖిల సు♦రాళికైన. 184

హనుమంతుండు లంకను గాల్చుట.

గీ. అనినఁ గోపాగ్ని రగులుచు♦ నధము నాన
రుని వధింపుఁడటంచు♦ వాక్రువ్వ నలవి

భీషణుండగ్నియో♦ కోపింప యక్ష
నాథుఁడో వరుణుండో♦ సురాధిపతియొ. 185

గీ. దూతయౌట నివధియింపఁ♦ దొడరగాన
ధర్మమన రావణుఁడు విని♦ తరుచరునకు
వాలము ప్రియంబుగాన♦ నవ్వాలమేర్చి
కలయ లంకఁ ద్రిప్పియు బుచ్చ♦ వలయుననిన. 186

వ. ఇట్లు విభీషణువాక్యమ్ముల కియకొని వధియింపక రావణుండు చెప్పినచొప్పున నవ్వాలమ్ముఁ గాల్ప రక్కసులక్కపీంద్రుం గవిసి. 187

క. వనచరువాలంబునఁ జు। ట్టిన కార్పాసంబుల న్వ♦డిన్ నూనియఁ దో
డను నానిపి యనలంబిడి। పెనుపొందన్మండనూది♦ విడువఁగ నంతన్. 188

శా. ఘనశుష్కేంధన దీపితజ్వలనసం♦కాశ ప్రదీప్తుండునై
హనుమంతుండు ప్రధూమితాగ్నిశిఖా♦యత్తైక వాలంబుచే
కొనిగైతేయులపైని నిప్పులొలయం♦ గుప్పించి త్రిప్పంగ రా
లినయన్నిప్పులు మంటమంటలయి♦ గ్రాల్చెం గోటలుం బేటలున్. 189

ఉ. కట్టలుగట్టి నల్లడల♦ గట్టిగ బట్టి పురంబుఁ ద్రిప్పన
క్కట్టులు ద్రెంచికొంచు జనఁగా♦ నివి నాకననెంత మున్ను నీ
పట్టణమెల్లఁ గంటి నిశఁ♦ బ్రాభవశోభలు జూడనైతి ని
ప్పట్టనఁ జూతునందు జనఁ♦ బావని దైత్యులు త్రిప్పుచోట్లకున్. 190

వ. అప్పుడు కొందఱు రాక్షసాంగనలు జనకజపాలికేతెంచి. 191

క. జనకజనితో సంభా। షణఁ జేసిన కోతిఁ ద్రోక♦ జ్వలనమునం గా
ల్చి నగరిఁ ద్రిప్పుచు నున్నా। రనవిని దుఃఖించి యిట్లు♦ ధ్యానించె మదిన్. 192

క. పతిభక్తిఁ బాయకుండిన। సతియే య్యైతినేని♦ జ్వలనం బాభూ
పతివార్తం దెచ్చిన మా। రుతికిన్ హితకారివగుచు♦ బ్రోవవె కరుణన్. 193

క. అనివేడ ననలుఁడు ప్రద। క్షిణజ్వలన లెగయమండి♦ సీతాంశుండ
య్యెను మారుతికప్పటం। గనియతఁడరుదందియిట్లు♦ గాఁ దలచెనదన్. 194

క. ఘనుఁడగు రాముని కార్యం। బునకున్ వచ్చినకతంబొ♦ భూమిసుతశా
సనమో యనిలు సహాయమొ।। ననుసేర్పక యుండెనగ్ని♦ నయశిశిరంబై. 195

వ. అని యుత్సాహమ్మున విజృంభించి కట్లుం ద్రెంచికొని. 196

ఉ. కోటలు పేటలొక్కటిగ ♦ గ్రుంగిడిదాటుచు దాటుదాటులం
గాటపు నిప్పులంటియుఁ బొ♦గల్ పురిగ్రమ్ముచు నాటకూటముల్
ఘోటకశాలలంగడులు ♦ గోపురవీథులు నస్త్రశాలలున్
గోటలగడ్త లొక్కమొగిఁ ♦ దొల్తనె మండెను మంటలెచ్చుచున్. 197

వ. మఱియు. 198

చ. సురవిభునాయుధాభముల ♦ శోకసుమాయన ఫుల్లకాశవి
స్ఫురిత పిశంగ సన్నిభము ♦ భూరి హిరణ్మయ రౌప్యతామ్రక
ర్బుర రుచిరంబులై పొగలు ♦ బోవుచు మంటలు మింటనంటి దు
ర్భరగతిఁ గాలె నెల్ల గృహ♦పఙ్క్తులు చిత్రవిచిత్ర రీతులన్. 199

వ అప్పుడు. 200

చ. దనుజకులాధి నాథుఁడును ♦ దైత్యులు నిల్వను నీడలేక భో
రున మొఱవెట్టుచున్ నడిచి ♦ పోరులను వెల్వడి పోవుచుండి మం
టను శలభంబులట్టుల న♦శంగిరి కొందఱు కొందఱప్పొగల్
కనులనుఁ గ్రమ్మఁ బోదెరవు ♦ గన్బడమిం బడియుండి రొక్కడన్. 201

క. చెట్టుల నెక్కెడి వారుం। గట్టులఁ బుట్టలను జారఁ ♦ గడఁగెడి వారున్
దిట్టతఁ జెడి గుండియలం। గొట్టుకొనుచుఁ జచ్చువారుఁ ♦ గొదువయె చూడన్. 202

చ. సమయము వేచి యక్కపి ని♦శాచరులొక్కెడఁ దాఁకి యస్త్రశ
స్త్రములఁ గటారులం బొడువ ♦ రాఁగని మండుచుఁ దోరణస్థదం
డముఁగొని రేగి నల్గడల ♦ డాయుచు మోఁదుచు వ్రక్కలింపుచున్
దుమురులు సేయుచు న్వ్రాలిఁగొ ♦ దుర్భరలీలనతండు నెల్లెడన్. 203

వ. అప్పుడు సమస్త దేవ యక్ష గరుడ గంధర్వాదిగాగల వారందఱు నిశ్వాసం
బొగుల మారుతి సముద్రముం జేరి తనవాలం బార్చుచుండె నంత. 204

గీ. సరమచని సీతతో వసే♦చరుఁడు లంకఁ
గాల్చి దైత్యులదున్మించి సు♦ఖంబుగాన
తండలజడినొందక♦యుండెఁ దన్వియనెన
సీతతద్వార్తవిని సంత♦సింపుమండె. 205

వ. అప్పుడిట్లు లక్కపివరుం డక్కజంబుగ దిక్కులు పిక్కటిల్ల నుక్కుమ్మడి
నుక్కుండఁ మిగుల పురం బెక్కియార్చి పేర్చి తమ్ముంగనియు రక్కసులను

క్కడంచి కొంతవడికి శాంతిం జెంది యక్కటా కోపమ్మావహింపక భూపుని సతి యుండు తావుం గురియుంపక పురంబంతయుం జిచ్చునం గాల్చితి నహాహా స్వామిద్రోహుండనైతి జనకపుత్రి యేమయ్యె నొక్కొ యని డెందంబునం గుందుచుండు సమయమ్మున. 206

హనుమంతుండు లంకాదహనానంతరమున సీతం దర్శించుట.

గీ. ఘనుని హనుమంతు మించువీ♦రుని నెఱుంగ
మనల మవనిజనంటక♦ పెనఁగి లంక
గాల్చె దైత్యులఁ ద్రుంచె నొ♦క్కఁడె యటంచుఁ
బొగడు కిన్నరాదుల వాక్య♦ములను వినియు. 207

క. చని సీతను గన్గొని వం। దనములఁ గేల్మోడ్చి నిలువ♦ ధరణీసుత ప్రీ
తిని గాంచి పావనీసుఖ। మున నున్నాడవె యటంచు♦ మోదించి కడున్. 208

క. గరుడుండనిలుఁడు నీవున్। శరనిధి దాటంగ జాలు♦ సాహసశక్తుల్
బరగెడివారనిమిషరిపు। పురమేర్పన్నీకుఁ దక్కఁ♦ బోలదొరులకున్. 209

క. దనుజులమాయలఁ జిక్కక। కనువిచ్చి మెలంగు నీయ♦ఖండస్థైర్య
మ్మున కాత్మ వెఱగు నొందితి। ఘనురాముం దెత్తువెపుడొ♦ కడగంట్లుడుగన్.

క. నీవున్నంతకు సుఖినై। యీవితమున నుంటి నిప్పు♦ డీ వేఁగినచో
నేవలన నుందునో గద। యో వాయుతనూజ యనిన♦ నుప్పొంగుచుఁ దాన్. 211

శా. తల్లీ యోరుచు మంబుధిం గడచి నే♦ధన్యుల్ నృపుం దేరఁదా
వల్లుల్ దాత్రములంబలెన్ దశముఖున్♦ బ్రచ్చన్నరార్త్యాఘమున్
ద్రొల్లం జేసియు నిన్నయోధ్యకును దో♦డ్కొంచుం జనున్ బొందవే
తల్లక్ష్మీవిభవంబు నాజ్ఞయిదుమా♦ ధైర్యంబుగా నుండుమా. 212

చ. చనిమొదనంచుఁ దత్పదక♦జంబులపైఁబడి సాగిమ్రొక్కి వీ
డ్కొని జడధిం దరించె నిల♦కుంజరణమ్ములు నూని మింటికిన్
ఘనజవశక్తితో నెగసి♦ కాశ్యపిగ్రక్కదలంగ నాదిశే
షుని పడగల్వ్రారంగ గ్రహ♦సూర్యగతుల్ చలియింప దిగ్గునన్. 213

క. తనువేగోద్ధతి నాకస। మున బొగ్గాడువు వడువునఁ♦ బొడమిన నులివున్
విని కపులదె వచ్చెం బావనియని తరుగిరుల నెక్కి♦ పైపైఁ జూడన్. 214

వ. అప్పుడు. 215

హనుమంతుండు లంకందాటివచ్చి శ్రీరామచంద్రునింజేరి సీతవార్త చెప్పుట

ఉ. వచ్చిన యాంజనేయుఁగని వానరులందఱు కౌఁగిలింపుచున్
మెచ్చుచు నుబ్బియాడుచును మేలొనగూడెను నీకతమ్మునన్
వచ్చెను మాకుఁబ్రాణములు వారిధి దాటను మాత్రమంబె నీ
సచ్చరితంబు నిల్పితివి జానకిఁ గన్గొని వచ్చి ధాత్రిలోన్. 216

ఉ. అనవిని యుబ్బి కంటి జనకాత్మజ దాటితి వార్ధిలంక చి
చ్చునదరికొల్పి కాల్చితి నశోకవనమ్మును కొల్లబెట్టితిన్
దనుజులబిట్టడంచితిని దారొక్కని రావణు బుద్ధిచెప్పితిన్
వనజభవాస్త్రబంధన మవారితలీలఁ ద్యజించి నిల్చితిన్. 217

వ. అని సవిస్తరమ్ముగఁ దద్వృత్తాంతంబంతయు నెఱింగింప నంగద జాంబవత్ప్ర
ముఖు లానందంబుం బొంది యింక నిందు నిలువందగదా రామలక్ష్మణ సుగ్రీ
వుల పాలికేతెంచుటయ తగునని యెంచి కెవ్వున నార్చుచుఁ బేర్చుచు గంతు
లేయుచు నిక్కుచుఁ జూకుచు సుగ్రీవుని మధువనమ్ముంజేరి. 218

గీ. పొట్టలన్నిండ ఫలమూలములను మెసవి। తేనియలుగ్రోలి వనమెల్లఁ దిరిగి తిరిగి
తరుగిరుల నెక్కి దారుచు విరిగిబడుచు। రామలక్ష్మణేనజులకు రంటకేగి. 219

క. కపులపురస్సరముగ నా। నృపతింగని మ్రొక్కి యాంజనేయుఁడు గంటిన్
విపులాత్మజ సీతన్ మీ। కృపఁగోరుచు లంకలోఁ జరించెడు సుఖినై. 220

వ. అనిమఱియు. 221

గీ. గాలిసోఁకిన తీవియ లీలవ్రాలి। పంకదిగ్ధ మృణాళంబు పగిది డస్సి
రక్కసస్త్రీలనడుమను జిక్కియుండె। రామరామయటంచు మీరాకగోరి. 222

క. ఉపవాసమ్ముల డస్యుచు। దపములఁ గాలంబుఁ బుచ్చుచు దగుభూశయ్యం
దపియించుచుండు నెప్పుడు। వ్యవహృతసద్ధైర్యయగుచు నలవడువ్యధ చేన్. 223

క. మఱువదు మఱి మీనామ। స్మరణము మీయుంగరంబు మక్కువఁగొని దు
ర్భరదుఃఖంబందియు మీ। కిరవగుదలమానికంబు నిచ్చెంగొనుఁడీ. 224

చ. అనితలమానికంబొసఁగ నందినృపాలుఁడు లక్ష్మణుండు న
క్కున నిడికొందు దాన నెన గూడిన దుఃఖము సైపలేక యే
డ్చిన నినజాదిముఖ్యులొగి జేసిన బోధన నూరడిల్లి యి
ట్లనియెను రాముఁడా హనుమ నచ్చటికిన్ గొనిపొమ్ము నన్నునాన్. 225

క. జలనిధిఁ గట్టియు లంకం। దళములతోఁ జేరి క్రూర♦ దనుజాధిపునిన్
గడతేర్చి సీతఁ గైకొని। బడసెదవు సమస్త రాజ్య♦ పదవులు భూపా. 226

క. అనిపల్కి వార్ధి దాటిన। తనసాహసధైర్యములను♦ దగ సీతఁ గనుం
గొను వృత్తాంతంబుం దె। ల్పిన రఘురాముండు ప్రేమ♦ వినియెద నలరెన్. 227

క. పాయనితమి దీనినిఁ బా। రాయణముం జేయఁ గర్మ♦ రాహిత్యము ను
త్కృష్టత జీవనము యశ। శ్శ్రియములు త్రిపాద్విభూతి♦ సిద్ధించు మహిన్. 223

క. శత్రుభయంబబ్బదు న। న్మిత్రులు సమకూడుదు రప♦ మృత్యువు లడఁగున్
గోత్రఖ్యాతులు ప్రబలు బ। విత్రత చేకూరు దీని♦ వినినన్ జనులన్. 229

గీ. దివ్వెకొంచెమైనఁ దేజ♦ మెక్కువయగు। తీరుగాను దీని♦ సారమఖిల
దురిత తిమిరమడఁప♦ దొరకొనుట ప్రబమే। గౌరవంబు దివిటి♦ కనునె మహిని.

క. శ్రీరాముం డిలువేలుపు। గా రక్షించున్ సమస్త♦ కామ్యములిడిత
చ్చారిత్రామృతమానీ। సారగ్రంథము పఠించు♦ సద్భక్తులకున్. 231

క. ఆచంద్రతారకముగాఁ। బ్రాచీనగ్రంథసరణిఁ♦ బాలింపుమనా
యీచిన్నికావ్యకన్యక। యాచక్షుః ప్రభవ శ్రీహ♦ యగ్రీవహరీ. 232

క. అనవద్యన్విద్యామూ। ర్తిని శరదిందూపమా శ♦ రీరుఁ బలేశున్
వనజాతాస్తరణస్థున్। ఘనకరవిన్యస్తపుస్త♦ కప్రవిభాసున్. 233

పంచచామరము. సురేశపూజితాంఘ్రిపద్మ♦ శోభదాశ్రితద్విరే
ఫరాజిసుందరావరా కృ♦ పాకరా చరాచర
స్థిరోదరాగిరీంద్ర జిష్ణు♦ ధీవరా పరాత్పరా
నిరీశ్వరాదురంతపాప♦ నీరజౌఘకుంజరా. 234

గద్య॥ ఇది శ్రీమద్ధయగ్రీవ పదారవింద మరంద నిష్యందేందిందిరా మందానందాయమానమానస శ్రీమదాపస్తంబసూత్ర భారద్వాజగోత్ర పవిత్ర బెహరావంశ పయఃపారావార పూర్ణ సుధాకర వేంకటదాశరథిపౌత్ర రాధాకృష్ణయ్యపుత్ర విరచిత కుమారవిజయ గంగాపరిణయ పదరూప మైరావణచరిత్రాది ప్రబంధజాల సరససద్గుణాలవాల సజ్జనవిధేయ లక్ష్మీనరసయ నామధేయ ప్రణీతంబైన మధురామాయణంబను మహాకావ్యంబునందు సర్వంబును సుందరకాండము

సంపూర్ణము.

పీఠిక.

ఓ ఆర్యవర్యులారా!

చ. సురలకు భోజ్యవస్తువయి సూరిజనస్తవనీయమై దివిన్
బరగెడు చంద్రబింబమును స్వైరిణులారసి యేవగింపరే
నిరుపమమైన యీకథ గణింపని యిప్పటిలోకులెవ్వరున్
నిరసనభావమున్ గొలుప నీరసయే యమృతోపలబ్ధికిన్.

చ. వసనమునన్ మరుంగిడిన బల్వడి వెల్వడి యమ్మరుంగునల్
దెసలసువాసనల్ గొలుపు తీవియలంగల పూలెపూలు నా
నసహనునన్నిజతాచ్ఛదన మవ్వలికిం దొలగించి కష్టల
భ్యసరళ మోక్షరాజ్యసులభప్రదమౌ కథ యీకథేమహిన్.

అని యూహించి యిమ్మహాకావ్యంబారుకాండంబులు రచియించి శా కాండంబునం జేటపరచిన ముఖ్య సహాయకులయొక్కయు; సహాయకులయొక్కయు మఱికొందఱి మిత్రులయొక్కయు దోడ్పాటున మొదటి యైదుకాండంబులు ముద్రింపబడగ మిగత యీయుద్ధకాండమెటుల ప్రచురమగునోయని చింతంబొందుచుండు నొక్కనాడు-

క. భగవంతు ననుగ్రహమున। నగవడియెందాత యొక్కడభివర్ణింతున్
దగు దద్వంశ్య ఖ్యాతుల। సుగుణగణాభరణముల యశోవిభవములన్.

శ్రీవరదావారి వంశావళి.

క. ఇల గంజాంజిల్లా టె। క్కలి తాలూకాను బూడిగ్రామము కలదు
జ్వాల విభవలంది నాంగా। రులు వరదా వంశ్యులుందురు ప్రసిద్ధిమెయిన్.

గీ. శ్రీయుతుండు కూర్మారాయ నాయకాహ్వ
యుండు సద్గుణమండల మండితుండ
ఖండవైభవాఖండలుం డండజార్వ
సంస్మరణుడందు నలరె ప్రశాంతుడగుచు.

ఉ. ఆతని గర్భరత్నమయి యప్పననాయక సంజ్ఞుడుర్విం బ్ర
ఖ్యాతివహించి మించెను దిగంతనిశాంత వికీర్ణకీర్తి చం
ద్రాతప శశ్వతస్థితి నిరంకుశనాయక పాలిత ప్రజా
వ్రాతముఖోద్గమస్స్వన శుభప్రసవాభరణాధి వాసతన్.

మ. కనెఁడారాజమగర్భమంగున కలంకశ్లోకులన్ సింహ సం
హానులన్ బుత్రుల రామకృష్ణ సుజనార్హైక సంభావ్య భా
వన నారాయణు సుప్పిరయ్యభయు లైశ్వర్యప్రభ న్పార్షిక
స్తనయుల్ గ్లని నార్త సన్యతతి రక్షాదక్షదీక్షాఢ్యులై.

గీ. అందు భావన నారాయణాభిధాను
డలరుఁగాశ్యన్నపూర్ణ నానచ్ఛయాంబ
ను వరియింపఁ దద్గర్భాబ్ధి నవతరించె
రాజునాగఁగామేశ్వర రాయడవని.

శా. ఆకామేశ్వరరావు నాయఁడతుల ఖ్యాతిన్ యశశ్రీకిలో
నైకన్పష్టై సుధాంశుఁడో యన జకోరార్థిస్తవానందుఁడై
శ్రీకల్యాణ గుణగణ్యధన్యమహ లక్ష్మీనామపత్నీశుభా
లోకాస్వాదత వృద్ధినుంది తగభూలోకామ్యుఁడో యనన్.

గీ. నోట నాడుమాట పాటి దప్పని యతఁ
డాదరించు బేదలైనవారి
నిత్తునన్న వాక్యమింటిపేరట నిల్పి
పుత్ర పౌత్ర వృద్ధి బొందుచుండు.

ఇట్టిమహాదానశీలుని నాశ్రయింప మన్మనోభీష్టంబు నెరవేర్చినందులకు సదా కృతజ్ఞుడనై వేడుచున్నాడ.

మఱియు. సకలలోకాధారభూతుండగు సర్వేశ్వరుండాయురారోగ్య పుత్ర పౌత్రాభివృద్ధి నొసంగుతమని యాభగవంతుని సవిధేయుడనై స్మరియించెద.

మెండియు పరోపకారమందె బుద్ధిపలిపి ప్రవర్తించు శ్రీకలాభిలాషక సమాజాధిపతిగారగు బ్రహ్మశ్రీ పూరేపల్లి రామచంద్రశాస్త్రిగారు గ్రంథము ప్రచురింప నపేక్షించు నావిన్నపమును మన్నించి తమ కావ్యమాలికలో గ్రంథము చేర్చికొనినందులకు సదా వందనము లర్పించుచుండెద.

ఇందు దోషంబులెవ్వియేని తటస్థించునప్పుడు మన్నించి యొప్పులగనే గణింతురని సత్కవిజనశ్రేష్ఠులకు నాముఖ్యాభివందనములు.

ఇట్లు,

విధేయుడు బెహరా లక్ష్మీనరసయ్యాశర్మ.

శ్రీ హయగ్రీవాయనమః.

మధురామాయణము

యుద్ధకాండము.

శ్రీమల్లీలా విభవ
శ్రీమహిళాలోకనప్ర♦ చీయాంతర్లో
లామందధరిత్రీ భా
గామితసన్మండనా హ♦యగ్రీవహరీ. 1

వ. అవధరింపు మిట్లు వాయుపుత్రుండు జానకీవృత్తాంతంబు విన్నవింప మోదక్షే
దమ్ములు మనమ్మున ముప్పిరిగొన విని రఘుభూపాలుం డెల్లరు విన నిట్లనియె. 2

క. వినతాపుత్రున కనిలున। కునితనికిం దక్క నెరుల♦ కుం జెల్లునె నా
ర్థినిఁ దాట నవ్వలిపనిఁ। హనుమకుఁ దక్క మును దీర్చు♦ నతఁ డెవ్వఁడిలన్. 3

గీ. ఉత్తముండ సహాయ్యుఁడై♦ యోర్చి రేని
పనిని నెరవేర్చుఁదీర్చు న♦ప్పనినిమధ్య
ముండొదిగి నీచుఁడు సహాయ్య♦ మున్న జేయఁ
డట్లఁగాకీపనిం దీర్చె♦ హనుమ యొకఁడె. 4

గీ. ఇతని కెనవచ్చునే భువి♦ నెవ్వఁడేని
యసమ బలవిక్రమక్రమ♦ ణాన్వితుండు
నుత్తమోత్తమ భృత్యుండు♦ ద్యుమణివంశ
రక్షణుఁడు వీనికతన మా♦ బ్రదుకు నిలిచె. 5

వ. అని యయ్యాంజనేయు నత్యాదరమ్మున నక్కునంగిలించి గారవించి యోసమీరకుమారా! ధారుణీతనయ వార్తలందెల్పితి వానందించితివైన నిప్పారావారం బుత్తరింప నెట్టులగునో సెప్పుదుగాకయని విచారమ్మున డోలాందోల మనస్కుండయియున్న రాముంగని సుగ్రీవుం డిట్లనియె. 6

గీ. అనఘవిక్రమ కపులుండ♦ నబ్ధిఁదాఁట
నెంత సేతువుగట్టింతుఁ♦ జింతయేల
నీకు రాజసింహుఁడవీవు♦ నీవు విల్లు
కేలఁగొని నిల్వఁ బను లవ♦ లీలఁగావె. 7

క. చొరుమన్నఁ జొత్తుమగ్నిన్। సురపురిఁ బెకలింతుమవని♦ సుతఁదెత్తుమనీ
వరయుమపగఱఁబెగడనీ। యురుకోపం బిపుడు చూప♦ నొప్పున్నృపాలా. 8

క. కడుశుభసూచనములు గ। న్పడఁ జొచ్చెంగాన నీ♦కవశ్యము జయమౌ
విడుమవిచారంబన నె। వ్వడవున నైనందరింతు♦ వార్ధింగడవన్. 9

వ. అని శ్రీరామచంద్రుం డాంజనేయుంగని యప్పురిదుర్గంబెట్టిది యదియుండు తెఱంగంతయుం గొంత విశదపడం దెలిగింపుండన నతండు దుర్గంబ నగ్గళ భుజపరాక్రమణ రక్షశ్చమూరక్షితంబు ననేకాయుధశాలలు నడుగడుగునకె డదీయని యస్త్రశస్త్రగృహమ్ములును బ్రతివాకిటం గాపుగడమైయున్న బలురక్కసుల హుటాహుటిం దుర్ఘటంబయి యుండునని విన్నవించి మఱియుం బశ్చిమదిశం భీకరకరవాల శూలాద్యాయుధహస్తులైన పౌలస్త్యులు పదివేవురును దక్షిణోత్తరద్వారమ్ముల జతురంగబలసమేతులయిన నొక్కొక్క లక్షవీరులును, తూర్పుగవనియం దనేకవీరులును, మధ్యమస్కంధంబున సింధురబంధురం బగు సైన్యంబుతో ననేక సహస్రంబులు నిండియుండుదు రట్లున్నను మనయంగదమైంద ద్వివిదపనస నలనీల జాంబవంతులు కడంకం గడంగి చిత్రకూటాద్రితోడం బెఱికి, వేఁటాడం జాలుదు దేవర సామర్థ్యమ్ముం దలంప నిచటిదుర్గంబన నెంత నేఁటి దినమ్మునం బ్రయాణమ్మొనరింతురుగాక యనిన విని రాఘవుండు సుగ్రీవుంగనుంగొని. 10

గీ. నేఁడు సుముహూర్తమైనగూడె♦ వేడుకలరె
నామనము శత్రువులగెల్తు♦ నాల్గులక్ష

లబలముష్మన్ను బంపుఁడీ♦ ప్రబలుఁడీవు
ఫలమహూదకములఁ జత♦ పరచివేగ. 11

వ. అనిన సుగ్రీవుఁ డాహారసంభారమ్ములంగూర్చి సైన్యంబులంబనిచి యతండు ప్రార్థించిన హనుమదంగ దారోహణులై రామలక్ష్మణు లైరావణసార్వభౌమా రోహణులైన యింద్రకుబేరులంబోలె వెలుంగుచుండి రప్పుడు తమతమ సైన్యంబులతో గజగవయ గవాక్షులును నబ్బలంబు ముందట వృషభుండు వలపటను గంధమాధనుండును దాపట ననేకభల్లూకయూథమ్ములతో సుషేణవేగదర్శిజాంబవంతులును సుగ్రీవపురస్సరమ్ముగా నహుమను ముందటను మైందద్వివిదాదులును బలసి కొలువ రఘువీరు నగ్రభాగమ్మున బలీముఖులును పదికోట్లతో శతబలియుఁ బిఱుంద నూఱేశికోట్లతో నతిబలార్క్యపనస కేసరు లొక్కొక చెంగట వెలింగిరి. భరతదధిముఖ జంఘుప్రజంఘులు బరవసంబుసేయ నెలుంగులం జెలంగుచు నీలప్రయత్నమ్మునం గడగి నడువం దొడగి రాసమయమ్మున. 12

చ. గగనముఁ గప్పె ధూళిపద♦ ఘట్టనలం భువి క్రీలెవ్రాలె వ
న్నగవిభు సత్ఫణావళులు♦ పర్వతపజ్క్తులు పెల్లగిల్లె ము
జ్జగములు తారుమార్వడెడి♦ శల్వగులంగఁ దోడంగె నార్వెలన్
నగచరులెల్లదొమ్మిగఁ జ♦నంగ గడంగు వడింగడిందిగన్. 13

చ. ఫలములడుల్చుచుం దరులఁ♦ బ్రాకుచు నిక్కుచుఁ జొక్కుచున్ లతా
వళులను ద్రెంచుచుం బొదల♦ పట్టులఁ దూరుచు దారుచున్ గిరి
స్థలములనుండి దాఁటుచు భృ♦శంబగు వాలములెత్తి త్రిప్పుచున్
జలనిధిఁజేరి రర్యముఁడు♦ సన్నగిలెంజనెఁ బశ్చమాశకున్. 14

వ. అంత. 15

చ. తమములు దిక్కులంగవిసెఁ దారుచు నీడములందెఁ బక్షుల
భ్రమున వెలింగెఁ దారకలు♦ రాజిలెఁ గల్వలుమొగ్రడిల్లెఁ బ
ద్మములు మొగంబులుంబఱచె♦ తద్దతమిందిరుగంగ జూచ్చిరే
పుమిగిలి జారచోరులు క♦పుల్గొలువంగ నృపాలుఁ డయ్యెడన్. 16

వ. ఇట్లు సువేలాచలంబుం జేరి దండువిడిసి సీతం దలంచి పలుదెఱంగుల దుఃఖిం

పుచు లక్ష్మణ సుగ్రీవ ప్రబోధితుండయి యుండెనంత నక్కడ లంకాపుర
మ్మున. 17

రావణుండు సభ్యులతోఁ బల్కుట.

గీ. రామచంద్రులవార్త నా♦రావణుండు
తనకు వేగులవాండ్రచే♦తను సవిస్త
రమ్ముగా విని యొడ్డోల♦గమ్ముఁ గలయ
గనియనిమొనిల్లు హృదయమ్ము♦ కలతజెందె. 18

చ. ఒకకపియేకదా జలధి♦ నుద్ధతిఁ దాఁటి వనంబుడుల్చి యు
క్షకుఁ బరిమార్చి పేర్చి కడ♦కం దగుఁ గావలివాండ్రఁ ద్రుంచి కొం
కక పురిఁ గాల్చి పోనిపుడ♦ ఖండితశౌర్యుల వానరాళిఁ గూ
ర్చికొని వికర్తనాత్మజుని♦ చెల్మినువేలను జేరి రాన్నృపుల్. 19

ఉ. ఎట్టులనైనవారలు త♦రింతురు సంద్రము లంక సొత్తు రె
వ్వట్టునఁ గెల్వవచ్చునని♦ ప్రాజ్ఞులుమీరలు కూడియెంచుఁడీ
పుట్టక పోదురట్టు జగ♦ముల్వడ కన్నను వార్ధి దాఁకఁ బ
ల్కట్టడి శత్రులం గెలువఁ♦ గాఁ దగు సైన్యము నిల్పమేలగున్. 20

రావణునితో సభికులు బల్కుట.

గీ. అనిన నొడ్డోలగమున ను♦న్నట్టి దనుజు
లుద్ధతిని రేగిబల్కిరి♦ యో ప్రభూత్త
మా మఘవుఁ గెల్చితివి వెండి♦ మలనుగేల
నెత్తితివి పుష్పకంబంది♦ తీవె కాదె. 21

గీ. అట్టినిన్ గదిసి బ్రదుకు♦ నయ్యయెవఁడు
ప్రాణముల నాశగలవాఁడు♦ రాఁడు నిజము
వచ్చెనేని నీయార్భటి♦ సొచ్చి గుండె
లవిసి చచ్చును నిల్చునే♦ కదిసియెదుట. 22

వ. అని మఱియు. 23

సీ. భవదగ్రిబాహుప్ర♦భావమ్ముగని మయుఁడిచ్చెను తనకూఁతు♦ నిచ్చనీకు

వరుణాదులుద్భట ♦ ధ్వజినులతోఁ బోరి యీఁగిసివెట్టికి ♦ నియ్యకొనిరి
బలిసన్నలోకంబు ♦ పైఁబోవఁ గనివచ్చి యురగాధిపుండు నీ ♦ శరణమందె
చివ్వను కౌంఖీన ♦ సేయాది రాక్షసులోడి నీయాప్తులై ♦ యుండిరి దిగి
ప్రలయ కాలాంతకుంబోలెఁ ♦ బ్రబలి సేయు
నట్టహాసమ్మునకు మృత్యు ♦ వడఁకెఁ బెగడి
యిట్టులయిన వీరులలోన ♦ నెవని సాటి
వస్తురవ్యీకులరయఁగాఁ ♦ జస్తురిపుడె. 24

గీ. ధరణియందు మాహేశ్వరా ♦ ధ్వర మొనర్చి
ప్రాప్త వరుఁడయి నిర్జరా ♦ ర్ణవము బాహు
గిరిమథించి యెల్లసిరుల ♦ మఱియు నింద్ర
జిత్తు కలిగియుండఁగఁ జింతఁ ♦ జెందనేల. 25

వ. అని మఱియు. 26

గీ. పాముకోఱలు విఱుతుము ♦ పట్టి జముని
మట్టి మల్లారుతుము నేల ♦ పట్టి గుక్క
కొనుదు మబ్ధిఁ బుడిసిలింతు ♦ మెనసి పులుల
మీసలం ద్రెంతుమయ్య నీ ♦ శాసనమున. 27

విభీషణుండు సభలో నొవ్వనాడుట.

వ. అని యిట్టులనేక లనేకవిధమ్ములగుఁ బ్రగ్గడమ్ములం దెల్పుచునుండఁ దత్సభాస్థలంబుం గలయంగనుంగొని, విభీషణుండు దనుజులు విన నిట్లనియె. 28

క. మీరందఱిటులఁ బలికితి। రారాముని తప్పె మొదట ♦ నాతనిభార్య
న్నారాజు బల్మిఁ దెచ్చెన। కారణమూహించి పలుకఁ ♦ గాఁదగ దెసభన్.‍ 29

శా. ప్రాదుర్భావవిశేష శూర్పణఖ ని ♦ ర్యత్నాపసంజ్వాలమ్మై
వైదేహిన్మనమ్మింగఁ బోకలిగిరే ♦ వారుద్ధతింజూపిపోఁ
గా దేచచ్ఛెఖరుండు దానవినరే ♦ కావుత్సనందున్న దే
యేదీతప్పగణింపఁ దప్పమనయం ♦ దేగానవచ్చుంజుఁడీ. 30

క. నగరేతగ వుందప్పినఁ। బెగడిన నూరుకొనమేలు ♦ ప్రేలంబూనన్
మగతనమేలేఁ రేయి। య్యగచఁ డిటఁ జేరునప్ప ♦ డందఱుమీరల్. 31

క. మనవలన వారు తెగిరే। కనుఁడీ యొక వానరుండె ♦ కాలిచె లంకన్
వనమెల్లఁ జెఱిచెఁ దైత్యులఁ। జెనకి యుమ్మల్లార్చె వాని ♦ జెనకిరె యెవరున్. 32

క. కలచఁ గుఱుపాయములలో। వలమూఁడుపయోగపడువ ♦ వలగు మొదట శ
త్రులపై దుర్గమునై తెనఁ। వలఁగొని నాల్గింటను గెలువ ♦ వలయు నీతిన్. 33

వ. అని యనేకవిధమ్ముల విరోధమ్ము తగదని యుక్తిగా వక్కాణింపుమ లేచి నిలిచి కరకమలమ్ముల మ్మొగిచి రావణుం గని. 34

విభీషణుం డన్నకు బుద్ధిచెప్పుట.

మ. దనుజాధీశ్వర నామమాట వినుమా ♦ ధాత్రీసుతం బిచ్చి మా
ఘనుఁడౌ రాముని బాణఘాతముల పా ♦ ల్గాకుండ మేల్గాంచుమా యే
చినఁ దన్నాపద గంటె వంశమును భ ♦ స్మీభూతముం జేయు నీ
కనులారన్ ఖరచాపుఁ గంటివె పృష ♦ త్కాగ్నిచ్ఛటల్ మున్ పడే. 35

వ. అనిన నమ్మాటలు విన సహింపక దిగ్గున లేచి నిజమందిరంబునకేగ నంతనందఱుం దమతమ యునికిపట్టులం జేరంబోయిరి వెనువాత నాస్థానంబునందిర్పి గద్దియం బ్రకాశించు రావణు సన్నిధికిన్ మగుడ విభీషణుం డరుగఁ గని తన్నియుక్తాస్థానాసీనుండయి కొంతవడికిఁ బ్రసంగంబు దిగిచి యిట్లనియె. 36

సీ. జననిఁ జానకిని దె ♦ చ్చిననాఁటనుండి నీ పురి హోమములు ధూమ ♦ ములను సూరె
నగ్నిచ్ఛటలనంటి ♦ హవ్యకవ్యమ్ములు వినియోగపడియెడి ♦ యునికిఁ దప్పె
గంధసింధురములు ♦ గ్రాగెను మద ధారలింకి వాజులు కంట ♦ నించె నీరు
సౌనసిసరీసృప ♦ గణమున గుండముల్ నిండియుండెను జూడ ♦ మెండుగాను
తిత్తిరం బెల్లచోటులఁ ♦ దిరుగుచుండెఁ
బట్టపవలు వాశోవృక ♦ వరములూళ్ళఁ
గోటబురుజులఁ గృధ్రము ♦ ల్గూడి నిలిచె
గాన నామెను విడువ నా ♦ గాదె లెస్స. 37

గీ. ఇత్తెరంగు నీతో వచి ♦ యింపమంత్రు
లఘుతఁ జెందుదు రని నఁదా ♦ నలిగి విడువ

బుడమికోమికెఱు నిజమీవు ♦ నుడువరాకు
మజహరాదులు వచ్చిన ♦ నడఁతునేను 38

కుంభకర్ణునితో సీవృత్తాంతంబంతయు దెల్పుట.

వ. అని యుగ్రుండయి పల్కుచు నగ్గెలంకులం గలయంగనుంగొనిన నాస్థానంబునకు వచ్చియున్న కుంభకర్ణుంగని నేఁడితండు మేల్కొనివచ్చెంగాన నిత్తెఱంగెఱుంగండనియెంచి శూర్పణఖ భంగపాటును దానంజేసి ఖరుండు మడియుటయు నక్కారణమ్మున సీతం దెచ్చుటయు లంకాదహనంబాదిగా నంతయుఁ దెలియ వినిపించిన. 39

గీ. ఎంతపనిఁ జేసితివి దను ♦ జేశ్వరా ర
ఘుక్షితీశుండు మర్త్యుఁడే ♦ కుజనస జ్జ
నాళి శిక్షింప రక్షింప ♦ నవతరించె
నాదివిష్ణుండు మునువింటి ♦ నజునివలన. 40

గీ. తెచ్చుకొంటివి ముప్పు కా ♦ ర్చిచ్చుముట్టి
బ్రదుకనలవియె పుత్త్రస ♦ గోత్రమిత్ర
బాంధవ యుతమ్ముగాధూళి ♦ పాలు సేయు
సీతఁ దేజన్నె భూలోక ♦ మాతసుమ్ము. 41

వ. ఇటులం బలికిన నాకర్ణించి దశాస్యుండు క్రోధతామ్రాక్షుండయి యుండంగని యిమ్మాటలవలన లాభమ్మేమియు లేదనితలంచి మగుడ కుంభకర్ణుండిట్లనియె. 42

శా. అన్నా రయో దశకంఠ ఘోరసమర ♦ వ్యాపార పారీణుఁడన్
మన్నన్నిన్నును ముద్దగాఁగొనియెద ♦ న్మల్లార్తు నింద్రాదుల
న్నన్నా రాఘవలక్ష్మణేనజులు గి ♦ నక్కొండా యరామింగెదం
జెన్నార్తుం బ్రళయాంతకున్వరుణునిన్ ♦ సిద్ధమ్ము గన్గొమ్మనిన్. 43

వ. అనిన సంతోషంబున నుప్పొంగుచుండ నంత మహాపార్శ్వుండిట్లనియె.

క. చేతికిఁదొరికిన ఫలమున్ । బ్రీతిని దినకున్న విడుచు ♦ వెంగలి కలఁడే
సీతం దెచ్చియుఁ బొందక । యీతీరున నుండనేల ♦ యిచ్చంగొనుమా.

ఉ. అనవిని రావణుండు విను ♦ మయ్యరహస్యము బ్రహ్మఁగోల్వనే
జనసుకనాఁటిమార్గమునఁ ♦ జక్రిసియచ్చరఁ బుంజికస్థలిన్
బెనఁగివరించిరింబలిమి ♦ వేచిశపించెను నన్నునన్యకాం
తనుగవ యందలల్వగులఁ ♦ దానికి భీతిలియుంటి నింతకున్. 45

వ. ఆనిమఱియు. 46

మ. జలధిందాటి సమస్తవానరచమూ ♦ సంఘంబులంగూడినా
బలముంగానక వచ్చువారలదెనా ♦ బాణాగ్నులన్నుంచెదన్
శలభవ్రాతముఁ బోలె మాడ్చెదను ని ♦ స్తంద్రక్రియన్ రామచం
ద్రుల నుగ్గాడెదఁ గోర్కెఁదీరఁ గడుపా ♦ త్తుంగూడెదన్సీతతోన్. 47

వ. అనిన విభీషణుండలిగి యిట్లనియె. 48

మ. పగవారల్వినవచ్చిరే కఠినఁపుం ♦ బలుకుల్పగల్ దీర్చునే
తగవేప్రజలు చెప్పకొంట నిటన ♦ త్యంబాడు నివ్వీరు లె
ల్లగురిందప్పదురే రఘూత్తమునికో ♦ ల్తల్ సెల్లెబోవాలిత
న్మగురుత్వంబును వన్నెకెక్కుఁదెలియుం ♦ బోప్రాణముల్ సొచ్చినన్. 49

వ. అనిన ప్రహస్తుండతనింగని 50

ప్రహస్తాదులు విభీషణుదూలనాడుట.

గీ. వీరలక్ష్మీరహితుఁడవై ♦ విభునిమ్రోలఁ
గ్రోఁతిఁబ్రహ్మరాక్షసుఁజేసి ♦ కొలువునందు
పొగడఁజొచ్చితివయ్యయో ♦ పగఱజాలు
నెంతవారలు వారని ♦ నింతబలుక 51

గీ. దాశరథుల రక్తంబునా ♦ పోశనంబు
బట్టిపారిణాహుతులుగాను ♦ భానుజాదు
లనిడి మిగతసైన్యముఁగుఱ్ఱక్క ♦ కొనెడికుంభ
కర్ణుడుండగ మనకేమి ♦ కలదుకొదువ. 52

గీ. ఇలనియందాక రానిచ్చు ♦ నెవ్వడొక్క
డొకట వారిగీటడంగింప ♦ నోపియున్న

శూరరక్కసులందఱు ♦ పంద వైన
నీవుదక్కఁ బలికితివిను ♦ నిజము నిజము. 53

వ. అనిన విభీషణుండు. 54

గీ. మున్ను కపివరుం డొక్కఁడే ♦ పురము నేర్చె
నపుడు మనమందఱము లేమె ♦ యిపుడు సిగ్గు
మాలి యిట్లేలయంట ల ♦ న్నగువఁ బుచ్చు
మనరు వచ్చెఁ జేటు నగర ♦ మ్మునకు మనకు. 55

వ. అనినఁ గర్ణకఠోరమ్ములగు పల్కులు ములుకులయి సోఁకిన నింద్రజిత్తుం డిట్లనియె. 56

గీ. పిఱికితనమున మము వెఱ ♦ పింపఁదలఁచి
పగఱఁగొనియాడఁ గడఁగితీ ♦ వగణితముగ
నెవరు వెఱతురు నీశౌర్య ♦ మెఱిఁగియుండి
నవ్వుదురుగాన నెద్దివా ♦ క్రువ్వఁబోకు. 57

వ. అని మఱియు.

క. సురపతిఁ జెఱఁబెట్టించనె । సరసిజజాతుండు వేడ ♦ జగము ల్పొగడన్
మరలన్విడువనె నాయు । త్యురతర భుజశక్తులెఱుఁగ ♦ కుంటివె యెపుడున్. 58

గీ. గరుడ గంధర్వ యక్ష కి ♦ న్నరసురాది
కాంతలం బల్మిఁ జెఱనిడి ♦ ఖ్యాతిఁగొన్న
దానవాధిపు డమ్ముండ ♦ వైననీకు
పందతనమేల యబ్బెనో ♦ మందగొట్ట 59

వ. అనిన విభీషణుండు. 60

క. నీవున్నచోటఁ దండ్రికి । నేవిధమున నైన లోప ♦ మేము న్గ్రొఁతిన్
నీవే బ్రహ్మాస్త్రముచే । జేవంగట్టితివిగాదె ♦ సిగ్గుంబడవే. 61

వ. అని మఱియు. 62

గీ. పుత్త్రరూపంబుఁ బొందిన ♦ శత్త్రువీవు
తండ్రిమించిన గుణుఁడవే ♦ దైత్యవంశ .

కాకలు మీరలిర్వురు ♦ నాదుమాట
చెవులలో నేలసొచ్చును ♦ చెడగ నుండ. 63

గీ. అమరపతి కాఁడు యక్షనా ♦ యకుఁడు కాఁడు
వరుణదేవుఁడు కాఁడు షా ♦ వకుఁడు కాఁడు
యుద్ధమున నీకు నోడ నీ ♦ బుద్ధినెంచు
మాదివిష్ణుండయిన రాము ♦ నగునె గెలువ. 64

వ. అనిపలికి యన్నీచుమాటలు లెక్కఁగొనక దశాస్యున వలోకించి. 65

రావణుఁడు విభీషణుఁ బరిభవించుట.

ఉ. వాడిని సూపుతాటకను ♦ వ్రయ్యలు చేసె విరాధుఁ ద్రుంచెఁ దో
డ్తోడనె శాతబాణముల ♦ ద్రోల్లఁగఁజేసె ఖరుల్ రఘూత్తము
న్వ్యాడికొనంగ బ్రోచును జె ♦ వింగొను మిప్పలుకుల్దశాననా
వాడిని జూపినం గెలువ ♦ వచ్చునె వచ్చును ముప్పులంకకున్. 66

ఉ. తాతపులస్త్యధర్మమును ♦ దప్పక నిల్పితివిన్నినాళ్లు నో
భ్రాతృవరేణ్య కాదనక ♦ పల్కినపల్కుల నాదరించుమా
సీతను ఇచ్చు మాభటులు ♦ చెప్పరు భీతిలి మంచి సెడ్డలన్
భూతదయాళుఁడా ప్రభువు ♦ పొందుమతత్కృప మమ్ము బ్రోవుమా 67

ఉ. రాముఁడు సంద్రముం గడిచి ♦ రాకయమున్న కపిప్రజంబు క
ర్వ్రాపుక యాత్రికూటమునఁ ♦ బవ్విడిరొప్పకమున్న లక్ష్మణుం
డామున శాతబాణముల ♦ నంతటముంపకమున్న బుచ్చుమా
భూమిజ నన్ననుగ్రుఁడయి ♦ పొమ్ము విభీషణ వైరిభూషణా. 68

వ. అని రావణుండు మఱియు. 69

ఉ. నప్పముతోడఁ జెప్పఁగను ♦ చాడ్పున నయ్యెను నీదుచెప్పి నా
యొప్పరుజూచి గొరువక ♦ యుక్కిరిబిక్కిరియాట మేలెపా
మ్మిప్పని యేలనీకు సభ ♦ నింకవచింపకు మిట్టిమాటల
న్నెప్పము శత్రులం బొగడ. ♦ గొట్టెదరట్టడిఁ బెట్టిరాములన్. 70

వ. అనియిత్తెఱంగున రావణుండు విజృంభించుతఱిఁ గుంభకర్ణుండు తనపిన్నతమ్ముని నీతివాక్యమ్ములను దశాస్యుధర్మవిరుద్ధంబగు పలుకులనువినుచు నేమియును ననేరక రావణు ననుజ్ఞంగొని శాపభరమ్మునంగలుగు నిద్రాపరవశత్వముంగదుప నాస్థానంబుడిగ్గి నిజమందిరమ్ముంజేరె నంతవిభీషణుండు మఱియు దశాస్యునింగని. 71

గీ. అన్నవట్లైన రాజువు ♦ నన్నుగోప । పడక మన్నింపుమాబుద్ధి ♦ విడువమంటి
నేలనీచెవులను సొచ్చు ♦ నిట్టిమాట । నెత్తిఁద్రొక్కుచునున్నది ♦ మిత్తినిన్ను. 72

మ. అనఁగోపమ్మున రావణుండు నిజబా ♦ హాటోపముంజూపి యు
క్కున వానింబొడువంగ మూర్ఛఁగనిమే ♦ ల్కాంచునస్సభన్నిల్చి యి
ట్లనెఁగామంబును గ్రోధమత్సరము లా ♦ త్మాంతస్థలిన్నిండి యుం
డిననీకెక్కుడి ధర్మమే జనెదవిం ♦ కేచూతు నీచావుపో. 73

విభీషణుండు రామునాశ్రయింపబోవుట.

వ. అనిపలికిదిగ్గన సుద్ధోలగంబుండిగ్గి నలనీలహిత సంపాతులను మంత్రిచతుష్టయమ్ముంగూడికొని యేకదండిత్రిదండులను బ్రహ్మరాక్షసులు ధర్మకథలుపన్యసింప వినుచు తల్లిపాలికింజని నమస్కరించిన నక్కైకేసి. 74

చ. తగవులనేమి వింతలనఁ ♦ దల్లిరొ రాముని భార్యసీతఁదే
దగదని తెల్పఁగోపమున ♦ దైత్యవిభుండెద నన్నుఁగొట్టి పో
వగఁదఱుమంగ నిప్పగిది ♦ వచ్చితి నేఁగెదరాముఁగొల్వగాఁ
జెగడకు మమ్మవచ్చెద న ♦ పేక్ష ననుజ్ఞనొసంగుమాయనన్. 75

వ. వినిమూర్ఛిల్లి యంతనెతెలిసి కుమారుంగని- 76

మ. తనయావింటిని నాఁడువిశ్రవసు చే ♦ తందేవతల్పోయి రా
వణముఖ్యుల్పొనరించు బాధలనుఁదె ♦ ల్పన్విష్ణుఁడీరీతిఁ బు
ట్టెనునిశ్శేషముగా సురారులను బీ ♦ డించున్వధించున్నిజం
బుననీవొక్కఁడవుండు వింపరికి వే ♦ పొమ్మాతనింగొల్వఁగన్. 77

వ. అనివచించిన జననిపలుకులు వినియతండు. 78

గీ. జననివీడ్కొని మినుదారి ♦ సచివయుక్తుఁ
డగుచుఁజనుచుండ సుగ్రీవుఁ ♦ డచటనవతి

దూరమున విభీషణా ♦ దులను గాంచి
తరుచరులు బల్కిరిట్లని ♦ దానముంచి. 79

క. అదెయొకరాక్షస పంచక । మెక్కైరమిను దాఁగివచ్చె ♦ నేచినమీమీ
మొదలుగ లంగకఁ ద్రొక్కుఁ । డదెయదె యనఁ జెట్టులెక్కి ♦ రందరు మూఁడన్.

వ. అప్పుడెలుంగెత్తి వచ్చుచున్న విభీషణుండు. 80

గీ. ఓకపివరేణ్యులార నా ♦ రాకవినుఁడు
సత్కృపాకరు శ్రీరాము ♦ శరణుఁగోరి
వచ్చితిమహాపరాధి రా ♦ వణుని సోద
రుఁడ విభీషణాఖ్యుండ ప్ర ♦ గ్గడలువీరు. 81

ఉ. రామునితోడఁ దెల్పరె ధ ♦ రాసుతఁ దెచ్చితి వెల్లరాక్షస
స్తోమమడంగు సీతఁగొని ♦ తొల్తనె రామునకప్పగింపనా
సేమము చూడుమా యని వ ♦ చించిన రావణుఁ డల్గి నన్నుఁ బే
రాముననక్కనం బొడిచి ♦ యంపె సభాస్థలినుండి వెళ్ళడెన్. 82

వ. అనినవిని సుగ్రీవుండిత్తెఱంగంతయు రామునకుం దెలియం జెప్పి వీరు రావణువే
గులవాండ్ర గుదురుగాన మనమస్త్రంబులీయకుండ జంపుటయే యుత్తమంబనిన
రాముండిట్లనియె. 83

గీ. నీవు చెప్పినమాటల్లు ♦ నిజమెయైన
సీతఁడన్నతోఁ బోరాడి ♦ యిటకువచ్చె
నేమొ లేకున్న సంధికై ♦ యేగుదెంచె
నేమొ తెలియదు క్రమముగా ♦ నెఱుక పడును. 84

క. అనవిని సుగ్రీవుండి । ట్లనెనో రాజేంద్రచంద్ర ♦ మాయనుమన్నిం
పనడిగెదుగాని యీవెఱు । గని కార్యస్థితులు ముజ్జ ♦ గమ్మునఁ గలవే. 85

వ. అంత హనుమంతుండు. 86

సీ. ఇతఁడెపో నాడు నే ♦ నేగినప్పుడు రావణునితోడఁ బట్టినూ ♦ తనువధింప
దగదని వచియించి ♦ తప్పించె యోగ్యుండు దనుజమాయలు లేవు ♦ కనుగొనంగ
వాలిని జక్కాడి ♦ వానిరాజ్యంబినతనయునకిచ్చు వి ♦ ధంబెఱింగి
సత్యంబె రాక్షసే ♦ శ్వరుబాసి రాజ్యమర్థించి నిన్గొల్వఁ జేరా ♦ రించివచ్చె

కాయయనుచు ధ్యానించి యొ ♦ క్కనగమవి
నైవఁగా గుభిల్లనితేలె ♦ ఁజైకినపుడు. 114

మ. కపులొక్కుమ్మడి నార్చుచుంగిరుల వృ ♦ క్షశ్రేణులంజేర నే
ఱుపునందాని వయింఘటించి పలుమా ♦ రున్సంఘలంగల్పితా
నుపమోగంబగునట్లు సేతువుసము ♦ ద్యోగించి కట్టెన్సురల్
ఖపథిన్నిల్చితదీయ సాహసమెదం ♦ గన్పట్టిగొండాడఁగన్. 115

వ. ఇట్లుసేతువుంగట్టి యవ్విధంబంతయు రామచంద్రునకుం దెలియంబల్కిన నతం డానందంబునొంది సుగ్రీవుంగని సైన్యమ్ములనడువనియోగింపుమని యాజ్ఞాపించినఁ దానగుఁగాకని యంగదస్కంధారూఢుండగుచును లక్ష్మణుండును గొలిచి చనుదేర రాముండు మారుతాత్మజస్కంధారూఢుండయి చనుసమయమ్మున. 116

వానరసైన్యము సేతువుందాటుట.

క. సేతువుదాటి విభీషణుఁ । డాతతసైన్యాధినాయ ♦ కాయుతుఁడై లం
కాతటినిమ్మున్నిల్చెని । శాతాశుగములవిపక్ష ♦ సమితిదలంకన్ 117

క. గొలగొలమనుచు న్వానర । బలములుదెసలవియనార్చి ♦ పర్వులఁజనున
వ్వలనుంబొడగనఁదోఁచెదు । నిలయీనినచందమగుచు ♦ నచ్చటఁగన్నన్. 118

వ. ఇట్లరుగునవానరబలములతోడ రాజోత్తముండు సేతువునుత్తరించి దక్షిణతీరమ్మున విడిసియుండనెఱింగి దశాననుండు. 119

రావణుండు మంత్రాలోచన చేయుట.

సీ. పేరోలగమ్మును ♦ జేరిమంత్రులఁజూచిపలికెనిట్టులుదైన్య ♦ మలవడంగ
కలమంచి చెష్టల ♦ దెలిసియుండియెవచ్చునాపదకేయుపా ♦ యంబుఁదలఁప
కుంటిరిమిమునమ్మి ♦ యుంటినాప్రాణముల్ మీయవియికనేమి ♦ చేయనగును
వారాశిబంధించి ♦ వానరసైన్యంబుతోరాఘవుండు సే ♦ తువునుదాఁటి
వచ్చెనదెమ్మిప్రతిజ్ఞలు ♦ పొచ్చెమయ్యె
ననఁదలల్వాంచిమారుమా ♦ టాడకుండి
రందరందింద్రజిత్తుడై ♦ త్యాధినాథు
జనకుఁ రావణుఁజేరి యి ♦ ట్లనియెనిలిచి 120

శ్రీ వేమన గ్రంథాలయము, తేలప్రోలు.

గీ. క్షత్రగుణమును విడిచి రా ♦ జ్యమ్ము నుండి
తొలఁగఁ ద్రొక్కఁబడి కపుల ♦ తోడఁ గూడి
వచ్చె సేద మర్త్యునిఁ గూర్చి ♦ వగవ రజిత
గిరిని నెత్తిన నీశక్తి ♦ దొఱఁగె నటవె 121

వ. అని మఱియు. 122

చ. గెలిచితిఁ గాలకేయులనుఁ ♦ గీటడగించితిఁ గాద్రవేయులం
బలరిపుఁ గట్టితిన్ భుజగ ♦ పాశములం జముఁ గ్రొవ్వడంచితిన్
దెలియదె నీకు నా బలిమి ♦ తేరి కనుంగొని శత్రుసైన్యముల్
నిలుచునె నాకుఱంగటన ♦ నిన్ననుమేటికి నీవు చింతిలన్. 123

వ. అంత గజజాంబవంతులిట్లనిరి. 124

ఉ. అంగద ముఖ్యవానరచ ♦ యంబు భవత్సుతు మ్రోల నిల్చునే
సింగముఁ గన్న లేళ్లగతి ♦ జిందరవందర లందకుండ ముక్
సంగర భూములం గనమె ♦ శక్రము ఖామరులొందు పాటు లిం
కం గొదువేమి తల్పవలెఁ ♦ గాచును నీపురి కెల్లఁ దా సుగిన్. 125

వ. అనిన ధూమ్రాక్షుండిట్లనియె. 126

క. నిశ గపిసేనం జొచ్చి ప । రశు ముద్గర కుంతతోమ ♦ రమ్ములతోడం
బసుగతి విశసింతుము నీ । యశము దిశల నింతమయ్య ♦ యసురాధీశా. 127

వ. అనిన మహోదరుండు కనలి యిట్లనియె. 128

గీ. రామసుగ్రీవ రక్షిత ♦ ప్రబలవీర
వేష్టితంబగు తచ్చమూ ♦ వితతినంట
వశమె యేల ప్రగ్గడలాడ ♦ వలదు వలదు
చిచ్చుపయిఁ బోవు శలభముల్ ♦ చిక్కకున్నె. 129

క. వినుఁడీ కార్యము దేవ । వ్వననే సాధింపఁగ దఁగఁ ♦ బొందగు నివుడె
ట్లనుకూలపడును వారల్ । మనలంకం జొచ్చిరేటి ♦ మాటలినెల్లన్. 130

క. అనపుండతికాయుండి । ట్లనెనో దనుజాధినాథ ♦ యవనీసుతఁ దేఁ
జనునే యయ్యమమర్త్యుం । గనరే రామునకు మనకుఁ ♦ గలదటవె పగల్. 131

సరమ సీతాదేవినోదార్చుట.

ఉ. ఓయమ యేల చింతిలెదు ♦ ధైర్యము వన్నెను దైత్యనాథుఁ డీ
మ్మాయను గాని బొంకెయును ♦ మానము బొందకు నమ్మవమ్మ య
త్తోయధిఁ గట్టి సైన్యముల ♦ తోడ సువేలనుఁ జేరి యున్న వాఁ
డాయనఘుండు రాముఁడన ♦ యమ్మసుఖమ్మునఁ జూచి వచ్చితిన్. 159

గీ. మాయకాకన్నఁ జూపింపు ♦ మా యిపుడు త
దాశుగశరమ్ములాత్మని ♦ నైననమ్ము
మమ్మ యిదె దిగంతమ్ములఁ ♦ గ్రమ్మె వాన
రచరణోత్థితరజము దు ♦ ర్భరముగాను. 160

ఉ. అక్కపిసేనలోఁ గలుగు ♦ నార్పులు భేరిమృదంగ రావముల్
దిక్కులు వ్రయ్య రావణుఁడు ♦ తేకువ మాలి యమాత్యయుక్తుఁడై
పొక్కుచుఁ గార్యమెట్లగును ♦ భూపతి వానరసేనతోడ న్నై
పెక్కుచు ముక్కుముల్లువలె ♦ నిక్కడ నక్కట చేరె వీరుఁడై 161

గీ. ఏమి సేయుదుమని భరి ♦ యింపరాని
చింతఁ బొగులుచునున్న వాఁ ♦ డింత పొగల
నేల నీవు రామునిఁ ♦ గూడి మెగెదవు సు
మా యయోధ్యకు జద్యుఁడై ♦ తే యవిభుఁడు. 162

వ. అని వచియించు వాక్యంబుల ధైర్యం బవలంబించి యద్దేవి రాముని జయంబు మ
నంబునం గోరుచునుండె నంత నక్కడ రావణుండేర్పరచిన పేరోలగమ్మున వాన
రసేనాకలకలంబు విని నిశాటులు తడబడపాటుం బడుచుండ సంభ్రమాకుల
లోచనుండయి పఙ్క్తిగ్రీవుం డమాత్యుల నిరీక్షింప నందు మాల్యవంతుఁ డిట్లనియె.

మాల్యవంతుఁడు రావణునకు నీతి చెప్పుట.

గీ. అఖిలవిద్యలఁ బరిపూర్ణుఁ ♦ డయ్యు నీతి
వేదియయ్యు మెలఁగువాఁడు ♦ వివిధభాగ్య
భోగములను వెలుంగు సం ♦ పూజ్యుఁడగును
శత్రువులను జయించు న ♦ శ్రమముగాను. 134

క. అనఘగదు శత్రువధముం । డని తాపై కెత్తివచ్చు ♦ నప్పుడు తెలియన్
ఘనుఁడా రాముఁడు మర్త్యుఁడె । జనియించెన్విష్ణువటుల ♦ జగము భరింపన్. 165

క. మనపట్టు లేదు న్యాయము । మన మా శ్రీరాముఁ గెల్చు ♦ మాటయు బడం
బని నగుబాటగు యుద్ధం । బున నోఁ బడి సంధిఁ గోర ♦ పుచ్చుమ సీతన్. 166

గీ. ధర్మమమరులకొరకు న ♦ ధర్మ మసురు
లకయి సృజియించెను విరించి ♦ ప్రకటితముగ
గానవారి రక్షించుఁ ద ♦ త్కర్మము లిరు
గడల వీవెఱుంగవయితి ♦ కైవుగొనుట. 167

క. ఒడవెఱుఁగ నివ్వనాక్రాం । తుఁడవై వీవుంటివి విబు ♦ ధులకు మునీంద్రుల్
కడుతృప్తి జన్మములోన । ర్చెడి విధముంగాన వగునె ♦ చేతల్ తలఁపన్. 168

గీ. మునులొనర్చెడు నధ్వర ♦ ములను మించె
ధర్మమింక నందియు మెయ ♦ ద్దాశరథుల
కు జయమెట్లు సద్ధర్మ ♦ గుణమొకింత
లేదు వెదకిన నీచోటఁ ♦ గాదు జయము. 169

గీ. ఎవనిచేఁ జావు లేకుండ ♦ నిచ్చె బ్రహ్మ
వరములని నీవుకడు ద్రుష్ట ♦ పాటుతోను
తిరుగుచున్నావు గాని య ♦ వ్వరములు నర
వానరుల చేతఁ జాకుండఁ ♦ గాను లేదు. 170

వ. అని మఱియు. 171

సీ. నక్కలు వాపోయె ♦ నగరులోపల ధ్వజస్తంభంబులందు గృ ♦ ధ్రములు వ్రాలె
జంతుజాతములు వి ♦ జాతీయములనీనె జలదంబు నెత్రు వా ♦ నలను గురిసెఁ
బడియెన కాలఁపుఁ ♦ బిడుగులు దిశలను ల్కాపాతములు దోఁచె ♦ గ్రాగసింహు
రమ్ములు దాన థా ♦ రలు కంటఁ దడిఁ బెట్టి వాజులేడ్వం జొచ్చె ♦ బ్రభువ చూడు
మింతియే కాదు నగరి నే ♦ కాంతముగను
ఘోరదంష్ట్రి శ్యామలదేహి ♦ క్రూరనేత్రి
బభ్రుకేశిని యగు నొకర్త ♦ పడఁతి కేల
భోలెఢ దాలిచి తిరుగుచుఁ ♦ బోవుచుండు. 172

క. ఒకనాఁడిటుఁ డింటింటికి । వికటవిశంగాక్షుఁడెపుడు ♦ విడువక తిరుగున్
బకపకనగుబెదిరించు వె । దకినంగనబడడు వింటె ♦ దైత్యాధీశా. 173

వ. ఇటి మహోత్పాతంబులుత్పన్నమగుచున్నయవి కానవినుండని మఱియు. 174

ఆ. ఎండకన్నెఱుఁగక రాజ్య ♦ మేలికొనుచు
సుఖముగానుండకీవేల ♦ చూచిచూచి
తెచ్చితివి సీతఁబుచ్చుమా ♦ చిచ్చుఁగొల్పి
నిన్ను నీకులమేర్చునా ♦ నృపవరుండు. 175

అనినఁగోపాటోపోద్దీపిత మానసుండయి మిట్టిపడుచు రావణుండు. 176

నినునడుగకున్నఁ జెప్పం । జనునే యవియేలనీకు ♦ చంపుదు నీకా
తనినుక క్రేటునఁదాఁటక । మనమున భయపడక యిట్టి ♦ మాటలనెదవే. 177

క. నీనాల్కఁ బట్టికోసెద । కానలలోఁ దిరుగువాని ♦ ఘనుఁడనిపల్కం
గానేల సురేంద్రాదుల । చోనీగని నాదుశక్తిఁ ♦ జూచితొ లేదో. 177

వ. అనిపల్కిన మాఱాడకుండ మాల్యవంతుండు సభాస్థానంబునెల్వడి నిజమందిరంబువకేగె నంత రావణుండు వీరవరేణ్యసంఘాయత్తంబగు సేనాసమూహంబుతోఁ జతుర్దిశలఁ బ్రహస్తమహాపార్శ్వ మహోదరేంద్రజిత్తులను మధ్యమస్కంధంబున శుకసారణ విరూపాక్షుల నుండంబనిచి నిజనికేతనంబునకరిగె నంత నక్కడ రఘుపుంగవుండు మంత్రాలోచనంబు చేయుతఱి విభీషణుండు రావణుమూలబలంబంతయు వేయి పదివేలు నిఱువదివేలు లక్షవేలనియుఁ దనతోడనుండునది యఱువదిలక్షల కాల్బలంబనియుఁ గొదువలెక్కింపనలవికాదనియు వచియింపుచుండ విభీషణుపనుపునంజని రావణుని సభాస్థానముంజొచ్చి చూచివచ్చిన సంపాతి ప్రముఖులు రామునితోడ మాల్యవంతుని వాక్యమ్ముల కగ్గశముఖుండదరిపడుటయు. బ్రిహస్తాదులఁ జతుర్దిశల సేనలతోఁ గోటరక్షణార్థముగా నిల్పుటయుఁ దెల్పఁదత్తద్బలానుసారమ్ముగా నీలాంగదాంజనేయాదుల సైన్యమ్ములతో నాల్గుదిశలన్నిల్పి రామలక్ష్మణులు సుగ్రీవవిభీషణులు గజగవయాదులంగలసి సువేలాచలంబధిరోహించి లంకంగలయంగనుంగొని తద్విశేషమ్ముల కెరుదందుచు నుండ నంతఁగపిసేనంజూడఁగోరిక నుత్తరగోపురద్వారంబెక్కి నిరీక్షించుచున్న దశముఖుని విభీషణుండగు వరపునంత. 178

సుగ్రీవుండు రావణుతోఁ బోరాడుట.

మ. కినుకన్ భానుజుఁ డద్రినుండి వడి లం ♦ ఘించెన్సురారాతిమీ
దనుహర్యక్షము గంధసింధురము నా ♦ దర్పించి బాహోర్భటిన్
మొనయంజొచ్చి యురమ్మునం బొడువ సొం ♦ పుంగూలి జారెన్విభూ
షణముల్ తావకరాజ్యసత్పదవులీ ♦ చందంబునం బోయనన్.

చ. పొడిపొడిగాఁ గిరీటము న ♦ మూలము ద్రాలఁగఁ బట్టి మోద న
వ్వడువునఁ దూలియూనుకొని ♦ వచ్చి దశాననుఁ డుర్వినిల్వగా
నుడివెసెఱుంగుదేనను గ ♦ నుంగొనుమధ్బులనిన్ను ముంచు న
య్యొడయని వాలిఁ ద్రుంచిన ర ♦ ఘూత్తము బంటను భానుపుత్త్రుఁడన్.

మ. అననుగ్రుండయి యార్చిపేర్చి నిజబాహాదండముల్సాఁచి నే
ర్పున వానిం గదియంగ రానతఁడు స ♦ క్రోధాత్ముఁడై కేలమో
త్తిన మొత్తంబయి నెత్తురుల్ మొగమునం ♦ దీపింపఁగ ట్టలర్చినం
తనె సుగ్రీవునివట్టి గుండెలవియం ♦ దైత్యాధిపుం డేసినన్. 181

వ. ఇట్లు వేసివిడిచినంత కొంత సేపటికి. 182

శా. క్రిందున్నిఁదయి మీదుక్రిందునయి యు ♦ ద్రేకించి యియ్యిర్వురుం
గండంగుండియలంగముల్ చిదుకఁ జం ♦ ఘల్వ్రయ్యానార్పుల్ భుజా
స్ఫందంబుల్ పదఘట్టనల్పెడిదమై ♦ వ్యాపింప రక్షఃశ్చమూ
బృందంబబ్బురమందఁ బోరిరి కపు ♦ ల్వీక్షించి వెల్లార్వఁగన్. 183

వ. ఇట్లు పోరిపోరి శ్రమమ్మునం బడి సేదదేరిచికొనుచుండ నారావణుం జూచి సు
గ్రీవుండు. 184

శా. ఓరీ రావణ సీతఁ దొంగిలిన మా ♦ యోపాయముల్ నిల్చునే
పోరన్మా యెదుట న్నిజంబనిన పో ♦ పోచాలు నీయన్న చే
జారిం బొందియు చావకుండనుకనిన్ ♦ బ్రార్థించియాభ్రాతృసం
హారంబుం బొనరించితీవు ననుడా ♦ యన్ సిగ్గు లేదే కపీ. 185

వ. అనిన సుగ్రీవుండు. 186

గీ. ఏల సిగ్గు దుర్మార్గుల ♦ నెటులనైన
బట్టిచంపించుటయెధర్మ ♦ పథము తెలియ
పఱుపవచ్చితి రాముండు ♦ వచ్చుజాడఁ
దెలియ నాఁటెనె మదిలోను ♦ నిలుపు నిలుపు. 187

వ. అనునంత. 188

క. వీఁడాకపిసైన్యాధిపుఁ । డోడకితనిఁ బట్టినేని ♦ యొకఁడికమనపై
రాఁడని దనుజుల్ డాయఁగ । నాఁడే గెంబనిని నడపు ♦ వాంఛ బిఱానన్. 189

వ. ఇట్లుసుగ్రీవుండు సువేలాద్రికేఁగి కపులనిగ్వాఱంబడ రామచంద్రుచెంగటంగర
మ్ములుముకుళించికొని నిల్చియున్నంజూచి నృపాలుండిట్లనియె. 190

లంకపై రాముండు దాడివిడుచుట.

గీ. ఇంతసాహసముంజూప ♦ నేమి మించె
నయ్య సుగ్రీవ మోసమొ ♦ కప్పడచట
నీకుఁగల్గిన నేనిట్లు ♦ నిలుతునటవె
లోకములు ఘూర్ణిలఁగనార్చి ♦ వీఁక దాఁకి. 191

గీ. రావణు సబాంధవముగఁ బో ♦ రను మదీయ
విశిఖముల పాలుచేసి వి ♦ భీషణునకు
లంకనిచ్చియయోధ్య ని ♦ శ్శంక నేల
భరతున కొసంగివిడుతునా ♦ ప్రాణములను. 192

వ. అనిన దేవాయట్టులేలయగు భవదీయానతి కొడంబడి యంతకన్న నేమియు
నాశౌర్యస్థైర్యధైర్యమ్ములగు పరుపకుంటింగాని నాదువాలమ్మున నిశ్శంకంగొం
కక లంకాపురంబంకించికొని తెత్తుంగంటేయనిన రాముండానంగన్ముంనం
గౌఁగిలించికొని నీవెంతకైన సమర్థుండవె యగుదువనికొని యాడుచు లక్ష్మ
ణుంగని లంకపయి దడయక విడియవలయునని యాజ్ఞాపింపందగిన తెఱం
గుల సైన్యంబుచొప్పుందప్పక పదియామడల విప్పననుప్పతిల్ల విడిసియుండ న
క్కపిసేనా కలకలంబుదిగంతమ్ముల వ్యయ్యరకగ్రసు లడరుచుండ విభీషణును
దువులమైకొని రాముండంగదుంబిలిచి నీవు రావణుకురంగటకేగి మదీయ వా
క్యమ్ములుగా నిట్లువాక్రువ్వుమని యిట్టులుగ్గడించె నెట్లనిన. 193

అంగద రాయభారము.

మ. అనిఁ బోరాడెడి శక్తియుండినను ర ♦ మ్మా లేనిచో సీతఁదె
చ్చిన నాతప్పను గావుమాయనుచును ♦ శ్రీరాజ్యమొప్పించి వే
చను మెచ్చోటికినైన దేవతలు హ ♦ ర్షంబందఁగా మావిభీ
షణుఁడివ్వీటికి నా ప్రభుండు మఱియా ♦ సన్మానుమారావణా. 194

శా. మాయన్ సీతను దెచ్చుపాపమిదె సా ♦ మాన్యంబుగాఁ బోవునే
చేయున్ భస్మముగా మదీయవిశిఖా ♦ ర్చిశ్రేణిపెంపొంది నీ
జాయాపుత్త్రసబాంధవంబుగ నునిన్ ♦ సర్వజ్ఞుచో బ్రహ్మచో
డాయంబోయిననిన్ను దచ్ఛిఖలు చు ♦ ట్లంబెట్టి తెచ్చుంజుమా. 195

వ. అనిన నంగదుండట్లనెయ్యని మైకొని తారాపథంబున దశగ్రీవు నాస్థాన
ముంజేరి. 196

మ. నినుబందీకృతుఁ జేయునజ్జునుని వ ♦ న్నెల్ మాయవే చేతులుం
దునియం జెక్కిన జామదగ్ని ధనువుం ♦ దోశ్శక్తి ఖండించు రా
ముని బంటన్నినుఁ ద్రోకచేఁ బెనిచియం ♦ భోరాసులన్మించి యె
త్తిన యవ్వాలిసుతుండ నంగదుడఁ బఙ్క్తిగ్రీవనన్గంటివే 197

వ. అని మఱియు రామచంద్రుండు నీతోడం దనవాక్యంబులుగా నుగ్గడింపుమని
వాక్రుచ్చిన పల్కులాలకింపు మవియెవ్వియనిన. 198

మ. అనిఁబోరాడెడి శక్తియుండినను ర ♦ మ్మా లేనిచో సీతఁదె
చ్చిన నాతప్పను గావుమాయనుచు సు ♦ శ్రీ రాజ్యమొప్పించి వే
చను మెచ్చోటికినైన దేవతలు హ ♦ ర్షఁబందఁగా మావిభీ
షణుఁడివ్వీటికిఁ నా ప్రభుండు మఱియా ♦ సన్మాను మారావణా. 199

శా. మాయన్సీతనుఁతను దెచ్చు పాపమిదె సా ♦ మాన్యంబుగాఁ బోవునే
చేయున్ భస్మముగా మదీయవిశిఖా ♦ ర్చి శ్రేణిపెంపొంది నీ
జాయాపుత్త్రసబాంధవమ్ముగ నునిన్ ♦ సర్వజ్ఞుచో బ్రహ్మచో
డాయంబోయిన నిన్ను దచ్ఛిఖలు చు ♦ ట్లంబెట్టి తెచ్చుంజుమా. 200

వ. అని వచించిన వాక్యమ్ములు కర్ణకఠోరమ్ములయి సోకిన రావణుండు. 201

చ. అలుక మొగంబు గెంపొదవ ♦ నార్చి భుజార్భటిఁ బేర్చి దంష్ట్రికో
చులు వెలిఁ గ్రమ్మ వానరుని ♦ జూడుఁడు పట్టుఁడు కొట్టుఁడుద్ధతిన్
గలననడంచుఁ డంచు దశ ♦ కంఠుఁడు కుంఠిత వృత్తిఁ జూప దో
ర్బల భుజవిక్రమాక్రమణ ♦ బంధురలీలలఁ దైత్యులోర్కెడన్. 202

చ. మొనసిన నంగదుండు జల ♦ ముక్చిదయాంతర సంస్థభాను రీ
తిని బ్రభవిల్లుచున్వెలుక ♦ తెంపలిమై దనుజాళిఁ బాఱఁదో
లెను సుభుజార్భట ప్రచుర ♦ లీలలు నిర్జరులిచ్చ మెచ్చఁగా
ననిలవిఘాత వారిదచ ♦ యంబొయనంగఁ గడంగి క్రమ్మరన్. 203

క. రణకర్కశులగు రక్కసు । లనుఁ దోడ్కొని ఖరునికొడుకు ♦ లావుం జూపం
జనుదెంచిన సుకపెడ చఱు । పునఁ బరియలుగాను మోదె ♦ భూమిం బడఁగన్.

వ. మఱియు. 205

క. చెలరేగి కోదువ సేనన్ । గలనన్ బరిమార్చి వచ్చి ♦ కాకుత్స్థునితోఁ
గలతెఱఁగుఁ దెలుపవిని తా । సెలవిడె యుద్ధంబు సేయ ♦ సేనాతతికిన్. 206

వానర రక్షస్సేనాసంకుల యుద్ధము.

వ. ఇట్లు శ్రీరామచంద్రునను జ్ఞంగొని వానరులు యుద్ధసన్నద్ధులయి కడంగిరందు గుముద శతబలి సుషేణులు సదులు నేబదియు నేనబదియు నరువదియుఁగోట్ల రణకర్కశులగు మర్కటులం గూడి ప్రాక్పశ్చిమద్వారమ్ములం జేరిరి, సేనాసమేతుండయి పనసుండు గుముదునిపిఱుందనె తరిమె ననేక యూథాధిపతులతో సుగ్రీవుండుత్తర గోపురంబునకుం గవిసె కోటివీరభటులు గొలువఁ గవాక్షనామ్ములు మంత్రియుక్తుండగు విభీషణుండును రాఘవు నిరుగెలంకుల నలంకరించిరి గజగవయ శరభ గంధమాదనులును బ్రేరేపింపం గపులు పాషాణపాదపాళులను పరిఘంబులం బూన్పంగడంగిన రావణుండు తమసేనాధిపతులంగని వానరులపయిఁకి యుద్ధసన్నద్ధులయి జనుండని నియమించిన. 207

మ. తురగస్యందన గంధసింధుర భటా ♦ స్తోమంబుఁ జెల్లాచ్ఛని
ష్ఠుర శాతాశిధగడ్గ ప్రభలు తో ♦ డ్తోఁ దిక్కులంబర్వ దు
స్తరచూర్వీనినదంబజాండమును బ్ర ♦ వ్రద్దేయఁ బెంపూని భా
స్కరుఁ గప్పన్ ధరయూనె నాయనగ ర ♦ క్షస్సైన్య మేతేరఁగన్. 208

చ. కని కపిసేనపై కుఱికి ♦ గంధగజంబులఁ గేలబట్టి రు
వ్వినన దిపోయి తాఁకి రథ ♦ వీరభటాళిని నుగ్గునూఁచఁ జే
సిన సెలయేఁటి రీతిగన ♦ సృక్స్రుతిపాఱెనుదేలెఁ ఢీగ్గు లా
ర్చెను మినుదారి ఘూకబలి ♦ వృష్టపిశాచ గణంబు లుబ్బుచున్ 209

వ. మఱియు. 210

మ. ఒకకొండంగపి రాజాకందు కొని రాను ♦ క్రుమ్మడింబల్వురో
డక బల్లుల్క్రాల నలఁగ్రన్నగమునం ♦ టండాయఁగాఁ డచ్ఛిలా
శకలంబుల్గాయి గాడబోరనుచు ర ♦ క్షశ్శ్రేణి పాఱెంజకా
చకలైయార్చెను పేర్చివానరచమూ ♦ సంఘంబగణ్యంబుగన్. 211

వ. అట్టియెడ. 212

క. గద నింద్రజిత్తునై వఁగ । నదికయి సంకించికొనుచు ♦ నంగదుఁడలుకం
గదిసి యుతని రథయుగ్యము । బ్రిదులఁగరథ్యంబులూరుగ ♦ వ్రేసెఁగదంకన్.

గీ. జంబుమాలి సామీరి యు ♦ రంబుఁగాఁడ
శక్తినైవ నతఁడతని ♦ స్యందనంబు
పైకఱికి యదిభూమిలో ♦ పడిక్రుంగ
సంఘితాడనమునఁ ద్రొక్కి ♦ యార్చి పేర్చె. 214

గీ. ఆవిభీషణు మిత్రఘ్నుఁ ♦ డంప నాన
ముంప నొచ్చి ముసలమున ♦ మోదివాని
గుండెలవియించిచంపి మా ♦ ర్తాండుఁడనఁగ
మండుచుండెను పోరఁ బెన్మ ♦ త్సరమున. 215

గీ. తరణికిరణంబులను మించు ♦ శరము లేయు
నానికుంభు నీలుండు కో ♦ పాస్యుఁడగుచు
చరణహతిఁబడు స్యందన ♦ చక్రమీడ్చి
సూతు కంఠనాళము ద్రుంచెఁ ♦ జూరవఁజేసి. 216

క. సుగ్రీవుండు ప్రహస్తును । దగ్రద్రుమమున నడంచె ♦ ధైర్యస్థైర్య-
ప్రగ్రహుఁడు సుమిత్రాసుతుఁ । డుగ్రు విరూపాక్షుఁద్రుంచె ♦ నునుశరముల చేన్.

వ. ఇట్లు భయసైన్యంబులు పోరాడుచుండ నంత సూర్యుండస్తాద్రిజేరె నికనిశా
చరులకుఁ బలంబెక్కువగు నూఱకుండ రాదని శ్రీరాముండుద్రేకించి. 218

మ. ఘనమౌర్వీనినదంబజాండమును వ్ర ♦ క్కల్ సేయుఁ దీండ్రించుచున్
దనుజానీకము పైకిదాఁటిన సమి ♦ ద్ధాత్రిస్థలిం దొట్రుపా
టునఁ దత్తత్కరవాలఘాత హతులౌ ♦ దుంగాంచి రాముండు కె
వ్వునఁ బెల్లారిచి సేనప్రాన్పడగరం ♦ బున్మించి నొంచెంగడున్. 219

వ. మఱియు. 220

మ. చటుల భ్రూకుటి ఫాలనేత్రుఁడయి చం ♦ చజ్జ్యానినాదంబు ది
క్తటముల్బర్వ నఖర్వ మార్గణములా ♦ కాశస్థుఁడేయంగదోః
పటిమల్ దక్కికపాలముల్వగిలి గ్రీ ♦ వశ్రోత్రనాసల్మహా
త్కటలీలం దెగి మ్రొగ్గిమంబడియె ర ♦ క్షస్సైన్యస్థితిన్. 221

చ. వలువురుఁగూడి రాఘవుని ♦ పైకెదిరించి కలంబకంబులం
గొలుపగ నానిఁ జక్కడచి ♦ కొల్పినానలు చాల్లరేఁగి బొ
బ్బలరణభూమి దిమ్ముఁగొన ♦ ప్రాఁకెను మేఁకల మూఁకలేసు న
ట్లలజడి దిక్కులంబరవ ♦ నయ్యసురాళిని వెంటనంటుచున్. 222

వ. ఇట్లు కయ్యంబుఁ జేయుచుండునంతటి నంతకమున్న రణాంగణంబున భంగపా
టుంగొని యింద్రజిత్తు నిజమందిరస్థునకేగి తనమనస్సున నూహలించుచు నిల్చి.

చ. కులిశాంచద్భుజ దండమండనుని నా ♦ గోత్రారి నిర్జించునేఁ
గలుగంగాఁ గపిసేనచేత నుడమేన్ ♦ గావార్ధిక్ లంకకున్
సిలుగింకేటికి నాఘుజాన్ఫటుల హా ♦ శ్రీరామ సౌమిత్రులు
జ్వలవిఖ్యాతిని గాంచు గాలమిదె క ♦ న్బట్టెన్నిరాతంకమై. 224

వ. అనిచింతించి విజయకాంక్షను ఘోరంబగు మారణకర్మంబొనర్పవాఁడై రక్త
మాల్యాంబరాభరణ విభూషితుండగుచు హోమాలయమ్మున కరిగి విష్వక్ప్ర
కారమ్మున దైత్యగురూపదిష్టంబగు నాథర్వణతంత్రంబనుష్ఠింప కుండంబునం
దగ్నిమధ్యమ్మున నొడము దివ్యాభరణ భూషితంబయి చతుష్టయాశ్వమ్ములతో
డం బ్రకాశించు రథమ్ముంగయికొని యుద్ధసన్నద్ధుండయి వచ్చి రాక్షసుల వీ
క్షించి. 225

చ. అని ఘనసాయకమ్ములన ♦ హాటపతివంశమరామలక్ష్మణం
బనయుమ వానరంబు గజ ♦ యాంచిత మాభుజశక్తిఁ జూపి మ
జ్జనకు మనంబునంగల వి ♦ చారము లెల్ల నివర్తిఁ జేసి ఖా
ర్వణఖకు నవ్విధంబయిన ♦ భంగము నీగెద నేఁడు చూడుఁడీ. 226

గీ. అనుచు నయ్యరదంబుతో ♦ నవనినుండి
గగనవీధికిఁ దాఁటి మే ♦ ఘముల పొంత
జేరి కంటికదృశ్యుఁడై ♦ శితశరంబు
లేసి నృపుల మే మరువుల్లి ♦ జేసెనపుడు. 227

ఇంద్రజిత్తు మాయాయుద్ధము.

క. రాముడు రావణినంటం । గా మింటంబరచు నాశు ♦ గమ్ములు వన్నో
భూమిఁ బడెనతనిపయిఁ బో । సామర్థ్యము లేమివృక్ష ♦ చరులడరంగన్. 228

వ. మఱియు రామచంద్రుండు. 229

క. కోపారుణ లోచనుఁడై । రోపము లోకచోనిగుడ్వ ♦ రోజుచు నెకచో
రూపించు నాతఁడు శరదం । బాపయి బాణంబుఁ గొలుప ♦ నగపడఁ డెందున్. 230

క. అటు కన్గొని యిటుదిరుగు । న్నటుమాయ నిటునటు నెక్కి ♦ మారునెతోఁ చుర్
చటులస్ఫుట శరములు దోఁ । పటిమన్ని గుడించుఁ గపులు ♦ బాఱగలంచున్.

క. అమ్మా యాయుద్ధమునకు । నెమ్మనమున నుమ్మలించు ♦ నిజవానరసై
న్యమ్మంగని రాముఁడు కో । పమ్మావక యమ్ములన్న ♦ భమ్మంగప్పెన్. 232

సీ. ఆయమ్ములందంద ♦ నాకపమ్మున కేగి యింద్రజిత్తును గాన ♦ కిలకునుటికి
రక్షఃశ్చమూప్రక ♦ రమ్ముపైఁ బడి పొడిపొడిగాను గాల్పఁ గాఁ ♦ దోడగునంత
తడఁబడపాటుచే ♦ తనుతప్పి పడిపోవు వివిధశస్త్రాస్త్రముల్ ♦ విడిచిపెట్టి
పఱ్వపర్వనలంక ♦ జొరఁ బోఁయెను ఆను నందుగొందులయందు ♦ సంభ్రమనున
కరిహయమ్ములచాటున ♦ కనిగిడాఁగె । గుప్పగుస్పనగూలెను ♦ కొంకుఁదోఁకగి
నల్గడలఁదచ్ఛరములువి ♦ వల్గనక్రి । యావిశేషానదివిభువి ♦ నాక్రమించె. 233

మ. అపుడా రావణి మేఘగర్జనము గా ♦ నబ్జాండము న్ప్రయ్యనా
ర్చి పటాపంచలుగాఁ బడంగ పులపై ♦ చేలాపుఁ జూపించి ఘో

రపృషత్కంబులు వైవ శోణితపుధా ♦ రల్వెల్వడన్ యుద్ధభూ
మిపయింగూలిరి దాగిరచ్చటచటన్ ♦ మింటన్సురల్ జింతిలన్. 234

వ. అంత లక్ష్మణుండు రామునింగన్గొని. 235

క. మనకుపకృతిఁజేయంగా । జనుదెంచిన వానరులను ♦ జక్కడచె రా
వణి మన మూరక యుండం । జనునే యెటులగును వాని ♦ సమయింపంగన్.

శా. ఏలోకమ్మున డాఁగెనో తెలియరా ♦ దేమందు మాయామయుం
డాలోచింపఁగ నూహ నాకొడమె బ్ర ♦ హ్మాస్త్రంబుఁ బల్వీఁకమై
యాలంకా నగరంబుపైఁ గొలుప నై ♦ త్యశ్రేణిఁ జెండాడుఁ దా
నాలోఁగుందుచు వచ్చువచ్చినను బా ♦ హాపాత్రిధిమంత్రుసుంపనా 237

చ. అనవిని రాముఁడిట్లనియె ♦ నయ్యయొ యొక్కనిఁగూర్చి పెక్కుఱన్
దునిసెపడన్వధింపఁ గడు ♦ దోసమెఱుంగవె యంతెగాక కూ
ర్కొనియెడువారువధ్యులటె ♦ కూడునె కేలధనుశ్శరమ్ములం
గొని బవరమ్మునన్నిలిచి ♦ కోల్తలు చేయనివారి ద్రుంపఁగన్. 238

గీ. పూరిగఱచిన వానిని ♦ బుట్టనెక్కు । వానివెఱచి పఱచువాని ♦ వలదుచెనక
నెఱుగవే యుద్ధధర్మంబు ♦ లెల్లనేల । కోపమూపుమ నాతమ్మ ♦ కుఱ్ఱవినుమ. 239

క. అతఁడున్నతావెఱిఁగి యా । వితమునఁ బ్రహ్మాస్త్రమేయ ♦ వీలగువానిన్
వెతకన్ ద్వివిదాంగదమా । రుతిముఖ్యులనంపనగుఁ బ్ర♦ రూఢిగపనినాన్. 240

వ. లక్ష్మణుండందుకేయకొని ఋషభ శరభ గజగవయాంగద మారుతిద్వివిదుల-
నంప వాఱందఱంబరమార్గమ్మునపట్టి బిట్టార్పులంజనిచని. 241

క. ఘనపథమెల్లన్వెదకిన । గనఁబడకయె యుండియుండి ♦ గర్జిల్లుచు రా
వణి మార్గణపఙ్క్తిఁ జొనుప । గొనయాఁపిరులన్ధరిత్రిఁ ♦ గూలిరతండున్. 242

క. వెండియుఁ గడువడిఁగడగియ । ఖండవ్యాళాశుగముల ♦ గాకుత్స్థులనే
నిండించె విషాగ్నులు బ్ర । హ్మాండంబ్రువంగ వ్యాప్త ♦ నైపరతేరన్. 243

రామలక్ష్మణులు నాగపాశబద్ధులగుట.

క. ఆకాకోదరశరములు । పైకొని గళదేహపాద ♦ బాహూరువులన్

ప్రాఁకుచుఁజుట్టంబెట్టున్ । గాకుత్స్థులుకదలకుండఁ ♦ గాదున్నహస్సై 244

గీ. సురలు వ్యాకులపాటునుఁ ♦ జొచ్చుచుండ్రి
భూతగణములాహాకార ♦ మునఁజెలంగె
నుప్పరమునుండి దిగివచ్చి ♦ యప్పుడింద్ర
జిత్తు దనుజాధినాథునిఁ ♦ జేరినిలిచి 245

క. పలికెమదీయాశుగముల । నిలఁగూల్చితివానరుల మ ♦ హీశులఁగాకు
త్స్థుల గట్టిభుజంగాశుగ । ములఁజంపితి యుద్ధరంగ ♦ మున నుచ్చిపడఁగ. 246

క. అనివచియించిన మాటలు । వినికొమరుని గారవించి ♦ వీడ్కొల్పిన రా
వణి జయశబ్దంబులతో । దనమందిరమునకు నేగె ♦ దనుజులుపొగడన్. 247

గీ. అంత విరహార్తుఁడై దను ♦ జాధినాథుఁ
డని మడిసియున్న రాము వా ♦ ర్తను మహీజ
విన్న నాకోర్కెఁ దీర్పక ♦ మున్నె విడుచు
నేమొ ప్రాణములని మది ♦ నెంచియెంచి. 248

గీ. త్రిజట రప్పించి నీవేగి ♦ తెల్పుమింద్ర
జిత్తుచే దాశరథులు చ ♦ చ్చిరని సీత
తోడ జూపించుమాపె నీ ♦ తోడఁదోడు
కొంచుఁ జని నన్వరింప బో ♦ ధించు మనిన. 249

సీ. ఆమాటలన్నియు ♦ నాలకించి త్రిజట యాయశోకవనికి ♦ నరిగి జనక
జాతతో శ్రీరామ ♦ చంద్రులవార్త వచింప నాయనువిని ♦ చేష్టఁదక్కి
మూర్ఛిలి వడితేలి ♦ పొరలి పొరలియేడ్వ నోయమ్మ యివ్విదైత్య ♦ మాయలేను
నమ్మి యేడ్వకుతల్లి ♦ నాఁటిమాయా శిర శిరముల వలెనగుఁ ♦ జెప్పినాను
వినుమ యోతల్లి ప్రచ్ఛన్న ♦ వేషమున ర
థమ్ముతో రమ్ముచూచి వ ♦ త్తము నిజంబు
దెలియు నీకనిచాల బో ♦ ధించి వెడలి
చగలతెరవునఁ దోడ్కొని ♦ చనిన నపుడు. 250

గీ. కలననహిపాశ బంధన ♦ ములఁ దొరంగి
యున్న దాశరథుల సీత ♦ కన్నులార

గాంచి మూర్ఛిలితేలి దుః ♦ ఖమ్ము నిలుప
జాల కిట్లేడ్చె గద్గద ♦ స్వరముతోడ. 251

రామలక్ష్మణులంజూచి సీత విలపించుట.

చ. నను నిటుడించి పోఁదగునె ♦ నాథ యనాథను చేరదీసి న
న్ననిఁజెడి వారలెవ్వరిక ♦ మగ్గురు లార్యులొసంగు దీవెనల్
జనె నెటకో గదా విధి వ ♦ శంబిటులాయెను నానిమిత్తమీ
వననిధిఁ దాఁటివచ్చితివి ♦ ప్రాణములిచ్చుటఁ బుచ్చితయ్యగో. 252

క. వచ్చెంగద వైధవ్యము । తెచ్చెంగద దైవమిట్టి ♦ తెరఁగునకహహా
వచ్చిన నీవార్తన్విని । యిచ్చంబడి యుంటిఁ గంటి । నిపుడిట్టిదశన్. 253

వ. అని మఱియు లక్ష్మణుంగని 254

క. నాముద్దు మఱఁది లక్ష్మణ । భూమీశుని చెంత యుద్ధ ♦ భూమింబడి యి
ట్లేమఱచి నిద్రఁగొనము । న్నేమియు లేనట్టినిద్ర ♦ యిపుడొదవెనఁటే. 255

మ. అని శోకించుచునున్న భూతనయ నో ♦ యమ్మా శవాకార ల
క్షణముల్గన్బడవా రఘూత్తముల చో ♦ సైన్యంబనాథస్థితిం
గొనినన్ వానరులుబ్బి యాడుదురె చే ♦ కూరుం జయంబోర్చినన్
జనదీ పుష్పకమెక్కి నన్విధవ లీ ♦ షన్మాత్రమైనన్ సతీ. 256

వ. అని బుజ్జగించి మగుడ నశోకారామముం జేర్చె నంత నిచ్చట. 257

రాముండు లక్ష్మణుంగని విలపించుట.

గీ. కొంతవడికి తెలివి ♦ గొని రామచంద్రుండు
యుద్ధభూమినిఁబడి ♦ యున్న తమ్ము
నరసి కన్గొలుకుల ♦ నశ్రువులొలుకఁగ
పొగిలి పొగిలి యేడ్వఁ ♦ బూనెనిట్లు. 258

సీ. తమ్ముఁడా రణభూమి ♦ తల్పంబుగాఁగొని యిన్నాళ్లనిద్దుర ♦ యిపుడెతీర్తె
లేచి నాపరిచర్య ♦ లాచరింప నికెవ్వరున్నారు చూడుమా ♦ కన్నులెత్తి
నీవె నాప్రాణముల్ ♦ నీవె నారాజ్యంబు నీవులేకున్న నే ♦ నేవిధంబు

నుందు నిందనుగంటి ♦ సుందరికై నిన్నుఁ జంపుకొంటి జనక ♦ జాతయేల
యేల యావిందులమ్ము లిం ♦ కేలనా క
యోధ్య సర్వంబునీవె పా ♦ యుదును ప్రాణ
ములను వత్తునే నీతోడ ♦ నిలువుమయ్య
నైవ గతియిట్లు వచ్చెనే ♦ తమ్ముకుఱ్ఱ. 259

గీ. జనని యగు సుమిత్ర ♦ జరిగిన దినములు
దలచికొనుచు గొడుకు ♦ లెపుడువత్తు
రనుచుఁ దారిఁజూచు ♦ నామెతో క్షేమని
యిట్టివార్తఁ నెట్టు ♦ లే వచింతు. 260

వ. అని యేడ్చి సుగ్రీవాదులంగనుంగొని. 261

గీ. పంచశత ధన్వులను బాణ ♦ పంచ శతము
లర్జునుండేయు నంతలో ♦ నాశుగ శత
మొకటి వింటను వ్రేయు నీ ♦ యుగ్రవీరు
డీల్గె నాహవమున నీవి ♦ కేలయిచట. 262

క. హనుమా కిష్కింధకు సే। ననుఁ దోడ్కొని యోవిభీష ♦ ణా జరగదు నే
ననినట్టిమాట పొమ్మి। వును మీయుపకారమును మఱ ♦ పుంగొననుఁజుడి. 263

వ. అని పలికిన సేనానాయకుల సహితంబుగడడంబులు గడువనిదుఃఖమ్మున ము
నింగియుండ విభీషణుండు రాముసెదుట సుగ్రీవుంగని తరుణంబెరుంగక యి
ట్లు విచారమ్ముల బవరమ్మొనర్పకుండంబాడియే యన నంగదుండు. 264

సీ. సమరమ్మొనర్పఁగా ♦ సమయమ్ము గాదిప్పుడురగాస్త్రబద్ధులై ♦ యున్న దాశ
రథులనేమరకుండ ♦ రాత్రిఁబుచ్చినపైని మీయాజ్ఞనే లంక ♦ మీఁదికేగి
వజ్రాయుధంపు దె ♦ బ్బలఁబోలు బెడిదంపుముష్టినిహతిచేత ♦ మొదలుబ్రిదుల
కోటతల్పులు వీడఁ ♦ గొట్టి యయ్యింద్రజిత్ప్ర ముఖ నిశాటులఁ ♦ బట్టిపట్టి
ప్రళయవాతూలనిర్ఘాత ♦ జలదశకల
చయమొనాఁగఁజెల్లాచెదు ♦ రయిపడంగ
మాతుఁ రామచంద్రుల కోర్కెఁ ♦ దీతుఁ సీత
గూతుఁ నద్దైసలందు స ♦ త్కీర్తిఁ జేతుఁ. 265

మ. అనసుగ్రీవుఁడు బల్కెనంగదునితో ♦ నయ్యా కపిశ్రేణిఁదో
డ్కొని పొమ్మన్న సుకరుండనేగి దశకం ♦ ఠుం దైత్యులం ద్రుంచి రా
మునికీర్త్యున్నతులాశలం బరపెదన్ ♦ బొల్పార నేల న్విభీ
షణు నీలంకను నిల్పెదన్ సుగుణ భూ ♦ షన్ సీతఁదోడ్తెచ్చెదన్. 266

వ. అనినవిని సుషేణుండు నాగపాశబంధ విమోక్షణంబగు దివ్యౌషధక్రమంబె
ఱింగి యంతందెప్పింప నూహించు సమయమ్మున యోగమార్గమ్మునం దెలిసి ప
రమహితోపకారం బొనర్పం దలంచి. 267

నారదుఁడు రాములచోటికి వచ్చుట

చ. గళమున బ్రహ్మసూత్రము ప్ర♦ కాశమెలర్పఁగఁ గావిదోవతుల్
చెలువమలంకరింపఁ గర♦సీమఁ గమండల యోగదండముల్
గులుకఁ ద్రిపుండ్రముల్ చెలువు♦గూర్ప మృగాజిన మత్తివీపునం
దలవడ నారదుండరయ♦ నంతనెవచ్చె విపంచిమీటుచున్. 268

క. వచ్చిననాతనిఁగని కపు। లచ్చెరువడ రామచంద్రుఁ♦ డందినదశకు
న్మెచ్చుచుఁ బ్రదక్షిణముగా। వచ్చియెదుటనిల్చియిట్లు♦ పలికెన్ నృపుతోన్.

గీ. ఆదివిష్ణుండవీవిట్టు♦ లవతరించి
నావు భూభరమ్మునుమాన్ప♦ దేవదేవ
యన్ని జగములునీయంద♦ నణఁగియుండు
జగములందణంగుదువీవు♦ చతురవిరతి. 270

గీ. ఆదిమధ్యాంతరహితుండ♦ వప్రమేయుఁ
డవుచరాచరాంతర్వర్తి♦ వవుదు వవని
నీవిధంబెన్న కొనఁజిల్వ♦ లిట్లునిన్ను
జుట్టుకొనె గాని లేకున్నఁ♦ జూరవశంబె. 271

క. తలఁపన్నీవాహనమౌ। బులుగులదొరవచ్చిదూలి♦ పోవనడంచున్
జిలువలనట్లొనరింపన్। వలయుననుచుదెల్పి మౌని♦ వర్యుం డరిగెన్. 272

గరుత్మంతుడు నాగపాశబద్ధుల రాముల విడిపించుట.

వ. అంత రఘూత్తముండు గరుడుం దలంచిన. 273

గీ. పక్షనిక్షేప సంజాత♦ వాతహాత
సంక్షుభితభుజంగాంతర♦ సాగరుండ
గుచు ఖగేశుండువచ్చి ర♦ఘూద్వహులను
బారినుండితప్పించె న♦భ్రంబుగదుర. 274

గీ. అపుడుసంతోషమున నావి♦హంగపతిని
స్నేహభావంబు గన్పర♦చితివి కష్ట
మునదశరథరఘువుల క♦రణిఁబొసంగ
నంచునక్కునఁగ్రుచ్చి ము♦ద్దాడివిడువ. 275

క. మీబంటనాపయిం గా। రాబంబీరీతిఁజూప♦ రాదన్యుఁడనే
నేఁబోయెదనని వీడ్కొని। తాఁబలువడినేగెఁ జదల♦ దారిన్వడగన్. 276

వ. అంత. 277

గీ. రవిశశులభాతివెలిగెడి♦ రాఘవులను
గాంచిసంతోషమునమించి♦ కపులుదనుజ
సేననెదిరించి యార్చి పా♦షాణవృక్ష
తతులముంచిగలంచు వి♦ధంబెఱింగి. 278

వ. అంతదశాస్యుండు. 279

ఉ. రావణినాగపాశమున♦ రామునికన్నినంచుఁ దెల్పనీ
రావమికెద్దిరియో యెఱుఁగ♦రాదనిచింతిలి మంత్రివర్యులం
బోవరెచూచిరారె మది♦బుట్టిన చింతల డంపరేయనం
గావిని వారలేగికని♦ క్రమ్మరవచ్చి వచించిరిట్టులన్. 280

మ. దనుజాధీశ్వర చూచివచ్చితిమి భ♦ద్రంబయ్యె యారామల
క్ష్మణులున్నారు వనేచరుల్గడగి ర♦క్షస్సైన్యముం జీల్పఁగా
వినివచ్చెన్ధ్వని యిట్లటంచుఁదెలుపన్♦ భీష్మోరగాస్త్రంబు బా
సెనదెబోకద చిత్రమయ్యెనని మిం♦చెన్ రావణుండుగ్రుఁడై. 281

వ. ధూమ్రాక్షు నవలోకించి యుద్ధసన్నద్ధుండవై పవరస్సేనకరిగి పగఱం గెలిచి
రమ్మని యన నతం డానందంబున నుబ్బి పెల్లార్పుచు ధనుష్టంకారరవమ్ములు
దిగంతమ్ముల దిన్నువడం జేయుచు జనిన. 282

ధూమ్రాక్షాకంపనులను చంపుట

క. తరుచరులు దైత్యులద్రుల। శరముల బోరాడఁగడఁగ సమరాంగణము
త్కరసిథిలశిలాజ్వాలా। భరితంబయి చూపఱులకు భయమొందించెన్. 283

క. తలలుపగిలి గుండెలుబ్ర। ద్దలయి గళంబులుదునిసి పదంబుల్ దెగిజం
ఘలువిరిగి మ్రగ్గనుభటా। వళి యిరువాగులను పరియపరియలు నగుచున్. 284

క. ధూమ్రాక్షుండురుశరములఁ। దామ్రాక్షుండగుచు బాహుదర్పోద్ధతినా
సమ్రాట్టుల వేయఁగడఁగ। గామ్రిందించెన్ హనుమనగంబున నతనిన్. 285

క. హతశేషులపుడు చనియా। హితమారావణునితోడ వివరింపన్ దా
పృతమొల్కిన యయ్యనలా। కృతిమండుచు నోలగమునఁ గ్రేకార్చ్వవడిన్.

ఉ. ఓయియకంపనాచనుమ యోధులతోడను నీపురాముల
న్నాయకపంక్తిముంచి జనసత్వము లుర్వినిఁబెంచి చంపిర
మ్మా? యదెవింటె యన్నలిపు సాహవశీమననంగ తాను ది
వ్యాయుధవాహినీకలితుఁడై యరిగెన్ రిపులోహటింపఁగన్. 287

గీ. వచ్చినయ్యకంపనుమీఁద వానరాళి
మెనసితరుగిరి తతులచేఁ దునిసి పడఁగ
భటకరితురంగ పటలముం బ్రాఁకిపాఁకి
యార్వరక్షశ్చమూగణ మోర్వలేక. 288

క. గొలగొలమని చెదరుచు ది। క్కులకుం బాఱంగఁజూచి క్రోధానలకీ
లలుకన్గవలురలన్ సేనలఁ బురికొల్పుచు నతండ నాయాసమునన్. 289

సీ. దెసలమ్రివంగను దేఁకించి పెల్లార్చి మౌర్విసారించి దోర్గర్వమెసఁగ
వేఁయుసాయకముల నేయజవస్థునఁ బోయివానరకోటిఁ బొదివిచంప
చుట్టుముట్టాడంగఁ జూచియస్థులుక్రాల సమయించి సామీరి సాలమొకటి
నెఱికికొంచునువచ్చి యుఱికికేరఱవఱ్ఱై పడఁగా మోది యశ్వములను
చఱిచిసారథిఁగొట్టి నిశ్శంకనఱిమి
గప్పగప్పన దైత్యులఁ గూల్చియొక్క
నగమునకంపనున్నెదఁ బగులమోద
మురముశిరము కరస్థులు ధరణిఁగలియ. 290

వ. ఇట్లు చచ్చిన నకంపనువార్త హతశేషులవలనం దెలిసి రావణుండు మహాకా
యుంజూచి నీవు యుద్ధసన్నద్ధుండవై రణంబునకరిగి జయమ్ముంగొని రమ్మని యు
నుప నతండు వల్లెయని. 291

—•• ◆•మహాకాయప్రహస్తులద్రుంచుట•◆ ••—

సీ. తురగఘంటారవ♦ తూర్యనాదమ్ములు గలసిదిక్కులు వ్రయ్య♦ గాఁజెమర్చ
స్యందనోద్ధూతర♦ జఃపటలము భానుగప్పఁజెంజీఁకటు♦ లడలుకొనఁగ
ఖడ్గరోచిచ్ఛటల్♦ గగనమార్గమ్మున నిండనుల్కలభాతిఁ♦ జెంతకొనుచు
ధ్వజపటాంచలజాత♦ వాతంబురిపుతూల ములనుదూలింపుచు♦ మెఁనయదిశలఁ
ప్రబలసేనాసమేతుఁడై♦ బాహుదండ
మండితామోఘ ఘోర కో♦ దండుఁడై య
మగ్నదుర్నిరీక్ష్యుఁడయి య♦ మందవృత్తి
వెడలివచ్చె మహాకాయుఁ♦ డడరుపుట్ట. 292

గీ. అప్పుడుభయబలంబులా♦ హవమునందు
జొచ్చి పోరాడిరంగంబు♦ లుచ్చిపడఁగ
గూర్పరములంసముల్ దొడల్♦ గుల్ఫములు ర
ములు గురుతుఁదెలియకవీడి♦ ముద్దగాఁగ. 293

శా. బాణంబొక్కటి యేవురన్ బదువురన్♦ బాధించిఖండింపఁ బా
షాణంబొక్కటి వేనవేల్కలఁదినా♦ శ్చర్యంబుగన్ దుంపనె
క్కొనన్ జూచిన పీనుగెంటలయి యే♦ ఘూకాదినిదోద్భవ
శ్రేణుల్ బారులుకట్టి యార్వఁదగె నా♦ జిక్షోణి సంక్షోభమై. 294

సీ. అశనిపాతమ్ముల♦ నడఁగునద్రులపోల్కి పిడిగ్రుద్దులన్నేలఁ♦ బొడిచి పొడిచి
మదగజోత్క్షిప్తద్రు♦ మములు నాఁగడ కాళ్లుబట్టి విసరి నేలఁ♦ గొట్టికొట్టి
వాతపతితతాళ♦ ఫలములు నాఁబెడ చఱువులచేఁదలల్♦ జఱిచి చఱిచి
దాత్రనిర్దళితల♦ తాప్రచయంబు నాఁగోటఁగల్లంబులు♦ మీటిమీటి
పొట్టలనుచించి ప్రేవుల♦ ప్రోవులడిచి
చంపెరాక్షసవీరుల♦ సరభసమున
కాలసమవర్తి రీతిగాఁ♦ గనలి తిరిగి
యలుకజెందక కపులాశ్వ నంగదుండు. 295

వ. మఱియు నయ్యంగదుం డిట్లు సమస్తరక్షస్సేనాసమూహమ్ము నడంచి మించి యుద్రేకించి. 296

శా. తేరుంగొట్టియు సారథింజదిపి వీ♦తిశ్రేష్ఠముల్ ద్రుంచి బల్
వీరోద్రేకముఁ జూపిచూపి ధరకం♦పింపన్మహాకాయు దు
ర్వారప్రక్రియ నొక్కపర్వతము చే♦ రక్తామిషాదుల్ మహిన్
నీరంధ్రంబుగ నెల్లచోఁగలయ వా♦నింగూల్చె నొక్కమ్మడిన్. 297

గీ. అప్డు సంతోషమున గపు♦లార్చుచుండ
నుదిగిపఱచెను రావణు♦ కొదువదళము
పలికెను విభీషణుఁడు రామ♦భద్రుతోడ
నింక రావణుఁ గెల్చుట♦ కేమి వింత. 298

వ. అనిమఱియు, 299

క. దనుజాక్షుని సైన్యం। బున నీతఁడె తగినబంటు♦ పోరినఁ బోరివు
చ్చెను వాలిసుతుఁడు దనుజే। శుని సగము బలంబణంగె♦ జూడుము దీనన్. 300

క. అనరాముఁడు సంతోష। మ్మునన౦గదుఁ గౌఁగిలించి♦ ముద్దాడెను ల
క్ష్మణసుగ్రీవులు మెచ్చిరి। వనచరులాశ్చర్యపడిరి♦ ప్రియమ్మునకున్। 301

వ. అంత నక్కడ రావణుండు హతశేషులవలన మహాకాయుండు మడిసెనని విని డోలాందోళనాయమానమానసుండయి మిన్నొరగి మీదంబడిన చందంబున నుద్ధోలగమ్మున మంత్రులతోడ నిశ్చేష్టితుండయియుండి కొంతవడికి ధైర్యంబవలంబించి ప్రహస్తుం గని. 302

ప్రహస్తుండు నీలునిచేఁ జచ్చుట.

గీ. కుంభకర్ణుండు నీవును♦ కుంభుఁడేను
నింద్రజిత్తును దక్క మ♦ఱెవ్వరేని
కలరె లంకలోపలఁ జొచ్చి♦ కలఁచుచున్న
వానరకులంబు బరిమార్చ♦ వారు మహిని. 303

ఉ. కావున నీవు నేఁడరిగి♦ కానదహించెడి కాఱుచిచ్చునా
నీవు భవచ్ఛరమ్ములవ♦నేచర వీరుల నేర్చి పుచ్చి ర

ష్టావిజయంబుకల్లయని♦ యాత్మకుఁదోఁచిన నాఖరాది దై
త్యావళి బన్నముస్మఱితు♦ నంనుదు సంధిని నీవుచెప్పినన్. 304

వ. అనిన. 305

గీ. పెద్దలందఱు కూడియు♦వ్విధము మున్నె
చేయమేలగు వినవైతి ♦ వేయపాయ
మైననీదయఁ గనువాఁడ♦ నగుటనీకు
నాదుప్రాణంబు లర్పింతు♦ నమ్ముమిపుడు. 306

వ. అనిప్రహస్తుండు సకలసేనాపరివృతుండయి వెడలిదని. 307

శా. బాణాగ్నిచ్ఛట లెల్లదిక్కులను గ♦ప్పన్వానరుల్ సూచిత
ద్బాణంబుల్వడి ముక్కముక్కలయి పో♦వం గాల్లచేమాటితో
డ్త్రోనెమ్ముల్వ్రేలుగంగ దానవ చమూ♦స్తోమంబుపై ఘోరపా
షాణమ్ము ల్వెకలించివేసియననఁగె♦ న్సాంద్రంబుగా నాజిలోన్. 308

ఉ. గుప్పనఁగూలెనేనుగులు♦ ఘోటకముల్వడిఁ ద్రెళ్లెశల్యము
ల్గుప్పలుగుప్పలై పడియె♦ గుల్భములూరువు లంగసంఘముం
దప్పిభటాళి కూలె నర♦దంబులు నుగ్గయి మ్రగ్గనాశ్వికుల్
దప్పిని దొప్పదోఁగి పడిదన్నుక♦ చచ్చిరి కాలుసేతులున్. 309

ఆ. అంత నీలుఁడా ప్ర♦హస్తుని నెదిరించి
కూల్చెనుక్కన గమ♦ కుంఠితముగ
నెత్తిమొత్తిచదిపె♦ నెత్తురు ద్రారుగఁగా
బిచ్చలించెదైత్య♦ వీరకులము. 310

వ. అంత హతశేషులవలన ప్రహస్తుని మృతిందెలిసి చింతాభరమ్మునం దోఁగి
కొంతవడికిం ధైర్యంబవలంబించి యుద్ధమ్మునకుం దానరుగం దలంచి యుం
డునంత మందోదరివిని విభుచెంత కరుగుదెంచి యర్ధాసనమ్మున నుపవిష్టయై
యిట్లనియె. 311

మండోదరి రావణునకు బుద్ధులుచెప్పుట.

మ. కలనన్నీవు రఘూద్వహుం గెలువఁగాఁ♦ గాంక్షించిపోఁబూను వా
ర్తలువింటి న్మదిభీతినొందితిని ధై♦ర్యంబేఁదిలో గుందితిన్

వలదంచుం దెలుపంగ వచ్చితిని దు♦ర్వారుండతండేమి కే
వలమర్త్యుండె పరాత్పరుం డెఱుఁగవే♦ భావింప లంకేశ్వరా. 312

మ. ఖరమారీచులఁ ద్రుంచెఁ దాటకను బో♦కార్చెన్మహావీరు దు
ర్భరువాలిం బొఱిపుచ్చె వానిపయిఁ బో♦వన్మోనమా నేల య
త్తరుణిన్ మాతను సీతఁ దెచ్చితహహా♦ దైత్యేశ చాల్ చాలు నీ
శిరముల్ ద్రచ్చును బుద్ధుఁగాలువురికిన్♦ సిద్ధంబు పోమానుమా. 313

గీ. తప్పుఁజేసితినని సీత♦ నప్పగించి
వేడుకొన్ననుఁ గాచుఁ బృ♦థ్వీవరుండు
భక్తజనవత్సలుఁడుగాన♦ భంగపాటు
గాంచి కాకాసురుంబ్రోచెఁ♦ గాదె నాఁడు. 314

శా. నీకీదుర్గుణమేల కల్గెనుక దా♦ నేనేమనందుం బ్రభూ
లోకారాధ్యుఁడతండు వానియెడ నా♦లోచింపు దంభోనిధిం
బైకిన్ దాలను దేల్పఁగాఁగలఁడె నీ♦ పైతాను మున్వచ్చెనే
యేగీశుండు రణంబునన్మడిసెనే♦ యీగ్గెన్ భవత్సైన్యమే. 315

గీ. మునువిభీషణుఁ డగ్గడిం♦చిన హితంబు
వినినవచ్చునె యికఁ గట్టు♦ లను గణింప
ముందె సామంబుఁ జూపినఁ♦ బొందుపడును
దచ్చిరిందఱు నీకేమి♦ వచ్చెడీన. 316

గీ. అనిన రావణుఁ డట్లనె♦ నతివ నేను
రాము నొడఁబడఁ జనపెట్టి♦ రాకయున్నె
మూఁడు జగములు గెల్చిన♦ నాఁడనగుట
దెలియదే నీకు నేల యి♦ప్పలుకులెల్ల. 317

గీ. అలఖరాదుల చావున♦ కైన నువ్వ
నహహా నేనెట్టులోర్తునే♦ యబల శూర్ప
ణఖపడిన బన్నముం జూచి♦ నాఁటినుండి
పాయలేదిప్పటికిని కో♦పంబు నాకు. 318

క. నాతప్పేమిటి దానన్। సీతందెచ్చితిని గాని♦ చేసితినే ము

న్నేతప్పయినఁ వింటివె। చూతును వాఁడెంతవాఁడొ♦ జొచ్చిననిలోఁ. 319

గీ. పేదకో్రతికి లోఁబడి♦ పెద్దవాఁడ
ననుచువచ్చెను వచ్చిన♦ నజహరాదు
లనుజయించిన నాయెద♦టను వశంబె
నిలువచూడుమా నేడు నాబలము దెలియ. 320

గీ. ఇంతయేల విచారింప♦ నింతి యింద్ర
జిత్తుకలఁడు కోటకు తల్పు♦ చెనక వశమె
ముజ్జగంబుల గెల్చెడి♦ పోటరి యత
డుంట కొదువేమి చనుమనీ♦ వింటి కిపుడు. 321

వ. అనుచు బోధించి మందోదరిని నిజమందిరమ్మునకనిచి రావణుండు. 322

రావణుడు రామునిపై యుద్ధమ్మునకేఁగుట

సీ. శంఖభేరీరవ♦ స్ఫారంబు ఘోరంబుకా విగ్రహాంతర♦ గతినగల్ప
కరిరథతురగరిం♦ ఖానమూద్ధూతరజంబు గంగను కర్ద♦మం బొనర్ప
సకలసేనాభార♦ చలితభూవలయంబునందెల్ల కులగిరు♦ లల్లలాడ
తతభుజో్చాలిత♦ శతమండలాగ్రగ్రరోచులు వేల్పుల♦ నేచుచుండ
వందిమాగధ జనులకై ♦ వారమలర
విజయకేతు వ్రజంబు ♦ దిగ్వీధి నొదవ
నుత్తరద్వారముననుండి♦ యొప్పుమీర
రావణుఁడు లంకవెడలె సం♦ గ్రామవాంఛ. 323

వ. ఇట్లు సేనాసమేతుండయి వెడలివచ్చుచున్న రావణుంగని రాముండు విభీషణు
నితో నీవీరసేనాయుతుండయి వచ్చువాఁడెవ్వండని యడుగ నంతయు విన్న
వించిన విని రాఘవుండు. 324

క. కనియారావణుతేజో। ధనమునకు న్వెఱఁగుఁజెంది♦ తగువారలతో
ననెనీతం డనఘుండై। ననువిబుధాధిపుని పట్టి♦ ణంబేలునహా. 325

గీ. రూపధైర్య సాహసముల♦ లోపమేమి
యుండమికి దోడు నద్గుణ♦ మొకటియున్న

చావులేకుండ నుండునా ♦ జలజభవుఁడె
ఱింగి యీదుర్గుణంబుంచెఁ ♦ గ్రుంగిమడియ. 326

వ. అని లక్ష్మణసహితుండయి కవచధారణాది సన్నాహమ్మున నిలిచినఁ గపులు తరుశిలాహస్తులగుచు నుండంగని రావణుండు నూర్వీటంకారనాదంబులు చేయింపుచు నేఁడు రాముల సంహరించెదనని రక్కసులొక్కమొగింగూడం బోరనార్చి ఘోరనారాచసారంబార నెదిరించిన. 327

గీ. కాంచి సుగ్రీవుఁడొక్క న ♦ గంబుఁ గేల
బట్టినైవ దశాస్యుండు ♦ కొట్టి దాని
నురగకల్పిత కాండంబు ♦ నురము వ్రయ్య
నించి భానుజు మూర్ఛ నొం ♦ దించె నపుడు. 328

వ. రణమ్మున మూర్ఛిల్లియున్న సుగ్రీవుంగని ఋషభ గజ గవయ గవాక్ష సుదంష్ట్రికలజ్యోతిర్ముఖు లొక్కుమ్మడిం గొండలం బోదువ వానినుగ్గాడి యన్యే ద్వ్వరనేఁడు బాణమ్ముల పడియున్నట్లుండంగడిపి యుద్రేకించి మఱియు. 329

చ. శరముల నుచ్చిచావఁ గపి ♦ జాలముపై దొడరంగ నక్కపుల్
నరవరు వెన్కసాధ్వసము ♦ నం జొరనుచ్చి రఘూద్వహుండొహో
యరసితె తమ్ముఁడాయన న ♦ హంకృతినేచు దశాస్యుదైత్యులం
బరిగొని మాస్త్ర నాజ్ఞయిఁడ ♦ బాహుబలంబులు చూపె దంభ్రభూ. 330

మ. అన నమ్మాటలు రాఘవుండు విని య ♦ య్యా తమ్ముకుజ్జ్వా మనం
బున నిన్నెచ్చితి జాగ్రతంగడగుచుర్ ♦ బోరాడుమా రావణుం
డన సామాన్యుఁడుగాడు పెద్దయయి శ ♦ స్త్రాస్త్రాది విద్యాబల
మ్మున నుగ్గాడెను దేవముఖ్యులనని ♦ న్నాకొక్కఁకలందేఱఁడాక్. 331

వ. అని వచియించి మఱియు యుద్ధమ్మున శర సంధాను సంధానమ్ములం బోధించి యేమరకుండంబవరమ్ము సొనర్పుమన నట్లయని లక్ష్మణుండంగీకరించి ధనుర్ధరుండయి జన సంకించు నాని వారించి యాంజనేయుండెదిరించి చని. 332

రావణ హనుమంతులు పోరాడుట

శా. శ్రీరావణ మున్నురామలను బా ♦ హోత్సాహముంజూపి దు
ర్వారప్రక్రియఁ గెల్చెనాననుమ గ ♦ ర్వస్ఫూర్తి చేఁ ద్రొళ్లఁగా

నేరా రారరణమ్మునం గెలువ నేఁ ♦ డీక్షింపఁగా దన్యకాం
తారత్నంబిది ప్రయ్యనీతలలు మ ♦ ద్బాహుప్రదండంబుపో. 333

చ. అని భుజదండ మెత్తుచు ద ♦ శాననుపై కెదిరించి పోయిప
లెక్కను నినుబోవనిత్తునె ♦ ఫలించెను నామదికోర్కెనేఁడు నా
విని పెనుగొండలోఁదగరు ♦ వెన్గొని నిల్చునె నాగముచ్చిలిం
పను దగుబంటవే తెలిసె ♦ వంచన సీతను దెచ్చునాడుకర్ణ. 334

చ. అని యరదంబుపైకుఱికి ♦ యాతని యక్కున నుక్కు గ్రుద్దు గ్రు
ద్దిన పడి మూర్ఛలోమునిఁగి ♦ తేలి వచించెను ప్రేతలోక మె
ల్లనుగని వచ్చినాననిన ♦ లజ్జను బొందితి నాదుదెబ్బచే
తను తలలుచ్చి చావమికి ♦ దానవనాయక యేమిచేయుదుర్ణ. 335

క. అనఁ గోపము చేత దశా । ననుడాసామీరి నుక్కు ♦ నారాచము వ్రే
సిన మూర్ఛంబడి యుండఁగఁగని యెదురన్నీలుతోడఁ ♦ గడఁగెంబోర్ణ. 336

క. కరికరి గిరిగిరి హరిహరి । కరణిం బోరాడిరొక్క ♦ గతినంతణ దు
ర్భరబాణనిహతిమూర్ఛా । పరవశునిం జేరె నీలుఁ ♦ బగఱదలంకన్, 337

వ. అంత రావణుపై లక్ష్మణుండెదిరించిన నతండు. 338

రావణ లక్ష్మణుల యుద్ధము

గీ. అన్నకుం దోడుగావచ్చి ♦ యడవులందు
తిండిలేకుండనున్న నీ ♦ తీరుఁ గాంచి
కనికరించితి విడిచితిఁ ♦ గడిచిపొమ్ము
బిడియపడకుము మనసురా ♦ దడపనిన్ను. 339

చ. అనవిని లక్ష్మణుండు హృద ♦ యమ్మున గాలుచు నూరినిచ యి
ట్లనఁబని యెరణమ్మున జయ ♦ మ్మునుగొమ్మిటు రమ్ము రాయభో
జనదశనాటుసిహృదయ ♦ శల్యము నన్మద మెక్కి తిండిచే
తను గదలంగలేని నిను ♦ దాఁటఁగ నిత్తునె ప్రత్యుగత్తుకల్. 340

చ. అనవిని రావణుండొడిచి ♦ యమ్ములు తొమ్మిది ప్రయ్యనేయ దా
నిని దునుమాడి కత్తుకల ♦ నెత్తురు గండలునంగ సంఘులుం

దునిసి పడంగ లక్ష్మణుఁడు ♦ దోడ్తనె ములుకులు నాటనుచ్చి రా
వణుఁడు వెఱంగునొంది తన ♦ బాహుబలమ్మున నార్చి పేర్చుచున్. 341

చ. సరసిజ జన్ముచేఁ బడయు ♦ శక్తినిఁ గైకొని యగ్నిమంట లం
బరమునఁ జుట్టుముట్టి పర ♦ వంగని లక్ష్మణుఁడేచి ములుకులం
బరపినఁ జిక్కకుండ వడి ♦ వచ్చియురమ్మున బ్రచ్చునంత నం
గరమున నెత్తురుల్బొరుగ ♦ గాఁబడె నాతఁడు మూర్ఛనొందుచున్. 342

గీ. అప్పుడ రదంబుడిగివచ్చి ♦ యాదశాస్యుఁ
డొరగియున్న లక్ష్మణుఁబట్టి ♦ యరుగఁ జూచి
వైష్ణవంబగు తేజఃప్ర ♦ భావ మహిమ
గలిగియుంట నెత్తినఁబట్టు ♦ నిలువదయ్యె. 343

గీ. అహహ కైలాసగిరి నెత్తు ♦ నట్టినాదు
భుజబలము డస్సెనేమొకో ♦ విజయ మబ్బు
టెట్టులోయని చింతచే ♦ నెదఁగలంగు
చుండ సామీరివిడిపించి ♦ చొరవఁజేసి. 344

క. సౌమిత్రి నెత్తుకొని యా । రామునిఁ జేర్పంగఁజూచి ♦ రావణుడెదలో
బ్రామిన సిగ్గునవాంచెన్ । మోమునంగవు లపహసింపఁ ♦ బూనిరికడకన్. 345

వ. అంత నమ్మహాశక్తియు మగిడె రావణుండరదంబధిష్ఠించి యుద్రేకింపఁ బూను
నవసరమ్మున. 346

రామ రావణుల ప్రథమయుద్ధము

క. హనుమన్వాహనముగఁ గయి । కొని రఘురాముండు దైత్య ♦ కులమణిఁ గొండన్
ఘనగర్జాధ్వనిఁ బెల్లా । ర్చి నిశాతాశుగ చయంబు ♦ చేదశముఖుపై. 347

గీ. మొఁనసినను నీవొనర్చిన ♦ మోసమునకు
దిక్కు నీకెవ్వరిట్లైన ♦ దెంచి నీదు
కుత్తుకల్రవచ్చి గూల్తుఁ జో ♦ నిత్తునఁటర
యొటను నీవేగినను పట్టి ♦ యీడ్చితెచ్చి. 348

క. ఖరమారీచ ప్రముఖుల । నరణిం గాంచెదవనన్ ద ♦ శగ్రీవుఁడు దు
ర్భర శరముల హనుమంతుని । యురమున నేసెయరాముఁ ♦ డుగ్రుండగుచున్.

చ. దనుజకులేశునింగదిసి దర్పమెలర్ప ♦ గదేరిచక్రముల్
తునియలు చేసి మైమఱువు ♦ తోడ్తనె వ్రచ్చియదచ్చి నాజులన్
డునిమి పతాకడుల్చి బలు ♦ తూఁపులసూతుని రూపుమాపి చే
దోనలును గైదువుంజదిపి ♦ తూలఁగ మోదెఁ గిరీటముద్ధతిన్. 350

క. శితశరములేయ నంగము । క్షతమయి నెత్తురులు దొరుగ ♦ నుచ్చిమదీయో
న్నతబాహుశక్తులుడిగెం । గతియింతకు వచ్చెవీని ♦ కడనేఁడహహా. 351

వ. అనిచింతింపుచు మఱియు. 352

గీ. యముని దండంబుసురవిభు ♦ నశనివరుణ
పాశమెఱుఁగుదుగాని యి ♦ ప్పరుసుదనము
వానిలో లేవటంచును ♦ బడలి బడలి
కేలవిలుడించియుండ నృ ♦ పాలుఁడరసి. 353

క. ఓరీ యినజాదులతోఁ । బోరితికద యింతదనుకఁ ♦ బుట్టినయలతఁ
స్వారించికొనుమ యొకచో । నేరానందాకఁదోడర ♦ నిజముదశాస్యా. 354

క. అన మఱినిలువంజాలక । చనెనింకొక యరదమెక్కి ♦ చయ్యనలంకన్
జొరనృపుని దిరిగిచూడక । పురవాసుల్బెగ్గడిల్లి ♦ పొక్కుచునుండన్. 355

వ. అంతనమ్మహాకాంతుండు సౌమిత్రి సుగ్రీవాదులన్విశల్యులంజేసి యలయుచుండె
నచట దశగ్రీవుండు పరాజయఖిన్నుండయి యొడ్డోలగమ్ముంజేరి గద్దెనుపవి
ష్టుండయి దనుజులంగాంచి. 356

సీ. సరసిజోద్భవుచేఁ బొందు ♦ వరములు నర
వానరులచే మడియకుండ ♦ గానుకామి
నింత దశవచ్చె నెఱుఁగనే ♦ నెప్పుడిట్టి
దెట్టిదపుఁ దెబ్బలిక పో ♦ వనెట్టులగునొ. 357

గీ. పలుచదనమయ్యె నాకు ను ♦ ప్పనిదిశాధి
పతులు నవ్వనట్టుల నాత ♦ పంచలాఱె

కుంభకర్ణుని నిద్ర మే ♦ ల్కొలుపవలయు
ననినఁ బలుపురు రక్కసు ♦ లపుడు కదలి. 358

కుంభకర్ణుని నిద్ర మేల్కొలుపుట

క. కదుపులు గదుపులుగాఁజని। గుదియలతోఁ బొడిచిపొడిచి ♦ కోలలు చెవులం
జొనుపుచు కనుఱెప్పల నూ। డదీయగా లేచె నాక ♦ టంగొని వడిగాన్. 359

వ. ఇట్లులేచిన కుంభకర్ణునకు గొండలపోడువునంబడియున్న పలలంబుల నాహా
రమ్ముగా నిడి తనివినసంతసించి వెడలి యాస్థానమ్మునకు వచ్చి యున్నపదమ్ము
లకొరంగిన దీవించి యిడిన యర్ఘాసనంబునం దుపవిష్టుండయి నన్ను నిద్రను
మేల్కొలుపదగిన కారణ మెయ్యది యని యడుగ గలిగిన యంశంబంతయు
నెఱింగింప విని యతండు. 360

క. మునుమంత్రాలోచనమున। విని తగదని చెప్పిపోవ ♦ వినవైతివి నీ
మనమునఁ దోఁచదు చెప్పిన। వినవెటులోఁ గార్యమో వి ♦ వేకవిహీనా. 361

ఆ.గీ. కావరమునఁ దెలియఁ ♦ గావైతివయ్యాయో
సీతఁదెచ్చుటెంత ♦ పాతకంబు
అధికుఁడల్పునెగ్గ ♦ నాపునే తెలిసెనే
యాఁదలిపుడు చావ ♦ నంతనీకు. 362

క. పైవచ్చు కార్యమెంచక। యేవాఁడైనన్ జరించు ♦ నేనీవలెనీ
కావరమెతెచ్చె లంకకొ। హో వైధవ్యంబుమంచి ♦ యోగ్యుఁడవెకదా. 363

క. బలదుర్బలములఁ గని। కలనన్ దొడరంగ మేలు ♦ కలుగును ధర్మం
బలవడు నటువలెఁ గాకి। తులువల ప్రగ్గడలు వింట ♦ దొరకునె జయముల్. 364

క. అననేటికి నివియెల్లన్। ఘనకార్యమె యెత్తి పొడువఁ ♦ గాఁ గష్టదశన్
ననుబుద్ధిచెప్పఁజనునే। మనమున జేష్టుండ నాక ♦ మతిమంతుఁడవే. 365

వ. అనినవిని కేల్మోడిచి యోరాక్షసేశ్వరా మున్ను నారదుండు దశరథుని గర్భ
మ్మున నాదివిష్ణుండు పుత్త్రచతుష్టయమ్ముగా జనియించుననియు నిలింపులు క
పులరూపమ్ములుగా నుదయింప వారిదోడ్పాటునం గదలి యన్నలువురిలో రా
ములక్ష్మణులు దైత్యుల మడియింతురనియు చెప్పెంగాన రాముండు మనుష్యమా

తుండనుకొనక సీతనుసమర్పించి యాశ్రయించి మమ్ములనందఱం గాపాడం దగునని ప్రార్థింప నప్పలుకులు ములుకులయి చెవులకు సోఁకిన రావణుఁడుద్రేకించి కొంతవడికి. 366

గీ. ఏలభయమంద నీకున◆య్యినకులుఁడు జ
నార్దనుఁడె నారదుఁడు చెప్పె◆ నాఁడెమైన
కాదనగ నేల మముఁజంపఁ◆గాఁ జనించి
యుండ నెట్లైన జంపునే◆ యెఱుగ నేల. 367

క. ప్రాణముపోయినఁ బోని। మ్మేనొడఁబడ సీతనీయ◆ నెందుకుమాటల్।
మానును లావుండక్కిన। పోనీ పొమ్మీవునిద్రఁ◆ బొందఁగవడిగన్. 368

మ. భయముంబొందిన నేమిసేయుదును నీ◆ప్రాణంబులుండుందిరం
బయి నిద్రంగొనువానిఁ జంపరెవరుం◆ బైనెత్తిరారెప్పుడున్
గయికొందుం జయమెట్టినాఁడయిన సం◆గ్రామంబు నన్నొచ్చ నిం
తియెకాదా హరినైన జక్కడఁతు సందేహింతు నేనీవలెన్. 369

గీ. కలన నాచేతనోడు సు◆రలు వనేచ
రులట రాముఁడు హరియఁట◆ నిలుచునఁటన
రులను దినువారిచోటను◆ దెలివిమాలి
నట్టి యిట్టిమాటల నెక్క◆డైన విననను. 370

గీ. జనకజాత మహాలక్ష్మి◆ శౌరి రామ
చంద్రుఁడగుట యెఱింగియే◆ సమరభూమి
వానిచేఁజచ్చి మోక్షంబుఁ◆ బడయఁగోరి
సీతఁదెచ్చితి నిఁకనేమి◆ చెప్పఁబోకు. 371

గీ. అనినవిని కుంభకర్ణుండు◆ దనుజనాథ
జరుగునట్లనె యేల వి◆చారపడకు
పనుపుమానన్ను రాముల◆ నణచి భాను
జాదులను మ్రింగివచ్చెద◆ సాహసించి. 372

క. జలనిధిఁగలఁచెద దిగ్గజ। ములఁ బెకలింపెదను పట్టి◆ భూధరశిఖరం
బులు డుల్లనుడులు వ్రీల్తున్। బలుఁడెవ్వఁడు నన్నుఁదొడర◆ వానరసేనన్. 373

వ. అనఁ బరమానందంబు నొంది యోయి కుంభకర్ణా నీవు నన్నానందింపం జేయు దువనియే గదా నిద్ర మేల్కొనం జేసితి నీబలపరాక్రమమ్ము లెన్నికకెక్కెడి సమయం బాసన్నంబయ్యెం గానఁ దోడంగుడనిన విభీషణుఁడేడనున్నాఁడనిన జొచ్చెంగదా యనిన నాచేఁ గుర్తిద్దుందిని రాముశరణంబండంజనె ననన్ ప్రభు నా నీవిచ్చిన మన్ననచే నిట్లుగ్గడంచితిగాని మఱియొండు తలంపకుఁడీయని ప్రారించి సమస్తసేనాపరివృతుండయి భూనభోంతరాళమ్ములవియ నిజ జయభేరీ ధ్వానులతోఁ గయ్యమ్మునకు నెవ్వడలివచ్చిన. 374

—:కుంభకర్ణుని శ్రీరాముండు చంపుట:—

ఉ. వచ్చినకుంభకర్ణుఁగని♦ వానరులందఱు మూఁకమూఁకలై
పొచ్చిరి భీతిచేఁగుహాల♦ జొన్పినములుక్కలు మేనులుచ్చిన
న్మెచ్చిరి పిచ్చలింపుచున♦నోకహపంక్తుల నెక్కిపాఱిచే
పెచ్చియతండు నల్గడల♦ నేసె శిలీముఖముల్ మహోద్ధతిన్. 375

ఉ. అంగదుఁడాపెచ్చుపేర్చి యపు♦డక్కపిసేనను సేదదేర్పన
గ్గంగొన కాహవోత్సుకత♦ కుధ్రములంగొని నువ్వవారలే
యంగనిరక్కసుండు శన♦యంపఱ గుంపులవానిమల్చి చి
వ్వంగపిరాజుఁబట్టుకొని♦ పాఱెను లంకకు దైత్యులుబ్బఁగన్. 376

చ. తరుచరులార్తిఁ బొందఁగ స♦దాగతిపుత్త్రుఁడు బంటనైననే
నరిగి వికర్తనాత్మజు ర♦యమ్మునఁ దెప్పను వెత్తగాదె యా
దొరకు సహింతునెట్లను మ♦దుర్భరదుఃఖమునందు నంతన
బ్బురసడి తచ్చమూద్వయస♦మూహముఁ జూచుచు నుండఁ జెంగునన్. 377

గీ. కుంభకర్ణు ముక్కుసెవుల♦ కుంఠితగతి
బట్టి మొదలంటగాఁ ద్రెంచి♦ వైచి యార్వ
నిగుడఁ దాఁటి సైన్యంబులో♦ నిలిచెఁ గోదమ
సింగమనఁగ సుగ్రీవుఁ డు♦ప్పొంగ సురలు. 378

వ. అప్పుడు కుంభకర్ణుండు వివర్ణాస్యుండయి నెత్తురులు వరదలయి పాఱుచుండఁ దనమనమ్మున, 379

శా. నాసాకర్ణములంట ద్రొవ్వుట నెగా♦నా చెల్లెలిం జూచి యీ

రోసంబూనె మదగ్రజుండరయఁ ద♦న్మూర్ఛఁబంబెనాకబ్బె న
య్యాసభ్యుల్గని నవ్వసాగుదురొకో♦ యుద్ధోలగం బెట్టుల
న్నేనైతుం జూరవ్రత్తునబ్బలియుర♦ న్లేకున్నఁ జెత్తున్ ధరన్. 380

మ. అనియూహింపుచుఁ బోరికిన్నగుడరా♦ నవ్వీరునిం జుట్టుము
ట్టిన బాణమ్ములు నెత్తురుల్గారుగ ఖం♦డించెం గపిశ్రేణినా
ర్చెను దిక్కుంభిను లల్లలాడనపుడా♦ శ్రీరామచంద్రుండు భీ
షణకోపాగ్నులదుర్నిరీక్ష్యముఖుడై♦ జ్యావల్లి సారింపుచున్. 381

గీ. తొడరినంజూచి నీచేత♦ నడఁగవీఁడు
ఖరుఁడుగాఁడు విరాధుండు♦ గాఁడు వాలి
గాఁడు మారీచుఁడనఁ గాఁడు♦ కాఁడు జముని
ప్రోలి నినుఁజేర్చు కుంభక♦ర్ణుండు సుమ్ము. 382

చ. అనిమొనయంగఁ బోనృపుడ♦హంకృతి వాలిని మున్ను జంపున
మ్మునురమునాటి పైపయిఁ బ్ర♦పూర్ణశరమ్ములువైవ నన్నియున్
వననిధివారిధారలు న♦వారితలీలనుడిందుమాడ్కి నా
తని ఘనకర్కశాంగమును♦ దాకియడంగె వెఱుంగునన్గనన్. 383

—:కుంభకర్ణుడు చచ్చుట:—

ఆ. అపుడు హుంకరించి♦ యారామచంద్రుండు। దిక్కులదరనార్చి♦ తీవ్రబాణ
మేయివృక్షశాఖ♦ యోయనవానిక। రస్తుకటిపడె రణ♦రంగమడర. 384

గీ. రక్తధారలుప్రవహింప♦ రక్కసుండు
రెండవకరంబుచేనుక్కు♦ వృక్షమెత్తి
నైవఁదానినడంచి య♦బ్బాహుదండ
మిలదునియనేసె నైంద్రముం ♦ గొలిపినృపుఁడు. 385

గీ. అర్ధచంద్రాస్త్రమునఁ గాళ్లు♦ లడఁచెరెండు
క్రూరనారాచములునోట♦ గ్రుచ్చివైచె
శిరముఖండించె లంకలోఁ♦ జేరనద్రి
వలె పడియె కుంభకర్ణశ♦వంబుకలన. 386

వ. అంత హతశేషులవలన కుంభకర్ణుని మృతిందెలిసి రావణుండు, 387

సీ. తమ్ముఁడా రణభూమిఁ దాఁగితివే నేఁడు దశరథాత్మజు శర తతినిమునిఁగి
లంకానగరికి చేలావునమించెడు విలుకాఁడెవండింక వీరవర్య
కూలెనా కుడిభుజం బేలసేవిననైతి నావిభీషణుమాట లన్యోవాని
పంతంబె నెగ్గెను ప్రాణంబుపైనాశ లేదిటపై నాకు లేబరంబు
వచ్చెసరి యీడుజోడులో నుచ్చెమనసు
నీవులేని యీరాజ్యమ్ము నిష్ఫలమ్ము
సీతనాకేల బ్రదుకేల జీవమేల
యింతపని వచ్చునంచు నే నెఱుఁగనైతి. 388

దేవాంతనరాంతకాదులు చచ్చుట.

వ. అని విచారింపుచుండ దేవాంతకనరాంతకప్రముఖు లోదార్చి రాక్షసేశ్వరు నానతింగొని కయ్యమ్మునకుం బయలువెడలి రాఁ బటాపంచలు చేసి యాంజనేయాది వానరవీరులు సంకులసమరమ్మున రాక్షససైన్యమ్మునుం జంపిన హతశేషులవలన విని విచారించుచుండ నతికాయుండు యుద్ధసన్నద్ధుండయి వెడలి రాముంగదియం దొడరిన లక్ష్మణుం డడ్డగించి పోరాడంగడంగిన రక్కసుండు లక్ష్మణుంగని. 389

అతికాయుండు మడియుట.

శా. ఓరీయన్నకు నడ్డమైనిలిచి జన్యోద్యోగముం జేయునీ
తీరుంజూచిన చావవత్తువన సందేహంబె మున్నెన్నఁడుం
బోరుల్ సేయని పిన్నవాఁడవగుటం బొమ్మంటిఁ బోపొమ్ము నా
నారాచంబులెఱుంగవేమొ నిను ఛిన్నాభిన్నముం జేయుఁబో. 390

చ. అనవిలుగేలనుండ నిటు లాడఁగ బౌరుసమే తెగించి ర
మ్మని తొడరంగఁ బిన్నదన మాత్మకునాటును నీకు చూడురా
వణుఁడల జానకిం దొంగర వంచనఁ దెచ్చిన మాయలెల్లఁబో
నెనె చెవినూరి యుద్ధమును జేయక మెల్లగ దాటిపోవఁగన్. 391

వ. అనియిట్లు పలికిన నతికాయుండు ఘోరనారాచంబులం దొడఁగిన వానినన్నిఁటిని దుత్తునియలుచేసి లక్ష్మణుం డురుశస్త్రాగ్నులముంచి యతనిం జక్కాడిన

నంత నింద్రజిత్తు ఘోరనారాచమ్ములఁ సర్వసేనను మూర్ఛనొందింప హనుమంతుండు సంజీవినిం దెచ్చిన నందఱు నిద్రాపరవశులయి లేచునట్లు లేచిన యనంతరంబ కపిబలంబు లంకపైకేఁగి యగ్నిమంటల సంస్కరించి మించి యకంపన మకరాక్షాదుల నందఱిని మంటంగలిపిన నింద్రజిత్తు వెడలివచ్చి ఘోరనారాచమ్ములం దొడరి కపుల నొప్పించి మాయాసీతం గల్పించి చంపుటయుం జూచి విచారంబున లక్ష్మణుండు దండతాడిత భుజంగంబుంబోలె రోఁజుచు నతనిఁ గండకండలుగం జెండి చంపిన రావణుండు నింద్రజిత్తుచావునకు మిక్కిలి విలపించుచు హుంకరించి సీతం జంపం బోవుచుండ సుగ్రీవాదులు మూలబలంబులపై యెదిరించి భిన్నాభిన్నంబులు చేయ శ్రీరాముండును దద్బలంబుపైఁ గవిసి నిజబాహాపటిమంబులం జూపి రూపుమాపుచుండ లంకాపురస్త్రీలు వానిపరాక్రమమ్మునకు చిత్రమంది పొగడుచుండ దశాస్యుండు. 392

రామరావణుల రెండవయుద్ధము

క. కుపితుండయి రామునిపయిఁ। విపులాస్త్రము లేయ నతఁడు విడువక పలునే
ఱుపుగా వానిం దునిమిశ। రపరంపర ముంచె దైత్యరాజు గలంగన్. 398

క. రామునిశర విద్ధుండయి। యామీద న్దానిపయికి నరుగక యపుడా
సౌమిత్రిఁ గవిసి బాహా। స్తోమాస్తోక ప్రభావ శోభల్ వెలుఁగన్. 394

చ. పటపటశబ్దముల్ దిశలఁ బ్రవ్యయఁగ నులకలు నగ్నిధూమవి
స్ఫుటశరకీలలుం బ్రబలి చూపఱచూపులు దారితప్పి జీఁ
కటులను గ్రమ్మ శక్తిఁ గడకంగొని వేయఁగ లక్ష్మణుండు దు
ర్ఘటమగు రక్తసిక్తుఁడయి వ్రాలె రణమ్మున సొమ్మసిల్లుచున్. 395

రావణుశక్తిచే లక్ష్మణుఁడు మూర్ఛిల్లుట

వ. అట్లు నేలం గూలియున్న లక్ష్మణుని. 396

మ. కని రాముండెద ధైర్యమున్విడకయుం గ్రమ్మన్కఁడై తమ్ముకు
ఱ్ఱని వక్షస్థలశక్తి వెఱికియుం బెందీర్పఁగాఁ బోయె రా
వణుఁ డైకిప్పుడు కాదు నా సమయ మేడ్వం దమ్ము నిం జూచుకొం
డని సుగ్రీవుల నప్పగించె హితవాక్యంబు ల్వచించె న్వినన్. 397

వ. ఇట్లు లక్ష్మణుని సుగ్రీవాదుల నప్పగించి రావణుపైకి నేగి యందఱువిన రా
ముండు. 398

శా. రాముం డొక్కఁడు రావణుం డొకఁడు భూ♦రాజ్యంబులో నుండ నే
ర్లా మార్తాండకులేనుఁడన్ దశరథ♦ క్ష్మాధీశు పుత్త్రుండ నే
నే ముఖ్యంబుగ నైతినేని దనుజ♦ న్నేఁడు కట్టనారుంతుఁ బో
నామాట ల్వినుఁడీ ప్రతిజ్ఞ యిదె జ♦న్యశ్రీ ప్రకాశింపఁగన్. 399

వ. అని భుజాస్ఫాలనంబుం జేసి యెదిరించి. 400

మ. గుణటంకారనినాదమేదురము ది♦క్కుల్ నిండ క్రవ్యాదనీ
కినులన్ మ్రాన్పడఁ జేసి నిర్యదతులా♦గ్నిజ్వాలలుత్కృష్టమై
కనుపట్టన్ విశిఖౌఘముల్వరపె లం♦కానాథునంగంబు లె
ల్లను బొందల్పడి నెత్తురుల్ దొరఁగి ని♦ల్వన్ లేక తాఁ బోవఁగన్. 401

శా. ఆ బాణమ్ముల నొక్కటూణమున ప్రయ్యల్ చేసి లంకేశుఁడో
రా బాగయ్యెడ వీవుఁ గూడ నిపుడే♦ రాఁబోకు పొమ్మింతటన్
నా బాహాశ్వటి నింక నీ వెఱుఁగవే♦ నా రాముఁడన్ మాటలన్
గోఁ బాటింపక చొన్ననంగముల ము♦ల్కుల్ వీడె సర్వాంగముల్. 402

వ. అప్పుడు రావణుం డెదురుబెదురులేక విజృంభించి భుజాస్ఫాలనం బొనర్చి
కలిసిన. 403

శా. క్రిందన్ మీఁదను మీఁదు క్రిందునయి య♦న్నేర్కించి తారిద్వారే
పొంగం బోరఁగ రాముకోల్తలను ను♦వ్వోర్వింపలేకనిక్కఁ బో
యొం దైత్యప్రవరుండు మూర్ఛిలుచు జయం♦బొందేని గన్నట్టిమిన్
గం దెందేహము భూషలూడి వడె లం♦కం జేరె పుష్పాభ్రాన్. 404

వ. ఇట్లు లంకం జేరి యంతఃపురంబునకేగి స్రవించు రక్తధారాశుప్రలం బుడిచి
కొని విశ్రమించి కొంతవడికి మందోదరిం జీరి. 405

మ. చెలియా నాకు నెఱుంగ నిట్టిబలు నిన్♦ జీల్చె నదియాంగసం
ఘులు తద్బాణపాతముల్ బిడుగులన్♦ గూల్చాడుఁ దా నాకుక
న్నులవెన్గానిని నన్నవాడు భయము♦న్నుల్లోకుల్పు నిం దైన నెం

దులఁ జొత్తున్ నగుబాటులాయె బ్రదుకం♦దున్ సిగ్గుచే నగ్గలిక్. 406

గీ. అలవిభీషణుమాటల♦ నాలకింప
నైతిఁ గడగండ్లపాలైతి♦ నయ్యొయెందుఁ
జూచినను రాముఁడే పొడ♦సూపుఁ గంటి
కడరుఁ బుట్టించు నిక నెట్టు♦ లడఁతు నతని. 407

గీ. ముఱికినరుఁ డితఁ డెంతసి♦ పోరఁబోయి
బోరగిలఁ బడివచ్చితిఁ♦ బోటులేవ
లేక హరిహరాదుల గొర్చు♦ వీఁకమాసె
ననిప్రజల్ పకాపకనవ్వ♦ నాత్మనొచ్చె. 408

—:రావణునకు మందోదరి హితవుచెప్పుట:—

వ. కావున నీశ్వరుండు మున్ను నాకొసంగిన వరమ్ములచొప్పున హోమంబొన
రించు నందుదయించిన యుద్ధోపకరణాయత్త రథంబుతోడఁ బోరికిఁబో జ
యంబొనఁగూడునని స్నానాదివిధుల నాచరించి మునివేషమ్మున నగ్నిహో
త్రంబువేల్ప నుద్యుక్తుండయి యున్న రావణుంజూచి మందోదరి యిట్లనియె.

మ. తెలివిందప్పితె యేలయీ చెయిదముల్ ♦ దివ్యాస్త్రశస్త్రాది వి
ద్యలు వశ్యంబయియుండ దీననగరే♦ దైత్యేశ యింద్రాదులం
గెలువంజాలిన నీకదేల భయము♦తద్దృష్టుండ విర్భీతియే
తలకొన్నన్నను దెత్తువే జనకజన్♦ తల్లి న్సతీరత్నముల్. 410

గీ. తెచ్చినాఁడవు భయమేల♦ తెంపరివయి
వచ్చు ముప్పుభరింపుమా♦ విచ్చలింప
కటఁడు మనుష్యుఁడె తనకోల్త♦ లరయలేదె
ఖరునిఁగూల్పఁడె యపుడైనఁ♦ గానవైతె. 411

క. మును నావలెన్ ధైర్యంబుచె నొనుమానగుబాటు లగును♦ గోరితపంబుం
బొనరించిన పంతకున నబ్బునె సంపత్కీర్తులనగ♦ మోము న్వాంచెన్. 412

వ. ఇట్లు మోమునుడించుకొని యంత పురమ్మునకుం బోయిన నంత రాముం డ
చ్చట రణరంగమ్మునఁ బడియున్న తమ్ముంజేరి. 413

లక్ష్మణుంజేరి రాముఁడు దుఃఖించుట

గీ. తమ్ముఁడా నీదు నేత్రప♦ద్మములు విప్పి
చూడవెందుకు కోపమో♦ యేడవచ్చె
నిట్టియాపదనీకు నే♦నెట్టులోర్తు
వత్తు నీతోడఁ గానిపామ్ము♦ బ్రదుకజాల. 414

క. ఘనభుజశక్తిన్ రక్కసు। లను జెండి జయంబుఁగొన్న♦ లక్ష్మణ నేఁడీ
తనిచేఁ దూలితివిఁక నా। వెనువెంటన్వత్తురెవరు♦ ప్రేమము నెఱుపన్. 415

క. నాకలిమిబలిమి తగ్గన్। లోకములో నిట్టి తమ్ము♦లుకలరె వెదుకన్
లోకమున నిందఁ బొందితిఁ। బ్రాక్కృతకర్మంబు వచ్చి♦ బాధించుటచేన్. 416

గీ. సీతకై నిన్నుఁ జెడితిని♦ సిగ్గువిడిచి
యెట్టులొంటి నయోధ్యకే♦ నేగవచ్చు
భద్రమని యొప్పగించిన♦ పరమసాధ్వి
యాసుమిత్రకీ విధమెట్టు♦ లగును తెలుప. 417

గీ. దారిపట్టుల నాయమ్మ♦ తేరితేరి
చూచుచుండఁగఁ జెవులను♦ సూఁదునిట్టి
వార్త నేమని చెప్పుది♦ వ్వార్త విన్న
నంత నేమౌను యప్పావ♦ మందనగును. 418

గీ. ఆలిచుట్టాలు చెలికాఱు♦ లరుదె దొరుక
నెంత వెదికినఁ దోఁబుట్టు♦ వెట్లువచ్చు
నందు నీయట్టి సుగుణభా♦గ్యంబుఁ గలిఁగి
ఖ్యాతికైకొన్న తమ్ముఁడె♦క్కడ లభించు. 419

వ. అనివనవి వనవి యేడ్చు శ్రీరామచంద్రుని సుషేణుండూరార్చి లక్ష్మణుకళేబరంబుం బరీక్షించి ప్రాణంబులు బాయక యందుం డాఁగియున్నయవి. ముఖవికాస శరీర సౌష్ఠవంబు లెప్పటియట్లనె వెలుంగుచున్నయవిగాన భయంబుంబడఁబనిలేదని ధైర్యపరిచి సామీరిం గాంచి దివ్యౌషధమ్ముల తెలంగెఱింగించి సూర్యోదయమ్మునకు మున్న రమ్ము పొమ్మని యాజ్ఞాపింపఁ జిత్తంబని యయ్యాంజనేయుండరుగ నుద్యుక్తుండయిన రాముం డతని కేలూని యిట్లనియె. 420

—:సంజీవిందే నాంజనేయుం డేగుట:—

క. ఆపదగడువం బెట్టుమ। యీపట్లం దమ్ము నెట్టు♦ లిత్తు వెసుమ్మా
వేపొమ్మామందుం డె। మ్మా పొద్దు వెడమక యేర♦యమ్మున రమ్మా. 421

క. మాకొకతమ్ముఁడ వీవా। దేకార్యంబైనఁ దీర్ప♦ నెఱుగుదువయ్యా
నీకృపఁ గోరితిఁ గార్యముఁ। జైకొని రక్షింపుమా జ♦గద్ధితవృత్తిన్. 422

మ. అనఁ దబ్బిబ్బుగనుబ్బి యాహనుమయా ♦ర్యానీవు నన్నిట్టులం
టనయం బేపెఱవాఁడనే తెలియదే♦ డాకేల నమ్మందు మె
ట్టనెగా కీడిచికొంచుఁ దెత్తు జగమం♦ డన్నిల్పుదుం జూడు ల
క్ష్మణునప్రాణునిఁ జేసెద న్నిజమునీ♦ సాహాయ్య సంపత్తి చేన్. 423

క. అనరాముఁడు పరిగూహన। మొనరిచి యాశీర్వదించి♦యుగ్రాద్యమరుల్
తనుఁగాపాడఁగ మ్రొక్కిన। ననుకంపనాన్వానిఁ గావ♦ నలరిరి ప్రేమన్. 424

వ. అప్పుడానందమ్మున నారామచంద్రుఁ నమస్కరించి కీశులానందింపఁ బ్రబల దే
హమ్మున మింటికెగసి పొరెనంత నచ్చట లంకాపురమ్మున రావణుం డివ్వార్త
వేగులవాండ్రవల్ల నెఱింగి కాలనేమికడ కారాత్రికడనే చని వానితో నివ్వా
ర్తలన్నియుం దెల్పి మినుదారిం జను నాంజనేయుని మాయలం ద్రొక్కిపుచ్చి మ
త్కార్యంబు సానుకూల పరపుమనిన నతండు. 425

—:రావణునకు కాలనేమి హితవుచెప్పుట:—

మ. దనుజాధీశ్వర నీయనుజ్ఞ వశమా♦ దాఁటంగఁ గావింతు న
ట్లనె చిత్తంబిదె యొక్కమాట వినుమా♦ లక్షించు మానాఁడు పో
యినమారీచుఁడు చచ్చెనీకతననే♦ హింసించితౌ దమ్ములం
దనయశ్రేష్ఠుల సద్భటావళుల నా♦హస్త్రశ్రేణులం బోరిలోన్. 426

క. ఏటికి నీకాపేయం। బేటికి నీవింక బ్రదుక♦ నేటికి రాజ్యం
బేటికి యాకృత్రిమములు। పోటరి వైతేని పొమ్ము♦ పోరం బోరన్. 427

గీ. పీనుగెంటలతో నిండి♦ బెండువడుచు
నున్నలంకను వశియించి♦ యుండనెట్లు
నెంచితో గాని నామదిఁ ♦ దోచదహహ
తీపి యందేమి కలదింకఁ♦ దృప్తివడఁగ. 428

క. ఆరాజ్యము తమ్మునకున్। శ్రీరాముని కాగుణవతి♦ సీత నొసఁగి ఘో
రారణ్యముల కేగుమ। చేరుదు సత్పదవిదీన♦ సిద్ధింపదుపో. 429

వ. అనిన రావణుఁడుద్రేకించి వానిం జంపంబోవ నతం డతివినయమ్మున మ్రొక్కి
పోయెదనని చెప్పి యంబరమార్గంబునఁ జనియె, దశముఖుండు మరల నంతిపు
రింజేరి ఖిన్నుండయి యుండెనంత నక్కడ కాలనేమి యట్లుచని. 430

—:కాలనేమి మాయామునివేషమ్ముఁ దాల్చుట:—

శా. మాయాకల్పితమైన యాశ్రమమునన్♦ మారీచపుత్రుండ దెం
తో యోగింబలె దారినుండ హనుమం♦తుం డచ్చటంజేరి ప్రా
థేయుండై పడివాని మ్రొక్కి తృషనా♦ తిండదోయముగ్గోరని
తోయంబుల్ దగవంచుఁ దెల్పనగితో♦డ్తోఁ దెల్పె నిప్పట్టునన్. 431

చ. కలదొక బావిదప్పి గలుఁ♦గన్ జని త్రాగుమ నీరుమంచిదై
యలరునటంచుఁ దెల్పి తెలి♦యంగ వచించె రఘూత్తమస్థితుల్
దలఁపక యొక్క వస్తువిదె♦దం గొనుమిచ్చు జయమ్ము నేఁడిట
న్నిలువుమ రేపుపోనగును♦ నిశ్చయమన్న నతండనిష్టుఁడై. 432

—:ధాన్యమాలిని యున్నకొలంకున కాంజనేయుఁ డేగుట:—

చ, నిలువఁగవల్లలేదనుచు♦ నీరముఁ ద్రావఁగ నక్కొలంకులో
పలికరుగంగ ఁబాదములు♦ పట్టెను నక్రమొకండు మ్రింగుచోఁ
దెలిసి యిదేమి చేయును వి♦ధించిన కార్యమదెట్లు తాను కా
ల్నిలువదటంచు వాలమున♦ లేవఁగ నెత్తియుఁ బండ్లు డుల్చెనన్. 433

సీ. మగుడనీరముఁ జేరి♦ మారుతి లంఘించి మ్రింగఁగడంగినఁ♦ గ్రుంగకతఁడు
మట్టుమీరక దాని♦ పొట్టలోపలఁ జేరి నంతఁ గడుపునిండ♦ నబ్బెఁదింకి
యనియుబ్బు మకరి♦ గర్భాంతరాంత్రమ్ములు శల్యామిషమ్ములు♦ సంకుచించి
యొక్కముద్దగఁ గూర్చి♦ నుక్కిరి బిక్కిగ్గమై యేమియా తిండి♦ యరుగదకట
యనుచు నీటఁ గొట్టికొను♦చుండ గర్భంబుఁ
జీల్చికొనుచు వచ్చి♦ చేనిల్చె
నాంజనేయుఁడంత♦ నామ్రుగ మొకదివ్య
కాంతయగుచు నిల్చె♦ గరువమలర. 434

—:ధాన్యమాలిని తనవృత్తాంతము చెప్పుట:—

ఉ. అప్పుడిదేమొకో యనుచు♦ నబ్బురపాటును బొందిచూచి యో
కప్పురగంధి యెవ్వతెవు♦ కారణమెద్దియొ యిట్టులుండఁగాఁ
జెప్పవె నావచించె నది♦ చేతులు మోడిచి నీవ్రవనన్నతన్
దప్పెమదీయ శాపము న♦ దాగతి నందన వింటె నానుడుల్. 435

శా. శాండిల్యుండను మౌని చంద్రముఁడునా♦ సాంగత్యముం గోరినా
యండంజేరఁగఁ గాదు పొమ్మనినను♦ గ్రామర్షుఁడై యిందు ని
ట్లుండన్ శాపమొసంగెఁ దీరెనది యు♦ ద్యోగించు నీసత్కృపా
ఖండశ్రీమెయి ధాన్యమాలి నను లే♦ ఖా కన్యకం బోయెదన్. 436

ఉ. ఒకప్రియ వాక్యముందెలుప♦ నూహనువేచితి నిక్కొలంకులో
మకరినియై వసించు విధి♦మార్గమెఱింగిన రావణుండు కో
రిక లొనగూడఁ గృత్రిమ పు♦రీతులఁ బన్నెఁడు కాలనేమినో
పికఁగొని పంచెదాను ముని♦వేషముతో నదెవచ్చె వచ్చియున్. 437

చ. ననుఁగని వాయునందను న♦ణంపుమ దప్పినిదోగి యిక్కొలం
కునకరుదెంచు రాముపనిఁ♦ గోరిక దీఱపవచ్చు నింతలో
ననె కనిపెట్టుమాయని ఘ♦నంబగు కృత్రిమ కాననంబులో
పునఁ జరియింపనేగెఁ బోరి♦ పుచ్చుమ చెప్పితి నున్న చొప్పులన్. 438

వ, అనివిన్నవించి యాశీర్వదించి తురఁగలించు మెఱుంగు తెఱంగున వెఱంగుఁ
దొడరంగ నదృశ్యయగు నప్పుడప్పవమాన సూనుం డతిచతురతాను యుక్తిమ
గుడ మారీచుని కుమారు చేరవంజేరిన. 439

—:మారుతి కాలనేమిం జంపుట:—

మ. కని మారీచసుతుండు దప్పినిగొనం♦గా నేగి వేరాని కా·
రణమేమయ్య జయప్రదంబును నన♦ర్ఘంబైన నద్వస్తు వి
త్తును గొంతే గురుకట్నమిత్తేయనఁ దా♦దోః ప్రౌఢిమన్వాని య
క్కునఁ బెన్గుద్దును గ్రుద్దె నిద్దెయని యః♦క్కుందకిక్క మూర్ఛిల్లగన్. 440

గీ. అంతఁ దెలివిఁజెంది♦ యక్కాలనేమి త్రి
దండమునఁ బెనంగి♦ ధైర్యమునన

నిలఁజుఁ బొడిచె నుడిచి♦ చెలువంబఱఁగొఱంత
కాఁగ నాంజనేయుఁ♦డాఁగ కలికి. 441

క. ఎటువోయెద విటునిలుపుము। వటుమాయా రూపనివగుచు♦ బ్రతికెదనినా
నిటలంబంటఁగ మొత్తెఁ ద్రిక్కఁ। గటువోటం ద్రొక్కి త్రినిదె♦ గారవముఱగాన్.

క. అనిచిప్పున్నఁ బైఁబడి ప్రే। సినయాప్రేటునకు నొచ్చి♦ చివ్వను నిలువం
గనుపాయముఁ దోఁచక యం। తనెవిక్రియాకృతినిఁ దాల్చి♦ దారుచు వడిగన్. 443

గీ. శాతనఖరముఖాపరి♦ ఘాతములను
పక్షవిక్షేపసంజాత♦ వాతములను
కర్కశోన్నతత్రోటికో♦ ద్ఘాతములను
వీతధైర్యుఁ జేసెను మరు♦త్సూతి నతఁడు. 444

వ. అంత. 445

మ. పవమానాత్మజుఁ డంబరాంతరమునన్♦ వాలంబు సంధించి మిం
చి విహంగమ్మును బట్టి మిట్టిపడి డు♦ల్చెన్ ఱెక్కలం గంబుఁజం
చువున ద్రొక్కల మొత్తి చేసి చదిపెం♦ జుట్టాడి మట్టెన్ స్రవ
త్పవిభూతాస్ర జలంబుచేఁ దడిసె భూ♦భాగంబు గణ్యంబుగాన్. 446

వ. వెండియు నారక్కసుండు. 447

క. హరిరూపమ్మును దాల్చిన। హరిహరియుం బోరునట్టు♦ లయ్యిర్వురు బో
రిరి నిముసము జంపెంగే। సరిశరభము రీతినాని♦ సామీరివడిన్. 448

గీ. అపుడు సుగ్రీవునాకృతి♦ నరిగి దైత్యుఁ
డంక ద్రోణాద్రిఁ దేఁబోకు♦ మిచటనుండి
రమ్ము సౌమిత్రి లేచె సు♦ఖమ్ముగాను
వ్యర్థకష్టంబు నొందకు♦మయ్య వింటె. 449

గీ. వచ్చినాఁడను రాముండు♦ పనుపరమ్ము
పోదమన్నను కృత్రిమ♦ భూతుఁడసురుఁ
డే నిజంబని తామది♦ లోనుదలఁచి
త్రొక్కి త్రొక్కి జముం జేరఁ♦ ద్రోవ చూపె. 450

హనుమంతుడు చిత్రసేనాది గంధర్వులతోఁ బోరుట.

వ. ఇట్లు లక్కాలనేమిం జక్కాడి యుక్కుమిగిలి యొక్కగంతున ద్రోణాద్రిం
జేరి యద్దివ్యౌషధిలతికల నెవ్వియుఁ గన నగోచరంబయిన నద్రి శేఖరింగని. 451

సీ. ఓయద్రినాథ యీ ♦ యుర్వీభరము మాన్పఁ బుట్టిన యా రామ ♦ భూపు నాజ్ఞ
నెరవేర్పవచ్చితి ♦ నేఁడు నీ చోటికిఁ దీర్పుమప్పని నిప్పు ♦ డేర్పరించు
లోకోపకారమై ♦ రూపించు దివ్యౌషధమ్ములు గలవిందు ♦ దడయ కిమ్ము
కార్యభంగము గాక ♦ కరుణించుమా వేగ ప్రొద్దు వొడమకున్నఁ ♦ జోకతీర
దనిన నులుకక పలుకక ♦ యచలవిభుఁడు
మిన్నకున్న గన్నుల్ మిఱు ♦ మిట్లు గొలుప
కోపమునఁ జూచి యనిలజుఁ ♦ డోపలేక
పండ్లు పటపట గొఱుకుచుఁ ♦ బలికె నిట్లు. 452

మ. నయముం బల్కిన నూరకుండితివి యె ♦ న్నండైనఁ గాఠిన్యమెం
దయినన్ వ్రందురె ధర్మపద్ధతులు కా ♦ ర్యం బప్రియం బార్యసం
చయదౌష్ట్యమ్ములు వారి పెన్నిధులు దు ♦ ష్టత్వంబె చూపింతుఁగా
కియముం దీరిచికొందు నన్నెవ శోకా ♦ రింపంగ రాఁజూచెదన్. 453

మ. అని కోపమ్మున నార్చి పేర్చి ఘనబా ♦ హాస్ఫాలనం బాచరిం
చి నిజోగ్రస్ఫుట వాలమున్ బెనిచి య ♦ క్షీణ ప్రభావ ప్రకా
శ నిరూఢిం గిరిఁ జుట్టఁబెట్టి నిపటీ ♦ సవ్యాప్తి జృంభించి ధా
రుణి కంపింప నిఖల్లలంగఁ బెఱికె ♦ రూపించి యగ్గుబ్బలిన్. 454

వ. ఇట్లు పెఱికికొని యప్పర్వతంబు డాకేలం బట్టియున్న పవమానసూనుం గాంచి చిత్ర
సేనాదిగంధర్వులు వివిధాయుధన్యస్తహస్తులై వీఁక సమీకమ్మునకే తేరఁ బటా
పంచలుగా వడ వారి నందఱ మోది యక్కొండ భుజాగ్రమ్మున నెత్తికొని వియ
త్తలమార్గమ్మున గరుడగంధర్వాద్యమరులు శుభమ్ములు పలుక మింటి కొక్క
దాటున దాటి రవిబింబంబుం బోలె వెలుంగుచు వచ్చుచుండ నప్పు డచట నం
దిగ్రామమ్మున. 455

భరతుండు దుస్స్వప్నముం గాంచుట.

ఉ. తైలనిషిక్తదేహులయి దా ♦ శరథుల్ వనసీమ ఘోరజం

బాలమునందుఁ జిక్కువడి◆ పాయని యేడ్పులతోఁ గృశాంగులై
లీలఁ గిటంచుఁ గాంచె భర◆తుండొక స్వప్నము నాటిరేయి భీ
తాలసచిత్తుఁడై తెలివి◆ తప్పియు నొప్పెను దానవీరుఁడై. 456

వ మఱియు నతండు. 457

చ. వరభులు గూయఁజొచ్చెఁ బురి◆ పట్టున నొక్కటె ముక్తకేశినై
తిరుగఁగ వచ్చె నుల్కలను◆ దిక్కులెనంగెనదేమి ముప్పచే
కురునుజపాది సత్క్రియల◆ కుంగొనదేమికిలాదొ దైవమా
కరుణనుజాడుమాయనుచు◆ గ్రందితుఁడై కనుచుండు నంతలోన్. 458

మ. హనుమంతుండు తదద్రిలో నరుణ వి◆ఖ్యాతిం బ్రకాశింపుచున్
జనుదేరంగ నిదేమిదయ్యొమొగదా◆ చంపంగ నానేలటం
చును విల్లెక్కిడ నభ్రభల్ష్మి మిము దె◆చ్చున్వాన్నెకిన్ వినఁ బా
యును మీకష్టము కొట్టబోక నినఁ దా◆ నుబ్బిల్లియుబ్బాణమున్. 459

గీ. డించి యప్పురమేశు న◆ర్చించుచుండె
నేయిపాయంబు వ్రేడముక◆ శ్రేయముగను
రామభూపాలచంద్రులు◆ రానపేక్ష
నంతమారుతి కనెనట◆ నర్ధినపుడు. 460

మాల్యవంతుం డాంజనేయునితోఁ బోరుట

గీ. మాల్యవంతుండు రావణు◆ మాటదాట
లేక బలువీరులంగూడి◆ వీఁకఁ దాఁకి
హనుమనడరుచుట్టింపఁగా◆ నరిగె మింటి
దారిఁగూరుచుఁ దారుచు◆ బీరునేక. 461

వ. ఇట్లుచని ప్రేరేపింప నమ్మహాసైన్య మాహవస్థానంబున హత్తించక రేగి బలువానరపు
ల నావవమానసూను రూపుమాపం గడంగిన నతండదఱ గొందలపాటొం
దింపుచు వాలమ్మున జట్టిముట్టిమట్టినెట్టి త్రిప్పిత్రిప్పికొట్టుచు నారిఁ బెంబడఁ దోలి
యుచుఁ బదతాడనమ్ముల దొక్కుచు గూర్పరమ్ముల గూల్చుచు జానుఘాత
మ్ముల గూల్చుచు నల్లకల్లోలంబు చేయ నప్పుడమ్మాల్యవంతుండు. 462

మ. ఘనబాణాగ్నులు దిగ్గుహాంతరములం♦ గప్పంగ నమ్మారుతిం
జెనకం డాఁ బటుకోపదీప్తుఁడయి యు♦గ్రీష్మాంతునిం బోలెఁ గ్రా
లినివాఁ జెను దచ్ఛరప్రతతిఁ గా♦లిందన్ని యుష్ణీషముల్
దానలుం గోలలుడుల్చి యంగతతులన్♦ దోఃప్రౌఢి నొప్పించినన్. 463

మ. సమరాయస్తుఁడునై యతండు మగుడన్♦ సారింపబాణాళి య
శ్రమమై నానెను శూణముంబరగఁ జూ♦ర్ణంబయ్యె జీర్ణించె న
స్త్రము రేయన్ బటుముద్గరాదులెనయన్♦ శస్త్రంబు లాయెన్ మహా
ద్యమసంరంభుని వాయుడింభకుని యు♦ద్యచ్ఛక్తి యుక్తక్రియన్. 464

గీ. వాయుపుత్త్రి నీరీతిఁ బో♦నీయకున్న
కడకు వాలంబుతోఁ బట్టి♦ కట్టి త్రిప్పి
కొట్టబలిసద్మలోకంబుఁ♦ బట్టిపోయె
నిడఁగె విగత కేశాంబరుం♦ డగుచు నతఁడు. 465

—మందుమెట్టతో నాంజనేయుండు రాముం జేరుట—

వ. ఇట్లు విజయంబుగొను మరుత్సూనుం డయ్యద్రినెత్తుకొని యుదయార్కబింబం
బు ననుకరింపుచుఁ జనియె. హతశేషులు లంకం జేరిరంత. 466

క. అరుణప్రభల ద్రువఁగనం। బరగతిగా నరుగుదెంచు♦ వాయుతనూజుం
గురినరసి రామచంద్రుఁడు। హరిదశ్వుం డుద్భవించె♦ ననికుయ్యెడుచున్. 467

ఉ. తమ్ముని గాఁగిటం బొదివి♦ తమ్ముడ తమ్ముడ నన్నుఁ బాసి తే
తమ్ముడ యెట్లు నిన్విడుతు♦ దమ్ముడ తమ్ముడ తమ్ముడాయి దే
తమ్ముల రాయఁడెల్లరకుఁ♦ దారసమయ్యెను నన్నుముంచెనా
యమ్మ సుమిత్రఁ జూతునెటు♦ లమ్మెయినో సిగ్గునామాలి తమ్ముడా. 468

గీ. ఏమిచెప్పుదు భరతున ♦ కెదురుదారిఁ
జూచు నీతమ్ము శత్రుఘ్ను♦ చోటఁ బొంకు
టెట్లు పెద్దారి గన్బడ♦ నెందుఁ జొత్తు
నా విభీషణునకు నిచ్చు ♦ నాజ్ఞ తప్పె. 469

వ. అని సుగ్రీవుం జీరి. 470

గీ. అస్త్రగుణమునఁ గీశ సై♦న్యంబుఁ గూర్చి
వార్ధిబంధించి శత్రులఁ♦ బడయమొత్తి
శ్రమలనొందితి మరువనీ♦సాయమరుగు
మయ్య సేనతోఁ గిష్కింధ♦ నందు మికను. 471

వ. అననంత సుగ్రీవుండు. 472

చ. అరయుమవచ్చువాఁడతఁడె♦ యర్కుఁడుగాడు తదద్రినున్న సుం
దరమగు నౌషధీలతల♦ ధాతువులయ్యెవి వెల్గుచుండె బ
ల్లరవులుగావు నావినక♦ రాముఁడు బాణము వేయఁబూననం
దరుగుమిగూడిమ్రొక్కలిడ♦ దావిలుడించెను శాంతినొందుచున్. 473

వ. అంత నయ్యాంజనేయుండు. 474

గీ. మందుమెట్టను దేర నా♦నందమంది
యందుగల విశల్యకరణి♦ నా సుషేణుఁ
డేఁచికొనివచ్చి లక్ష్మణు♦ నెలమిలేప
లేచె గడునిద్ర గొనునాని♦ లీలనపుడు. 475

సీ. సంతోషమున రామ♦ చంద్రుండు తమ్మునిఁ బొదుగుచు సామీరి♦ నెదనుగీలు
కొలిపియో పావని♦ కలిగెఁ దమ్ముఁడు నీదు కరుణచే నీయుప♦కారబుద్ధి
కాత్మ మెచ్చితిని ది♦వ్యౌషధజ్ఞు సుషేణు జ్ఞాపకశక్తికిన్♦ గలదె విలువ
మీయుభయులచేత♦ నాయనుజుడు లేచె నింక నీ ద్రోణాద్రి♦ కొంకు లేక
తీసికొనిపోయి మునుపున్న♦ తీరుగానె
యచటఁ బడవైచి రమ్మని♦ యనుపనట్ల
తండరుగుచుండ దశవద♦నుం డెఱింగి
యంతఁ జింతిలి మగుడ ♦ ధైర్యంబునొంది. 476

గీ. స్థూలజంఘాది దైత్యులఁ♦ జూరవ జేసి
హనుమదోడరంగ ననుప న♦య్యాంజనేయుఁ
డడఁచి పడఁద్రొక్కె నందఱ♦ నమరకులము
పొగడె దానవవీరులు♦ బెగడిరంత. 477

వ. ఆయౌషధనగంబటవైచి యాంజనేయుండు వచ్చిన యనంతరంబ సౌమిత్రి

రామునిఁ బ్రేరేపింప యుద్ధసన్నద్ధులగుచుండ రావణుండు శుక్రాచార్యుని ర
ప్పించి కొమరులు సోదరులందఱును రణంబున మరణంబుం బొందిరని చెప్పి
యేడ్చుచుఁ దగిన యాలోచనననుమతిండని వేఁడుకొనిన నతండు పాతాళహో
మంబొనర్పుమని మంత్రోపదేశంబుం జేసిన యాచొప్పుం దప్పకొనర్పుచుండ
విభీషణువలన విని రామచంద్రుండు వానరవీరులఁ బురికొలుపునంత. 478

పాతాళహోమంబు వానరులు చెరుచుట.

గీ. లంకజొచ్చిన ల్గైలకులఁ♦ గొంకులేక
చాటి మిగత దానవరథా♦శ్వకరిని వహ
మడచి సర్వసంభారము♦ లవనిద్రొక్కి
నిక్కి పెల్లార్చుచుండిరి న♦ద్దిక్కులదర. 479

గీ. అంత సరమ చేసినసైగ♦ నసురవిభుఁడొ
నర్చ హోమకుండముఁ జేరి♦ నల్మొగాల
నిండియున్న సంభారముల్♦ నీటఁగలిపి
మెత్తి రాతనిగ్రద్దుల♦ మొనసి మొనసి. 480

గీ. చింతనంతఃపురమ్ములోఁ♦ జేరియున్న
యట్టిమందోదరిని జుట్టు♦బట్టియీడ్చి
యంగదుఁడు తెచ్చి బాధింప♦ నామెకరరి
గతిని విలపింపుచుండె♦ నంగదుఁడు మగుడ. 481

శా. ఆమందోదరి నీడ్చితెచ్చి వడిర♦క్షోధీశుచోఁ బెట్టి నీ
నీముందే యిటు లీడ్చితెచ్చితిమి హో♦నీభార్యఁ జౌర్యంబుచే
భూమిపుత్రినిఁ దెచ్చు నీబలిమి నే♦ఁడుం జూపఁగా రాదెనా
పైమట్టాడెద వచ్చిచొచ్చినచుచే♦వల్ దక్కితే పోక్కితే. 482

వ. అని తూలనాడుచున్నంత మందోదరి కన్నుల నశ్రుధారలు ముష్కరమ్ముగ స్రా
రుగ దైన్యవదనం బలవడంగ చెంగటనున్న నిజప్రియ పుంగవుంగని. 483

చ. ఇదె తలమానికంబు వడి♦నెంగ పాశము నాసె ఘాలునం
గదములుదూలె గుద్దననె♦కాయ మేమిక నీగు భార్యనై

మొదనిటులార్తి నుందిన సహించితె యేటికి నాబ్రదుకింత మంది గోఁ
గొదమపుసింగ మేణమును♦ గొంకక యీడ్చినరీతి నీడ్చెఁబో. 484

వ. అని మరియు. 485

మ. అనినిందాద్రిదుల గెల్చు నాతనయుఁడౌ♦ నాయింద్రజిత్తుండు లే
మిని నికృష్టుల నుండఁజాల్పడితి భూ♦మీపుత్రివంచించి తె
చ్చిన పాపంబు నిరర్థకంబగునె వ♦చ్చెం జిచ్చుముట్టాడి చె
ప్పిన యాచొప్పులవెల చొచ్చెఁ జెపినుప్పెఁ జెందె దింకఁ బ్రభూ. 486

గీ. సీతఁ దేజనదన్నఁ దెచ్చితివి పట్టి
యిపుడు నాజుట్టు చేఁబట్టి♦ యీడ్చితెచ్చె
వానరుండేల యింక నీ♦ పౌరుసంబు
మంత్రతంత్రాల జయమూనె♦ మతివిహీన. 487

వ. అని యేడ్చుచుండ రావణుండువచ్చి యంగదుని ముష్టిప్రహతినొంచి విడిపించి
న మందోదరి యంతఃపురమ్మున కేగె నంత ఘోరకార్థ దుర్నిరీక్ష్యుండయి
మారి మసగిన చందమ్మున కపుల ముట్టికొట్టి యక్రపులవలన నొప్పింపంబడి
తానును నిజాంతఃపురమ్మున కేగె వానరమవాగులు రాముని కడంగటంజేరి
పాతాళగుహాకమంబెల్లఁ దొలంగించితిమని చెప్పి సంతోషమ్మున నుండిరంత న
చ్చట రావణుండు మందోదరి నుడువు హితవాక్యమ్ముల నాలకించి. 488

—రావణుండు మందోదరి నోదార్చుట—

ఉ. ఏలవిచారమందెద వ♦హీనబలమ్మున నేఁడు రామునిం
గాలుకులేనిచోనతని♦ కోలలమ్రగ్గెద నంతె కాని నేఁ
డాళసుఖంబు లేలయిక♦ దమ్ములు పుత్త్రులు మంత్రిబాంధవుల్
నీలిగి రాజిసేనకడ♦ నిల్చినకార్య మదేమి భామినీ. 489

గీ. ఆదివిష్ణుండు రాముఁడా♦ యాదిలక్ష్మి
సీతయని యెఱుంగుదునేను♦ చెలియవాని
చేమడియనెంచి యిప్పని♦ జేసినాడ
పొందెదను మోక్షము విచార♦ మోందకిఁక. 490

వ. అని సమరసన్నాహుండయి వెడలవచ్చె నంత. 491

—రావణుండు యుద్ధమునకు వెడలుట—

చ. ఖరకరతీక్ష్ణబాణముల♦ ఖండితలీలను ఖడ్గరోముఁడు
తక్రూరగతి నాంజనేయుపయిఁ♦ గాఁడఁగ నేసిన వానిఁద్రుంచి ని
ష్ఠురపదతాడనమ్మునఁ♦ బ్రచూర్ణముగాఁగ రథంబుతోఁ ద్రొక్కి స
త్వరగతి రక్కసుం గడిపెఁ♦ దద్రథచోదకుతో రణమ్మునన్. 492

వ. ఇట్లు సర్పవృశ్చికరోములందఱొక్కుమ్మడిం గూడి సమరమ్మున నంగదప్రము
ఖాదులచేతం జచ్చిరంత. 493

మ. దనుజాధీశుఁడు ఘోరసాయకము♦ లుద్యన్మౌర్వికాఝంకృత
ధ్వనులుర్వీబిలమున్వగుల్పఁగడు ని♦స్తంద్రక్రియన్ రామచం
ద్రునిపై వ్రేయఁగ బాన నమ్ములుకులం♦ దూటాడి త్రోట్టోనె భీ
షణబాణాగ్నులు మింటనంటి పరవన్♦ సారించి బిట్టేసినన్. 494

గీ. దానికలిగి యద్దనుజుండు♦ దారుణాశు
గమ్ములేయగ నవియివి♦ కలసిచదల
పొగలెగసి మండఁ జొచ్చె న♦భోమనుష్య
లోకములు జర్ఝరీభూత♦మైకలంగ
కుంగిరసురులు వానరు♦ ల్క్రుంగిరపుడు. 495

క. బలరిపు ననుజుచే మా। తలి తెచ్చిన యరదమెక్కి♦ దశరథపుత్త్రుం
డలప్రాగ్నగ సంస్థరవిం। బలెవెల్గెం దనుజతిమిర♦ వంచనరతుఁడై. 496

వ. ఇట్లు వెలుంగుచు. 497

మ. ఘనగర్జాధ్వని నార్చిపేర్చి జగము♦ ల్గంపింపదివ్యాస్త్రముల్
గొనిబాహార్భటి వ్రేయగా నరిదను♦క్రుంజెక్కి యంగమ్ములం
దునియన్ నెత్తురు ధారలన్వెలిఁగె దై♦త్యుం డాజిలో నెఱ్ఱపూ
సినపాలాశ మహీరుహంబో యనఁ గా♦సింజెందితా రాముపైన్. 498

చ. మొనసియనేక దివ్యశర♦ముల్ నిగుడించిన వానినుంచి నే
ర్పునఁ బలుతూపులేయ శర♦ముల్ భువివ్రీలియనంత పుట్టుటల్

గని నృపుఁడవ్వధమ్మునకుఁ గ్రాలుచు నాఁలిన చేతులుండలల్
గొనిపలుదిక్కులన్విసరె గూలక యొక్క సిరమ్ములోఁదగన్. 499

వ. ఇట్లు రావణుండు రెండుభుజంబులొక్కతలయుం గలిగి తుదకు రణాంగణమ్మున నిలిచి. 500

—:రావణుండు రామునిచేఁ జచ్చుట:—

గీ. సింగమాఁకట దంతిపైఁ జెనకు రీతి
నైదిపోరాడ మాతలి యిట్టులనియె
సిరము కరములు బోదమని సరణి నరసి
యిదియె సమయంబు వేయుఁడీ యినకులేశ. 501

మ. అన బ్రహ్మాస్త్రము మంత్రపూరితము గా జ్యావల్లి సంధించి పె
ల్లున గర్జించి బిట్టువేయ వడె ముల్లోకంబు లానందమొం
ద నిశాటాధిపుఁడద్రిఁ గూలె సురగంధర్వాదు లక్కించి ర
య్యినవంశోత్తము బాహుశక్తిమహిమం బేతెంచె నుగ్గాడుపుల్. 502

గీ. మొఱసె దేవదుందుభులు సమ్మోదమందె
భూతగణము విరులవాన భూమిఁ గప్పె
సంయమీంద్రుల యాశీర్వచనము లమరె
నంటె జయకేతనమ్ములు మింటిదాఁకి. 503

వ. అప్పుడు రామచంద్రుండు యుద్ధంబుం జాలించి కేలనున్న ధనువు తమ్మునిచే
తికిచ్చి విశ్రమించుచున్నంత విభీషణుండు. 504

చ. రణమునఁ గూలు నన్న గని రావణ యేగితె నన్ను బాసి యా
జనకజఁ బుచ్చి రాఘవుని సంశరణమ్మును గోరి మమ్ములన్
మనుపుమటంచు వేడితిని మర్త్యుఁడు కాఁడతఁ డాదిదేవుఁడం
టిని వినవైతి వీగతి ఘటిల్లెఁగదా యిఁక నేమి చేయుదున్. 505

సీ. కైలాసగిరి నెత్తి ఖ్యాతిఁ గాంచిననీదు బాహుదండములాజిఁ బడియెనకట
సకలాధిరాజపూజావిధిఁ గొనునీదు చరణాబ్జములు నేల దొరఁగె నకట
చందనాద్యఖిల చర్చావిశేషమ్ముల నెప్పు నీమెయి దూళిఁ గప్పె నకట

ననుపూలసెజ్జ, నిద్రనుగాంచుమెయి దీవఁబడి శర్కరాస్థలి♦ నుడిసెనకట
వందిమాగధవినుత స♦ ద్వాక్యములను
వినెడివీనులతో నేడు♦ వినగవలసి
వచ్చెనుశృగాలరవములో♦ ప్రభువప్రభువ
యిట్టిదశయుండ నీబుద్ధి♦ యేలమళ్లు. 506

వ. అని యనేకవిధమ్ముల విలపించుచుండ లంకాపురస్త్రీలందఱు నెత్తులుమోదికొనుచు భోరుభోరున రోదనమ్ములుసేయుచువచ్చి రావణాసురుం జేఱి కన్నీటిధారల వానిపయింబడి పొరలిపొరలి యేడ్చుచుండ నంత మందోదరి. 507

మందోదరి దుఃఖించుట.

ఉ. మోమున మోముఁజేర్చి కను♦మోరగిలం బనియేమినాథనన్
ప్రేమముఁజూపి పల్కఁగదె♦ పెక్కుదెఱంగుల నెక్కుచెప్పితిన్
రామునితో విరోధపడ♦రాదని యేటికి వినవయ్య నా
నోములఫలుండవో ప్రభువ♦ నోటికిఁ జేటెఘటిల్లె నయ్యయో. 508

ఉ. అందఱికోరికల్ నెగడె♦ నయ్యయొ నేనిఁక నేమిసేయుదున్
బందెలనున్నదేవతలు♦ బాసిరికష్టము లీవిభీషణుం
డందెను రాజ్యభోగములు♦ హంతృకవృత్తియె నిన్నుమొత్తెనే
నెందుకుఁజొత్తు దేవ భరి♦యింపగజాలను దుఃఖపుంజముల్. 509

విభీషణుండు రావణునకు సంస్కరించుట.

వ. అని యిట్లనేకవిధమ్ముల దుఃఖింపుచునుండ రాముండు విభీషణునింగని నీయన్నకగ్నిసంస్కారాదివిధుల నాచరింపుండన మహాపాపి యారావణుండు నాకు భ్రాతృండు కాఁడతని కగ్నిసంస్కారాదివిధులొనర్ప నోపనన నీచెప్పిన యంతవంగలండె నైన మరణానంతరమ్మున మనమ్మున విరోధమ్ము నునుపరాదని బోధింప నంగీకరించి రావణుకళేబరం బెత్తించికొనిపోయి యూర్ధ్వదైహికక్రియలు వైదికతంత్రోక్తక్రమంబున నిర్వర్తించి వచ్చి రామునకు మ్రొక్కినిలిచిన విభీషణు నాలింగనంబుం జేసి రాముండు లక్ష్మణుంగని. 510

విభీషణుని లంకాభిషిక్తుం జేయుట.

క. పట్టముఁగట్టుము లంకా। పట్టణమున కితనిఁగొనుచు♦ వడిఁజని నామే

లుఁ గట్టిమముల వరణమ్ములు నట్టాలకములఁ బొసంగు నతివిభవము చేర. 511

గీ. ఆ పురికి విభీషణుతోడ నరిగి లక్ష్మ
ణుండు శ్రీరామచంద్రు నానుజ్ఞనుర్వి
గల సకలపుణ్యతీర్థోదకములఁ గపుల
చేతఁ దెప్పించి రత్నవిచిత్రమైన. 512

వ. సింహాసనమ్మున విభీషణునునిచి వివిధమంగళ వాద్యధ్వనులు మ్రోయఁ బుణ్యాంగనాజనమ్ములు నీరాజనమ్ము లిడుచుండ బ్రాహ్మణులు ప్రదక్షిణపూర్వకమ్ముగ దిరుగుచుండ విష్వక్సేనప్రకారమ్ముగఁ బట్టాభిషేకమ్మొనర్చి యాచంద్రార్కతారకమ్ముగ రామనామతారకమ్ము జగమ్మునకుండువఱకు లంకారాజ్యపరిపాలనంబుఁ జేయుదుగాకయని దీవించె. లంకారాజ్య విభవానంద నిష్యందుడయి విభీషణుం డనేకరత్నాదు లుపహారమ్ముగఁ గైకొని లక్ష్మణుండు తోడ్కొని శ్రీరామచంద్రు చరణమ్ములం జేరి మ్రొక్కిలిడి నొసంగిన నవి సుగ్రీవునక తండిచ్చిన దానిందునిం గొల్వగానేగిన నంత మారుతిం గని సీతకు మద్విజయము దెలియ సేయుమన. 513

—రామవిజయంబు సీతకో మారుతి చెప్పుట—

సీ. చక్కఁ లిఁ జెయిజేర్చి శ్రీరామయనుచును చింతలో మునిఁగెడు సీతఁ జేరి
సాష్టాంగమును జేసి జనని జానకి రావణుని జంపి రాముండు గొని విజయము
సౌమిత్రియును విభీషణుండు సుగ్రీవుండు నున్నారు సుఖులయి యున్న లెఱుఁగు
నిడుపవచింపగ నేవచ్చితిని ప్రభునాజ్ఞ నింద్రజిముఖు లాజిఁగూలి
రనిన సంతోషమునమున్గి హనుమ నీమ
హోపకారమె యిచ్చె జయోన్నతంబ
నంగ నో తల్లి యిట్టులనంగ దగదు
సేవకుండ మీకు నేనేమి చేసినాఁడ. 514

—సీతను విభీషణుండు రామున కొసంగుట—

వ. అని యనుచున్నంత విభీషణుండు వచ్చి యుక్కాపరులం దోలంగించి సేనలు మొగిడ్చికొని సీతం దోడ్తెచ్చి రామచంద్రు నెదుటనిల్పిన. 515

చ. మొగమట్టుద్రిప్పి రాముఁడు ప్రమోదముఁ జూపకయున్నఁ జూచి య
న్నగవలమిన్న యశ్రులు క్రమంబుగఁ గన్గవనించి యేడ్చుచుం

డఁగ నృపుఁడేలమెచ్చెసు ప♦డంతిరో నిందను బాపికొంటకే
మగటిమి నాజిప్రించితిన♦ మానుషశక్తిని రావణాసురున్. 516

గీ. అంతియేకాని నేనెల్ల♦ నశివ నిన్ను
నన్యుఁడింట నిన్నాళ్లుండు♦ నట్టికార
ణమున నావిని కడుసు ఖ♦నున మునింగి
బాడియే యిట్టిమాటలు♦ పలుకనీకు. 517

గీ. పుడమి కూఁతునై జనక భూ♦పుని గృహంబు
నందుఁబెరిగి నివ్వరియించి♦ యాదశరథ
నిస్నుషనైన నన్నిద్రోషి♦ నిగనెఱుంగ
కన్న నగ్నిఁజొత్తనువస్తు♦ నుప్పమీర. 518

—సీత నగ్నిప్రవేశముఁ జేయించుట—

చ. అనవిని రాముఁడయ్యనుజ♦ నారసి యట్లనె వేల్పుఁడగ్ని నం
చును గనునైగఁజేయ దివి♦జుల్ వెఱగంద నతండు వేల్చెన
గ్నిని దివిభూమి నొకట♦ గ్రోల్లిడి మంటలు మండునప్పల
జ్జనకజ సర్వదేవతల♦ సాక్షిగనందును జేరవెల్గుచున్. 519

చ. కనకశలాకరీతిగను♦ గన్బడె నయ్యనలంబు మధ్యఁబూ
సిన యొఱదమ్ములందిపగ♦ శోణహంసమొ నాఁదనచ్చెనూ
తనమగు రత్నపుం బరిణఁ♦ దళుకుఁదళుకున వెల్గు వజ్రమో
యనఁదగె సీతరక్కసులు♦ నర్కజుఁ డాది కపుల్ చలింపఁగన్. 520

చ. జగములు క్షీణమొగ్గడిరె♦ శర్వముఖామరు లెల్లవచ్చిర
య్యగణితపూతసీతఁగొని♦ యాడిరి సాధ్వినకల్మషన్ మహిన్
దగదిటు సేయునోయి నృప♦ దైత్యుఁడె కాఁడెవఁడైన నీకుఁద
క్కఁగ మఱియీమె నంటినను♦ ఖండములై తలప్రయ్యకుండునే. 521

క. భూలోకమాతసుమ్మా। యేలోపము లేదు కరుణ♦ నేలొకొనఁ గొనుమా
చాలింపు మాగ్రహంబిక। పాలింపుము మాపలుకులు♦ పార్థివచంద్రా. 522

వ. అనియిట్లు బ్రహ్మరుద్రేంద్రాదులు ప్రార్థింప శ్రీరామచంద్రుం డానందంబు
న నుప్పొంగుచు వారల స్మరింపుచు నిట్లనెను. 523

గీ. లోకనిందకు వెఱచి యిట్లు ఘటించి
నాఁడ మీయందఱకరుణ నలిననేత్ర
సీత నేలొకొందునను చు వంచించి యగ్ని
నుండి రప్పించె జానకి నెప్పుమీర. 524

క. అజముఖ్యామరవత్సర। సిజములకున్ మ్రొక్కెనపుడు చెల్మిన్ సీతా
నుజయుతుఁడై యాపంక్తిర। థజుఁడుగొనియె దీవనల్ముదంబుఁ దలిర్పన్. 525

వ. అంతమఱియు నద్దేవతలు. 526

బ్రహ్మాదిదేవతలు శ్రీరాముని స్తోత్రించుట.

సీ. శ్రీరామభూపభూభారంబు మాన్పఁగాఁ బుట్టితివిట్టులఁ బుణ్యమూర్తి
వాదివిష్ణుండవీవవతరించెను సీతయై యాదిలక్ష్మి యీయవనియందు
రక్కసులనుజంపి రక్షించితివిమమ్ము నందఱ నింకనీవతులభాగ్య
భోగమ్ములను వృద్ధిఁ బొందివర్ధిలుమయ్య పోయివచ్చెదమయ్య పుణ్యపురుష
యనుచుదీవించి రణభూమి నడఁగుకపుల
నెలమిమీరఁ బునర్జీవితులుగఁ జేసి
చనిరివారి వీడ్కొని రామచంద్రుఁ డనుజ
దయితలంగూడి యుండె ముదంబు గదుర. 527

వ. అంత విభీషణుండు కరపద్మంబులు ముకుళించికొని సమ్ముఖమ్మున నిలిచి దేవా! దేవరవారి యనుగ్రహమ్మున రాజ్యసుఖమ్ములబ్బెఁ గృతార్థుండనయితిం గాని భవత్పాదాబ్జస్పర్శనమ్మున మదీయనిలయమ్ము బవిత్రమ్ముగామికిం జింతింపుచున్నాఁడఁగావునఁ గరుణించి దయచేయుండని వేడికొనిన నోయివిభీషణా బహుదిన

రాముఁడయోధ్యంజేరి వెడలిపోవుట

మ్ములుగడిచె నింక నిలువవశముకాదు భరతుడు లెదురుచూచుచున్నాఁ డేగెద మదిఁ జింతంబొందక సంతసించి సమరశ్రమమ్మునం దూలియున్న యిబ్బఁదిముఖులమాత్ర మారాధింపుండనఁ దదనుజ్ఞ శిరమ్మున నిడికొనిపోయి చీనిచీనాంబరాద్యలంకారమ్ములుదెచ్చి సీతామహాలక్ష్మి కుపాయనమ్ముగా నర్పించి సుగ్రీవాదులశ్రమంబులు వాయభోజనాద్యఖిల సత్కృతులం దనిపి కుబేరపుష్పకముం దెప్పించి నిలిపిన రాముఁడు మీమీగృహమ్ములఁ జేర మీరందఱేగుండే మయో

శ్రీ వేమన గ్రంథాలయము,
తెలప్రోలు.

ధ్యం జేరం బోయెద మనుడు వారందఱు ప్రభూత్తమా సేవరవారితో వచ్చి భవదీయ పట్టాభిషేక మహోత్సవంబు వీక్షించి వచ్చెద మనతిండన నందుకీయకొని రాముండు సీతాలక్ష్మణసహితుండయి వానరరక్షఃకులస్తోత్రపారీణుండయి పుష్పకారోహణముం జేసి మిను దారిం బోవుచు పూర్వవృత్తాంతమ్ము లాసీతాదేవితో నుగ్గడించుచు సకలపుణ్యస్థలములగు వరడుచు భరద్వాజు నాశ్రమముం జేరి తత్పదమ్ముల కెఱఁగి తత్సత్కృతులం గొని భరతునితోఁ దమరాక నెఱింగింప నెదురుగా మారుతి నంప నరిగె నంత నిచ్చట. 528

ఆ.గీ. రామచంద్రుఁడా భరద్వాజు పీడ్కొని
యరుగుచుండు నంత భరతుఁ డెదురు
గానువచ్చెను హనుమానుండు చెప్పిన
విజయవార్తఁ దెలిసి వేడ్కమీర. 529

వ. ఇట్లు వచ్చి. 530

—భరతుండు రాముని కెదురుగ వచ్చుట—

క. సీతారాముల పదవన। జాతములకు మ్రొక్కి తమ్ము సౌమిత్రి న్సం
ప్రీతిం గౌఁగిట గ్రుచ్చియు। భాతిగఁ దీవెనలు నుతులు బడసినయంతన్. 531

వ. శత్రుఘ్నుండు నట్లనె వచ్చి నమస్కృతులం జేసి దీవెనలంది కడుఁ గారాబమ్ముల నన్నల యంకస్థలంబులం గూర్చుండి యుండ వచ్చిన కౌసల్యా కైక సుమిత్రలకు రాకొమరులును కోడలును పునః పునర్వందనమ్ము లొనర్చి దీవనలంది సంతోషభాషణమ్ములతో జయజయశబ్దమ్ములు వెలుగ నయోధ్యాపురిం జేరి రపుష్పకంబుం గుబేరుం జేర నంపి రయ్యవసరమ్మున. 532

—భరతుఁడు పాదుకలం దెచ్చి సమర్పించుట—

చ. భరతుఁడు దెచ్చి పాదుకల బార్థనఁ జేయుచు ముంగు నిల్పన
త్తరణికులీనుఁ డంఘ్రులను దాల్చి నావలె వీనిఁ జూచుచున్
ధరణిని రాజ్యపద్ధతుల దప్పక యేలిన నీమహామహో
ద్భరసుగుణంబు లాత్మఁ దెలుప న్వశమౌనె నిజంబు తమ్ముఁడా. 533

క. అని కౌఁగిటఁ గదియించుచు। జనములు గొనియాడుచుండు బసుచెస్తునరా
వణవధమొదలగు వంతము। లను దెల్పుచునుండె హర్షలాలసుఁ డగుచున్.

వ. అంత. 535

—ప్రాతఃకాలవర్ణనము—

చ. అరుణుఁడు చేరె నస్తగిరి♦ నంబరవీధిని గ్రమ్మెఁ జీఁకటుల్
సరసిజముల్మొగిడ్చె నెల♦ చాయలు దిక్కుల విస్తరించె భా
సురముగఁ జుక్కలల్లికొనె♦ దొంగలు జారులు నిర్భయమ్ముగా
దిరుగఁగఁ జొచ్చి రుత్పల వ♦ సిప్రభలూరెను మూర్ఛకొండకై. 536

వ. అంత భోజనాదివిధుల సుగ్రీవాదులందనిపి యా రేయి నంతయుం బుచ్చి వేఁగువాఁ తె
పిలుపిలుం బారు నరుణారుణ కిరణంబుల పరిగమి నెల్లెడలల్లికొని యుల్లంబులు
ల్లసిల్లఁ జేయునప్పుడు సుగ్రీవుం డఖిలపుణ్యతీర్థోదకమ్ములఁ గపులచేఁ దెప్పించి
పట్టణమ్మున రామపట్టాభిషేకమహోత్సవమ్ముం జాటింపుండని భరతునిచే నావ
చింప నతం డట్లంజేసెన. 537

—: రామపట్టాభిషేక మహోత్సవము: —



చ. పురజనులు ధనీశ్వరులు♦ భూభుజులున్ హితమంత్రిబాంధవుల్
గురువులు విప్రులాశ్రితులు♦ కోవిదులాతురులు వేదపాఠకుల్
పరిగొని రర్వియానెనన♦ వైభవ మంగళ తూర్యశంఖముల్
మొరసెను మంత్రపూతమయి♦ పొల్పుదనర్చెను హోమమహామముల్. 538

వ. అంత భరతు ననుజ్ఞంగయికొని వశిష్ఠుండును విజయుండును జాబాలియుఁ గశ్యపమునియుఁ గాత్యాయనుండును గౌతమ వామదేవులును భరద్వాజ కణ్వాగస్త్యులును, మొదలగు మునిశ్రేష్ఠులేతెంచి రప్పు డఖిల రత్నమయ ప్రభాపరిపూర్ణ శోభిత కుడ్య విలసితంబును నీతకిరణోపల కుట్టిమంబును చూతాశ్వత్థకిసలయతోరణవిలసితమ్మును నగు చతుష్కమ్మును తదంతరన్యస్తప్రశస్త భద్రపీఠమ్మున నఖిల జయజయశబ్దమ్ములలర సూతవంది మాగధస్తవమ్ములుబెరయఁ బౌరజనానంద వాక్యమ్ములు నెఱయఁ బుణ్యాంగనా గానామృతసారమ్ములు గ్రమ్మ ద్విజవర్యాననోద్గ మాశీర్వాదమ్ములు జెలంగఁ బ్రతిహార ప్రాంత విన్యస్త కనకపూర్ణ కలశాయితంబగు మంటపమ్ముం బ్రవేసించి యందు రామభద్రునునిచి యవాంకుర దూర్వాంకుర పక్షచూతాది మంగళౌషధీసనాథంబగు కలశోదకమ్ముల ఋగ్యజుస్సామాథర్వణ మంత్రమ్ముల నభిషేకమ్ము చేయునంత మహాతూర్యమూలభృత్య మాగధులునైగములు నభిషేకించు సమయమ్మున. 539

గీ. సురపతి కుబేరవరుణులా♦తరణి వంశ్య
వరుని పట్టాభిషేకోత్స♦వంబుఁ జూడ
నరుగుదెంచిరి సకల ని♦ర్జరులతోడఁ
దమ్మిఁగనఁబోవు మధుపచ♦యమ్మనంగ. 540

గీ. ఫాలభాగంబునన్ హేమ♦ పట్టమొనరఁ
గట్టిగళసీమనింద్రుండు♦ కనకపద్మ
మాలవై చిమఱియశేష♦ మండనముల
మించఁగ నలంకరించె భూ♦మీశునకును. 541

క. తలమానిక మిడ రాఘవుఁ। డలరెన్ రవిబింబయుక్త♦ మగు జేజేగు
బ్బలివడువున శేవమునీం। ద్రులనడుమన్ జంద్రుభాతి♦ దొరయుచునుండెన్.

చ. వరములు తోఁచినట్లిడిది♦వంబున కేఁగిరి నిర్జరుల్మహీ
శ్వరుఁడొనరించు సత్కృతికి♦ సంతసమందుచు సంయమీంద్రుల

క్కరణిని తత్తదాశ్రమము♦ఖమ్ములనందిరి వానరోత్తముల్
నరసను గేల్మొగుడ్పులను♦ బాఁగిలి మ్రొక్కుచు నుండ్రి యుబ్బుచున్. 543

వ. అంత. 544

సీ. కనకాంగదంబులం♦గదునకొసంగెఁ గృపాపాంగ మాలికల్♦పైకొనంగ
సజలాభ్రమాలికా♦ సదృశేంద్ర నీలహారంబు నీలుని కంధ♦రంబునునిచె
మరకతమణిమయాం♦తర గర్భసందీప్త సూత్రంబు మారుత♦ పుత్రునకిడె
పద్మరాగప్రభా♦ ప్రాలంబమున నవిశేష మనీషు సు♦షేణుఁడనిపెఁ
బిదప వారువీరనక సం♦ప్రీతినెల్ల
వానరులకు వేర్వేరుగా♦ వస్త్రమాల్య
భూషణాంబరముల నిచ్చె♦ భూవరుండు
సత్యసాంద్రుండు శ్రీరామ♦ చంద్రుఁడపుడు. 545

గీ. ఆవిభీషణుఁ డబ్బుర♦ మందిచూడ
నసురులకుగూడ సర్వోప♦ హారవితతిఁ
దనిపి తన్ముఖోద్గమవచ♦స్ఫూర్తికి మెచ్చి
యిచ్చలివురింపజూచె న♦య్యినకులుండు. 546

చ. ఘనతర చంద్రికాభమయి♦ కాంతులనీను ముక్తహారమా
జనకజకుర్వినాయకుఁడొ♦సంగినఁ గైకొని యాపె తాల్పకీ
క్షణముల నాత్మవాంఛ విభు♦ సన్నిధిజూప నతండెఱింగి య
ట్లనెయగుగాక యన్నసతి♦ దగ్గరియిచ్చెను వాయుసూతికిన్. 547

క. ధీరుఁడు రాముండపుడ। పారానందంబునొంది♦ వానరులంగ
న్నారంగఁ గని మృదువా। క్సారామృతధారలొలుకఁ♦గా నిట్లనియెన్. 548

మ. శ్రమముం బాసితి మీకతంబుననె దు♦ర్వారోర్మ్ములన్ మించు నం
ద్రము బంధించితి రావణున్ దునిమితిన్♦ రక్షస్తతిం జెండితిన్
బ్రమదారత్నము సీతగాంచితిని సా♦మ్రాజ్యాను భోగంబులం
దిమహాఖ్యాతివహించి మించితిని కీ♦ర్తి శ్రీవిలోలుండనై. 549

వ. అనియిట్టు లుల్లంబు రంజిల్ల నల్లాపంబులాడి ధర్మోపదేశంబుం జేసి యాలింగ
న ప్రియాలాపంబుల నంభావించి సుగ్రీవాంగ దాంజనేయాదుల వానరయూ

ధవులను విభీషణాది రాక్షసులను మీమీదేశంబుల కరుగుండని దరహాసేందు కళాసందోహ సుందరవదనారవిందంబున వీడ్కొల్పిన వారలు కృతప్రణాములై నిజాలయంబున కేగిరంత. 550

గీ. భూహిరణ్యాద్యఖిల దానములను దృప్తి
పఱచెద్విజభృత్య మంత్రిసద్భటనటవిట
గాయకసుహృజ్జనాది సంఘంబునెల్ల
దిశలవెలయించె కీర్తి చంద్రికలు నిగుడ. 551

వ. వెండియు. 552

శా. ఏలెన్ రాజ్యము కంటకంబుగ ధరిత్రీశుండు ధర్మంబునే
వేళం దప్పక శాస్త్రమార్గముల నన్వేషించుచున్ మైథిలీ
లీలాసౌఖ్యవిలాససంపదల హాళింజెందె నవ్వారిగాఁ
బాలింపన్ యువరాజుజేసె భరతున్ బైవారలౌరాయనన్. 553

గీ. పాఁడిపంటల రాజ్యసంపద లెలర్చె
క్షామచోరాదిపీడలు నవ్వగిల్లె
నాయురారోగ్య పుత్రపౌత్రాభివృద్ధి
జనమలరె రాముఁడేలు రాష్ట్రంబునందు. 554

శ్లో. యావచ్చంద్రశ్చ సూర్యశ్చ। యావత్తిష్ఠతి మేదినీ
యద్రామసత్కథాలోకే। యావద్రాజ్యం విభీషణః. 555

క. అనుశ్లోకార్థము చొప్పున శాశ్వతకీర్తి లోకమున నిల్వఁగనే
లెనుబదనకొండు వేలేం। డ్లనుపమధర్మప్రభావ మార్యుల్ పొగడన్. 556

క. ఈరామాయణకావ్యం। బారూఢిన్ జదువవారియ నాకర్ణింపన్
ఘోరాఘహరులగుదురు। ధీరులు కామ్యార్థసిద్ధిఁ దృప్తింగనుచున్. 557

క. చదివిరి మనకయె మఱియిది। చదివిననారోగ్యభాగ్యసంపదలబ్బం
గొదువయె ముముక్షుజనులకు। సదమలుఁడా రాముడాత్మ సదనుండగుటన్.

ఆ.గీ. సారమెల్లముక్త♦ నరిగారచించిన
దీనిరుచియెఱుఁగఁడె♦ జ్ఞానియరసి
కడవకొలఁదినున్న♦ కాఁగిన పాల్కన్న
మీఁగడంగలచవి♦ యోగివరునె. 559

క. ఆచంద్రతారకముగాఁ। బ్రాచీనగ్రంథసరణిఁ♦ బ్రాభవమొప్పఁగా
గాఁదుతమత్కావ్యమును ద। యాచక్షుః ప్రభవ శ్రీహ♦యగ్రీవహరీ. 600

మ. అజ్ఞానత్వతమస్సమూహపిహితా♦త్మాన్విద్ధమర్త్యవ్రజా
భిజ్ఞజ్ఞాన పథప్రదానకరుణా♦బ్ధి శ్రీవిలాసా వృతా
సుజ్ఞానప్రవహ్నాతాఖిలామలవచ♦శ్శోభానమాయుక్త వి
ద్యాజ్ఞానాదృత శంఖచక్రవరశా♦ర్ఙ్గాద్యాయుధాభాసితా. 601

పంచచామరము. ధరాధరారి ముఖ్యదేవ♦తార్చితాంఘ్రిభూతస
త్ప్రరేణుకాప నీతశాప♦ భామినీ కుతూహలా
చరాచరాత్మక ప్రపంచ♦ సంచయాంతరోవధి
స్వరూపవర్తితోజ్జ్వలా♦ స్వభావనిత్యనిర్మలా. 602

గద్య॥ ఇది శ్రీమద్ధయగ్రీవ పదారవింద మరంద నిష్యందేందిందిరాసందానందాయమానమానస శ్రీమదాపస్తంబసూత్ర భారద్వాజగోత్ర పవిత్ర జెహరావంశ పయఃపారావార పూర్ణసుధాకర వేంకటదాశరథిపౌత్ర రాధాకృష్ణయపుత్ర విరచిత కుమారవిజయ గంగాపరిణయ పదరూప మైరావణచరిత్రాది ప్రబంధజాల సరసనద్గుణాలవాల సజ్జనవిధేయ లక్ష్మీనరసయ నామధేయ ప్రణీతంబైన మధురామాయణంబను మహాకావ్యంబునందు సర్వంబును యుద్ధకాండము

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

సంపూర్ణము.

శ్రీ వరాహస్వామి దండకము.

శ్రీ మన్మహాశ్వేత సత్కోలదండరూపాయ నిర్లేపబోధ ప్రదీపా ప్రతాపోజ్జ్వలా శ్రీపభూపా హిరణ్యాక్ష కాఠిన్యదేహాత్రి దంభోళి ధారా సురాధార ధాత్రీతలోద్ధార భర్మాద్రిధీరా జగత్సార చిత్సార భూతాభవాంభోధి పోతా సుమోక్షప్రదాతా గుణాతీత వేదార్థ నిర్ణేత పూతాత్మధాతా మహాపంచభూత ప్రభూత ప్రపంచాకరా శ్రీకరా సుప్రసన్నాత్మవై మమ్ము రక్షించుమీశా రమాధీశ నీసత్ప్రభావంబు లెన్నన్ సహస్రాననుండైన దానోపునే మాకు శక్యంబె నీయుగ్ర దంష్ట్రాకరాళాస్యమున్ నీసటల్ వేడిచూడ్కుల్ మహా భీకరాకార ముంజూడ మాకేయసాధ్యంబుగాదోచె లోకంబులో మానవవ్రాత ముల్ చూచి భీతిల్లరే తండ్రి మమ్ముద్ధరింపన్ సదా సౌమ్యరూపంబునుం దాల్చి శ్రీభూమి నీళాసమేతుండవై దేవతిర్యఙ్మనుష్యాఖ్య జీవాళులం బ్రోచుచున్ సర్వ నిత్యోత్సవంబుల్మహా భక్తబృందంబు లర్పింపగా దివ్య లీలా ప్రభావంబులం జూపుచున్ మీరు క్రీడాచలంబందు వేంచేసియుం డుంఢ పెూపూర్ణకామా గుణస్తోమ దేవోత్తమా దేవతాసార్వ భౌమా తరిగొండధామా నృసింహాహ్వతాంహా వరాహావతారా. నమస్తే నమస్తే నమస్తే నమః ॥

శ్రీ శ్రీనివాస దండకము.

శ్రీ మత్పరంధామ జీవావళిస్తోమ శ్రీమానినీ లోల శృంగార సల్లీల కందర్పలావణ్య కంజోద్భవాగణ్య షాడ్గుణ్య సంపన్న సంరక్షితా పన్న సత్యవ్రతాచార సాధు ప్రజోద్ధార సారాంబుదశ్యామ సంపూర్ణ సత్కామ వేదాంత సంచార విశ్వంభరాధార శ్రీ వేంకటాద్రీశ సచ్చి త్ప్రకాశా పరాకాశ లోకేశ వాగీశ గౌరీశ నాకేశ వంద్యాంఘ్రి పద్మ ద్వయానిత్య సత్యద్వయాసద్ధ యాసాంద్ర యోగీంద్ర హృత్పద్మభృంగా శుభాంగా సుచారిత్ర మిత్రాబ్జనేత్రా ధరిత్రీ కళత్రా మహోల్లాస దాసప్రియా శ్రీనివాసా మమున్ సత్కృప [illegible] మోతండ్రి శ్రీతరి గొండవాసా నృసింహాహ్వతాంహా నమ [illegible] స్తే నమః.

శ్రీ

శ్రీలక్ష్మీ సమేత వేంకటేశాయనమః



శ్రీ తిరుపతి స్థల మాహాత్మ్యము.

శ్రీ వరాహ పద్మ భవిష్యోత్తర పురాణాంతర్గతమైన
విషయ సంగ్రహము.

శ్రీ వేంకటేశ్వర భక్తిసమాజము వారి
ప్రకటితము.

[THIRD EDITION.]

MADRAS.

PRINTED BY G. C. & CO., SCOTTISH PRESS.

1917

[Registered Copyright]

వెల 0 0 6

శ్రీ

శ్రీనివాసాయనమః

శ్రీ తిరుపతి స్థల మాహాత్మ్యము.

స్తోత్ర శ్లోకము.

శ్రీ వేంకటాచలాధీశం శ్రియాధ్యాసితవక్షసం।
శ్రితచేతనమందారం శ్రీనివాసమహంభజే

ప్రళయకాలంబున హిరణ్యాక్షుఁడు భూమిని రసాతలమునకు దీసుకఁబోయినందున, జగద్రక్షకుఁడైన శ్రీమన్నారాయణమూర్తి దానిని మఱలఁ దెచ్చుటకై శ్వేతవరాహ మూర్తియై యవతరించి సముద్రములోఁ జొచ్చి హిరణ్యాక్షుని జంపి భూమిని పైకిఁదెచ్చి కుదురుగానిల్పి శ్రీ వేంకటాచలమునందు నెలకొనెను. అప్పుడు గరుత్మంతుఁడు హరి ఆజ్ఞచొప్పున వైకుంఠమునకుఁ జని క్రీడాచలముఁదెచ్చెను. మహావిష్ణువు ఆ క్రీడాచలంబుపై లక్ష్మీ భూనీళాదేవులతోఁగూడి వాసము చేయుచుండెను.

ఇట్లు కొంతకాలము జరిగిన తర్వాత శ్రీహరి, వైకుంఠములో నున్న నిత్యముక్తులంజూడఁగోరి శ్రీ వరాహమూర్తిని శేషాచలంబులో విడచి వైకుంఠమునకుఁ బోయెను. ఆసంగతి నారద భగవానులు బ్రహ్మతో విన్నవించిరి. బ్రహ్మ మఱల హరిని భూలోకమునకు రప్పించుటకై యొక యుపాయముఁజేయుమని నారదుల కాజ్ఞాపించెను. అందుపై నారద భగవానులు జాహ్నవీతీరమందు యజ్ఞ క్రతుఫలంజేయుచున్న కస్యపాది మునులవద్దకుఁజని వారు చేయుచున్న యజ్ఞఫలంబులఁ ద్రిమూర్తులలో మోక్షప్రదుండైన సత్వగుణమూర్తికి సమర్పించుఁడని యేర్పాటుచేసిచనెను. ఆ ఋషీశ్వరు లట్లుపై త్రిమూర్తులను పరీక్షించిరమ్మని భృగుమహర్షిని బంపిరి. అతఁడు సత్యలోకమునకును, కైలాసమునకును వెళ్లి బ్రహ్మ-రుద్రులు సత్వగుణ ప్రధానులుగారని యెఱింగి పిదప వైకుంఠమునకేగి శేషతల్పంబునందు పవ్వళించియున్న

విష్ణుదేవుని హృదయంబునఁ దన్నెను. అప్పుడు మహావిష్ణువా ఋషీశ్వరుని క్షమించి యాధరించుటచేత విష్ణువే సత్వగుణ ప్రధానుండైన మోక్షప్రదుండని యెఱింగి భృగు కశ్యపాదులతోఁజెప్పగా వారు యజ్ఞఫలంబుల హరికి సమర్పించి నిత్యము శ్రీహరి చరణారవిందముల ధ్యానించుచుండిరి.

ఇట్లుండగా భృగుహరి హృదయంబునఁ దన్నిపోయిన కారణము చేత హరివక్షమందున్న లక్ష్మీదేవి హరిపైఁగోపించుకొన్నదై క్రమ్మఱ వైకుంఠము విడిచి భూలోకములోనున్న కొల్హాపురంబునకుఁబోయి చేరెను. ఆ విరహబాధన కోర్వక హరియును వైకుంఠము విడిచి భూలోకమునకు వచ్చి శ్రీ వేంకటాచలముపై బ్రహ్మచేత నిర్మితంబైయున్న వల్మీకములోనికిఁ బ్రవేశించెను. అప్పుడు బ్రహ్మరుద్రులు ధేనువత్స రూపంబులను ధరించుకొన్నవారై చోళరాజుయొక్క పశువుల మందలోఁజేరి ప్రతి రోజు శ్రీ వేంకటాచలారోహణముఁజేసి పుట్టలోనున్న శ్రీనివాసునకు క్షీరంబు నర్పణంబుచేయుచుండిరి.

ఇట్లుండగా చోళరాజుభార్య గోవునకు క్షీరంబు లేకపోవుటఁ గని పసులకాపరిని దండించెను. అందుపై యొకనాడు పసులకాపరి ఆ ధేనువు వెంటఁదగిలిపోయి యది పుట్టలో క్షీరము నిచ్చుటఁజూచి కోపించుకొని తనచేతనున్న గొడ్డలితో నాగోవు నడినెత్తినఁగొట్టెను. అప్పుడాదెబ్బ విష్ణువుయొక్క నెత్తినఁ బడుటచేత రక్తప్రవాహంబు గలిగెను. దానిని చూచి పశులకాపరి మడిసెను. ఆ సంగతిని విచారించుటకై చోళరాజచ్చోటికి రాగా హరి వానికి పిశాచమైఁబోవునట్లు శాప మిచ్చెను.

పిమ్మట విష్ణువు తన నెత్తిలో గలిగిన గాయమునకు బృహస్పతి వద్ద మందు నెఱింగి తన మందుఁదానేఁ దెచ్చుటకై యొకనాడు వెళ్లుచుండగా నెదురుగా వచ్చుచుండిన వరాహస్వామిని సంధించెను, శ్రీహరి లక్ష్మిని విడనాడి వేంకటాచలమునకు వచ్చియున్న వృత్తాంతముల నెల్ల నెఱింగి వరాహమూర్తి దయాపూర్ణుఁడై నూఱడుగుల భూమినిచ్చి

తనవద్దనున్న వకుళమాలికాదేవిని స్వామికి పరిచరణఁజేయుచుండుమని నియమించెను.

ఆ కాలములో నారాయణపురంబున యాకాశరాజు రాజ్యము చేయుచుండెను. అతఁడు సంతానప్రాప్తికై పుత్రకామేష్టింజేయ నిశ్చయించి బంగారు నాగేలితో భూమిని దున్నించెను. అప్పుడందులో సహస్రదళ పద్మమును, ఆపద్మము మధ్యమందొక కన్యకారత్నమును గానుపించెను. వాఁడా బిడ్డకు పద్మావతియని నామకరణముచేసి అత్యంత గారాభముతోఁ బెంచుచుండెను. ఆబిడ్డ పెరుగుచు యవ్వన పర్వముగలదై యొకనాడు చెలికత్తెలతోఁగూడి పుద్యానవనంబులో పూవులంగోయుచుండెను. ఇట్లుండఁగా నొకనాడు శ్రీనివాసమూర్తి వేటలాడ నుద్దేశించి యొక శ్వేతాశ్వము నెక్కి పయనమై గజ రాజము నొకటి తరుముకొని వచ్చెను. అట్లు వచ్చి యుద్యానవనం బున పుష్పాలం గోయుచున్న పద్మావతిదేవినిఁ జూచి ఆమెపై వ్యామోహితుండై తన్ను పెండ్లాడుమనెను. అందుకు పద్మావతిదేవి కోపించు కొని హరిపై రాళ్లను రువ్వించెను. హరి యాదెబ్బల కోర్వక మరల తన నివాసము జేరెను. వకుళమాలిక జరిగిన వృత్తాంతముల నెఱింగి పద్మావతిని హరికి వివాహముచేసి పెట్టెదనని శపథముచేసి నారాయ ణపురంబునకు పయనమైపోయెను. ఇంతలో హరి యెఱుకలసాని వేషము ధరించుకొని నారాయణపురంబునకేగి ఆకాశ నృపతి భార్య యైన ధరణీదేవితో పద్మావతిని హరికిచ్చి వివాహముచేసిన సకల శుభంబులు సమకూరునని యెఱుకచెప్పివచ్చెను.

అటుపిమ్మట వకుళమాలిక ధరణీదేవియొద్దకుఁ బోయి వివాహ ప్రస్తావముచేసెను. అందుకు ధరణీదేవియు, నాకాశరాజును సంతసించి నవారై పద్మావతిని శ్రీనివాసునకిచ్చి పాణిగ్రహణముచేయ నిశ్చయించి శుకయోగీంద్రునివద్ద శుభపత్రికను వ్రాసిపంపిరి. శుకయోగి ఆ పత్రిక నందుకొనిపోయి శ్రీనివాసుని చేతికిచ్చెను. పిమ్మట శ్రీనివాస మూర్తి సకల పరివారంబులతోఁగూడి నారాయణపురంబునకుంబోవ,

ఆకాశరాజు యెదుర్కొనివచ్చి వారలనందఱిని దోడ్కొనిపోయి వైశాఖశుద్ధ దశమి కూడిన సుముహూర్తమునందు హరికి పద్మావతి నిచ్చి యఖండవైభవముతో పాణిగ్రహణ మహోత్సవము జరిపించెను. పిమ్మట శ్రీనివాసమూర్తి పద్మావతినిందోడ్కొని శేషాద్రికివచ్చి శ్రీ భూనీళాసమేతుండై శిష్టపరిపాలనంబును, దుష్ట శిక్షణంబును చేయుచు కలియుగ ప్రత్యక్ష దైవంబైయున్నాఁడు.

వివాహ ఖర్చులకై హరి కుబేరునివద్ద 11,400,000 రామటెంకి నిష్కములనప్పుగాఁగొని అందుకు బ్రహ్మ రుద్రులను, అశ్వత్థవృక్షములను సాక్షులుగా నియమించి అప్పు పత్రము వ్రాశియిచ్చెను. ఆ యప్పును నివర్తించుటకై హరి భక్తజనులవద్ద ప్రార్థనమూలముగా కానుకలును, ప్రార్థన చెల్లించ నాలస్యమైనచో నా కానుకలకు వడ్డియును దీయుటచేత భగవంతునికి వడ్డికాసుల వేంకటేశ్వరుండని పేరు గలిగెను.

శ్రీ తిరుపతిలో 35,000,000 తీర్థములున్నవని పురాణ ప్రసిద్ధము గలదు. అందులో 108 తీర్థములు ముఖ్యమైనవి. వానియందును కడు పావనమైనవి 17 తీర్థములు.

శ్రీ స్వామి పుష్కరిణి:—ఇది భగవంతుని సన్నిధికి వుత్తర తటంబునందున్నది. దీనిలో నవతీర్థము లంతర్భూతములైయున్నవి. కుబేర గాలవ మార్కండేయ యమ వరుణ యగ్నివాయు వసిష్ఠ సరస్వతీతీర్థంబులు. దీనిలో ధనుర్మాస శుక్లపక్షమి ద్వాదశి స్నానము విశేషఫల ప్రదము.

పాపవినాశనము:—ఇది శ్రీ స్వామివారి ఆలయమున కుత్తర పడమర దిశగా 3 మైళ్ల దూరములోనున్నది. ఆశ్వీజ శుద్ధ సప్తమినాడీ తీర్థములో స్నాన మాచరించిన సకలపాప విమోచనము కలుగును.

ఆకాశగంగ:—ఇది పాపవినాశనమునకుఁదూర్పు దిశగా 2 మైళ్ల దూరములో నున్నది. చైత్ర శుద్ధ పౌర్ణమినాడీ తీర్థస్నానముచే యజ్ఞము చేసిన ఫలము కలుగును.

పాండవ తీర్థము :—ఇది శ్రీ వారి కోవెల కీశాన్యముగా నొక మైలు దూరములో నున్నది. వైశాఖ బహుళ ద్వాదశి దినమునందీ తీర్థ స్నానము విశేష ఫల ప్రదము.

గోగర్భ తీర్థము :—ఇదియే గోవుగర్భ తీర్థము. పూర్వము పంచపాండవులు గోధానముచేసిన స్థలము. పాండవ తీర్థమునకు ప్రక్క నున్నది.

బ్రహ్మోత్సవ వైభవము.

ఆశ్వీజమాస పూర్వపక్షమున చిత్తా నక్షత్రంబున ధ్వజారోహణమును, ఉత్తరాషాడయందు రథోత్సవంబును, శ్రవణమందు తీర్థవారియును జరుగుచున్నవి. మొదటి దినము ధ్వజారోహణము, సాయంత్రము బంగారు తిరుచి, రాత్రి పెద్దశేష వాహనము. రెండవ దినము పగలు చిన్నశేష వాహనము, రాత్రి హంస వాహనము. మూడవ దినము పగలు సింహవాహనము, రాత్రి ముత్యాలపందిలి. నాల్గవదినము పగలు కల్ప వృక్షము, రాత్రి సర్వ భూపాలవిమానము. అయిదవ దినము పగలు పల్లకిలో మోహిని యవతారము, రాత్రి గరుడవాహనము. ఆఱవ దినము పగలు హనుమంత వాహనము, రాత్రి ఏనుఁగ వాహనము. ఏడవ దినము పగలు సూర్య ప్రభ, రాత్రి చంద్ర ప్రభ. ఎనిమిదవ దినము పగలు రథోత్సవ వైభవము, రాత్రి గుఱ్ఱపు వాహనము. తొమ్మిదవ దినము తీర్థవారియు, ధ్వజ అవరోహణమును జరుగును.

దర్శనములు సేవలు వాని కట్టనములు.

ధర్మదర్శనములు - విశ్వరూప దర్శనము, పగటిగంట దర్శనము, రాత్రిగంట దర్శనము. తోమాలసేవ, ఏకాంతసేవ వీనికి 5 గురికి రూ. 13-0-0. అర్చనకు 4-గురికి రూ. 7-0-0. బృహస్పతివారం పూలంగిసేవకు, శుక్రవారం తిరుమంజనసేవకు ప్రతిమనిషికి రూ. 1-0-0. కర్పూరహారతికి రూ. 1-0-0.

ఉత్సవములు జరిపించు కట్టనములు.

బ్రహ్మోత్సవము జరిపించను రూ. 1,005-0-0, రూ. 765-0-0, రూ. 664-0-0, రూ. 568-0-0, రూ. 525-0-0, ఇట్లు 5 తరగతులు గలవు. వసంతోత్సవము రూపాయలు 705-0-0, కల్యాణోత్సవము రూ. 255-0-0, వజ్రకవచ వుత్సవము రూ. 61-0-0, వజ్రకవచము లేని వాహనములు రూ. 41-0-0, గరుడ వాహనము మొదలగు వాని కొక్కొటికిని రూ. 21-0-0.

శ్రీ అలిమేలు మంగాపురము.

ఇది శ్రీ తిరుపతి పట్టణమునుండి 3 మైళ్లదూరములో తూర్పుదిశ గానున్నది. ఇచ్చట కపిలాశ్రమమునందు డాగియుండిన మహాలక్ష్మీదేవి కాంచనమందుద్భవించి శ్రీ వేంకటేశ్వరుని వక్షస్థలంబునుజేరెను. మహాలక్ష్మి యావిర్భవించిన తీర్థమునకు పద్మతీర్థము లేక లక్ష్మీతీర్థమని పేరు. దీనియందు కార్తికమాస శుక్లపక్ష పంచమినాడు సంకల్పపూర్తుడై గ్రుంక సకల పురుషార్థములును, లక్ష్మీ కటాక్షమును లభించును. శ్రీ పద్మావతిదేవికి కార్తికమాసమున బ్రహ్మోత్సవంబును, ఫాల్గుణమాసమున తెప్పోత్సవంబును, ప్రతి శుక్రవారము తోటోత్సవంబులును జరుగుచున్నవి.

శ్రీ గోవిందరాజస్వామి వైభవమ్.

దిగువ తిరుపతి పట్టణమున శ్రీ గోవిందరాజస్వామిగుడి మిక్కిలి ప్రశస్తముగానున్నది. దీనినిబట్టి శ్రీ తిరుపతి పట్టణమునకు గోవింద రాజ పట్టణమని పేరు ప్రసిద్ధికలదు. సుమారు 900 సంవత్సరములకు పూర్వము చోళసంస్థానమందు వీరశేఖర చోళుండను నొకరాజు రాజ్యమేలుచుండెను. అతఁడు వైష్ణవద్వేషి. పూర్వము చిత్రకూటమని ప్రసిద్ధిఁజెందిన చిదంబర పట్టణమందు శ్రీ గోవిందరాజస్వామివారుండిరి. వీరశేఖరచోళుండు శ్రీ గోవిందరాజ విగ్రహమును సముద్రములోఁ బడవేయ నుద్యుక్తుఁడుకాఁగా మహాభక్తురాలైన తిల్లైనాయకి యను నొక వేశ్యారత్నము వాని ద్వేషబుద్ధికి వెఱచి శ్రీ గోవిందరాజస్వామిని తిరుపతి పట్టణమునకుఁ దీసుకవచ్చెను. శ్రీ భగవద్రామానుజాచార్యులవారు తిరుమలకు వేంచేసిన కాలమందు శ్రీ గోవిందరాజస్వామిని తిరుపతి పట్టణమున ప్రతిష్టించి కోవెలను కొద్దిగాఁ గట్టించిరి. దానిని విజయనగరపు చక్రవర్తియైన శ్రీరామరాయలు తన యాచార్యులైన తాతాచార్యులతో తిరుపతికి వేంచేసిన కాలమున శ్రీ గోవిందరాజస్వామిగుడిని యిప్పుడున్నరీతి కిఁక గొప్పదిగాఁ గట్టించెను. వైశాఖమాసమున శ్రీ గోవిందరాజస్వామికి బ్రహ్మోత్సవము జరుగుచున్నది. శ్రీ గోవిందరాజస్వామి గుడినుండి వుత్తరముగా సుమారు రెండుమైళ్లదూరములో నాగాచల పాదప్రాంత్యమున కపిలతీర్థమున్నది. దీనిలో గ్రుంకి శ్రీ కపిలేశ్వరుని దర్శించి తర్వాత శైలారోహణము చేయవలయును. శ్రీ గోవిందరాజస్వామి గుడియందు తిరుమలనంబి కొక యాలయమున్నది. దిగువ తిరుపతియందు గంగమ్మ దేవళ మొకటి కలదు. అది తాతాయగుంటకు సమీపముననున్నది.

దీనిని గమనించుడి.

శ్రీ వేంకటాచల యాత్రచేసినవారలు, శ్రీ వేంకటేశ్వరుని సేవించి ధన్యులైనవారలు, శ్రీ వేంకటేశ్వరునియందు భక్తి విశ్వాసములు కలవారలు, భగవద్భక్తులు యావన్మందికి,

శ్రీ వేంకటేశ్వరుని గుడి యెవ్వరు కట్టినది ?

శ్రీ వేంకటేశ్వరునికి శంఖ చక్రము లెందుకు లేకపోయినవి ?

నీ దేవుడు, నా దేవుడని శైవులు వైష్ణవులెందుకు జగడమాడుకొన్నది.

శ్రీ భగవాన్ రామానుజాచార్యులు వేంకటాచలమున మతవాదులను ఖండించి విజయము పొందినది.

శ్రీ వేంకటేశ్వరుడు మట్టి పువ్వుల ధరించుకొని సేవ సాధించినది మొదలగు విషయములు తెలియునా? మఱియు

ఎందుకు శ్రీ వేంకటేశ్వరుడు పాచికలాడి వోడిపోయెను? తిరుపతియందు బైరాగుల కెట్లు ప్రభుత్వము కలిగెను? గజరాజ మఠము నెవ్వరు కట్టించిరి.

ఈ విషయంబుల నెఱుంగఁ గోరుదురేని శ్రీ వేంకటేశ్వర భక్తవిజయమును చదివిచూడుడు, దానిలోఁబడి చక్కని ఆఫ్టోన్ పటము లున్నవి. చాల యద్భుతమైనది.
వెల ... ... రూ. 2-8-0.

శ్రీ వేంకటేశ్వర బుక్ డిపో,

సి. ఆర్. నాయుడు,
9. పరమానందం మొదలి వీధి,
మదరాసు—ఇ.

ణాధిపతయేనమః ధ్యాయామి ఆవాహయామి ఆసనం అర్ఘ్యం ఆచమనీయం మధుపర్కం స్నానం వస్త్రం యజ్ఞోపవీతం గంధంఅక్షతాన్ పుష్పాణిసమర్పయామి సుముఖాయనమః ఏకదంతాయనమః కపిలాయనమః గజకర్ణకాయనమః లంబోదరాయనమః వికటాయనమః విఘ్నరాజాయనమః గణాధిపాయనమః ధూమకేతవేనమః గణాధ్యక్షాయనమః ఫాలచంద్రాయనమః వక్రతుండాయనమః శూర్పకర్ణాయనమః హేరంబాయనమః స్కందపూర్వజాయనమః శ్రీగణాధిపతయేనమః ధూపదీపనైవేద్యాది సర్వోపచారపూజాం సమర్పయామి గణపతిముద్వాసయామి॥

అథ నవగ్రహపూజ.

సూర్యుడు.

ఆకృష్ణేనరజసావర్తమానోనివేశయన్నమృతంమర్త్యంచ హిరణ్యయేనసవితారథేనా దేవోయాతి భువనానిపశ్యన్॥ ౧॥ సూర్యాయనమః ఆవాహయామి ఆసనంసమర్పయామి అర్ఘ్యంసమర్పయామివస్త్రం యజ్ఞోపవీతం గంధం అక్షతాన్ పుష్పాణి సమర్పయామి ధూపదీపనైవేద్యాది సర్వోపచారపూజాంసమర్పయామి ఏవంసర్వత్ర॥ ఇమందేవాఅసపత్నగ్ం సువధ్వమహతే క్షత్రాయమహతే జ్యేష్ఠాయమహతే జానరాజ్యాయేంద్రస్యేంద్రియాయ ఇమమముష్యపుత్రమముష్యై పుత్రమస్యైవిశఏష వోమీరాజా సోమోస్మాకం బ్రాహ్మణానాగ్ంరాజా ॥ ౨॥ చంద్రాయనమః ఆవాహనాది సర్వోపచారపూజాంసమర్పయామి॥ అగ్నిర్మూర్ధాదివః కకుత్పతిః పృథివ్యాఅయమ్ అపాగ్ం రేతాగ్ంసిజిన్వతి। ౩॥ భౌమాయనమః॥ ఆవాహనాది సర్వోపచారపూజాం సమర్పయామి — ఉద్బుధ్యస్వాగ్నే ప్రతిజాగృహిత్వ మిష్టాపూర్తేసగ్ంసృజేథామయంచ అస్మిన్ సధస్థే అధ్యుత్తరస్మిన్ విశ్వేదేవాయజమానశ్చసీదత॥ బుధాయనమః॥ ఆవాహనాదిసర్వోపచార పూజాంసమర్పయామి— బృహస్పతే అతియదర్యో అర్హాద్ద్యుమద్విభాతి క్రతుమజ్జనేషు యద్దీదయచ్ఛవసఋతప్రజాత తదస్మాసుద్రవిణం ధేహిచిత్రం॥ ౪॥ బృహస్పతయేనమః॥ ఆవాహనాది సర్వోపచారపూజాంసమర్పయామి— అన్నాత్పరిస్రుతో రసం బ్రహ్మణావ్యపిబత్ క్షత్రంపయః॥ ౫॥ శుక్రాయనమః॥ ఆవాహనాది సర్వోపచారపూజాం సమర్పయామి— శన్నోదేవీరభిష్టయ అపో [illegible] శంయోరభిస్రవ

తుః॥ ౭॥ శనైశ్చరాయనమః॥ ఆవాహనాది సర్వోపచారపూజాంసమర్ప యామి- కయానశ్చిత్ర ఆభువదూతీ సదావృధస్సఖాయా శచిశచిష్ఠయా వృతా॥ ౮॥ రాహవేనమః॥ ఆవాహనాది సర్వోపచారపూజాం సమర్ప యామి- కేతుంకృణ్వన్నకేత వెపేశోమర్యా అపేశసేసముషద్భిరజాయథా॥ కేతవేనమః॥ ఆవాహనాదిసర్వోపచారపూజాం సమర్పయామి- బ్రహ్మజ జ్ఞానం ప్రథమంపురస్తాద్విసీమతస్సురుచో వేనమః సబుధ్న్యా ఉపమా అస్య విష్ఠాః సతశ్చయోనిమసతశ్చవివః- బ్రహ్మణేనమః ఆవాహనాదిసర్వోపచా రపూజాంసమర్పయామి- విష్ణోర్లలాటమసివిష్ణో శ్నప్త్రేస్థో విష్ణోస్స్యూ శిరవి ర్థృష్ణోసివైష్ణవామసివిష్ణాపేత్వావిష్ణవేనమః॥ ఆవాహనాదిసర్వోపచా రపూజాంసమర్పయామి॥ నమశ్శంభవాయచ శివతరాయచ - శివాయన మః ఆవాహనాదిసర్వోపచారపూజంసమర్పయామి- శ్రీశ్చతెలక్ష్మీశ్చప త్న్యావహోరాత్రె పార్శ్వే నక్షత్రాణిరూపమశ్వినౌ వ్యాత్తం - ఇష్టన్ని షాణాముమ్మాయిషాణ సర్వలోకంమఇషాణ॥ లక్ష్మీనమః॥ ఆవాహనాది సర్వోపచారపూజాంసమర్పయామి॥

అథ సత్యనారాయణ పూజావిధిః.

ప్రతిసంక్రాంతౌ పౌర్ణమాస్యాం చైకాదశ్యాం యస్మిన్ దినేవా సాయంకాలే స్నానంకృత్వాపూజా స్థానమాగత్యాసనే వుపవిశ్యాచమ్య పవిత్రధారణం కృత్వాగణేశ గౌరీవరుణ దేవతానాం ప్రతిష్ఠావాహనంకృత్వా సంకల్పంకుర్యాత్ ఏవంగుణతిథౌ గోత్రోఽముకశర్మా సకలదురితోపశమనసర్వాపచ్ఛాంతిపూర్వక సకలమనోరథసిధ్యర్థం యథానిసపానేతసామగ్రాగణేశ గౌరీవరుణదేవతా గణపత్యాది పంచలోక పాలదేవతాసూర్యాదినవగ్రహదేవతా పూజనపూర్వకం పూర్వాంగీకృత శ్రీసత్యనారాయణపూజన కథాశ్రవణ మహంకరిష్యే గణేశాదిభ్యోనమః ఆవాహనాసనార్ఘ్యపాద్యాచమనీయ స్నానగంధాక్షత పుష్ప ధూపదీప నైవేద్యాచమనీయ ముఖవాసతాంబూల పూగీఫలద్రవ్యాణీ తత్తన్మంత్రైస్సమర్పయామి॥ ఏవంసూర్యాదిగ్రహాణాం తత్తన్మంత్రైః పూజాంకుర్యాత్ అథసత్యనారాయణపూజా ప్రకారమాహ॥ పుష్పం గృహీత్వా ధ్యానంకుర్యాత్ ధ్యాయేత్సత్యంగుణాతీతం గుణత్రయసమన్వితం। లోకనాథం త్రిలోకేశం కౌస్తుభాభరణంహరిం నీలవర్ణంపీతవాసం శ్రీవత్సపదభూషితం। గోవిందగోకులానందం బ్రహ్మాద్యైరపిపూజితమితిధ్యానం॥ వ్యక్తావ్యక్తస్వరూపాహృషీకపతయేనమః। మయానివేదితోభక్త్యా అర్ఘ్యోయంప్రతిగృహ్యతాం॥ ఇత్యర్ఘ్యంసమర్పయామి॥ నారాయణనమస్తేస్తుదరకార్ణవతారక పాద్యం గృహాణదేవేశమమసౌఖ్యంవివర్ధయ- ఇతి పాద్యంసమర్పయామి- మందాకిన్యాస్తుయద్వారి సర్వపాపహరంశుభం। తదిదంకల్పితం దేవసమ్యగాచమ్యతాంత్వయా- ఇత్యాచమనీయంసమర్పయామి - స్నానంపంచామృతైర్దేవగృహాణపురుషోత్తమ। అనాథనాథసర్వజ్ఞగీర్వాణప్రణతిప్రియ- ఇతిస్నానంసమర్పయామి- వేదసూక్తసమాయుక్తేయజ్ఞసామసమన్వితే। సర్వవర్ణప్రదే దేవవాసస ప్రతిగృ [illegible] యామి-

బ్రహ్మవిష్ణుమహేశైన [illegible]

తాంకమలాప [illegible]

దివ్యం [illegible]

యామి శేషశాయినే నమః। గుల్ఫౌ కాలస్వరూపిణే నమః। జంఘే- విశ్వరూపాయ నమః। జానునీ- జగన్నాథాయ నమః। గుహ్యం- కమలనాభాయ నమః। నాభిం- జగత్కుక్షినే నమః। కుక్షిం- లక్ష్మీవిలసద్వక్షసే నమః। వక్షస్తలం- నక్రారిహస్తాయ నమః। హస్తాన్- చతుర్బాహవే నమః। బాహూన్- శ్రీకంఠాయ నమః। కంఠం- చంద్రముఖాయ నమః। ముఖం- సత్యవాదే నమః। వక్త్రం- శ్రీశాయ నమః। నాసికాం- రవీందులోచనాయ నమః। నేత్రే- దిక్శ్రోత్రాయ నమః। శ్రోత్రే- సర్వవ్యాపినే నమః। శిరః పూజయామి। శ్రీసత్యనారాయణస్వామినే నమః సర్వాంగాణి పూజయామి॥

అథాష్టోత్తర శతనామపూజ.

ఓం కృష్ణాయ నమః
కమలనాథాయ
వాసుదేవాయ
సనాతనాయ
వసుదేవాత్మజాయ
పుణ్యాయ
లీలామానుషవిగ్రహాయ
శ్రీవత్సకౌస్తుభధరాయ
యశోదావత్సలాయ
హరయే
చతుర్భుజాత్తచక్రాసిగదా శంఖాద్యుదాయుధాయ
దేవకీనందనాయ
శ్రీశాయ

ఓం సచ్చిదానందవిగ్రహాయ నమః
నవనీతనవాహారాయ
ముచికుందప్రసాదకాయ
షోడశస్త్రీసహస్రేశాయ
త్రిభంగినే
మధురాకృతయే
శుకవాగమృతాబ్ధీందవే
గోవిందాయ
యోగినాంపతయే
వత్సవాటచరాయ
అనంతాయ
ధేనుకాసురభంజనాయ
తృణీకృతతృణావర్తాయ
యమళార్జునభంజనాయ

పరంజ్యోతిషే
యాదవేంద్రాయ
యదూద్వహాయ
వనమాలినే
పీతవాససే
పారిజాతాపహారకాయ
గోవర్ధనాచలోద్ధర్త్రే
గోపాలాయ
సర్వపాలకాయ
అజాయ
నిరంజనాయ
కామజనకాయ
నవనీతవిలిప్తాంగాయ
నవనీతనటాయ
అనఘాయ
కంజలోచనాయ
మధుఘ్నే
మథురానాథాయ
ద్వారకానాథాయ
ద్వారకానాయకాయ
బలినే
బృందావనాంతసంచారిణే
తులసీదామభూషణాయ
శ్యమంతకమణేర్హర్త్రే
నరనారాయణాత్మకాయ
కుబ్జాకృష్ణాంబరధరాయ
మాయినే
పరమపురుషాయ
ముష్టికాసుర చాణూర మల్లయుద్ధ విశారదాయ

సంసారవైరిణే
కంసారయే
మురారయే
నరకాంతకాయ
అనాదిబ్రహ్మచారిణే
కృష్ణావ్యసనకర్శనాయ
శిశుపాలశిరశ్ఛేత్రే
దుర్యోధనకులాంతకాయ
విదురాక్రూరవరదాయ
విశ్వరూపప్రదర్శకాయ
సత్యవాచే
సత్యసంకల్పాయ
సత్యభామారతాయ
జయినే
సుభద్రాపూర్వజాయ
విష్ణవే
భీష్మముక్తిప్రదాయకాయ
జగద్గురవే
జగన్నాథాయ
వేణునాదవిశారదాయ
వృషభాసురవిధ్వంసినే
బాణాసురకరాంతకాయ
యుధిష్ఠిరప్రతిష్ఠాత్రే
బర్హిబర్హావతంసకాయ
పార్థసారథయే
అవ్యక్తగీతామృతమహోదధయే
కాళీయ ఫణిమాణిక్య రంజితశ్రీప దాంబుజాయ
దామోదరాయ
యజ్ఞభోక్త్రే

దానవేంద్రవినాశకాయనమః	తీర్థపాదాయనమః
నారాయణాయ	వేదవేద్యాయ
పరబ్రహ్మణే	దయానిధయే
పన్నగాశనవాహనాయ	సర్వదేవాత్మకాయ
జలక్రీడాసమాసక్తగోపీవస్త్రాపహారకాయ	సర్వగ్రహరూపిణే
పుణ్యశ్లోకాయ	పరాత్పరాయనమః

శ్రీకృష్ణాష్టోత్తరశతనామావళిస్సమాప్తః.

ధూపంవనస్పతిరసోద్భూతో గంధాఢ్యో గంధఉత్తమః। ఆఘ్రేయస్సర్వదేవానాం ధూపోయం ప్రతిగృహ్యతాం- ధూపమాఘ్రాపయామి- సాజ్యంచవర్తిసంయుక్తం వహ్నినాయోజితమయాదీపం గృహాణం దేవేశత్రైలోక్యతిమిరాపహ॥ ౧౨॥ సత్యనారాయణస్వామినేనమః దీపం దర్శయామి- ఘృతపక్వహవిష్యాన్నం పాయసంచసశర్కరం। నానావిధిస్చనైవేద్యం విష్ణోమేప్రతిగృహ్యతాం ॥ ౧౩॥ నైవేద్యం సమర్పయామి- సర్వపాపహరందివ్యం గాంగేయంనిర్మలంజల। ఆచమనంమయాదత్తం గృహ్యతాం పురుషోత్తమ- ఆచమనీయంసమర్ప- లవంగకర్పూరయుతం తాంబూలంసురపూజితం। ప్రీత్యాగృహాణదేవేశ మమసౌఖ్యంపవర్ధయ॥ స॥ ఇతితాంబూలంసమర్ప- ఇదఫలంమయాదేవస్థాపితంపురతస్తవః। తేనమేసఫలావాప్తిర్భవేజన్మనిజన్మని॥ స॥ ఇతిఫలంసమర్ప-చతుర్వర్ణసమాయుక్తం ఘృతేనసుపూజితం। నీరాజనేనసంతుష్టో భవత్యేవజగత్పతిః" స॥ ఇతినీరాజనంసమర్ప- యానికానిచపాపాని జన్మాంతరకృతానిచ। తానితానివినశ్యంతి ప్రదక్షిణపదేపదే। స॥ ఇతిప్రదక్షిణనమస్కారాన్ సమర్ప- తనఃప్రసాంజనినమస్కారాన్ శ్చక్రుత్వాస్తుపిత॥ యన్మయాభక్తియుక్తేన పత్రపుష్పఫలంజలం। నివేదితంచనైవేద్యం తద్గృహాణానుకంపయా॥ మంత్రహీనంక్రియాహీనం భక్తిహీనంజనార్ధన। యత్పూజితమయాదేవ పరిపూర్ణంతదస్తుమే॥ అమోఘపుండరికాక్షం నృసింహందైత్యసూదనం॥ హృషీకేశంజగన్నాథ వాగీశంవరదాయకం॥ గుణత్రయగుణాతీతం గోవిందగరుడధ్వజం। జనార్ధనంజనాతీతం జానకీవల్లభంహరిం। ప్రణ

మామిసదాభక్త్యానారాయణ ఎతత్పరం। దుర్గమేవిషమేఘోరే శత్రుభిం పరిపీడితే। నిస్తారయస్వపశ్యేషుతవిష్ఠవేషుచ। నామాన్యేతానిసంకీర్త్య ఈప్సితంఫలమాప్నుయాత్॥ సత్యనారాయణందేవం వందేహంకామదంప్ర భుం। లీలయావితతంవిశ్వంయేన తస్మైనమోనమః" ఇతి ప్రార్థనా॥

శ్రీసత్యనారాయణపూజావిధి స్సమాప్తః.

కథాప్రారంభము.

శ్లో॥ ఏకదానైమిశారణ్యే ఋషయశ్శౌనకాదయః।
ప్రపచ్ఛుర్మునయస్సర్వే సూతంపౌరాణికంఖలు॥

తా॥ ఒకానొకసమయమునందు శౌనకాదిమహామునులు నైమిశారణ్యంబునకు ప్రవేశించియుండెడి వ్యాసశిష్యుడునుపురాణప్రవర్తకుడునగు సూతపురాణికుల నొకానొక ప్రశ్న చేసిరి.

శ్లో॥ వ్రతేనతపసాంకింవా ప్రాప్యతేవాంఛితంఫలం।
తత్సర్వంశ్రోతుమిచ్ఛామః కథయస్వమహామునే॥

తా॥ ఓసూతపురాణికుడా పురుషునిచే కోరబడు ఐహికపుత్రపౌత్రాదిఫలంబులు స్వర్గాద్యాముష్మికఫలంబులు ఇవివ్రతాదులచేక కృచ్ఛ్ర చాంద్రాయణాది తపోవిశేషంబులు వీటిలో దేనిచేసిద్ధించు వాటిని వినగోరుచున్నారము గానవచింపుము.

శ్లో॥ నారదేనైవసంపృష్టో భగవాన్కమలాపతిః।
సురర్షయేయథైవాహ తచ్ఛృణుధ్వంసమాహితాః॥

తా॥ ఓశౌనకాదిమహామునులారా తాముచేసిన ప్రశ్నయొక్క రీతిగానే నారదమహాముని విష్ణుమూర్తి నడుగగా భగవంతుండగు శ్రీవిష్ణుమూర్తి నారదమహామునికి వచించినవిధంబుననే మీకువచించెద సమాహితచిత్తులరై వినుడు.

శ్లో॥ ఏకదానారదోయోగీ పరానుగ్రహకాంక్షయా।
పర్యటన్వివిధాన్లోకాన్మర్త్యలోకముపాగతః।
తతోదృష్ట్వాజనాన్సర్వాన్నానాక్లేశసమన్వితాన్।
నానాయోనిసముత్పన్నాన్ క్లిశ్యమానాన్స్వకర్మభిః।

కేనోపాయేన చైతేషాం దుఃఖనాశో భవేద్ధ్రువం।
ఇతి సంచింత్య మనసా విష్ణులోకం గతస్తదా॥
తత్ర నారాయణం దేవం శుక్లవర్ణం చతుర్భుజం।
శంఖచక్రగదాపద్మ వనమాలావిభూషితం।
దృష్ట్వా తం దేవదేవేశం స్తోతుం సముపచక్రమే॥

టీ॥ ఓ శౌనకాది మహామునులారా ఒకానొక కాలమందు యోగీశ్వరుడగు నారదమహాముని లోకానుగ్రహమును గోరినవాడై సకలలోకములందు సంచరించుచు క్రమముగ మనుష్యలోకమునకేతెంచి యీసత్యలోకమునందు నానాయోనులయందు జనించుచు నానాక్లేశములను యనుభవించుచు జన్మాంతర పాపకర్మములచే బాధపడుచునుండెడి జనుల నాలోకించి ఇట్టి కష్టములనుభవించుచుండెడి జనులకు ఏయుపాయముచే నిట్టి దుఃఖములు తొలగుననియోచించి ఆనారదమహాముని విష్ణులోకమునకేగి పిదప ఆవిష్ణులోకమునందు నిర్మలస్ఫటికవర్ణముగలిగి నాలుగుభుజములయందు శంఖచక్రగదాపద్మయుక్తుడై వనమాలచేనలంకృతుడై దేదీప్యమానముగ ప్రకాశించుచుండెడి శ్రీమహావిష్ణువుని వీక్షించి పరమానందభరితుడై స్తోత్రముచేయుట కారంభించెను.

నారద ఉవాచ॥ శ్లో॥ నమో వాఙ్మనసాతీత రూపాయానంతశక్తయే। ఆదిమధ్యాంతహీనాయ నిర్గుణాయ గుణాత్మనే। సర్వేషామాదిభూతాయ భక్తానామార్తినాశినే। శ్రుత్వా స్తోత్రం తతో విష్ణుర్నారదం ప్రత్యభాషత॥

టీ॥ ఓ భగవంతుడైన శ్రీవిష్ణుమూర్తీ నీవు మనోవాక్కులకు అతీతమైనరూపముగలవాడవు అపరిమితమైనశక్తిగలవాడవు మఱియు నాదిమధ్యాంత రహితుడవు శబ్దస్పర్శాదిగుణవిహీనుడవు అనంతకల్యాణగుణములకు ఆధారభూతుడవు సకలప్రపంచమునకు నాదిభూతుండవు భక్తులయొక్క దుఃఖమును నశింపజేయువాడవు అని నారదమహామునిచే జేయబడు స్తోత్రమును శ్రీమన్నారాయణమూర్తి ఆకర్ణించి నారదమహామునికి సవిస్తరముగ జెప్పందొడంగెను.

శ్రీభగవానువాచ॥ శ్లో॥ కిమర్థమాగతో ఽసి త్వం కింతే మనసి వర్తతే। కథయస్వ మహాభాగ తత్సర్వం కథయామి తే॥

టీ॥ ఓనారదమహాముని ఇచ్చటికేలనేతెంచితివి నీమనంబున సంజేయు అభిప్రాయమున్నదో ఆభావమంతయు జెప్పుము దానికి బ్రత్యుత్తరమిచ్చెద.

నారదః॥ శ్లో॥ మర్త్యలోకేజనాస్సర్వే నానాక్లేశసమన్వితాః। నానాయోనిసముత్పన్నా పచ్యంతే పాపకర్మభిః॥ తత్కథంశమయేన్నాథ లఘూపాయేనతద్వద। శ్రోతుమిచ్ఛామితత్సర్వం కృపాస్తియదితే మయి॥

తా॥ ఇటులవచించెడి నారాయణమూర్తియొక్క వాక్కునునారద మహామునివిని ఓభగవంతుడా మానవలోకమునందు సకలజనులు నానాక్లేశములననుభవించుచు నానాయోనులయందుసంచరించుచు పాపకర్మములచే బాధపడుచున్నారు గాన అట్టిబాధలు మానవులకేప్రకారము శమింపునో అట్టియుపాయమును వచించుము దాని నేవినగోరియున్నాడను గాన ఓభగవంతుడా నీకునాయందు కృపయుండెనేని జెప్పుము.

శ్రీభగవానువాచ॥ శ్లో॥ సాధుపృష్టంత్వయావత్స లోకానుగ్రహకాంక్షయా। యత్కృత్వాముచ్యతేమోహాత్తచ్ఛృణుష్వవదామితే। వ్రతమస్తిమహాపుణ్యంస్వర్గమర్త్యేతుదుర్లభం। తవస్నేహాన్మయావత్స ప్రకాశః క్రియతేధునా। సత్యనారాయణస్యైవంవ్రతంసమ్యగ్విధానతః। కృత్వాసద్యస్సుఖంభుక్త్వాపరత్ర మోక్షమాప్నుయాత్ । తచ్ఛ్రుత్వాభగవద్వాక్యం నారదోమునిరబ్రవీత్॥

తా॥ ఇటులనారదుడు ప్రార్థించగా శ్రీమన్నారాయణమూర్తి ఓనారదమహామునీంద్రా లోకానుగ్రహము నందుజెడిజనులకు యేయుపాయముచే క్లేశములుశాంతిజెందునో అట్టినులభోపాయమును నేవినిపించెదవినుడు. ఓనారదమహామునీంద్రా మహాపుణ్యకరమైై మర్త్యలోకమునందును స్వర్గలోకమునందును దుర్లభమైనటి సత్యనారాయణవ్రతను నిపేర[illegible]నంబకుయొకవ్రతముగలదు, ఆవ్రతమును నీయందు స్నేహముచే బహిరంగము జేయుచున్నాను వినుము, ఆవ్రతమునుయధావిధిగానాచరించి సకలదుఃఖములనుపొందరి ఇహలోకమునందు సకలసుఖములననుభవించి పిదప మోక్షమును జెందుదురని నారాయణమూర్తిచే జెప్పబడినవాక్యము నారదమహామునివిని మరలప్రశ్నజేసినవాడాయెను.

నారదః॥ శ్లో॥ కింఫలంకించిదానంచ కృతంకేనైతద్వ్రతం। తత్సర్వంవిస్తరాద్బ్రూహి కదాకార్యంహితద్వ్రతం॥

తా॥ ఓభగవంతుడా ఇప్పుడునీచేజెప్పబడినవ్రతఫలమెట్టిది దాని విధానమెట్టిది యీవ్రతంబుపూర్వమెవరిచే జేయబడినది మరియునీవ్రతంబు నేకాలంబునందుజేయవలయు నీటినన్నిటిని సవిస్తరంబుగ జెప్పుమని ప్రా

నిత్యంబభ్రామభూతలే। దుఃఖితం బ్రాహ్మణం దృష్ట్వా భగవాన్ బ్రాహ్మణప్రియః। వృద్ధబ్రాహ్మణరూపస్తం పప్రచ్ఛ ద్విజమాదరాత్। కిమర్థం భ్రమసే విప్ర మహీం నిత్యం సుదుఃఖితః। తత్సర్వం శ్రోతుమిచ్ఛామి కథ్యతాం ద్విజసత్తమ॥

తా॥ ఓ ఋషులారా నీవ్రతము పూర్వమందెవరిచే నాచరింపబడినదో దానిని జెప్పుచున్నాను వినుఁడు. రమ్యమగు కాశీపట్టణమందు విశేషదరిద్రుఁడగు నొక బ్రాహ్మణుఁడు గలఁడు ఆకలిదప్పి వీటిచే మిగుల వ్యాకులుఁడై నిత్యము భూమియందు సంచరించుచుండగా దుఃఖితుఁడగు బ్రాహ్మణుని వీక్షించి శ్రీమన్నారాయణమూర్తి బ్రాహ్మణులయందు వాత్సల్యముగలవాఁడు గాన వృద్ధబ్రాహ్మణరూపము నంగీకరించి ఆ బ్రాహ్మణునికి ప్రత్యక్షమయి ఓయి బ్రాహ్మణుఁడా విశేషదుఃఖముగలవాఁడవై యెందుకొఱకు భూమియందు సంచరించుచున్నావో దానినంతయు వినఁగోరుచున్నాను గాన జెప్పుమా అని ఆదరణచే భగవంతుఁడు పలికినవాఁడాయెను.

బ్రాహ్మణః శ్లో॥ బ్రాహ్మణోఽతి దరిద్రోఽహం భిక్షార్థం వై భ్రమే మహీం। ఉపాయం యది జానాసి కృపయా కథయ ప్రభో॥

తా॥ ఇట్టుల భగవంతుఁడగు నారాయణమూర్తియొక్క వాక్యము విని నేను అతిదరిద్రుఁడు గాన భిక్షార్థము నీ భూమియందు తిరుగుచున్నాను గాన దీనికి యేదయిన యుపాయము దెలిసిన కృపచే నానతీయవలయునని బ్రాహ్మణుఁడు వచించె.

వృద్ధబ్రాహ్మణః శ్లో॥ సత్యనారాయణో విష్ణుర్వాంఛితార్థఫలప్రదః। తస్య త్వం పూజనం విప్ర కురుష్వ వ్రతముత్తమం। యత్కృత్వా సర్వదుఃఖేభ్యో ముక్తో భవతి మానవః। విధానంచ వ్రతస్యాపి విప్రాయాభాష్య యత్నతః। సత్యనారాయణో వృద్ధస్తత్రైవాంతరధీయత। తద్వ్రతం కరిష్యామి యదుక్తం బ్రాహ్మణేన వై। ఇతి సంచిన్త్య విప్రోఽసౌ రాత్రౌ నిద్రాం న లబ్ధవాన్। తతః ప్రాతః సముత్థాయ సత్యనారాయణవ్రతం। కరిష్య ఇతి సంకల్ప్య భిక్షార్థమగమద్ద్విజః। ఏకస్మిన్నేవ దినే విప్రః ప్రచురం ద్రవ్యమాప్తవాన్। తేనైవ బంధుభిస్సార్థం సత్యస్యవ్రతమాచరేత్। సర్వదుఃఖవినిర్ముక్తస్సర్వసంపత్సమన్వితః। బభూవ స ద్విజశ్రేష్ఠో వ్రతస్యాస్య ప్రభావతః। తతః ప్రభృతి కాలంచ మాసి మాసి వ్రతం కృతం। ఏవం నారాయణస్యేదం వ్రతం కృత్వా ద్విజోత్తమః। సర్వపాపవినిర్ముక్తో దుర్లభం మోక్షమా

ర్త్తవాన్। వ్రతమస్య యదా విప్ర పృథివ్యాం సంచరిష్యతి। తదైవ సర్వదుఃఖం చ మనుజస్య వినశ్యతి। ఏవం నారాయణేనోక్తం నారదాయ మహాత్మనే। మయా తత్కథితం విప్రాః కిమన్యత్కథయామి వః॥

తా॥ ఓ బ్రాహ్మణుడా నీవడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తరమును జెప్పుచున్నానని వృద్ధబ్రాహ్మణరూపుడయిన నారాయణమూర్తి చెప్పందొడంగె. సత్యనారాయణుడను పేరుగల విష్ణువె వాంఛితార్థములను యిచ్చువాడుగాని మనుష్యుడు యీవ్రతమును ఆచరించిన దుఃఖములచే విడువబడునో అట్టి సత్యనారాయణవ్రతము నీవు చేయుము అని ఆవ్రతముయొక్క విధానమంతయు బ్రాహ్మణునికి వచించి పిదప సత్యనారాయణరూపుడగు వృద్ధబ్రాహ్మణుడు అచ్చటనే అంతర్ధానమును జెందెను.

పిదప బ్రాహ్మణుడు వృద్ధబ్రాహ్మణరూపుడగు నారాయణునిచే జెప్పంబడిన వ్రతమునాచరించుటకు యత్నించి నారాత్రి నిదురనువడలి యేకాగ్రచిత్తుడై ప్రాతఃకాలము లేచి సత్యనారాయణవ్రతము జేయ నుపక్రమించి ఆవ్రతము పరిపూర్తముగ నడచుటకై ధనార్జనము సందాశక్తిగలవాడై సంచరించగా ఆదినమున దేవిశేషద్రవ్యమునార్జించి బంధువులను తానును నేకమై సత్యనారాయణవ్రతంబును జేసి ఆవ్రతమాహాత్మ్యమువలన సర్వదుఃఖంబులను పోగొట్టుకొనినవాడై సర్వసంపదగలవాడాయెను అదిమొదలు ఆ బ్రాహ్మణుడు ప్రతిమాసమందును సత్యనారాయణవ్రతమును జేసి సర్వపాపనివృత్తిగలవాడయి దుర్లభమగు మోక్షమును సదా జెందెను గాన భూమియందును ఏమనుజుడు యెప్పుడీవ్రతమును ఆచరించునో అప్పుడే సర్వదుఃఖములును నశించును అటుల నారాయణమూర్తి నారదమహామునికి వచించె ఇటుల నారాయణునిచే జెప్పంబడినది శౌనకాదిమహామునులారా మీకు నే వచించితి మరియొక ప్రశ్న చేసితిరేని దాని వచించెద.

ఋషయ ఊచుః। శ్లో॥ తస్మాద్విప్రాన్మునే శ్రుత్వా కేన పృథివ్యాం చరితం మునే। తత్సర్వం శ్రోతుమిచ్ఛామః శ్రద్ధాస్మాకం ప్రజాయతే।

తా॥ ఇటు నీమాటలు వచించ పిదప శౌనకాదిమహామునులు ఓ సూతపురాణికుడా ఆబ్రాహ్మణునివలన వినబడి భూమియందెవరిచే నాచరింపబడినదో దానిక్రమమంతయు శ్రద్ధతో వినగోరుచున్నారము గాన జెప్పవలయునని ఋషులడిగినవారైరి.

సూతః॥ శ్లో॥ శ్రూయతాం మునయస్సర్వే వ్రతం యేనకృతంభువి। యేక దాసద్విజవరో యథావిభవవిస్తరైః। బంధుభిస్స్వజనైస్సార్థం వ్రతంకర్తుం సముద్యతః। ఏతస్మిన్నంతరేకాలే కాష్ఠక్రేతా సమాగమత్। బహిఃకాష్ఠం చసంస్థాప్యవిప్రస్యగృహమాయయౌ। తృష్ణయాపీడితాత్మాచదృష్ట్వావిప్రకృతంవ్రతం। ప్రణిపత్యద్విజంప్రాహకిమిదంక్రియతేత్వయా। కృతేకింఫలమాప్నోతి విస్తరాద్వదమేప్రభో॥

తా॥ ఓ మునులారా భూమియందు నీవ్రతము యెవరిచే జేయంబడెనో ఆ బ్రాహ్మణుడు విభవానుసారముగ బంధువులతో స్వజనులతో గూడిన వ్రతమును జేయ నుద్యుక్తుడైన వాడాయెనో అట్టికాలమునందే ఒకానొక కట్టెలనమ్మువాడు ఆ బ్రాహ్మణునిగృహమునకు వెలుపల కట్టెలమోపునునిచ్చి దప్పిచే బాధింపబడుచు బ్రాహ్మణుని గృహములోనికిరిగి యాబ్రాహ్మణునిజూచినమస్కరించి ఓ స్వామీ నీచేజేయంబడువ్రతమెట్టిది దీనిని చేసిన నేఫలముగలుగు దీనిని సవిస్తరముగ జెప్పుమో స్వామీయని అడిగిన వాడాయెను

విప్రః॥ శ్లో॥ సత్యనారాయణస్యేదం వ్రతంసిద్ధేప్సితప్రదం। తస్యప్రసాదేనసర్వంధనధాన్యాదికంమహత్। తస్మాదేతద్వ్రతంజ్ఞాత్వా కాష్ఠక్రేతాతిహర్షితః। పపౌజలప్రసాదంచభుక్త్వాసనగరంయయౌ। సత్యనారాయణందేవం మనసాయిత్యచింతయత్। కాష్ఠవిక్రయతోగ్రామే ప్రాప్యతే చాద్యయద్ధనం। తేనైవసత్యదేవస్యకరిష్యేవ్రతముత్తమం। ఇతిసంచింత్యమనసా కాష్ఠంధృత్వాతుమస్తకే। జగామనగరేరమ్యేధనినాంయత్రసంస్థితిః। తద్దినేకాష్ఠమూల్యంచద్విగుణంప్రాప్తవానసౌ। తతఃప్రసన్నహృదయస్సుపక్వంకదలీఫలం। శర్కరాఘృతదుగ్ధంచగోధూమస్యచచూర్ణకం। కృత్వైకత్రసపాదంచ గృహీత్వాస్వగృహంయయౌ। తతోబంధూన్సమాహూయ చకారవిధినావ్రతం। తద్వ్రతస్యప్రభావేనధనపుత్రాన్వితోభవత్। ఇహలోకేసుఖంభుక్త్వా చాంతేసత్యపురంయయౌ॥

తా॥ ఓ కాష్ఠములవిక్రయించువాడా యీవ్రతము సత్యనారాయణవ్రతమనంబడు నిదిసర్వాభీష్టములనునొసంగు యీవ్రతానుష్ఠానముచే నాకు సమస్తమగు ధనధాన్యసంపత్తుగలిగినదని బ్రాహ్మణుండుజెప్పగా ఆ బ్రాహ్మణునివలన నీవ్రతమహిమను కట్టెలనమ్మువాడువిని తెలుసుకొని మిక్కిలిసంతోషముగలవాడయి నీరుగోలిప్రసాదంబునుభుజించి నిజనగరంబున

కువెళ్ళి సత్యనారాయణస్వామిని మనసా ధ్యానించుచు కాష్ఠవిక్రయమువలన యంతధనములభ్యమగునో నాధనముచే సత్యనారాయణవ్రతము చేతామని సంకల్పించి మనస్సునందాలోచించినవాడయి కాష్ఠభారమునుశిరస్సుయందుంచుకొని పట్టణమునందు యెక్కడ ధనికులుందురో అక్కడికి వెళ్ళి యాకాష్ఠభారమును విక్రయించగా ద్విగుణితధనమును జెందినవాడాయెను. అనంతరమునందు నిర్మలమగు మనముగలవాడు బాగుగపండిన అరటిపండ్లు శర్కర, నెయ్యి, పాలు, గోధుమపిండి వీటినన్నిటినిసంపాదించుకొని తనగృహమునకుప్రవేశించి బంధుజనులతో గూడుకొనినవాడయి యథావిధిగా నీవ్రతమునునాచరించెను. ఆమహాత్మ్యమున ధనము పుత్రులు వీటితోగూడినవాడై యిహలోకమునందు సుఖముననుభవించి అంత్యమందు సత్యలోకమునకు వెళ్ళినవాడాయెను.

రెండవయధ్యాయము—

ముగిసెను.

శ్రీ శోభన గ్రంథాలయము
తెలప్రోలు.



విచారయన్। తేనాజ్ఞప్తదూతాస్తేఽపి చ నగరం యయుః। తస్మాద్దేశం
వణిక్పుత్రం సమాదాయ గతో హి సః। దృష్ట్వా తం సుందరం బాలం వణిక్పుత్రం
గుణాన్వితం। జ్ఞాతిభిర్బంధుభిస్సార్ధం పరితుష్టేన చేతసా॥ దత్తవాన్సాధు
పుత్రాయ కన్యాం విధివిధానతః। తతో భాగ్యవశాత్తేన విస్మృతం వ్రతముత్త
మం। వివాహసమయే తస్యా స్తేన రుష్టోఽభవత్ప్రభుః॥ ౨౬॥ తతః కాలేన నియతో
నిజకర్మవిశారదః వాణిజ్యార్థం తతశ్శీఘ్రం జామాత్రా సహితో వణిక్॥
రత్నసారపురే రమ్యే గత్వా సింధుసమీపతః। వాణిజ్యమకరోత్సాధుర్జామా
త్రా శ్రీమతా సహ॥ ౨౭॥ తౌ గతౌ నగరే రమ్యే చంద్రకేతోర్నృపస్య చ। ఏతస్మిన్
నేవ కాలే తు సత్యనారాయణః ప్రభుః॥ భ్రష్టప్రతిజ్ఞమాలోక్య శాపం తస్మై
ప్రదత్తవాన్। దారుణం కఠినం చాస్య మహద్దుఃఖం భవిష్యతి॥ ఏతస్మిన్ది
వసే రాజ్ఞో ధనమాదాయ తస్కరః। తత్రైవ చాగతశ్చోరో వణిజౌ యత్ర సం
స్థితౌ॥ ౨౮॥ తత్పశ్చాద్ధావకాన్దూతాన్ దృష్ట్వా భీతేన చేతసా । ధనం సం
స్థాప్య తత్రైవ స తు శీఘ్రమలక్షితః॥ తతో దూతాస్సమాయాతా యత్రాస్తే
సజ్జనో వణిక్। దృష్ట్వా నృపధనం తత్ర బద్ధ్వానీతౌ వణిక్సుతౌ॥ హర్షే
ణ ధావమానాశ్చ ప్రోచుర్నృపసమీపతః। తస్కరౌ ద్వౌ సమానీతౌ విలోక్యా
జ్ఞాపయ ప్రభో। రాజ్ఞాజ్ఞప్తాస్తతశ్శీఘ్రం దృఢం బద్ధ్వా తు తావుభౌ। స్థాపి
తౌ ద్వౌ మహాదుర్గే కారాగారేఽవిచారతః॥ ౩౦॥ మాయయా సత్యదేవస్య న
శ్రుతం కైస్తయోర్వచః। అతస్తయోర్ధనం రాజ్ఞా గృహీతం చంద్రకేతునా॥
తచ్ఛాపాచ్చ తయోర్గేహే భార్యా చైవాతిదుఃఖితా। చోరేణాపహృతం సర్వం
గృహే యచ్చ స్థితం ధనం। ఆధివ్యాధిసమాయుక్తా క్షుత్పిపాసాతిదుఃఖితా। అ
న్నచింతాపరా భూత్వా బభ్రామ చ గృహే గృహే॥ కలావతీ తు కన్యాపి బ
భ్రామ ప్రతివాసరం। ఏకస్మిన్దివసే జాతా క్షుధార్తా ద్విజమందిరం। గత్వా
ఽపశ్యద్వ్రతం తత్ర సత్యనారాయణస్య చ ॥ ౩౪॥ ఉపవిశ్య కథాం శ్రుత్వా వరం
ప్రార్థితవత్యపి। ప్రసాదభక్షణం కృత్వా యయౌ రాత్రౌ గృహం ప్రతి।
మాతా కలావతీం కన్యాం కథయామాస ప్రేమతః । పుత్రి రాత్రౌ స్థితా కుత్ర కిం తే
మనసి వర్తతే। కన్యా కలావతీ ప్రాహ మాతరం ప్రతి సత్వరం। ద్విజాలయే వ
తం మాతర్దృష్టం వాంఛితసిద్ధిదం॥ తచ్ఛ్రుత్వా కన్యకావాక్యం వ్రతం కర్తుం
సముద్యతా । సా ముదా తు వణిగ్భార్యా సత్యనారాయణస్య వై॥ వ్రతం చ
క్రే సైవ సాధ్వీ బంధుభిస్స్వజనైస్సహ । భర్తృజామాతరౌ క్షిప్రమాగచ్ఛే
తాం స్వమాశ్రమం॥ అపరాధం చ మే భర్తుర్జామాతుః క్షంతుమర్హసి

సీ॥ వ్రతేనానేన తుష్టోసౌ సత్యనారాయణః ప్రభుః॥ ౪౦॥ దర్శయామాసస్వ ప్నంహి చంద్రకేతుం నృపోత్తమం। బందినౌ మోచయ ప్రాతర్వణిజౌ నృపస త్తమ। దేయం ధనం చ తత్సర్వం గృహీతం యత్త్వయాధునా। నోచేత్త్వాం నాశ యిష్యామి సరాజ్యధనపుత్రకం॥ ౪౧॥ ఏవమాభాష్య రాజానం ధ్యానగమ్యోభవ త్ప్రభుః। తతః ప్రభాతసమయే రాజా చ స్వజనైస్సహ। ఉపవిశ్య సభామధ్యే ప్రాహ స్వప్నం జనం ప్రతి। బద్ధౌ మహాజనౌ శీఘ్రం మోచయిత్వా మహాజనౌ। స మానీయ నృపస్యాగ్రే ప్రాహుస్తే వినయాన్వితాః। ఆనీతౌ ద్వౌ వణిక్పుత్రౌ ముక్తౌ నిగళబంధనాత్। తతో మహాజనౌ నత్వా చంద్రకేతుం నృపోత్తమం। స్మ రన్తౌ పూర్వవృత్తాంతం నోచతుర్భయవిహ్వలౌ। రాజా వణిక్సుతౌ వీక్ష్య వ చః ప్రోవాచ సాదరం॥ దేవాత్ప్రాప్తం మహద్దుఃఖ మిదానీం నాస్తి వై భయం ప్రభాతే నిగళత్యాగం క్షౌరకర్మాద్యకారయత్॥ వస్త్రాలంకారకం దత్వా పరితోష్య నృపశ్చ తౌ। పురస్కృత్య వణిజౌ తౌ వచసాతోషయద్భృశం॥ ౪౨॥ పురానీతంతు యద్ద్రవ్యం ద్విగుణీకృత్య దత్తవాన్। ప్రోవాచ తౌ తతో రాజ గచ్ఛసాధో నిజాశ్రమం। రాజానం ప్రణిపత్యాహ గంతవ్యం త్వత్ప్రసాదతః॥

టీ॥ ఓప్రియురాలా సీవ్రతము చిన్నదాని వివాహకాలమందు చేతా మని భార్యనూరడించి పట్నంబునకు వెళ్ళెను అనంతరమందు కళావతియను కన్య తండ్రియొక్క గృహమందు వృద్ధిపొందుచుండగా ఆకన్యను తండ్రి జూచి పట్నమందుండు స్నేహితులతో గూడనాలోచించినవాడై కన్యావివాహము బుద్ధిమంతుని విచారించుమా అని ఒకానొక దూతను శీఘ్రంబున బంపెను అతనిచే నాజ్ఞాపితుడగు దూత కాంచననగరంబునకు వెళ్ళి ఆపట్నమునుంచి వ కన్నైశ్యకుమారుని బిలుచుకవచ్చినవాడాయెను సకుంవచ్చిన సుందరుడను శీలుడును మంచిగుణముగలవాడునునైన వయిశ్యకుమారుని జూచి జ్ఞాతు లతోడను గూడి సంతోషముగనా సాధువు ఆకుమారునికి యాకన్యనిచ్చి యథావిధిగ పాణిగ్రహణము చేయించెను అనంతరము ఆభాగ్యమువలన ఆకన్య యొక్క వివాహసమయమందు వ్రతంబును మరచినవాడాయెను దానిచే నా రాయణమూర్తికి కోపించినవాడాయెను యనంతరము కొంతకాలము జరిగిన పిదప నిజకర్మవశంబుచే బేరమునిమిత్తము శీఘ్రముగ నల్లునితోగూడి చంద్ర కేతుడను రాజకుమారుని నివాసమగు రత్నసానుపురమునకుజని సముద్రతీర మందు ధనికుడగు నల్లునితోగూడి చంద్రకేతుడను రాజకుమారుని నివాసమ గు రత్నసానుపురమునకుజని సముద్రతీరమందు ధనికుడగు నల్లునితోగూడ

నా సాధువు ఘోరమును జేయుచుండెను అట్టికాలమందు సత్యనారాయణస్వామి మిధ్యప్రతిజ్ఞుడగు సాధువును జూచి దారుణములు కఠినములగు గొప్పదుఃఖములు గలుగునని సాధువను వైశ్యునికి శాపమిడినవాడాయెను.

పిదప నాదినమునందే ఒకానొక చోరుడు రాజుయొక్క ధనమును దీసుకొని యేసవైశ్యులుండరో అక్కడికి వచ్చిన వెంట వచ్చు దూతలచూచి భయపడి ఆవైశ్యుడుండు చోట ధనమునుంచి ఆచోరుడు కనపడక దాగినవాడాయెను. అనంతరము యెక్కడ సజ్జనుడగు కోమటియుండెనో అచ్చటికి దూతలువచ్చి వానిబంధించి పిదప సంతోషముతో రాజువద్దకిజని రాజును వీక్షించి ఓరాజా యిద్దరుదొంగలను తీసుకవచ్చినాము వీరినిజూచి ఆజ్ఞ ఇవ్వవలయునని ప్రార్థించిరి. అనంతరము రాజుచే నాజ్ఞాపితులై ఆయిద్దరిని దృఢముగబంధించి మిక్కిలి భయంకరమగు కారాగృహమునందు నిలిపినవారై అటుపిమ్మట చంద్రకేతుమహారాజు ఆవైశ్యులధనమునంతయు దీసుకొనినవాడాయెను. పిదప ఆసత్యనారాయణస్వామి శాపమువలన గృహమందు భార్యసహా దుఃఖితురాలాయెను. మఱియు చోరులచే గృహమునందుండు ధనమపహరింపబడెను ఆవైశ్యునిభార్య మనోవ్యథచేతను వ్యాధులచేతను బాధితురాలును ఆకలిదప్పి వీటిచే అతిదుఃఖితురాలును అన్నములేకనే చింతతో గూడినదై ప్రతిగృహమునకు తిరుగుచుండుటయే గాక కలావతియును కుమార్తెయునగా నటువలెనే తిరిగినదాయెను, పిదపనొకదివసమునందు ఆకలిచే బాధితురాలై తనమందిరమునుంచి బయలువెడలిరాగా నొకస్థలమందు సత్యనారాయణవ్రతము జేయుచుండనా వ్రతమును జూచి నా కథను సవివరమును గోరి ప్రసాదమును భక్షించి రాత్రి గృహమునకు వచ్చెను. ఇటులవచ్చిన కలావతితల్లిజూచి ప్రియముచే ఓకూతురా రాత్రియెచ్చటనుంటివి నీమనస్సునందుండినదియేమి అనితల్లి అడుగగా ఓతల్లీ ఒకానొక బ్రాహ్మణగృహమునందు కోరినకోరికలనిచ్చు వ్రతము జేయుచుండగా నదిజూచుచుంటినని పలికెను. ఆ వాక్యమును వినితల్లియైన లీలావతివిని సంతోషముతో సత్యనారాయణవ్రతమును జేయనుద్యుక్తురాలై బంధువులు స్వజనులు వీరలతో గూడి వ్రతమును జేసి ఓస్వామీ నాథుడును నల్లుడును శీఘ్రముగ గృహమునకు రావలయు నాథునియొక్క అపరాధమును అల్లునియొక్క అపరాధమును క్షమించవలయునని స్తోత్రము జేయగా నారాయణమూర్తి యీవ్రతముచే సంతోషించి చంద్రకేతుమహారాజునకు స్వప్నమునందు దర్శనమిచ్చి ఓ చంద్రకే

కూడా కారాగృహమునం దుంచబడిన వైశ్యులను విడుదల జేయుము నీచే గ్రహింపబడిన వారిధనమునివ్వుము అటులనివ్వకున్న నీరాజ్యము ధనము సుతులు వీర్ల చేయుంచుకు నిన్ను నశింప జేయుచున్నానని నారాయణమూర్తి రాజునకునుడివి అంతర్ధానమాయెను. అనంతరము ప్రాతఃకాలమునందు రాజుస్వజనులతోఁగూడి సభామధ్యమందు గూర్చున్నసమయమందు తనకుగలిగినస్వప్నమును జెప్పి బంధింపబడియుండు మహాత్ములగు నా వైశ్యపుత్రులను శీఘ్రముగవిడుపించమనిచెప్పిన రాజువాక్యమును దూతలాలకించి మహాపురుషులగు వైశ్యులనువిడిపించి విశేషవినయముతోఁగూడినవారై వైశ్యులకు వేయబడినసంకెళ్ళనువదలించి రాజుయెదుటనిలిపిరి. అనంతరము మహాజనులగు వైశ్యులు చంద్రకేతు మహారాజునకు నమస్కరించి పూర్వవృత్తాంతమును దలచుచు భీతిచే నేమియు బలుకనివారైరి. రాజున్న వారలనుజూచి శాంతమును వహించి దైవవశమువల్ల యీదుఃఖము సంభవించినది, ఇపుడు మీకేమి భయములేదని పూరడించి క్షౌరకర్మజేయించి వస్త్రాలంకారములనుయిచ్చి సంతోషింపజేసి వైశ్యులనుముందుంచుకొనిన సాదర మాటలచే సంతోషమునుకలుగజేసి పూర్వము తనచేగ్రహింపబడినధనమునకు ద్విగుణమునిచ్చి ఓసాధువు నీయాశ్రమమునకు వెళ్ళుమని శెలవిచ్చిన నారాజునకు నమస్కరించి మీయనుగ్రహమువల్ల వెళ్ళెదమని శెలవుబొందినవారయిరి.

మూడవయధ్యాయము-

ముగిసెను.

శ్రీరస్తు.

శ్రీసత్యనారాయణవ్రతము.

చతుర్థోధ్యాయః.



సూతఉవాచ॥ శ్లో॥ యాత్రాన్తుకృత్వాసాధుర్మంగళాయనపూర్వికామ్ । బ్రాహ్మణేభ్యోధనందత్వా తదాతునగరంయయౌ॥౧॥ కియద్దూరే గతేసాధౌ సత్యనారాయణఃప్రభుః। జిజ్ఞాసాంకృతవాన్సాధోః కిమస్తితవనౌస్థితం॥ తతోమహాజనౌమత్తౌ హేలయాచప్రహస్యవై। కథంపృచ్ఛసిభోదండిన్ ముద్రాంనేతుంకిమిచ్ఛసి॥ లతాపత్రాదికంచైవ వర్తతేతరణౌమమ। నిష్ఠురంచవచశ్శ్రుత్వా సత్యంభవతుతేవచః। ఏవముక్త్వాగతశ్శీఘ్రందండీతస్య సముద్రతః॥ కియద్దూరేతతోగత్వా స్థితస్సింధుసమీపతః॥ గతేదండినిసాధుశ్చ కృతనిత్యక్రియస్తదా। ఉత్థితాంతరణీందృష్ట్వా విస్మయంపరమంయయౌ॥ దృష్ట్వాలతాదికంచైవ మూర్ఛితోన్యపతద్భువి। లబ్ధసంజ్ఞోవణిక్పుత్ర స్తతశ్చింతాన్వితో౽భవత్॥౭॥ తదాతుదుహితుఃకాంతో వచనంచేదమబ్రవీత్। కిమర్థంక్రియతేశోకః శాపోదత్తశ్చదండినా। శక్యతేతేనసర్వంహి కర్తుంచాత్రనసంశయః। అతస్తచ్ఛరణంయామో వాంఛితార్థోభవిష్యతి॥ జామాతుర్వచనంశ్రుత్వా తత్సకాశంగతస్తదా దృష్ట్వాచదండినంభక్త్యా నత్వాప్రోవాచసాదరం

౧౦॥ కుతస్త్వచాపరాధం మే యదుక్తం తవసన్నిధౌ। ఏవం పునః పునర్నత్వా మహాశోకాకులోఽభవత్॥ ప్రోవాచవచనం దండీ విలపన్నవిలోక్యచ। మారోదీః శృణుమద్వాక్యం మమపూజాబహిర్ముఖ॥ మమాజ్ఞయాచ దుర్బుద్ధే లబ్ధం దుఃఖం ముహుర్ముహుః। తచ్ఛ్రుత్వా భగవద్వాక్యం స్తుతికర్తుం సముద్యతః॥

తా॥ ఇటుల సాధువను వైశ్యుడు రాజుయొక్క అనుజ్ఞను పొందినవాడై మంగళాయనపూర్వకంబుగ ప్రయాణము జేసి బ్రాహ్మణులకు ధనమొసంగి తనఆశ్రమమునకు పోవుచుండగా సత్యనారాయణస్వామి త్రిదండిసన్న్యాసివేషధారియై ఓసాధు యేల చింత జేయుచున్నావు నీఓడయందు యేమియున్నదని యడుగగా నపుడు మహాజనులగు వైశ్యులు మదించినవారై విలాసముగ పరిహసించి ఓదండి యేమి యడుగుచున్నావు నావయందుండు ధనమును యపహరించుటకే యత్నించుచుంటివా అట్టిదేమియును లేదు మా ఓడయందు లతలు పాత్రలు మొదలయినవి యున్నవేగాని మరియొకటియును లేదు యనిపలుకగా ఆవాక్యమును వినినవాడయి ఆసన్న్యాసి ఓసాధువు నీవుచెప్పినవాక్యము సత్యము అవుగాకనిపలికి యాదండి శీఘ్రముగ కొంతదూరము వెళ్ళి సముద్రతీరమందు వసించినవాడాయెను. ఈప్రకారము దండి వెళ్ళినతరువాత సాధు నిత్యకృత్యములు దీర్చుకొనినవాడయి లేచి ఓడయందుండు లతాదికమును జూచి మూర్ఛితుడయి భూమియందు పడిన కొంతసేపటికి సొజ్ఞ పొందినవాడయి అనంతరము చింతను పొందినవాడాయెను. అప్పుడు అల్లుడు ఒకవాక్యమును పలికినవాడాయెను. ఓమామా యేలదుఃఖపడెదము దండిచే శాపమివ్వబడ్డది యాదండి సమస్తమును జేయశక్తిగలవాడు ఆవిషయమైసందేహము లేదుగాక యతని శరణమును పొందుదము కోరినకార్యములు కాగలవనిచెప్పుచున్న యల్లుని వాక్యమును విని యాసాధువు ఆదండి సమీపమునకు వెళ్ళి ఆదండినిజూచి భక్తిచేనాదరణపూర్వకముగ నమస్కరించి ఓస్వామి మీసన్నిధియందు యేమి అసత్యముగా పలుకబడినదో మా అపరాధమును క్షమింపుమాయని మాటిమాటికిని నమస్కారమును జేసినవాడై గొప్పశోకవ్యాకులుడై పరితపించుచున్న వైశ్యునిజూచి దుఃఖించకుమా నావాక్యమును వినుమా నాయొక్క పూజావిముఖుడవైనందున ఓదుర్బుద్ధిగలవాడా నాయొక్క ఆజ్ఞచే మాటిమాటికి నీకుదుఃఖము గలుగుచున్నదని జెప్పుచున్న భగవంతుని వాక్యమును విని వైశ్యుడు స్తోత్రముచేయ నుపక్రమించినవాడాయెను.

మును విని మిక్కిలిసంతోషముగలదయి సత్యనారాయణపూజను జేసి ఓకూతురా సాధువుయొక్క దర్శనమునకు వెళ్ళుదాము రాయని కోమార్తెను బిలచెను. ఇటుల బిలుచుచున్న తల్లివాక్యము విని తానును ఆసత్యనారాయణవ్రతమును జేసి సమాప్తిజెందించి ప్రసాదమును భుజించక నేతల్లితోకూడ ఆకలావతియనుకన్య భర్తనుగూర్చి వెళ్ళినదాయెను. అందుచే సత్యనారాయణుండు కోపించినవాడై భర్తను ఓడను ధనముతోకూడ నీటియందుముంచినవాడాయెను. తదనంతరము కలావతియనుకన్య తనభర్తనుగానక మిక్కిలి దుఃఖముచే రోదనము జేయుచు భూమియందుబడినకన్యకను ఓడను జూచి సాధువుభయయుక్తమైనమనముచే నిదియేమిఆశ్చర్యమని వచించినవాడాయెను. అచ్చటనుండు తీరవాసులు విశేషచింతగలవారైరి. అనంతరము లీలావతియనుకన్య వివశురాలై విశేషదుఃఖముచే విలపించి భర్తనుగూర్చి ఒకవాక్యమును బలికినదాయెను. ఓస్వామీయిప్పుడు నీయల్లుండు ఓడతోకూడ కనుబడకపోయెను. ఏదేవునివిలాసముచె అపహరింపబడెనో తెలియదు. సత్యనారాయణునియొక్క మహాత్మ్యమును తెలుసుకొన శక్తులెవరయిన చెప్పుచు విలపించగా దానిజూచి తల్లియగు లీలావతియును బంధుజనులసహానేకమైనా కన్యనుగట్టుకొని విశేషముగరోదనము చేసినవారాయెను. పిదప కలావతియనుకన్యక భర్తనాశించుటచే మిక్కిలి దుఃఖముగలదై పెనిమిటియొక్క పాదుకలనుగ్రహించి అనుగమనముచేయనుద్యుక్తురాలాయెను. ఇటులనుండు కన్యయొక్క చరిత్రమునుజూచి ఆ సాధువు భార్యతోకూడా అత్యంతశోకముచె సంతప్తుడై యామాయసత్యదేవునిదా, లేక సత్యదేవునియొక్క మాయచే నేనుభ్రమించితినాయని చింతించుచు అయినను మనము సత్యపూజను మనయొక్క శక్తికొలది జేయుదమని యందరిని బిలచి తనకోరికనందరికిని తెలియజేసి సత్యదేవుని మాటిమాటికి సాష్టాంగనమస్కారములు జేసినవాడాయెను, ఇటుల ప్రార్థించుచుండెడి సత్యదేవుడు వైశ్యునియొక్క భక్తివిధేయతనుగాంచి దీనపరిపాలకుడయిన సత్యదేవుండు కటాక్షించు వాత్సల్యముగలవాడుగాన సాధువునుగదుర్కొని పూజను గోపాలకులతో చెప్పెను. ఓసాధువా నీకన్యకనాప్రసాదసత్యదేవునిపూజించి అతని అనుగ్రహవచ్చెను గాన ఆకన్యయొక్క భర్త [illegible]డినవాడయి ఇహలోకమందున్నమునకు వెళ్ళి ప్రసాదమును భక్షించి [illegible]మునకు వెడలినవాడాయెనుండును. పిదప కలావతియనుకన్య తండ్రిని

శీఘ్రముగ గృహమునకు వెళ్లుము ఆలస్యము యెందుకు యని జెప్పుచున్న కన్యావాక్యమువిని సంతుష్టుడై సత్యదేవునియొక్క పూజను యథావిధిగా జేసి ధనము బంధువులు వీరలతోగూడ నిజగృహమునకు వెడలి పూర్ణిమయందును సంక్రాంతియందును సత్యనారాయణపూజనుజేసి ఇహలోకమందు సుఖమును యనుభవించి యంత్యమందు సత్యపురమునకు వెడలినవాడాయెను.

నా ల వ య ధ్యా య ము-

ము గి సె ను.

శ్రీ ర స్తు.

శ్రీ స త్య నా రా య ణ వ్ర త ము.

ప ౦ చ మో ధ్యా య ః

సూతఉవాచ॥ శ్లో॥ అథాన్యత్సంప్రవక్ష్యామి శృణుధ్వంమునిసత్తమాః। ఆసీత్తుంగధ్వజోరాజా ప్రజాపాలానతత్పరః॥ ౧॥ ప్రసాదంసత్యదేవస్యత్యక్త్వాదుఃఖమవాపసః। ఏకదావదనంగత్వా హత్వాబహునిధాన్ పశూన్॥ ఆసత్యవటమూలంచాదృష్ట్వాసత్యస్యపూజనం। గోపాఃకుర్వ సంతుష్టాభక్తియుక్తాస్స బాంధవాః॥ ...జ్ఞాదృష్ట్వాదుర్పేణ నగతా
నామునః। తతోగోపగణాస్సర్వే ప్రస
గత్వాం భుక్త్వాసర్వేయథేప్సితంతత
సనః॥ తస్యపుత్రశతంనష్టం ధన
పాసితంమమనిశ్చితం॥ అత

తువినిశ్చిత్య యయౌగోపాలసన్నిధౌ॥ తతోసౌసత్యదేవస్య పూజాంగోపగణై స్సహ। భక్తిశ్రద్ధాన్వితో భూత్వా చకారవిధినా నృపః॥ సత్యదేవప్రసాదేన ధనపుత్రాన్వితోభవేత్। ఇహలోకేసుఖంభుక్త్వా చాంతేసత్యపురంయయౌ॥ యయిదంకురుతేసత్య వ్రతంపరమదుర్లభం। శృణోతిచకథాంపుణ్యాం భక్తియుక్తఫలప్రదాం॥ ధనధాన్యాదికంతస్యభవేత్సత్యప్రసాదతః దరిద్రోలభతేవిత్తం బద్ధోయిచ్యేతబంధనాత్॥ భీతోభయాత్ప్రముచ్యేతస త్యమేవనసంశయః। ఈప్సితంచఫలంభుక్త్వాచాంతేసత్యపురంవ్రజేత్॥ ఇతివఃకథితంవిప్రాః సత్యనారాయణవ్రతం। యత్కృత్వాసర్వదుఃఖేభ్యోముక్తోభవతిమానవః॥ విశేషతఃకలియుగేసత్యపూజాఫలప్రదా। కేచిత్కాలంవదిష్యంతిసత్యమీశంతమేవచ। సత్యనారాయణంకేచిత్సత్యదేవందథాపరే। నానారూపధరోభూత్వాసర్వేషామీప్సితఃప్రదః॥ భవిష్యతికలౌసత్య వ్రతరూపీసనాతనః। యయిదంపఠతేనిత్యం శృణోతిమునిసత్తమాః। నిత్యంనశ్యంతిపాపాని సత్యదేవప్రసాదతః॥ ౧౬॥

తా॥ మునిశ్రేష్ఠులారా వేరొకకథను జెప్పుచున్నానువినుడు ప్రజల పాలించుటయందాశక్తిగల తుంగధ్వజుడనురాజొకండుగలడు అతడుస త్యదేవునియొక్క ప్రసాదమునుత్యజించి దుఃఖమును పొందినవాడయి ఒ కానొకసమయమునందు యుద్యానవనమునకు వెడలి అనేకవిధములగు పశు వులనుజంపి మిక్కిలిబడలి నచటనొకవటవృక్షమూలమునిల్చి దానిమూల మునిల్చి. దానిమూలయందు సంతుష్టులగుగోపకులు భక్తియుక్తులై బంధువు లతోగూడినవారయి సత్యపూజనుజేయుచుండగా నారాజు దానిచూచి నచటికరుగక గర్వముచే నమస్కారము చేయనివాడాయెను. అనంతరము సమస్తమగుగోపకులు ప్రసాదము రాజసన్నిధియందుంచి మరలివచ్చినవా రై యథేష్టముగ భుజించిరి నారాజు ప్రసాదమును త్యజించుటచె దుఃఖ మునుబొందినవాడాయెను. ఇటుల నారాజునకు నూర్గురు పుత్రశతమున్ను ధన ధాన్యము మొదలనునవినశించె పిదప రాజు సత్యదేవునిమహాత్మ్యముచేనా పుత్రపౌత్రధనాదులున్నశించె... నవనినిశ్చయించి గోపాలులసన్నిధికే

గూడిభక్తిశ్రద్ధలుగలవాడై యథా

...మముచే ధనము పుత్రులు వీరి

...ము ననుభవించి అంత్యమందు

...మిక్కిలిపుణ్యమగు సత్య

వ్రతమును జేయుచున్నారో భక్తియుక్తులై పుణ్యాకరమును ఫలప్రదమగు కథను వినుచున్నారో వారు సత్యదేవునికృపచే ధనధాన్యాదికమును బొందుచు దరిద్రుడు నీవ్రతమును జేసిన ధనధాన్య పుత్రపౌత్రాదిసంపత్తులను జెందు బద్ధుడు బంధనమువలన ముక్తుడగు భీతుడును భయమువలన విడువంబడి కోరినఫలమును అనుభవించినవాడయి అంత్యమందు సత్యపురమున కేగునో శౌనకాది మహామునులారా ఏవ్రతముచే మనుష్యుడు దుఃఖముక్తిగలవాడవునో అట్టి సత్యనారాయణవ్రతమును జెప్పితిని విశేషముగ కలియుగమందు సత్యపూజ ఫలప్రదయుగముసుండు కొందరు సత్యదేవుని కాలమనిన్ని కొందరు సత్యనారాయణుడనిన్ని కొందరు సత్యదేవుడనిన్ని జెప్పెదురు సత్యదేవుడు నానారూపముల ధరించి సమస్త జనులకు కోరికల నిచ్చువాడయి సత్యస్వరూపుడు కాగలడు గాన ఓ మునిశ్రేష్ఠులారా ఈ వ్రతమును నిత్యము యెవరు పఠింతురో యెవరువినుదురో వారిపాపములు సత్యదేవునికృపచే నశించుచున్నవని సూతుడు శౌనకాది మహామునులకు చెప్పినవాడాయెను.

ఇది శ్రీస్కాంధపురాణమునందలి రేవాఖండమునందుండు

సత్యనారాయణవ్రతకథ-

ముగిసెను.

శ్రీసత్యనారాయణసహస్రనామావళిప్రారంభః.

ఓం విశ్వస్మైనమః
విష్ణవేనమః
వషట్కారాయనమః
భూతభవిత్ప్రభవేనమః
భూతభృతేనమః
భూతకృతేనమః
భావాయనమః
భూతాత్మనేనమః
భూతభావనాయనమః
పూతాత్మనేనమః
పరమాత్మనేనమః
ముక్తానాంపరమాగతయేనమః
అవ్యయాయనమః
పురుషాయనమః
సాక్షిణేనమః
అక్షరాయనమః
యోగాయనమః
యోగవిదాంనేత్రేనమః
ప్రధానపురుషేశ్వరాయన...
నారసింహవపుషేనమః
శ్రీమతేనమః
కేశవాయనమః
పరమాత్మనేన...
పురుషోత్తమా...
సర్వస్మైన...
సర్వా...
శివా...

స్థాణవేనమః
భూతాదినిధయేనమః
అవ్యయాయనిధయేనమః
సంభవాయనమః
భావనాయనమః
భర్త్రేనమః
ప్రభవాయనమః
ప్రభవేనమః
ఈశ్వరాయనమః
స్వయంభువేనమః
శంభవేనమః
ఆదిత్యాయనమః
పుష్కరాక్షాయనమః
మహాస్వనాయనమః
అనాదినిధనాయనమః
ధాత్రేయనమః
విధాత్రేయనమః
ధాతురుత్తమాయనమః
అప్రమేయాయనమః
హృషీకేశాయనమః
పద్మనాభాయనమః
...రప్రభవేనమః
...కర్మణేనమః
...వేనమః
...ధమః

మహాబుద్ధయేనమః
మహావీర్యాయ
మహాశక్తయేన
మహాద్యుతయేన
అనిర్దేశ్యవపుషే
అమేయాత్మనేన
మహాద్రిధృతేన
మహేష్వాసాయ
మహీభర్త్రేన
శ్రీనివాసాయ
సతాంగతయేన
అనిరుద్ధాయన
సురానందా
గోవిందా
గోవిందాంపతయే
మరీచయేన
దమనా
హంసా
సుపర్ణా
భుజగోత్తమా
హిరణ్యనాభా
సుతపసే
పద్మనాభా
ప్రజాపతయే

అజాయనమః
దుర్మర్షణా
శాస్త్రే
విశ్రుతాత్మనేన
సురారిఘ్నేన
గురుతమాయగురవే
ధామ్నే
సత్యా
సత్యపరాక్రమా
నిమిషా
అనిమిషా
స్రగ్విణేన
వాచస్పతయే
ఉదారధియే
అగ్రగణ్యా
గ్రామణ్యా

ధరణీధరాయనమః
సుప్రసాదాయనమః
ప్రసన్నాత్మనేనమః
విశ్వధృశేనమః
విశ్వభుగ్విభవేనమః
సత్కర్త్రేనమః
సత్కృతాయనమః
సాధవేనమః
జహ్నవేనమః
నారాయణాయనమః
నరాయనమః
అసంఖ్యేయాయనమః
అప్రమేయాత్మనేనమః
విశిష్టాయనమః
శిష్టకృతేనమః
శుచయేనమః
సిద్ధార్థాయనమః
సిద్ధసంకల్పాయనమః
సిద్ధిదాయ
సిద్ధిసాధనాయన
వృషాహిణేనమ
వృషభాయన
విష్ణవేనమః
వృషపర్వణే

శుభజాయనమః
ధనుర్ధరాయనమః
వాగ్మినేనమః
మహేంద్రాయనమః
వసుధాయనమః
వసవేనమః
నైకరూపాయనమః
బృహద్రూపాయనమః
శిపివిష్టాయనమః
ప్రకాశనాయనమః
ఓజస్తేజోద్యుతిధరాయనమః
ప్రకాశాత్మనేనమః
ప్రతాపనాయనమః
ఋద్ధాయనమః
స్పష్టాక్షరాయనమః
మంత్రాయనమః
చంద్రాంశవే
భాస్కరద్యుతయే
...తాంశూద్భవాయనమః
...నేనమః

అనలాయనమః
శామఘ్నే
శామకృతే
శాంతాయ
శామాయ
శామప్రదాయ
ప్రథవేనమః
యుగాదికృతే
యుగావతారాయ
నైకమాయా
మహాశనాయనమః
అదృశ్యాయ
వ్యక్తరూపాయ
సహస్రజితే
అనంతరజితే
ఇష్టాయ

ప్రణదాయనమః
వానవానుశాయ
అపాన్నిధయే
అధిష్ఠనాయ
అప్రమత్తాయ
ప్రతిష్ఠితాయ
స్కంధాయ
స్కంధరాయ
ధుర్యాయ
వరదాయనమః
...ఘువాహనా

మహర్ధయేనమః
బుద్ధాత్మనే
మహాత్మా
గరుడధ్వజాయ
అతులా
శరభా
భీమాయ
సమయజ్ఞా
హవిర్హరయే
సర్వలక్షణలక్షణ్యాయ
లక్ష్మీపతేనమః
సమితింజయాయ
అక్షరా
రోహితా
మార్గా
హేతవే
దామో

సత్త్రేనమః
విక్రమే
గహనా
గుహా
వ్యవస్థాయ
వ్యవస్థానా
సంస్థానా
స్థానదా
ధ్రువాయ
పరర్ధయేనమః
పరమస్పష్టా
తుష్టాయ
పుష్టాయ
శుభేక్షణా

హిరణ్యగర్భాయనమః
శతఘ్నే
వ్యాప్తాయ
వాయవే
అధోక్షజా
ఋతవే
సుదర్శనా
కాలాయ
పరమేష్ఠినే
పరిగ్రహా
ఉగ్రాయనమః
సంవత్సరా
దక్షాయ
విశ్రామా
విశ్వదక్షిణా
విస్తారాయ
స్థావరా
స్థాణవే
ప్రమాణా
బీజాయావ్యయా
అర్థాయనమః
అనర్థాయ
మహాకోశా
మహాభోగా
మహాధనా
అనిర్విణ్ణా
స్థవిష్ఠాయ
అభువే
ధర్మయూపా
మహామఖాయనమః

నక్షత్రనేమయేనమః
నక్షత్రిణే
క్షమాయ
క్షామా
సమీహనా
యజ్ఞాయ
ఇజ్యాయ
మహేజ్యా
క్రతవే
సత్రాంగతనేనమః
సతాంగతనే
సర్వదర్శనే
విముక్తాత్మనే
సర్వజ్ఞాయ
జ్ఞానాయోత్తమా
సువ్రతా
సుముఖా
సూక్ష్మా
సుఘోషా
సుఖదా
సుహృతే
మనోహరా
జితక్రోధా
వీరబాహవే
విదారణా
స్వాపనా
స్వవశా
వ్యాపినే
నయికాత్మనేనమః
నయికకర్మకృతేనమః

వత్సరాయనమః
వత్సలాయనమః
వత్సినే
రత్నగర్భా
ధనేశ్వరా
ధర్మక్రుతేన
ధర్మగుప్తే
ధర్మిణె
సతేన
అసతేనమః
క్షరా
అక్షరా
అవిజ్ఞాతే
సహస్రా
విధాత్రేన
కృతలక్షణా
గభస్తినేన
సర్వసత్వహిత్తాయ
సింహాయ
భూతమహే
ఆదిదేవా
మహాదేవా
దేవేశాయ
దేవభృద్గురవే
ఉత్తరా
గోపతయే
గోప్త్రేనమః
జ్ఞానగమ్యా
పురాతనా
శరీరభూతభృతేనమః
భోక్త్రేనమః
కపీంద్రాయనమః
భూరిదక్షిణా
సోమపా
పురుజితే
పురుషసత్తమా
వినయా
జయాయ
సత్యసంధా
దశార్హాయ
సాత్వతాంపతయే
జీవాయ
వినయత్రేన
సాచిణె
ముకుందా
అమితవిక్రమా
అంభోనిధయే
అనంతాత్మనేన
మహోదధిశయా
అంతకాయ
అజాయనమః
మహార్హాయనమః
స్వాభావ్యాయన
జితామిత్రాయన
ప్రమోదనా
ఆనందా
నందనాయనమః
నందాయనమః
సత్యధర్మా
త్రివిక్రమాయనమః

మహర్షయేనమః
కపిలాచార్యాయనమః
కృతజ్ఞాయ
మేదినిపతయేనమః
త్రిపదా
త్రిదశాధ్యక్షా
మహాశృంగా
కృతాంకృతే
మహావరాహా
గోవిందాయనమః
సుషేణా
కనకాంగదినేన
గుహ్యాయ
గంభీరాయ
గహనా
గుప్తా
చక్రగదాధరాయ
వేధసేనమః
స్వాంగాయ
అజితాయనమః
కృష్ణాయ
దృఢా
సంకర్షణాయ
అచ్యుతా
వరుణా
వారుణా
వృక్షా
పుష్కరాక్షా
మహామనసే
భగవతేనమః

భగఘ్నేనమః
ఆనందినేనమః
వనమాలినే
హలాయుధా
ఆదిత్యా
జ్యోతిరాదిత్యా
సహిష్ణవే
గతిసత్తమా
సుధన్వే
ఖండపరశవే
దారుణాయనమః
ద్రవిణప్రదా
దివిస్పృశే
సర్వదృశే
వ్యాసా
వాచస్పతయే
అయోనిజా
త్రిసామ్నే
సామగాయ
సామ్నేయనమః
నిర్వాణాయ
భేషజా
భిషజేనమః
సన్యాసకృతే
శమాయ
శాంతాయ
నిష్ఠా
శాంతయే
పరాయణా
శుభాంగాయనమః

భూరివాసాయనమః
వాసుదేవాయ
సర్వాసునిలయా
అనలాయ
దర్పఘ్నే
దర్పదాయ
దృప్తాయ
దుర్ధరాయ
అపరాజితా
విశ్వమూర్తయే
మహామూర్తయేనమః
దీప్తమూర్తయే
అమూర్తిమతే
అనేకమూర్తయే
అవ్యక్తాయ
శతమూర్తయే
శతాననాయ
ఏకస్మైనమః
స్తవాయ
కామాయ
కిస్మైనమః
యస్మై
తస్మై
పదాయానుత్తమా
లోకబంధవే
లోకనాథా
మాధవా
భక్తవత్సలాయ
సువర్ణవర్ణా
హేమాంగాయనమః

వరాంగాయనమః
చందనాంగదినేన
వీరఘ్నే
విషమాయ
శూన్యా
ఘృతాశిషే
అచలా
చలాయ
అమానినేనమః
మానదాయనమః
మాన్యాయ
లోకస్వామినేనమః
త్రిలోకధృతే
సుమేధసే
మేధజా
ధన్యాయ
సత్యమేధసే
ధరాధరా
తేజోవృషా
ద్యుతిధరాయనమః
సర్వశస్త్రభృతాంవరా
ప్రగ్రహారాయ
నిగ్రహా
వ్యగ్రాయ
నైకశృంగా
గదాగ్రజా
చతుర్మూర్తయే
చతుర్బాహవే
చతుర్వ్యూహాయ
చతుర్గతయేనమః

చతురాత్మనేనమః
చతుర్భావాయ
చతుర్వేదవిదే
ఏకపదే
సమావర్తాయ
నివృత్తాత్మనే
దుర్జయాయ
దురతిక్రమాయ
దుర్లభాయ
దుర్గమాయనమః
దుర్గాయనమః
దురావాసా
దురారిఘ్నే
శుభాంగా
లోకసారంగా
సుతంతవే
తంతువర్ధనా
ఇంద్రకర్మణె
కృతకర్మణె
కృతాగమాయ
ఉద్భవాయనమః
సుందరా
సుందా
రత్ననాభా
సులోచనా
అర్కా
వాజసనిరపే
శృంగిణె
జయంతా
సర్వవిజ్జయనేనమః

సువర్ణబిందవేనమః
అక్షోభ్యా
సర్వవాగీశ్వరేశ్వరా
మహాహ్రదాయ
మహాగర్తా
మహాభూతా
మహానిధయే
కుముదా
కుందరా
కుందాయనమః
పర్జన్యాయనమః
పవనా
అనిలా
అమృతా
అమృతవపుయే
సర్వజ్ఞా
సర్వతోముఖా
సులభా
సువ్రతా
సిద్ధాయనమః
శత్రుజితే
శత్రుతాపనా
న్యగ్రోధోదుంబరా
అశ్వత్థా
చాణూరాంధనిషూదనా
సహస్రార్చిషే
సప్తజిహ్వా
సప్తదశే
సప్తవాహనా
అమూర్తయేనమః

అనఘాయనమః
అచింత్యా
భయకృతే
భయనాశనాయ
అనవే
బృహతే
కృశా
స్థూలా
గుణభృతే
నిర్గుణా
మహాతేనమః
అధృతా
స్వధృతా
స్వాస్యా
ప్రాగంశా
వంశవర్ధనా
భారభృతే
కథితా
యోగినే
యోగీశానమః
సర్వకామదా
ఆశ్రమా
శ్రమణా
క్షామా
సుపర్ణా
వాయువాహనా
ధనుర్ధరా
ధనుర్వేదా
దండాయ
దమయిత్రేనమః

దమాయనమః
అపరాజితా
సర్వసహా
నియంత్రే
నియమా
యమా
సత్వవతే
సాత్వికా
సత్యధర్మపరా
అభిప్రాయా
ప్రియార్హా
అర్హాయనమః
ప్రియకృతే
ప్రీతివర్ధనాయ
విహాయసగతయే
జ్యోతిషేనమః
సురుచయే
హుతభుగ్విభవే
రవయే
విరోచనా
సూర్యా
సవిత్రే
రవిలోచనా
అనంతహుతభుగ్భోక్త్రే
సుఖదా
నైకదా
అగ్రజా
అనిర్విణ్ణా
సదామర్షిణే
లోకాదిధిష్ఠాయనమః

అద్భుతాయనమః
సనాతనా
సనాతనమాయ
కపిలా
కనకమెఅవ్యయా
స్వస్తిదా
స్వస్తికృతే
స్వస్తినే
స్వస్తిభుజే
స్వస్తిదక్షిణా
అరౌద్రా
కుండలినే
చక్రిణేనమః
విక్రమనే
ఊర్జితశాసనా
శబ్దాతిగా
శబ్దసహః
శశిరా
శర్వరీకరా
అక్రూరా
పేలాయ
దక్షాయ
దక్షిణా
క్షమిణాంవరా
విద్వత్తమా
వీతభయా
పుణ్యశ్రవణకీర్తనా
ఉత్తారణా
దుష్కృతఘ్నే
పుణ్యాయ
దుస్వప్ననాశనా
వీరఘ్నేనమః
రక్షణాయనమః
శాంతా
జీవనాయ
పర్యవస్థితా
అనంతరూపాయ
అనంతయే
జితమన్యవే
భయాపహః
చతురశ్రాయనమః
గంభీరాతనే
విదిశా
వ్యాదిశా
దిశాయ
అనాగియేనమః
భూర్భువోలక్ష్మీః
సువీరాయ
రుచిరాంగదా
జననా
జనజన్మాదయె
భీమాయనమః
భీమపరాక్రమా
ఆధారానిలయా
ధాత్రేనమః
పుష్పహాసా
ప్రజాగరా
ఊర్ధ్వగా
సత్పథాచారా
ప్రాణనాథాయనమ

ప్రణవాయనమః
ప్రణాయ
ప్రమాణా
ప్రాణనిలయా
ప్రాణధృతే
ప్రాణజీవనా
తత్త్వాయనమః
తత్త్వవిదే
ఏకాత్మనే
జన్మమృత్యుజరాతిగా
భూర్భువస్స్వస్తాయ
తారాయనమః
సవిత్రే
ప్రపితామహా
యజ్ఞాయ
యజ్ఞపతయే
యజ్వనే
యజ్ఞాంగా
యజ్ఞవాహనా
యజ్ఞభృతే
యజ్ఞకృతే
యజ్ఞనేనమః
యజ్ఞభుజేనమః
యజ్ఞసాధనాయ
యజ్ఞాంతకృతే
యజ్ఞగుహ్యాయ
అన్నాయ
అన్నదాయ
ఆత్మయోనయే
స్వయంజాతా
వైఖానాయ
సామగా
దేవకీనందనా
స్రష్టేనమః
క్షితీశా
పాపనాశనా
శంకభృతే
నందకినే
చక్రిణే
శార్ఙ్గధన్వనే
గదాధరా
రథాంగపాణయే
అక్షోభ్యా
సర్వప్రహరణాయుధాయనమః

సత్యనారాయణవ్రతము.

సంపూర్ణము.

I

Sree Kris[illegible]

Rayabaram.

By

NANDIVADA JAGANNADHA KAVI,

[illegible]

FIRST EDITION 1,000 COPIES

D[illegible] Printing Works [illegible]

19[illegible]

Copy Right Registered] [Price As 10.

II

శ్రీ ర స్తు.

శ్రీరాధాగోపాలకృష్ణపరబ్రహ్మణేనమః,

శ్రీ కృష్ణునిరాయబారము హరికథ.

అనునీగ్రంథము.

సకల పండిత పామర భక్తజనంబుల కత్యంతోపయుక్తంబగునటుల

కృష్ణాజిల్లా ఏలూరు తాలూకాలోని

ముండూరు పురనివాసుండును

నాగులదేవునిపాడు గ్రామకరణీకుండును, హరికృపారస లబ్ధసహజ సరససంగీత

సాహిత్య కవితాసనాథుండును, నగు

నందివాడ జగన్నాథకవిచే రచింపఁబడి

ఏలూరు పురమందలి,

దుర్గాముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

మొదటికూర్పు 1,000 ప్రతులు.

1915

దీనివెల రు 0-10-0.

Copyright Registered.

IV

శ్రీ హరిదాసాగ్రేసరులకొక విజ్ఞాపనము.

—o—

తే॥ గీ॥ అమరశ్రీకృష్ణరాయబా, రమనునిట్టి
గ్రంథమునముప్పదారుకీ, ర్తనలరాగ
ములనునర్థానుగుణములై, వెలయఁగూర్చె
నం॥ జ॥ కవిహరిదాసులు, రంజిలంగ॥

మ॥ గరిమం గృష్ణుని రాయబారమను నీ
గ్రంథంబునన్ గ్రంథక
ర్తరుచుల్మించగనన్నికీర్తనలకున్
రాగాల పేళ్ళంతమం
దరు దారంగఁ గథార్థసూచకము నే
యం గూర్చు టేకాక యిం
దర యంబద్యము పేరుఁగూడనటు లే
యందించెనో కోర్కెకూడన్॥

ఇట్లు దాసజన విధేయుఁడు,
నందివాడ జగన్నాథకవి,
ఏతద్గ్రంథకర్త.

ఈగ్రంథమందు.

పద్యములు	101
ద్విపదలు	3
మంజరులు	80
కృతులు	36
వచనములు	60
గద్య	1

శ్రీ ర స్తు.

శ్రీరాధాగోపాలకృష్ణపరబ్రహ్మణేనమః.

శ్రీ కృష్ణనిర్యాణము హరికథ.

మొదటి భాగము.

శా॥ శ్రీకంఠాదిసురార్చితాంఘ్రియుగరా, జీవుండుగోపీవధూ
లోకానందకరుండుభీష్మకనుతా, లోలుండుశత్రువ్రజో
ద్రేకధ్వంసకరుండుఁ బాండవసుత, క్షేమంకరుండైనయా
శ్రీకృష్ణుండుదయన్ శుభంబులిడిర, క్షించున్సభాస్తారులన్॥

ఇష్టదేవతాభివందనము.

1 ఝంఝూటి రూపకము.

ప॥ నాకోర్కులఁ దీర్చుమయ్యా! నందకుమారా! కృష్ణయ్యా! ॥నా॥

అ॥ ప॥ ఏకాలమునీకరుణను। నేనయుటకై వినుతింతును॥ నా॥

మి॥ శ్రీకర! భూరికృపాకర! శ్రితశతపత్రదివాకర!
నీకృపచేనాతేకువ। నెగడునుసతంబు వేకువ॥ నా॥

చరణములు. ౬

1 నేనీపాప్రాపొందియును। లేనిపోనియిడుములను
బూనుటన్యాయంబగునా? ప్రోవకనిడుములడఁగునా?
మి॥ వైనతేయగమనా! వర। పల్లవీప్రసూనశరా।
దానవమదసంహారా! ద్వారకాపురీవిహారా! ॥ నా॥

2 ఎందటినీవేలుచున్న। నేమిచ్చిరి? వేల్పుమిన్న!
యందఱిలోనేనొకఁడను। నట్టులనన్నేలఁదగును
మి॥ నందివాడజగన్నాథ। నందిత! లక్ష్మీసనాథ!
నందియమందకబిఱబిఱ। నమస్తభువనాధీశ్వర! ॥ నా॥

3 పసిఁడినలువఁదాల్చువేల్ప ! రసికులెవరునిన్నుఁబోల్ప ?
వెసఁజేసెదనీభజనము । దోసఁగులెల్లఁదొలఁగించుము
మి॥ వసుధయందునరయనీకు । భజనకుసమమొకటిలేదు
కసటుఁబాపునిజముగనది । కలుషతూలఝంఝూటిది॥ నా॥

గణపతిస్తుతి.

2 బాగు ॥ త్ర్యశ్ర ॥

ప॥ భజింతుఁబిల్లారి! నిను । భవత్కరుణఁగోరి॥ భ॥
అ॥ ప॥ గజాస్యయిటురమ్మా! వి । ఘ్నములడంచిపొమ్మా॥ భ॥
మి॥ అజస్రంబుమునుగని । నందఱుఁబూజింతురటని॥
యజింతుమ్రొక్కెదువారిని । నవనిఁబ్రోచుదారవని॥ భ॥

చరణము. ౧

1 వంకరతుండంబువాడ । బెంకాయలఁదినువాడ!
శంకలేకనందివాడ । జగన్నాథుఁబ్రోచువాడ!
మి॥ యింకఁబ్రోవకీలాగు । నేలర! చేసెదుజాగు
వంచించునాయోగు। లడంచియొసంగుబాగు॥ భ॥

భారతీస్తుతి.

చ॥ కనికరమొప్పనాల్కపయిఁ, గ్రక్కునఁబీఠమువెట్టుమమ్మ! స
జ్జనులకుమూర్ఖచిత్తులకు, సంతసమిచ్చుమృదూక్తులిందునో
టనుబలికించుమమ్మ! ప్రకటంబగుభక్తిజొహారొనర్తుఁగై
కొనుమెదనమ్మితిన్నలువకొమ్మ! శుభాకృతివమ్మ! భారతీ!॥ 2

3 కల్యాణి॥ చతురశ్ర॥

ప॥ కరుణఁజూడుమమ్మ! నిన్నునమ్మితి
నిరంతరముసరోజసంభవుసతి ॥ క॥
అ॥ ప॥ వరశుకాంకసరగంధవీణా
సరసిజములుకరములఁగలజాణా! ॥ క॥
మి॥ శరచ్చంద్రచందనశరశారద
శరదశంకరాద్రికుందనారద

సురసరిత్ఫణీశహారపారద
సురుచిరాంగ! సత్కళావిశారద ! ॥క॥

చరణము 1.

1. సుందరద్విరేఫతుల్యవేణీ !
సుసైకతప్రతిమానశ్రోణీ !
బృందారకగణజ్యేష్ఠరాణీ !
ఘృణావనితదివౌకసశ్రేణీ !
మి॥ నందివాడజగన్నాథపోషిణి !
నవ్యదివ్యమణిమయప్రభూషిణి !
ఛందోమయమూర్తి మధురభాషిణి !
శాశ్వతస్వరూపిణి ! కల్యాణీ ! ॥క॥

వ॥ ఇట్లిష్టదేవతాభినందనం బాచరించి నాయుద్దిష్టమైనయొకపుణ్యచారిత్రంబు హరికథారూపంబుగ రచియింపందలంపూని యాలోచించు నెడ. 1

సీ॥ సర్వధారి, సంవత్సరాధికా
షాఢకృష్ణచతుర్థి, సౌమ్యవార
మున నాసఖుండైన, భోగరాజ్వేంకట
రామయ్యశర్మనా, ధామమునకు
వచ్చియిట్లనెనంది, వాడజగన్నాథ
కవివర్య ! నీవులో గడరచించి
నట్టిసీతావివా, హముగయోపాఖ్యాన
మాదియౌహరికథ, లార్యజనుల
తే॥ గీ॥ కమితమోదంబుఁ గూర్చెన, ట్లాచరింపు
మమరశ్రీకృష్ణరాయబా, రమనుచరిత
మనుచు నాతో వచించిన, హర్షమంద
డెందమానందనందను, నందుఁ జేర్చి॥ 3

పంచపాది.

మ॥ విమలఖ్యాతిఁ దనర్చు పంచమమహా, వేదంబనన్ గ్రాలు నాం
ధ్రమహాభారతకావ్యమం దభిరుచిన్, రాజిల్లునుద్యోగప
ర్వమునం దారయఁ గంద్వితీయమగు నా, శ్వాసంబునం దెల్ల సూ
క్తమగుం గృష్ణునిరాయబారమటు ద్రా, క్షాపాకమం దేనొన
ర్తు మహిం బండితులౌననన్ హరికథా, రూపంబుగా నిత్తరిన్॥ 4

4 శంకరాభరణము॥ చతురశ్ర॥

ప॥ శ్రీకృష్ణరాయబారము। సిరిఁ।
జేకూర్చు వినువారి। కే కాలము॥ శ్రీ॥

అ॥ ప॥ ఆకర్ణించుడీర, లందఱుఁ జెవులార
శ్రీకాంతుపదభక్తులారా! గురు,
సేవాసమాసక్తులారా! ని,
ర్వ్యాకులగుణయుక్తులారా! జీ,
వన్ముక్తులారా! శ్రీ॥

చరణములు. 2.

1. మొగలిఱేకునందు, ముండ్లున్నగతి నెందు
సొగసైన నుకవిత్వమందు। గణిం,
పఁగ నాకృతపైనఁ నొందు। విరి,
విగ వినుఁడు హరిచరితమిందుఁ। జేయు,
వీనులపండు॥ శ్రీ॥

2. పరాకు నెదమాని। భక్తి నెంతయుఁ బూని।
మురారిదివ్యకథనము। విని।
సిరుల్గాంచుడ సకలము। నఘయా।
ఘురాజిబిఱానరేము। శం।
కరాభరణము॥ శ్రీ॥



కథాప్రారంభము.

మంజరులు. 2

జనమేజయునకు వైశంపాయన, మునియిట్లని యెన్నినుడీ!
వినిశ్రీకృష్ణునికరుణనిహపరము, లనుసౌఖ్యంబును గనుడీ॥ 1
ధర్మరాజుపప్లావ్యంబునందున, తమ్ములుంబుత్రులదారలన్
గూరిమిం గాంచియెల్లవారువినఁగ్ర, క్కునవచించెం దానిటులన్॥ 2

సీ॥ మనముశ్రీకృష్ణుని, మందిరంబునకేగి
గురుబంధుమిత్రసో, దరులతోడ
భండనంబుపోసంగ, కుండసంధియొనర్పం
గౌరవసభకుశీ, ఘ్రముగనీవు
పోయిరమ్మనినంద, పుత్రునిం బ్రార్థించి
నటులైనమనకుంగ, ల్యాణమబ్బు
ననిపల్కి వారితో, నాధర జుండుద్వార
కాపురికేగిశ్రీ, కాంతుంజేరి

తే॥ గీ॥ యతనిమున్ననలందితా, ననుజపుత్ర
దారపరివారయుతముగా, వారిజాక్షు
సరసనామోదమునం గూర్చుండి, సవినయముగ
నిట్లనియెధర్మసుతుండుశ్రీ, కృష్ణుతోడ॥

5 ముఖారి ॥ త్రిపుట॥

ప॥ మనవిఁ గైకొనుమయ్య శౌరీ!
మంజు కాంచనవసనధారీ! ॥మ॥
అ॥ ప॥ మనములో మా శుభముఁ గోరి
మనుపనీసరివార లేరీ॥
మి॥ అనిశమ్మిక్కట్టులఁ దంపఁగ
నన్ని మేళ్ళు దయ సమకూర్పఁగ
నినుం జూపి మా తండ్రిపోయె
నీవు మమ్ము బ్రోవ సమయమిదియే ॥మ॥

చ ర ణ ము లు 2

1 మందమతియగు దుర్యోధనుఁడు,
పొందుగా మా పాలొసంగఁడు
నెందఱిదిలేగదనిన విడువఁడు
డెందమున నవినీతిమార్గుఁడు
మి॥ విందు ప్రభయులకు నీవుఁ గదా?
పొందు సేయుట నీ నీతి కదా?
విందులఁ బ్రోచుట కీర్తి కదా?
నందివాడ జగన్నాథవరదా! ॥మ॥
2 నీకుమారులవంటి వారము
నీదెస మమ్ము బ్రోచు భారము
మాకు దుర్యోధనునకహితము
లేకయుండఁగ సంధి సేయుము॥
మి॥ నీకరుణను మా సగపాలగు
నేలననుభవింతుము మేలగు
నాకరిపురి కరిగిరమ్ము హరీ!
యఘవిదారి! యఘదైత్యముఖారీ! ॥మ॥

వ॥ ఇట్లు ప్రార్థించి మఱియు నిట్లనియె. 2

చ॥ ఇలపగపాలుపాండవుల, కిమ్మను యోధన । యంచుఁ దండ్రియుం
గలశభవుండు నత్రిపథ, గానుతుఁడున్విదురుండుఁ దక్కఁ బె
8 ద్దలుఁ దెలుపంగ నొప్పఁడని, తాఁ బలికెం గదనిన్న సంజయుం
4 డలధృతరాష్ట్రుఁడాత్మజుడు, రాజను మానప్రఁగజాలఁడచ్యుతా । 6

ఉ॥ అయ్యయొ సర్వసైన్యగణులు, నాప్తులు బంధులు సోదరావళుల్
కయ్యమునందుఁ జచ్చుటకుఁ, గాపురుషుండు సుయోధనుండుతా
నియ్యెడఁ గోరెనందునను, నిందునబంధువులెన్న నందఱిం
జయ్యనఁ జంపి చేకొనెడి, సంపదలింపగు నేతలంపఁగన్? 7

మంజరులు. 2

కావునఁ గయ్యము లేనిమార్గమునఁ, గడిఁదిరిపుల సాధించి
భూవలయంబేలునట్లు నిద్దురఁ, బోవు నెడఁదగ రమ్మంచి. 3
పగయున్నంబన్నగమున్న యింటఁ, బండినట్టులగుఁ జుమ్ము
జగతి నేరికైనఁ దీర్ఘ వైరము, తగదు మానిన సుఖమ్ము 4

వ॥ దేవకీనందనా! కలహంబడఁగించుట యేరికైనను శుభంబు క్రోధంబువలనం గలహంబు వృద్ధినొందు శాంతగుణంబొంతయును క్షేమకరంబు కులక్షయంబును, బంధునాశంబును గలుగఁజేయని సామ్రాజ్యంబే నపేక్షించెదనని మఱియు నిట్లనియె. 3

సీ॥ భీష్మకృపద్రోణ, విదురులుధృతరాష్ట్రుఁ
డాలింపధర్మవా, క్యములు వలికి
సంధికొప్పించుమీ, వంధరాజు సుయోధ
నునిచిత్తవృత్తిశో, ననఁగి పెనఁగి
యవినీతిఁజూపిన, నంతనేతోందర
పడకనిదానింపి, పలుకుమంత
కైననొప్పకఁ గయ్య, మగుఁగాకటంచునీ
తోవచించిననదథా, స్తు యని సల్కి

తే॥ గీ॥ రమ్మనుచునిట్లుమరలధ, ర్మసుతుఁడనియె
నాసుయోధనుఁడునుమంత్రి, లతిదురాత్మ
లగుటనీబోధవినరని, న్నలఁతపెట్టఁ
దలఁతురీవచ్చుటికినేగ, వలదునిలుము. 8

వ॥ అనినం గృష్ణుండు ధర్మజునకిట్లనియె. 4

6 వసంత॥ చతురశ్ర॥

ప॥ వినఁదలఁచినవిను। మొనరఁదెలిపెదను॥ వి॥

అ॥ ప॥ అనఘా! నీకను। వగువామతమును॥ వి॥

చ॥ ఇనసుతదుర్యో। ధనదుశ్శాసను।
లునుసుబలాత్మజుఁ। డునుసత్యముగను
జెనటులుకురుకుల। జ్యేష్ఠుఁడైనను
జీకురాజునట్టివాఁడయగును॥ వి॥

చరణము. 1

1 కరిపురికేఁగఁడనే, నరిగినతోడనే
దురమందుననా, దుర్యోధనుఁడుతన
పరివారములను, బన్నివచ్చినను
బరిమార్చునటని, భయపడితివేని

చ॥ సురుచక్రమునా, కరంబునంగొని
కురుబలంబుఁద్రుంచియుద్ధభూమిని
దురదురఁబ్రవహించునట్టిరక్తము
తోడనేనాడెదనువసంతము॥ వి॥

తే॥ గీ॥ ఏలసందేహమేసింక, యెట్టులైన
నిభపురంబునకేగుట, యేశుభంబు
సంధియగునదికాకున్న, జనులకెఱుక
యగునుగురురాజుదుర్నయం, బనఘచరిత॥ 9

ద్వి॥ అనినధర్మజుఁడిట్లు, లనెనచ్యుతునకు
వనజాక్ష! యిచటికిఁ, జని మేమువారు
హితముతోమెలఁగున, ట్లీవు కావింపు
మతులితానందమూ, నైక్యభావమున
వారిచర్యలనుమూ, వర్తనంబులను
బోరడంచెడివాక్య, ములపొందికయును
దెలిసియున్నాడవి, ట్టులునీకుబోధ
సలుపనెంతటివాఁడ, జనిరమ్ముకృష్ణ! 1

వ॥ అనిన ధర్మజునకు శ్రీకృష్ణుండిట్లనియె. 5

సరళగతులు. 2

కుమారరమణ! నీదుమానసముధ, ర్మమార్గస్థమైయుండెఁ
గుమన్నుయోధనుఁడుమీదియుంగాని, ప్రమోదమున నానుండెఁ॥ 5
దురాననగర్ణుఁడుఁగురుండుభీష్ముఁడుఁ, జరించుననికడురెచ్చుఁగ
గురాజ్యానుభవుఁడురాజరాజ, ధరాజ్యమెట్లీకిచ్చుఁగ? 6

సీ॥ కపటంపుజూదంబు, నెపముగామిమ్ముల
నలనాడుకానల, కంపునపుడు
శకునిగాంధేయుడు, శ్యాసనునిరోధ
నులురవంతైన శం, కిలకమిమ్ముఁ
గనినవ్విపల్కిన, కఠినవాక్యములిట్టి
వనవమ్మనే? విన్న, వారలెల్ల
ధృతరాష్ట్రిదూఱుచు, నతిబలులయ్యుమీ
రూరకుండుటఁజూచి, యుమ్మలించి

తే॥ గీ॥ రవనిఁదిట్లంబడినవార, లచిరకాల
మునను దైవోపహతులయి, హాలిసియుందు
రాదురాత్ములు పాముల, ట్లకరుణముగ
వధ్యులుపధింపుమికనీవు, వారినసఘ! 10

7 కమాసు॥ చతురశ్రి॥

వ॥ సభంబలుకుదీమాట । ధ ।

ర్మభూపాల! వినుమూ నానోట॥ స॥

అ॥ ప॥ ప్రభుల్సధర్మ్ములు । శుభుల్సుకర్మ్ములుఁ।
ప్రభూతదోర్బలయుతులు । పాం
డుభూపాలకునిసుతులు । న
ర్ధభూమిఁగొననధిపతులు । కా
నభేదమెంచకమతులు । కల
సిభూమిఁగాంచుకునుతులు । నను
చుభీష్మాదినయయుతులు । విన
నువాక్యతతులు॥ స॥

చ ర ణ ము 1

1 సునీతినెప్పుడు । వినంగనోపఁడు।
ధనాంధులలోభస్సుక్తాను । కడు
మనోగర్వితుండాను । యో
ధనుండుమీకీయఁడసూ । భూ
మినంతతాభోంచేను । గొ
బ్బునసోదరులతోను । రూ
పురేఖమాను ॥స॥
వ॥ అనిమతియునిట్లనియె, 6

రా గ మా లి క.

సీ॥ వేయుభంగులసంధి, సేయంగనానుయో
ధనునకుఁజెప్పెద, మనసునాట
సంధిచొప్పడినచోఁ, జాలమేలదిసాగ
కున్నడీకొనుటంత, కన్నబాగు

ప్రాణంబుతో భూమిఁ, బంచిమీఁకిడఁడునే
స్తంబుదుర్లభమట్టి, జడుసితోడి
చతురంగబలములు, సమకూర్చుకొనియిటం
జొప్పించుమేనువ, చ్చువరకాపి

తే॥ గీ॥ యనినశ్రీకృష్ణునకునిట్లు, లనియెనురటిఁ
బుట్టుపుత్రకుఁడుహరికాం, భోజియటుల
నీవువడిఁగౌరవులకడ, కేగిపీలు
నందకుండునటులదిద్దు, మధుముఖారి! 11

వ॥ అనిపలికి మఱియు భీముండు దామోదరునకిట్లనియె. 7

కరిబృంహితము.

క్రోధహృదయుఁడుఁ, జాలఁగుటిలుఁడుఁ,
గ్రూరుఁడతిజడుఁడైనదు
ర్యోధనుఁడువినఁ, జాలఁడధముఁడు,
యుష్మదభిహితవాక్యముల్
బోధకులురవిజాదులురువడిఁ,
బొంచినినుఁజెఱవట్టినన్
మాధవుఁడ! కడుఖేదమొదవును,
మాకుననిమదిఁదోఁచెడున్ 12

మ॥ తలలోనాలుకపోల్కినీరములుదు, ర్థంబట్లుబంగారుపూ
సలలోదారముతీరునన్నిరతము, న్సఖ్యంబుగా మేమువా
రలరంబూనినచోఁగులక్షయకరుం, డైపుట్టెదుర్యోధనా
ఖ్యలసద్దాలహాలంబవార్యమయియా, గాంధారిగర్భాంబుధిన్ 13

ఆ॥ వె॥ కృష్ణ! మాకువారి, కిఁబితామహుండైన
భీష్ముఁడాలకింపఁ, బ్రియమునయము
నొప్పఁబల్కుమాసు, యోధనుతోడనా
వచనములుగఁగౌర, వపతిసభను. 14

వ క్ర గ తి. 2

మనమన్నదమ్ములమైయుండగ, వ్వనటులఁ బెనగుటయొప్పా?
మన పెద్దలబోధవినిధరఁబంచి, యనుభవించుటిదితప్పా? 7
అనియెట్లులైనసంధిసేయవల, యనుమానువారికిక ను
జనులకమిత సౌఖ్యమునఖ్యమైన, సమకూరుసత్యముగను. 8

ద్వి॥ అనిననవ్వుచుఁగృష్ణుఁ, డనియెభీమునకు
వినమెచ్చునేనోటఁ, బలికినవాక్యముల.
లగ్గిచందనమాట, యద్రిబెండౌట
యెగ్గుఁజేసినవారి, కిట్టులీవనుట
దుర్యోధనుండన్న, తోడనేనీవు
శౌర్యంబుతోలేచి, గదఁజేతఁబట్టి
కూలుతుననువాడ, వేలకోనేడు
జాలిమాటలువల్కి, తీలాగుచెపుమ!
భయమేలననిశౌరి, పకపకనవ్వఁ
బ్రియుఁజూచినవ్వుచు, భీముఁడిట్లనియె. 2

8 హనుమతోడి॥ మిశ్ర॥

భీ=ప॥ నన్నిట్లాడఁదగునా ? నారాయణ! ॥న॥

అ॥ ప॥ అన్నధర్మజునాన । నాదలనిడి నేనా।
దున్నదుర్యోధనుఁ । దునుమకుండితినను॥న॥

మి॥ అన్నయానతిఁగలరణమునా
కెన్నఁడబ్బిననాకరంబున
నున్నయీగదతోనుయోధను
మన్నిగొనియెదవెన్నుఁడా ! విను॥న॥

చరణములు. 2

1 కలహమునీకరుణ । వలననాకబ్బిన
నిలతల్లడంబంద । నీవానందమునొంద

మి॥ ఖలులతలకాయలనుగొబ్బరి
కాయలట్లుపగుల్తునోహరి!
యలఁతియే ? నాగదంగచుమిక
యదుతిలక ! నాకొలఁదిఁదలఁపక ॥న॥

కృ=వ॥ నవ్వుటాలకంటివి । యోపావనీ ! ॥ న॥

అ॥ వ॥ కెవ్వనసీవార్చి । కేలంగదనుజేర్చి
కొట్టివ్వనకౌరవులఁ । గూల్చునవ్వేళలఁ॥

మి॥ గవ్వడిరథమునొగలపైఁదగఁ
జివ్వననేనిల్చియొప్పుగ
నవ్వుచుందాండవించెదఁగని
నన్నుమెచ్చుమువిఱికికిబంటవని॥ న॥

చరణము.

2 బూటకంబులుకావు । మాటఁదప్పకనీవు
పాటించిసేయుమవు । గోటంగిరిమోయుదువు

మి॥ చాటిచెప్పుదునిప్పుడేని
సాటిబలయుతులెందు లేరని
యూటబాముతోకయుంగూడి
యున్నసముఁడవుహనుమతోడి ! ॥న॥

వ॥ అనిహరియు నిట్లనియె. 8

తే॥ గీ॥ ఇదిగో ! నేపోయివచ్చెద, నెల్లవారు
వినఁగసంధికిఁబలికెద, వినకయున్న

నవుడునీవేకలఘుభీమ ! యనిననలరె
శౌరిదెసఁజూచియిట్లనె సవ్యసాచి. 15

శా॥ బావా ! దేవ ! మహానుభావ ! వినునా,
వల్కుల్మహాపాతకం
డై విశ్వంభరనాసుయోధనుఁడు పూ,
ర్ణాయుష్యుఁడై యుండె నా
దేవజ్యేష్ఠుఁడువానికెట్లునుదుటం,
దెల్లంబుగావ్రాసెనో
భావింపందెలియంగరాదనివథిం,
పన్ధర్మజుండాజ్ఞము
న్నేవేళంబలుకండుకానఁబ్రతికేః
హీనాత్ములాకౌరవుల్॥ 16

చ॥ కుశకులులన్వధించుమని, కోపమునన్యమసూనుఁడాడినన్
మురహర ! నీతనూరుచులు, భూరివినీలపయోదముల్భయం
కరఖరగాండివధ్వనులు, గర్జలుమచ్ఛరముల్సువృష్టిగా
ధరఁగురుధార్తరాష్ట్రములు, దగ్గటిడీకొనిమచ్చమాపుచున్॥ 17

తే॥ గీ॥ ఏనుభీముఁడుఁగవలును, నింతదనుక
నింకమీఁదనుధర్మరా, జిష్టమెట్లొ
యట్లొనదువంగఁదగువార, మైత్రిమిలను
గాననేనున్నఫలమేమి ? గానలోల ! 18

చ॥ వనజదళాక్ష! ధర్మజుఁడుఁ, బావనిచెప్పఁగలట్టివాక్యముల్
పౌనరఁగఁజెప్పినాఁగుకద ? మూర్ఖసుయోధను నెట్లుదిద్దెదో
వినుమసహస్రభంగులను, వేడుకసంధియొనర్పుమింతక
న్ననుబలుకంగనొప్పవచ, నంబులు వేయుగ లేవుమాధవా ! 19

అనినం గృష్ణునకు నకులుండిట్లనియె. 9

మంజరి. 1

ధర్మపాశబద్ధులమగుచూ కా, ధార్తరాష్ట్రులొనరించు। దు
ష్కార్యతెఱుంగుచు వీపుతప్పెచటఁ, గాంతువచటశిక్షించు॥ 9

చ॥ సకలమెఱుంగుధర్మజుఁడు, చండభుజాబలవిక్రముండు నిం
చుకకినుకందినన్ రిపులు, క్షోణివిహారులు దూరట్టె మేటిఁబా
యక వెసఁగొల్చుతమ్ముఁలుప్ర, రాంతకునైన నుగెల్వఁబోవువా
రకలుషులిట్టివారిని, నక్కట! కష్టము వెట్టుదుష్టులన్
శకలమొనర్పకుంటపధ. జాణతనంబుచిత్రముచ్యుతా ! 20

వ॥ అనవుడు శ్రీకృష్ణదేవుఁను సహదేవుండిట్లనియె. 10

ఉ॥ చిత్రమదేమి ? పాతకులు, చేసినపాపము పండునంతకున్
ధాత్రినివారివంశములు, తామరతంపరలై తనర్చు లో
కత్రయమందుఁ బాండవుల కల్మషులంచుసుకీర్తిఁగాంచిన
త్యాగ్రశతరాజ్యమేలుదురు, పాపపుఁగౌరవులెల్లదుర్యశః
పాత్రులునై నశించెదరు, భాపఫలంబిది దేనకేసుతా ! 21

మంజరి. 1

సగమానకరిచ్చినచోమిమాసా, పరుసను పాకారముగన్
దెగనేరియును మమ్మని కౌరవులకుఁ దెల్పుము వావాక్యముగన్. 10

చ॥ అనవిని లేచిసాత్యకియు, గారికినిట్లనెఁ జాలమోద ముం
దినని చెప్పుల్ప్రభాసు ! సహ, దేవునివాక్యము విన్నవంగని
వినుతసుధర్మబోధనము, వింటిరె ? కౌరవులెన్నిభంగులం
గనినశరాస్త్రశస్త్రముల, గ్రిక్కునఁగూల్చుట సేమమగ్రజా ! 22

వ॥ అనుటయు నటనున్న జనులు, శత్రులంబ్రతిమాలిన సంపద
లిత్తురే? యనియును, సహదేవుని వాక్యంబులకన్న రుచిగలవాక్యంబు
లెవ్వరియెడం గానమనియును, సాత్యకి మనోనిశ్చయంబసమానంబని

యును ననేకవిధంబుల భాషించు కలకలంబా ధర్మరాజుసభం గలిగిన నెక్కుశబ్దంబుగా దిక్కుల న్నిండెనట్టియెడ. 11

క॥ తనచెవులకునాధర్మజు
వినయంపువాక్యములుముండ్లు, విధమున నాటఁగ
మనమునఁ దాపముఁగోపము
జనింపఁ ద్రుపదసుతయిట్లు, శౌరికిననియెఁ॥ 23

సావేరి॥ త్ర్యశ్ర॥ 9

ప॥ నావిన్నపమాలింపుము। నందతనయ! రక్షించుము॥ నా॥

అ॥ ప॥ నావిభులనుమన్నింపుము। మావెతలు నివారింపుము॥ నా॥

మి॥ నావిభులందఱువిప్రులు। భూవరులై నను శత్రులు
చేవఁజూపఁగా వెఱతురె? చేతులుచచ్చిచరింతురె? ॥నా॥

చరణములు. 4

వరబలమున నేఁబుట్టితి। భరతవంశమును మెట్టితి 1
గురుబలులకు భార్యనైతిఁ। గురుకుఁగోడలనైతి॥

మి॥ వరపుత్రులనేఁగాంచితి। హరీ! నీ చెలియలినైతిఁ
బరులచేతసభలోనతి। బాధఁబడితిననాథగతి॥ నా॥
అలఘురాజసూయంబున। నవభృథమున శుచియగునా
చెలువఁపుజడ భర్తలుకన। ఖలుఁడొకఁడీడ్చెను బాగరున॥

మి॥ నలనాడంబైనన్నను। బలిమిఁబట్టివలువలను
నొలువనీవుకాచితివే? జలజాక్షా! మఱచితివే? ॥ నా॥ 3
డెందములోనిపదార। విందములతిభక్తిమీఱఁ
బొందుగభజియించెదునా। యాదుననిర్దయతగునా? ॥

మి॥ శాంబరగాత్ర పుత్రులను । మన్నించుమునీవైనను
నందవాడజగన్నాథ। వందిత! నీళాసనాథ! ॥ నా॥
ఇస్సిరో! మదాంధతనా। యీశిరోజములువట్టిన
దుస్ససేనునాలంబునఁ। దునుమనిభీముఁడగడఁగొనఁ॥ 4

మి॥ దుస్సకాదె? నరుఁకరములు। తుంచికాల్చనే యిట్టులు
నున్నరనుటకన్ననన్నా! యొప్పగుసావేరికైన॥ నా॥

వ॥ అని మఱియు నిట్లనియె. 12

ఉ॥ ఆరయభూరివిక్రములు, నర్జునుఁడుంబవమానసూనుఁడున్
సారసనేత్ర! నీవునల, సాత్యకిభర్తఁబునన్నలైతగర్
గారహి కర్కనాకఁగల, కాలముదుస్సహమైనయాపదల్
వారకఁగల్గెహా! సుఖము, వచ్చునెయింకొకయాఁడుదానికిన్॥ 24

వ॥ ఈ లోకంబునం బాపపువిధాతవ్రాత లత్యద్భుతంబులు కదా? ధర్మమేజయమని కలనైన ధర్మము మఱువకున్న నిరామయులును, నిరపరాధులును, నిర్జరాంశసంభూతులును, నగు పాండవవీరులే యిట్టిదురవస్థల పాలగుచుండ, నామాన్యనయలకింక బ్రతుకు కెక్కడిది? నాశోకాగ్ని చల్లారుటెన్నఁడో తోఁచకున్నది. 13

తే॥ గీ॥ అనుచు ద్రౌపదియేడ్చిన, నచ్యుతుండు
కరుణతోడుతనూరార్చి, కంటినీరుఁ
దుడువవిడినశ్రీముఖి, ముదుపఁదగిన
స్త్రీలనియమించియామెతో, శౌరియనియె॥ 25

మంజరులు. 2

అంగన! నేఁగలుగంగశోకము, దంగనేలనీవిటులు
సంగరంబునందుఁగౌరవులన, డంగించెదరునీవిటులు॥ 11

ఊరడిలుముకౌరవులదాలిక, ఘోరముగనఘోరించెదరు
వారిఁగన్నులారఁగనికేరుమని, నీరమణులుభాషించెదరు॥ 12

ఉ॥ నవ్వులుకావుకౌరవులు, న్యాయముగాభువిఁబంచియిత్తురే?
దవ్వికలేదుకాలమును, దగ్గతియెన్నమరాంగణంబునన్
గ్రొవ్వినకౌరవాధములఁ, గూల్చియఖండపురాజ్యసంపదన్
నివ్వటిలంగఁజూచెదవు, నీపతులన్నిజమిద్దిముద్దియా! 26

వ॥ అనిన ద్రౌపది తనమనస్తాపంబు విడిచి శోకంబుడిగి యా
నందించె నంతట నరుండా హరికిట్లనియె. 14

మ॥ వినుమీవచ్యుతహస్తినాపురికిని, ర్విఘ్నంబుగానేగి స
ర్వనయజ్ఞుండగుధర్మరాజునుడువు, ల్వాటంబుగాఁదత్సభా
జనులాలింపసుయోధనాంధులకున, చ్ఛంజెప్పినీవస్తినా
స్త్యనువాక్యంబులునిశ్చయించికొనిర, మ్మాలస్యమింకేటికిన్॥ 27

తే॥ గీ॥ అనినరోహిణినాతార, యగుటనెల్లి
రేవతీతారచంద్రితా, రావిశుద్ధిఁ
బొనరవేకువనేలేచి, పోయివత్తు
ననుచుహరియిట్లుపల్కె సా, త్యకినిగాంచి॥ 28

కేదార॥ చతురశ్రి॥ 10

ప॥ సోదరా! హస్తిపురమునకు । మనము
పోదమీవునన్నులే, పుమువేకువకు॥ సో॥

అ॥ ప॥ మోదమునన్నాతో । రాఁదగినవారితో
నీదినమెపయనమనిచెప్పు । వడి
గాఁదేరుఁబూన్చుమనియొప్పు । గా
నాదారుకుంతోఁజెప్పు । శౌ
ర్యంబుననొప్పు॥ సో॥

చ ర ణ ము లు. 2

వినుముదుర్యోధనుఁ । డునువానిహితులును
వినయవిహీనులుకానఁ । దే

రుసఁజక్రిగదాద్యులైన । సా
ధనములువెటంచివైన । తే
యునుంపుపైన ॥ సో॥ 1

సురథంబునకునాది । సుగ్రీవశైలాది
తురగములఁగట్టించిపూరా । యలం
కరింపుసేయించిశూరా! । భా
సురముగనాతోరారా! । ధైర్య
సుర కేదారా! ॥సో॥ 2

వ॥ అనవుడు శ్రీకృష్ణునకు ధర్మరాజిట్లనియె, 15

మంజరి. 1

అక్కట! నీమేనత్తమామకునై, యందుచునుండునుజాలి
నక్కడకీవేగియాపెదుఃఖము, నపనయించుమువనమాలి॥ 13

చ॥ అనినమురారివల్లెయన, నాయమసూనుఁడు మోదమందుచున్
దనుజసహోదరాదిసహి, తంబుగఁగృష్ణునసుజ్ఞఁగాంచితాఁ
జనియొవసించుతావునకు, సాత్యకివేక్కఁబ్రియాణకార్యముల్
గునగునఁదీర్పిహాయిగను, గూర్కుగదాధరులేపవేకువన్॥ 29

పద్మనాభము.

మేల్కాంచికృష్ణుడుకాల్యంబులందీర్చి, మిత్రుప్రవిభూషించిధాత్రీసురాళిం
గీల్కొన్నభక్తిన్నమోస్తంచుసేవించి, కేలన్నమంత్రాక్షతలదూర్వలుందాఁ
గీల్కొల్పియాదారుకుండొప్పుగాఁదేరు, ఖేంభాణయుక్తంబుగాఁదెచ్చినిల్పం
దల్కొత్తుమోదంబునందేరుపైకెక్కెఁ,దమ్ముందునాపద్మనాభుండుఁగూడన్॥

చ॥ హరియిటులనప్రిధంబుపయి, నందముగావసియించిహస్తినా
పురమునకేగుచుండగను, ముందుచిరంటులుఁబూర్ణకుంభముల్

కరులెదుళ్లైనమంచివని, కాంచియనేకవనంబులున్నిరు
ల్బరములతిక్రమించిపడిఁ, బోవుమశ్రీవరుఁడొక్కతావునన్॥ 31

తే॥ గీ॥ కణ్వజమదగ్నినారద, కశ్యపాది
మునులఁగనిరథమునుడిగ్గి, మ్రొక్కియిటకు
మీరలేటికివేంచేసి, నారనంగఁ
గలహభోజిమురారితోఁ, బలికెనిటుల॥ 32

ఆనందభైరవి॥ త్రిపుట॥ 11

ప॥ మనవివినుసీరధరసోదర!
చనవుగనుశ్రీధర! ధరాధర! ॥మ॥

అ॥ ప॥ అనఘ! నినుఁగనినీవాక్యములు
వినఁగనెంచివచ్చిరీమునులు॥

చ॥ చనుముమున్నుధృతరాష్ట్రసభకు
వెనుకవత్తుమేమునీకడకు
ననవిల్తునితండ్రి! చిన్మయా
నందభైరవీసుందరప్రియా॥ మ॥

చ॥ అనవుడుఁగృష్ణుఁడామునికు, లాగ్రణులార! సభాస్థలంబునన్
వినుఁడుమదీయవాక్యములు, వీనులవిందుగనన్నవారుదీ
ననలుమురారికీయహా, వారియనుజ్ఞనుదత్సమీపమం
దునఁగలకొమ్మయేటికడఁ, దోరఁపువేడుకనిల్పియచ్చటన్॥ 33

ఉ॥ స్నానమొనర్చివాచ్చిపరి, చారకులొప్పుగనిడ్డరత్నజాం
బూనదపాత్రలందుసుధఁ, బోలినపాసెముసన్నబియ్యపుం
బోనముఁబప్పుదప్పళము, బూరెలుగారెలుఁజాములాదిగాఁ
దాననుజుండుసాపడిప, దంపడికృష్ణుఁడుసంజవేళకున్॥ 34

తే॥ గీ॥ సపరివారంబుగాఁగుశ, స్థలికిఁబోయి
యచ్చటముసీంద్రగణముచే, మెచ్చులంది

విమలమగునొక్క పటకుటీ, రమునవిశ్రీ
మించెఁగేశవుఁడారాత్రి, నంచితముగ. 35

మంజరులు. 2

అక్కడధృతరాష్ట్రుఁడు శ్రీకృష్ణుని, యాగమనంబాలించి
యక్కర్ణద్రోణభీష్మసుతవిదు, రాదులఁదారావించి॥ 14
శకునిసైంధవుఁడుసంజయుండుదు, శ్శాసనుఁడునువినమిగుల్
బ్రకటంబుగదుర్యోధనుతోధృత, రాష్ట్రుఁడువచించెనిటుల్॥ 15

సీ॥ వినుముకుమార ! పా, వనమూర్తియగుకృష్ణుఁ
డలపాండుసుతులకా, ర్యార్థియగుచు.
వచ్చుచున్నాడునే, డచ్చటూరుఁడుకుశ
స్థలమునవిడిసెరే, పలరసిటకు
వచ్చునటనివింటి, నచ్చెరువయ్యన
మ్మహనీయమూర్తినే, మనుజుఁడధిక
భక్తితోఁబూజించి, పార్థించునమ్మను
జుండనూనంబైన, శుభములందుఁ

తే॥ గీ॥ కృష్ణుఁబూజింపనినరుండు, భేదమందు
నీవుపూజించియుందుము, భావుకంబు
లతవికానందముగమన, హస్తిపురము
నతులశృంగారమొనరింప, నంపుమికను॥ 36

తే॥ గీ॥ అనినగురుభీష్మవిదురాదు, లధికముదము
నందిరినుయోధనుఁడుతండ్రి, యాజ్ఞశిరము
నందునిడిపరిచారక, బృందములకుఁ
దెలుపఁగ్గె సేసిరప్పురి, దివ్యముగను॥ 37

తోడి॥ త్ర్యశ్ర॥ 12

ప॥ వారణనగరంబు । వర । వైభవాస్పదంబు॥ వా॥

అ॥ ప॥ సూరకోటినిభంబు । గృహ । వారంబులడంబు॥ వా॥

మి॥ తీరగుకర్పూరంబు। సౌరభోపలసితంబు
వారణవాజియుతంబు । వారసతీయుక్తంబు॥ వా॥

చ ర ణ ము లు.

ఎన్నికైనపేటలుఁ । గడు । వన్నెకెక్కుబాటలుఁ 1
జెన్నగుపూఁదోటలు । రాచ । కన్నెలసయ్యాటలు॥

మి॥ హొన్నుమణులందగువీటలు । నొప్పగుగాణలపాటలుఁ
దెన్నులజాణలమాటలు । మిన్నుండన్నడికోటలు॥ వా॥

రంగవల్లులవెల్లు । లతి । రమ్యమాపందిళ్ళు । ను 2
త్తుంగములగుగుళ్లు । మణి । తోరణములచాళ్ళు॥

మి॥ శృంగారమువెదజల్లు । చెంగలువలయంగళ్ళు
ఖంగుమనునద్దనముఁగూడి । గానమునకిదానితోడి॥ వా॥

సీ॥ ప్రతియిల్లుఁగస్తూరి, పంకంబుచేసల్కి
యులరముత్యాలముగ్గు, లనుదీర్చి
ప్రతిగోడమేల్కప్పు, రమునఁగుంకుమమునఁ
బూసిమేల్పాంబాళ్లిని, పొగలువైచి
ప్రతివీధియొడ్డిమే, ల్పన్నీటఁగలయంపిఁ
జల్లిమేల్కట్టులు, చాలఁగట్టి
ప్రతిచోటునందార్లు, పందిళ్లునమరార్చి
పచ్చలతోరణా, వళులఁగట్టి

తే॥ గీ॥ ప్రతిగృహంబునఁబునుఁగుజ, వ్వాజిమంచి
యత్తరులవాసనలుతళు, కొత్తఁజేసి
చిత్తమువుపనులెన్నేని, చేసికృష్ణు
రాకఁజాటించిరిపరిచా, రకులుపురిని॥ 38

వ॥ అట్టియెడ ధృతరాష్ట్రుండు విదురున కిట్లనియె. 16

దర్బారు॥ త్రిపుట॥ 13

ప॥ తమ్ముఁడా ! వినుమింతవరకు
దైవకృపసిరులుండెమనకుఁ॥ ద॥

అ॥ ప॥ కమ్మగాననుభవించుచుంటిమి
కాదె? కృష్ణునిరాక వింటిమి॥ త॥

మి॥ అమ్మహనీయునిమనగృహమున
కమ్ముఁగొనివచ్చి ముదమ్మున
ముమ్మూర్తులసారమతండని
నెమ్మనమున నమ్మికొల్తుశుభమని॥ త॥

చరణము. 1

మలయుపట్టపుటేనుంగులును 1
వెలయుపందెపుగుఱ్ఱంబులును
నలరురత్నవిభూషణములును
దలరుదాసదాసీజనములును

మి॥ వెలగలవస్తువులెవ్వియైన
జలజాక్షుండడుగకపోయిన
బలిమినొసంగెదనేతీయనఁ
గులముతనరఁగామనదర్బారునఁ॥ ద॥

వ॥ అనవుడు విదురుండు ధృతరాష్ట్రునకిట్లనియె॥ 17

చ॥ భళిభళి! యింతభక్తియును; భావవిశుద్ధియునిప్పుడెట్టులం
గలిగెను పాండుపుత్రులకుఁ, గానయిదూళ్లుచితంబొసంగుటే
తలఁపనిలుబ్ధచిత్తుఁడవు, తామరసాక్షునకెట్లొసంగెదో
యిలనరయంగఁ దుమ్మెదస, హించునె చంపకమాలవాసనల్? 39

ఆ॥ వె॥ చాలుఁజాలునీదు, సంకల్పమెఱిఁగితి
హరికిలంచమిచ్చి, యతనిబుద్ధిఁ
దిప్పఁదలఁచితీవు, తిరుగదేమిచ్చినఁ
బార్థుఁడచ్యుతునకుఁ, బ్రాణసముఁడు॥ 40

మంజరులు॥ 2

కనుకనర్ఘ్యపాద్యంబులఁబూజన, మొనర్చియిటకేపనికిన్ । వ
చ్చెనోయాపనిచేసినఁగృష్ణుఁడుమె, చ్చునులంచంబేమిటికిన్॥ 16
అనవినిసుయోధనుఁడుజనకునకి, ట్లనెఁబాండురాజసుతులన్
వనజాక్షుఁడువిడుచునె?లంచమువ,ట్టునె?చేయునెయపకృతులన్?

మ॥ అనినన్భీష్ముఁడుపల్కెనంధునకుఁబు, త్రా! నీవునీసూనుఁడుం
గానుమంచేమియునీయకున్ననుసరే, గోపాలకృష్ణుండుమి
మ్మునుమన్పాండవులన్సమంబుగఁను, న్ముఖ్యంబుగాశౌరిచె
ప్పినరీతిన్వినుఁడాతఁడొందునెదసం, ప్రీతిన్సుభంబయ్యెడున్॥ 41

వ॥ అనిన దుర్యోధనుండు భీష్మున కిట్లనియె. 18

బిలహరి॥ త్రిపుట॥ 14

ప॥ నిర్వచనుఁడవుకమ్మితాత !
నీదుసంభాషణమురోత॥ ని॥

అ॥ ప॥ పూర్వకాలఁపుమాటలెల్లను
బుద్ధిహీనుండాలకించును॥ ని॥

చ॥ పర్వతారిపుత్రుఁడుభీముఁడు
దోర్విక్రమములగుటకుఁగృష్ణుఁడు
సర్వవిధంబులఁగారకుండు
నుర్విసగంబిప్పించెదననుచుండు॥ ని॥

చరణము.

1. ఇప్పుడిచటికివచ్చి కృష్ణుఁడు । చెప్పనవిపాత్రవే యెప్పుడుఁ ।
దప్పుఁడది పాడినదెపాట । చెప్పుఁడింకొక క్రొత్తమాటఁ ॥
మి॥ జెప్పకఁగృష్ణుని బంధించెదఁ । జప్పునఁజెఱసాలంబెట్టెద
మఁజప్పఁజెందునందుశ్రితతిని
నొప్పఁగుందుఁగంధర బిలహరిగతిని॥ ని॥

మంజరులు. 2

వెన్నునిబంధించినచో తాక్కలు, విఱిగినపత్తులగతిని
నన్నుఁగొల్తురు విధేయులగుచుఁబాం, డవులుదాసులట్లవని॥ 18
అప్పుడుయాదవులును బాంచాలురు, నప్పనములునాకిచ్చి
యొప్పఁగనన్నుఁగొల్తురు ధరయంతయు, నాగినేనేలుదురెచ్చి॥ 19
వ॥ నావుడుధృతరాష్ట్రుండు దుర్యోధనునకిట్లనియె. 19

క॥ ఓరీ! కూరా! యుడుగుము
నేరంబిట్లనుటశౌరి, నీకగ్గమె
నారచియించెనె? శుభమగు
నారాయణురాకమనకు, నందనవినుమా! 42

చ॥ అనియుదయించె భీష్ముఁడపు, డాధృతరాష్ట్రునకిట్లు పల్కె నీ
తనయుఁడు నందపుత్రునకుఁ, దప్పవరించఁగనెంచెఁ గావునన్
మనుజవరేణ్య! తాసుఁదన, మంత్రులునాశనమౌదురిట్లి వే
శనిటమెలంగరాదని తొ, లంగి చనెన్వడిభీష్ముఁడయ్యెడన్॥ 43

మంజరులు. 3

చేటువచ్చుఁబాప బుద్ధివీనుని, చెప్పియుండదెంబనిచ
గాటమగు విచారముతోనుండెను, గాంధారిపతి వెలచి. 20
అటఁగృష్ణుఁడు సూర్యోదయమునఁగా, ల్యకృత్యములుతగఁదీర్చి
తుత్రిటిలోఁగర పురికిఁబచ్చెసాత్యకి, తోఁదారుకుతోతనర్చి॥ 21

ఇటులవచ్చు హరికిశాంతనవబా, హ్లీకద్రోణాదులెలమిన్
బటీరమాల్యఫలాదులు గొనియు, ద్భటవాద్యంబులకలిమిన్. 22

మ॥ ధృతరాష్ట్రుండును వచ్చెమురారికెదురై, దీపింపనా దేవకీ
సుతుఁడానందముతో నలంకృతులచే, సొంపారునయ్యంధరా
ట్పృతిపట్నంబున రాజమార్గమునఁటో, వంగాంతలామాధవుం
బ్రీతిసౌధంబుననుండి చూచుచును సం, భాషించిరీతీరునన్ 44

15 చక్రవాకము॥ రూపకము॥

ప॥ ఇతఁడా శ్రీకృష్ణుఁడటే? యింతవాడటే?॥ ఇ॥
అ॥ ప॥ కుతుకమునయశోదకన్న । కొడుకువీడటే?॥ ఇ॥

మి॥ అతులితబలయగుపూతన
యడంగవిసఁపుఁ బాలుతన
చతురతఁ గడుపుబిండవా
చవిగఁద్రావిబ్రదికినవా॥ ఇత॥

చరణము 1.

1. జగతిమల్లయుద్ధంబునఁ । జాణూరునివధియించిన ।
జగజెట్టిబళా ! యితండటే ? । ఖలుఁడైనకంసుఁ ।
దెగవేసినవీరుఁడితఁడటే? । పారిజాతమును ।
మగువకిడినశూరుఁడితఁడటే? । వెన్నముద్దలను ।
దగమెక్కినచోరుఁడితఁడటే? ॥

మి॥ మిగులమోహమునఁ గనుఁగొను
సొగసగువేత్రలకనులను
గగననదీసారసయు । గ్మముల చక్రవాకప్రియుఁ॥ ఇత॥

సీ॥ అనియాపురస్త్రీలు, వనజాక్షుపైభక్తి,
నాణెముత్తెంబులు, నతులను
గొప్పివ్వపుల్లల్లుచుఁ, గొనియాడుచుండంగ
దారుకుండురుమణీ, తోరణముల

క్రిందుగారథముసొం, పొందఁదోలుచునుండ
వరరాజమందిర, ద్వారమందు
జనుచు నేనుఁగుమొగ, సాలడగ్గరియందు
నొప్పుగారథముపై, నుండిడిగ్గి

తే॥ గీ॥ వెన్నుఁడేగనునంతకు, మున్నయరిగి
ద్రోణభీష్ముల౯ దెల్పినఁ, దోరమైన
ముదముతోడుతసంజయ, విదురసహితుఁ
డై యెదుర్కొనెధృతరాష్ట్రుఁ, డచ్యుతునకు॥ 45

వ॥ ఇట్లెదుర్కొని తనసభాస్థలంబునకు సత్యాదరంబునం గృష్ణసాత్యకులను ధృతరాష్ట్రుండు తోడ్కొనిచని యుచితాసనంబులం గూర్చుండఁబెట్టి భక్తిపూర్వకంబుగ నర్ఘ్యపాద్యాది విధులంబూజించి కృష్ణుననుమతితో నిజాసనంబున నంధరాజు కూర్చుండ నటులనే తక్కువారందఱు నర్హాసనంబు లలంకరించి రప్పుడాకొలువుకూటంబు సూర్యోదయకాలంబున విలసిల్లు తమ్మికొలను చందంబున రంజిల్లుచుండె నయ్యవసరంబున. 20

మంజరులు.

అంబుజేక్షణుఁడు ధర్మరాజు వచ, నంబులుగా మ్రొక్కులుగా
నాంబికేయవిదురాదులతో మా, టాడి మ్రొక్కి వినయముగా
దుర్యోధనాదులకు సంతోషము, తోఁగలింపఁగా శౌరి। మా।
ధుర్యవచనములఁ గొంతసేపు ప్రొ, ద్దుపుచ్చివిదురింజేరి॥ 24
నీయింటికి విందునకేవచ్చెద, నేడనుచును భాషించి
పోయివత్తుఁ బోవలసినచోటుల, కీవెడననివచియించి॥ 25

చ॥ కొలువుననుండి లేచియదు, కుంజరుఁడల్లనఁ గుంతియింటికి
న్నిలువకఁబోవఁగుంతిహరి, నింగనుచు న్నడపట్టియేడ్చినం
జెలువుగఁ జెప్పి యేడ్పుడుప, శ్రీహరినిన్మణి పీఠినుంచి యా
చెలువయు నొంచుగద్దెపయిఁ, జేరుపఁగూర్చునిపల్కెనిట్టులన్

16 నీలాంబరి ॥ త్రిశ్రగతి॥

ప॥ ఎన్నఁడునీకరుణగలుగు । నిందిరావరా !
మన్నించుము తప్పులెల్ల । మదనసుందరా ! ॥ ఎ॥

చరణములు. 3

1. ఘనులైన కుమాళ్ళఁగంటిఁ । గడననుకొంటి ।
వనులకంపి యిచట నొంటి । బడలుచునుంటి॥ ఎ॥
కన్నతండ్రిఁ గలవుచేసి । నన్నెడబాసి ।
చిన్నికొడుకులన్ని రోసి । చెడిరిలవాసి॥ ఎ॥

2. మిగులధర్మమేజయమని । మెలఁగువారినిఁ ।
బగవట్టివేధించువిధినిఁ । బలుకు దేవుని॥ ఎ॥
ఎందునధర్మంబెమోద । మిచ్చుటగాదా ।
నందివాడజగన్నాధ । వందితపాదా॥ ఎ॥

3. ఎలమిందూల్చునాదుకోడ । లీశులతోడ ।
నలసటఁబడుజాడా । నీ । లాంబరితోడ ! ॥ ఎ॥

వ॥ అని దుఃఖించుచు మఱియునిట్లనియె. 21

సీ॥ కొడుకులకంటె నె, క్కుడుభక్తి ననుఁగాంచు
యాజ్ఞసేనికి సేమ, మయ్య? కృష్ణ !
దానంబుసత్యంబు, దయగలధర్మరా
జాగ్రణికిన్భద్ర, మయ్య? కృష్ణ !
వేయేనుఁగులబల్మి, నేమొడవ్వర్తిలు
ననిలజునకుశుభం, బయ్య? కృష్ణ !
విలువిద్యయందు, నెం, దులనతుల్యుండైన
యర్జునునకు సుఖం, బయ్య? కృష్ణ !
తే॥ గీ॥ అనఘులగుకవలకుహర్ష, మయ్య? కృష్ణ !
ధర్మవర్తుంబుశాంతవ, ర్తనులధర్మ
వర్తనులకెల్ల మెత్తనౌ, వసుధయందు
సత్కవికిఁగమ్మరికిని సీ, సంబుకరణి. 47

మంజరలు, 3

ఈదుఃఖఁబును బావ కోడుకునా, కిడునన్నఁపుదుఃఖంబు
నేఁదులనిడితూచఁగా రెండనది, యే మొగ్గన్యోనిజంబు॥ 26
కులధర్మంబగుశూరత్వంబున, గెలువుదుశత్రులనటని
పలుకుమునాదుకుమారులలోనా, పలుకులుగానీవుచనీ॥ 27
నీచిత్తమువచ్చినటులపరగున, నీమఱఁదులనడిపించి
నాచింతలుదీర్చి వేగఁబ్రోవుము, నారాయణ ! దయయుంచి॥ 28

వ॥ అనినం గేశవుండు కుంతికిట్లనియె. 22

17 శ్రీరాగము॥ త్రిపుట॥

ప॥ అలకింపుమఁదంబిగురొత్తఁ ।
జాలజాలినిదూలనేలా ? మేనత్త ! ॥అ॥
అ॥ ప॥ కాలమొక్క విధమునఁజఱుగునే ?
కాఱుచీకటిపోవకుండునే ?
మి॥ మేలుగనీకొడుకులతిత్వర
నాలమున్నరిపుఁజంపిశర
వోలగమునను రెంద్రిభోగము
నొందెదరీరాజ్యశ్రీరాగము॥ నా ॥

శ్రీ వేమన గ్రంథాలయము,
తెలప్రోలు.

వ॥ అనికుంతీదేవి నూరార్చి యామెసెలవుందీసికొని యటనుండి వాసుదేవుండు కృతవర్మ సాత్యకిసమేతుండై మేరుశైలసమానంబగు దుర్యోధనుమందిరంబునకుం బోవన చ్చ్యేడ 23

తే॥ గీ॥ ద్రోణభీష్ములుశకునిక , ర్ణులునుసింధు
రాజుతమ్ములుఁగొలువంగ, రత్నపీఠి
నున్నదుర్యోధనుండుతా, నున్నయెడకు
శౌరివచ్చుటభటులచే, సరగఁదెలిసి॥ 48

ఉ॥ దిగ్గునలేచియాతఁడతి, తీవ్రమహాదరసంయుతంబుగా
నగ్గిరిధారిఁజేరఁజని, యాతనిఁదమ్ములిందోడితెచ్చి తా

నగ్గలమైనభక్తిఁగని, యర్ఘ్యముఁబాద్యమునిచ్చి యందు న
మ్ముగ్గురినర్హపీఠముల, మోదముతోడుతనుంచియాదరున్॥ 49

మంజరులు. 2

తానునుదమ్ములుఁదక్కనవారలుఁ, దగినపీఠములనుండి
గానలోలుఁజూచుచుండమృదువా, క్యములుహరిపల్కుచుండి॥ 29
మోదముఁగూర్పఁగనాసుయోధనుఁడు, భోజనసమయంబయ్యెన్
బోదముమాయింటికిరమ్మా దా, మోదర ! యికవంటయ్యెన్॥ 30

వ॥ అనినశ్రీకృష్ణుండు, దుర్యోధనా ! నీయింటనేభుజింపనొల్లన
నుటయు నతండల్లన నవ్వుచుఁగర్ణున కిట్లనియె. 24

మంజరులు. 3

వింటివె? రాధేయా ! హరిపలికిన, విధమునితఁడునాయింటన్
గంటివె ? భుజియింపననియెఁగారణ, మంటనిజంబిట్లంటన్. 31
అనికృష్ణునకతఁడనియెవంటయ, య్యెనుహరి ! నాకర్త్రిలియాఁ
దినుమన్ననుదిననమటబాంధవం, బునకున్నీతికివలియా॥ 32
పాండవులకుసహాయునివరయఁదు, ల్యుండవుధర్మవిదుఁడవై
యుండియునీవిట్లనుటకుహేతువు, నొగిఁదెల్పుముసదయుఁడవై॥ 33

తే॥ గీ॥ అనినఁగృష్ణుండనియెసుయో, ధనునకిట్లు
పాండుపుత్త్రులదూతనై, వచ్చినటకుఁ
గానఁగార్యంబుఁదీర్చిగా, పైనఁజేయుఁ
డెల్లఁదినరాదుముందుగా, నెపుడుదూత. 50

వ॥ నావుడు సుయోధనుండు పయోజాక్షున కిట్లనియె. 25

క॥ తొందరఁజెందుటమేలే ?
నందసుతా ! కార్యములయి, నంగాకున్నన్
ముందేయఁదుగునె ? కాళ్ళకు
బందంబికకుడిచియడుగు, పనియేమనుచున్. 51

సు॥ అనినంగృష్ణుఁడుమందహాసయుతవ, క్త్రాంభోజుఁడై కొల్వనం
దునున్నట్టిజనుల్మహాద్భుతముతోఁ, దొట్రిల్లఁగానాసుయో

ధనుహస్తంబునుబట్టెఁదానిజభుజా, దండంబుతోమీఁది కె
త్తినతొండంబునఁబల్లవంబొడియుమ, త్తేభంబుచందంబునన్॥52
వ॥ ఇట్టుపట్టి యా దేవకిపట్టి గాంధారిపట్టి కిట్లనియె. 26

18 కన్నడ॥ రూపకము॥

ప॥ వినుదుర్యోధన । తెల్పెద । ననుమానమువారించెద॥ వి॥
అ॥ ప॥ అనఘులైనకౌంతేయులు నరయఁగనాప్రాణములు॥వి॥
మి॥ జననాయకవారికీవు । కనుమూసినశత్రుండవు ।
కనుక నాకుమిత్రుండవు । కావునీవుశత్రుండవు॥ వి॥

చరణములు. 2.

1. పగవారికునట్టి కూడు । భక్షింపఁగరాదెప్పుడు ।
వెగటగు నదియమృతమైన । విషసమానమగు నెందున॥
మి॥ దగుమిత్రుండిడు నన్నము । ధరవిషమైనను నమృతము ।
నగునీతనువస్థిరము । సంగరతకుకర్తవ్యము॥ వి॥
2. పశుపతిబాల్యంబు మొదలు । పాండవులకు నీవిడుములు ।
దురుసుగఁ జేయుచునుంటివి । తోబుట్టువులనకుంటివి॥
మి॥ సరసుఁడు విదురినిలోఁగిట । సాపడియెద నీతివినుట ।
పరమశ్రేయంబిన్నడ । వడినడు మేలంగన్నడ? ॥ వి॥

మంజరులు. 2

అనిపల్కిన దుర్యోధనుఁడట్లే, యొనరింపుమటంచిపలుకన్
వనజాక్షుఁడుముదమునవిదురుని గృహంబునకుఁ జనియెనటనిలకన్. 34
హరిచనుచుండఁగ భీష్మాదులు ర, మ్మనిపిల్చిన మీరిచటన్
బరిచర్యలుచేసితిరి చాలునని । చనియెనువిదురుండచటన్. 35
ఉ॥ వచ్చినకృష్ణదేవునిభ, సంబుకృతార్థతనొందలోనికిం
జెచ్చెరఁదోడితెచ్చిహరి, చిత్తమురంజిల స్నానశాలలో
వెచ్చనినీరుపోయుచును, వీపునదోముచు సద్దిఁట్టఁగా
నిచ్చుచుఁ బంగనామమిడి, యెన్నియొ సేవలు తానొనర్చుచున్.

చరణములు. 3

1 తనయులఁగోడండ్రు । మనుమలుమనుమరాండ్రు ।
ననుదినమునాతల్ప । మందునందడిసల్ప॥ నీ ॥

2 జగదీశధ్యానంబు । నగవైరివిభవంబుఁ ।
నగఁగాంతుదశవేష ! జగన్నాథపోష ! ॥ ఈ ॥

3 చెఱుగులవిడనాడి । శిష్టజనులఁగూడి ।
యడియునులఁగొనియాడి । నడుతునీతిఁజోడి॥ ఈ ॥

క॥ అనివిదురుఁడువరములుకో
రినఁగృష్ణుండాలకించి, కృపపెంపారన్
గొనుమిచ్చితినీవరములు
ననఘా ! నాభక్తవరుఁడ, వైమనుమింకన్. 58

వ॥ అనివరంబులొసంగిన, విదురుండధికముదంబున నయ్యదు
కుంజరు ననేకవిధంబులం గొనియాడుచుండె నంతట. 81

సూర్యాస్తమయవర్ణనము.

షట్పాది.

సీ॥ విదురుపుణ్యాంబుధి, గ్రోదితంబుసేయుట
కరిగెనారవిపశ్చి, మాబ్ధిఁగ్రుంకె
భావికౌరవపాండ, వక్రోధరసమిట్టి
చాయనుండనుమాణిక్య, సంజయలరెఁ
కౌరవదారల, కీర్తిశోకంబు
కలుగుననన్నట్లుచీ, కట్లుప్రబలె
విదురకృష్ణులనుడు, ల్వినదివిన్నిల్చిన
యమరులునాఁదార, కములువెలిఁగెఁ
గమలాక్షునకువజ్రి, కానుకగానంపిన
యమృతభాండమనంగ, నలరెఁజందు
పాండవేయులకీర్తి, పరగునిట్లనుఛంగ
నిండారెరొండబ్రి, హ్మాండమెల్ల

తే॥ గీ॥ నట్టి వెన్నెల కిటికీల, యందుఁ జొరఁగఁ
బాలసున్నము రాచిన, పగిది నొప్పు
మేడలో హంసతూలంపు, మెలికయ్య
వెన్నునుంచి సరసనుండి, విదురుఁడనియె. 59

21 ధన్యాసి॥ త్రిశ్ర॥

ప॥ ఆలింపుము నా విన్నప । మాలకాపరిడా । కృప॥ నా॥
అ॥ ప॥ నీలలితోక్తులు వినండు । నీచుఁడు దుర్యోధనుండు॥ నా॥
మి॥ ఆలంబున నా కర్ణుఁడు । సద్రోణుండును భీష్ముఁడుఁ ।
జాలవిజయమిచ్చెదరని । సగర్వుఁడై యుండెను సీ॥ నా॥

చరణములు. 2

1. తొల్లి దిగ్విజయమున నిల । నెల్లదొరలుఁ గౌంతేయుల
వల్లనోడి రాయీసున । వారందఱును యోధనున
కుల్లమలరఁ దోడువచ్చి । యుద్ధతిఁ బాండవుల ద్రచ్చి
యెల్లరాజ్యమీకిచ్చి । యేగుడుమని వాకుద్రిచ్చి
మి॥ కల్లరి దుర్యోధనునకుఁ । గఠినము నేరిపిరింతకు
మెల్లన దొరలందఱకు । మృతి వచ్చెను జేసేవక॥ నా॥
2. కోడికోళ్ళ కేకాలని । కూయుచుండు కుమతులునీ
వాడిన ధర్మాలాపము । లాలకింపరిదిసత్యము
జాడిగలుగు పాండవుల । పై నెప్పుడు నాతుఁగల
కూడిక చేసి పైఁగల । గుణభక్తిని బలికితిటుల
మి॥ నాడెను పాండవశరములు । కడ్డేతు వలు? తీగెలఁ ।
దోడెను వెలలేకడాసి । తనుమతే వెధన్యాసి? ॥ ఆ॥
వ॥ అని మఱియు విదురుండిట్లనియె. 32

శా॥ కౌరవ్యాధమ వాయు సాళినడుచుం, గంజాతనేత్రుండా ।
కీరంబట్లు మృదూక్తులన్ పలుకఁ, గ్రోధించి రేకాని చె
ల్వారంగా వినఁజాలరచ్చటికి, వయ్యా । చనవ్వచ్చుత
తూష్ణీ రాజంబులఁ బోఁఛీఋుఁడను శా, ర్దూలంబవిన్పించెదుర్ 60

మంజరులు. 3

అనిన శ్రీకృష్ణుఁడు విదురునకి, ట్లనియెన్నృపులందఱును
మనసిచ్చినుయోధనునకు మద్దతు, నొనరించుట లెఱుఁగుదురు॥38
ధరకుబరువుగాఁ గరితురగములఁబ, దాతివర్గములఁగూడి। భీ
కరమృత్యుముఖముసారఁగనెంచుమూ, ర్ఖతనుఁన్నుటకడుఁబాడి
పుడమిఁబాప మొనరింపఁగనిదాని, నుడుపశక్తిఁగలిగియును
నుడుపకున్న వాఁడాపాపంబును, నొందునందుర్ బుధులువిను.

క॥ విందులలోపలవైరము
పొందినఁబోట్లాడిమైనఁ, బోరుడుపనియౌ
మందునిఁ గ్రూరాత్ముండని
కొందుగఁబలుకుదురు కర్మ, కాండవిధిజ్ఞుల్.

సీ॥ కానసీరికివారి, కేనుసంధియొనర్ప
నెంచిధర్మోక్తుల, నెల్లవారు
వినఁబల్కెదనునుయో, ధన నకుఁదఁ కును
గాంతేయులకును లో, కంబులకును
క్షేమమబ్బెడునట్లు, చెప్పనన్నాపాండ
వులవాడనుచుశంక, నొలసియతఁడు
నామాటవినకున్న, క్షేమంబయగునిట్లు
బోధింపకున్నవి, రోధమంది

తే॥ గీ॥ యన్నదమ్ములుపోరాడ, నంబుజాక్షుఁ
డూరకుండెనివారింప, కౌర! మాన్పఁ
దలఁచిననసాధ్యమే? యని, యిలనుజనులు
పలుకుదురుకావునను మేతు, వలనుపడదు.

మంజరులు. 2

చెప్పఁగఁజెప్పఁగ వినిననివ్వెందురు, చెప్పినవిననేరకను
జప్పుననునుఁగప్పిన నిల్వఁగలరె. చపలులు నాముందరను? 41

అనవిదురుఁడు సమ్మతించిహరియా, జ్ఞనుబవళింపంజనియెఁ
వనజాక్షుండా పాన్పుపాల్కడలి, యనితలంచికూర్కొనియెఁ.42

వ॥ ఇట్లుసుఖనిద్రితుండై పుండరీకాక్షుండున్న సమయంబున. 33

పృభాతకాలవర్ణనము.

సీ॥ ధృతరాష్ట్రకోదండ్ర, కిట్టిబొట్లబ్బున
నివ్వధమానంబొడిచెను, వేగుఁజుక్క
కౌంతేయశతృల, కాంతలిక్కదు సు
గోపాలయనురీతిఁ, గోళ్ళుకూసె
ధృతరాష్ట్రుఁడికఁదెల, తెలుఁగోవునిట్లను
పోలుపునందూర్చునం, దెలుపుకోచె
ధర్మభూపతిశతృ, ధైర్యంబులుచలించు
నీలీలననుపోల్క, గాలివీచె

తే॥ గీ॥ నాదుృవదపుత్రిశోకమి, ట్లాఱునెడు
భంగిఁబ్రతియింటనాఱెదీ, పంబులెల్ల
భీమునకునింకకోపాగ్ని, వేగఁబొడము
నిట్టులనుమాడ్కిఁదూర్పున, నెఱుపువొడమె. 63

చ॥ కనకిరణంబులట్టులిక, ధర్మజుతమ్ములయమ్ములాసుయో
ధనుపయివానిసేనపయిఁ, దద్దయుఁగృమ్మనటన్నభంగినో
ప్పెనుదొలిగట్టునందువిధి, విష్ణుశివాత్మకగాత్రుఁడుజ్జగ
జ్జనుతిపాత్రుఁడుందొగల, శత్రుఁడుసారసమిత్రుఁడయ్యెడన్ 64

వ॥ అంతకుమున్న వేకువజామున, దామోదరుండగ్గరి వందిమా
గధులిట్లనిరి॥ 34

కవిరాజవిరాజితము.

ప్రతిభయమోచన ! వారిజలోచన ! భావుకయోచన ! ప్రాజ్ఞఘనా !
వితపరిభావణ ! మిత్రవిభూషణ ! మేచకభూషణ ! మేల్కొనుమా !
పతగరధోజ్జ్వల ! ప్రాజ్యవినిశ్చల ! పాపహరా ! తెల, వాఱెహరీ !
రతిపతికోటివి, రాజయుతా ! కవి, రాజవిరాజిత, రాజనుతా ! 65

వ॥ అనుమంగళగానంబుల నగ్గానలోలుండు మేలుకొని కాలోచితంబులుదీర్చి, కృతవర్మ సాత్యకులు మొదలగు నిష్టజనంబులంగూడి యుచిత ప్రదేశంబునంగూర్చుండెనంతట. 35

మొదటిభాగము.

సంపూర్ణము.

శ్రీ ర స్తు.

శ్రీరాధాగోపాలకృష్ణపరబ్రహ్మణేనమః

శ్రీకృష్ణునిరాయబారము హరికథ.

రెండవభాగము.

తే॥ గీ॥ ఒకరథంబునరాధేయ, శకునిదుస్స
సేనసహితంబుగావేడ్క, చిందులాడ
నెక్కి దుర్యోధనుఁడువచ్చి, కృష్ణుఁగాంచి
యెంతయుంగొనియాడితా, నిట్టులనియె. 66

22 కాంభోజి॥ రూపకము॥

ప॥ బావా । సభలోనికిరా । రావేమోయనివచ్చితిరా । బా॥
అ॥ ప॥ నీవేతెంచెదవనిసభ । దేవేంద్రాసనసన్నిభ ।
మైవెలుంగుమణిపీఠము । నమర్పించియున్నారము॥
మి॥ దేవనదీపుత్రుండును । మావిదురుఁడుద్రోణుండును ।
భూవరులునుబరిజనులును । బొగడఁదండ్రిసభనుండెను॥ బా॥

చరణము. 1

1. నందకధర । పయినమ్మాయి । నావెంటనుగావ్రాయి ।
స్యందనమెటనున్నదోయి । నరగరథం బెక్కుమోయి॥
మి. నందివాడజగన్నాథ । వందిత । సద్గుణయూథా ।
చందనకీర్తివిరాజీ ! సర్వవైరికాంభోజీ । ॥బా॥

వ॥ నావుడు దేవకీనందనుం డానందించి నిజరథంబెక్కి శుభవాద్యంబులు మ్రోయుచుండఁ గృతవర్మసాత్యకులొక రథంబునను, దుర్యోధన, దుశ్శాసన, శకుని, కర్ణులను దుష్టచతుష్టయం బొకరథంబునను, నిరుగెలంకులవచ్చుచుండఁ బురజనులకుం గన్నులపండువుగా, రాజమందిరద్వారంబు సేరంబోయి, యచటనుత్తమరథంబు నవతరించి తనకెదురువచ్చిన విదురునిహస్తంబునొకచేతను, సాత్యకిహస్తంబునొకచేతనుబట్టి, కర్ణదుర్యోధనులు జనసమ్మర్దంబడంచుచుండ సభలోనికరిగి, తనరాకంగని లేచిన సభికులమన్నించుచుఁ దనకొఱకచ్చట నమర్చియుంచిన రత్నసింహాసనంబు నంబుజాక్షుండలంకరించి. యపుడాకసంబునంగనిపించిన నారదాదిమహామునులంగాంచి, ధృతరాష్ట్ర భీష్మద్రోణాదులకా వేణునాదలోలుండిట్లనియె 36

మంజరులు. 2

మనలఁజూచుటకునారదప్రముఖు, మహర్షులిచ్చటికిపుడు
చనుదెంచిరివారలఁబూజింపక, మననుండుటతగదెపుడు. 43
అనవినిభీష్ముఁడుపరిచరులచేత, నాసనములు దెప్పించె
మునులనందునిచియర్ఘ్యపాద్యములఁ, బూజసల్పిమెప్పించె. 44

ఉ॥ ఆదటనెల్లరున్మునుల, యానతినర్హపుగద్దెలందున
మ్మోదమునన్వసించిహరి, మోమునఁజూపులుసిల్పియొక్క మా
టేదియుఁబల్కకచ్చెరువు, లెచ్చఁగఁదామచలస్వరూపులై
పోదిగనుండనందఱును, శ్రోత్రములారవినంగనాంబికే
యా! యటవొప్పవిన్మనుచు, నచ్యుతుఁడిట్లనెవిస్ఫుటంబుగన్॥ 67

23 మలయమారుతము॥ త్రిపుట॥

ప॥ కురుకులాంబుధిపూర్ణసోమా! జెరుకులేకాలించుమామా!॥కు॥
అ॥ ప॥ నరకగతిఁబుణ్యగతినెఱిఁగిన । వరకళానిధివీవుకావునఁ ॥ కు ॥

చ॥ బరికించినవన్నియునైనను । గుఱుకులకుఁబాండవులకేను।
సరికట్టహితుఁడననివచ్చితినొకకాదుహితవుఁజెప్పఁబూనితిఁ॥కు॥

చరణము. 1

పాలునీరునుగలిసినట్టుల । వారువీరునుగలిసియాయల।
నేలునట్టులోనర్పమింకను । మేలుగల్గునుసములుభయులును॥ 1
మి॥ రాలుగాయతనముడిగివనుల నాలితోడవగచుపాండవుల
యాలాపింపుడుపుమునీనైన । రటన్నమలయమారుతంబునఁ ॥గు॥

ఆంబికేయా! మొదటినుండియు మీ భరతవంశంబునందు ధర్మప్రవర్తనంబును, యోగ్యతయును, సత్యభాషణంబును, నభివృద్ధియును, గలుపుఁగోలుతనంబును, భూతదయాళుత్వంబును, గలిగియుండెనని మిగులఁ బొగడ్తకెక్కియున్నది. నీవును, నీతమ్ములును, గుమాళ్లును, నేతద్వంశంబులోని వారలైయుండియు నిప్పుడాసుచరిత్రక్రమంబుండప్పి దుర్యశంబందందలంచనేటికి ?. 37

క॥ భరతకులమునకుఁ బెద్దవు । వారవీవై నందువలనఁ, దుదిఁబుణ్యంబున్నరకమునినుఁబొందెదునిది। యరసినడుపుమెల్లవారి,కందముగాఁగ ॥68

మంజరులు. 3

జననంబాదిగదుష్కృత్యములకు, జంకరునీవుత్రకులు
ధనమార్జించుటకీమార్గముకా, కనులేవేమార్గములు? 45
మీకువారలకుఁబొందొనగూడిన, నీకునాకుఁగులమునకు
భూకాంతులకును మేలురణమైనఁ, బుట్టుహాపియుండదకు. 46
పొందుసేయసివుగట్టిగాఁదలఁ, పొందినసశక్యముగు నే?
నందనులకుఁదండ్రిబుద్ధిసెప్పుట, యుందుపేకుతగవగునే? 47

24 భైరవి॥ త్రిపుట॥

ప॥ తెలియుదేపాండవులబలిమి ? పొలియదేశాశ్వతమొకలిమి ?
అ॥ ప॥ కొలుపదెసౌఖ్యంబుచెలిమి ? మలుపదెపగయుగ్గిరలిమి ?
మి॥ కలుపుమీపువారినివారిని నిలుపుముభయకులములభూమిని
దెలుపుమునీనుతులకెకరణి గెలుపుకలుగదనిభూపాలాగ్రణీ ! ॥ తె॥

చరణము. 1

1. కులుకుచున్నారునీతనయులు కలశభవరాధేయభీష్ములు

కలరటంచును వారినెల్లను గలనఁ గూల్చును బార్థుఁ డొకఁడును

మి॥ కలరె నీదు కొడుకు పక్షమున
బలరిపుసుతు గెలువ నెవరికైన ?
నలయక తఁడు సంగరస్థలిని
గెలువలేదె మును ఖైరవీశుని ? ॥ తె ॥

చ॥ వినుమొక మాటరాజమణి! భీష్ముని ద్రోణుని భీమపార్థులం
బెనకువ నింకునందు బల, విక్రమసంపద నోర్వనూరు తా
జనపతు లెందరో కలరు, చావక నందఱు నీబలంబులై
నినుఁ గొలువన్ సుఖించుటిది, నీతిక దాయికి సంధిఁ గూర్చుమా॥ 69

మంజరులు. 3

సంధిఁ గూర్చి పాండవులు నీసుతులు, సకలనృపులు నినుఁ గొలువఁగా
సింధుచతుష్కపరీతభూమిర, క్షించుము యశంబు నిలువఁగా. 48
నీవిప్పుడు సంధి సేయకున్నను, నిఖిలనృపులు సమసెదరు.
నీవా పాపము నొందెద వుజనులు, నిన్నిల నిందించెదరు. 49
వారు తెగిన నీ వారు తెగినదు, ర్వారదుఃఖమిఁ కేయగను
వారు వీరు నిన్నుఁ గొలువ నేలిన, భూరిసౌఖ్యమీ కేయగును. 50

వ॥ గాంధారీసుందరా! నీనందనులును, పాండునందనులును, నీటికోవిదులు, సత్యసంధులు, పరాక్రమవంతులు, కందర్పసుందరులు, సుకుమారులు కదా? ఇట్టివారలందఱును, నిష్కారణవైరంబునం బోరాడి క్రూరనారాచంబులం దెగి, యమాగారంబున కేగినట్టి దుఃఖభాగంబున కెట్లోరువవచ్చును? కావున నిట్టిఘోరమరణంబులు సమకూరకుండు నట్లుల, వారినివీరిని రక్షించితేని, నీతిమంతుండవనియు, శాంతయుతుండవనియు నెల్లవారిచేఁ గొనియాడంబడుదువు. 38

ఆ॥ వె॥ తండ్రిలేనివారు, తత్పాండవులు నీవు
చిన్నతనమునుండి, పెంచినావు
నడుమ నీనఁ గాచి, నక్కలపాల్సేసి
నట్టులనిపుడు వారి, నడఁచఁదగదు. 70

వ॥ విచిత్రవీర్యనందనా! నేనిటకువచ్చునపుడు పాండునందనులం
దరు నీకు మ్రొక్కి, యొక్కమాటగా నీతోఁ జెప్పుమని నాకుం జెప్పిరా
వాక్యంబులు చెప్పెద నీవాలకించుమని గోపాలకృష్ణుండిట్లనియె. 39

25 పీలు॥ త్ర్యశ్ర॥

ప॥ విన్నపములువినుమయ్యా! యున్నతోఁ బెద్దయ్యా! ॥ వి ॥
అ॥ ప॥ చెన్నుగ మ్రొక్కితిమయ్యా! చిన్నలమమ్ము మరువకయ్యా! ॥ వి॥
మి॥ అన్నతో పదురెండు నేడు । లడవినుంటి మొక్కయేడు।
పన్నితిమజ్ఞాతవాస । మున్నియతింగడుఁబ్రయాస ॥ వి ॥

చరణము. 1

1. వీయానతితో సమయము । నాయాసమయిన వ్యర్థము।
సేయకఁ ద్రిప్పితిమికనుక । మాయిలసగమొసంగుమిక॥
మి॥ మాయెడఁ దప్పేమున్నను । నీయెడ క్షమించుటొప్పును।
నీయన్వయమునంబోలు । నేమిథ్య! యనంతపీలు ॥వి॥
శా॥ నీవే తండ్రివి తల్లివింగురువువు, న్నీవే కదుంజుట్టము
న్నీవే కాపరులెవ్వరయ్య! కరుణ, న్నీపుత్రులన్మమ్ములన్
వేవేలేదులు నీవు తుల్యమతితో, వీక్షించి రక్షించినన్
రేవెల్గుందొడవైననోంచునటునీ, వ్రేలెత్త్యేడన్? నాయనా! 71
వ॥ అని నీతోఁ జెప్పుమని సభికులతో నిట్లనుమనిరి. 40

మంజరులు 2

సధర్మమగు వంశము వర్ధిల్లును, నధర్మమగు వంశంబు చెడున్
యదార్థముగఁ గర్మలకుఁ దగిన ఫలఁ మాదైవమిచ్చునెపుడున్, 51
నీవును సభికులు నేమన్న ననుఁడు, నీతియు ధర్మము నరసి
భావశుద్ధిఁ జెప్పితి సేయుండీ, భంగిని గ్రోధముఁ బాసి. 52
తే॥ గీ॥ పాండవుల కర్ధరాజ్యంబుఁ, బంచియిడుట
కంటె మేలెద్దికలదు? మే, వంటఁగాదు
ధర్మవిదులైన పెద్దలీ. తావునందు
నొప్పు మీఱ విచారించి, చెప్పుడింక. 72

వ॥ అనిపలికి వనమాలి ధృతరాష్ట్రునకిట్లనియె. 41

మంజరులు. 2

వారితండ్రిపాలువారికిడినీ, పాలునీవుఁగొడుకులును
ధారుణిఁగుడిచిసుఖముబొందుడుమి, త్రిబంధుజనులలరఁగను. 53
ధర్మరాజుసత్యనిష్ఠయోగ్యత, ధర్మముచేవయెఱుఁగవే ?
నిర్మలాత్ముఁడతఁడునీకుఁజేసిన, పేర్మియెల్లమఱచితివే ? 54

సీ॥ మఱచితివేనినీ, కెఱుకచేసెదవిను
జననాథచంద్ర ! య, శ్రద్ధలేక
ధర్మభూపాలు ! డిం, ద్రప్రస్థముననుండి
యధిపులునినుఁగొల్వ, నటులసేయఁ
దలఁచిరాజులనెల్ల, గెలిచిదిగ్విజయుఁడై
యమరంగరాజసూయంబొనర్చి
యుండఁగాదుర్యోధ, నుండుసౌబలుచేత
మాయజూదమునసం, పదహరించె

తే॥ గీ॥ నదియునుంగాకసభనుద్రౌ, పదినిఁబట్టి
దోసమనకఁగడంగిదు, శ్శాసనుండు
మానభంగముఁగావించె, దానికీవు
సమ్మతించితివాఁగాదె ? జ్ఞప్తిలేదె ? 73

ఉ॥ అట్టుపరాభవింపఁబడి, యాయమసూతిప్రతిజ్ఞపట్టితోఁ
బుట్టులతోడనాద్రుపద, పుత్రికతోడనుగఁటెసెరుఁదా
జట్టునుఁదుచున్నవనులఁ, బల్లెలగాలముఁదీర్చివచ్చియి
ప్పట్టునఁదండ్రిపాలుఁగొని, భక్తిమెయిన్నినుఁగొల్వనెంచెదుర్ 74

26 నవరోజు॥ త్రిపుట॥

ప॥ చెప్పుమాధర్మజునిపోలిక !
నొప్పునృపులెవ్వరోనీవేలిక ! ॥చె॥

అ॥ ప॥ తప్పనాకలనైనసత్యముఁ ?
జెప్పనాముప్పననసత్యము ?

మి॥ నెప్పుడువిడువకుతనశాంతముఁ
దప్పనధర్మమునశ్రాంతము
నొప్పనహింసనీయుగప్పిన
నిప్పుకాదెయేమిచెప్పఁ? జెప్పినఁ ॥జె॥

చరణము. 1

1 ప్రీతిగావినుగాధిజుఁడుతగ
భూతిచేనుమాయనుహరింపఁగ
నాతితోఁగొడుకుతోఁశ్రమఁగొని
నీఁచదప్పకమరలసిరిఁగని
ఖ్యాతిఁజెందినహరిశ్చంద్రుని
రీతినీసుతుమాయఁబెనఁగొని
భూతిఁజెడినీయానతింగని
నాతితోసోదరులతోఁజని
మి॥ జాతినేలనడవులనలసెను
లాతివాఁడె? సమయమునెఱపెను
మూర్తిముదవకిలనీయుఁదగుఁ
నీతివిదులకాతఁడునవరోజగుఁ ॥ జె॥

తే॥ గీ॥ శాంతియునువినయంబును, గౌరవంబు
భూతదయయునుసత్యంబు, నీతిగుణము
నొందుధర్మజునకుసాటి, యుర్విలేదు
నతనికినతండసాటియౌ, నంబికేయ ! 75

మంజరులు. 3

ఇంకేమనిచెప్పుదునీతనయున, కికనులోభగుణమడఁచి
శంకలేకఁదెమ్ముపాండవులని, చ్చటికినధర్మమువిడిచి 55
నీపదంబులంబూజించుచుఁదమ, నేలదామునేలొకనుచుఁ
రాపులేకవారుందురునీసం, రక్షణమోదముఁగనుచుఁ, 56

ఇత్తెఱంగుసేయుటకయిష్టమై, నట్టులైనఁబోరునకు
వత్తురీరెండుతెఱఁగులనిష్టము, వచ్చినదెద్దియొవలుకు 57

ఆ॥ వె॥ అనినసభికులెల్ల, నానందముగవిని
యింతధర్మవేది, యింతధీరుఁ
డింతమాటకారి, యెవడంచునిచ్చేష్టు
లగుచుఁజూచుచుండి, రట్టియెడను॥ 76

వ॥ జామదగ్న్యమహాముని దుర్యోధనునకిట్లనియె. 42

27 మోహన॥ త్ర్యశ్రి॥

ప॥ వినుమయ్యాదుర్యోధన ! హీనులలరనాబోధన ॥ వి ॥

అ॥ ప॥ ఘనబలుండగుదంబోద్భవుఁ । డనుదొరకథఁదెల్పుదీవు ॥ వి ॥

మి॥ మునునరనారాయణులను । మునులుగంధమాదనమను
పెనుగట్టునఁదపముసేయఁ । గనిచనెదొరవారిడాయ ॥ వి ॥

చరణములు. 2

1. ఈకీతింజనివారినిఁ । బోరాడెదరారండని।
చీరినవారలువలదని । చెప్పినవినకున్నవానిఁ॥
మి॥ గూర్తిరంబుగనరుంకుకని । కుశముష్టిందూపులతని।
పైఁయమునగుప్పిదొరను । భంగపెటితావిడిచెను ॥ వి ॥

2. ఆనరనారాయణులిల । లోనంగృష్ణార్జునుల
మేనులతోజనియించిరి । కానవారితోనెవ్వరి॥
మి॥ కైనవిరోధంబుతగదు । మానవులనియెంచవలదు।
హానిఁజెందకీవిందున । సూనబాణసమమోహన! ॥ వి ॥

వ॥ అనిన యనంతరంబ కణ్వమహాముని దుర్యోధనునకిట్లనియె. 43

ఉ॥ ద్వైతవనంబునందునును, పాండవులుండెడువేళనీచమూ
వ్రాతములన్జయించినను, బంధనఁజేసినచిత్రసేనుగ
ర్వాతిశయంబుఁదూలిచిద, యామతినిన్విడిపింపలేదె కుం
తీతనయుల్ ?బలాధికులు ! నీవెటులిప్పుడువారిగెల్తువ
య్యా! తగుసఖ్యమీకుఁదుహి,నాంశుఁడుత్పలమాలపోలికన్. 77

వ॥ అనినపిమ్మట నారదమహర్షి దుర్యోధనునకిట్లనియె. 44

మత్తకోకిల.

ఉత్తమోత్తముఁడై నకృష్ణున్ఁ, దూర్చిచొప్పునఁబాండుభూ
పోత్తమప్రియపుత్రవర్యుల, బొందొనర్చిసుఖంచుమా
రిత్తకయ్యమిదేలఁ? బల్లవ, బృందమున్ దినివేసవిణ్
మత్తతన్సుఖమందుచుండెడి, మత్తకోకిలకైవడిన్॥ 78

వ॥ అనియిట్లిమ్మన్వుర మునీంద్రులుంబలికిన హితోపదేశం
బును నిరాకరించి, సుయోధనుండు కర్ణుని హస్తముంబటి నవ్వి, కర్ణా!
వీరిపిచ్చిమాటలువింటివే? యని మునులతోనిట్లనియె. 45

మంజరి. 1

మహినమవిధియేమసిసృజించెన, మూర్ఖుడికనగునుగాకింకన్
బహుభాషణములుపలుకుటమానుఁడు,పనికిరావుమావంకన్ 58

వ॥ అనినవిని ధృతరాష్ట్రుండు శ్రీకృష్ణునకిట్లనియె. 46

చ॥ తపసులుసీవుఁజెప్పినవి, ధంబునగార్యమునిర్వహించిసౌ
ఖ్యపడఁగనోచనై తివిన, నాత్మజుఁడేనువచించినట్లుగాఁ
గృపణుఁడువీనికీవుమది, కింపుగబోధన జేసినాపయిం
గృపఁగనుమయ్యశౌరి!యనఁ, గృష్ణుఁడనె ధృతరాష్ట్రసూతికిన్. 79

28 హంసధ్వని॥ రూపకః ॥

ప॥ వినుమీవికనామాట । జననాయక । సరిబాట । వి ॥

అ॥ ప॥ ఒనరనుఋషమనెడువారు। తనతోనుఋకంగరారు ॥ వి ॥

మి॥ అనిలకుమారుఁడుఁబార్థుఁడుఁ । గినిసినచోఘాలాక్షుఁడు
మనంగలేడదిసత్యము । మానుమయ్యశత్రుత్వము ॥ వి ॥

చరణము. 1

1 ఉత్తరగోగ్రహణమునా । డొక్కపార్థుడాలమ్మున
సత్తువఁగలనీసేనల । నొత్తిగించియాగోవుల
మి॥ మొత్తముఁదోల్కొనిచనఁడా? । యుత్తమా ఔ? వారితోడ
హత్తుకొనుము చెడకవనీ ! శ్రోత్తమ ! యిదిహంసధ్వని ॥ ॥వి

వ॥ అనిన విని నిరుత్తరుండై యున్న దుర్యోధనునకు భీష్మద్రోణులిట్లనిరి. 47

ఉ॥ శ్రీహరియున్ మునీంద్రులును, జెప్పినపద్ధతిఁ గొప్పుమయ్య!
సందేహమునొందనేలఁ? జెడుఁడెన్నఁడుఁ బోవక మంచిద్రోవను
త్స్నేహముతోడఁ బాండవుల, సఖ్యమునన్ మనుమయ్య! యింకనీ
వాహవకేళిఁ దక్కి సుఖ, మందినమాకును సంతసంబగున్. 80

తే॥ గీ॥ మాధవుండిందువచ్చిన, మాటచొప్ప
తనకునన్మతియనియెనీ, తండ్రికనుకఁ
దండ్రియానతిఁదలనిడి, ధరణినేవు
రాజితయశంబుఁ గాంచుము, రాజరాజ! 81

మంజరి 1

తాతతండ్రిగురువుజగద్గురువును, దగనాడినమాటలను
బ్రీతివినుము దుర్జనవాక్యంబుల, రీతివిడుము మేలగును 59

29 అఠాణా॥ రూపకము॥

ప॥ తడయకఁజనుహరితోనా । ధర్మజుఁ కడకుసుయోధనా! ॥త॥
అ॥ ప॥ అడుగులకు జోహారిడుమా । పుడమినొసంగిదననుమా ॥త॥
మి॥ కమబ్రేమతోడవడకేఁడు । వడముడికవ్వడినకులుఁడు
నోడంబడుచునహదేవుఁడు । వడిన్నిన్నుఁగౌఁగిటనిడుఁ ॥ద॥

చరణము. 1

1 పాండవులును నీవుమణీ! మండితపీఠినిదండ్రిని ।
నిండోలగమందునిచి । దండిదొరలుమీరుఁగొలిచి ॥
మి॥ యుండుఁడెపుడునపుడుభాను
నెండకలరుతమ్మిత్రాలను
మిండునవ్వారికైనా । పండుగయగునాతానా ॥త॥

వ॥ అనియనేక విధంబులం జెప్పి, సుయోధనా! బుద్ధిమంతుండవై పాండుపుత్రులకు ధాత్రీమండలంబుఁ బంచియిచ్చి పెద్దల దీవెనలందని, కులంబునలరింపుమనిన విని దుర్యోధనుండమ్మాధవునకిట్లనియె.

మ॥ జలజాక్షా! వినునీవుభీష్ముఁడును నా, చార్యుండునప్పుండు పు
త్త్రులపక్షంబుననున్న వారగుటనన్, దూషింతురేకాని సే
నలకౌంతేయులకెన్నఁడున్నలుపరే, దన్యాయమున్ జూదమం
దలఘుప్రేమగలట్టిధర్మజుఁడుము. న్మానక్త్రితోఁదానె సౌ
బలుఁగోఁజూదమునాడియోడిచనెమా, బాబాయియాజ్ఞప్తిచేన్ 82

ఆ॥ వె॥ అపుడుచిన్నవాడ నగుటచేఁబాండవుల్
సలిపినట్టిప్రతిన, సమ్మతింప
నిపుడుతండ్రివారి, కిలనొసంగెదనన్న
నెట్టులొప్పుకుందు, నేనుకృష్ణ! 83

మంజరులు. 3

అబలుండనెత్తొత్రింబువిడుచుటకు। యమసుతునకుమొక్కుటకున్?
విబుధేంద్రునకైనమొక్కశౌర్యము। వెలయించెదజగమునకున్. 60
పాండుసుతులునిష్కారణముగననుఁబట్టివధింపఁదలంచి
ఖండనమునకెత్తివచ్చుచుండిరి, దండిమగలఁబిలిపించి. 61
వాడిసూదిమొనఁదగిలినంతైన, వసుధనీయదురమందు
నోడకున్నవారుభూమినేలుట, కొప్పకొంటెనీనింకు 62

క॥ అనవినికోపంబున న
ద్దనుజహరుఁడుపుండరీక, దళనమనేత్రుం
డనుబెల్లఁబోయిలోహిత
వనజాక్షుండగుచునగుచు, వానికిఁబలికెన్. 84

30 ఆరభి॥ త్రిపుట॥

ప॥ దొడ్డవాఁడవులేచాలించుము
గుడ్డిదొరకొడుకాత్మస్తవము ॥దొ॥
అ। ప॥ ఒడ్డుగలగురిగింజయెపుడును
ముడ్డికిందినలుపెఱుంగును? ॥దొ॥
చ॥ బెడ్డలకునుగిరులకుభేదము
ఒడ్డులేనిఘనశరవర్షము

పడ్డప్పుడుతెలియునులేదోర
బిడ్డ ! నీకునీమిత్రులకునుధర ॥దో॥

చరణములు, 2

1. అన్నమందునవిషముఁగలుపుట
పన్నగమ్ములచేఁగఱపించుట
మున్నునిద్రితునీటఁద్రోయుట
పున్నమేలక్కయిలుఁగాల్చుట
మి॥ లన్నగారిఁగపటద్యూతముఁ
బన్నిగెల్చుటేపురుషార్థము
కన్నతల్లికైనసాధ్వినాడిచి
మన్నించితివంబరంబులొలిపించి ॥దో॥
2. ఇన్నికీడులుఁగావించుటకుఁ
జిన్నతనముకాకుండెనీకుఁ ?
నన్నదమ్ములభాగమిడుటకుఁ
జిన్నతనమయ్యెనెనీకు ?
మి॥ నన్నివిపత్తులలోమెండవు
సన్నిధినిఁదప్పకఁబాండవు
లున్నవారుకావునమ్మతిని
వన్నెసెడకఁగనివారభివృద్ధిని ॥దో॥
తే॥ గీ॥ ఇవ్వికాకెన్నిరాయపక్కృతులుపాండు
సుతులకొనరించికడులోభ, మతినిమించి
పాండవులెపాపమతులని, పలికితహాహా !
నంగనాచులభర్తవ, నంగవచ్చు. 85.

మంజరులు. 2

ఆకలిఁగొనిముష్టిపండ్లుమెసవిన, నవికడుపునందిముడునే ?
శ్రీకరులగువారిపాలసీతన్నిఁ, గైకొనిబ్రదుకందగునే ? 63

నిప్పువంటలంబడి చెడుమిడుతల, చొప్పున నీబలములతో
నప్పాండవ బాణాగ్నిఁ జెడుదువిది, తప్పదేమని తలఁచితో 64

వ॥ అనియనేకవిధంబుల జనార్దనుండు పలికిన దుర్యోధనుండు సంతాపంబున నూరకున్నంగని దుశ్శాసనుండన్న కిట్లనియె. 49

శా॥ అన్నా ! తండ్రియుఁ గృష్ణుండు స్సురుఁడు భీష్మాదుల్దగం జెప్పఁగా
విన్నారందఱు ధర్మమార్గమిక తీ, విందాఁ గ్రిక్కసంధింపకు
న్నన్నారాయణమూర్తి కోపమునన, న్యాయుండవంచున్నిను
న్నన్నున్నవ్వంశముఁ గూల్చు ధర్మనృపతి, న్రక్షించు నెల్లప్పుడున్. 80

క॥ అనవిని గ్రిక్కున దుర్యో
ధనుండు తండ్రిని మురారిఁ, దమ్ముల నాభీ
ష్ముని ద్రోణుని మన్నింపక
ఘనగర్వముతోడ లేచి, కడువడిఁ జనియెన్ 87

వ॥ అప్పుడా సభికులందఱును దుర్యోధనుం డెంతటిమూర్ఖుండొం డైనం గలఁడే ? యిందఱు పెద్దలు ముద్దుగాఁ జెప్పిన నంగీకరించక, నిరాకరించి సగర్వంబున దిగ్గున లేచిపోయె నింక వీని కెట్లు బ్రదుకవచ్చునని యనేకప్రకారంబులం బలుకు నకోలాహలంబు, మందరవసుంధరాధర భ్రమణ విఘూర్ణమాన క్షీరవారాశి వీచీమాలికా కోలాహలంబనుకరించె నట్టియెడ ధృతరాష్ట్రుండతిభయంబున విదురునికిట్లనియె. 50

మంజరులు.

బుద్ధిమంతురాలుగనుక సుతునకు, బుద్ధిఁ జెప్పనీవంకన్
సిద్ధంబుగ గాంధారిం దోడ్కొని, శీఘ్రంబున రమ్మంకన్. 65
అనంగవిని చని విదురుండాయం, గనామణినిఁ దోడ్తెచ్చెన్
దనూజునిం బిలిపించి యిట్టులా, పెనీతిగా వాక్రుచ్చెన్. 66

31 మాఁయవా ॥త్రిపుట॥

ప॥ ముద్దుగా నామాటవినుమా
వద్దురద్దిసుమారచంద్రమా ! ॥ము॥

అ॥ వ॥ కద్దనీకు సుఖంబు పెద్దల
సుద్దులంగీకరించినయెడల ॥ము॥
మి॥ పద్దుఁదీరిచిన పాండవులకు
హద్దుభూమినొసఁగుమీ నవకు
మొద్దుకానిసూదిచివరయిల
నద్దునంతయీయననుట మేలా ? ॥ము॥

చరణములు. 1

1. ఎల్లిదమ్ముగ జయముగలుగునె ?
బల్లిదులతోఁ బెనఁగవచ్చునె ?
మల్లియకు నుల్లిసమమగునే ?
పల్లి కత్తినిఁ ద్రుంచివైచునె ?
మి॥ తల్లిదండ్రి చెప్పినవాక్యముఁ
జెల్లించెడికొడుకే కొడుకనుము
మెల్లిగ నానుడిఁ దలఁచి భవా !
చెల్లించుము తెలివకుమువూరువా ॥ము॥

వ॥ అనియనేకవిధంబుల గాంధారియుబోధించిన నమ్మాటలదె
స నిరాదరణంబొనరించి, మరలనేగి కర్ణశకునిదుశ్శాసనులంగూడి, దు
ర్యోధనుండు దుర్మంత్రంబునకుంజొచ్చి వారలకిట్లనియె. 57

సీ॥ వింటిరే సఖులార ! వెన్నుండు తనబోధ
కేనొప్పనేదని, యిచటనున్న
ద్రోణభీష్ములఁ దన, తోఁ గూర్చికొనినన్నుఁ
జెఱవెట్టనెంచుట, లెఱిఁగియుంటి
మదికానమనమెయా, యబ్జలోచనునిందు
బంధించినట్లైనఁ, బాండుసుతులు
దిగులుఁ జెందుదురట్లు. దిగులుఁ జెందక మనా
పైకెత్తివచ్చిన, భయములేక
తే॥ గీ॥ నచ్యుత సహాయహీనులై, నట్టివారి

నాలమందలఁ దోలిన, ట్లాలమందుఁ
దఱుమవచ్చునుగోటలు, పెటికినట్టి
పాములింకెట్టులోనరించు, బ్రాణభయము ? 88

మంజరులు, 2

అనిపల్కి-నశకునికర్ణదుశ్శా, సనులుసెబాసనియటుల
నొనరించుటకొడఁబడియాయత్నం, బుననుండిరిధృతిమిగుల 67
ఈదుర్మంత్రముసాత్యకియెఱింగి, కృతవర్మకుఁ గృష్ణునకుఁ
మోదంబునఁ దెల్పిననగియిట్లనె, మురారిధృతరాష్ట్రునకుఁ, 68

మ॥ ధృతరాష్ట్రాధిప ! వింటివే ? సుతునిదు, ర్నీతిప్రచారంబుము
న్నతిదుష్టుండగుకంసుఁడిట్లెపితృవా, క్యంబున్నిరోధింపఁద
త్పితృవాక్యంబునఁగంసుఁద్రుంచికులము, ద్దీపింపఁగానేనుఁజే
సితినట్లిప్పుడొసర్వత్రాజ్ఞయిడుమా, సేమంబగున్నీకికన్ . 89

ఆ॥ వె॥ అనవుడాంబికేయుఁ, డప్పుడావిదురుని
సరగఁబంపిమిత్ర, సంయుతముగఁ
గొమరునాసభాస్థ, లమునకుఁబిలిపించి
పలికెనట్టులెల్ల, వారువినఁగ. 90

32 పూరి॥ త్రిపుట॥

ప॥ దితిసుతారినిఁబట్టెదారా ?
బ్రతుకనెంచినవాడవేరా ? ॥దితి॥

అ॥ ప॥ అతనికన్నను బలుఁడవటరా ?
ముతుకగుణమెటనుండివచ్చెరా ॥ది॥

మి॥ అతిశయించియిాదురాత్మగ్గులు
మతిఁజెడఁగొట్టిరినాపలుకులు
నతిక్రమించితివిందుఁగనుక
హితంబగుదువాప్తులతోనీవిక ॥ది॥

చరణము. 1

1 గాడిదా ! గాలినోడియవచ్చునె ?
లేడిదాటిసింగమునుగెల్చునె ?
కోడడాటిఖగేంద్రుఁగూల్చునె ?
వాడిదాత్రిమునూదివిఱుచునె ?
మి॥ తాడిదామరకుఁ జెగునే ? హరి
మోడిదాసరయ్యెకాడెమరి ?
వేడిదావశిఖిఁబడియోరీ !
బూడిదకాకయుండునేపూరీ ? ॥దితి॥

చ॥ అనవినియాసుయోధనున, కవ్విదురుండిటువల్కె శైశవం
బునశకటాఘులంబకుని, బూతనధేనుకవత్సదైత్యులం
దునిమెను శైలమెత్తెనుమ, నుష్యుఁడుకాడితఁడాదివిష్ణుఁడి
ఘనుఁజెఱవట్టనీకలవి, కాదిఁకమానుచెండగనేటికిన్ ? 90

మంజరరు. 2

అనుపల్కులువినకతఁడుకర్ణునకుఁ,గనుఁగీటినఁగనియతఁడు
పెనుబాముంబోలురౌద్రుచేకొని, చనహరిడాయఁగనపుడు 69
హరికనినుయోధనా ! నేనొక్కఁడ, ననిపట్టందలఁచితివా ? ।యని।
దరహాసముసేయుచువెఱువకనను, సరగునఁబట్టుముతులువా ! 70
వ॥ అనివచించి శ్రీకృష్ణుండు విశ్వరూపంబుధరించె నట్టియెడ 52

సీసమాలిక.

1 ఫాలస్థలంబున, బ్రహ్మదేవుఁడువక్ష
మందుభర్గుఁడుముఖం, బందువహ్ని
2 ప్రక్కలవరుణేంద్ర, పౌలస్త్యయమమరు
ద్విశ్వలాదిత్యులు, నశ్వినులును

3 సవ్యాపసవ్యభు, జంబులగాండీవ
హేలయుక్తులై పార్థ, బలహారులును
4 వీపునంగునిజాయు, ధోపేతులైధర్మ
నృపవాయుతనయమా, ద్రీసుతులును
5 నూరులన్వివిధాస్త్ర, యుతపాణులైయదు
వృష్ణిభోజాంధక, వీరవరులు
6 సత్కారంబులశంఖ, చక్రగదాఖడ్గ
శక్తిశార్ఙ్గాదిను, సాధనములు
7 శ్రోత్రనాసానేత్ర, సుషిరంబులసధూమ
పావకోజ్జ్వలశిఖా, ప్రచయములును
8 ఘనరోమకూపము, ర్గములంబ్రళయభాను
భానునిభప్రభా, ప్రకరములును

తే॥ గీ॥ నెంతయువెలింగెగడుదుర్ని, రీక్ష్యమైన
విశ్వరూపంబుఁజూడంగ, వెఱచిరెల్ల
వారుఁగన్నులుమూసికూర్చి, నృడిభయాన
కాద్భుతరసాంబుధులమున్గి, రట్టియెడను.

తే॥ గీ॥ కమలనేత్రుండునారదా, దిమునులకును
భీష్మకుంభజసంజయ, విదురులకును
దివ్యదృష్టియొసంగినఁ, దెలివిఁగనుచు
నాథునుఁహర్షవార్ధినో, లాడిరపుడు 91

మంజరి 1

జయజయశబ్దంబులతోభేరీ, స్వనములతోదవినిల్చి ॥శ్రీ॥
దయితునిపైసురలువిరులుగురిసిరి, శ్రద్ధయుముదమునఁబొల్చి. 71

వ॥ అట్టియెడనాసందడి ముకుందుని విశ్వరూపవిజృంభణంబుగా
నెఱింగి ధృతరాష్ట్రుండు శ్రీకృష్ణునకిట్లనియె. 53

మంజరి. 1

దేవదేవ ! కరుణించినాకిదుము, దివ్యదృష్టిశ్రితకల్పా !
నీవిశ్వాకృతినేగనిపుణ్యుఁడ, నైవెలసెదఘనతల్పా ! 72

చ॥ అనవుడుకృష్ణుఁడాతనికి, నట్టులొసంగినదివ్యదృష్టిచే
వనరుహనాభుదివ్యపద, వారిజయుగ్మముఁగన్నులారఁగాఁ
గనుఁగొనిశౌరి ! ధన్యతనుగంటినికంగలఁజాలనద్దియుం
గనుకనుదివ్యచక్షువులు, గ్రక్కననీవుపసంహరింపవే ! 92

వ॥ అనిప్రార్థించిన గోవర్ధనధరుండాకురువృద్ధు కన్నులెప్పటియట్లుండునటులంగావించి, నిజవిశ్వరూపప్రపంచంబునుపసంహరించి. నారదాదిమునులకనుజ్ఞనొసంగిన వారలంతర్ధానంబునొందిరి. పిమ్మట శ్రీకృష్ణుండటనుండిలేచి, తనసమీపంబుననున్న కృతవర్మ హస్తంబును దానవలంబించి యూరకవెడలిన నతివిస్మయంబున గాంధారీతనయం తిపురంబునకరిగెఁ గౌరవులందఱును సకలబంధుమిత్రపరిచారక సహితంబుగాఁదనవెంటరా శ్రీకృష్ణుండతి క్రోధరసంబున మొగంబుజేవురింప, ద్వారంబులుగడచి వచ్చునపుడు దారుకుండు తేరినొగలపైనుండి, కృష్ణుంగని నమస్కరించినంగాంచి, యచ్చటనిల్చి కౌరవులదెసందిరిగి చూచి మీరింకనిలువుండనిపలికిన, ధృతరాష్ట్రుండు కృష్ణదేవునిజూసి వినయంబుతో మ్రొక్కి తనకొడుకుంజూపియిట్లనియె, 54

33 రామప్రియ ॥త్రిశ్ర॥

ప॥ ననుదయరక్షించుహరీ !
ఘనకరుణారసలహరీ ! ॥న॥
అ॥ ప॥ ఇనపౌత్రునకనపరాధి
నని తెల్పుమునుగుణనిధీ ; ॥న॥

చరణములు. 2

1 ఎందఱెన్ని చెప్పిననా । నందనుండువిన డేమన ?
నందివాడజగన్నాథ । వందిత ! సత్యాసనాథ ! ॥న॥

2 సిరిగలకురువంశమునకుఁ । జెఱుపనచేటయ్యెఁగొడుకు ।
పరితాపమడంపుమయా ! స్మరగర్వవిరామప్రియా ! ॥న॥

వ॥ అనిపల్కినవిని యుపేంద్రుండు కృప ద్రోణ భీష్మ విదురా
ది శిష్టజనంబుల కిట్లనియె. 55

తే॥ గీ॥ వెలయధృతరాష్ట్రపల్కులు, వింటిరికద ?
మేమునేరంబెఱుఁగనని, యేమిటికివి
దాసుముఖ్యుండఁగాననేఁ, గానిచట
లేదుపనిపోయివత్తుఁగృ, పాదులార ! 93

మ॥ అనుచున్ శౌరిరథంబునెక్కి ధృతరా, ష్ట్రాదుల్వడిన్వెంబడిం
జనుదేరంజనికుంతిమందిరముప, జ్జందేరుఁదాడిగ్గిమె
ల్లనవారందఱితోఁడఁజొచ్చిప్రణతు, ల్పాండుక్షితీపాలకాం
గనకుంజేసిమురారియందఱువినం, గానాపెత్తోనిట్లనెన్. 94

మంజరులు· 2

భువినగణ్యారటనీసుతులకుఁగా, రవులునామపలుకులతో ।నిక।
నవినీతులఁద్రుంచిగొందునీసుతు, లవనీస్థలిముఖులుకులతో. 73
నీకొడుకులకీవుఁజెప్పవలసిన, నీతివాక్యములేమున్నన్
నాకుఁదెల్పువారికితరశుభము, న్నదెనీయానతికన్నన్. 74

వ॥ అనినంబృథాదేవి మధువైరికిట్లనియె 56

మ॥ జలజాక్షా ! యిటులన్మ్రనాసుతులతో, క్షాత్రింబుపజ్జింపకన్
గలనన్బాహుబలంబుచేరిపులవే, గంగూల్చిసామ్రాజ్యముం
జెలువందంగనిపన్నకేవ్వఁడనియుం, జింతిల్లకన్నీభుజా
బలమున్నమ్మిటనుంటినంచనియువే । వాక్యంబులింకేటికిన్ 95

వ॥ కృష్ణా! పునర్దర్శనంబయ్యెడుం బోయిరమ్మనిపలికిన నయ్యదుకులశిఖామణి, కొదమసింగంపునడకలవంటి నడకలతో నటనుండివెడలి, ధృతరాష్ట్రాదుల నికనిలువుండనిపలికి, కొండపై నెక్కుసింగంబుభంగి రథంబెక్కి, తనచేయిసాచి, నన్ననచివత్తుగానిరమ్మని కర్ణునిహస్తంబుపట్టి, తనరథంబుపై నెక్కించుకొని, సాత్యకి వేఱొకరథంబెక్కి వెనుకజనుదేరం గదలిచని. యనుపవచ్చిన కృతవర్మను సప్రేమంబుగా నిలిపి, చనుచున్న సమయంబున. 57

మంజరులు 2

నందతనయుమన్నింపకలనప్పుం, డవ్రలసొత్తుంగై కొన్న
మందబుద్ధులగుకౌరవులొందరె? యిందునందువెతలన్నా । 75
పుండరీకనేత్రుండుపాండవుల, యండలుండికార్యమునడుపన్
పాండవులకురాజ్యముఁగౌరవులకుఁ, బ్రళయముఁదప్పనెతలపన్ ।76

వ॥ అనియిట్లనేకవిధంబులం బురజనులుపలుకుచుండ నాలకించుచు, మొగంబుగంటువెట్టుకొని, ఖిన్నుండయి దుర్యోధనుండుతనమందిరంబునకేగెఁ, దక్కినవారును దమతమనిలయంబులకరిగి రివ్విధంబునం గొంతదవ్వరిగి, యన్యులెవ్వరునువినకుండ మాధవుండు రాధేయునకిట్లనియె. 58

34 సింహేంద్రమధ్యమము ॥త్రిపుట॥

ప॥ నావచనమాకర్ణించుమా । భావ్యకనుజీవికనుకనుమా । ॥నా॥
అ॥ ప॥ దైవసముఁడవుమతిమంతుఁడవుఁ ।
గోవిందుండవుబలయుతుండవు ॥నా॥
చి॥ నీప్రసిద్ధమంత్రబలంబున
వేవెలుంగువరమహిమంబున
నావిర్భవమైతివిదుంత
దేవికిఁగన్నియనాడెవలంతి । ॥నా॥

చరణము. 1

1. శమనపుత్రునకన్నవీవని । క్రమముగానాచేనతఁడువిని ।
విమలభక్తినినిన్నుఁగొనిచని । యమలమణిపీఠముననిడికొని ।
యమితబలులగునట్టితమ్ములుఁ । గొమరులభిలాప్తులునుబంధులుఁ ।
జముపులును సేవింపశుభమున । నముచిసూదను వైభవంబున॥
మి॥ క్షమాచక్రి మేలుమునన్నను
నమోస్తంచునార్వురవసనను
బ్రమోదమునఁగలియునుసత్యము
పాంచాలీసింహేంద్రమధ్యమము ॥నా॥

తే॥ గీ॥ రమ్మునాతోడనిట్టిశు, భమ్ముఁగనుము
నిట్టులైననుగుంతికి, నల్లవారి
కమితమోదమగునన్నర, హాస్యముగను
గృష్ణుఁడిట్లనెనానీల, వర్ణుతోడ. 96

ద్వి॥ వినుముశ్రీకృష్ణ ! యీ, విధము నేమున్న
విధియుంటేఁగుంతిన, న్గనిపాఱవైచి
చనినసూతుఁడునన్నుఁ, గొనివచ్చిసుతులఁ
గనసిరాధకొసంగెఁ గడుఁబ్రేమనాదు
మలమూత్రముఁదితమ, లలితాంగములను
గలయఁబెంచుచుజాత, కర్మాదివిధులు
సలిపిరాతల్లిదం, డ్రులఋణంబెల్ల
నిలఁదీర్పకనువారి, నేనెట్లువిడుతు ?
నదియుఁగాకనుదమ్ము, లందఱికంటె
ముదముననునుఁజాలఁ, బోషించునట్టి
యాసుయోధను నెట్లు, బాసినేవత్తు ?
నాసవ్యసాచినే, ననిఁద్రుంచువాఁడ
ననినమ్మినాసమ్మ, తినువమ్ముచేసి
యనఘ ! స్వామిద్రోహ, మొనరింపఁదగున ? 3

వ॥ అనిన వాసుదేవుండు నాతనందనున కిట్లనియె. 59

మంజరులు. 2

గాండీవముఁగవద్రోణులుఁదివ్యాస్త్ర, తండముసొంగలన్నేనుక
నిండునూపగెల్తువేసీవుక, ర్ణుండా ! బలరిపుసూనుక. 77
ద్రోణిభీష్మనముల నేకులనుని, తోతఃట్యుల నేకులను
బాణాగ్నిదహించునరుఁడుకురు, బలములని మేపమునను. 78

చ॥ అమవస నేటికేడెనిమి, వౌడినముల్గద ? యున్న దాదినం
బమరఁగఁబుణ్యమైనదిన, మాదినమందుఁగురుస్థలంబునక
సమరముసేయరమ్మనుచుఁ, జక్కఁగఁజెప్పుము సీనృపాలుతోఁ
గమలహితాత్మజాత ! వడి, గాఁజనుమేనిక పోయివచ్చెదక. 97

వ. అనవిని కర్ణుండు వల్లెయని, మెల్లనం గృష్ణురథంబునుండి ధరణికిలంఘించి, నిజరథంబెక్కి గజపురికిం జని, సమరం బమవసనాడని దుర్యోధనాదులకుం జెప్పె. సంతటఁ గృష్ణుండు సాత్యకిం దనరథంబెక్కించికొని, యుచితప్రయాణంబుల నుపప్లావ్యంబున కేగి, యట ధర్మరాజుచేఁ బూజితుండయి, భీమార్జున నకులసహదేవులను, విరాట ద్రుపద ముఖ్యులగు రాజోత్తములును, దన్నుంజూచి కొనియాడిన మన్నించుచుం గొలువుకూటంబున సర్వసింహాసనంబునం గూర్చుండి, మందహాసంబు సేయుచు నందఱువిన నందనందనుండు ధర్మనందనునకిట్లనియె. 60

35 నాట ॥త్రిపుట॥

ప॥ అఱిగివచ్చితిధర్మరాజా !
కరిపురికిశ్రితకల్పభూజా ! ॥అ॥

అ॥ ప॥ కురునృపాలున కేను దెల్పితి
సరసముగవినకున్న దెప్పితి ॥స॥

మి॥ పరమాన్నంబజీర్ణరోగికి
సరగునవికటించినపోలికిఁ
బరమన్యాయోక్తులు వారికి
విరసమయ్యెదుకమందేకోరికి ॥అ॥

చరణము. 1

1 విదురులోఁగిటిలోభుజించితి
సదయతనువరములనొసంగితి
గదిసికుంతికిధృడముఁజెప్పితి
గదనమమవసయనుచుఁబలికితి

మి॥ ముదమెలర్పఁబుణ్యాబ్ధలమనఁ
బొదలునట్టికురుక్షేత్రమున
కదయుతబలములతోఁజనుమిటఁ
గదలిరిపులమేనులనమ్ములునాట ॥న॥

మ॥ అనినన్ధర్మజుఁడక్కటా ! యెటులనే, వాలంబునన్బంధుకో
టినిదున్మింతున్ ? గడుజాలియయ్యెమదిఁబా, టింపగలేదేసుయో
ధనుఁడబ్జేక్షణ ! నీదువాక్యములు ? డె, దంబూగెనుయ్యాలరీ
తినినేనేమియొనర్పఁబూనుటకుస్వా, ధీనంబుఁగాకుండెనున్. 98

సీ॥ అనవుడుఁగృష్ణుఁడి, ట్లనియెధర్మనృపాల !
విసుముసందేహంబు, విడిచినీవు
దుర్యోధనునకునా, ద్రోణుండుభీష్ముండు
విదురుండునువిచిత్ర, వీర్యసుతుఁడు
జమదగ్న్యనారద, ప్రముఖమానీంద్రులు
నేనువేవిధముల, నిలసగంబుఁ
బాండుపుత్త్రులకిమ్మ, పగకూడదనిపల్క
వాడిసగాడికొసంత, వసుధనీయఁ॥

తే॥ గీ॥ బవరమొనరింతునననుం, బట్టనెంచె
విశ్వరూపంబుఁజూపిన, వెఱచిమానెఁ
గుంతికినినాకుఁగయ్యమే, కోరికయ్యె
గానననిసేయుమికనను, మానమేల ? 99

మంజరులు. 2

అనవిని ధర్మజుఁడనుమతించియు, య్యమావాస్యదినమునకుఁ
జననేడక్షౌహిణులబలముఁదోఁ, డ్కొనికురుక్షేత్రమునకుఁ 79
కౌరవులేకాదశాక్షౌహిణుల, భూరిబలంబులఁ గొనుచుఁ
జేరిపాండవబలంబులఁడీకొని, పోరిరిరోషముఁగనుచుఁ. 80

సీ॥ బవరమిట్లుశమంత, పంచకస్థలమున
నష్టాదశదినంబు, లయ్యెనందు
దానవాంతకుఁడుప, ద్రష్టగాఁదమ్ములు
ఋత్విగ్గణంబుగాఁ, బృథులమైన
యాలంబనడియజ్ఞ, మందుఁగౌరవులను
పశువులవిశసించి,యశముఁగాంచి
ధరణిఁబాలించెనా, ధర్మరాజుసధర్మ
మార్గంబులోనెల్ల, మనుజులలరఁ

తే॥ గీ॥ క్రోధలోభాప్తివడఁగాదు, క్రోధనుండు
ధర్మశాంతులవర్థిల్లె, ధర్మరాజు
కనుకలోభంబుఁ గ్రోధంబుఁ, బనికిరావు
చాలధర్మంబు శాంతయు, మేలుఁగూర్చు.

తే॥ గీ॥ వసుధఁగలిని బరీధావి, వత్సరమునఁ
బరఁగునట్టినిజాషాఢ, బహుళపంచ
మీ శనిదినంబున ముగించి, మెఱయనీకు
నిచ్చితింగొనుమీగ్రంథ, మిందిరేశ ! 100

చ॥ క్రమమునవీకునంకితము, గానొనరించిన కృష్ణరాయబా
రమనెడునీచరిత్రమును, వ్రాసినవిన్న సుభక్తకోటికీ
క్షమనుశుభంబులంత్యమున, శాశ్వతముక్తి నొసంగుమీచరి
త్రమునిల నార్క తారముగ, రంజిలసేయుము నందనందనా! 101

మంగళహారతి.

36 పంతువరాళి ॥చతురశ్ర॥

ప॥ మంగళంబు భోగిరాజశయనా!
మంగళంబు వికసితాబ్జనయనా! ॥మం॥

అ॥ ప॥ మంగళంబు పతగరాజగమనా!
మంగళంబు దుష్టకంసశమనా! ॥మం॥

మి॥ మంగళంబు గోపవధూమదనా!
మంగళంబు పూర్ణచంద్రవదనా!
మంగళంబు బృందావనసదనా!
మంగళంబు కుందతుల్యరదనా! ॥మం॥

చరణము. 1

1. సుందరేందనీల నిభశరీరా!
సుందరసురగిరి సమానధీరా!
కందర్పకోటి తులితాకారా!
నందయశోదోత్సంగవిహారా!

మి॥ నందివాడ జగన్నాథనుతరా!
కేందుయశోభర! నవనీతహరా!

పొందుగనిముంగొల్పు వారికింబరా !
కొండకపంతువరాలిచ్చుదొరా ! ॥మం॥

గద్య॥ ఇది శ్రీమన్నందనందనా మందకరుణారస లబ్ధసహజసరస
కవితావిచిత్ర, ఆపస్తంభసూత్ర, భారద్వాజసగోత్ర పవిత్ర,
నందివాడకుల కలశజలనిధి పూర్ణనిశాకళత్ర, సుబ్బరా
యామాత్యాచ్చమాంబా ద్వితీయపుత్ర గయో
పాఖ్యాన సీతాకల్యాణాది హరికథాగ్రంథ
రచనా దురంధర, జగన్నాథకవి
పురందర విరచితంబైన
శ్రీకృష్ణుని రాయ
బారంబను

హరికథ సంపూర్ణము. 1

శ్రీరాధాగోపాలకృష్ణ పరబ్రహ్మార్పణము.





శ్రీ వేమన గ్రంథాలయము,
వేలప్రోలు.

ని

శ్రీరస్తు.

శ్రీవిష్ణురాజాయనమః.

నలచరిత్రము

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

బెజవాడ [illegible]

[illegible]

ముద్రితము.

ఆరవకూర్పు 1000. ప్రతులు.

Reprint.

1916

Registered Copy Right.

Price 0-6-0. వెల రూ 0-6-0.

II

శ్రీరస్తు.

శ్రీ[illegible]రాజా[illegible]నమః.

నలచరిత్రము

ఇ[illegible]

[illegible]ప్లి నాయుడు గారు

బి. [illegible]జీదా[illegible]సుచే

[illegible]

బి. అన్నపూర్ణ[illegible]వలన ప్రకటింపబడినది.

బెజవాడ [illegible] ముద్రాక్షరశాలయందు

[illegible] స్వామిచే

ముద్రితమైనది.

ఆరవకూర్పు 1000. ప్రతులు.

Reprint.

1916

Registered Copy Right.

Price 0-6-0. వెల రూ **0-6-0.**

పీఠిక.

చదువరులారా!

ఇందు నక్కడక్కడ లక్షణలక్ష్యవిరుద్ధంబులగు ప్రయోగంబులు గన్పట్టునేని బరికించి నీరక్షీరవిభజనవేదియగు రాయంచ చందంబున నెనరులనిరసించి సరసములంగొనగోరు

అనకాపల్లి,
విశాఖపట్నంజిల్లా, — విద్వజ్జన విధేయుడు,
బీ. బాలాజీదాసుడు.

ప్రకటన.

ఈదిగువ నుదహరించిన గ్రంథములు విశాఖపట్నంజిల్లా అనకాపల్లి వాస్తవ్యులగు బీ. అమన్నచేర వ్రాసిన వచ్చును.

1	రుక్మాంగదచరిత్ర మోహినీఏకాదశీ మాహాత్మ్యము	రు. 0-8-0
2	ప్రియంవదాచరిత్ర	0-6-0
3	దయాకరవిజయము	0-6-0
4	జయప్రద లేక పురూరవ	0-6-0
5	నలచరిత్ర	0-6-0
6	త్రిశంకువిజయము లేక హరిశ్చంద్ర	0-6-0
7	గయోపాఖ్యానము	0-6-0
8	సీతాకల్యాణము	0-6-0
9	ద్రౌపదీమానసంరక్షణము	0-4-0
10	సూరదాసుచరిత్రము	0-4-0
11	పురందరదాసుచరిత్ర	0-4-0
12	కర్ణానందదాయిని పద్యములు	0-4-0
13	[illegible]సమంజరి 1 భాగం పద్యములు	0-4-0
14	డిటో 2 భాగం కీర్తనలు	0-4-0
15	సారంగధర నా॥ సూర్యనారాయణ విరచితము	0-6-0
16	కుచేలోపాఖ్యానము సుదర్శనదాసవిరచితము	0-8-0
17	కర్ణచరిత్రము డిటో	0-8-0
18	రామదాసుచరిత్ర. చల్లా నారాయణయ్యగారు విరచితము.	0-6-0

శ్రీ

నలచరిత్రము.

శా॥ శ్రీకంఠాబ్జజ విష్ణుదేవులను గౌరీ వాగ్రమా భామల
న్బ్రాకారి ద్విరదానన ప్రముఖ దేవానీకము న్వ్యాస వ
ల్మీకావిర్భవ దండి మాఘకవి కాళీదాసుల న్గొల్చెదన్
నాకావ్యంబిల వృద్ధిచేయుటకు నానక్షత్ర చంద్రార్కమై॥

—♦ గురుప్రార్థన ♦—

క॥ తగనాంధ్రభాష గఱపిన
తగవరి పొట్నూరుకుల సుధావార్ధివిధుం
డగు వేంకటసామి మదీ
య గురుని మదిలోదలంతు ననవరతంబున్॥

—♦ కవివంశావళి ♦—

సీ॥ భరతఖండంబున భాసిల్లు వైశాఖ పట్టణాభ్యంతర వాసకుండ
గురుభరద్వాజస గోత్రప్రపావన ప్రభుకులలక్ష్మణదాస పౌత్రకుండ
రహిమీర కేశవరామాఖ్యునకు గన్నమాంబకు నేద్వితీయాత్మజుండ
విశ్రుతగానప్రవీణుడౌ బాలాప్రసాదుగారికి నేసహోదరుండ
గీ॥ శైలజాహృదయాబ్జ భాస్కరకటాక్ష
వీక్షణప్రాప్తగాన కవిత్వయుతుడ
శ్రీరమాప కథాబోధనారతుండ
నరయ బాలాజిదాస నామాంకితుండ॥

శా॥ శ్రీకళ్యాణనిభాంగి భీమతనయ న్జేపట్ట నూహింపగా
నాకంజాక్షి నలావనీధవుని పాదాబ్జంబు ద్రొక్కన్గదా
లోకానీక మెఱుంగ నాదుకవితాలోలాక్షి నర్పింతు నీ
వాకన్యన్వరియించి సత్కరుణ నాయందుంచుమాదిత్యజా॥

వ॥ సకలదోషనివారణార్థము భాగ్యాపుత్రునకు సమర్పితంబుగా నాయొనర్పంబూని న నలచరిత్రమునకుం గథాక్రమంబేమన నిషధనగరంబను పురవరంబొకటి కలదదెట్టిదనిన.

—♦ సీసమాలిక ♦—

ధర్మమార్గంబువదలి నీచవృత్తుల నాచరించెడి విప్రులచటలేరు
గౌరవంబెడలక నగౌరవప్రాప్తులౌ యవనీధనాథు లచటలేరు
బేసారముదీయు వేళ నబద్ధంబు లాడెడుకోమటు లచటలేరు
మద్యపానమున ప్రమత్తులై దుర్వృత్తి [illegible]నాచరించెడి శూద్రులచటలేరు
సుక్రధారసమానజాలక పసల మా[illegible]ంచు మానవులచటలేరు
నీరుకావులగట్టి నీచజాతులబట్టు నాశించుయోగీంద్రు లచటలేరు
వేశ్యలగతి నీతివిడిచియు లంచంబు లందెడి యుద్యోగు లచటలేరు
మంచిమాటలచేత మాయమందులబోసి యార్జించువైద్యులు నచటలేరు
మితిలేనిటంకంబు నలికి బంగారంబుహరియించు కంసాలు లచటలేరు
ఇరుకట్లసన్ననూలిడి మధ్యముటకనూలమర్చియు నేతగాండ్రచటలేరు
మేతలేకున్నను మోసముల్దువ్వియు నలరెడి బొంగాలీలచటలేరు
పరమభక్తులమని పలుకుచు నిళల వేశ్యలగూడు హరిదాసు లచటలేరు
తలపగా దైవవిత్తంబుహరించెడి యర్చకవైష్ణవు లచటలేరు
బట్టలపహరించి చలువలవెలగొనుం డనిచూడి చాకివాండ్రచటలేరు
నీవుమీరనక మూభావంబుగా మాటలాడెడి వెలమవారచటలేరు
దేవదేవసృష్టి నాలోచింప గర్తలేడనియెడి నాస్తికులచటలేరు
హరికథల్చెప్పుచు నైవమౌనగా[illegible] నిగడిరాగముల్పాడువారచటలేరు
తప్పుపాత్యంబులు చెప్పి పత్రంబులు రచియించు కరణంబులచటలేరు
హస్తంబుచైవేసి యప్రమాణముచేసి వ్యవహారించెడి వేశ్యలచటలేరు
చేస్తునైనిగుడేన్ను బెట్టిమొట్టులనిడి యాడెడు జూదగాండ్రచటలేరు

గీ॥ దుర్జనుల [illegible]సములకు దోషగమ్ము
[illegible]సుఖదమ్ము సిరులకు నాలయమ్ము
ధనులసౌమ్ము విద్యావిరాజితమ్ము
మాపరులకిమ్ము ఘననిషధాపురమ్ము॥

వ॥ మఱియును.

సీసమాలిక.

చనువరులయి మంచి బాపిలీల్పడుము విటులకు జాలులు వేయువారు
అష్టబాసలదీసి యద్దములోజూచి యిదిసుందమని మదినెంచువారు

పసుపుమోమునరాయ బసజెడుననిమాని బొట్టుచుక్కలరీతి బెట్టువారు
తాము విటులగూడితిరి దమవారుచూచిన దొంగలని గొల్లుసేయువారు
మామూలుకుబుసములాన్మని విచిత్రపుటాకుచ్చెళ్ళరవికల గోరువారు
పిన్నపెద్దలరాక నెన్నక తమవీధిచావళ్ళలో సభల్జరుపువారు
కొప్పువెట్టుటమాని కొసలుమీదికిదేల్చి ముచ్చటన్రేల్మొగ్గ ముడుచువారు
పదిమందిబిడ్డల బడసినతల్లులై కచ్చులుబిగియించి వచ్చువారు
ముఖకాంతి తఱిగిన ముదుసళ్లైనను జడల్గట్టి పాములగతి జుట్టువారు
బిందెకేలునబూని సందెవేళల విటుల్మ్రొక్కఁగనుసీతి దక్కువారు
నగలుపెట్టనిభర్తఁ దిగబిల్వకేల్సిమ్మి ముసుగిడి భుసభుసల్మూల్గువారు
రాగిడీల్మెడమున రాణింపవని చిన్నవాగరంబులనుంచి నడుమువారు
పతిబహుకష్టముల్వడిగడించినసొమ్ము తెచ్చిచాటున వల్లికిచ్చువారు
అగ్నిసాక్షిగ బెండ్లియాడినపెనిమిటి న్విడిచి పుట్టింటికి నడచువారు
భర్తరానున్నను పరపురుషులఁగూడి తీర్థయాత్రలకంపు దిరుగువారు
అడ్డబాసలు గాజులందెలు బనసములో పూసలుమోటుగా బోల్చువారు

గీ॥ తిండి మగనికిముందుగా దినెడివారు
అత్తమామలనెత్తిపై మొత్తువారు
ముంగురుల గత్తిరించుక మురియువారు
గానరారు శ్రీనిషధా నగరమునందు॥

వ॥ సకలసంపదల కాటపట్టయిన నిషధానగరంబేలు సూర్యకుల సంజాతుండగు వీర సేనభూనుండగు నలుండు రాజ్యంబేలుచు మంత్రిసమన్వితుండయి ప్రమదావనంబున విహరింపుచున్నంత.

చ॥ పగడపుదీగసొబగు నల పాదములున్ముఖముల్వి కాసింపగా
మగనిక రాహతిన్గగనమానకతీ మనరత్నహారము
ల్దెగి ధరణీస్థలిన్బడినతీరు మరాళములెల్ల కెంత్రవా
లగ నలరాజుపట్టె కుశలమ్మున నందొక రాజహంసమున్ ॥

అంత.

కం॥ తక్కినరాయంచలు చె
ల్లెక్కినగని నలునిచేత నిమిడినవిహాగం

ఎక్కడికేటికి వచ్చితి
మక్కట విధినేమియందు ననికని నృపతికి ॥

హిందూస్తానిభైరవి - రూపకము

రాజశేఖరా!-రిపుస-మాజభీకరా! రా॥
ధీజనావనా!- రజనీకరాననా! యో॥
జననియంధురాలు - నాతనయులగు బాలురా॥
వనితప్రౌఢగాదు ప్రాణ - మునకు బెగడు లేదు॥ నల రా॥
చిన్నదియొకవిన్న - పము న్నది వినుమన్న-
క్రన్నన బాలాడి- నేలు ఘనుడ మానసుగుణ రాజ! రా॥

వ॥ విదర్భపురంబేలు భీమరాజనందన దమయంతియను సుందరిగలదు.

నవరోజు - రూపకము.

నలమహీధవా! నామాట- నమ్మి వినుమరా? నల॥
కలహంసనుగాన వక్ర-గతిని నడుమరా! నల॥
ముగుదకేలుదమ్మి వెన్న - పూలదండరా-
దొగలచెలినిగని మొగంబు - నగుచునుండురా.
చిగురుమోవిదండ- తే- నగవలరేయుండ చ
న్నుగవపసిడికొండ- ల- న్నెగులను సుమకాండ- నిభా! నల॥
ఇందుగమన మందగమన- మందుదంతిరా-
కుందరదన సద్గుణముల కుమరునింతిరా.
కందర్పునిబంతి- కన- కంబేతశుకాంతి- నీ
కుం దగినవలంతి నే- గూర్చెద నాదమయంతి-ని నల॥
కలికిరూపమునకు స్వర్గ-కాంతలోపురా-
తలిరుబోడి చక్కనిగీ- తములబాడురా-
వెలదికెవ్వరీడు- కడు- వేగమునమకూడు- నా-
లలనకీ వజోడు- బా- లాజీవరదునితోడు॥

[illegible] పలుక నలధరాకాంతుం డత్యంతానందహృదయుండయి రాయంచ నాలోకించి యువ్విధంబుననయిన నాజవ్వనిని సమకూర్చుమని వినువమరాళంబు సరాళంబునమింటికెగసి సఖీబృందముతో నుద్యానవనంబున విహరింపుచున్న దమయంతీసమీపంబున వ్రాల నాయువతీమణి చట్టున బట్టుబట్టి యక్కునజేర్చి ముద్దాడుచున్నంత నారీరత్నమునుం గని తెలవా! నీకరువుదీర్చెడి పురుషుని మరులుగొల్పవచ్చితి. గురిగల్గి వినుము. నిషధాపురనాథుండగు నలచక్రవర్తికి నీతెలంగెరింగింప మదనశరాహతుండయి నిన్ను నాతనికి సమకూర్పమని వేడ నిటువచ్చితి నన నాపాలతుక కలహంసనుంగాంచి నలునిగుణరూపాతిశయంబుల దెప్పున జెప్పుమన ముప్పిరిగొన్న ముదంబున.

వసంత - ఆది.

చాన! నలుని నెన్నగవశమా - జలజసంభవునకు॥ స్వాన॥
దానమునకు నీరదుడు - శౌర్యమున - గాననిరసితనారదుడు॥ చా॥
బుధుడు - రూపమన్మథుడు - కీర్తినిహాలా
యుధుడు - భూతినిమహీరథుడు - కోవిదుడు॥ చా॥
నలుడు - విమతాటవీదవానలుడు - ధైర్యంబున హేమా
చలుడు - పాలనకుమావక్షస్థలుడు నిరతికుశలుడు - మహాబలుడు॥ చా॥

నీ, రజనయననీ, చరితమత - ని, కిదెలుపవిని, ముదమొదవ - ని, న్న గలుపుమని కోరవచ్చితి - ని, బాలాజిపదనీ, రజమాన - నీకడగుమగని గొనెదవత - ని, కరముబట్టని యువతులవ - నీ - రుహాముఖలయిని, లచుటవేల్గా - ని, వినీ - లనీ - రదాలక! చా॥

వ॥ కావున నతనికినీవు నీవతనికి దగుదువు విధాత మీయిరువురకు న్నవకూర్చుట కయి పుట్టించినట్టు నాకుం దోచుచున్నయది నీకతనిం బెండ్లియాడి సుఖింపుమని హంస రాజం బనియె. నంత నలుం డపరిమితమోహాక్రాంతుండయి పరితపించుచు.

చ॥ తెలుపను నాకుగూర్తునని చెప్పి మరాళముపోయె నింతలో
మలయసమీర! శైత్యకర! మార వసంతములార! నామదిక్
గలకలపెట్టనేల గజగామినివచ్చిన మీ ప్రయత్నము
ల్దొలగకయున్న యింతేవ్వరలో నిటు మిట్టిపడంగ కెల్లునా॥

క॥ ఇట్లు నలుం డబ్జబాణానలదంద్యమానమానసుండయి యున్నంత నక్కడ దమ యంతి కందర్పశరబాధితయై.

ఖిల్వా - రూపకము.

బాలనేనీవలపునిలుప - జాలనే నికదాళనే॥ బా॥
చేలనే యీతనువునలభూ - పాలునేలనిదేలరోా॥ బా॥
అందమా! నను నేచుటమి - ఛందమా! రూచందమా - మా! బా॥
పంతమా! నాతోడిగీరశ - కుంతమా! వసంతమా॥ బా॥
భ్రాంతమా! బాధించుటపిక - వ్రాతమా! వాత - పోతమా॥ బా॥
సాయక, మేయదగునా? రతీ - నాయకా! వెనదీయక॥ బా॥
మోసమాయెను బాలాజీవరదు - డీసుమాయెడ జేసెజుమా॥ బా॥

క॥ ఇట్లుండు బజాంబకబాధ నోర్వంజాలక నేలవ్రాల బాలామణులా లోలాక్షికి శై త్యోపచారంబు లొనర్ప నానీలవేణి క్రమ్మర దెలిసి దెచ్చుకొని సఖీజనపరివృతయయి నిజ మందిరంబున కేతెంచి నలునిపయిగల వలపు సతులకెఱిగింపుచు.

సీ॥ ఒకకార్యమెంచు వేరొకపని గావించు నలనాగునిదలంచు శిరము వంచు
ఒకతతిసోలు నింకొకతతినిలవ్రాలు నబ్జబాణునిదూలు మనుచుద్రేలు

ఒకచెలితోఁగుట్టు నొగిదెల్పి కేల్వట్టు నలపిట్టలనుగిట్టుమనుచుదిట్టు
ఒకపేరుచేత వేరొకలతాంగినిఁజీరు నొకచోటుగోరు నింకొకటఁజేరు

గీ॥ మరునిబాణాగ్నికోర్వ శరీరముగాదు
పంచబాణునివేగ వధించిరండు
వధుడుగాకున్న తద్రూపవంతుడైన
నలమహీవల్లభుని దెచ్చి కలుపుడంచు॥

వ॥ పలుక నాలతాంగికి నలునిపయిఁగల వలపు చెలులు భీమునకెఱింగింప సంతసించి నలునిరావించు మార్గము గానరాదని సభాసదులఁగణించి దమయంతీస్వయంవరమని చాటింపుండంత సకలదేశాధీశులగుదెంతు రప్పుడొప్పులకుప్పను రప్పించి నలయువాని గళమున మధూకదామమలంకరింపుమని నిరూపింపు డామించుబోడి ప్రస్థానదామ మే పార్థివునిపయి వయిచునో యట్టివాని వివాహముజేయ నుచితంబన వల్లెయని చాటింపించె నంత సకలరాజపుంగవులావార్తవిని రేగుచుండ నారదుండు వరవారించబోడుచు సురపురికేతెంచి సునాసీరుం గనుంగొని.

కమాచి - ఆది.

నాక నాయకా! దెలిపెద॥ నాక॥
ఊఁకొనుమిక-బ-రాకుజేయక॥ నాక॥
దమయంతి-యనుభీమ - తనయ నలునిపయి దమ
కముగలదిసుమా- రూపమారమాసతీసమానమారయుమా॥ నాక॥
బాలాబిదాసావను- డాలతాంగిరూపమును
వాలాయముగగన్న - వలచువేల్పులమిన్న

వాలుగనులు మగవాలు- సతి- వాక్కులు సుధారసాలు - పలు - చాలు మంచి ముత్యాలు-గుణసంపదలా కేనవేలు-కురులు నీలాలు మేనుపొందాలు సరములను బోలు తరుణికరములు [illegible]గము[illegible]గేలు రవణికి- నడుము నన్న - నడకగ్రన్న - నకరికన్న- [illegible]యుకన్న- నాక॥

వ॥ కావున స్వర్గకాంతలయిన నాదమయంతి కీసరారు. మీవాకన్యను వరించిన బంగారునకు పరిమళమబ్బినట్లుండునని పలికి చనియె. నంత నింద్రవరుణాగ్నియమోత్తములు దరుడెంచుచు దమయంతీస్వయంవరోత్సవ నిరీక్షణోత్సుకుండయి వచ్చెడు నలు నవలోకించి గగనంబున విమానములుడిగ్గి రాగ నలుండు వారలంగని హస్తంబులఁజోడించి మీ దర్శనంబగుట పవిత్రుండనయితి దమయుద్దేశంబెద్దియో యానతిండు తప్పక నొనరింతునన సురలా నరనాయకుని జూచి.

కమాచి - ఆది.

నలధరణీధవా! నామాటవినుమా॥ నల॥

అలదమయంతీస్వ- యంవరమని విరవిరవచ్చియుంటిమి మేము- నల॥

ఆలోయిక్షిని-మాలోనొకనికి-నాలిగ జేయుపు- ణ్యంబుజూమ్మ వేవేగబొమ్ము॥ నల॥

నరనాయక! మాపని నీవని గా- నరసిన బాలాడీవరదును గా

చు రయంబున నచ్చోటికిబోయి సుదతీమణితో దెల్పగదోయి

సురలదూతవయినంతమాత్రమున - పరువుబోవుజుమ్మ నినుసిరంతరము

మరువవలెమ్మ- కోరినవరసము వాయుమ్మ-నిచ్చెదము గోపబడక లెమ్మ

పొమ్మరమరలిక నేల- నతివనను కూల- పరచిన గను మేలగును- ధరణీ॥

వ॥ అనిన దరహాసితముఖారవిందుడగుచు బురందరు నాలోకించి॥

హిం॥ తో॥ నెలతను సమకూర్చుటకయి- దూతగనియమించుట న్యాయమె దేవా?

నను- నియమించుట న్యాయమె దేవా?

బలశాసన! తక్కినధరణీనాధులగతి వచ్చితి నీకేవ-

నాధులగతివచ్చితి నీకేవ-

ఖచీవర? నేనిట్టిపనులబూర్వము - జేయుచుండగగన్నారె? నే

జేయుచుండగన్నారె?

భామినితో మున్నెన్నడయిన సంభాషించినటుల విన్నారె?

సంభాషించినటుల విన్నారె?

వ॥ కావున నిట్టికార్యం బొనర్చువాని నరసి మీమీపనులు నెరవేర్చుకొనుట లుచితంబన బురందరుండు.

ఉ॥ భూవర మాగ్రహంబులకు బోయెదమింక సమస్తకార్యము

ల్భావుక మొప్పజేసెదని బల్కితి నీవిటు బొంక బాడియే

మావిభుడైన మాపనులు మానగజేయు దివాకరాన్వయుల్

ల్కావలులై వచస్సరణి గాంచకనుందురె నీవిధంబునన్॥

వ॥ ఇట్లింద్రుడు పల్కిన నలుండా సురలంగని కోపింపనేల నాపదతికి మీతెలంగ లంగించెదగాని పరులకు జొరరాని దమయంతీభవనంబున కట్టేగుట యన సురలానరపతికొక మంత్రంబుపదేశింప దన్మంత్రప్రభావంబున నొరులెరుగకుండ నలుండు భీమరాజతనయ దివ్యభవనంబునం బ్రవేశించి తదీయవిభ్రమంబుల గనుచుండ నంత సురలా ప్రసంగంబువిన నుద్దేశించి సూక్ష్మరూపంబునం బ్రవేశించి యొక్కదెసనుండె నలుండు సఖీజనపరివృతయైయున్న దమయంతి నాలోకించి మనంబున:

శ్రీరాగం - త్రిపుట.

అద్దిరా యీ చెలిసోయగ- మద్ది-
దిద్దిరా ? నవరాజీవజాలుదీని - కద్దిరా? బంగారంపు మీరుమేన- నద్ది-
అందమా? కన్నులపండువనొసలర చందమామ నేలునక్షత్ర
బృందమా ? నఖజాలము కన్న చందమా కొందొగల మించు
చిందమా ? కుత్తుకపలుకుచు- రందమా వేనలివినీల
కందమా? నూగారుమి- లిందమా- పెమ్మోమరవిందమా- యద్ది-
మాటికి- దీనితోఁగలియని జన్మమేటికి బాలాజీవరదుడీ- బోటికి నన్నుగూర్చినవా-
వీటికి బ్రక్కసాలయము ము-మ్మాటికి కట్టించెదను ఘమాటికిగూర్చకున్న వనవాటికిబో
యెద మదనునిధాటికి భువిలో నెవరోపగల- రద్ది

వ॥ ఇటు వితర్కించుచున్నంత దమయంతి.

ఉ. కాంచి మరుండునేడు ననుగన్గొనవచ్చెనో కాదుకాదు రా
యంచవచించు రూపితని-రుందినచురికా నలభూపుడీతడే
యంచు వచించి చెంత సఖియుం గనుసన్నయొనర్చి మెల్లగా
గాంచనరత్నయుక్తమగు కంబముచాటున దాగె సిగ్గునన్.

వ. అంత నామించుబోడులు.

ఉ. పువ్వులవిల్తుబోలు నరపుంగవు నాదమయంతి నెచ్చెలుల్
నవ్వుచుజూచి మీరుగల నామము గ్రామము వంశమెద్ది మీ
రెవ్వరు వచ్చినట్టిపనియెయ్యది యేగతివచ్చినారు రా
జవ్వనులున్నతావులకు జయ్యన లాతులు రాగజెల్లునా?

వ. అన నలుం డావెలదులంజూచి.

హిం. తో. పేరు నలుడు నిషధానగరము నాయూరు దేవదూతను
మీనాక్షీ - వారుబంపవచ్చితిగాన
వారిమహాత్మ్యంబున నేజొచ్చరజేరితి నీసౌధములోన
శెరవారుజూడకుండగజాన నిల॥

అనల వరుణ సమవర్తిపాకశా- సనులకు నీపయిగలప్రేమ
యేమని వచియించుదునో లేమ.

వనజాక్షీ! యానలువురిలో నొక్కనిగోరిన సౌఖ్యము సుమ్మ
నామనవినివిని నను మోకొమ్మా. నల॥

బిబ్బోకవతీ! యెంతటివారలకబ్బు వరుణదేవునిపొత్తు
మది తల్చిబొందక కించిత్తు

సుబ్బలిపగతుని సంగతిదెలియుట కబ్బురమా తన సంపత్తు
మునుపే వినియుందువు యావత్తు. నల.

సమబుద్ధినిజీవులకు బుణ్యాపాపములారసి గవితనయుండు
సుఖము దుఃఖము నిచ్చునతండు
కమలేక్షణ! జ్యోతిష్మతిపట్టణ కాంతుడు స్వాహారమణుండు
దనకరము బట్టసౌఖ్యము మెందు. నల.

వ. ఇట్లు నలుండానురనాథుల సంగతి దెలుప నావెలంది.

కం. ఓవసోవలభూపా! మీ
యూహాలు గనుగొంటినన్ను నూపెదరా నా
డాహంసతెల్పవినలే
దా హంసకులీన కడుముద మొుదవెగనక.

కం. కలహంస తెల్పగావిన
నలనృపమీపయిని నామనంబమరకుమా.
జలజాసన శివకేశవ
బలశాసనులయినవారి వరియింపకుమా,

వ. ఇట్లన నాపడంతిని నలుండు గాంచి సంతతము సకలభోగము లనుభవించుచు బృందారక బృందంబు లనుచరులై నాకంబేలుపాకారియుండ నిఖిలప్రాణుల దోషాదోషంబులారసి ధర్మబుద్ధినాని సౌఖ్యాసౌఖ్యంబు లొసంగెడి యముడుండ, దివిజులలో మిగుల సుందరుండని ప్రణుతిగాంచిన వరుణుడుండ సకల ప్రాణాధారుండని పవిత్రుండని సన్నుతిగాంచిన కృశానుండుండ క్షణభంగురంబగు నరశరీరధరునిగోరుట మేలుగాదు వాలుగంటీ! నామాటలాలించి వారిలో నెవరినైన వరించి స్థిరసౌఖ్య మనుభవింపుము వేరుతలంపున నిట్లు పల్కితినని యూహింప వలదు త్రికరణశుద్ధిగా బల్కితి నన విని॥

నాటకురంజి—ఆది.

కనుమా! నామనవినివినుమా క-
అనుమానంబిక వలదునుమా.
అనుమానంబికవలదునుమా. నీవమరులతోనీగతినుమా. నామ.
చావుముదిమిరెప్పబాటుకలలును లేవు దేవతలకు గానవారలు-
పావనులు నరస్త్రీలనుగోరుట-కేవలవిరుద్ధమనియునుమా- నామ.
తారతమ్యమాలోచింపక నెవ్వారువ్యవహరించినప్పటికిని-
ధారుణి నపకీర్తిఃవచ్చుజనులల వారినిగని నవ్వుదురనుమా- నామ

పుత్రికగానన్ను గాంచికోరిన క్షత్రియునకు సమకూర్చినవారలు
ధాత్రిని బాలాదేవరదునికృపకు-బాత్రులగుదురనుమా- చనుమా- నాయు.

వ. యివ్విధంబున జవ్వనియును నిలింపులాకలికి పలుకులు సూక్ష్మరూపంబున వినుచుండి రంత నలుండేమియుం బలుకనోపక మఱలఁగచ్చి నురలంగని,

క. దాసుఁడ మీమీమతముల
నాసక్తినిదెల్ప మిమ్ము నాసింపగతే
దాసతి వాసవముఖులా
రా! సంగతి మీరెరుంగరాస ర్వజ్ఞుల్.

వ. ఇట్లు పల్కి లజ్జాక్రాంతుండైయున్న నలుని నాకనివాసు లాలోకించి,

ఉ. ఔ నలరాజనీచరిత మద్భుతమాదమయంతితోడ మా
పూనిక దెల్పితీవు నినుబోలినపుణ్యులజూడజాల మా
మానవతీ మనోరథము మక్కువతో నెరవేర్పుమింక నీ
పైని కటాక్షమెన్నటికి బాయము సత్యమునమ్ముభూవరా.

వ. ఇట్లానతిచ్చి యదృశ్యులైన భీమనృపాలుండు స్వయంవరాస్థానం బలంకరింప నియమించిన దాసీజనంబు లాదమయంతిని శృంగారింప సఖీజనపరివృతయై యుదేవుండను భూసురుని వెంటనంటి రాజమండలి స్నచోటున కరుదేరమహీసురుం డాదమయంతికి గేలునఁజూపుచు.

సీ. బంగాళభూపాలుఁడంగవాగనుఘోత డంగదేశనృపాల పుంగవుండు
మత్స్యరాజాతండు మాళవమహీపాలు డీతండు కాశ్మీర నేతజుమ్ము
కొంకణఘూర్జర కొంకణ కర్ణాట బాహ్లీక ప్రభువు లీవరుసవారు
చోళ సౌరాష్ట్ర నేపాళ బర్బర మద్ర మగధకోసలపతు లగువ వీరు.

గీ. లాట కురుధరా కాంతు లిచ్చోటివారు
కురుర భోగవతీ నివాసకులు వీరు
గాన మీమది కింపైనవాని వరసి
పూలమాలిక నిడవమ్మ ముద్దుగుమ్మ.

వ. అని భూసురుం డావెలందికి ధరణీనాయకుల నందరిం జూపుచు వచ్చుచు న్నంత నింద్ర యమ వరుణాగ్నిహోత్రు లానలునిరూపంబు దాల్చి నలునిరోల భూమి నంటక నిలచిన నక్కాంత కేమియుం దోచక నలుని గనజాలక దేవతల మాయయని తలంచి చెలి నాలోకించె॥

కాంభోజి-త్రిపుట.

తెలియరాదీమాయ। నలపంచకమీచాయ
నలరియున్నదిప్రియ। లలనా! యేమిదోచదాయె. ॥తెలి॥

నలభూపాలునిరూప। ములనానికొని దిక్పాల।
కులువచ్చిరి రహస్య। మునవినుమో పంచాస్యమధ్య ॥తెలి॥
సురలార మీవంటి। సుకృతులు మావంటి।
వంతరుణుల గొన్న। నగరే లోకులువిన్న।
వరతరళనేత్ర ధర్మమా। నన్నుగో మీకు ధర్మమా॥
తెలివలకై యింతిమర్మమా। దివిజులార యిదియును నాకర్మమా ॥తెలి॥
దండములిడెదను మీకు। దనయుగ గెంచినాకు।
నిండగు మీనిజరూప। నిరుతినిజూప।
రండు దాను బాలాజిని। మెండుగ నేలినవానిగ।
నుండి నన్ను నలనృపతికిగల। పండిపుణ్యమిదియుఖుండి తెలిండి ॥తెలి॥

క॥ నాతింద్రులార నను మీ
కూతునిగా గెంచి నలునకు న్నలుపుడనం
గా తరణిజవరుణానల
పూతక్రతు లాదిరూపముల దాల్చిరొగిన్.

వ॥ తదుపరి దమయంతి మదంబున।నలునిగళంబున పూలమాలవైచె నంతనొక్క శుభలగ్నంబు నిశ్చయించి పురం బలంకరించి బంధుమిత్ర పరివారంబును రావించి కల్యాణ మంటపంబున వధూవరుల గూర్చుండ నియోగించి భూసుర గ్రామణులు మంత్రంబులు జదువుచుండ భీమనృపాలుండా నలసార్వభౌము నాలోకించి.

క॥ కన్యాదాన ఫలం బిల
మాన్యత గావునను మత్కుమారిని నీహ
స్తన్యస్తము జేసెద సౌ
జన్యనిధీ కేలగొనుము సభ్యులు మెచ్చన్.

వ॥ అంత నలుండు దమయంతీ కరగ్రహణం బొనర్చి లేచి పెద్దలకు నమస్కరింప నంత భీముండు దమయంతిని జేరదీసి

చ. వనజదళేక్షణా మగని వాక్యముల న్జవదాటకుండ నీ
మనమున గెంచుమాధవు నుమాధవు గాకుజవాలి గన్నచో
వినయమునన్నలంగి నిరుపేదలగాచి కులద్వయంబు పా
వన మొనరింపుమా సుజన వర్తనచేతను బుద్ధిశాలినీ.
వ. అని కుమార్తె కంజెప్పి యల్లునిం గాంచి.

బేహాగ్-ఆది.

అప్పగించినా మొప్పులకుప్ప నిప్డు- డప్పు॥
తప్పదు- శాసనమిచ్చక ముల కొప్పదు- పెద్దలకున్నాగు
చెప్పదు- ఓనులబాడగన్నను- రొప్పదు- చెలులకు జెలుపుమప్ప డప్పు॥
వడువదు- పొరుగిళ్ళకాశ్రితుల- నుడువదు- క్రూరవాక్కు-లెప్పుడు।
గడవదు- హృదయేశునాజ్ఞతి- న్గడువదు-బీదల కన్నమిడక నప్పు॥
ఉంటిమి-వారికృపచే బిడ్డను- గంటిమి- గారాబమున బెంచు।
కుంటిమి-నీదగుసత్కీ- ర్తిని- వింటిమి- తగునని మెచ్చకంటి నప్పు॥
చూడుము- బాలాజీవరదుని-వేడుము దప్పగొన్న గోపము।
వీడుము- ప్రాణనిభముగాగా- పాడుము-పిన్నరయకుఱినే॥ డప్పు॥

వ॥ ఇటుల వల్కి కుమార్తె నప్పగించ నలుడు సతీసమన్వితుడై నిజమందిరంబలంకరించి ధరాపరిపాలనంబు లాలనంబుగ జేయుచుండ నంత నీకళ్యాణోత్సవంబు గాంచి సంతసించి పురందరాదులు స్వర్గంబునకు జనుచుండ కలిరాజు తద్వివాహ మహోత్సవ వార్త విని జవమున రాగ నింద్రుండవలోకించి నీశీఘ్రగమనంబు గనవింత దోచుచున్నది యుచ్చటి కేగదలచిన దిమయంతిని పెండ్లియాడ జనుచున్నవాడ నన నాతని దేవేంద్రుండు జూచి.

హిం॥ తో॥ అలదమయంతిని వరియించుటకై । నలుపురము న్మదినెంచి
చనగా। వెలది మమ్ము నిరసించి
నలభూపాలుని రూపాతిశయం। బులగని వానివరించి
పూసర। ములుగళమునగీలించి. నల॥

వ. అంత నాయిరువుర కల్యాణపు వింతలు గాంచి వచ్చితి మచటికి నీవేతెంచిన లాభము లేదన, కలిరాజు విని పటపట పండ్లు గొరుకుచు కన్నుల నిప్పులు రాల సింగముచందమున బొబ్బరించుచు బడఘట్టనం బొనర్చి ఏమేమీ? నలభూమికాంతుం డా కాంతను వరించెనా? కరిసరియెన్నాళ్ళనుండిరో యన్నతలమిన్నపై గన్ను వేసియుండ నన్నుం గాదని కన్నియ నావన్నె కొంకరించె మీరేల కూడదని వచింపరైరి చాలుం మీమేలు సురలు వరించిన తెఱవ నేభూవల్లభులయిన యిల్లంబున దల్లిగ నెంచక వల్లె యని పదపల్లవంబు ద్రొక్కుట చెల్లునా? నలుడిక భాసిల్లునా? అబ్బా బిబ్బోకవతి కొంతవలపు దాని బులుపు వీనిపొలుపు వాలుగంటిబెట్టు నేల కొనిగుట్టు వాలలాడుమట్టు దీవులేలు కట్టు లేమగునో గనుడన నింద్రుడు.

హిం॥ తో॥ నలభూపగ్రామణిగుణములకు : జలజభవుం డెనరాడు
నీమాయలకు నతడలవిగాడు

వలదుకోప మర్కసంభవా సద్వర్తనముల యెకిమీాడు

గనుగొని । వచ్చితిమాతని నేడు॥ నల॥

వ. అన విని నిష్ఠురోక్తులకోర్తిగతి ఛాయాసూతి బలారాతిఁ గాంచి.

దర్బారు - రూపకము.

చూడుమా। వాసవ॥ చూ॥

వాడా । నామాయకలవి । గాడా । సద్వర్తనముల

ఓడా । వాణీశుండైన । రాడా । నాయెదుట న్గొని

యాడ । దగు నాభూపుని । జూడ నేఁడాడదలచినాడ । కోపమువీడ॥ చూ॥

వ. ఈ తెఱంగున శపథమ్ముంబల్కి నలచక్రవర్తిదరి కేగి వానిసద్వర్తనంబవలోకించి యలవిగానివాడని చింతించుచున్నంత నలునకు బుత్రుండు బుత్రికయుంగలుగ నింద్రసేను డనియు నింద్రసేనియనియు నామంబులిడి సుఖంబుననుండ గలిరాజు మనంబున.

బంగాళ - ఆది.

ఏమిసేయుదున గానరాది॥ ఏమి॥

భూమీశు డింతటి । బుణ్యుడని తెలియంగ లేది॥ ఏమి॥

నలుని బిగువు జూతునంచు సురనాధుల మ్రోలను బలికితిగావునటు

సలుపనున్న నిద్రను జయింమ వారలు హసించరా । నిరసించర॥ యేమి॥

చియతలతో జేడియుతో రాజ్యము । జేయుచుండెనిచట । నలభూ

వరుడింతటి సద్గుణచయుడని నే । నెఱుగనైతి నకటా । బహుగుగతి

నరనాథుని వెనువెంటనంటి ద్రిమ్మరుచుండినాయె । ఇల్లబో

చిరకాలమయ్యె నా ప్రయత్నము । చేకూడకపోయె । కటకటా

హరిహరాదులైన నాదుమాయను । వెఱతు రితడనగ నెంతయు నినే

గరువముతో వచ్చితి బాలాకీ

వరదు డెవుగు । గరువంబుకలుగు । నిక నేది తెఱగు॥ యేమి॥

వ. ఇట్లు చింతింపుచు తడవుకాలము కనిపెట్టియుండ నొకనాడు.

క. నలరాజు మూత్రవర్జన
సలిపి పదాబ్జములగడుగ ఛాయాతనయుం
డల నూచిక మోపంగల
తలమున మలినంబుగాంచి దబ్బున జేరన్.

వ. పిమ్మట మహీరమణుండు కాలోచితకృత్యంబులాచరించి పుత్రమిత్రకళత్రబంధు వ్రాతంబుతో షడ్రసోపేతాన్నంబుల గుడిచి హంసతూలికాతల్పంబున నల్పసుఖనిద్రం జెందియున్నంత.

క. తమ్ములు వికసింపఁగ మధు
పమ్ములు తద్రసముఁ గ్రోలఁ బైవ్రాలఁగ డెం
దమ్ముల వంతలుబడు చ
క్రమ్ములు సంతసముఁ బొంద రవి దివి దోచెన్.

వ. తదనంతరంబు గలిరాజు బాపనిరూపంబున బుష్కరునికడ కేగి.

కామాచి — ఆది.

వినుమా పుష్కరావనీధవా ! విను॥
ఇనతనయుఁడ । నిను । గన వచ్చినాఁడ॥ విను॥
అనుమానంబిక వలదుసుమా । నీ, కతిసుఖములుగఁ గలదుసుమా । యిటుల విను॥
దమయంతి కరగ్రహణంబు జేయ । దలచినంత వీరసేనసుతు డా
కమలాక్షిని బెండ్లియాడినట్టు లమరవిభుకుఁ దెల్పెను మతి సల్పెను॥ వినుము॥
అంత గినుకబూని దంపతుల క।త్యంతబాధలిడఁ బోడగి యాజ్ఞన
దంతివాహనుని సన్నిధానమున । నంతమాడి వచ్చితి నిను మెచ్చితి॥ విను॥
నేఁడు నీవతనితోడ జూదం।బాడు మతని విభవము నీపక్షము
బోడిమిత్తో జేసెద సందియంబు।వీడుము బాలాజీవరదుని వేడుము॥ విను॥

వ. అని శనైశ్చరుండు వల్కఁ బుష్కరుం డాతనిం జూచి.

హిం॥ తో॥ తరణికుమారా! మీమాటలు నే । దాటఁగ నెంతటివాఁడ
సుగుణా।కర దాత డెంచిచూడ
పరగఁగ జూదంబాడుటకై పిలు।వం జనుదెంచుట కూడ
దని యెం।దును గాలుని నైనోడ॥ నల॥

వ. అన విని యినజుండు నవ్వుచు బుష్కరరాజా! భయపడక జూదంబాడుమ తనరాజ్యమంతయు నీకప్పగించెదనని కలిరాజు సెప్పి సనియె వినప.

సీ. అధికారిశాసనం బడుగుదాటనిమంత్రు లుద్యోగులలబంటులొక్కచోట
సకలశాస్త్రార్థప్రసంగము ల్పండితు లొనర్చుచున్నవారొక్కచోట
మురజవీణాదండములబూని సద్గానమొలయింపు విద్వాంసులొక్కచోట
వందిమాగధకవి ప్రముఖులా ప్రభుని కీర్తివ్యక్తగుణ దెల్పుదు రొక్కచోట
గీ. అట్టిసభయందు రత్నసింహాసనంబు
మీదగూర్చున్న నలుని సమ్మోదమలర
పుష్కరుడు గాంచి వందనంబులొనర్చి
నిలువగా నంత నలుడు దాని గని వల్కె.

వ. నేను నీరాక చిత్రంబుగఁ దోచుచున్నయది గాన నద్దానివిధం బెఱింగింపుమన నలసార్వభౌమా! వేఱొండుపనిబూని వచ్చినవాఁడను గాను విలాసార్థము ద్యూతక్రీడ నొంతప్రొద్దుపుచ్చుటకై వచ్చితినన నట్లయిన ద్యూతశాలకు బుష్కరునిదోడ్కొనిచని మితిలేనిహర్షంబున.

కమాచి - రూపకము.

ఆడసాగె నానలుండు। పుష్కరుండు జూద॥ మాడ॥
వేడ్క తో నవ్వుచు। పెనమీసము దువ్వుచు॥ వాడ॥
కరుల, గిరుల, దురగంబుల। సరుల సిరుల, దిరువులొడ్డు॥ చాడ॥
కోటలు, పేటలు, ధాన్యపు। మేటులు, వనవాటులొడ్డు॥ చాడ॥
ధరణిని శ్రీ. బాలాజీ। వరదుని ప్రేరేపణమున॥ నాడ॥

వ. ఇట్లిరువురు జూదంబాడుచుండ నందు నలచక్రవర్తి సమస్తరాజ్యంబోడిగా నోడుచున్నంత.

చ. తనసచివుండు వేగఁజని తద్దయుఁబ్రీతి కరంబుబట్టి యీ
పని మనవంటివారు సలుపందగునా నరనాయకా యన
న్నినుఁ గవహించి చాలు నిక నీతులు నేర్పెడి వాడవైతివే
యని తనకేలు సిమ్మకొని యాడఁదొడంగె దురోదరంబటన్.

వ. ఇట్లు పలికిన వినక దుష్కరకృత్యుమష్కరుండగు పుష్కరునితో ద్యూతక్రీడకుంజొచ్చి నిఖిలధనంబోడి సకలభూవలయంబోడ టకు గమకించియున్న సన్నగాంచి ప్రేష్యజని దమయంతికి విన్నవింప నాయన్నుల కన్నులనీరునించి నలునిపాలికరుదెంచి వల్లభుని పదపల్లవంబులకు బ్రణమిల్లి.

శీల్యా - ఆది.

మనవి వినుము ప్రాణనాథ - నాధా॥ మన॥
జనపాలక నీకు దురోదరంబేల . జనదురుము మాను దుర్గుణా సొప్పటికేది॥ మ
ఇట్టిజూదమాడ నట్టివారిని బట్టి కట్టికొట్టుట రాజులవిధి
చుట్టియున్న పెద్దలు కలవని జలపట్టియాడదగునా రోగాను గుణాకర॥ మ॥
సత్యమునను హానివచ్చు నోగిక పథ్యమునగతి కీడు హెచ్చు - గావున
నిత్యము బాలాజీని బ్రోచిన యాదిత్యసుతుని మహిమజూచు రహింగనుమ॥ మ॥

వ. ఇట్లు ప్రార్థించినవినక రాజ్యంబోడివిన్ననై యున్నంత దమయంతి కంతనొందిబిడ్డల బట్టినింట విడుచుటకై వార్ష్ణేయుని కప్పగించి నగరనిరోపమం దుపవనమ్మున నుండుచు పుష్కరశాసనబద్ధులైన పౌరులు జేరరామికి మిగుల పొగులుచు మగుడంజూచి.

హిం॥ భైరవి - రూపకము.

హా స్త్రీగమన మనమేరికి - బస్తుబెట్టినావెమొ॥ హా॥
దుస్తరపిపాసార్తి-తులమైతిమి దినత్రయము॥ హా॥
కోటలెక్కలేనిచానవు - కొండలెక్కగలవా
తోటలుదిరుగనోపవు వన-వాటుల జరియింపగలవ॥ హా॥
గానలలోదిరుగలేవు గా- బుట్టినిల్లు
చావా చేరిసుఖింపుము-చాలు మోహమున్ద్రుంపుము॥ హా॥
బాలాజీదాసు నేలు - వాడు మనకు గీడు
చాలగలుగజేసినాడు - కాలమిటుండునా చూడు॥ హా॥

వ. అన నాదమయంతి విని కన్నీరునించి నాధా! యెన్నడయినా యిట్టిమాటమీము ఖమున వచ్చుననుకొంటినా యని నేలంబడి విలపింప రాకొమరు డాదమయంతిని జేరదీసి నయనాశ్రువుల్ దుడిచి యోదార్చి వెంటబెట్టుకొని యరణ్యసీమకు నేగునంత.

సీ. ఇలనెండమావుల నిండెండుగల జలభ్రాంతిచే బరుగిడు జంతునిచయ
మాతపంబనలంబు భాతిగాయ గులాలురీతి నెట్టునిధూళి రేగుచుండ
పధికులునడచేత నధిక బాధలనొంది చలివేంద్రములక్రింద నిలువబడిరి
ఖగసంతతులుమింట నెగరజాలక పల్లవములమాటున డాగి వగచుచుండ
గీ. కొండశిఖరము లగ్నిచే మండదొడగె
గ్రాలుచున్నవి పశువులు గడ్డిలేక
విసరుకల్లులు చెలూనిరి ఘుమమారు
లక్కటా గ్రీష్మబుతు వెంత వెక్కసంబు.

వ. ఇట్టివేసవి వాసధూపరు లాటవిం ద్రిమ్మరుచు కాయల నారులం దినబోవ నవిచే దగునటులం జేయుచు నీరు వెంకలింకం జేయుచున్న సౌరిమాయావశులై వెనుబాములం బొందుచు నడవలేని వధూతిలకమునకుం గేలూతనిచ్చి మనంబున.

కీల్వారాగం - రూపకము.

భువనత్రయపరిపాలక! మము బ్రోవ వేమిరా? భువ॥
నవనీతఖాదన - దివిజారిసూదన॥ భువ॥
అడిగ్గాడైననీవధూటి - నడువనోపదు- వన్ను
నడలి పుట్టినింటనుండ - సన్మతింపదు॥ భువ॥
వనభూములుదిరిగి యెండ - వానలలోన
వెనుబాములబడుచుంటిమి - విహాగవిమాన॥ భువ॥

బాలాజీ నేలువాఁడు - మాలిసుతుండు - సుమిత్ర
లీల బాధపెట్టె కరుణ- లేని మతుండు- నై॥ ధ్రువ॥

వ. ఇట్లు దుఃఖాక్రాంతులై భగవంతుని ప్రార్థింపుచున్నంత, కలిరాజ ప్రేరేపణచే రెండు గువ్వలు తమదరి వ్రాలిన గని యాకలిచే డస్సి గువ్వలంబట్టి చంపుటకై సమకట్టి వానిం దరుముచున్నంత నవి దొరికి దొరకని యటుల నటించుచున్న సుబట్ట పక్షులపై విడిచిన దొరకునని యూహించి నలుండు దన.

ఉ. పచ్చడమావిహంగములపై విడువంగ గ్రహించి పక్షులు
న్మచ్చికతోడ పైకెగసి మానవనాథునిఁజీరి పల్కె బ
ల్మచ్చట జూదమాడుతఱి బుష్కరపాచికలన్వసించి మీ
హెచ్చగురాజ్యమాన్నృపతి కిచ్చియు భానుతనూజుఁడంపగా
వచ్చితి మిట్టిరూపమున వస్త్రముఁగొంటిమి వీరసేనజా.

అని చనియె నంత నరపాలుం డాపక్షుల పల్కులు విని పలుదెఱంగుల విలపింప దమయంతి గని.

ఆనందభైరవి - రూపకము.

వంతనొందనేల నీ-వకువున నరపాల॥ వంత॥
సంతసంబుబాసి- వన, సంచారముఁజేసి॥ వంత॥
పాయదుకర్మముప్రమాన - సాయకారికైనగాని
ధీయుతులైనట్టి మీకు - దెలియరాదేది సుజాని॥ వంత॥
నింగివిరిగిమీఁదబడ్డ - నివారింపగలరె బాధ
పొంగి కడలి లోకంబును - ముంప నాపగలరె నాథ॥ వంత॥
బాలాజీదాసు నేలు భానుతనూజుఁడు మనపై
మేలుదృష్టిబరపు గంక-లేల మనవివిను డిటుపై॥ వంత॥

వ. అని యూరార్చి తన చీరచెఱఁగు పతికిం గప్పి దుఃఖింపుచు జనునంత శనైశ్చర కల్పితంబగు చతుష్పదంబు గని దమయంతీ! దక్షిణాపథంబునకిది, యయోధ్యకిది, విదర్భకిది, యుజ్జయినీనగరంబునకిది యని మార్గములం జూపుచు ఘోరవిపినం జరించుట లుచితంబుగాదు నాతోడం ద్రిమ్మరి యిట్టికష్టములం బడుటకన్న పుట్టిని సుఖించుట మేలుగాన నామాటలాలించి చనుమన నావనితారత్నము కన్నీటం లం దడుపుచు వల్లభా.

ఉ. నాతలిదండ్రులేగతిని నన్ను ముదంబున గారవింతు రా
రీతికి వేయురెట్లు నిను ప్రేమనుజూతురు నాసహోదరుల్

చేతనవంతుతోట నిరసించరు బిడ్డలఁజేరి సౌఖ్యసం
ప్రీతి మెలంగవచ్చు నవలీల విదర్భుని జేర వేఁలగున్.

వ. ఇట్లన చింతాభరస్వాంతుండై, సఖీ!

చ. కవి సచివాగ్రజన్మ ఘనగాయక సద్గురు వైణికాబ్జినీ
ధవసమ తేజ భూవర శతాంగ తురంగ భటాన్వితుండనై
భవదురుపాణిపంకజముబట్టి విదర్భునివచ్చి భీమసం
భవ యిటువంటిదుస్థితిని వచ్చుట లెట్లు మదిందలంపుమా.

వ. మఱియు జెడి చుట్టములఁజేరుటకన్న నడవుల జరియుంచుటయే మేలు; వాలుగంటీ! చాలశ్రమలొందితివి దమ్మని యొక్క నిర్మలస్థలంబునకుం దోడ్కొని చనినంత దమయంతి నడక బడలికచేత దియ్యమామిడిచెట్టునీడ నిద్రంజెంది యున్న యాపన్నముఖమామన్నుతేఁడు గని ఖిన్నతనొంది చీరచెరంగు సగముల్లన జించి కొంతమార్గము నడిచి కాళ్ళుడక మఱలవచ్చి.

ముఖారి—ఆది.

ఎంతగతివచ్చె నేడి - కాంతను నే విడనాడి
నంతబాధ లెంతపడునో - దంతివరద॥ యెంత॥
పంతగించి సౌఖ్యమ్ము నడవుల - పాలుజేసి చాలగాసి-బెట్టె॥ నెంత॥
సతినిబాసి యేగతి జరింతు - నతికియున్న ప్రేమ నే నెటుల ద్రుంతు॥ నెంత॥
తెలియను విడిచి యే-తెలివున బోదమన్న
చరణములాడవేమి - గరుడగామి, కావవేమి॥ యెంత॥
దారుణాటవిని దీనివిడిచి చన- నాతిమణి పుట్టినిల్లు వేజని
చేరఁగలదా? చేరలేదా? - కరుణరాదా? గరితఁజూడ॥ నెంత॥
అంచితముగ నీ బాలామణి ర-క్షించినట్టి యశముండిటు మము రం
డించి ఘోరవిపినంబులకును బుత్తెంచె పంచభూతములారా! యీ
మించుబోణి నప్పగించితిని కరు-ణించి పుట్టినిల్లు జేర్చుటకుబ్రా
ర్థించితి నీలేమ-పడియుండి శ్రమలేమందును సేఁఘుశ్యాను॥ యెంత॥

ట్లు వితర్కించుచు పతినెడబాసి చనినంత కాంతాలలామ కొంతసేపటికి నిద్ర విరిగానక కన్నీరుమున్నీరుగా బ్రవహించునటుల బ్రలాపించుచు నేలంబడి యిల్లంబున దలంచుచు.

ధన్యాసి—రూపకము.

ఎందుదాగియున్నావో- యెందు॥
సుందరాంగ నన్నుబాసి॥ యెందు॥

నలచరిత్రము.

ఇనకులదీపా కోవిద- జనత-కలాపా భూపా॥ యెందు॥
తొగలచెలిని మిగిలిన కాంతిగల నగు మొగంబుజూప॥ కెందు
ఇద్దరిదొక్క ప్రాణమని- యుక్కువ బుజ్జగించి నన్ను
నిద్దురబుచ్చి బాసిచనుట నీకు న్యాయమే వినుమీ
ప్రొద్దు నీదుపాదంబులు - ముద్దుబెట్టి నేత్రంబుల
నద్దుకొనుచు బూజల నే-తద్దయు చేసితి నాపై
కొద్దిగనైనను గనికర - బుద్ధిబరపకుంటివి యీ
పద్ధతి లోకంబులోన - కద్దా నీకిదముద్దా॥ యెందు॥
కట్టడిదైవము నన్నీ - నట్టడవిని నొంటినుండ
నెట్టులనల్పెనో నిద్దుర - నెగటిగొల్పెనో, సూత్రము
గట్టినవాడే విపినము - బట్టెనో యేమృగములచే
గిట్టెనో తెలియదు నాపతి - గుట్టు తానున్నపట్టు
కొట్టన బాలాజనిచే- పట్టిబ్రోచిన సూర్యుని
పట్టీ యిటునలయించుట- కట్టా న్యాయమె దిట్టా॥ యెందు॥

వ. ఇట్లరయుచుం జనుచుండ ముందట నొక్క- పెనుబాము దమయంతినిబట్టి మ్రింగు చున్నంత మనంబున.

నీలాంబరి—ఆట.

దైవరాయ దళిత దానవేయా॥
నీవే దిక్కు శయనిత కాద్రవేయ॥ దైవ॥
ఏమిసేయుదునింక- నెవ్వరు నావంక
ప్రేమించి పాముచు-విదళించువారు, తనుజిత కపనీయ॥ దైవ॥
కామితఫలదాయ - కానా మగడిటనున్న
పామును వధియించి - పాలింపకుందునా పాలిత మునినికాయ॥
బాలాజీదాము- నేలినట్టియందు
డీలీల జేసె దన- కేమి లాభమొకో? సద్గుణ సముదాయ! దైవ॥

తే-గీ. పాముచే మ్రింగబడినట్టి లేమ నెమ్మొ
గమ్ము రుచివోయి రాహుగ్రహమ్ము నోట
బడిన పున్నమ జాబిల్లి పగిది నలరె
నంత నొక గిరాతుడు దమయంతిని గని.

వ. ఓడకుమని పాము దవడలం బట్టి చీల్చి చంపి మదవతిని బైకెత్తినంత నక్కాం

త నిరంతర దురంత చింతాభరస్వాంతాభ్యంతరయైన యక్కాంతామణి సంతసింప ధై ర్యంబుదెల్పుచు గిరాతుం డాలోకించి.

హిం॥ భైరవి—రూపకము.

ఎవ్వతివె వచ్చితివి- జవ్వనిరో తెల్పు॥ మెవ్వ॥
మవ్వంపు సింగములు - మత్తమాతంగములు
ముద్దొస్సు మెకముల - మొత్తముగల యివ్వని। కెవ్వ
పువ్వులవిలుకాని- బోటినీకు సాటిరాదు
నెవ్వలెవ్విధమున - నివ్వటిల్లెనీవుదెల్పు ॥ మెవ్వ॥
చివ్వున బాలాజిని జేపట్టిరక్షించిన
ముప్పేల్పుల యెక్కపట్టి - త్రెవ్వున నిద్రోవుచుగాన॥ నెవ్వ॥

వ. ఇట్లనుగ నాసీరత్నం బా కిరాతు నాలోకించి.

ఆనందభైరవి—ఆది.

ఓనగనుతచరితా, నిర్జితదురితా॥ యోనర॥
నేనిమధాపురినేలెడి నలావ- నీధవుని సతిని భీమరాడ్తనయ॥ నేనర॥
నానాముమ దమయంతి యంద్రదు నర- నాథుకు జూదంబున బుష్కరధర
నీనాయకునకు రాజ్య మోడి వెను
కానలకరుదేర - రెండుకపోతములు చీర - తుణము,
లోన నెత్తుకొని గగనమున కెగయ,
లూనితిమిస్వాంత - మునదురంత - మైనవంత, బలవంత॥ గోనర॥
అంతట నిరుపుర మొక్కచేలమున - నలరి శూన్యపథంలో నిదురించిన
గాంతుండగచీర చించుకొనియే-ప్రాంతమునకు జనెనో బాలాజిని
పంతసమున బ్రోచువాడెఉంగను - సఖునిజాడ గనుగొనివచ్చిన నీ
చెంతగల భుజంగ - రాజాగ్రమింగ దానిభంగ, పరచితివి॥ నోనర॥

వ. ఇట్లన గిరాతుండును నవ్వి.

ఉ. అండజభూవ నిద్రగొనివంతట విన్నదబాసినట్టి నా
థుండు ప్రియుండె వానిపయి గొల్లిటిప్రేముల మానుమింక మా
రుండనుకంపవీడి కుమగోపములూని మదీయుడెంద ము
ద్దండత నేపజాగ నల తామరసాంబకదర్ప మూపుమా.

వ. అన దమయంతి విని రోషావేశంబున.

క. ధృతి నాప్రాణము రక్షిం
చితిరని దయజూచుచుంటి చీ పాపా త్రా

కృతుడా సుజనాహితుడా
పతితపుమార్గంబుమాను పాపసహితుడా.

వ. అన విని కిరాతుండు నవ్వుచు.

హిం॥ తో॥ నీచందము నీతులు దెల్పువా రనేకులు గలరో మీనా
క్షీ విను మాచరింతురిలలోన
యోచనజేయుమటంచుబల్కి తలయూచి కదియ నాచాన
కబ్బె భయోత్పాదం బెదలోన॥ నల॥

వ. అంత నాదమయంతి కిరాతుని శపింప నాగిరాతుండు డగ్గి పిమ్మట ముందట జని చని, మునులంగని వృత్తాంతం బామూలాగ్రంబుగ దెల్పి మీయోగవిద్యామహిమచే నావల్లభుని గనెడిమార్గం బూహించి సెలవుసంగడన మునిసింహులాసింహమధ్య నాలోకించి.

ముఖారి - ఆది.

ప్రారబ్ధమనుభవింపక - యేరికయిన వశమా, రోలేమ॥ ప్రా॥
వారిజారిమౌళి - వాక్పతిపురియు
జేరిమిని బట్టి - బిచ్చమెత్తలేద?
తొల్లి మాండవ్యుడాగడమున నల - తూరికల ప్రష్టంబుల బీపురు ప్రా॥
పుల్లల నిడినంత భూప్రదాముని తల్లజానిం గొఅతదీయలేద॥ ప్రా॥
బాలా! రోదనమింకమాను బీ - బాలాజీదాసుని బ్రోచిన భా
యాలతాంగి నూనునిదయచే నీ-యజమానునిగూడి రాజ్యభోగము
చాల, ననుభవింపగలవో - లోలా, క్షీ సుబాహుపుర మవ
లీల, నేగి తన్మహిషి కను-కూల, ముగ వసింపుమిక తడవేల॥ ప్రా॥

వ. వజేయు మూడ సంకల్పోమంలో భర్తృసమాగమంబు కాగలదు మలిన పటంబు దాల్చి రూపహీనాదై యుండుమని చెప్ప । మునిపుంగవులదృశ్యులైరంత నకాంతకాంతునికై చింతింపుచు బాటసారులంగూడి కడుబన్నంబులనొందుచు సుబాహుపురంబుసంజేర్చి సైరంధ్రీవేషంబున వీథులం బ్రవ్వరుచుండ సుబాహునితల్లి మేడమీదనెక్కి వచ్చువ నీచక్కరబోణిం గన రావించి నీవెవ్వతెవచటి నచ్చితివీ నీకిచ్చినకార్యం బె జేసేవు వనకాలలక పటదుఃఖంబున వృత్తాంతంబంతయు గూఢంబుగదెల్ప సైరంధ్రి! నాగూతు నీకళమదెసద నాపెద్ద మండుమన - దమయంతి రాజమాతం జూచి.

ఉ. చీరలుగట్ట నేతుఁ బరసీరువాలోచన, చందనంబు బో
ల్పారగబూయ నేతుఁ నయనాబ్జయుగంబున కంజనంబు బల్

తీరుగ దిద్దనేర్తుగా నవలీల మనోహర పుష్పమాలికల్
గూరుప నేర్తుగా గూర్మి కుసుమకోమలులం గయిసేయ నేర్తుగా నే,
నేరను పాదముల్గడుగ నెంగిలికూడు భుజింప నెంతయున్
గారవమొప్ప జాపతిని గన్గొనవచ్చెడువారితోడ నే
సారక మాటలాడెద బ్రసంగమొనర్పను లాతివారితో
పారసగంధి నీవు నిది సమ్మతమేని వసింతు నిచ్చటన్.

వ ఇట్లు పల్కిన దమయంతివచనంబులాలకించి రాజమాత తన నందనయుగును నందనయొద్ద నుండుమని యానతియ్య నామానవతి సమ్మతించియుండె నంత నలుండావన మార్గంబున జనుచు కారుచిచ్చునందు మనుష్య సర్పరాజుచే బ్రార్థింపంబడి దాని రక్షింప నెంచి దైకిదీసి శీతసరోవరాంతికమున విడువ నుద్యోగించుటయుం గాంచి యిక పదియడుగులు నడిచి విడువుము నీకు మేలుజేసెదనన విని యడుగులు లెక్కింపుచుజనుచుండ పదియవయడుగిడు నంత కర్కోటకుం డాతని గఱచిన.

గీ. వలుద చేతులు మిడిగ్రుడ్లు గొంకికాళ్ళు
గళమునంటు చెక్కిళ్లు పెన్గడుపు మూపు
కారురూపంబు ముక్కువంకరయు నిడుపు
గలిగి వికృతాంగుడయ్యె భూకాంతు డధిప.

వ. ఇట్టిరూపం బాపాదించిన నలుండు దుఃఖించి సర్పరాజంబునుం గని.

ముఖారి — ఆది.

అహిరాజరాజా న్యాయమా॥ య॥

విహితపుమాటల, వేడి నన్నిటుసేయ, న్యాయమా॥ య॥

గోరుచుట్టుమీద గొడ్డలివేసిన తీరయ్యె నిది॥ య॥

కృప నపకృతి గావించిన విపరీత—ప్రకృతి జేసితివి—గుణాతతికి॥ న్యా॥

విను కపటాత్మ నమ్మిన మోసం బనుచును బీ. బాలాజీదాసా

ననుడు వచించినపల్కులు సత్యము—మహావ్యాసోమందును నీకృత్యము॥ న్యా॥

వ. అన విని నలభూపా! సంతాపముడిగి వినుము మున్నొక బ్రహ్మర్షికి నేనపరాధం బొనర్చి నతడు కోపించి నన్ను సర్పంబగునట్లుగ శపింప నంత మరంత చింతాక్రాంతుండనై మానిపదంబులకు బ్రణమిల్లి శాపముక్తికాలం జెప్పవలయుమనగనికరించి కలిమాయచే నలుడు పుష్కరునకు రాజ్యంబోడి నీచ్ఛన్నతావునకరుదెంచి కారుచిచ్చునలన నిన్నుగాలకుండ దప్పించు నతనిపాదముం గరచిన శాపవిముక్తికాగలదని వచించె. దత్కారణమున నిన్ను మూర్కొంటి శాపవిముక్తుడనైతి. చందగుగేగుసోయగమున వనమ్ముల జరింపగూడదని వికృతాకారణంబునమంట మేలని యీలీల గావించితి. వికృతాకృతి

యయ్యెనని వంతనొందవలదు. నిన్నొరులెఱింగిన గీడగునని వికృతిశరీరుని గావించితి మద్విషము యుష్మదీయాంగంబున నుండుటవలన శత్రు పిశాచ రాక్షస సర్పవ్రజంబువలన భయంబు గలుగబోదు. జయంబు, సతీసంగమంబు, మఱల సామ్రాజ్యవైభవంబు ప్రాప్తియగు నెప్పుడేని నిజరూపమొంద నిచ్ఛగలిగిన నన్నుం దలంపుము. నీపరిధానంబు సమీపంబు జేరునంత దానిధరించితి వేని నిజరూప మొదవు. నిప్పుడు విపినవిహారంబుమాని సాకేతపురనాథుండగు ఋతుపర్ణునికడకేగి బాహుకనామంబున సూతవృత్తి నంగీకరింపుమని కర్కోటకుండు వొల్లిటిరూపంబుధరించి చనియె. నంత నలుండు ఘోరాటవిం దాటి సాకేతపురంబునంగల ఋతుపర్ణు నవలోకించి.

క. హయలక్షణ మెఱుగుదు నా
హ్వయమున బాహుకుడ వంట లతిరుచులొదవన్
రయమునజేసెద సద్గుణ
చయ సారథ్యంబు సల్పజాలుదు నధిపా.

వ. ఇట్లెఱింగించి తనసన్నిధి నున్నంచి పోషింపుడని ప్రార్థింప నాతనిం గాంచి ఋతుపర్ణుండు నవ్వి యిట్టిమనుజుని జూడంజాల మీవింతగల వనుచు నిరంతరము జూచి సంతసింపుచు గొంతకాలము గడుపవచ్చునని దలంప నలుం డటవసింపుచుండె నరులాతనిని సారథియనుచుండ గూఢవర్తనుడై యుండె. ఋతుపర్ణుండు మెచ్చుగతి హరి, కేతు, బాహుకాహ్వయములచే నొప్పి తనపూర్వస్థితి దలంచి చింతింపుచు నన్నపానాదులు మాని వెన్నెలగాయుచున్న రేయి నిద్దురరాక తన సుందరీరత్నము నెదలో దలంపుచు కన్నుల నశ్రువుల్జార.

ఉ. భూరివనంబులో నిదురబోవగ నిన్విడనాడియుంటి నె
వ్వారి మరుంగుజొచ్చితివొ వారణగామిని పుట్టినింటికిం
జేరితివో మృగావళులచెంతను దాగితివో జలంబు లా
హారములేక శోకనివహంబున గ్రుంగితివో విలాసినీ.

వ. అని మఱియు చంద్రకిరణప్రసారంబున వికలమనస్కుండై శోకింగని.

సీ. వ్రతభంగ మొనరింపవచ్చి గూఢమున బృందను గూడలేదె మాతామహుండు
దారుకావనమున దపసియిల్లాండ్రతో జరలాడలేదె నీవడ్డకుండు
విరశరంబులబూని విప్రయోగులనెల్ల గాసిబెట్టడె సోదరీసుతుండు
కరుణావిహీనుడై కాల్పడే జతువుల నుత్సాహమున నీసహోదరుండు
గీ. అట్టి నీబంధువులచర్య లిట్టులుండ
మంచిగుణములు నిన్నాశ్రయించు టెట్లు
ఫాలమున గురువుగారికి పంగనామ
మిడినవానికి పయలన నెంతచంద్ర.

వ. ఇట్లు నలుండు భార్యందలంచి శోకసంతప్తహృదయుండైనంత భీముం డల్లుని గూతుని దెచ్చినవారికి బహుధనంబులొసంగెద నన విని బ్రాహ్మణు లఖిలదేశంబు లరసి రాగ సుదేవుండు చేదిదేశాధీశుండగు సుబాహు భవనంబునం బ్రవేశించి విన్నదనయై

యున్న దమయంతి నవలోకించి గోముచెడిన మోముదమ్మి నెత్తక నిలిచియున్నంత దన తండ్రిదరినున్న వాడని యెఱింగి.

గీ. నీరులై యశ్రుధారలు పారుచుండ
పైశమున మోముదమ్మి నిఱంచి నేల
గాలిఁ బేలిని వ్రాసి శోకమున బొక్కు-
చున్న దమయంతిని సుదేవు డూరడించి.

బేహాగ్ — ఆది.

సుదేవుం డనెడివాడనమ్మ - ముదావహమున దయగనుమమ్మ॥ సు॥
నిదానమున యోచింపగ సంగతి-నీకు దెలియునమ్మ
మదారిమర్దనుడౌ భీముని పురోహితుండనమ్మ-యదార్థ మిదిజుమ్మ॥ సు॥
లలనా జననీజనకులకు నాత్మ-జులకు క్షేమమమ్మ
కలవరమందగ నేటికి నీకో-కంబిక విడువుమమ్మ, కడుశుభ-ములొనఁగూడుజుమ్మ॥ సు॥
నినుగనుగొనుటకు నీతలిదండ్రులు - ననుబంపగ నేను
సనుదెంచితినిట-నినుగనసంతసమును బొందితి జాడు-బాలాజీవరదుని కోడు॥ సు॥

వ. అని సుదేవుండు పలుక నాదమయంతి యెలుగెత్తి యేడ్వ చెంతనున్న రాజమాత సుదేవుని వలన వృత్తాంతం బాద్యంతం బెఱింగి చింతిల్లి తల్లీ! వంత నొంద నేల. గూఢచర్య నవలంబించి నాయింట నిన మొక్క-యేఱుగ కాలంబుగడిపితివి. పామరులమై నీతెఱంగెఱుంగకుంటిమి. క్షమియింపుమని బంగరు పల్లకిపై దమయంతినిగూర్చుండబెట్టి దాసీజనంబులనిచ్చి తల్లియింటకేఁ బంప నంత తలిదండ్రులాపుత్రిక దర్శించి మిగుల బొక్కిరి దమయంతి నలినపటార్ధము దాల్చి భోగంబులొల్లక వ్రతములు సలుపుచు పతిరాక కెదురుచూచుచు భర్తృవియోగంబున ప్రాణంబులు నిలుపనోపక దల్లిని జూచి సకలసౌఖ్యంబు లొసగెడి నాపతి నరయుటకై బ్రాహ్మణులం బంపుము లేకున్న ప్రాణత్యాగం బొనర్చెదనన దల్లి వల్లభున కెఱింగింప భీముండు బాపకుల నలుని వెదకం బంచిన బోవనియ్యకొనిన జన్నిగట్టులం దమయంతి గని యార్యులారా మదీయ హృదయేశుండు వైభవవిహీనుండై వేఱొకరూప మూని యుండుగావున గుర్తించుట దుస్తరమగుట రాజసభాభ్యంతరంబుల నేజెప్పినచొప్పున చెప్పుడు. సప్తద్వీపములేలిన లావణీపాలు నాకృతిని నిద్దురబోవు ముద్దియ చీరసగంబు చించుకొని తనువున దాల్చి సతిని విపినంబున విడచి చనినట్టి దయావిహీనుండగు మహీపాలుం డెవ్వోటన నున్నం గలడా? సత్యభావణుల కిది తగదు. మదవతిపై యనురాగసంగసజాని ప్రసన్నంబగుట న్యాయం బనుడు. దాని కెవ్వండయిన నుత్తరమిచ్చెనేని వాని నలునిగా నెంచి గుర్తించిర డని బనిచిన, భూదేవు లెల్లసభల యందు దమయంతి చెప్పినచొప్పున పల్కి నలుని గానక మఱల బురి కరుదెంచి రందు పర్ణాదుండను బ్రాహ్మణుండు సాకేతపురాధీశుండగు ఋతుపర్ణుని సభామధ్యంబున దమయంతి చెప్పిన తెఱంగున బల్క నావికృతరూపుండగు నలుండు పతివ్రతయగు యువ్విద నిట్లు విభుం దూషించుట భావ్యమా యని సంతసించి సత్వర విదర్భపురంబు వచ్చి దమయంతిని విలోకించి.

భైరవి — రూపకము.

ఇంతి యానలనృపతని గనుగొంటిని వినుమా- దమ-
ఇంతీ మారునిదంతి పూఫ్లంబంతీ సుగుణములదొంతి చామంతి- దమ-
సేనకౌోధ్య బిరానజని పథంబున నీచందమున బలికిన- దమ-
వంటలలో నేర్పరియట- వాడికిఋతుపర్ణుడు వాలు
గంటి బాహుకుడు రూపవి- కారుడు గనివచ్చెను- దమ-
వానికిరూపం బెన్నగ వశముగాదు బీ బాలా
జీ నేలిన భానునూను- డైనగనిన భయపడు- దమ-

వ. ఇట్లు దెలుప కడు సంతోషించి తండ్రి కెఱింగింప నల్లుని రావించు నాలోచనంబేమి యు గానరామి చింతింపుచుండ కూతురి తండ్రిం జూచి నన్ను వెతకి దెచ్చిన సుదేవుని నాయొద్దకు బంపుడు నాథుని రావించు నుపాయం బరసెదనని భీముండు సుదేవునంప వారుని దమయంతిజూచి మహానీయా! నానిమిత్త మెంతయో శ్రమనొత్తి నన్నుంబుట్టి నింట జేర్చితివి గాన కరుణించి ఋతుపర్ణుసభ కేగి యందు దమయంతికి రెండవ స్వయంవర మని మాతండ్రి చాటించునట్లు జెప్పుమన నట్లయని సుదేవుం డయోధ్య కేగి.

కమాసు — రూపకము.

సాకేతనగరనాథ- సమరసపక్ష్మ నిర్భేద॥ సా॥
నీకుం దెల్పగవచ్చితి- నిక్కంబిది బాలాజిం
జేకొని ప్రోచినమందుని - శ్రీపాదంబులసాక్షిగ॥
శ్రీకరముగ దమయంతికి రెండవ స్వయంవరమని
సాకల్యంబుగ భీముడు - చాటింపగ నియమించెను॥ సా॥

వ. ఇట్లు సుదేవుడు దెలుప ఋతుపర్ణుండు విని.

పిం॥ భైరవి — రూపకము.

ఇట్టి విపరీతమెన్నడు నేవినలే॥ దిట్టి॥
యీవిధమంతయు గనుగొన। నేగదంచో ప్రేటికి॥ నిట్టి॥
కోరినలునితోడ సంసారముంజేసి, కుమారులంబడసిన మానవతీకర
మేరీతినిబట్టి దాని । నేలెదరో వరభూపతు
లారయ బాలాజీదాసులు నగరా నగరా॥ యిట్టి॥

వ. ఇటనుచు బాహుకా! రేపు దమయంతి ద్వితీయ స్వయంవరము గావున నావేడు కజూడ నామనంబు గోరుచున్నది. భవదీయాశ్వనైపుణ్యంబు జూపుటకు దగిన సమ యమువచ్చినది త్వరపడుమన నట్లయని యశ్వశాలకరిగి వాయువేగంబులగు తురంగం బుల నేర్చి సూర్యకరభాసమానంబగు రథంబునంబూన్చి ప్రభుసన్నిధిని రథంబునిలుప బాహుక వార్ష్ణేయులతో కేసరి గిరిశిఖరం బెక్కిన నొక్క మెగి బాహు కుం డాహయంబులందోల ఒకమానుజకంబున ఒరిగిడ చున్నంతి నాఘోటకంబులు పరు గిడు చుండ మాలిలింగకీడ్రానుచిది శాలిహోత్రుడో, మాతలియో, నలుడో గాకున్న నిత రులీతెఱంగున నశ్వంబుల నడపగలరా, విద్యావయోవిభవంబుల నలుం బోలియున్నాడు.

యుత్తములవిత్త మన్యాయోత్తమయిన జీత్తము తత్తరమంది యెత్తుచేసి ప్రచ్ఛన్న వృత్తులై వర్తింపుచుండరు. వారిని గన నెవ్వారలంబని మనంబున దలంపుచు గొంతతడవ్వయగునంత యుత్తరీయంబు నేలంబడ భూపుండు బాహుకా! వార్ష్ణేయుండు నేల జారిన యుత్తరీయ మెత్తి దెచ్చువంతకుగాక రథగమనం బించుక తగ్గింపుమన బాహుకుండునవ్వి పైపట్టబడిన చోటిచ్చటికి యోజనంబుగలదు, దాసి నేరీతి తేగలండని పల్కి బహుదేశంబులు గడచివచ్చిన నొక్కనెలవున నమితపర్ణశాఖాన్వితంబగు తాడిమ్రాను నవలోకించి ఋతుపర్ణుం డిట్లనియె. లోకు లఖిలవిద్య లెఱుంగనోపరయిన నొక్కొక్కరొక్కొక్క విద్యయం దధిక ప్రవీణులయియుందురు. నేను సకలపదార్థ సంఖ్య జూచినమాత్రంబున జెప్పనోపుదు. విను మాతాడిమ్రానను పెద్దకొమ్మలు రెండు కొమ్మకొమ్మకు నూరుశాఖలు ప్రతిశాఖకు రెండేసి పూగుత్తులు పదివేల పండుటాకులుంగలవు. మఱియు నూరువేళ్లుంగలవన బాహుకుండు విని లెక్కింపకగాని సందియంబు నివారణకానేరదని చని దాని నేల నకలీలంబడఁగయిచి లెక్కించిన ఋతుపర్ణుండు చెప్పిన చొప్పున నుండుట కచ్చెరువంది బాహుకుండావిద్య నాకు నుపదేశింపుమన వల్లెయని బాహుకునకుం జెప్పి వానియందుఁగల హయవిద్య మహిమ ననుగ్రహించి నంత నలుం డభ్యసించిన యక్షహృదయ మహిమచే నంబువలన గలి నలునియందు నిలువనోపక నలుని కెదుట నిలిచి కృతాంజలియై.

కేదారిగౌళ — ఆది.

భళిర నలనరేంద్రా నినుబోలిన । పార్థివు నిగాన నీజగాన॥ భళి॥
అలనాడు నిన్నాశ్రయించి చిలు । కలపతిపిమమున దగ్ధుండనైతి
నలుకబూని శపియింపనేల దాప్పల క్షమింపగోరితి వేసాంతి। భళి॥
పుడమి నేడ నీసద్వర్తనములు । పురందరుడు దెల్పగవింటి
పడతిని వరియించినాతని యపారంబగు కోపముగొంటి
నడవులపాలు జేసి యాలినిగల । నెడబాప్రలు జేయ నెవ్వరేనియు
బడని యిడుమ లనుభవించి రకటా । వెడలెనింక నాగర్వము సర్వము॥ భళి॥
ఆ కలికి వార్తలంపె ద్వితీయ స్వయంవరమని నీదు
రాక గోరిగాక వేరుతలపా । రామామణి కన్నడు లేదు
నీకు వలయువర్మములనిచ్చెద నా । నెంతతప్పు లెన్నగరాదు
లోకులున్న గ్రమ్మరబువ్వరుగ । ల్లువు నావాక్కు వృథయుగాదు
రాకా శశిముఖినిగూడి ముదమున । రాజ్యమే లెదవు పూర్వపురీతి ద
వాకరాన్వయాబ్ధి కుముదబాంధవ । బాలాజీవరదుని గురుసాక్షిగ॥ భళి॥

(నల) వ. మహాత్మా నన్ను నలింపనేల కరుణయుంచి నాచరిత్ర వినువారికిసర్వసుఖములొసంగి ధన్యులంజేయుము.

(కలి) హిం. తొ. ధర నీచరితము జదివినవారికి ద్వాదశజన్మాష్టమస్థానములు, దనర నేకాదస్థాన

గురుశుభవీక్షణ ఫలమొసంగెను- గుందకుమని యంతర్థాన
మ, య్యెరిగెను రవిసుతుడు బిరాన-

వ. తదుపరి బాహుకుడా ఋతుపర్ణుడు విదర్భకుబోవ నా దమయంతి నలుని రథ ఘోషణము విని పరమానందమున కటికటంబున మలిన పటంబు దాల్చి మారు రూపం బున నుండు నంతియెగాక మూడు సంవత్సరములలో నిన్నుం గలియునని మాను లెటిం గించిరని లెక్కించి పరిపరి ప్రమోదంబున దంద్రికి దకేగి తద్వృత్తాం బంతయు నెఱింగించి వారికి విడిదిం జూపుమన సంతసించి ఋతుపర్ణుని గౌరవించి తనుల పందువగు మేడ విడిదిం జూప ఋతుపర్ణుం డందుండి స్వయంవర మనుమాట విన రాదితర నృపాలురెవ్వరు గానరా రిది వింతగ దోచుచున్నయది యని వితర్కింపుచు న్నంత బాహుకుండు గుఱ్ఱంబుల విప్పి రథ సమీపంబున బడలికపో విశ్రమించి మనంబున.

సీ. నీరజాప్తాన్వయుల్ నిందబడలే దెన్న డీతలోదరివల్ల నిపుడువచ్చె
నామామ యీపని కేమాడ్కి డలయూచె సచివు డేదిమున సమ్మతించె
నేనురాతిలపున మానినీమణి యిట్లు గావించె ననుచు సత్కారుణతోడ
పౌరి నాకెఱిగించె సత్యంబు గాకున్న నిల నిట్టి విపరీత మెందుగలదె

గీ. యతివ రెండవ పెండిలి యాడినట్టు
లైన నావధూవరుల భీమావనిపుని
వాని భార్యను యమసన్నిధానమునకు
బరుగులెత్తింతు మద్భుజాబలమువలన॥

వ. ఇట్లనుకొనుచు నిద్రబోవ సమకట్టియున్నంత కేశినివచ్చి మాదమయంతి మీవృత్తాంత మరసిరమ్మని వచ్చితి నాకతిండన దమయంతికి రెండవస్వయంవరము చాటించి సకలభూభుజుల రావించెనను వార్త మాప్రభువెఱింగి నూరుయోజనంబుల దూరమం దున్న యయోధ్యనుం డిచ్చటికరుదెంచె. నాతని కేను సారధినయివచ్చినవాడ. నాపేరు బాహుకు డందురని కేశిని వానింగని.

కం. రెండవ పరిణయమనుచు వ
రుండా ఋతుపర్ణ కొల్వులో గండని వే
దండగమన చాటించె న
లుండీగతి భార్యనడవిలో విడదగునా.

వ. ఇట్లన బాహుకుండు.

కాఫీ - ఆట

(బాహు) ఓ కేశినీ నీరాకట! నాకెఱుక పో పో పోవె॥ రో॥
లోకులు నీరాకగని ॥ పోకిరిగా బోల్చరటె॥ రో॥
నలుడురాలేదని నాతో తెల్పెదవు ॥ నలునిరావింప నాతరమ నీతరమ
అడవులలో నిడుములు । పడనోపజాలదని
యొడయడువిడిచినట్టు । లూహించితినిగాని ॥ పో పో రో॥

వాసవబాలాజీవర । దాయకుడా నలుని
వాసముగనలేడో వి ! లాసినీ మన మన నెంత॥ యో॥

వ. ఇట్లని నలుండు వంటజేయ నుద్యోగించిన నవ్విధం బంతయు నెఱింగి చని దమయంతితో బాహుకుండాడిన విధంబంతయు దెల్పి మఱియు.

ఉ. ఆతనిపాకసౌష్టవ మయారె నుతింపగ [illegible]శక్యమా
నూతజలంబులు రుగతి న్వాసము లేకయు రిక్తభాండముం
దాటిఁజెనీరుపూర్ణమై తృణము వోయినుంచ గృశానుఁడింధన
ప్రాప్తము లేకనుండు నగరంబున బక్వపదార్థవాసన
వ్యాప్తములై సెలంగె నవలగ్న వినిందిత మత్తకేశరీ.

వ. యిటులం దెలుప దమయంతి మనంబున వల్లభుండని నిశ్చయించి కుమారీకుమారుల జోడ్కొని చని వానిసన్నిధినిల్పు మాటలందు మేలంగని నటియించు దెఱంగాంచి రమ్మని కేశిని బిడ్డలం దోడ్కొని చని బాహుకుని ముందర నిలుప వారలంగని కన్నీట బెన్నురంబు దడుపుచు.

ఉ. గ్రద్దనవచ్చి బాలకుల గౌగిట జేర్చి నున్నజెక్కుల
న్ముద్దులు పెట్టి వారిశిరము ల్దగమూర్కొని భ్రాంతిదీరమిన్
దద్దయు గేలు దప్పి కనుదమ్ముల నశ్రుకణంబులొల్క నా
మద్దియ జూచి బాహుకసముద్భవ శోకజలార్ణవంబు నీ
విద్దియ గాగ దోచె గనుమీ యిటు కారణ మేమొ దెల్పుమీ.

ఆనందభైరవి - రూపకము.

వారిమణిగనుమా । శోకకారణంబు వినుమా॥. వా॥
వీరిసోయగంబువారు । బిడ్డలిద్దఱున్నారు
వారలిపుడు స్మృతికిరాగా । వచ్చెను నాకంటనీరు॥ వా॥
వేరుతలంపున విచార । నీరధిలో బడుటలేదు
భూరమణులగొల్చి దారా । పుత్రులతోడ సుఖింపని
వారిజీవనంబు ॥ గురు । వార్ధినిబర్హంబు । వసు
తీరను చుమసంబు ॥ నం ॥ దెలిసితిని నిజంబు॥ వా॥

వ. ఇట్లు దన్నుం దెలియకుండ బలుక నావెలంది చని దమయంతికి వృత్తాంతంబంతయు నెఱింగింప నని నలుండని కృతనిశ్చితాత్మయై జననీజనకుల దర్శించి బాహుకుండే నలుండు సందియము లేదని చక్కఁగ వక్కాణింప మక్కువ నాభీముండు బాహుకుని తన గేహమునకు రావింపనెంచి భటుని ఋతుపర్ణునొద్దకుఁ బంప వాడేగి ఋతుపర్ణుని దర్శించి యయ్యా మీబాహుకుని నాడడలంపున మీత్రో మనవిజేసి వానిని దోడ్కొనిరమ్మని మాప్రభువంప వచ్చితి గరుణింపుమన ఋతుపర్ణుండు నిశ్చేష్టితుండై మనంబున బుత్రికకు స్వయంవరమని వార్తలనంపె. నేరాజులురారైరి. సాధ్వినిరమ్మను కారణంబెద్దియో తెలియరాకున్నదని కొంతచింతించి వేగంబున బోయిరమ్మని సాదికానతియ్య వాడుం డేగి భీమభూపాలునియొద్దట.

క. శ్వాసము వత్తుపోవ ని
వాసంబై దృష్టులంఘ్రిపల్లవయుగళా
వాసంబై నిలచిన నవి
కాసంబగు మోము మూయగని చింతిలుచున్.

వ. బిరానజని బాహుకుని కరాంబుజమునట్టి రత్నాంకిత హేమకీరంబున వసింపుమన భీము నవలోకించి.

సావేరి - ఆది.

తగదుతగదు భీమన్నృపా । నాపై నిట్టికృపజూప తగ॥
జగతి మెప్పుజెందినావు నీసము।గుగు నరపతులను మిగుల సత్కరిం
పగ నెప్పగల్లు రుము పెద్దసేయ తగు రాజులుగన నగరా నగరాట్ధీర॥ తగ॥
ఒకనరనాధుని గొల్చి హీనగతి।నుండ హేమరత్నఖచితపీఠం
బొకటిప్పించితి నిరూడ దనా।యకుడ । ఘోరపాతకుడ । విగతనీమకు॥ తగ॥
మచ్చికతో వచ్చినట్టిరాజుల । ముచ్చట నెరవేర్పవున్న దోసము
వచ్చును శ్రీ. బాలాజీవరదుడు । మెచ్చునా । నీకింకకీర్తి హెచ్చునా॥ తగ॥

(దమ) మ. ఘనబృందారకుల న్వరింపక నలు న్గాంక్షించినానక్కటా
మును నన్ను న్విడనన్నమాట లవి యేయూల న్విసర్జించెనో
తనకే మొగ్గులొనర్చియింటినట నిద్రంజెందగా బాసి యే
గెను వ్యాఘ్రంబులో యంచు నేడ్చి గనులే కెందమ్ము లల్లార్చుచున్.

(బాహు) కాఫీ - అట.

అంగనరో శోకమునం । గ్రుంగబోకుము । పంగళమానిగళ । భృంగనిభాలక॥యాం॥
రెండవ పెండ్లియని । తండ్రిచాటింపవిని నృప
మండలివచ్చినది । మరిమరి మెచ్చినది॥ యాం॥
చేడియమాటదప్ప । నాడను విను మాయప్ప
మూడదగిన రాజును ॥ జూచుటకయి వేజను॥ మం॥

వ. ఇట్లన భీము డలుండని నిశ్చయించె. నంత దమయంతి చనుగట్టులందనుపుచు శోకాతిరేకంబుననుండి గనికరహృదయుండై కలిసమావిష్టుండనగుచు నడవుల నిడుముల బడితి. నట్టిది మదీయతపోఫలంబున నశించె. నదియట్లుండనిమ్ము కాయల నాకులం దిని వనంబుల దిమ్మరుట ప్రయాసయనియుంచి పుట్టినింట జేరినబాగుండునని విదర్భకు బ్రోవజూపి యేగితి. నీయందనురక్తుండనైన నన్ను విడిచి పగాపేక్షుండగిలి రెండవపెండిలి గోరుట నీవంటి కులాంగనలకుం దగునా యన దమయంతి విని భయమున.

చ. ప్రతిఘుమునేయనేల నినుబాయదలంచితినేని బిడ్డలం
సతులను గోవులన్నృపుల ఛాందసుల న్వధియించువార లే
గతి గమనింతురాగతికి గంజహితాన్వయదీప పోయెదన్
సతతము పంచభూతములె సాక్షులు నన్నృపనేలగోరితిన్.

సం భూ. కాఫీ - అది.

తగదుతగదు శంక । తనరుచిజిత మీనాంక॥ తగ॥
మగువను మాకప్పగించి యేసి। మను బోయితివో గాని దానిబాసి॥ తగ॥
మానినీమణిని బ్రోచితిమి । దీని సుగుణములను లోకము
లోని గరితలు, సరిరారసు । దాని మాటలు నమ్మితి
వేని హానిగలుగ నేరదెన్నడు । లేనిహానిశంక లేల బాలా
జేని ధీనిధుల బ్రోచిన శనికృప । బూని జానికో వగూడి బ్రతుకుము। తగ॥

వ. అంత నలుం డంతరంగంబున నానందించి తత్క్షణంబు గర్కోటకుం స్మరించి తానొసంగినపటంబు ధరియించుకొని నిజస్వరూపంబున దీపించె నంత నారాయణుండు సతీసమన్వితుండై రాగ నాదివ్యదేహుల నలదమయంతులువీక్షించి హస్తములంజోడించి.

ఆనందభైరవి - రూపకము

పరమేశ్వర నీస్వరూప।మునుగని ధన్యులమైతిమి॥ పర॥
కరవుదీరనింక దయా।కర సురదానవహరా॥ పర॥
కోవిత్తైనను నీమాయ । దెలియశేయు నంధగా
మానవశేమా గనుగొనగ ర।మామనోబ్జబంధురా॥ పర॥
మందరధరసుఖదుఃఖము । లందుబొందిరేమి చిదా
నంద పదవి నొసంగుము। నాధనాధుసేవ్యగదా॥ పర॥
పాలితబాలాజినాను । నీలనీరదశ్యామ
శీలితగుణస్తోమ । సుచుబంధావన దాస॥ పర॥

(హరి) ఉ. నాతిగుణంబులెన్న నరనాధ సమగ్రులు లేరు నీప్ర
ఖ్యాతి హరిత్తటాయతనమై విలసిల్లె భవత్సతీయుత
వ్రాతముతోడ భూమిపరిపాలనముం దగజేసి మానవ
త్రాత సతీయుతుండవయి గమ్ము మదీయపురాగ్రసీమకున్.

వ. అని శ్రీహరి యనియె. ఋతుపర్ణుం డానందించి నిజపురంబలంకరించె. నలుండు క్రమ్మఱ బుష్కరునితో జూదంబాడి రాజ్యంబుగెలిచి ధరణీపరిపాలనంబు జేయుచు చిత్తరియుం దానును ముక్తినొందిరి. గావున నీకథ వినువార లుభయలోక సౌఖ్య మనుభవింతురు.

మంగళంమహా.

సంపూర్ణము.

శ్రీ శుభమస్తు.

త్రైశంకువిజయము

అను

గానప్రబంధము.

అనకాపల్లివాసుడగు

బీ. బాలాజీదాసునిచే

వ్రాయబడినది.

బెజవాడ వాణీముద్రాక్షరశాలయందు

బి. కే. స్వామిచే

ముద్రింపబడియె.

మూడవ కూర్పు: 500 ప్రతులు.

Revised.

1917

Registered Copy-right.

Price 0-6-0. వెల రూ॥ 0-6-0.

II

శ్రీ శుభమస్తు.

త్రైశంకువిజయము

అను

గానప్రబంధము.

అనకాపల్లి వాసుఁడగు

బీ. బాలాజీదాసునిచే

వ్రాయఁబడినది.

బెజవాడ వాణీముద్రాక్షరశాలయందు

బి. కే. స్వామిచే

ముద్రింపఁబడియె.

మూఁడవ కూర్పు: 500 ప్రతులు.

Revised.

1917

Registered Copy-right.

Price 0-6-0. వెల రూ 0-6-0.

చదువరులారా!

ఇందు నెరసులున్న చక్కజేసికొని యుపయోగింపుడు.

విధేయుడు,

అనకాపల్లి బీ. బాలాజీదాసుడు.

ప్రకటన.

ఇందు గల పుస్తకములు వలయువారు విశాఖపట్టణజిల్లా అనకాపల్లి బీ. బాలాజీదాసు అండు కో., అని వ్రాసిన వచ్చును.

1	గయోపాఖ్యానము	రు. 0-6-0
2	ప్రియంవదాచరిత్ర	0-6-0
3	జయప్రద లేక పురూరవ	0-6-0
4	త్రైశంకువిజయము లేక హరిశ్చంద్ర	0-6-0
5	నలచరిత్ర	0-6-0
6	సీతాకల్యాణము	0-6-0
7	రుక్మాంగద లేక యేకాదశీ మాహాత్మ్యము	0-8-0
8	ద్రౌపదీమానసంరక్షణము	0-4-0
9	దయాకరవిజయము	0-6-0
10	సూరదాసుచరిత్రము	0-4-0
11	పురందరదాసుచరిత్ర	0-4-0
12	కర్ణానందదాసుని పద్యములు	0-4-0
13	హరికథేతిహాసమంజరి. మొదటిభాగం పద్యములు	0-4-0
14	డిటో 2 భాగం కీర్తనలు	0-4-0
15	కుచేలోపాఖ్యానము	0-6-0
16	రామదాసుచరిత్ర. చల్లా రామలింగయ్యగారి విరచితము	0-4-0
17	భామినీవిలాసము (పద్యములు) బులుసు పాపయ్య శాస్త్రి, విరచితము.	0-4-0
18	వసంతయామినిస్వప్నము (నాటకము) డిటో	0-12-0

శ్రీ

త్రైశంకువిజయము

శా. శ్రీరాజాంక ! నగాత్మజాకుచతటీ శ్రీగంధలిప్తాంగ ! సం
సారాంభోనిధి మగ్నమర్త్య తరణా ! సద్భక్తకల్పద్రుమా
పారావారనిషంగ మానిగణ హృత్పద్మార్కబింబోదయా
కారుణ్యాస్పద! మత్కృతింగొని ననుం గాపాడు మృత్యుంజయా!

గురుస్తుతి.

క. తగ నాంధ్రభావ గఱపిన
తగవరిపాట్నూరుకుల సుధావార్ధి విధుం
డగు వెంకటసామి మదీ
య గురుని మదిలో దలంతు ననవరతంబున్.

కవివంశావళి.

సీ. ఫలసస్యవృద్ధిసద్వ్యాపారములచేత మనుఅన్కపల్లిగ్రామనిలయుండ। గురు భరద్వాజస గోత్రపావన ప్రభుడు లక్ష్మణదాసు పౌత్రకుండ। రహిమీర కేశవ రామాఖ్యునకు గన్నమాంబకు నేద్వితీయాత్మజుండ। విశ్రుత గానప్రవీణుడౌ బాలాప్రసాదు గారికి నే సహోదరుండు

గీ. శైలజాహృదయాబ్జ భాస్కర కటాక్ష
వీక్షణప్రాప్త గాన కవిత్వయుతుడ
శ్రీరమేశ కథాకథనారతుండ
అరయ బాలాజిదాస నామాంకితుండ.

మిత్రులారా !

వ. జీవకోటిలో నరజన్మ ముత్తమమని విజ్ఞు లెఱుంగుదురు. ఇట్టి జన్మ మెత్తినందుకు ఆనంద స్వరూపుండగు భగవంతుని దయనొందుటకై ప్రయత్నించుట ఆవశ్యకము. సత్యము, సుజనుల యెడ వినయము, పేదల యెడ గనికరము, దేవునియందు భక్తి, మాటల యందు నిజము, నెఱపిన నరుండు సద్గతినొందగలడు, ఇయ్యది ధ్రువము. మున్ను సత్యవ్రతంబూని యశమొందిన హరిశ్చంద్ర చక్రవర్తి చరిత్ర విన్నవించెద; సావధానచిత్తులరై వినిన నగసుల పావలంద్రోసి యానందించి వర్ణింప నేరుచున్నాడ.

వ. సకలసంపదల కునికిపట్టగు అయోధ్యాపురం బొకటికలదు. దానిని హరిశ్చంద్రుం డేలుచు చంద్రమతియను సాధ్వీమణిని బరిణయమై, పుత్రకునిగని లోహితాస్యుం డను నామంబిడి దినములు గడుపుచుండ, స్వర్గపట్టణమున సింహాసనాసీనుండై యున్న దేవేంద్రుండు.

సావేరి—చతురశ్రగతి.

మునులార ! కనుడి మోదంబున వినుడీ॥ ము॥
మానవాధిపుల బాలాజదాసు లాచరింపజేసిన మేలుమాట॥ ము॥
భూలోకంబున మీరెఱుగని నరపాలురెవరు లేరు, వేమారు॥ ము॥
చనువున నెఱుగుడి మానవలోకంబున భూతలేశమాన్య కాల
మనుజనాయకులలో సత్యవంతుడనువారలున్న దెల్పుడని వేడ్కగోరు॥

వ. ఇట్లు ఇంద్రుం డడుగ తాపసు లొకరిమొగం బొకరు చూచుచున్న నతి తపోధనుండును మునికులశ్రేష్ఠుండును భూతభవిష్యద్వర్తమానవేదియునగు వసిష్ఠుండు సంక్రందను నాలోకించి

గీ. ఆదికల్పమున పర్వతభేది ! ఆర్యానుకూలవర్తి
యైన సూర్యవంశమునను హరిశ్చంద్ర చక్రవర్తి
సత్యనిష్ఠ సద్గుణంబుల నాతిగొప్ప [illegible]
[illegible] మాత్రము చెప్పనా [illegible] ప్రభూత్తము ॥.

వ. ఇట్లు రంభాపతిరమణుండు పలుక, గాధినందనుండు విని కనులెఱ్ఱజేసి పదస్థునకు బొనర్చుచు.

సీ. తమ శరీరము నుంచి తగబాటుపడలేక విద్యకు నామంబు పెట్టి పెట్టి
ఘనపాండితీశక్తి గనలేక విబుధుల పోషింతుననుచు నింట బొంచి

పొంచి । సాని పాపలుగాఁడ సరసంబులాడుటకై తమ మాన్యమ్ము లమ్మి యమ్మి । సారాయిబ్రాందీ సీసాలకొలది ద్రావి మితిలేని మాంసము మ్రెక్కి మెక్కి

గీ. సుకృత కార్యమ్ములకు సున్న చుట్టి చుట్టి
చెడుగు పనులకు ముందుగ నడిచి నడిచి
కండక్రొవ్వున కాలమ్ము గడుపుచుండు
నేలదొరలేమి సత్యమ్ము నెఱపువాఁడ.

వ. ఇట్లనఁగా వసిష్ఠుండు నవ్వి గాధేయు నాలోకించి.

బేహాగ్—ఆదితాళము.

విను గాధినందన
నను గెల్వలేవు నీమాటలిచట పనికిరావు నేనెరుంగుగా నిలువు॥వి॥
పిచ్చుక గరుడునితో సరియౌన వచ్చున దబ్బరలాడు రాచ
ప్రముచ్చుల త్రిశంకునితో సమమౌన నచ్చున బాలాజి మెచ్చున॥ వి॥

వ. మఱియు వాని వర్తనమును వినుము.

సీ. కొక్కొరోకోయని కోడికూయఁగ యాత స్నానంబుగావించి సంధ్య
వార్చి। ఆవసుపుల యంఘ్రులర్చించి పిమ్మట వైదికరీతుల తోడి నార
గించి । విడియంబుగొని కొంతవడి నిద్రగావించి తరువాత లేచి
యాస్థానమునకు । జని రాజ్యకార్యముల్ చక్కగసవరించి సత్పండి
తాళిని సత్కరించి ।

గీ. కాలమును ద్రోయుచుండు నా ఘనయశుండు
పద్మపత్రహితాన్వయ పావనుండు
అఖిలవిద్యాధికుండు సత్యవ్రతుండు
శాంతమూర్తి హరిశ్చంద్ర చక్రవర్తి.

వ. ఇట్టి సుగుణనిధియగు హరిశ్చంద్రుండు కల్లలాడువాఁడా? నామాట విని యిట్టి పట్టుదలవిడిచి నీగౌరవము దక్కించుకొనుట మంచిది; యన విశ్వామిత్రుం డరుణలోచనుండై పండ్లు పటపట గొఱుకుచు.

ఉ. హా యిది యేమి చిత్రము నరాధిపు లెప్పుడు దప్పుకూతలం
గూయరె? నోరుమూయుము గనుంగొను మత్తులువిప్పి నేను గా

నేయుడ భానునందన రతిప్రియహర్గ్నజ సేలరంతి నా
రాయణులైర నాకేపాలు రాగల - పుది సాన యోగ్యేనన్.

కమాచి—ఆదితాళము.

మానురా మునిసులసక్సేస్త్రా యో వెంకువస్స్తా॥ మా॥
మానవాధముండగు హరిశ్చంద్రుడు మాటదప్పనాడడనుచు నివనుట॥
అలవింధ్యాచల గర్వాభంజనచిన కలశోద్భవుడుండ బ్రాహ్మిను
కుల నేర్పరచిన శ్రీపరాశరుని కూర్మికొమరుడుండ బలారిని
నలుకబూని శపియించిన యహల్యావల్లభుడుండ బురారిని
చులుకనగని చి యరకాలికన్ను చూపిన భృగుడుండ దపస్సున
నలువను దిరస్కరించిన గాధితనయుడను నేనుండ బాలాజని
సలలితముగ నేలిన శివపాదంబుల నిరతము స్మరియించెడి యీవే
ల్పుల దొరదండ సకలదివిజులుండ బలుగొప్పవాడ వీవనికొనియిటు
బలుకు చుంటివిచ్చోట నేమాట పనికిరాదు పనికిరాదు పనికిరాదు॥

వ. ఇట్లు గాధేయుండన వసిష్ఠుడు నవ్వి.

సీ. పడమటికొండపై భానుండుదయమైన దన్నిపుట్టుపు వ్రాత తప్పిచ
నిన। కులధారుధరంబులు మేరమీఱిన స్వాహవధూజాని చల్ల
నైన। హేమాచలంబది భూమిలోగ్రుంగిన దలక్రిందగా జగత్త్రయ
ము వడిన। నదలపై గ్రహముల సంచార ముడిగిన బ్రాహ్మణు
లేమ నిర్జలముతైన।

గీ. మిన్ను విరిగిన డారలు మింటనుండ
నేలరాలిన వల్లభూపాలు డెపుడు
దప్పనాడడు సత్యవ్రతమ్ము విడిచి
ఇంతయేల దెలిసి దవ్వు దిక్కు చెలుకొనుము.

వ. ఇట్లుకుంభితిరిమణుండు వలుక గాధినందనుండు గంతులిడుచు నెవాడుక్కిలుని
చే దబ్బరలాడించెద పతియు జాగ్రత్తగలిగియుండుమని బోధింపవచ్చును, గాని, పందె
మేమియో యీనుమాశరుని ముందు వెల్లడింపుమన వసిష్ఠుండు నవ్వి.

తో. ప్రత్యేకమునెప్పనేల భూపతి ప్రభవంబొటకు మొదట
సత్యవ్రతుడవు గమ్మని వాశిజానిర్వానె నెన్ను నుట.

వ. నిజముగ నాతనిచే బొంకించితివేని.

కళ్యాణి—ఆదితాళము.

వినుమా గాధిపుత్రా! యిటు గనుమా యోవిశ్వామిత్ర॥ విను॥
మునిపుంగవ త్రిదశాలయవాసులు మూదరబల్కెద నాప్రతిన॥
మీసము దువ్వెదమా బాలాజీ దాసావనుసాక్షిగ బల్కెద॥విను॥
ఘన జపములు వర్జించి విప్రకర్మలను విసర్జించి
పెను జందెమ్ము ద్రెంచి కమ్రప్రియమున దలగోరగించి తను
మేన బూడిదనలదించి కరమున కపాలముధరించి
దనరగ గాడిదమీఁద నెక్కి దక్షిణదిక్తటమున విహరింతు॥ విను॥

వ. బొంకింపలేకున్న నీప్రతిన వెల్లడింపుమన గౌశికుండు.

సీ. ఏలయీవాదమ్ము లీయోలగములోన విను మిప్పు డేను గావించు
ప్రతిన। భూపతిచేత నే బొంకింపలేకున్న దుంపలదిని పొట్ట నింపికొ
నుచు। శిలికొండపైనెక్కి చర్మాంబరునిగూర్చి తపముసేసెదగదా
తత్ఫలమున। సగమిచ్చి పెక్కేండ్లు చక్రనామకునుంచి యాటుమీ
ద వాసవార్ధాసనమున।

గీ. వ్యాస గౌతమ శాండిల్య వాలఖిల్య
శిక్షిల కౌండిన్య భర్గ మృకండు కల్య
నారదాత్రేయ మౌద్గల్య వినాద వల్య
కలశసంభవు లెఱుగంగ నిలుపువాడ.

వ. ఇవ్విధమున నమ్మునిగ్రామణు లన్యోన్యముప్రతినలు వలుక.

కం. కుమ్మరిసారె తెఱంగున
నిమ్మహి గిర్రుమని తిరుగ హేమోదరుడం
దమ్మడరెన్ సప్తసము
ద్రమ్ములు గల గంగ బారె ధారలు రాలెన్.

వ. ఇట్లయిన సంక్రందనుండు ప్రకంపిత శరీరుండై పేరోలగంబు చాలించె, నమరులు మిగుల భయమునంది నలుదిక్కులకుం బరువిడ సాగిరి. మునిజనంబు లన్యోన్య ముఖావలోకనంబొనర్చి జడలువీడ వల్కలాంబరములూడ నిజనివాసంబులకుం జనిరి. వసిష్ఠకౌశికులు

కోపంబు లంతరంగంబుల గాపురంబు సేయ దమ తమ నెలవులం జేరిరి. హరిశ్చంద్రుం డొక్క నాడు సూర్యునిపై జూడ్కి నిల్పి యర్ఘ్యమిచ్చుచు నిట్లనియె.

సీ. ఛాయావధూమనస్సారసభృంగమా! శర్వార్ధాంగమా! శరణు శరణు। పరమభక్తార్చిత పాదసారసప్రియా! సద్గుణసముదయా! శరణు శరణు। ఆశ్రితభక్తఘోరాఘవారణసింహ! గురువియత్పదమణీ! శరణుశరణు। పృథురత్నమయ రథాస్వాత హరిత్సాధవా! శతపత్రబాంధవా! శరణుశరణు।

గీ. సర్వలోకసంస్తవనీయ! శరణు శరణు
శౌరిపద్మజా భవరూప! శరణుశరణు
నిరుపమాన నిర్మలాకారా! శరణు శరణు
పాహిమాం పాహిమాం పాహి పాహిపాహి.

వ. ఇట్లర్ఘ్యమిచ్చు సమయంబున గాధేయుండు దేర దద్వార్త యెఱింగి ముందుగ జని నమస్కరింప కపటమనమ్మున గాధిసూనుఁ డిట్లనియె.

గీ. గతయుగమ్మున నెయ్యది ఘనత కెక్క
అఖిల కవిపుంగవుల నద్ది యాశ్రయించె
పుణ్యజనులు దేనిగని విమోహపడుగ
నట్టి దేవత నిన్ను జేపట్టుగాత.

వ. అని దీవింప త్రైశంకవుండు “మహాప్రసాదము భవద్దర్శనంబున బవిత్రుండ నైతి. మీరాక కారణం బెఱింగించిన నీదాసుం డాచరించుగాక జేయుంగల” దన గౌశికుం డిట్లనియె.

శ్లో. శిష్యునకు బ్రీతిగ నేనొక్క క్రతువు జేయబూనితిని క్షితిని
రవికులతిలకా! దానికై కొంత ద్రవ్య మడుగవచ్చితిని.

వ. కావున మూడుభారముల ద్రవ్యమిచ్చిన నాసంకల్పము సంపూర్ణముకాగలదన విని ధనాగారమ్మునంగల ద్రవ్యము కావలసినంత పుచ్చుకొమ్మని హరిశ్చంద్రుండు వలుక గాధేయుం డాశ్చర్యపడి, త్రిశంకునందనా? మంచు నీవంటిదాత యుండ లోపంబు లేదు. మాకవసరము వచ్చినప్పు డడిగెద నంతదాక నీచెంత నుంచుమని గాధేయుం డనన, జంద్రమతీప్రియుండు మనమ్మున.

నాం నామక్రియ — ఆదితాళము.

నేనేమి సేయుదు నిరాబారి చేనియెను॥ నే॥

నే నొసంగినట్టి ద్రవ్యచయమా మాని గ్రహించుకొని చనినచో
సూనబాణవైరిని స్మరించుచు నానగరమ్మున నుండుమా నృపాలక॥ నే॥
అతడల్గిన శంకరాంశజుండైన భయంకరుండగు ఋణమాంచి చేసెనునే
తటిన సుగుణ పాలియగు శ్రీ లాంజీ దాసావనుడెలుగు నీవుయుగు॥ నే॥

వ. ఈగతి చింతించు తఱి విశ్వామిత్రకల్పితంబగు జంతువులబాధ సహింపలేక కాపువాండ్రు ప్రభువు నాలోకించి చేతులు మోడించి.

నాదనామక్రియ—త్రిశ్రగతి.

వేలేలేలేలేలేరాజా ! యింత మోసము లరుదెంచె వినుమో మహారాజా!॥
వేల యేనికట్లు పెద్ద వాలుమెకము లరుదెంచె॥ వే॥
పైరులన్ని మేసె పరుగున మనుపాసె
ప్రాణాలకు గాసి పరచెను గుణరాశి
తొలగి గుడ్డపేలిక తలి వచ్చితిమి చాలా
నిలువలేము పాలికాపుల గాపు మేలిక
వాటి జంపకున్న మా పాటికేగమన్న యీ
పూటమాకుబస్తు కట్టబోమిక మీకిస్తు॥ వే॥

వ. ఇట్లు విన్నవింప నరేంద్రుండు వారలకుం గల వంతవీర్చెదనని యభయం బొసంగి భార్యనవలోకించి పోటిమిన్నా! వేటకొఱకై వింధ్యాటవీప్రాంతమునకుం జనవలసి వచ్చినదన విని సతీతిలకంబాశ్చర్యం బంది.

కేదారము—త్రిపుటతాళము.

ఇంత యాకస్మికంపువేట యేలరా? యో ప్రాణనాథా!॥ యిం॥
వింతదోచె సకలభూతవితతిని మీ ప్రాణముగతి భా
వింతురుగదె సదా విమతమదవిదార సరసమోదార రుచిజితమార॥
ఇనకులప్రదీపా! వన హింసకులు బీదవాలా యెవగ
గాని సత్కులోత్తములు గాగనికదా మాంసమ్ములపియంచితి॥ యిం॥

వ. ఇట్లన, ప్రేయసీ! జంతుబాధచే కృతనొందు ప్రజలకు వాగ్దాన మొసంగుట చే కారడవికి బోవలసివచ్చినదన, చంద్రమతి యిని, నాథా! యడవి జూడవేడుక బొడమి యున్నది గాన నే నరుదెంచెద ననిపల్క నేలఱగాడు సతీసుత సమేతుండయి విపినం

బున్నక్షేమి జంతువులకు కలిగించి శాపములబాధ మాన్పి యటుల నింటికి వచ్చుచు మార్గమధ్యమున విశ్వామిత్ర ప్రేరితంబగు.

సీ. ఇప్పు రెలపు గాంచి నేలు కన్నుల గ్రీడ ముద్దులుగుల్కు- నెమెయ్యాము వెడ। పగ ల జగిమాపదగు పీన్నగ్గహస్తగడ గపున్నల్లనైన శృంగముల ౯ూడ। ముత్తియమ్ముల సౌరునెత్తు దాలులతోడ నపరంజి నేలు మేని వసతోడ। మగరాలక్రొందమ్ము- నగులోని దొడలతోడ బుసుత జాబిల్లి హాల్క- సుఫుతోడ.

గీ. దొడ్డ ఢెక్కలతో నెట్టి య కంతోడ
గాలిపేరెమ్ము నడచు వేగమ్ముతోడ
చిత్తరపు జూపుతో నేలన త్తియత్త
నటుల వడజింకరాగ ఉేడట్టెచూచి.

వ. విస్మయమునంది భార్యకుం జూపుచుండనంత లోహితకుమారుండు దాని నవలోకించి తండ్రిని బిలిచి

నాదనామక్రియ—ఆదితాళము.

బాబా! చూడుమా వచ్చుచున్న పసిడి యిఱ్ఱని ॥ బాబా ॥
శ్రీ బాలాజీవరదుని చేతనున్న జింకరీతిదిది॥ బాబా॥
చూడు చూడు దాని సోయగమ్ము నేడు లేడిదెచ్చియిచ్చిన నా
మేడపెడి మీదగట్టి పచ్చిక మేపి దానితోడ నాడెద ॥ బాబా ॥
కోటలోన నున్న జింకదీనికి సాటిరాదు గనుము దానివంక
బూటకమ్ముగాదు తేకయున్న బువ్వదినుట నేడు సున్న ॥ బాబా॥

వ. ఈరీతి నడుగు కొమరుని ముచ్చటకిర్పగించి భూపాలుండు వెఱ్ఱియై యిఱ్ఱివెంటనంటేచన నది కౌశికుని యాశ్రమంబనకు జని మాయమయ్యె. నంత పల్లవకల్పితంబగు శయ్యపై జంద్రమతి యూరుపీఠంబున శిరమునుంచి నిద్రించు తేతి సతీతిలకము చిగురు టాకులతో జేయంబడిన వీవనచే చల్లని గాలిసోకునటుల మెల్లన వీచుచుండగా భూవల్లభుండు చెడు కలగని దిగ్గునలేచి గడగడవడకుచు గన్నీరు విడుచుచు భార్యనాలోకించి.

కైకవసి—ఆదితాళము.

ఏమని యల్పుదునో చెలియా! ॥ యే ॥
సోమనిభాస్యా! నామనో రహస్య ॥ మే ॥

కొలువునన బెద్దలగూడియుండ దలమీఁది గత్నకశీర చేట
మిలగూలునట్టుల దన్ని కేశమ్ములబట్టి యూరివెలుపలఁ ద్రోచిన
పలువిధముల బాధలనుభవించి పదపడి బాలా! వరనాసి ప
విలువలేని సౌఖ్యమొందినట్టుల కలగంటి నాఁగొంటికృతమిదియంటి॥

వ. ఇట్లని కడు చింతింపుచున్న సాధ్వీమణి విని మిగులభయమంది పయికి భయములేని దానివలె నటించి, వల్లభా! కల కల్లని తెలిసియు నిట్లు చింతింపం బడియే? ధైర్యమూనుండని పలుక నామాటనమ్మక రాజు మిగుల బాగులుచున్నంత, నక్కటా, నక్షత్రకాఁడు మిక్కిలి పొక్కుచున్నాఁడు, దుఃఖమును బోఁదోలు మహిమగల గానవిద్యాప్రవీణు లెవ్వరయిన వచ్చి పాటబాడి గాచమేటి? చారమాయన బాగుండునని యండజయాన తలంప విశ్వామిత్ర కల్పితలగు మాలకన్నియ లిర్వురు.

సీ. సాంబ్రాణి తైలమ్ము దీరిమి కొప్పులువెట్టి కుసుదావిగల పూలు
ముడిచి ముడిచి। కనుదమ్ములకు కాటుకలువెట్టి కస్తూరి తిలకమ్ము
నుదురుల దిద్ది దిద్ది। పింతచీరలగట్టి విలువసొమ్ములు వెట్టి ర రంపు
గుబుసముల్ దొడిగి తొడిగి। ఏవేళ బలుతావులీను తైలమ్ముల
బునుగు నెమ్మేనుల బూసి పూసి.

గీ. చిలువసేసిన చేరుమాల్లెలమిబట్టి
తగినతంతి జంత్రముల హస్తములబట్టి
వయసువారికి నేత్ర పర్వమగుతెఱఁగుల
మాలెతలువచ్చి భూపతిముందు నిలిచి.

హిం॥ భయిరవి—త్రిశ్రగతి.

రాజశేఖరా! రిపు రాజ భీకరా! సు
జనావనకూలా! దిగీంద్రదముల శీలా! ॥ రా ॥
మచ్చికతో భవదీయ సముఖంబున బాటబాడ
వచ్చినాము బాలాజీభక్తా! గానానురక్త ॥ రా ॥

వ. ఇట్లు మాలగరితలన, నేలమగడు వారలంగని మీమీ విద్యాకౌశల మిప్పట్టున వెల్లడింపుండన, వల్లెయని పల్లవాధరలు భూవల్లభునిపై దృష్టినిల్పి హస్తవిన్యాసమొనర్చుచు.

హిం- భైరవి— త్రిశ్రగతి.

ఉఠో ప్రియా! జాగోఅబ్ కేలివరులాగి ॥ ప ॥
గజల జరామై వేసి ప్రియా! ధర్మజాగో
సోలిధ్రమై నిం వెకౌమారే గజరాచోం చురాలియాం ॥ ప ॥

వ. ఈ గతి గానమొనరింప నా హరిశ్చంద్రుండు సంతసించి కొంత ద్రవ్యం బొసంగ వారొసంగి పదంతులు నగుచు నన్నాయకు నవలోకించి.

గీ. ఏమిచెప్పుదు నయ్య పూర్వోదయమున
మమ్ము బాధింపుచున్నాడు మన్మథుండు
సందిటం జేర్చి కవు సంతసమున మమ్ము
గూడినం జాలు నదియె మాకు బదివేలు.

వ. ఇట్లు గంధాలకన్య లనుగ, భూవల్లభుండు హాహా రాయని చెవులు మూసికొని, వెలందు లారా! నేనేకపత్నీ వ్రతుండ నగుట మీ యభీష్టము సేయ నవకాశము లేదు, గాన నింతటితో దృప్తి గాంచి పొండన వారలు మాకోరిక దీర్పకున్న నీనగలు విత్తము నొల్లమని రాజును వంచించుటకై శృంగారచేష్ట లనేకముగా జేయదొడంగిన, నృపాలుం డరుణలోచనుండై కొరడా చేబూని వారల బాధింప నరుదెంచు సమయమ్మున సత్యకీర్తి హరిశ్చంద్రుని చేయి పట్టుకొని.

చ. అబలలబట్టి కొట్టుటకునై కొరడాకయిబూని వచ్చుటల్
సబబనియే? చెనే! సతులు నీపురుషోత్తమదర్శనంబునై
రిబలముకంబడాచి కడ కేనియుమమ్ము గ్రహించుటర్హులో
సొబగు ధరాధినాథులకు సూర్యకులాంబుధి పూర్ణచంద్రమా!

వ. ఇట్లని నృపతిని గల కోపంబు వారింప నంత గంధాలకన్య లియ్యాకారితో నొకరు.

కాపి— ఆదితాళము.

ఏలామనకు చానికోలి చెలి ॥ యేలా ॥
పూలవిలుకేళిలో గెలుసుచు ప్రతి
మాలిన మన సిను కూరలు పడదయ్యో నిక ॥ యేలా ॥
అలబాలా నీవరగంగా చలమువలపట్టి విభుని
దులదూగు గాధేయునిచే దెలుపుదము కలికి మగుములికి ॥ యే ॥

వ. ఈగతి ననికొని కొప్పులువిప్పి గాజులు బ్రద్దలుగొట్టి మేనెల్లఁగుఱ్ఱుకొని శీత రాంగులై నాథునేతెంచి గాధేయు నవలోకించి.

శ్లో. జనకా! యేమని చెల్పుదు మాభూజాని చాలకోపమునన్
కనికరింపకయె మమ్ముచుగొట్టెనదుగాను మామా గొడలిన్.

వ. ఇట్లా మాలచిగురు బోండ్లు విన్నవింప గాధిచూలి చిందులు ద్రొక్కుచు నేమేమీ నృపాధముండు మిమ్ము బాధించెనా! సరి సరి నాకోపాగ్నిని వాడే తెలుం గున భరించునో చూచెదనని చట్టున వచ్చి కిరీటము నెడమపాదమ్మున నేలగూలునటుల తన్న నామన్న పేడు క్రన్ననవచ్చి మౌని పాదమును బట్టి.

ఉ. ఎంతటి నొప్పిపట్టెనవొ హీరమణీమయమౌ కిరీట మ
త్యంతముదాక మీమృదుపదంబునకు న్గుశికాత్మజాత! మీ
రింతటి యుల్కఁబూనుటకు నేనొనరించిన దోసమేమియో
శాంతివహించి నానికులచంద్రమ చెల్పుడు మీకుమ్రొక్కెదన్.

వ. ఇత్తెఱంగున హరిశ్చంద్రుండన గాధేయుండు గన్నుల నిప్పులురాల్చుచు బద చుట్టన మొనర్చి.

భైరవి—ఆదితాళము.

వినుమోరీ యవష రాధివిగానటరా నృపా ॥ విను ॥
ఇనకులాధమా ప్రాజ్ఞుడవని మనమునదలచియుంటినోరికొంటి॥విను॥
పుడమిదొరలు లేరో? వేటకైయడవులకుబోరో? యీ
పడతులపై యనుకంపవహింపక పట్టితివట తిట్టితివట కొట్టితివట॥
తులువా! నాకోటకరువెంచి జంతువుల గీటడంచి మతి
యలపసిడి యిట్టివెంటనంటి యీ యాయసముగలిగించి కడు
నలుకబూని నాముద్దుకూతుల నటమట నొందించియుంటివిక
నిలిగి యెటులపోయెదవు భూజాని పలుమరు రక్షించినట్టి యీ
జలజారిమౌళిసేకు దోడ్పడిన జడియుదురా? వినుమురా? ఇదివినరా?

వ. కౌశికుండిట్లన రాజు భయభ్రాంతుండై కరములు మోడ్చి.

గీ. కొడుకు లవివేకులై చేయుచుందు రెల్ల
నైపదే? తల్లిదండ్రులు సంయమీంద్ర

కోయుచుఁ గూరె శూలికూర వజ్రాయుధమున
గోప మింకీవిజూపిన నోపగలనె?

వ. కావున నాతిప్పలు సైరింపుండన గాధి నందనుం డిట్లని నవ్వుచు భళిరా హరిశ్చంద్రా నీపయి మాకు దయవచ్చినది.

ఉ. చూడుము మదీయ పుత్రికల సుందరతన్ గనుగోటికైన స
మానులు జగంబులందు సరిపోలరు స్త్రీలెవరైన మారుమా
టాడక నీలతాంగుల దయన్గని కౌగిటఁ జేర్చి వారలన్
గూడితివేని నిన్ను నలగోపతి గద్దియపైని నిల్పెదన్.

వ. ఇట్లన చంద్రమతీ ప్రియుండు గాధేయుం గని.

క. కులమున గల ధర్మంబా
వలనిడి మాలెతలగూడి స్వర్లోకసుఖం
బులనొల్ల నెంత చెప్పిన
గల రాజ్యంబైన విడుతుగాని మునీంద్రా!

వ. ఈరీతి భూపాలుం డన నగ్గాధిసుతుం డాతనిం గని.

కల్యాణి—ఆదితాళము.

మాట దాటరాదు నీవన్న ॥ మాట ॥
సూటిగ గాలాజినేలిన గంగా జూటుని పదమాన ముజ్జగాన ॥మాట॥
మనుజనాథ! నీరాజ్యముమాకు సమర్పించిపొమ్ము కినుకుమాపి నమ్మ
జనుల కాననవాలుగ సముద్రదీక్ష సరగనిమ్ము చింసుఖమ్ము గలుగు నీకు ॥

వ. గాధి నందనుం డిట్లన రాజు నవ్వుచు.

ఉ. పాటవలంది నేలి విపులం దప మింత యొనర్చె కీర్తిచే
నుర్వి మూడులోకముల నుత్తమసౌఖ్యము మాని క్రమ్మరన్
నెంటి యనన్యసామ డ మదిదోచిన బ్రాహ్మణదత్తమైన మ
న్నంటను తన్ను రాజ్యమును నంతయు మైకొనుడన్న తపోధనా!

వ. ఇట్లని రాజ్యము దారబోయు నతని సాహసమునకు గాధేయుండాశ్చర్యమంది రాజా! హరిశ్చంద్ర! నీరాజ్య మమ్మా కొసంగితివి గాన నా స్వాధీనమయిన భూ

మిలో నీవుండగూడదు. గాన నిప్పటినుండి బ్రాహ్మణ వల్లెయని పుత్రకళత్ర సమన్వితుం డయి యడవికి బోవ నుద్యోగించు సమయంబున గౌశికుండాతనింగని రాజా! నాకు యజ్ఞార్థమై వాగ్దత్తమొనర్చిన ద్రవ్యం బిప్పుడొసంగు మన హరిశ్చంద్రుండు విని ముని కుంజరా! రాజ్యమంతయు మీకు సమర్పించి బడుగునైయుండ నింతటితో దనివి నొం దక ఋణముమీద నొంచుట జెల్లునా యన గాధిచూలి కన్నులెఱ్ఱజేసి భూపా! కొంచె మైన నాలోచింపక నిట్లు పలికినందుకు వింతగా నున్నది.

తో. ఈరాజ్యము సవనము చేయుటకై యిచ్చితివేమో చెప్పు
మోరాజా! సత్యమ్ము నిల్పుకొన నూహయున్న నీకు మప్పు
ఇంచుకైన మనమున దలపోయక నెగలిబల్కుట దగునా
మంచిది చెల్లుము మాఋణ మిపుడు సమర్పించెదవో సుగుణా!

వ. ఇట్లు గాధి సుతుండన జంద్రమతీ ప్రియుం డవలోకించి.

తో. ఓదయానిధీ! ముప్పది దినముల లోదీర్చెద మీ ఋణము
ఆదివసమ్మున కీయకున్న నన్నమ్మి కొనుడు మీధనము.

వ. ఇట్లు హరిశ్చంద్రుండన గాధి పుత్రుండంగీకరించి, నక్షత్రకా! యిటు రమ్ము, వీని వెంటబొమ్ము, మన ఋణము దీర్చుకొమ్మని పలికి వాని చెవిలో, నక్షత్రకా! నీవు నాశిష్యుడవైనందుకు భూపతికన్ని బాధలు పెట్టియైన దబ్బర లాడించితివేని దానినే గురుదక్షిణగా నెంచెద, నన, నప్పండు వల్లెయని హరిశ్చంద్రుని వెంటనంటి చనుచుండ గాధేయుండు సత్యకీర్తికి రాజ్యంబిచ్చి యదృశ్యాకారుడై నరనాథుడు చను మార్గమధ్యంబున ముండ్లు గొప్ప రాళ్ళుండ నట్లొనర్చుచు నీరు దొరకకుండజేయుచు నధిక బాధలం బెట్టుచుండ, వారు గట్టిదుమలనుభవింపుచు నపుడు చంద్రమతి హరిశ్చంద్రు నవలోకించి ప్రాణేశ్వరా!

నవరోజు—ఆదితాళము.

నడువ జాల నర పాల! ॥ నడు ॥
ఒడలు చెమటలెక్క దనువు ద్రుళ్ళక
నడుగులు దడబడె నడుమసి యాడె ॥ నడు ॥
పాదల నడుమ బోవుచుండ గట్టిన పుట్టమెల్ల జరిగె ముండ్లచేత
పదములబొక్కులుదోచెను నాచం కదిగడుమనలోహితుంకు కటకట

శ్రీ వేమన గ్రంథాలయము, తేలప్రోలు.

నాథ యుదయించి మెల్ల మెల్లగ నడువంగ పోలిన బాలా కృప
యుపగిదిని గలదాతనుంకేనాన మెచ్చు నారచిట్టు లోచనించె

వ. చంద్రమతి కన్నీరునించి యిట్లనుచుండ హరిశ్చంద్రుండు కుమారు నెత్తుకొని భార్యచేయివట్టి మెల్ల మెల్లన నడుచుచు జనమ్ముగన.

నాదనామక్రియ—త్రిపుట.

అక్కటా! యీసతి ప్రయాస మాట్ల నుల చూచియోపుగా॥నక్క॥
ఇక్కలికమిన్న నానిమిత్తమీగతి నుండె వాసివచ్చు ॥ నక్క ॥
వాడె మోము దమ్మ్ముక్రొమ్ముపై నసగురోయి క్రిందిపోక
లూరకే గని నెమ్మెనికాలి మూంగాటి దరఁయికసై నోప॥నక్క॥
మేన జెమటగారె పెదవులు మిగుల బెటవారె బాలా
జీనరినహీనుని గాన్ని జూచిసి నమ్మి చౌకా యిటగతి ॥ యక్క ॥

వ. ఈగతి జింతించుచు భార్య నూరడించుచు ధైర్యము బూనియొకచనువన్నంత దొంగ బడలిక డెచ్చుకొని నక్షత్రకుండు నేలంబడి.

చ. అలసితినయ్య భూవరయనాదు పాదములయ్య దప్పిచే
గళముఖమెండెనయ్య గురుఘర్మకిరణంబులు దోచెనయ్య నే
తల సలిలంబొసంగిననదబ్బున నడతు జెచ్చ ప్రాణముల్
నిలుపకయున్న బ్రాహ్మణుని నెట్టిన దోసమునిన్ను జెందదే

వ. ఇట్లన జంద్రమతి ఖిన్నంగాంచి మన కుమారుని విడిచి యీవటువును గాపాడుట యుచితంబని నరనాథుండా కలికి పలుకులకు మిగుల సంతసించి నక్షత్రకునకు సెలవొసగి తానిచ్చి.

కల్యాణి—ఆది.

నడుమాడకు వే ॥ నను ॥
కడుచల్లని జలమున్ త్రాగించి బడలిక దీరగ నీవంగులనె సైద ॥నను॥
కనిగూనాగతి దూరమనుగ లేదు నాకు
పాదపమ్ము నగిగమ్ము గాంచి ॥ నను ॥

వ. ఇట్లని యావటువును మెల్లన నడిపించుకొని యొక కమలాకరంబును సమీపించి చల్లని నీటచే కరముల ప్రక్షాళించి తాను స్నానంబొనర్చి సంధ్యవార్చి కొంతజల మాస్వాదించి యా డవుల ద్రిమ్మరుచుండనింత.

సీ. స్నాన సంధ్యాదినియమముల గావించు విప్రులవిచారమ్ములో ముంచు
నెద్ది। ఇలగల విప్రభామల కన్నుదోయికి ననుభూతముగ గాని
పించునెద్ది। ఆలస్యముగ పానశాలకేగుచెసి జనుల చింతాబ్ధిలో
మునుపునెద్ది। యింటను జారురాని యిందీవరాక్షుల పాలిటకుంత
మై బరగునెద్ది.

గీ. అట్టి చలికాలమే తేగ నవనిలోన
మానవులు చెప్పగల బుద్ధిను తెలుగుట్ట
గొన్ని సదుపాయములు లేకొనిన గాని
తెలిసి నల జంతువులకు సాధ్యమాసరు.

వ. ఇట్టి చలికాలమ్మున గట్టికష్టములననుభవించుచు ముందు జనించిన యొక వట్టిచెట్టుక్రిందజేరి కసవు శయ్యగ గప్పించి నక్షత్రకుని దానిపై బరుండబెట్టి సైటకొంగుబగచి కుమారుండు చంద్రమతియును నిద్రించుచుండ హరిశ్చంద్రుండు భార్యనవలోకించి కంటదడిబెట్టి మనమ్మున.

సీ. చలువమేడలలోన సంచరించుచు లేను యడవి భూములయందు
నడువవలసె। నెలరాలపై గమనింపుచుండు నెలంత కలుకు రాసేల
పై దిరుగవలసె। ఆరు శాస్త్రల తినక నారగించెడిచాన దుంపలచె
బొట్టనింప వలసె। మేడ మెట్టులనెక్క నోపని సాధ్వినాశి యద్రు
ల నెల్లాటమాడ వలసె.

గీ. అకట నాపాలబడి యిట్టులనుభవింపు
చున్న దీతలోదరి నన్ను గన్న తండ్రి
మోహతుండల బగ్గిలో షికారు
చనెడి వానికి నిగతి సంభవించె.

వ. ఇట్లు వితర్కించుచున్న సమయమ్మున వేతాళుండరుదెంచి పండ్లు గొఱుకుచు.

కేదారి... ఆదితాళము.

నరాధమా! యెప్పుడిస్తావురా యేలవచ్చితివిరా ॥ నర ॥
నీరాన సింగము దరి కేగిన కరి। తారంగునవచ్చి నాచేతజిక్కితివిగ ॥
బాలాజీదాసుని రక్షించిన। పాలాక్షుడు నీకడ్డము వచ్చిన
వ్యాళమునకప్పను మ్రింగినగతినో। పాలసా! నిన్ను బట్టి మ్రింగెదర॥

వ. ఇట్లు రాజేంద్రుఁడు సత్యనాయకుఁడాలోకించి నీకు ప్రాణములకంటె నాకై యున్న వచ్చిన ప్రోత్సాహమున కమ్మి యిదా యుద్ధమునకు రమ్మనగా జెండాళుండు గదియు నిరువురు ఘోరసమరము సేయ నాను తాను మాతాళుని శస్త్రాగ్ని శరణు సాచ్చిన రాజు హృదయహ్లాదయుక్తుఁడై యింతేమండి నాకింక సుప్వై యుండుమని చెప్ప యాచోటు వాసి వచ్చి రాజనగరి స్వర్గమునుదగిలి కారుచిచ్చున గపచి కాలపుమము సమీపించి గంగానది జలస్నానమాచరించి విశ్వనాథాలయము చొచ్చి సన్నుతించె.

సావేరి — ఆది.

శంభో! హా! హా! శివ శివ ॥ శంభో ॥
కుంభీదానవహారా దిగంబర జటాధర శశిధర ఫాలనేత్ర చరణయుగళ॥శంభో॥
గిరిచాప విశ్వరూప భవభయ హారి పాపహార భుజగకలాపా!॥శం॥
దిక్కులేని వారలకును నీవెదిక్కని మదినమ్మి
మ్రొక్కితిమి యాగును దినములకు మము బ్రోవగ నిటురమ్మి
పక్కకన్న దిక్కునెవ్వ నిక మాబ్రతుకు గనుగొమ్మి
అక్కటకటా యిట్టి యిడుములెవ్వరికి బడరు సుమ్మి
మక్కువ నామార్కండేయుని మీ ప్రక్కజేరి కౌగిలించి వేగ
దిక్కునంపు సాకిని నాపుంచిన దానవచయహారణ మారుత
భూక్కపాల ధరణ వరానిగణ
పూజిత మృగచరణ మాకుగల చిక్కుద్రోస కరుణ నేలు
బాలాజి దాస శరణ భవతరణ ॥ శంభో ॥

వ. ఇట్లు శంకరుని ధ్యానించి యొక గమ్యప్రదేశంబు జేరియుండ నక్షత్రకుండు రాజా! గడువు కాలము సమీపించినది, యిదివర కొక పయిసాయియ్యలేదు నీయొద్ద ద్రవ్యమున్నట్టు కనపడదు గావున నాయప్పు తీరుమార్గమెయ్యది చెప్పుము లేదా.

మంజరి.

వారణాసిలో నైదుదినంబులు వచ్చి యుంటిమి వారు
ఘోర పాపగాతులై మునిగిన కొండగురు ప్రభు పదియారు
దినములయ్యె నిచ్చోటికి నీవరుదెంచి గనుక మోసమ్ము
జనవర యెంగతమయ్యె లక్షుగొంకిన జడుపు నిహాపరమ్ము
లింకానైన అప్పు తీరిన పుణ్యము గానక ఋణమ్ము
నెగగనకచు బల్కుము నేసపుడేయారిగద మాటలునమ్ము

ప్రస్తావన... (శీర్షిక అస్పష్టము)

వ. ఇట్లన హరిశ్చంద్రుడు నక్షత్రకేశ్వరా! స్త్రీలయెడ వివాహములందు గోరక్షణమ్ముల ధనమాన ప్రాణభంగముల బొంకినను దోసమబ్బదని శుక్రుండు పడె. నట్లు నన్ను మూర్ఖునిగాదలంచి నాకు జెప్పుచుంటివి పరమేశ్వరుం డొకచోట నే యుడునా? యీస్థలమే పవిత్రమై జనులకు మోక్షంబొసంగునా? సకల జీవాధారుండగు పరమేశ్వరునకు విశ్వమంతయు నిలువ నాలయంబె కదా!

మంజరి.

చూచుము విపత్తు లెన్ని యైన జేకూడిన ధనరాజ్యమ్ము
లోడిన ప్రాణములుపోయిన మర్త్యుండు డగా డసత్యమ్ము
బొంకినమానవు డఘరాహిత్యము నొందగనేరండెపుడు
బొంకుదునే? యల్పసుఖము కొఱకై పూర్ణముగ దెలిసి యిపుడు

వ. పాత్రకు మూడి జెజ్జంబంత రంధ్రముంచిన కడవెడు జలము గారునట్లు పాపము నకింత సంధుకలిగిన బుణ్యరాసులు పసుసపోవునను సంగతి నీవెరుంగవా? కావున నిట్టి మాట లావల గట్టిపెట్టుడన నక్షత్రకుండు విని, రాజా! నే జెప్పినట్లు చేయు నీయకొన కుండిన బుణము నీవు మార్గంబాలోచింపుము నేసత్యముగా నిజనివాసంబు నేగవలెన న, భూపతి మారు పల్కలేక మోమువంచి కడగంటను భార్యముఖ మాలోకింప, నంత నక్షత్రకుండు రాజు నవలోకించి.

ద్వి. బూచినాని గతి నిటు నటు దిక్కులు చూచెద లాభమేమి
యాచితివా ధనము వ్వం దీర్పనాలోచింపుము భూస్వామి.

వ. ఇట్లన భూపుం డేమియు ననసేరక చూచుచున్నంత జంద్రమతి వల్లభు నవలోకించి.

నాదనామక్రియ — ఆదితాళము.

చింతింపనేలా? భూపాలా! బుధనుత శీలా! ॥చింతి॥
అంతటిదశ యింతకు వచ్చె నిక నెంతటి యవస్థరానున్నదో మన
వంతుకు వచ్చినది యనుభవి కక పరులనుభవింతురే? ప్రియా!
పుడమినేలను గీర్తియే ధనము విడువరాదు ధైర్యము నట్టియిడుమల
బడిన వానిని బుణముదీర్ప నన్నంగడిని బెట్టి విక్రయింపుము ॥ చిం ॥
అప్పుదీర్ప నింతకన్న వేరు యొప్పుగానరాదీగతి జేయక
తప్పక బాలాజీనేలిన గో ధప్పనకు సంప్రీతి గాగలదు ॥ చిం ॥

వ. ఇట్లాగంబున బలుక, హరిశ్చంద్రుండు, బోటి మిన్నా, పడతిని నమ్మి బ్రతికిన పాపాత్ముం డెచ్చోటనైనం గలడా యన, జంద్రమతి భర్తను విలోకించి.

త్రిశంకువిజయము.

... — రూపకము.

సందియము నొందనేలా యో నరపాలా ॥ సంది ॥
అందరికిని సుఖ దుఃఖము లరయసమము సుమ్ము ॥ సంది ॥
గజబిజ లొందకు దోసమ్ముగలదె కల్లకన్న
నిజముకన్న లేదిలపుణ్యంబు రాకే మిన్న
అరలిప్తలో భోగ్య భార్య నమ్మిన దోసమ్ము
అనృత మాడు దోసము బాయగ నెవరితరమ్ము
పాలించ బాలాజీపై భారముంచి నన్నుమిమ్ము గుణ
జాలా! ముని యప్పుడిచ్చు సుతునకు జేకొమ్ము ॥ సంది ॥

వ. ఇట్లు పలుక, హరిశ్చంద్రుండు వల్లెయని యాపల్లవోష్ఠి నంగడికిం గొని పోయి, సౌరులారా! నాపేరు హరిశ్చంద్రుండను, నే సూర్యవంశసంజాతుండ, త్రిశంకు నందనుండను, నా రాజ్యంబంతయు గాధేయునకు సమర్పించి మఖార్థమై వాగ్దానం బొనర్చిన విత్తమీయంజాలక నాభార్య నమ్మనియుకొంటి గావున.

సావేరి — ఆదితాళము.

మిగుల చౌక బేరమిదియు జుంజు మెలతను గొనరండు ॥ మి ॥
మగువ త్రిశంకుల కోడలు దీనిపనిగనుగొన్న సుగుణసాంద్రు ప్రోడలు
నవ్వులాటకైన దప్పుగూయదిది నాతిమిన్న చెలువుపనులు జేయను
బువ్వబెట్టు వారిమాట ద్రోయదు పుణ్యకార్యములకు వెనుకదీయదు॥
పరపురుషుల దమ్ములసి దలచు పరులసొమ్ము తృణముగభావించు
నిరుపేదల గన్న సత్కరించు నిరతము బాలాజీని స్మరియించు॥మి॥

వ. ఇట్లమ్మజూపనంతే, సూర్యుండు దన కొమరుండగు శనైశ్చరుని రావించి యస్మద్వంశజాతుండగు హరిశ్చంద్రుని గాధేయునకు పలుచిక్కులు వెట్టుచున్నాడు, గావున నీవేగి యావిత్తమిచ్చి వారల గొశికుని బారిన దప్పించి వారి యశము ముల్లోకం బుల వ్యాపించు నట్లాచరింపు, మన కలిరాజు, నల్లెయని, వృద్ధబ్రాహ్మణ వేషమూని, కాలకౌశికుండను నామంబున వచ్చి, హరిశ్చంద్రు నవలోకించి.

రఘువంశముఖారి — ... .

ఎవడవురా నీవు ఇందేల వచ్చినావు ॥ ఎ ॥
అవమానంబనక భార్య నమ్మ జూపెదవు ॥

ఆలిని మర్యాద సేయక యమ్ముట తప్పుగాద
చాలు ముని మీంద మీసంబు సెరు లేద ॥ య ॥
విసరా దోసకారి నీ వితర దేశముజేరి
ననబోసి దొంగిలించి నావని వింటి రోరి ॥ య ॥
రాజభటులు విన్న నిలావడంతురన్న శా
లాజీ వరకుని సాక్షిలలన విమువకున్న ॥ ఎవ ॥

వ. ఇట్లు కాలకౌశికుండన నరనాథుం డాతనిం గాంచి బ్రాహ్మణోత్తమా నీకీ ప్రసంగమేల? కొనుటకు శక్తికలదేని మూఁడుభారముల ద్రవ్యంబిచ్చి మెలంతను గొనిపొమ్ము లేదా? వచ్చినత్రోవబట్టు, మన నా కాలకౌశికుండు ముద్భారముల విత్తంబొసంగి సతీతిలకంబును గైకొనిన నవ్వెలది భర్తనవలోకించి. నాథా! నేజనియెద, బూర్ణానుగ్రహమ్ముంచుమని పదములపై నొరగినంత, రాజమార్తాండుఁడు భార్య రెండుచేతులుంబట్టి కంటనీరునించి.

సీ. అర్ధాంగివై నిన్నాదరింపగ లేక విధివశంబున నేఁడు విడుచుచుంటి।
దాసీజనులవల్ల దగుసేవగొను నిన్ను బనికత్తెగా నేఁడు బంపుచుంటి।
ముద్దు మాటలనైన ముదమొంద గొడుకు నే చెంత నుంపనటంచు
నంత నుంటి। ఇంత కాలంబున కేకాకినైయుండ వలసెనచ్చెనటంచు
గలగుచుంటి.

గీ. పద్మభవుఁ వ్రాతదాట నెవ్వరి తరమ్ము
చాన! లేలెమ్ము నీదారశాసనమ్ము
పగిదినడచి శీలమ్ముగాపాడు కొమ్ము
కంట దడిమాని పారుని వెంట బొమ్ము.

వ. ఇట్టు లానరవిభుండన, జంద్రమతి సుతుని వెంటబెట్టుకొని చనుచుండ లోహితాస్యుండు దల్లిని విలోకించి.

నాటకురంజి—త్రిశ్రగతి.

అమ్మా! మా బాబేడే ॥ యమ్మా ॥
గొమ్మలను దెచ్చుటకు వెళ్లెనా వెళ్ళెనా ॥ యమ్మా ॥
ప్రీతిగల దూతవేరే పంపు కోతి తెతిపన్న తాత యెవ్వడే ॥ య ॥
పేటుగల గుఱ్ఱము లేవే యీపేటకు మనకోట కెంతదూరమె ॥య॥

వ. ఇట్లు కుమారుండడుగ జంద్రమతి కంటనీరునించి.

ఉ. మందమదప్పు గోప్ప పెనుమల్లకి నేఁడిది యద్భుష్ట హీనతన్
బందెల ద్రోష్టిరా జననిఁ దీని కౌశిక గాని మాయచే
నిందలఁ జుట్టి, నాజనకు నెత్తురు, ముంచుకుమారు, నిమిదిన్
గుందగ మాను, నీగు జనకుం డమ నెంచుచు నేట నేడటన్

వ. ఇట్లు కుమారుఁ గాఁడింపుచు పోయిన గృహముచే నప్పాపునియిల్లాలు కలహ కంటకి చూచినిజుట్టు పట్టి, నామీద నీనిందలని వేచ్చితివా? యన, చంద్రమతి, యమ్మా! నాగడు గ్రుడ్డివాడయినను ముసలివాడయినను భర్తనే దేవునిగా నెంచి సేవ యొనరించి సద్గతినొందుట కులాంగనలకు న్యాయ్యమగుట యెరిఁగి నీగతి పతిని బాధింతురా? నే పనిక త్తెగా నయించితిగాని వేరొండు దలంపకలదన, నాకు నీతులు చెప్పుదానవా? యని కొప్పుబట్టి క్రిందుగ నీడ్చి పద తాడనంబొనర్చి దానికి వాండనాడియని పేరిడెను.

సీ. ఇలు గుమ్మములనెల్ల నెడ్చి కలయంపిచల్లి సొంపుగా ముగ్గుల నుంచ
వలయు। అంట్లు చక్కగ దోమి యుప్పుడంబుల్పోసి విసరి పెన్పిడక
లు వెట్టవలయు। విసరట్లుగట్టివేగ యంగడికేగి కూరలు గొ
నితెచ్చి కోయవలయు! మాపటి కైయో పిమ్మట నంగిలిలుదీసి
కడుశుభ్రముగ నీళ్లు గడగవలయు.

గీ. బిగిలి పట్టి కూరగ్వాడు మిక్కవలయు
స జవడన తో దిన్వాలు సరనమయు
పగలు రాత్రియు నాకాప్పు పట్టవలయు
బైట జాపస్ప మంచమలో బాసవలయు.

వ. ఇట్లాజ్ఞాపింప, నట్లేగాని, కుమారుడు దాను పొరుగింటగల పను లొనర్చుచు వసియించియుండ, హరిశ్చంద్రుండు సతి నమ్మిన విత్తంబు నక్షత్రకునికిచ్చి నమస్కరించి చనుచున, రాజు నాబోపంబు దిలకించి మాగురువుగారి ద్రవ్యమిచ్చితివి నానిమిత్తనేమి యాలోచించితివన విని, నక్షత్రకా, మీగురు ప్రయోజనమును గురించి వచ్చితిరిగాని నన్ను దరింప నరుదేగలేదు గాన నింతటితో దనివినొంది నమ్ముడన, నక్షత్రకుండు రాజా!

తే. జనవర కొరడప్పలంతో నడునెంటున దిరిగి మాత్రము
నమునిసేవ నెయిచ్చెడి కొద్ది దృష్ట కొంగనదే మునమున

వ. నీతాతగారి నవ్వుకమునకు గొంటివా! నీయబ్బగారి నవ్వుకమునకు గొంటివా! కొంచె మాలోచింపుమన, నయ్యా! యేలపరుషవచనములు పలికెదవు, రంప రోజులలో మీకొ సంగెదనన, మంచిది యీపిత్త మేనాడి గురువుగారి ఋణము దీర్పుమన హరిశ్చంద్రుండు.

నాదనామక్రియ—త్రిపుట.

చంద్రశేఖరా! యీబాపంశోగల చేసె ॥ చం ॥

చంద్రబీజ పర్వత నిలయా! సర్వవలయ విసర్జిత ప్రకాశా! ॥ చం ॥

దిన ద్వయములో గాధేయుని ఋణముదీర్ప నేయుపాయము

గనుపట్టను బాలాజీ హృద్వారిజమిత్ర పార్వతీ కళత్రా! ॥ చం ॥

వ. ఇట్లువిచారింపుచున్న నరపాలునాలోకించి రాజా! చింతింప నేల పరమేశ్వరుని కృప నీయందున్న యెడ నీదురవస్థ నీకేల! మాఋణము దీరుమార్గమాలోచింపుము లేదా, లేదని చెప్పుము, చనియెద, నని బ్రహ్మణోత్తమా! మీఋణము దీర్ప సాధ్యంబుగాక యుగానరాదు, నన్నమ్మి మీయప్పు దీర్చుకొనుండన, నల్లెయని యంగడికి హరిశ్చంద్రుని దోకొని చని బజారునడుమ నిలువంబెట్టి, నాగరులారా! యీతండు త్రిశంకుపుత్రుండగు హరిశ్చంద్రుడు, విశ్వామిత్ర ఋణముదీర్ప నుపాయంబులేక విక్రయింపు మని నిర్ణయింప, నీతని విక్రయింపబూనితి.

సీ. అలగాధినందనుండడుగ నాయూనికి బుడమియంతయుధారపోసినాడు

ప్రజలు సంపదలచే వర్ధిల్లుచుండు నక్షత్రుల బ్రీతి నేలినాడు।

గర్వంబు చెగారు కానలలో సంచరించు దేవాను బాయించినాడు।

భరియించ పరాని యాపదలాటుకొన్న దబ్బరలాడనని పట్టుపట్టినాడు॥

గీ. దినమణికులమ్మునకు వన్నె దెచ్చినాడు

ఏకపత్నీ వ్రతాంబుధి నిగువాడు

కనుక మూడు భారమ్ముల ధర మొసంగి

వీని గొనిపొండు, వేరండు, విబుధులారా!

వ. ఇట్లు విక్రయింపసమకట్టిన సూర్యనందనుండగు యముండు వీరబాహుండను నామంబున చండాలరూపంబున నరుదెంచి, వీని నేను కొనియెద, నన, రాజువిలోకించి, చండాలా! నీవెక్కడ? బ్రాహ్మణుడడిగిన విత్తమిచ్చుటెక్కడ? నన్నుకొనుటెక్కడ? నీదురాలాపంబులు చాలింపు, మన వీరబాహుండు, రాజా! మాటిమాటికి, చండాలా, యని నిరసింపుచున్నావే.

కం. భూపా! మనబరుపరకు పాదముజూపు మధికద్రవ్యమ్ము

చేసిన దాసుంబగలుదు నాదుసంశయ పనిలేదు నిజమ్ము

వ. ఇత్ప్రధంబున బలికి బ్రాహ్మణుండడిగిన ద్రవ్యంబొసంగి రాజును వెంట దీసికొని చండాలవాటికకుం జని, రాజా! నీవు వీగ దాసుండని నామం బొడితి.

సీ. మిగుల చౌకగవచ్చు మిత్తని చోద్యము ల్గొనివచ్చి చెంబులు గుడ్డ
వలయు । రాత్రియామముల రాజపథుల కోటి గట్టిగే టమట
మా గొట్టవలయు । కేబవ పీన్గుల క్షేత్రభూమికి నచ్చువా రిచ్చు
సుంకము ల్పట్టవలయు । గ్రామాంతమున నున్న గ్రామసూకరముల
బిలిచి యాహారంబులు పెట్టవలయు.

గీ. పాయగిలు పంకిలము దెచ్చి మాయవలయు
బత్తి మాపులు నాకాళ్ళ నొత్తవలయు
శయ్యలముల నాకు నడ్డఫు పోయవలయు
తీయ కల్లు నారాయ నాకీయవలయు.

వ. ఇత్తెరంగున నిరూపించు ప్రభుశాసనప్రకారంబు పనుల నొనర్చుచు నొకదినం
బున వీరభద్రాని పాదంబులు కట్టుచున్న సమయంబున కిరదాసా! నేనొర్చుడ కార్యం
బులు జాగ్రత్తతో చేయసమర్థుడవని తోచినది గాన, నిదిగో ముద్రకుడియ, యీనగరి కల్ల
కాటికిం జని యచ్చటి పనుల నొనర్చుచున భూపాలుండు వల్లెయని చని.

సీ. పాటిల పీన్గుల పైకెత్తి భక్షించు నక్క సమ్ములు గొందు లొక్క
చోట । ఎత్తిపోసిన బుగ్గ క్రొత్తచేటలు జంప లురివి విచ్చికుండ
లొక్కచోట । సారాయి ద్రావి మానసము చిక్కి యిట్టట్టు నూగు
చు చెడి తంత్రికా లొక్కచోట । భూజమ్ము లెక్కి నిప్పుల రాల్చి
యొహహో యను దయ్యమ్ము లొక్కచోట.

గీ. ఒత్తిపల్కు మాంత్రికవిప్రు లొక్కచోట
బొక్క మెతుకులుగొను కాకు లొక్కచోట
ఓలగాగాలు పీనుగు లొక్కచోట
అట్టి వల్ల కాటి త్రిశంకు పట్టి చూచి.

వ. ఇట్టి క్షేత్రంబున సత్యహరిశ్చంద్రుండు మంత్రి నాలోచించి యట్టి
పనులు నెరవేర్చుచుండె గాలకాకమున నంత నాట్యాని వినుండు.

నాదనామక్రియ — ఆదితాళము.

వినుమోరి బాలకా! విను లోగ్గ ద్రుతా ॥వి॥
తినుబడివసువుల పొట్టనిండగదిని తిరుగుచుంటివిగద స్పృహా॥ వి ॥

అటవీసీమలకు నేటికిపుడే యీ వటువులకు జనిపుష్ప ఫలపత్ర
పుటములఁ గొని తెమ్మ లేనిచో నిన్ను టమటగావింతు బాలాజీసాక్షిగ॥

వ. కాలకౌశికుం డీరీతినిబలుక లోహితుండు గనుదమ్ముల నశ్రుబిందువులు జల జల రాల్చుచు దల్లితో దెలుప గుమారుని చుంచుదువ్వి.

కాఫీ—అదితాళము.

తనయా! తనయా! నిన్నెటు సనిచెదర సవినయా॥ తన॥
కనికరముమాని బ్రాహ్మణుండు నిను గానకభూమికి బాపదలచెనా?
అనయముమునుగాం కాలదూగుచుండు యతివలకు బుట్టక విపత్తుల
మునుగుచున్న నాకడుపునజనించి పెనుబాము లనుభవింపవలసెనా?
కారు కానలకు బొమ్మనుటకు నానోరెట్టు లాడురా
పారుని శాసనంబు మీరితే స్వామిద్రోహమబ్బురా కాన
మారువల్కరాదు చేయుట మంచి నీకునాను
పూర్వపుణ్యమెట్టులున్నదో యాతీరున బాలాజిదయ రాకపోదు॥

వ. ఇట్లు చింతించి సకల దేవతా ప్రార్థనలబు గావించి కుమారుని దీవించి పంప లోహితుండు తోడిబాలురంగూడి యడవికేగి సమీపమందున్న పుట్టిచెట్టుక్రిందం గల పుట్టపై నొకపాదము రెండవపాదము మ్రానిపైనుంచి యందెడి యాకులంగోయు.

క. ఆతతి నహీంద్రాజంబల
భూతలపతిసుతుని పాదమున గరవగ లా
లాతతి నోటను గార్చుచు
హాతల్లీ! యనుచు నొరగె నవనిస్థలిపై.

వ. పిమ్మట తోడిబాలురం గాంచి నెచ్చెలులారా!

సీ. తడవయ్యెనని యుపాధ్యాయుండు గోపించి దండింపబూను సత్వర
ముపొండు। గురునకు ఫలసమిత్కుశ పుష్పపత్ర సంతతిని సద్భక్తి
నంపితి ననుండు। లోకమే నేనని లోనెంచు తల్లి బాకీనాకు చెప్ప నే
గిత ననుండు। గురునాజ్ఞ వేగగైకొని యొక్కసారి మాయమ్మను
ననుజూచి పొమ్మనుండు.

గీ. అధికమగు బెంగనాకైనిరంతరమ్ము
పొంగు నాతల్లినిటకు బంపుడు విషమ్ము

చెదరి తలకెక్క నిర్విదజీవనము
వగవకుండిదె కడపటి వతనము.

వ. ఇట్లు పలుక తోడిబాలు రాతని విలోకించి యాహా యేమిచిత్రము కొండల నైన నీరుసేయంగల విషాగ్ని పత్తిచెట్టును భస్మముగాఁజేయంగాని యీ చిన్నవాని నేమి చేయజాలదయ్యె. శరీరమా గాజువారలేదు. చేతులం గల రక్తిమమా తగ్గలేదు. విషము మ్రింగి మూర్ఛిల్లిన నీలకంఠునిపోల్కి మూర్ఛిల్లె. నాసాధ్వసమణి యాతీవ్రదనమెట్టిదిరో యని విస్మయమందె చంద్రమతి నవలోకించి యమ్మా! పాముచలన నీకుమారునకు మరణము సంభవించినది యని పలుక తద్వాక్యం కిణాఘాతంబున సోకినంత నొక్కట్రేటునఁ గూలిన యఁటిచెట్టుమాడ్కి నేలనొరగి కొండొకసేపునకుం దెలివితెచ్చుకొని.

నవరోజు—ఆదితాళము.

1 ఎట్టినాతనిఁ విడిచితిరా కొమరుకా! ॥ఎట్టి॥
2 నట్టడవిలోన నాకై । చెట్టుక్రింద దనిన్ను గాము
గుట్టిన తనుమనసప్పు । కెట్టులులేనో కొమరుకా! ॥ఎ॥
3 నాయుల్లము రంజిల్లన । మ్మాయనిపిలిచి యన్న
మేయని నాకొంగుబట్టి । యీయిచ్ఛనాకెవ్వరో కొమరుకా! ॥ఎ॥
4 చిట్టినాన్న ముదిరాయన । చెచ్చెరవచ్చిముద్దిచ్చి
కట్టునన్నాచెక్కిలిముద్దు । నెట్టినిప్పువానెవరో కొమరుకా! ॥ఎ॥
5 కులదైవము నన్నాప । తలమునుచేసి పలుమారు
పలవింపనా గూడ విలపించువారెవరో కొమరుకా! ॥ఎ॥
6 పరిపాలిత గాలాక । కరుణాసుతయునుకపై
నెగపనంపన నిట్టి । నెవ్వలప్పెనవినో కొమరుకా! ॥ఎ॥

వ. ఈగతి నేడ్చుచు లేచి యేలికసాని నవలోకించి, యమ్మా! నాకుమారునకు పాముకలన నడవిలో చావు ఘటిల్లెనట. కనుగొంచి పిలవిన్నన, నాకలహాకంటకి యే మివీ పాముచలన నీకిడ్డం పగ్గెనా! మాకు సంతసమే. యేలయన యింటంగలవస్తుపలం దని క్రొవ్వుపట్టి పుత్త్రికనకుం బోవనేల? మాబాలుర వెంటనంటి వెళ్ళక నీయాల పరణము తటస్థించును! అని పలుక, నమ్మా సత్తనకలను కరుణించి పిలవొసంగుదన, మంచిది యింటగల పనులంతీర్చి యనకాశమున్న నేగవచ్చునన, పగలంతయును గలపనుల నెరవేర్చి కలహాకంటకికి పాదంబులంబట్టి యామె నిద్రం జొక్కనపిదప నైలువెడలి పతి భక్తియే యూతగాఁజేసికొని మధ్యరాత్రంబున దడదడ జొచ్చి పుత్త్రునకై వెదకి యొకచోట నేలంబడియున్నవానింగని లేపి లేవకున్నంత వక్షస్థానంబున గాఁ తాడనంబొనర్చుచు.

ముఖారి—ఆదితాళము.

లేవవేమిరా తనయా! ॥లేవ॥

యేవిధమునననిం గా। జీవించియుందుముం గా॥ లేవ॥

చెల్లబోనేడునత ల్లిడి। యుల్లముకోదల్ల

డిల్లుచున్నదో పలియ నీ దల్ల ననాముద్దుకొడుకా! లేవ॥

అలనాడుసీచేసిని। ళ్ళాఘాగమనియుంటి

గలనైననిట్టిపని। కాదనుకొంటి కొడుకా॥ లేవ॥

కన్నతండ్రి! పాలితబాలాజీ। కెన్నడెగ్గుచేసితినో యూ

పన్నగమును నికొఱకై క। ల్పనచేసెనన్నా! రాచ

మిన్నా! నన్నుగన్నతండ్రి। క్రిన్ననబలుకకున్న బ్రతుకుటసున్న॥ లే॥

వ. ఇట్లేడ్చుచు నుచిత సంస్కారము చేయందలంచి మూపున బిడ్డ నెత్తుకొని వచ్చుచుండ రుద్రభూమిం గల హరిశ్చంద్రుండా మానసమ్మున.

సీ. తన సకి నేలదత్తము జేయు పొక్కటికె పతత డప్పు మఱల నిమ్మనుట రెండు। నక్షత్రకుడు నన్ను నలయించుటది మూడు కొమ్మనమ్మి ధనమ్ముగొనుటనాల్గు। ముద్దుబిడ్డను దూరమునవర్తిలుట యైదు మాలకు బంటునై మనుటయారు। కావలినై వల్లకాటనుండుట యేడు నిట రాత్రులుపరుంట యెనిమిదిట్టు.

గీ. లెన్నగా నష్టకష్టముల్ నన్నుగాల్ప
గాసిపడుచున్నవాడ ముక్కంటివేల్ప,
చిన్నిబిడ్డను బ్రియురాలి నన్నుగల్ప
నేలయోచింప వయ్యయో యిట్లుదాల్ప.

వ. ఇట్లు చింతించుచుండ, చంద్రమతి ప్రేతభూమిని బ్రవేశించి యిండుకట్టెలం పేర్చి చితిపేర్చి దానిమీద గుమారునిడి.

సీ. నెలలుతొమ్మిదిమోసి నిన్నుగంటినిగాని యెన్నడైనను బాల నిచ్చియెఱుగ। నెకన్నుల సిరు నన్నము బెట్టుటయెగాని పిలిచి సకెపుడు వి న్పించియెఱుగ। అల డోగు లెత్తి నిన్నాడించుటయెగాని తనయుడా! నిన్నెత్తికొనుటయెఱుగ। దూరాననుండి ముద్దులుపెట్టుటయెకాని సేవలు సికెప్పు జేసయెరుగ.

గీ. నాయనా! నా హృదయమ్ము రాలుసేసి
ప్రేతభూమిని ... కు నాచేతిమీద
నక్కటా యగ్ని సంస్కార మాచరింప
వలసివచ్చెను నేను ముద్దులకుమారా.

వ. అని సతియును.

ఉ. ఓ గిరికుమార నిన్ను సిరియుయ్యాలలో నుంచి దాగలిం
పొంగ సౌధమధ్యమున బాలుని హాయిగ బాడి యూపగా
... ... తుల్య ... చోరికన్
జేరిగవచ్చి ... గతవిప్రుడ నైతి వింక నే
తీరున నున్న నిన్నెచట తీరని దుఃఖము పెట్టిపోతివా.

వ. ఇట్లు చింతించి యగ్నిసంస్కారము సేయందలంచి ప్రసూతుల మొనర్చి చేతు లాడక.

హరం॥ భైరవి — రూపకము.

నీకు నాకుగల ఋణమ్ము । నేటితో దీరెనా కొడుకా! ॥నీకు॥
ఛీ కరాహి బుసకొట్టుచు । నీ కాళ్ళబట్ట వంగనపుడు
నాకొ కాయెంత కల్ల ... నావ ... రావె ॥నీకు॥
మొగవిబాసినిన్ను జూచి । మదిలో పలుబాధ కొన్న
దిగులుమాని ధైర్యమ్మున । దిరుగుచుంటి కొడుకా!
పగవహించి బాలానీ వరి ... నాకు ... క
... గసిక ... డగోసె । ... యున్నాపనిక
సుగుణాకరా! నాకు ... గల । పగవు మాన్పవా ...
జగమున నా కేమియున్ । ... చూపు మేది మొరాదా ॥నీ॥

వ. ఇట్లు ... చున్నట్లు ... వచ్చి ... నెచ్చెలి ... వచ్చి ... కావలయును. ... మున నీ తెంపంక మిందెన్నో చెప్పగన నాకేలంగ.

ఆనందభైరవి — చతురశ్రగతి.

ఓ పావనచరిత్రా! యఘులతాలవిత్రా! ॥ఓ॥
బాపనయ్యగారింటగట్టి । పనులొనర్చి కాలముగడపుచుంటినో॥

నన్ను హంసనారాయణుఁ డనుచుఁ బిలుతురు । నా యేలికి ఫలములు దెమ్మనఁగా
గ్రిక్కున నాకొమరుండు డవికిఁ జని । కొన్ని పండ్లు గోయుచుండ నత్తరి
పన్నగంబు వెసని గఱువ గతప్రాణుఁ డయ్యె నల్పుఁ డిపుడల్ప వీని గాల్ప
సెలవొసంగు ॥మో॥

వ. ఇట్లు విన్నవింప నాతండాలోకించి నాయాజ్ఞ లేనిది ప్రేతభూమికి వచ్చినందుకు నాడు దానవగుట మన్నించితి నిదియే మగవాఁడవయినచో నీకరవాలమ్మున వానితల తునియలు సేయక మాన. నాపేరు వీరదాసుండు వీరబాహుఁడగు నాదొర శాసనం బవలంబించి యిచ్చటనుంటి పాదవేర్చినంగాల కొకమాడ సమర్పింపవలయు నీవంగీకరించితి వేని మాడ యిచ్చి చిన్నవానికి నగ్నిసంస్కారమొనర్పుము. లేదా. వచ్చినమార్గము పట్టుమన, మహాత్మా!

సీ. ఇనుమల నేకముల్ మనుచుంటిని నాకీగతి ప్రాపైను ధాత
కట్టఁ బీదరాలనెట్టియరుగల కాసైన లేదు చేత
కరుణోపుము చెదరిపడియున్న యీకట్టెలెల్ల బేర్చుటకు
సెలవుమాన్పి సెలవొసంగుమిపుడు వీనుంగునుగాల్చుటకు.

వ. ఇట్లు ప్రార్థింప చిన్నదానా! మాప్రభువు శాసనప్రకారము చేయక వీలుపడదని నొక్కి వక్కాణించినను కొంచెమయిన నాలోచింపకున్నావు. ఇప్పుడైన మాకు మాడ సమర్పింపక తప్పదన నతని జూచి కన్నీరునించుచు.

సీ. సకలభూపాలక మకుటాగ్రమణిరత్న కాంతిశుంభత్పాద కమలుఁ డైన
వాఁడు । గాధేయునికి రాజ్య స్వర్గమొసంగిన యలత్రిశంకుని కూర్మిపెంపు
నకు కొమరుఁడైనవాఁడు । పిల్లలగాఁ బ్రజల తల్లిదండ్రులరీతి ప్రజల హర్ష
ముఁ గాపాడినవాఁడు । అనృతమాడఁగలేక యాస్థానిర్చుటకు నై యాలి
నంగడిఁ బెట్టి యమ్మినవాఁడు.

గీ. విష్ణుచంద్రుల కావిర్భవించినవాఁడు
ఆహరిశ్చంద్ర భూపతి యమ్మఁగుపట్టి
కొఱకునైనట్టి యీవల్లకాటిలోన
తగులబెట్టుటకైనను తగదటయ్య?!

వ. ఇట్లన వీరదాసుండు, ఏమేమీ, చక్రవర్తి భార్యవంటివి, ఒక కాసైనను లేకపోయినదా! యన, చంద్రమతి, మహాత్మా! యున్నయెడ ఈబాధయేలంగలుగు! నా

యం దనుగ్రహింపు మని, చిన్న దానా! కరుణింపుము కరుణింపుమని పలుమారు పల్కు-
చున్నావు.

ఉ. పంచశరారిపూజ సడగించి యశోధన మెల్ల నీళ్లలో
ముంచి కులాభిమాన మను మానములను జీర్చి యదృష్టహీనతన్
బంచమవంశజాతునకు బానిసనై యిటు రుద్రభూమి కే
తెంచిన క్రూరచిత్తుఁ నన్! దయజూపఁగలండె చెప్పుమా?.

వ. పోనిమ్ము కాకున్న లేదంటివి. చెప్పినట్టు చేయుము.

సీ. జలజపత్రనేత్రా! మాకీయఁగవలసిన మాడకు బదులు
గళమున దండ శతమానమిచ్చి సాష్టాంగంబొనరించి పిదప.

వ. ఇట్లన, శతమానమిమ్మని యడుగుచున్నావు, నా మంగళసూత్రము నా పెనిమిటికి దప్ప నితరవారికి గానరాదు గనుక నీ వింక నా పతివే, సందేహము లేదని హరిశ్చంద్రు నవలోకించి.

క. జనవర మును నిను గూడమి
దను విడువక యున్నట్టి ధర్మస్థలిగా
తనయుని వడి పెనునిద్దుర
గొనియున్నాఁ డిదిగో చూడు కుమతివి కాదే.

వ. ఇట్లు చంద్రమతి పలుక హరిశ్చంద్రుండు దుఃఖమాపలేక.

హిం॥ భైరవి—ఆది.

నను జూచి నిన్ను పిలిచి నాముద్దుగులుకుమారా? ॥నను॥
పనిపూరగానె ఇంటికి మరలవచ్చుచున్న
నను జూచి బాబు వచ్చినాడని యెదురువచ్చువారెవరో
సకలములమీద పువ్వుల సెజ్జ కంపెడి దని వారా
రాకారనమ్మియుండ బాలా చివరకుని సత్కృప
లేకయే కదా? నిన్ను నాకష్టముల మీదబుణ్యా
లోకమునకు పంపవలసివచ్చెను నాసుకుమారా! సుకుమార ॥నను॥

వ. ఇట్లు పలవించు నా విభు నాసతి యల్లజూచి, జీవితేశా!

క. నుదుటి మీఁగల దుఃఖాబ్ధిని
మునిగిన లాభమ్ములేదు మును మనలు వెరో

చన సేయుడి నందోపక

మునుపే యేలిక నికాయ్యముగ కేగవలెన్.

వ. ఇట్లన హరిశ్చంద్రుండు, యువతీలలామా! యిచ్చట నెవ్వరున్నారు చేయ వలసినకార్యము గావింప భాగ్యగనుండునని నీతలంపు. దేవునకు దాచగలమా! కావున.

శ్లో. తడయకచని నీయేలిక బాపని నడిగిమాడమాకిమ్ము

బుధనుతనుత హరిగాల్పవచ్చునో పూర్ణేందువదన! లెమ్ము.

వ. ఇట్లన జంద్రమతి ప్రాణేశా! చిన్నవానిని జాగ్రత్తతో గాడుము చనివచ్చె దనని పొరునింటికి బోవుచున్న లిరి గాఢే యుచే నంపబడిన దొంగయొకడు కాశీరాజ పుత్రునిజంపి యానగలన్నియు దెచ్చి చంద్రమతిపయిబడవేసి పిమ్మట రాజభటులతో కలిసివచ్చి వారల కీవనజాక్షి వప్పగించ తచ్ఛటు లీమెను శ్రీరాజుముందర నిలుపగా దీనిముఖముమాడకూడదు వీరబాహునియొద్దకు దోలొనిపోయి తల[illegible]గవలసినదని యాజ్ఞ నేనిచ్చితి జనుడని రాజుపలుక నంత నామెను వీరబాహునియెదుట నిలుప నాతండు వానౌకరు వీరదాసుండు వల్లకాటిలో కావలియున్నాడు వానియొద్దకు పొండన మంచిదియని చంద్రమతిని రుద్రభూమికి గొనితెచ్చి హరిశ్చంద్రునియెదుటనిలుప నాతండు విస్మయమంది యేమిచిత్రము! రణభూమిని నోట గడ్డి[illegible]వచ్చువారల, నిరాయుధుల, శరణము గోరువారల రక్షించు నేను నిష్కారణ మీ యాడుదాని జంపవలసివచ్చినది, చంపితినా స్త్రీహత్యవచ్చును, మానితినా రాజద్రోహ మబ్బునని డోలాయమానమున్తై చింతించు సమయంబున నాసాధ్వీలలామ పతిక్కనవ్వి భర్తనుగనవలోకించి

సావేరి—ఆదితాళము.

అనుమానింపగనేలా యవనిపరిపాల॥ యను॥

వినుమీ యేలిక చెప్పిన గతిగా వింపబూనుకొమ్ము లేలెమ్ము॥అను॥

రాచపట్టినిజంపినగలెల్ల దోచుకొంటిననుచు కుర్కార్యులు

నీచాపనిందనాపైనెట్టి నిల్పినారుగాన వేరేయా

లోచింపగనేలా? [illegible] నీ పాలాయ్యు జేగతి

నేచేలికి త్రిపేరను ప్రాంపుపిలోచనార్యాయాబిచంద్ర! నరేంద్రా!॥అ॥

వ. ఇట్లావెలంది పలుక నరేంద్రుడామె ధైర్యమ్మునకచ్చెరువొంది మంచిది యని నరుకబోవ నాసమయమ్మున విశ్వామిత్రుం డరుదెంచి కరవాలమ్ము బట్టుకొని భూపాలునిజూచి.

కమాచి—ఆదితాళము.

ఓరాజా! తగునాసతిని జంపబూనుట॥ లో॥

నీరధరభత్యాగిగజరజనిచరసూదనపదానురాగి॥ యో॥

రక్కసుడవుగాక ఆహా రాజనా? నుతిలేక వసుధను
దిక్కెఱుఁగక బోసుల జేఁపుచును దేనుప మక్కువతో జెప్పెన
మనమొప్పెన ॥ యోరా ॥
అరిభూపాల సమూహోన్నతమకుట మణిగణ గలక్తిగల సి
కరవాలమున గులాగ్రకుత్తుక ఖండింపగ నాసత్త్వధరా
వర! దృఢముగబుట్టెన పిచ్చి పట్టెన పిశాచిగొట్టెన ॥ యో ॥
అమలంబగునట్టి సూర్యకులమున బుట్టి
యమునం గుహమునరి సహయించగ సమర్థుఁడవా? నే
మనుమనుదిగ నాఁటి నాకొడుకుల హస్తములు నిచ్చెనట్లుగుచు సూర్య
కోమటురజింపంచు మరి కోమటియు లక్ష చుర రా
జ్యము క్రమ్మఱవచ్చు బే లావరము వచ్చు ॥ నోరాజా ॥

వ. ఇట్లు విశ్వామిత్రుండన హరిశ్చంద్రుండు మునికిలోత్తరా !

సె—ఆదితాళము.

వినుమయ్యనామనవి పేర్మిగఁ గనుమి ॥ విను ॥
మునుమీరు నాకు జెప్పిన బుద్ధులుగావ క్రొత్తలుగలవె ॥ విను ॥
పరులగతిని నన్నెంచ నాకరవాలమ్ము విడిచి యుంటికి సత్వర
మరుగుచుంటి బీబంలాజీ సాహసముగ హమ్మగాపాడు ॥ విను ॥

వ. ఇట్లన విశ్వామిత్రుండు మిక్కిలి హరిశ్చంద్రుండు రెండవపర్యాయము నరికిన నాకరవాలమ్ము పొడుచుకొని నేల మగుడాశ్చర్య మంది మూడవపర్యాయము ప్రయోగించెదనని నాభాగ్య పతివ్రతయయ్యనే యిప్పుడీ కుత్తుక తెగును గాక యని కత్తి యెత్తిన నంత చంద్రమతి సూర్యునిపై జూడ్కి నిల్పి హస్తములు జోడించి.

సీ. నన్ను బుట్టించు తేజ రజన్మమునాకు గరుణింపుమయ్య యోకర్మసాక్షి
అంగనప్రాణవల్లభులుగా నంతగానుపుమయా కర్మసాక్షి
సత్యాత్ముడగు హరిశ్చంద్రుని నాభర్త గాచియు మయ్య యోక
ర్మసాక్షి । అజ్ఞదప్పని సూనుగా నాపు మ
య్య యోకర్మసాక్షి । వేదపాదులబ్రీతి నాడించుచుండు నకం
బౌనగు మో కర్మసాక్షి । సంగీత సకలభాషా పరిజ్ఞానం బౌ

సాగుమో కర్మసాక్షి। ఆర్యానుకూల వేదాంతవిద్యాసక్తి గరు
ణింపుమయ్య యోకర్మసాక్షి। అంత్యకాలమునచ్చి నష్ట ముత్తైను
వగాదర్శ జేయుమో కర్మసాక్షి॥

గీ. నిర్మలకరప్రదీపయో కర్మసాక్షి
గ్రహపతీ! లోకబాంధవా! కర్మసాక్షి
కమలచక్రసమూహాప్త కర్మసాక్షి
కంజజాభవ హరిరూప కర్మసాక్షి ॥

వ. అని యిత్తెరంగున ప్రార్థించుచున్న సమయమున.

హిం॥ భయిరవి—ఖండగతి.

అంతనాగీర్వాణులంతరిక్షమ్మున నంతయో చింతగాని వింతగను
చూడన్। జెంతగలభూతములు గొంతుకలబంటి నల్లంత గానగూకలిడి
గంతులిడుచుండన్.

మిశ్రగతి.

తలమీదినల నెలవంకతో నొకకేల ముద్దులజింకతో
జడలందుగల మిన్నేటితో కొనవాగు చిటికెనగోటితో
గననింపుగల మింజడలతో విభూతిబూసిన మొడలితో
వెనుకంటు నేనుగుతోలుతో నెకకేలముమ్మొనవాలుతో
మెడనున్న పునుకల దండతో నొకచేత బంగరుకొండతో
కడునల్లకుత్తుకసొంపుతో నెమ్మేన పాములగుంపుతో
తొడమీద విద్దెల ప్రోడతో మునుమున్ను తెల్లనిదూడతో
దయగల్గు చల్లని చూపుతో పెనుమంచుగుబ్బలి పాపతో
మహానటుండరుదెంచె నామానవతిని గావగ ॥

వ. అంత నాయాలి మగలాదేవుని విలోకించి.

ఆనందభైరవి—త్రిశ్రగతి.

పరమేశ్వర నీస్వరూ। పముగని ధన్యులమైతిమి
కలుషుదీరె నింకదయా। కర గజదానవహరా? ॥ ప ॥
దేవతలయినను నీమాయ। దెలియలేరు మృగధరా

మాంపాహిమాం కనుగొనను । మామనోబ్జబంభరా ॥ ప ॥
పాలిత బాలాజీదాస । భక్తజనాఘనిరాస.
ఫాలాక్షా! వ్యోమకేశ! । పాపగిరిదినేశా! ॥ ప ॥

వ. ఇట్లు నుతిసేయ మహాదేవుండా హరిశ్చంద్రుని మేను నిమిరి రాజా! నీసత్యమ్మునకు మిగుల సంతసించినాడ నిన్నికష్టములు పుట్టించనని వగవకుమని బుజ్జగించి.

సావేరి—ఆదితాళము.

రాజా! మానవకల్పభూజమూహ విస్తరిత రతి ॥ రాజ ॥
రాజరాజశేఖర బీబాలాజీవరద పాదానుమోద ॥ రాజ ॥
ధనమున జన్మమువేసపె । న్నుపల విభూతినిబూను
బంగుదయ్యములు గొలువగనె । వల్లకాటికి ప్రభుడవైతివో
పుడమినిడేడ నా సమానుండెవ్వడు
నడుమ … భూపతులను వరయాగ లేప్పు సుగుణములను స్థానమీవు ॥
మాను, నిభార్యనేలిక । వాను, కలిరాజు బాపండు
గాను, … మొడయడగుమాల । వాను, సమవర్తి యదినల్ల
కానుగాను జన్మములొనరించెదే । పాపసందియంబేల గనుగొనుము
నేడుభూమిలో నికుసమానుడు । లేడు మదినిగలగోడుదిగనాడు ॥ రాజ ॥

వ. ఇత్తెరంగున బలికి హరిశ్చంద్రుని కన్నుగవందుడువ నాతండంతయుజూచి విస్మయమందె.

క. జలజారివాహ! నిమహా
నులు బలరిపు పద్మభవ రమాపతులైనన్
దెలియంగ లేరను వాడుక
కలదికి మాబోంట్ల కెల్ల గనుగొనవశమె.

వ. అంత చంద్రమతిని పార్వతీదేవి గాంచి, యమ్మా నీపతివ్రతాధర్మమున కెంతయు నానందించితి నీయభీష్టం బెఱింగింపుమన, నా చంద్రమతి, అమ్మా, కాత్యాయనీ! కాశీరాజ సూనుని జంపినానను నింద నొందియున్నాను ఆ చిన్నవానిని సజీవునిగాచేసి వారుంగల యపనిందబాపుమని ప్రార్థింప, సాధ్వీలలామా! నీకేచింతయేల? యిదివరకే బ్రతికించితి, సందియమొందకుమను సమయమ్మున లోహితాస్యుండు లేచి నిలువంబడ వాడుగుణవతి కడలేని యానందమున గొమరునెత్తుకొని ముద్దిడుచున్నంత విశ్వామిత్రుం డరుదెంచి, ఓహోహరిశ్చంద్రా! నీయెడల జాల నపరాధినైతి, క్షమింపుము, నుఱల

నీరాజ్యమును గైకొను, మన రాజు, తపోధనా! మీకృపారసమువలన నాయశంబు లోకమున వ్యాపించుటచే నాకు మేలుగావించిన వారలలో మీరగ్రగణ్యులు రాజ్యము నాకక్కరలేదు, మీరే యనుభవింపుడు, లేనిచో మీయిష్టమువచ్చినవారిచే బరిపాలింప జేయుము, యనిపల్క, గాధేయుండు, రాజా! నాకుఇష్టముగల రాజవు నీవే, పాలించెదవా యనృతమాడెదవా? యని పల్క సమయమ్మున వశిష్ఠుండరుదెంచి, గౌ హరిశ్చంద్రా! నాశిష్యుండవైనందుకు నామర్యాద నిల్పితివి, కౌశికుండు క్రమ్మఱ రాజ్యభోగము వహింపుమని కోరుచున్నాడు గనుక, నాపాటిమాటయైన జెల్లింపకున్న సరసముగా నుండదు గావున, కౌశికుని గోరిక దీర్ప మనహరిశ్చంద్రుండు, వల్లెయని మఱల రాజ్యముం బాలింప నుద్యుక్తుండైనంత, నచ్చట పట్టాభిషేకంబొనరించిరి. పిమ్మట నారదుం డయోధ్యకరుదెంచి హరిశ్చంద్రుండు వచ్చుచున్నాడని సత్యకీర్తితో విన్నవింప, నాసత్యకీర్తి యత్యంతానందమ్మున కౌశికునాజ్ఞచే పట్టణంబలంకరించి యెదురుగవచ్చి హరిశ్చంద్రుని దోకొని చని పట్టాభిషేకంబొనరించిరి. తదనంతరము సతీసుత సమన్వితుండయి యను కాలమ్ముగ రాజ్యంజేసి యంత్యమున సద్గతినొందె. నిట్టి హరిశ్చంద్ర చరితమును వినువారనృతవాదులుగాకుండ నుండునటుల ప్రయత్నించి సత్ఫలమనుభవింతురుగాక.

త్రైశంకువిజయము, సమాప్తము.

సురట—ఆదితాళము.

మంగళం మహాదేవ మంగళం జయ ॥ మం ॥
అంగజగర్వ విభంగసాగర ని । షంగ నగజాతముఖరాజీవ ప
తంగదళిత మాతంగదనుజధవళాంగ వృషతురంగ దయాంతరంగ॥
బాల చంద్రశేఖర రణభీకర । నీలకంఠ ఘోర దురితాభ్రవా
తూలకరధృతకపాల శూలకర । నీలవాల బాలాజీప్రపాల ॥మం॥

ప్రకటన.

ఇందు గల పుస్తకములు వలయువారు విశాఖపట్టణం జిల్లా అనకాపల్లి బీ. బాలాజీదాసు అండు కో., అని వ్రాసిన వచ్చును.

1	గయోపాఖ్యానము	రు. 0-6-0
2	ప్రియంవదాచరిత్ర	0-6-0
3	జయప్రద లేక పురూరవ	0-6-0
4	త్రిశంకువిజయము లేక హరిశ్చంద్ర	0-6-0
5	నలచరిత్ర	0-6-0
6	సీతాకల్యాణము	0-6-0
7	రుక్మాంగద లేక ఏకాదశీ మాహాత్మ్యము	0-8-0
8	ద్రౌపదీమానసంరక్షణము	0-4-0
9	దయాకరవిజయము	0-6-0
10	సూరదాసుచరిత్రము	0-4-0
11	పురందరదాసుచరిత్ర	0-4-0
12	కర్ణానందదాయిని పద్యములు	0-4-0
13	హరికథేతిహాసమంజరి. మొదటిభాగం పద్యములు	0-4-0
14	డిటో 2 భాగం కీర్తనలు	0-4-0
15	కుచేలోపాఖ్యానము	0-6-0
16	రామదాసుచరిత్ర. చల్లా రామలింగయ్యగారి విరచితము	0-4-0
17	భామినీవిలాసము (పద్యములు) బులుసు పాపయ్య శాస్త్రి విరచితము.	0-4-0
18	వసంతయామినీస్వప్నము (నాటకము) డి..	0-12-0

శ్రీ

పురాణపద్ధతిని వ్రాయఁబడు

జయప్రదాదేవి చరిత్రము

ఇయ్యది

అనకాపల్లి నివాసుఁడగు

బి. బాలాజీదాస

ప్రణీతము.

దీని ప్రకాశకర్త

బి. బాలాజీదాసుఁడు

బెజవాడ వాణీముద్రాక్షరశాలయందు

వి. కే. స్వామిచే

ముద్రింపఁబడినది.

అచ్చుపడినకాపీలు 1000. ప్రతులు.

I Ed.

1916

Registered Copy Right.

Price 0-6-0. వెల రూ 0-6-0.

B

శ్రీ

పురూరవచక్రవర్తి భార్యయగు

జయప్రదాదేవి చరిత్రము

ఇయ్యది

అనకాపల్లి వాసుఁడగు

బీ. బాలాజీదాస

ప్రణీతము.

దీని ప్రకటనకర్త

బీ. బాలాజీదాసుఁడు

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు

బి. కే. స్వామిచే

ముద్రింపఁబడియె.

అయిదవకూర్పు 1000. ప్రతులు.

Revised.

1916

Registered Copy Right.

Price 0-6-0. వెల రూ **0-6-0.**

ప్రకటన.

ఈదిగువ నుదహరించిన గ్రంథములు బీ. బాలాజీదాసు' అండుకో అనకాపల్లి విశాఖపట్టణ జిల్లా అని వ్రాసిన వచ్చును.

1	రుక్మాంగద లేక యేకాదశీ మహాత్మ్యము	రు. 0-8-0
2	నలచరిత్ర	0-6-0
3	సీతాకల్యాణము	0-6-0
4	ప్రియంవదాచరిత్ర	0-6-0
5	త్రైశంకువిజయము లేక హరిశ్చంద్ర	0-6-0
6	జయప్రద లేక పురూరవ	0-6-0
7	గయోపాఖ్యానము	0-6-0
8	ద్రౌపదీమానసంరక్షణము	0-4-0
9	సూరదాసుచరిత్రము	0-4-0
10	దయాకరవిజయము	0-8-0
11	పురందరదాసుచరిత్ర	0-4-0
12	కర్ణానందదాయిని పద్యములు	0-4-0
13	హరికథేతిహాసమంజరి మొదటిభాగం పద్యములు	0-4-0
14	డిటో 2 భాగం కీర్తనలు	0-4-0
15	కుచేలోపాఖ్యానము	0-6-0
16	రామదాసుచరిత్ర. చల్లా రామలింగయ్యగారి విరచితము.	0-6-0
17	భామినీవిలాసము పద్యములు బులుసు పాపయ్యశాస్త్రి విరచితము.	0-4-0
18	వసంతయామినీస్వప్నము నాటకము డిటో	0-12-0

TESTIMONIALS.

శా॥ ఏజన్మంబున నిశ్చలాత్మతను గౌరీశాంఘ్రియుగ్మంబు హృ
ద్రాజీవంబున నిల్పి భక్తిని సమగ్రంబౌ తపంబూనెనో
యీజన్మంబున దత్తపోమహిమ సాహిత్యాది కాశేష వి
ద్యాజాలం బవలీలనేర్చి సుకవిత్వప్రౌఢిచేమించి భూ
రాజులన్సత్కవిరాజముఖ్యులును నౌరా యంచు నగ్గింపగా
నోజన్ దీర్ఘసమాసములు వ్వివిధ లోకోక్తుల్ దగన్గూర్చి గో
రాజాశ్వాప్రిత మొప్పగా హరికథల్ రమ్యంబుగా జెప్పి తా
రాజాస్థానములన్ సమస్తనగర గ్రామంబులందున్ బ్రజా
రాజీహృద్వన జంబులొక్క త్రుటిలో రంజింపగా జేయు త
త్సౌజన్యత్వము గాత్రమాధురియు భాషాకల్పనప్రజ్ఞ పెన్
తేజీచౌపటమున్ గదంబరుగురీతిన్ గ్రాలువృత్తంబులున్
జేజేలెల్ల నుతింపజాలిన శ్రుతిజ్ఞేయంబు చూపట్ట నం
భోజాక్షీశిశుముఖ్య చిత్తములకున్ బోధించునట్లున్ బుధ
వ్రాజంబున్ భళిరే శెబాసనుచు తేవస్మెచ్చగా సద్యశ
శ్శ్రీజెన్నారగ దేజరిల్లెను ధరిత్రిన్ వైభవంబొప్ప బా
లాజీదాసు సమస్తధీజన మనోల్లాసాను సంధాయియై॥

సీ॥ ఒప్పుగాహరికథల్ సెప్పుమహాత్ములు మెండుగాగలరు భూమండలమున
గాత్రమాధుర్యంబుగల్గియుండిన లయజ్ఞానంబుగలుగుటసంశయంబు
కరమొప్పనవిరెండు గల్గినసాహితీ పటిమనాలోచింప బాడిసున్న
చెన్నగుసాహిత్యమున్న రాగజ్ఞానముండుట నాస్తి యట్లుండెనేని

గీ॥ కడగికవనంబు సెప్పుట గష్టతరము
నదిమెఱింగిన యమకంబు గుదురుటరుదు
పుణ్యవశమున నన్ని సంపూర్ణముగను
ధాత్రినలవడె బాలాజిదాసునకును॥

కం॥ ధీసంఘమువినుతింపగ
భాసురముగ నుత్యనియమ పదములుగూర్పన్
వాసిగ బీ బాలాజీ
దాసునకేజెల్లుభువిని దర్శింపంగన్ ॥

శృంగవరపుకోటతాలూకా
భీమసింగి } కోలేటి సీతారామయ్య.

సీ॥ ప్రతిపదస్య స్వభావప్రౌఢిమముగాంచి యుత్సాహమున దలలూచు
వారు। సంగీతసాహిత్య సౌకుమార్యముమాచి మోముదమ్ములనె
త్తి మురియువారు। నీతిగాథలుచెప్ప నేర్పునకు ప్రమోదాంభోధి
లో నోలలాడువారు। అందందువచియించు హాస్యప్రసంగాభినయ
ములస్వీకరించి నవ్వువారు।
గీ॥ నైరిహారికథోపన్యాసమాలకింప
సంతసంబునవచ్చిన సభ్యులహహ
ఒక్కపలివాస గాన విద్యాప్రవేశ
లలితకవితావిలాస బాలాజిదాస ॥

గీ॥ చక్కెరబారలించిన మీ
చక్కని మృదువచనచయము స్వాంతంబునకు
స్మక్కటమగు ముదమిడ నీ
శక్కని పద్యద్వయంబు ఫలముగబుట్టెన్ ॥

రాజమహేంద్రపరము —కొట్టు రాఘవయ్య.

శా॥ రాజీవాక్షకథా సుధారసములన్ రంగత్సభాస్థాన భా
షాభిజ్ఞానులు సంతసింపగలసత్సంగీతసాహిత్య వి
ద్యాజీ వాభ్యుదయాప్తి భూరి బహుమానాళీకముల్గొన్న బా
లాజీదాసుని శ్రీనివాసుడురులీలాభాసుడై గావుతన్ ॥

ఉక్కలితాలూకా
లొద్దభద్ర. } మణిపాత్రుని భాస్కరకవి.

శ్రీ

జయప్రదాదేవిచరిత్రము.

చ॥ జనకుని పాదపూజనము సల్ప గుమారుడు నెమ్మినెక్కి వ
చ్చిన చిలువల్మయూరముఖ చిహ్నముగన్గొని భీతినొంది బు
స్సనగ తదీయనాయువున నక్షిసమీరసఖుండు తేగి నె
త్తిసిగల చంద్రునంట సుధ తెప్పున బహ్మకపాలమాలపై
చినికిన దత్కపాలములు జీవసమీరములొంది సంతసం
బున [illegible]లిపల్కులంజదువ భూధరనందన వింతజూడ నా
మెనుగని నవ్వుచూరువులమీద గజాననునుంచి ముద్దులా
డిన జితపుష్పసాయకుని డెందములోన భజింతు నెప్పుడున్ ॥

—✻ గురుస్తుతి ✻—

కం॥ తగనాంధ్ర భాషగఱపిన
తగవరి పొట్నూరుకుల సుధావార్థి విధుం
డగు వెంకటస్వామి మదీ
యగురుని మదిలోదలంతు ననవరతంబున్ ॥

—✻ కవివంశావళి ✻—

సీ॥ ఫలసస్యవృద్ధి సద్వ్యాపారములచేతమను అన్కపల్లిగ్రామనిలయుండ
గురుభరద్వాజస గోత్రప్రపావన ప్రభుడు లక్ష్మణదాసపౌత్రకుండ
రహిమీర కేశవరామాఖ్యునకుగన్న మాంబకు నేద్వితీయాత్మజుండ
విశ్రుతగాన ప్రవీణుడౌ బాలాప్రసాదుగారికి నేసహోదరుండ

గీ॥ శైలజాహృదయాబ్జ భాస్కర కటాక్ష
వీక్షణప్రాప్త గాన కవిత్వయుతుడ
శ్రీరమేశ కథాబోధ నారతుండ
నరయ బాలాజిదాస నామాంకితుండ ॥

వ॥ ఓసోదరులారా! ధర్మార్థ కామమోక్షంబులలో మోక్షము పరమపురుషార్థంబగుట దానికై ప్రయత్నించుట శరీరధారుల కవశ్యం బుగదా! కావున పెద్దలయెడ వినయము బీదలయందు కనికరము దేవుని యందు బ్రపత్తి మాటయందు నిజమునెరపి యశముంగొన్న యొక పతివ్రత చరిత్రంబు విని యానందించి మేలుగందురని వినయ పూర్వక ముగా మనవిజేయ సమకట్టియున్నాడను గాన నిందుల తప్పుల నొప్పుల గానెంచి సంతసించి యాశీర్వదింపగోరుచున్నాడను. మఱియు కలుముల జవరాలి కునికిపట్టగు విశాలానగరంబున సోమదత్త మహారాజు పంకజ వల్లియను భార్యతోడంగూడి లాలనంబున రాజ్యంబేలుచుండ నాయి రువురకు గన్యారత్నంబుదయించి జయప్రదయను నామంబునం బెరు గుచుండె నాకలికియున్న గుణరూపంబుల నెట్టిదియన.

—* మలయమారుతము - రూపకము *—

ఆజయప్రద । వే । ణీ జితాప్రద ॥ఆ॥
రాజసమవద । న హీ । రమణినిభరద ॥ఆ॥

పోరుగు గుమ్మములుమెట్టదు । సిరుపేదలగని తిట్టదు
గురుపులయాజ్ఞను నెట్టదు । కొండెములను జెవిబెట్టదు।
పరపురుషుల గనుచో । సో । దరభావమునుంచు ।
నిరతము బీ బాలాజీ । వరదుని మనమున నెంచు ॥ నా ॥

వ॥ ఇట్టిసుగుణంబులుగల జయప్రద సకలవిద్యా ప్రవీణురాలై యౌవన మంకురించియుండ నొకదినంబున సఖీజనపరివృతయై ప్రమదా వనంబునం బ్రవేశించి నలుగట్టుల దియ్యమామిడిచెట్టులు బలిసి కొమ్మ లల్లుకొని యాకులసందులం గిన్పట్టు నెండజాడలు దెలిపూవులతో నల

రిన యాకుపచ్చని మప్పటి చాందినీగట్టిన పందిరిచాడ్పున వెలయు అయ్యాకులి సందుననుండి సోకు సూర్యకిరణంబులచే నొప్పిన నల్లనిజలంబు స్ఫటికకలితంబగు నింద్రనీల శిలామంటపంబు కైవడి గనుపట్ట, పెనుగాలిందూలు నాచుంజూచి మొగులని మిగులదిగులున నులికి యల్లన నల్లార్చురాయంచల చక్కని తొక్కలు తెలిపట్టుపుట్టముగప్పిన గొప్ప వీవనలమాడ్కి జెలంగ తెల్ల నల్లగలువలు విచిత్రదీపంబుల రూపంబునదీపింప తమ్మిమొగ్గలంజిమ్మి యెక్కువ నెక్కురాయంచలు తెల్లని యొల్లియలనిడుకొని విడియంబులగొను రాచకొడుకుల వడువుననొప్ప విమలకమలంబుల నుదయించు మధువును ముదమునంగ్రోలు కొదమ తుమ్మెదలనినాదంబులు వీణాగానంబుగా విలసిల్ల గాలిసూనలందూలు చిరుకెరటంబుల చప్పుడులు మృదంగనాదమట్లుదోప జక్కవలు మక్కువన్నలుపు చక్కని నాదంబులు తాళమానంబై విరాజిల చేపలంబట్టి తినుటకందంద పృష్ఠంబులాడించుచు నటనంబొనర్చు నుల్లింగపిట్టలు నీటుగల యాటబోటుల తెఱంగున వెలయు నాసంగీతసభం బోలిన కమలాకరంబున చెలిమికత్తియలతో నుత్సాహంబున జలకేళి సేయుచుండ శ్యామలత యను ననుంగుచెలి యన్యరాజుల వృత్తాంతంబులు దెల్పుచు.

—♦ తోడి—ఆదితాళము ♦—

ఆలకింపవేయమ్మా! జయప్రదా! ఆ॥
రోలంబవేణీ ! పు। రూరవచరితము వీనులలర ॥నా॥

అందమైనవాడె। యసమానశూరుడె।
యిందుకులజుడె। యీవికి మేఘుడె।
చందురుడే, ముఖరుచికి బు। రందరుడె భోగముల ధు
రంధరుడె విద్యల। యందునతడు। బంధురతుడు, నే ॥డా॥

బలముగలఘనుడు। బాలాజీభక్తుడు।
అలబీదలగోడు। దొలగించెడువాడు।

పలుకుదురె సుగుణుండని । యెలుగెత్తురె పగతులుగని
కులుకుదురే చక్రవర్తి । పోలుపుగన్న కలికిమిన్న లిల ॥ఆ॥

వ॥ ఇట్లు శ్యామలత వంటి జయప్రదవిని పురూరవుని మనంబున వరింపనెంచె నంత వైవస్వతమను పుత్రుండగు సుతద్యుమ్నుండను వాడంబికాదేవి శాపంబుంగన్న కుమారవనంబునం బ్రవేశించి స్త్రీరూపుండై యిలాదేవియను నామంబున చంద్రనందనుండగు బుధునివరించి కుమారునింగని పురూరవుండను నామంబిడి శ్రీహరికృపవలన నెప్పటిమగరూపంబు వహించె నంత నాపురూరవుండు సకలగుణసంపన్నుండయి యింద్రపురంబేలుచు మృగావలోకనకుతూహలుండై బంధువ్రాతంబుతో బోవుచు విశాలానగరాధీశుండగు సోమదత్తుని ప్రమదావనంబును సమీపింప నాతనియనుంగు చెలికాడగు వసంతుండు బలకేళిసేయుచున్న జయప్రదనాలోకించి విస్మయమంది పురూరవునితో.

—• పీల్వా—ఆదితాళము •—

తమాసయినచిన్నదిరా! యిదె। సమీపమందున్నదిరా! పదరా! ॥త॥
సుమాయుధుని ఘోటియో । లేక । మాసమానయగు బోటియోగాని బల్ ॥త॥
కరము సరము చూపు తూపునిడుకం । ధరము దరము పదము కోకనదము ॥త॥
దానినడతదానిగేరు । పిరుదులుదానుమీరు । దానిబోలునారు ॥త॥
దానిగుణము బాలాజీకిగోచర । మౌను విష్ణుపదమెకాను ॥త॥

వ॥ ఇటులదెల్ప నాపురూరవుండు సంతసంబునజని జయప్రదనవలోకించి మోహితుండై వసంతుని జూచి.

సీ॥ [illegible] జడవేసి దవనంబుసవరించి బొండుమల్లెలుగల దండజుట్టి
నవనాగరికుల కన్గవలకుస్వాదగు నవరత్నఖచితమౌ నగలువెట్టి
తెలిపట్టుకంచుకం బలచుట్టుచెంగావిచేవెల్గు మజిలిను చీరగట్టి
అలచిప్పచిప్పగోళ్లాడుటకై ప్రమోదమున నెచ్చెలికేలుదమ్మిబట్టి

గీ॥ తురుము నెన్న నీలపురాయి తూడు చేయి
సొగసునకు నంగజునితాయి సుధలవాయి
నడల నబ్జోద్భవు హసమాయి నాభి నూయి
కమలముఖితోడ నెటుదోయి కట్టుటోయి॥

వ॥ ఇట్లు వసంతునితో బలుక నాతండు సంగతీడా! తగుప్రయత్న మొనరింతమన నంత నాజయప్రద పురూరవు నవలోకించి మనంబున

సీ॥ ఎగుభుజంబులవాడు నగుమోముగలవాడు తొగలనుమిగులు కందో యివాడు। సొగకురులవాడు సొగసుల మొనగాడు పిడికిట నిముడు నెన్నడుమువాడు। నూగుమీసమువాడు నునుమేనిజిగివాడు మో కాలికిని గేలుదాకువాడు। శ్రీకారములఁబోలు చెవిదోయిగలవాడు గురుసానురీతి పేరురముగాడు।
గీ॥ సుమశరుని విండ్ల కెనయగు బొమలవాడు
పలుకులను జుంటితేనియ లొలుకువాడు
వజ్రపంక్తి నిగేరు పల్వరుసవాడు
తలపగా నీతడే నాకు దగినజోడు॥

వ॥ ఇట్లు మనమున దలంచి సిగ్గున దిగ్గున జని సంపెంగపొదచాటు న దాగి శ్యామలతను బిలిచి

మంజరి.

ఆమగవారెవరో వేగముచన। శ్యామలతా! కనుగొనుము
రా మగువలున్న చోటికి పెరవా. రలు రాదగునాయనుము॥

వ॥ ఇట్లన విని శ్యామలత చని పురూరవుం గని

క॥ అయ్యా తెల్పుడు మీపుర
మెయ్యది భవదీయనామ మెయ్యది వంశం
బెయ్యది రాదగునా! రా
ణ్యాలుండ్నట్టి పూపుదోటకు బురుషుల్॥

వ॥ అన విని పురూరవుండా వెలందిని గని.

—• తోడి—అటతాళము •—

శ్యామలతా ! పురూరవుఁడ । నే । చంద్రాన్వయ సంభవుఁడ •
నే మృగములజూడ । నీమార్గమునవచ్చియుంటి ॥ తోటగంటి ॥ శ్యా॥
జోటులతో నాడుదాని । రూపు । జూచినదృగ్బాణమూని । యెద ।
నాటంపసోలి నాటిపై మోహముగొంటి యిటులనుంటి ॥ శ్యా॥
వనభోణీ ! కరధృత మేరుకామఁడి । సమ్మతి ఖండితమారుక
వనజాతవైరికోటీరక దాస । బాలాజీ కుశితసంహారక ॥ శ్యా॥

వ॥ ఇట్లన శ్యామలత విని బిరాననజను జయప్రదంగని.

—• జంఝూటి—రూపకము •—

సారసాక్షి ! దెల్పెదను । చేకొనివార్త ॥సా॥
కోరిక దీరెకికాలను । చేరువయయ్యెను తాళుము ॥సా॥

ఆపురూరవుండు వేట । కనుగుచుండ బూవుఁదోట ।
లో బాలతులతో సయ్యాట । లుత్సాహముననృపీట ।
మేపుగజల్లుచునాడ । యేలిక సిన్నుంజూడ ।
నాపాదించెను ప్రేమ । యనిదెల్పవునె లేను ॥సా॥
సుద్దులీవెరుగనివి లేవు । ముద్దరాలివీవు కావు
కుదురగనాలోచింపుము । కోమలాంగీ ! వచియింపుము
ముద్దుగబాలాజీవర । మునపుట్టినవాడేభగ ।
ముద్దియనీచిత్తంబల । భూపాలుని భాగ్యంబిల ॥సా॥

వ॥ ఇట్లు శ్యామలత పలుక రాచకన్నె దానింజూచి.

సీ॥ సకలరాజుల నమస్కారముల్గొనునట్టి యావసీపతికి దండమంటినను
ము । చెలిమికి ప్రియమైన పలుపవిశ్వంభరా విభుని సచ్చరితంబు
వింటెననుము । పిన్న యౌతనెరాచ మిన్నరూపంబు నాకంటజూడగ
నాసగంటిననుము । చూచినప్పటినుండి శుభ్రాంశుకులదీపకుని పైని
మోహంబు గొంటిననుము ।

గీ॥ తండ్రి నడిగి నన్ బెండ్లాడ నలస్రమునుము
అంచునిందునుగల సౌఖ్య మరయునునుము
ఎల్లధర్మ ముల్వారికి దెల్లమనుము
ఉంచగల ప్రేమ ముద్ధసై నుపునుము॥

వ॥ ఇట్లు వలుక నా శ్యామలత యేగించి పురూరవుసిగాంచి.

—◆ హిం॥తోడి — ఆదితాళము ◆—

అహాయలవియేదాసి । సో । యగిము నెన్న భూజాని ॥అహా
మహామహులయినజూచినంత నే। సెము హాయనక మూనరు। గతినూన
రు॥ అహా॥

అలరువిల్తునికటారి। కొని। యాడందగినమిటారి ।
చెలి సుగుణము లపిటారి । మాన। శీలములుగల తుటారి॥ ॥అహా॥
తనురుచి యిలెక్ట్రిక్ లైట్। నగ। పనుగన డైమండ్వైట్
మనసిజశరమే? స్విట్। యా మగువ ప్రవ ర్తనరైట్ ॥అహా॥
గాల్ గూలాబీలాల్ । ॥ । కహుం ఫసీకాచాల్
బాల్ భ్రమరకునికాక్। ఆక్తే। బాలాజీఫక్ క్యాల్ ॥అహా॥

వ॥ ఇటుల వర్ణించి యామెదెల్పిన సంగతివిన్నవింప నాథరారమ
ణుండా శ్యామలత నవలోకించి.

ఉ॥ మంచిదిసుందరీ! కవిసనుంబగు నాహృదయంబు నీరుగా
వించిన రాజకన్య శశిబింబనిభాస్యనుక్షేమ మొంద దీ
వించితినంచు దన్ను గనిపెంచినవారిని బంధుకోటి రా
వించి కృశానుసాక్షిగను జె డిలియాడెదనంచు దెల్పుమా॥

వ॥ అన శ్యామలత విని జయప్రద కెఱింగింప నాగరితమిన్న దాసీ
జనంబులతో నిజమందిరంబున కేగి యొక దివసంబున నిండు వెన్నె
లలో బంతులాడి పురూరవుని దలంచి విరహంబున మదనోద్రేకంబున
నెచ్చెలిం జూచి.

—• బేహాగ్—రూపకము •—

నేనెట్లు సహింతునే ? యోచెలీ! ॥నేనె॥
మాన, బాణ, మాన, గ, నోచెలీ! ॥నేనె॥
చూనరో ! మలయూ ! చలవాతపోతముల ॥కేనె॥
కోయిలపల్కులకు ! రేయెండ తళ్కులకు ॥నేనె॥
కాయజుడదయుడై ! సాయకమేయబూనె
నాయవస్థబాలాజీ । నాయకునికె దెలియు ॥నేనె॥

వ॥ ఇట్లు జయప్రద మారునిశారికోర్వక చింతింపుచున్నంత పురూరవుండు మోహాతిరేకంబున నతనుబాధితాంతరంగుడై ,

చ॥ సిరికొమరుండనంచు బలుసేవకులుం గలరంచు కైదువుల్
గఱకుగనున్నవంచు బలగంబధికంబుగగద్దటంచు నెం
టరిసగునన్ను నేచెదవు డాంబరబంటుల పౌరుషంబె యెం
దునినుజుట్టుకొన్న రతిదారముగట్టిగనున్న నాకు నో
క్కరిత సహాయమైనయెడ గర్వమడంపనె మీనకేతనా!॥
వ॥ శశింగని.

చ॥ జలధికుమార ! నీకిరణసంతతుల న్బరషంగనేల యో
మలయసమీర ! నీకు బహుమానమువచ్చునె నన్ను నేచిన
న్జిలుకవజీర ! దుర్నయపు చేష్టలుమానుము వేగపోవుడీ
తొలగి మయూరకోకిల మధువ్రతపుంజములార! గూళ్ళకున్॥

• కాఫి—రూపకము •—

నీకుద్రోహమెన్నడైన । నెఱిపితినాథ్రుతశశా! ॥నీకు॥
నీకులజుడనుగదా ? కరుణింపవా కృతనిశా! ॥నీ॥

చెల్లబోనీమే । నల్లునకు ద్రోహైతివా
చెల్లెలింటి కఱదలచిన । చెనటికి లాతివా
రెల్లరనగనెంత । నా । యింతియున్ననింత

అల్లరి పెట్టగ నీకు । నలవియగునె సత్కాంత! ॥నీ॥
దాస బాలాజీవరదుని । తలపై నెక్కితివని
నీసరిఘనులెవరు లేర। ని పాంథతతిని
గాసిబెట్టబట్టి । జల । రాసి యనుగుపట్టి
దోషాకరుడని నిన్నం । దఱు జనులది కనిపట్టి ॥నీ॥

వ॥ ఇట్లు వానిని నిందించి బంధువర్గముతో కొంతదూర మఱిగి.

సీ॥ కౌశికాదుఋవచ్చి గౌతమిన్వినుతిసేయగ భోగ సప్తకం బైనచోటు । దర్శించు నరులను దయజూడనభవుండు కోటిలింగములైన మేటిచోటు। అమిత తపోధనుండగు నహల్యాపతి వసియించుటకు నిష్టపడినచోటు । అల మృకండుని సుతుం డమితప్రప త్తితో హరుని బ్రతిష్ఠించినట్టిచోటు।

గీ॥ ఉరుఫలదశృంగపంచకం బున్నచోటు
ఋషుల కన్నంబు గౌతముం డిడినచోటు
జనులు పుష్కర స్నానంబు సలుపుచోటు
నిందు వేడుకను బురూరవుండు చూచి॥

వ॥ ఇట్టి గోదావరినదిని దర్శించి మనంబున.

—* నవరోజు—రూపకము *—

గోదావరి! మమ్ముగన్నతల్లి । సాధుజనతతికల్పవల్లి!
నీదయారసమును జల్లి । యాదరింపవె గుణమతల్లి॥ గో॥

నాసికంబున నురయించి । నగచయమును విదళించి
భాసురంబుగ బ్రవహించి । యాసముద్రుని సంగమించి । న॥ ॥గో॥
రంగగుబొజ్జనుగోటి । లింగముల నిడుకొన్న జోటి
యంగనలలోన నీసాటి । యతివలుగల రే? మేటి॥ ॥గో॥
ఘనబాలాజీదాసా । వని గౌతమునిదోస
మునుదొలగించివిలాస । మునమన్న తిలసునునాస ॥గో॥

వ॥ ఇట్లు మనంబున స్మరించి స్నానమాచరించి పిమ్మట నిజమందిర మలంకరించి జయప్రదా కరగ్రహణకుతూహలుండయి విశాలానగరంబున కరిగిన నా సోమదత్తుం డెదురొ్కని రాపించి తగుమర్యాదలం జేయ నాపురూరవుం డాతని విలోకించి.

—* బారువ—ఆదితాళము *—

సోమదత్త భూపాల నిన్నునే। జూడగవచ్చితిమోదమునన్ ॥సో॥
నామనోరథముదీరెననుకొంటి। నరనాయక నే నిన్నుగనన్ ॥సో॥
నీదుబాలికామణీ విలాసముల్। మోదమునగని మోహించితి
నోదయామయా!. యుపయామమునా। డ దలంచినే నీడవచ్చితి
పైదలినిమా, కొసగుమయ బాలాజీ మిమ్ముబ్రోచుదయ. ॥నో॥

వ॥ ఇట్లు పురూరవుం డభిమతంబును వెల్లడింప సోమదత్తుండధికమోదంబున నింద్రపురాధిపు నవలోకించి.

ఉ॥ అంబుజవైరివంశ కలశాంబుధి సోమ పవిత్రమయ్యె పా
దంబిడ నాగృహంబు కడుధన్యుడనైతి జయప్రదన్ బ్రమో
దంబున గోర మీరు శుభదంబగు కాలముచూచి వేప్రయా
ణంబయిరండు నాయనకు నందననిచ్చెద నడ్డులేదికన్॥

వ॥ అన విని పురూరవుండు దగిన సుముహూర్తంబరసి బంధుమిత్రతతితోడ విశాలానగరమునకు జని.

—♦ మంజరి ♦—

పండితులు మంత్రములు చదువగ బావకసాక్షిగ మోదమునన్
పెండిలియాడెను జయప్రదాదేవిని పెద్దలసమ్మతితోనన్
తదనంతరమా వధూవరులు పెద్దలపాదాబ్జము లొకన్
ముదమున మ్రొక్కగ దీవించిరి సంపదలొదవగ వారలకున్॥

వ॥ పిమ్మట సోమదత్తుండు పుత్రికారత్నమును బిలిచి.

—♦ హిం॥ తోడి—రూపకము ♦—

అమ్మా జయప్రద। బుధ। సమ్మతముగ గాపురము సేయు ॥మ॥
అమ్మలక్కలిగ్గులాట। లాడ। నరుగకుమా బాట।
మమ్ముదలపు మొక్కుపూట। నీ। మగని మాటజవదాట ॥కమ్మా॥
నిరుపేదలగనిక। రించి। వరునకు ముందాదినక
పొరుగిండ్లకు జనక। నా। ముగ్గులబాగ కుతుకుక ॥యమ్మా॥
పరపురుషులకంట। బడినవచ్చు నుదంట
పరువుగలిగియుంట। మగు। వలకుయశముపంట ॥య॥
ఆడుబిడ్డమాటనెత్తి। నుంచి। యత్తమామలనుబత్తిం। గాంచి
మైడిపడుచని పేరెత్తి। పాలిత। గోలాంజీపై ప్రబత్తి। నించి ॥య॥

వ॥ ఇట్లు కొమార్తెకు బుద్ధులుసెప్పి యల్లునవలోకించి.

సీ॥ కాంతలుదూరంబుగాదంప దధ్వాని న్నందనకేడ్లోయి కందునయ్య
బొట్టు నుదుటజెట్టబోవ కుంకుమతొడవంటి దూసెనటంచు వింటీన
య్య। యిన కాంతికోర్వ లేరని వింటిగాసి మా బాల కేమొండకే నో
లునయ్య । ఏకుపాన్పులక్రింద నిమిడి యొక్కశిరోజమున్న మాసు
కుమారి కొత్తునయ్య।

గీ॥ కీర్తిశాలివియని యాలకించినాము
ఈవె మా బిడ్డకెనయని యెంచినాము
ప్రేమతో ముద్దుగుమ్మను బెంచినాము
పెంచి కూతును నీకప్పగించినాము।

• మంజరి •

కనుకముద్దుగాలిని ప్రాణనిభముగా నేలుమనుచుమిమ్ము
వినుతించితి మీచిత్తంబునపై గొనుడిదియెయర్థనమ్ము॥

వ॥ ఇట్లని జయప్రదనప్పగించిన పురూరవుండు సతీసమన్వితుండగుచు యింద్రపుర మలంకరించి ప్రజాపరిపాలనంబు జేయుచు నిరువురు కొమరు

లం గని ముదంబున బెంచుచున్నంత నొక్కనాడు పురూరవుని ముత్తాతయగు యత్రిమహాముని యద్దంపతులపాలికిం జనె. జయప్రదయమ్ముౌనికి సభక్తికంబుగ నమస్కరింప జయప్రద నా మునికుంజరుం డవలోకించి నీ కాపదలు కలిగినప్పు డాహారజలంబులు లేకయె నీప్రాణంబు నిలుచుగాక యని దీవించి చనియె. పిమ్మట బిల్లల కక్షరాభ్యాస మొనరింపదగు ప్రాయ మంకురింప నట్టి సమయంబున సామంతరాజులచే నింద్రపురం బాక్రమింపంబడిన బురూరవుండు భార్యాపుత్రుల వెంటబెట్టుకొని యడవులంబడి కట్టిడుమ లనుభవింపుచు సోనుపురి బ్రవేసించి కూలిజేసి బిడ్డలంబెంచుచు నచ్చట నవకోటి నారాయణసెట్టి మేడగట్టించుచుండ నాతని దర్శించి కూలిపనిఁ జెప్పుండని వేడ నతండు పనివాండ్రుసేయుపని నరయుచు లెక్కవ్రాయుమని నియోగింప నాతం డట్లు కావింపుచు దినమ్ములు గడపుచుండ బలుమరు బీదలు వారింటికిం జేని బిచ్చమిమ్మని ప్రార్థింప వారల సత్కరించుట కేమియు లేక జయప్రద మిగుల విచారింపుచు మనంబున.

—♦ జంఝూటి—రూపకము ♦—

ఇట్టిదుర్దశ మాకెందులకు । సిసితివో? నగచాప ! యి॥
అట్టమహోన్నతదశ యే । మయ్యెనో! పార్వతీశా ! యి॥

బీదసాదులరుదేర । లేదనవలసెగ
ఆదాయమరయతిండి । కైన సరిపడదుగ॥ యి॥
అలబాలాజీ నేలిన । యభవునిదలంచి
కలకొద్దిలోనైన బీ। దలకిడుటయెమంచి॥ యి॥

వ॥ ఇట్లు చింతింపుచు వల్లభుంగాంచి.

—♦ ఆనందభైరవి—ఆదితాళము ♦—

మహనీయా ! నేడునా । మనవివినుము॥ మ॥
ఇహసుఖంబునకేమి యికపరసౌఖ్యముగానరయుము॥ మ॥

అనయముమీసంపాదన తిండి । కైనరిపడుచున్నదిగనుండె॥ మ॥
మనయింటికి నిరుపేదలు వ । చ్చిన లేదనిజెప్పవలసి వ
చ్చినదిగాన, నాకునానతిచ్చిన । గుణనిధాన, నేబిరాన, మోదం
బున గూలికివచ్చి, విత్తము । గొని బీదలకిచ్చి, బాలా
జినిబ్రోచినయభవుని భావ । మునగొల్చెద, మోక్షప్రదోవ॥ మ॥

వ॥ ఇట్లు జయప్రద ప్రార్థింప బురూరవ్రుం డావెలందిని గని.

—• చక్రవాకము—ఆదితాళము •—

ఇందువదనా ! । వీనులపండువయ్యె॥ యిం॥

కుందరదనా ! । సందడితో జెప్పిన తేటమాట॥ యిం॥
నీ, వనుదినము గూలికి జ । ని, లభియించిన ధనముగొ
ని, వచ్చిన దీనవితతి । ని, గడుసంతసమున గ
ని, కసరుటమాని, । కనికరమూని
యొసగితివేని । యల్లబాలాజీని
నిరతము పా । లించిన ఫా
లాక్షుడు పా । పములడప । గలడుకృప ॥ సింను ॥

వ॥ ఇట్లానతియ్యా నాతొయ్యలి కూలిజేసి బీదలకిడుచున్న తఱి మెకదినంబున నాసెట్టి జయప్రద నవలోకించి దీని నెట్లయిన జేపట్టక మాననని తన మనంబున నిశ్చయించుకొని తక్కిన కూలివాండ్రకు గూలినిచ్చి కూలిగొనుటకు జయప్రద నింటికిరమ్మన నాపల్లవోష్ఠి వల్లె యని యిల్లుసేరె నంతలో సెట్టి యింటికేగి తన ద్వారపాలకులంగని జయప్రద కూలికడుగ వచ్చినప్పుడు గదిలోపల ఆపొమ్ముబెట్టి సెట్టియా వలకుం బోయెననుడు కలికిమిన్న గదిలోనికిం జన తలుపుమూసి తాళము వేయుడన ఆభటులంగీకరించిరి. పిమ్మట నాబేరి గదిలో నొక్కచోట దాగియుండ.

సీ॥ పచ్చికదిని యుక్కుపట్లకుం గోవులమందలు సందడిన్మరలు వేళ
గొలువునగలపనుల్ నిలిపి యుద్యోగులు చల్లనిగాలికై చనెడు వేళ
మేడిపండులరీతి మిసమిసలాడు వేశ్యలు వీధివాకిళ్ళ నిలుచు వేళ
దివమునగలపనుల్ దీరిచికొనిసత్పుల్ దివ్వెలుంచుటకుయత్నించు వేళ

గీ॥ జక్కవలుమానసంబుల బొక్కువేళ
బ్రొద్దుక్రుంకుడు నులతల న్ద్రొక్కువేళ
నింపుగులెక్కడు మిన్ను కెంపెక్కువేళ
సెట్టి యింటికిబోయె నా చిగురుబోడి ॥

వ॥ ఇట్టి సమయంబున జయప్రద కోమటింటికివచ్చి ద్వారపాల కులవలన కూలిడబ్బులు గదిలోనున్నట్టు తెలిసికొని ప్రవేశింప నాభటులు తలుపులువేసి రంత జయప్రద దిగులున జెంత గాలివచ్చుట కవకాశముగల పెట్టెయందు ప్రవేశింప నారాయణసెట్టి సంతసమున నరుగుదెంచి పెట్టెతెరవ నుద్యోగింప నావెలంది మనంబున.

ఉ॥ పొట్టకులేక కూలికయిపోయిన మోహముచేత సెట్టి న
న్పట్టదలంప మందసమున న్భయమంది ప్రవేశమైతి గే
ల్వట్టినవాడు హస్తమిడ బక్కునవీడునుగాక యున్యలీ
పెట్టియ నెంతవిప్పినను వీడక క్రొత్తడినైతనేనియుగ్ ॥

వ॥ అంత నధికప్రయత్నంబున బెట్టియ విప్పనెంచి వీడకుండుట కాశ్చర్యమంది బైటికా పెట్టియనుదెచ్చి నూరు గొడ్డళ్ళచే గొట్టించినను రవ్వంతయు లొత్తపడదయ్యె. నంత జయప్రదావరుడు రాగ నీభార్య కూలిగానిపోయి గంటమైనదని చెప్ప నాతండింటికి జని భార్యరాకకై నిరీక్షింపుచుండ నిక్కడ నావెలంది మనంబున.

—♦ నవరోజు—ఆది ♦—

ఎట్టుదాటుదునీయాప , ద । నెవరు దిక్కుగారీపా ! ॥ యె॥
సెట్టినాకేలు । పట్టదలంచిన। పెట్టెలోనదాగి। యిట్టులుంటిగద ॥యె॥

దీనురాలనోయన్న । నాకు । దిక్కెవ్వరు నీకన్న
తానొకటిదలంచిన దైవమొకటి । పూని చేసెనన్న రీతియయ్యె ॥యె॥
వల్లభుడేమనుకొనునో । యే । వైపునాకొలకు జనునో
తల్లియేడ కేగెననుచు బిల్ల । లల్లాడుదు రేమో । యుడుమలు
దుల్లవాదయగల్గిన నియ్యది । కల్లవార్తగాదు బాలాజీహృ
త్ఫుల్ల వారిజరవిక్రృపారసము । చల్లవా గంగాపల్లవా ॥యెం॥

వ. ఇట్లీశ్వరధ్యాన మొనరింపుచుండ నాసెట్టియాపేటికను సం ద్రమున బారవేయించు తలంపులోనుండగ సెట్టి నెచ్చెలికాడగు చం ద్రకేతనుడరుదేర నాతనింగని.

—* బేహాగ్ - రూపకము *—

నా—పెట్టెలోనచిన్నది ప్రవేశమైనది । సొగసున విలువలేనిది । వీడ
గొట్టి దానిగూడ మనసుపుట్టియున్నది ॥పెట్టె॥

చం—పరదారలగూడుట బహు । పాతకంబని । బుధులన । దఱు
చుగావిని । మధుపచికురనుగూడ దలంచితివి కూడదీపని॥పర॥

నా—కూడనిపనికేమి పెట్టె । వీడదుచంద్ర । దీని । గొనియీసంద్ర।
మందు । జూడు పారవైచెదను । నూన్నృతసాంద్ర ॥ కూడ ॥

చం—వినుముకడలిలోనపెట్టె । వేయుటఘనము । గాదు వివిధయత్న
ము । చేసి । యనువునదెలిచి సతివీడు । టదినెఱతనము ॥వి॥

వ. ఇట్లిరువురు సంభాషింపుచుండ జయప్రదవిని సంతసించె నంత.

ఉ. మిన్నను చత్వరంబున దమీసతిరిక్కలపింఛు నూకలన్
బన్నిన వేడివేల్పులుగువాలుపులుంగు గ్రసింపుచుండగా
దన్ను పెరుంగుకూడని మదంబున మేయునటంచు భీతిచే
వెన్నెలరాయడా గగనవీధదొలంగ పయోధిలోబడెన్ ॥

వ. తదనంతరము జయప్రదపేటిక రంధ్రములనుండి గాలి నాకర్షించుచు మున్నత్రిమూర్తి యిచ్చిన యాశీర్వచనమున నాహారముగొనకయే కాలంబుగడుపుచుండ సెట్టి యాశ్చర్యమంది పేటికను వెంటదీసికొని సింహపురమున వర్తకముచేయుచుండ జయప్రద మనంబున.

—* ఝంఝూటి - రూపకము *—

కటకటా నాయదృష్ట । మెటులమారినదో ॥ కట ॥
అటువంటివాని శ్వాసి కో । మటికి జిక్కితి ॥ గట॥

చెలుపునకు నాగువస్థ । జెప్పువారెవరో
యిలంగో, నసే, మనుజు, లిట్టి, యిదుమ, లొందిరి ॥ కట
తెలియగలమె యెప్పటికేది యొనగూడునో
యలబా, లాజీ, వరదు, డగు, హరుడెఱుంగును ॥ కట॥

వ. ఇట్లు జయప్రద చింతింపుచుండె నంత నింటికి భార్యరామింజేసి పురూరవుండు మిక్కిలిపొక్కుచు మనమ్మున:

సీ. పులితోడకయ్యంబు సలిపెదనని పోవ ననునడ్డగించిన నాటిప్రేమ
ఒకట ప్రాణములమీదికిరాగ సహగమన మునకై చూచిననాటి
ప్రేమ । ఇలుదాటునప్డు పుట్టిలుసేరుమాయన ననువీడనని యన్ననాటిప్రేమ । ఆలుబిడ్డలబెంప గూలిసేయుచునున్న ననుజూచి వనరిన
నాటిప్రేమ ।

గీ॥ ఎచ్చటికిబోయె దుర్నీతు లెవతెమప్పె
మమ్మువిడనాడుమంచు నేమగువచెప్పె
బొట్టెలను వీడుటకు మనసెట్టులొప్పె
గుటిలదైవంబు మాప్రాతలిటులద్రిప్పె ॥

వ. ఇట్లు వితర్కింపుచు బిడ్డలనెత్తుకొని నగరంబువిడచి గాయకులమాడ్కి పంచమషడ్జమధ్యమస్థాయింగూయు కోయిల నెమలిపిట్టలుగలిగి

దాతసన్మానించు కట్నంబులగోన నుద్దేశించి తర్కవాదముసేయు తార్కికులచాడ్పున బంధులంగోన నపేక్షందవిలి వాక్కలహముసేయు చిలుకలు మొదలగు నానావిధపక్షిసంకులమునై వెలయు పూవుదోటలను, వర్షకాలంబున గొంతుకబంటి నీటన్మునింగి తపమాచరించు తాపసులకరణి నీటవసియింపుచు దమ్ముసమీపించుమానవుల కన్నులకువిందొనర్చుచు వారిశ్వాసములయందుగల చెడుగాలి నాకర్షించి మంచివాయువునొసంగి యారోగ్యంబిచ్చు కూనవయసుగల పచ్చని వరిచేలను దమ్మునాశ్రయించువారలకు జీవనంబొసంగు ప్రభుచందంబున నిర్మలజీవనంబిచ్చు పెక్కు కాల్వలనుదాటి తల్లియొద్ద సెలవుగొని తండ్రిపాదంబుల నర్చింపవెడలి సమీపించిన తెఱంగునజూపట్టు నానావిధవృక్షజాలంబును జిత్తుగత్రాగి నేలంబడి పొర్లాడు త్రాగుబోతులకైవడి జీలుగుకల్లుద్రావి మత్తెక్కి నేలందొర్లు నెలుగుబంటులును, ఎలుగులదాడికి భయమంది పుట్టలంజేరు చలిచీమలగుంపులును, చీమలకడరి చుట్టును నీరువిడిచి నడుమనిద్రవోవు రేచుకుక్కలును, రేచులు తమ నీటం దడసిన తడియిసుక వాలంబులనెత్తి కన్నులంగొట్టి చంపునని భీతిచే బరుగిడు పెద్దపులులును, పులులం దిలకించి యడరిపారు దుప్పులును, దుప్పులంగని నెట్టన పుట్టలంజేరు పెనుబాములును, పాముల గతి పర్వతశిఖరంబులనుండి భూమికి దిగిబాఱుచు సూర్యరశ్మిచే దళతళయని మెఱయు నీటికాల్వలును, నీటికొలంకులందిగి కూటమిందేలు నేనుంగులును, ఏనుగుల కుంభస్థలముల విదళించి మెదడుమెసవు సింగంబులును గల యటవీప్రదేశంబున బ్రవేశించి యడరి మనంబున.

—* ఝుంఝూటి—ఆదితాళము *—

నాతరమె యీఖగముల । పృథుప । న్నగముల । నగముల నగముల
దాటగ॥ నా॥
భీతివడదె యీయడవినిజూచిన । ధాతకైనవాసితోతకైన॥ నా॥
చాఱలమెకములు వెంటదరుమగా । బాఱుచున్న గొరకపోతులన్॥దరి॥

చేరిబూకరించుకోతులన్ । బహుక్రూరలైన చెంచుగోతులన్గన॥ నా॥
ఇలనాకాశమునంటియున్న చెట్టులనుగాల్చునగ్నిమంటలన్ । బు॥ ట్టల

నుగొట్టు నెలుగుబంటులన్। డొంకలను మేయుచున్న యొంటెలన్గన॥ నా॥
అలబాలాజిన్గొనియాడ బుద్ధి । గలిగిన యేనుంగు గున్నలన్ । కడు ॥

బలిసియున్న కారుదున్నలన్ బా॥ములకిరవైనట్టిపొన్నలన్గన॥ నా॥

వ॥ ఇట్లు భయమంది మెల్లన నడవిసగడచి యిరుగట్టులనుబికిపా
ఱుచున్న యేటిం జూచి పెద్దవాని నొడ్డుననుంచి చిన్నకొమరుని నావల
గట్టునబెట్టి పెద్దవానికై మఱల నీదుకొనివచ్చు సమయంబున గొప్ప
వెల్లువవచ్చి పురూరవుని గొట్టుకొనిపోవుచున్నంత మనంబున.

—* నవరోజు —త్రిపుట *—

కొడుకులారా, యెట్టకేను మీకొనగూడెరా॥ కొ॥
పడతియడవి జేరెననుచుమది । నడలివెదుకవచ్చియిప్పుడో

బుద్ధలారమిమ్మునీయేటికి । బుద్ధిహీనుడనై యర్పించితిని॥ కొ॥
మీతల్లిమనసునే । డేతీరుననున్నదో । గొప్ప ।
యీతగాడననుచు । గర్వము । చేతనొప్పి మిమ్ము న
దీతటముననుంచి నదిలోన । దిగితి బాలితబాలాజీకృప
యేతీరునగలదో నే । నెఱుగజాల నతడుగలడుమీపాల॥ గొ॥

—* మంజరి *—

హెచ్చువిచారముచేత పురూరవుడేట్నడిచనుచుండ
నచ్చటిగొల్లలతనిబయికిదీసి । యాహారమిచ్చుచుండ॥

వ. మనంబున.

సీ. ఇంటికిరాజూచి యిదిగో నాన్నాయని వచ్చి కాళ్ళనుజుట్టువార లెవ రో। అంకంబుపై జేరి యప్పుడప్పుడు ముద్దు పల్కులువినిపించువార లెవరో। చల్లనిగాలికై సాయంతనమున బోవగ వెంబడించెడివార లెవరో। పరదేశమునకు బోవగజూచి కోరినవస్తువు లెమ్మనువార లెవరో।

గీ॥ ఇట్టియానంద మొసగు మిమ్మెట్టిగట్టు
పైవిడిచి యేటబడి గొల్లవానిపట్టు.
చేరితిని బిడ్డలార యేదారితట్టు
చనితిరో కానరాదు మాయునికిగుట్టు

వ. ఇట్లు వితర్కింపుచు.

—* మంజరి *—

మూడుపూట లంబలిదిని గొఱ్ఱెలమూకను మేపుచునొక్క
నాడొకకళ్ళములో మందనాపి నరవిభుడుశయ్యనెక్కి.

వ. నిద్రజెందియుండ దేవపురాధిపునికోటలో దొంగలు కొన్ని నగలెత్తుకొనిపోవ రాజభటులాదొంగలనుబట్టుకొని వారియొద్ద గొంత లంచంబుగొని వారివిడిచి యానగలను మందలోనిద్రించెడి పురూరవుని యొడిలోవేసి యాతనింబట్టుకొని రాజసన్నిధిని నిలుప రాజాతనికొక వత్సరము శిక్షవిధింప నాపురూరవుండు చెఱసాలంబ్రవేసించి నియమించిన పనులొనర్చుచుండె నాతం డనుభవించు బాధలెవ్వియన.

సీ॥ గండపెండరము డాకాలునగలవాడు సంకెలలకుగాళ్ళు చాపవలసె। పచ్చకర్పూరంపుదీపములనుంచెడివాడు చీకటిచెఱసాల జేరవలసె। కుసుమతల్పమున బైకొని నిద్రగొనువాడు గండుచీమలమధ్య బండవలసె। సచివపండితులతో సంచరించెడువాడు వెడగుఖైదీలతోన దవవలసె। అయిదురీతులతిండి నారగించెడువాడు మొక్కజొన్నల

కూడు మెక్కవలసె। విరులతోటలకు నౌకరులనుంచెడివాడు పూపుదోటకునీరు మోవవలసె। పగతుర నెత్తితలల్పగులగొట్టెడివాడు గుండ్రాలముక్కలు గొట్టవలసె। సేద్యకాండ్రవలన సిస్తులగొను వాడు నాగలిమెడతోడలాగవలసె॥

గీ. ప్రభుపురూరవుడొందు నాపన్నికరము
చూచుమానవులకు బహుశోకకరము
అవని విధివ్రాతదాటుట కెవరితరము
అనుభవింపకతీర దయ్యాదియెస్థిరము.

వ॥ ఇట్టి శ్రమనొందుచు మనంబున.

—* ఫీల్వా— ఆదితాళము *—

మేరునగధరా! కృపారసము నామీదజిల్లరాద॥ మే॥
గౌరీహృత్పంజరశాలకుకా! । కరుణయింతలేద॥ మే॥

బంధుజాతులుమాయలనల్లి నాపైనేరముమోపి
కంటకకారాగృహమునముంచిరి గదా సర్వవ్యాపి॥ మే॥
ఏటియొడ్డుననున్న నాబిడ్డ। లెక్కడనేమయిరో
బోటినన్నువిడిచి యేచోటికి। బోయినదోయిసిరో॥ మే॥
శాలాజీహృదయాబ్జభృంగయీ। బాధపడగజాల
నాలస్యముచేయక నన్గావు। మయ్య చర్మచేలా ! మే॥

వ॥ ఇట్లా పురూరవుం డీశ్వరధ్యాన మొనర్చి గష్టము లనుభవింపుచుండ దేవపురాధీశుని పుత్రియగు పుష్పపాంచాలి సంగీత సాహిత్యములయం దధికప్రవీణురాలయి దనకు నీడగు విద్వాంసుని వరింపనెంచి స్వయంవరముచాటించి శృంగారించుకొని చెలిమికత్తియను వెంటబెట్టుకొని రాచేరశ్చేకరుదెంచిన నావెలంది నాలోకించి రాజులు

సీ॥ నీలనీరదవేణి నిరసించుననికోటు గుండీలు వేసఁదుకొనెడివారి। దమ
మోముగాంచిన దన్నివవ్వునటంచు వెలితిమీసలు పెనవెట్టువారి।
గాంతామణికిదాము గనుపట్టమని సంశయించి నెమ్మేనుల నెత్తు
వారి। ముసలివానిగనెంచి మోహింపదనుచు యోచించి పాగా
ల్దోడనుంచువారి।

గీ॥ బట్టచాటునగల నగల్ పైకిదీసి
వెన్నువిఱుచుక కూర్చుండి యున్న వారి
జేరి కనుగొని నవ్వి యాచిగురుబోడి
కిక్కిగా బాడదొడగె బాషాణముగ॥

—* కమాచి—ఆది *—

శంకర శంకర పాపభయంకర॥ శం॥
పంకజచరణమీ। నాంకమదహరణ॥ శం॥
శారదాభ్రశరీర, వార్ధితూ। ణీర, భక్తమందార, హరా॥ శం॥

వ॥ ఇట్లు గానమొనర్చి రాతిని గరగించి వీణను దానిమీాదనుం
చి పయికివచ్చినంత నారాయి యెప్పటివలె ఘనీభవించి వల్లకీదండము
ను బట్టియుంచిన నారాచేపట్టి వచ్చిన నరేంద్రులంగని బిగ్గరగ.

చ॥ స్తనములులేనిపూరుషుడు సంస్తవనీయుడుగాడు పృథ్విలోన్

వ॥ ఇట్లు సమస్యంజదివి కేల నావీణను గనబఱుచుచు.

—• ఝుంఝూటి—రూపకతాళము •—

పుడమిదొరలార ! నుడివినదివినుడి ॥పుడ॥
అడిగినప్రశ్నకు నా। యందలుకమానుడి ॥పుడ॥
గానమొనర్చియీా। గ్రావముగరగింపుడు
పూనిక నీసమస్య సం। పూర్ణముచేయుడి ॥పుడ॥

బాలాజీవరదునిమది । బ్రస్తుతిగావింపుడీ
యీలాగున జేసిననత । డేలిక నాకౌనుజుడీ ॥పుడ॥

గీ॥ నాతియిట్లన భూపతుల్రాతి నెక్కి
గానమొనరింప గ్రావంబు గరగకున్న
జాలసిగ్గువడిరి చెలిసాలనుండి
విడువబడిన జయప్రదా విభుడువచ్చి॥

వ॥ రాతిపైగూర్చుండి శ్రుతిమేళగించి దాళమువేయుచు.

—• క్యాల్ - ఆదితాళము •—

దేవా ! ననునికగావరాదా? ॥దేవా॥
నీవాడనుగద । నెనరుంచరాద ॥దేవా॥
నీ వెలుగనిదెద్దిలేదు భక్తజ । నావనుడవంచు గోవిదులుపల్క
గావిని నిన్నాశ్రయించితిని నను । గారవించి కోరికదీర్చెదవని
భావా, తీతా ! సమస్త । జీవా, ధారుండవీవె
కావ, బీ, బాలా । జీ వినోదకర మనోజహార ॥దేవా॥

వ॥ ఇటులబాడి రాతినిగరగించి వీణ బైకిదీసి పిమ్మట.

చ॥ ధనమధికంబుగల్గినను దచ్చికడల్లనుడై జయించినన్
దనురుచిచేత మన్మథుని దర్పమడంచిన విల్వలేని నూ
తనవసనంబులెన్నియును దాల్చి బడాయిగను న్నవాక్సతీ
స్తనములు లేని పూరుషుడు సంస్తవనీయుడుగాడు పృథ్విలోన్॥

వ॥ ఈరీతిని సమస్యపూర్తిన్ సేయ బుష్పపాంచాలి అధికానంద
ముతో ప్రసూనగంధిని బిలిచి.

—• కాంభోజి - ఆది •—

నేధన్యురాలనైతి । నీరదనిభవేణీ ! శుకవాణి ! యిక ॥నే॥

భూధరజాప్రభుసత్కృపచేనిక
పొలతిమిన్నా ! పాడిశిలసీసుచేసి ప్ర । శ్నలకు త్తరము వ్రాసి । మోద
మలరగనను బెండ్లియాడునట్టి పురుషు । లిలగానరామిజేసి । నే
బలుచింతతోనుండగ బాలిత । బాలాజీకృపనిండగ ।
కులుకులాడి వాడు నా । కోర్కి దీర్చినాడు ॥నే॥

వ॥ ఇట్లానందింపుచుండ

—♦ మంజరి ♦—

చిక్కనె నెత్తురుగానరాని ముఖచిహ్నంబులతో నలుకఁ
తక్కనభూపాలకులు వేచెనిరి దమతెమనివానములకుఁ
గొల్లడు గొత్త్రలబెంచి కసాయికి గొబ్బుననిచ్చినగతిని
పిల్లనుముద్దుగబెంచి చోరునకు బెండిలిసేయగమతిని
తలచినాడుమాప్రభువని నగులందరు రాజును నిందింప
తలమెత్తక యాపువ్వుపాంచాలి తలిదండ్రులు చింతింప॥

వ॥ ఆపువ్వుపాంచాలి వారలజూచి.

—♦ ధన్యాసి - ఆదితాళము ♦—

విలపింపగనేల తండ్రీ నా। విన్నపమాలింపక ముదమెదనింపగ ॥విల॥
తలపగతాకికమెఱుగని। తులువలన్న మాటలు వీ
నులబెట్టినాప్రొమాల నశ్రువులు గందోయిఁ రాల ॥విల॥
నుక్కువమెవ్వనియందు । జిక్కియున్న దోవాని
నెక్కువగనెంచి కాలు । ద్రొక్కుటమెమంచి ॥విల॥
ఎన్నగ సత్కులసంభవు । లన్న ప్రతినదాటుట
కన్న దోసముగలదె రాచె । మిన్న ! సద్గతివలదె ॥విల॥
పరువునష్టమనితోచిన । బరదేశము నావిభునితో
నరిగెదనేడు బాలాజీ ! వరదుడె నాకుదోడు ॥విల॥

గీ॥ వరుడు వెంగలియైన నిర్భాగ్యుడైన
జారుడైన దారులుగొట్టు చోరుడైన
అంధుడైన జూదరులకు బంధుడైన
కాంతలకు భర్తృసేవ మోక్షంపుద్రోవ॥

వ॥ ఇట్లని గాంధర్వంబున గ్రహించి మగనితో సోమపురికిం జని సత్రమున నుండ,

గీ॥ ఆపురాధిపుడీల్గిన నచటిప్రజలు
రాజ్యమేలంగ రాజపుత్రకులు లేమి
కనక కలశంబు బూదండ గరికిసీయ
జవమునవ్వచ్చెనది పుహూరవుని కడకు॥

—♦ మంజరి ♦—

తదుపరికలశజలం బాతని పాదంబులపై బ్రోక్షించి
ముదమునబూలదండనైచి వీపుననిడుకొని యేతెంచి
కొలువునగలగద్దియపైనాతని నిలిపిననానగరమున
గలమానవులాతని దమ యేలికగా గొలిచిరివినయమున

వ॥ అంత నాపురూరవుండు పుష్పపాంచాలింగూడి రాజ్యమేలుచుండ నేటియొడ్డునగల తనబిడ్డలను చెంగియను గొల్లది తీసుకవచ్చి బువ్వబెట్టి మీరెవ్వరన వారలామెం గాంచి.

సీ॥ మాతల్లెవ్వలో యాకమించినయంత మాయమ్మ మాబాబు మరియొకూరు। వచ్చికలిసిచేస మచ్చిదబ్బులు దెచ్చి బువ్వోంది పెత్తి బబ్బుందబెత్తు। మాయమ్మయెల్లాది మాపితికెల్లిపోయిందంచు బాబమమ్మెత్తుకోని। పెద్దానగురియంగ పెద్దచెత్తులకింద నుంచి వల్చుముమానపించివచ్చి
గీ॥ అన్నపల్లకడేయుంచి నన్ను బత్తి
యేతబడినన్ను గత్తుపై నెత్తిబాబు

కొత్తకొనిపోయె నీవుమమ్మెత్తిదెచ్చి
బువ్వబెత్తుచునుంటివి యవ్వమాకు॥

వ॥ ఇట్లన జింతించి వారలబెంచి పెద్దవారలజేసి విద్యలన్ను గఱపించె నంత సింహళదేశమునకు వర్తకనిమిత్తమై వెళ్ళిన ననకోటి నారాయణునియొద్దనున్న పేటికలోగల జయప్రద మనంబున.

సీ॥ పనిజేయుటకు బోవమిది సాటికూలివాండ్రెదలలో నేమని యెంచి నారో। తరుణీవియోగ సాగరమగ్నుడైన నాదయితు నెవ్వార లో దార్చినారో। తనయుల విడిచిపోయినదంచు నా పొగ్గువారలు నన్నెంత దూరినారో। గడియనన్విడువని బుడుతలు మాయమ్మ యేదీయనుచు నెంత యేడ్చినారో।

గీ॥ ఎఱుగ నీకష్టమేరికి నిడిలిముండు
పతికి నాదురవస్థలెవ్వారలిందు
జెప్పెదరు బాధనేనెట్లు తప్పుకొందు
వేలికను చిన్నబిడ్డల నెపుడుగందు॥

వ॥ ఇట్లు వితర్కింపుచు నీశ్వరునిఘూర్చి మనంబున.

—* పీల్వా - మిశ్రగతి. *—

నగజాప్రియా! నన్ను శాయ। దగదుదయ। దలపుమయ్య ॥నగ॥
నగచాపా! నాగకలాపా! నాయాప, దలడప, రా ॥నగ॥
అనయమునీపద! వనజములనామెద
నునిచివేడితిగద। ననునికనేలరాద ॥ నగ ॥
దా, మోదరనుతపాదా! క్రూరత్రిపురదా, నవమదవి
దా, రణ! బాలాజీదా, పావన విపద, భ్రినిమునింగితి గ
దా, యికనిద,య నావిూద, బరపిబిడ్డలను మఱినాద, యితుని, మో
ద, మునగలిపిద, యానిధిబాధ, లడపగరాద, యో ॥నగ॥

వ. ఇట్లు ప్రార్థింపుచు నిష్ఠుగో_క్రిని.

సీ॥ నీనాతిగుఱ్ఱంబు నీపుత్రకునిగన్న నురికివేచంపునం చొక్క-చింత । నీ
కూనతురగముఁ నీనగల్గన్నచోనొక్కట గ్రమింగునం చొక్కచింత ।
నీగిత్తతత్తడిఁ నీపొలంతి హుసూయిచక్కాడునంచు నింకొక్క-చిం
త నీభూషణమ్ములనీ కుమారుని తేజి యుక్క డగించునం చొక్క-
చింత ।

గీ॥ అన్నివంతలచే నగమయ్యెదనుపు
మగతనంబెన్న నగమె నిందగిలియున్న
ఆపదలబాపు కొనజాలనైతివీవు
నాయుడుమలెట్లు పాపెదు నాగభూప॥

—* బేహాగ్ - ఆదితాళము *—

దేవా! ననుగావవేగరావా? యుభవా! యూ ॥ దే॥
నీవేదిక్కని । నెఱనమ్మియుంటిని
పావనచరితా! నా । పైనింతపంతమూన
తగునా? జితమీన, కేతనా! యఘునా, శా!
బాలాజిదాసావనా! భక్తమయూరఘనా!
యేలరా? యింతకోప । మిదియింతయు నాపాప
మీతాపములనాప, రాదాకృప, నగజాపా! ॥ దే॥

సీ॥ నివసించుటకుగొంప నీకులేమినిసతిన్మొచు గుబ్బలిమీద నుంచి
తీవు । పెనుజక్కలేక ముమ్మొనవాలునీకేల నిడికొని గిత్తను నె
క్కితీవు । మొలనుగట్టుటకు బట్టలులేకయే ప్రబమోడమున నేనుగు
తోలు దాల్చితీవు । తినుట కన్నములేక ననటచేగ్గపుశిఖుంచి చేబు
ఱ్ఱబట్టి యాచించితీవు ।

గీ॥ బూచులకుఱేడబూఁడిద బూయువాడ
మెట్టవిలుకాడ తెలిరాతిపట్టిజోడ
చిందులకుదంట కాటిలోనుందువంట
ఇట్టి బీదవు నన్నెట్టు లేలగలవు ॥

వ. ఇట్లు వ్యాజస్తుతిసేయుచున్నతఱి నయిదు పొగయోడలు తుపానువలన మునిగినవని వార్తరాగ నావైశ్యశిఖామణి విని

ఉ॥ ప్రాకటపోతపంచకము వ్రక్కలువారుట లాలకింపగా
వేకువచందమామగతి వెల్గు మొగంబల తస్మితేకుపై
సోకిన నీటిబొట్టుగతి జొప్పునొందుమనంబు భీతద
ర్వీకరముగ్ హసించునడ వెంగలిమాటలుగ్గతె సెట్టికిన్ ॥

వ. ఇట్లు భయభ్రాంతుండై యింటికిరాగ నప్పులవారు కొందరు బాకీలగురించి దావాలు తెచ్చి జప్తులుచేయించి యింటంగల జయప్రదతోనున్న పేటికతోసహా వస్తువులన్నియుం దెచ్చి కోటయెదుట నుంచి వేలమువేయుటకు జాటింప బురూరవతనయులును మఱికొందరు గేస్తులునురాగ వస్తువులన్నియు వేలము వేసి జయప్రదయున్న పెట్టెతెరువనారంభించి రాకుండుట కాశ్చర్యమంది పురూరవుండు వచ్చి పేటికపై హస్తమిడ మూత తటాలునపీడ నందుండి జయప్రద వెడలి సిగ్గున మేడకేగుచున్నంత జూడవచ్చిన పురూరవనందనులుచూచి

(పురూరవతనయుల సంభాషణ)

—* బారువ - రూపకము *—

చి—క్రన్ననవామేడకు జను । చున్న చిన్నది
అన్నా ! మనతల్లిరీతి ! నగపడుచున్నది
పె—అనుజా! యిటువంటిమాట । లాడబోకురా ।
మనయవస్థగన్న నరుల । కును జిరాకురా
చి—కాదుకాదు నిశ్చయమే । కనుగూందాని
సోదర, నామాటనిజము । గాదంటివేసి
పె—మనుజులబోలిన మనుజులు । మహిలోనుందురు
జనులువిన్న వెంగలులని । మనలనందురు
చి—దాన శాలాంజీవరదునిఁ । దయయున్న నేడు
నీసందియుంబుదీరు । నిముసముచూడు ॥

వ. ఇట్లిరువు రనుకొనుచుండ బురూరవుండువిని మీరెవ్వరిట్లు సంభాషించుటకు గారణంబేమన వారలాతనిజూచి.

చ॥ పగతులు కోటగల్గొ నొకపట్నము జేరి వసింపుచుండగా
వగచి మదీయమాత యెటువైపునబోయెనొ తండ్రి యేటిలో
డిగి మృతినొందె గట్టుపయిదీనతనుండగ గొల్లచెంగి మా
మొగముల జూచిజాలిపడి బువ్వనొసంగుచునున్నదో నృపా॥

వ. ఇట్లన గొమరులని యానందమున గౌగలించుకొని.

*— కమాచి - ఆది *—

తనయులారకనన్ బ్రమ । దంబనుసంద్రమునన్
మునిగినట్టులయ్యెను నాకిప్పుడు । ముద్దులనొసగుడికన్ ॥ దన॥
ననువిడిచినది మొదల్గ నాసకురాని బాధ
లనుభవించియుందురు మీరలిప్పు । డాపుశికంగలతల్ ॥తన॥
వినుడీ మీతల్లిన్గను । గొననపేక్షయున్నన్
క్షణమిచ్చట నిలువుడు జరిగిన సం । గతులిక దేటపడున్ ॥దన॥
బాలాజీవరదున్నమ్మిన । వారలు గట్టిదుమన్
దూలినప్పటికి లాభముగందురు । తుదసత్యవతీనన్ ॥దన॥

వ. ఇట్లని బిడ్డలముద్దువెట్టి లోనికిజేన జయప్రద మగనితో.

—♦ పూరికల్యాణి. - ఆది ♦—

కౌగిలింపుమొక్కసారి పైనం । గతిదెల్పెదనో ప్రాణనాథ! ॥కౌ॥
జాగుసేయనేల? బుధ । జననుతగుణశీల! నృపాలా ॥కౌ॥
ఎన్నినోములను నోచితినో మిము । జిన్నిబిడ్డలనెడబాసి మఱల
నిన్నిదినములకు రాకాకైరవ । హితోపమంబగు మీమొగముగంటి
నెన్నరానిబాధ । బడితినేమందునునాథ!
యున్నదియున్నట్టుల మీకునిపుడు
విన్నవించుకొందు, ముందు ॥గా॥

కూలిడబ్బులను గొనుటకు నేనా । కోమటియింటికి జననాతడునా
కేలుకట్టవచ్చిననా వ్రతంబు । గోలుపోవునను భయముచే జ
టాలునసీపేటి । కలోన । డాగిప్రతినవట్టి
.బాలాజీవరముని కృపచేనింత
కాలమువుచ్చితిని, వచ్చితిని ॥గొ॥

వ॥ ఇట్లన విని పురూరవుం డల్కంగొనివచ్చి సెట్టి నాలోకించి.

ఉ॥ ఓరిదురాత్మ; పాపమున కోడక నాసతిసాధుశీల, నె
వ్వారు భరింపరానిపలుబాములబెట్టితివింక జూడుమ
జ్జారి దివేంద్ర దేవవిభులడ్డమువచ్చినగాని నిన్ను నా
క్రూరనిశాతఖడ్గమున గూల్పకమానను వైశ్యపాంసనా॥

వ॥ అని కరవాలంబుదీయఁ గోమటి రాజుపాదంబులపై నెరగి.

—• తోడి—రూపకము •—

అపరాధినైతిని క్షమింపు । నృపకులావతంస ॥ య ॥
విపరీతపు బుద్ధిపుట్టి । యీగతిగావించితి ॥ నప॥
ఆసతీమణినిబాధ । లమితముగాబెట్టిన
దోసముచే ద్రవ్యముచెడి । తుదకు దరిద్రుండనైతి ।
నీశిక్షయేచాలు । విడచిన నిదివదివేలు
గా సంతోషింతు బా । లాజిని స్మరియింతు ॥ నప ॥

వ. ఇట్లని శరణుసొచ్చిన దయాళుడై విడిచిన రాజు కనికరంబునకు నచ్చటివారలు సంతసించిరి. పిమ్మట భార్యయు బిడ్డలు దాను కలిసికొని పుష్పపాంచాలి తండ్రినిరావించి జరిగిన వృత్తాంతం బెఱింగింప పురూరవుండొందిన యిడుములకు వంతనొంది యల్లుడైనందుకు సంతసించె నంత బురూరవుని గాపాడిన గొల్లలరావించి తగు ధనంబిచ్చి పంపి చెంగిని రావించి యడుగ నామె భూవిభునితో.

సీ॥ వీటిగట్టునజేరి యేడ్చుచుబిడ్డల ప్రేమతోడుతదెచ్చి పెంచినాను। పి
ల్లల వృత్తాంతమెల్ల దెల్పిన నాలకించి నేగడువిచారించినాను। గో
ప్పవారగుట వారికులవృత్తులెల్ల గావింపబూనిన మానిపించినాను।
సంగీతసాహిత్యసంపూర్ణునొద్ద నొప్పించి విద్యలను నేర్పించినాను।
గీ. నేలములజూడ నాజ్ఞ నీబాలురెంతొ
ప్రేమనడుగంగ నంగీకరించినాను
చిరుతలిట మర్మయంబేమి చేసినాడొ
తప్పులున్న క్షమింపుమో ధరణినాధ॥

వ. ఇట్లు విన్నవింప సంతసించి కోరినవిత్తం బావల్లవపల్లవోష్ఠి
కొసంగి సెలవిచ్చిరంత పుష్పపాంచాలి తలిదండ్రులగు భారతనిశ్శంకులు
తమ యింటి కల్లునిదోడ్కొనిపోయి వీందొనర్చిరి పిమ్మట పురూరవ్వం
డు మరల దండెత్తి యింద్రపురంబు ముట్టడించి పురం బాక్రమించుకొని
యెప్పటిరీతి బ్రజాపాలనంబుసేయుచు శ్రీసింహాచలముమొదలగు ననేక
దేవాలయములుగట్టించి కాలము ద్రోయుచుండ నాజయప్రదాపురూర
వుల ప్రపత్తికిమెచ్చి కరకంఠుడువచ్చి

ఉ. ఓ వనితాశిరోమణి పయోజదళాంబక నీసతీత్వముల్
శ్రీవిభుడైన వర్ణనము సేయగజాలడు నేడు నీయభీ
ష్టావళినిత్తు గోరుము ప్రియంబున సందియమొందనేల నే
బోవలయుజ్ఞమాద్రికిని బూరువరత్నరదా! జయప్రదా।

వ. ఇట్లు శంకరుండడుగ ముదమంది

—♦ ఆనందభైరవి—రూపకము ♦—

పరమేశ్వర నీస్వరూ। పముగని ధన్యులమయితిమి॥ పర॥
కలవుదీరెనింక దయా। కర గజదానవహరా! పర॥
దేవతలైనను నీమాయ। దెలియలేరు మృగధరా!
మావశమాకనుగొన గను। మా హృదబ్జబంభరా! పర॥
ఇందుధరా! సుఖదుఃఖము। లింనుబొందితిమి చిదా
నందపదవి। నొసంగుమ। నాధనాధుడవుగదా! పర

పాలితబాలాజీదాస । భక్తజనాధినిరాస
ఫాలాక్షా ! వ్యోమకేశ ! పాపతిమిరదినేశా ! పర॥

వ. ఇట్లనుచు శంకరుం డభయంబిచ్చి పురూరవుని విలోకించి నీయభిప్రాయ మెఱిగింపుమన పురూరవుండు ప్రణమిల్లి.

సీ. లోకనాటకశాలలో భవదాజ్ఞచే వేవేల వేషములేసినాడ । వేసిన ప్పటినుండి విపులమాయాజాలమనియెడి తెరమధ్య నమరినాడ । అమరినర్తనశాస్త్రమాద్యంతమారసి నయగతి నటనంబొనర్చినాడ । నటనంబొనర్చి యీనాటకగ్రంథము ల్వివిధమార్గముల విన్పించినాడ।
గీ. అయ్య నేవినిపించిన దద్దియెల్ల
నింపుగానున్న నీవు నా కీయదగిన
ఫలమొసంగుము సంతుష్టి గలుగకున్న
వేషములు మానిపింపుమో విశ్వనాథ ॥

వ. ఇట్లన చక్రవర్తి యుక్తికి ముదమంది కొంతకాల మీరాజ్యభారము వహింపుడు. పిదప మా నివాసమునకు రాగలరని యానతి నొసంగి చనియె నంత నావధూవరులు కొంతగాలము రాజ్యంబేలి తుద జిదానందపదవి నొందిరి. కావున సత్యవంతుల కాపదలువచ్చినను తుద మేలొంది స్థిరయశంబు సంపాదింతురు.

—* సమాప్తము *—

మధ్యమావతి—ఆదితాళము.

జయజయహారతి । స్మరమదభంగా !
ప్రియమున నిదిగొను । వృషభతురంగా ! జయ॥
హిమనగజా హృ । త్కమలపతంగ !
అమరవందితపద । యద్భినిషంగా ! జయ॥
బాలాజీదాసావన పావ । పవనభుజంగ !
బాలిశాసురమృ । గాలసారంగా ! జయ॥

శ్రీ వేమన గ్రంథాలయము,
చేబ్రోలు.

ప్రకటన.

ఈ క్రింది పుస్తకములు [illegible] కావలసినవారు [illegible] అని వ్రాసిన వచ్చును.

1	భక్త్యాంగద లేక ఏకాదశీ మాహాత్మ్యము	రు. 0-8-0
2	నలచరిత్ర	0-6-0
3	సీతాకల్యాణము	0-6-0
4	ప్రహ్లాదచరిత్ర	0-6-0
5	[illegible]రామవిజయము లేక హరిశ్చంద్ర	0-6-0
6	జయద్రథ లేక ప్రభావ[illegible]	0-6-0
7	గయోపాఖ్యానము	0-6-0
8	ద్రౌపదీమానసంరక్షణము	0-4-0
9	[illegible] చరిత్రము	0-4-0
10	దమయంతీవిజయము	0-8-0
11	పురందరదాసుచరిత్ర	0-4-0
12	[illegible] పద్యములు	0-4-0
13	[illegible] మొదటి భాగము పద్యములు	0-4-0
14	[illegible] 2 భాగము కీర్తనలు	0-4-0
15	[illegible]ఉపాఖ్యానము	0-6-0
16	రామదాసుచరిత్ర. శ్రీ [illegible]గారి రచితము.	0-6-0
17	[illegible] పద్యములు బులుసు పాపయ్యశాస్త్రి విరచితము.	0-4-0
18	[illegible] నాటకము	0-12-0
19	[illegible] చరిత్ర నాటకము. [illegible] గారి విరచితము	0-6-0

శ్రీ పురందరదాసు చరిత్రము.

హరికథ

బీ. బాలాజీదాస ప్రణీతము.

ప్రకటనకర్త

బీ. బాలాజీదాసుడు.

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు

బి. కే. స్వామిచే

ముద్రింపబడియె.

మొదటి కూర్పు: 500 ప్రతులు.

1917

Registered Copy-right.

Price 0-4-0. వెల రూ 0-4-0.

II

ఓం.

శ్రీ పురందరదాసుచరిత్రము.

హరికథ

బీ. బాలాజీదాస ప్రణీతము.

ప్రకటనకర్త

బీ. బాలాజీదాసుఁడు.

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు

బి. కే. స్వామిచే

ముద్రింపఁబడియె.

మొదటి కూర్పు: 500 ప్రతులు.

1917

Registered Copy-right.

Price 0-4-0. వెల రూ **0-4-0.**

ప్రకటన.

ఇందు గల పుస్తకములు వలయువారు విశాఖపట్టణంజిల్లా అనకాపల్లి బీ. బాలాజీదాసు అండు కో., అని వ్రాసిన వచ్చును.

1	గయోపాఖ్యానము	రు. 0-6-0
2	ప్రియంవదాచరిత్రము	0-6-0
3	జయప్రద లేక పురూరవ	0-6-0
4	త్రిశంకువిజయము లేక హరిశ్చంద్ర	0-6-0
5	నలచరిత్రము	0-6-0
6	సీతాకల్యాణము	0-6-0
7	రుక్మాంగద లేక యేకాదశీ మాహాత్మ్యము	0-8-0
8	ద్రౌపదీమానరక్షణము	0-4-0
9	దయాకరవిజయము	0-8-0
10	సూరదాసుచరిత్రము	0-4-0
11	పురందరదాసుచరిత్రము	0-4-0
12	కర్ణానందదాయిని పద్యములు	0-4-0
13	హరికథేతిహాసమంజరి. మొదటిభాగం (పద్యములు)	0-4-0
14	డిటో 2 భాగం (కీర్తనలు)	0-4-0
15	కుచేలోపాఖ్యానము	0-6-0
16	రామదాసుచరిత్ర. చల్లా రామలింగయ్యగారి విరచితము	0-4-0
17	భామినీవిలాసము (పద్యములు) బులుసు పాపయ్య శాస్త్రి విరచితము.	0-4-0
18	వసంతయామినీస్వప్నము (నాటకము) డిటో	0-12-0

ఓం.

శ్రీపురందరదాసు చరిత్రము.

కం॥ స్థిరుఁడెవ్వఁడు కార్యత్రయ
కరుఁడెవ్వఁడు భక్తకోటి కలుషములడఁపన్
గురుఁడెవ్వం డీప్రకృతికి
బరుఁడెవ్వం డట్టివాని భావింతు నెదన్॥

గురుస్తుతి.

కం॥ తగవాంధ్రభాష గఱపిన
తగవరిపొట్ల్యూరు కులసుధావార్థి విధుం
డగు వెంకటసామి మదీ
యగురుని మదిలోఁ దలంతు ననవరతంబున్॥

కవి వంశావళి

సీ॥ ఫలసస్యవృద్ధి సద్వ్యాపారములచేత మను అన్కపల్లి గ్రామనిలయుం
డ । గురుభరద్వాజ సగోత్రప్రపావన ప్రభుఁడు లక్ష్మణదాస పౌత్ర
కుండ । రహిమీఱ కేశవ రామాఖ్యునకు గన్నమాంబకు నేద్వితీ
యాత్మజుండ । విశ్రుతగానప్రవీణుఁడౌ బాలాప్రసాదుగారికి నేసహో
దరుండ ।
గీ॥ శైలజాహృదబ్జ భాస్కరకటాక్ష
దీక్షణప్రాప్తగాన కవిత్వయుతుఁడ

శ్రీరమేశ కథాబోధనారతుండ
అరయ బాలాజిదాస నామాంకితుండ॥

కథా ప్రారంభము.

కం॥ వరభీమానదిదరి పం
డరిపురిలో మాధ్వకులమునఁ బొడమి పురం
దరుడను నామంబున నొ
క్కరుఁడు వశిగ్స్వామి తాఁ డగ్రగణ్యుఁ డనుండెన్॥

సీ॥ వెక్కసముగ భాగ్యసంపదగలదని - పెద్దలఁదూఁచుచునుండు
నిక్కువలయముఁ గల లుబ్ధులలో - నితండే జ్యేష్ఠుండు
ఆతనిధర్మపత్ని లక్ష్మీబాయి - యందముకనులకు విందు
ప్రీతుభక్తిసతియైన దీపికవలె - రాజు సద్గుణములంద.

కం॥ పనులందు దాసి, రూపం
బున సిరి, మంత్రమున మంత్రి, భోజనమిడుచో
జనయిత్రి, శాంతిధరణి, శ
యనమున నలరంభ గణికులాంగనయున్నన్॥

కం॥ పెనిమిటికిం గలసౌఖ్యం
బునకున్నెలలేదు; కాకపోయిన విషమే
యనదగు నిలక్ష్మిబా
యి నయగుణగణమ్ము లెన్న నేరితరంబా॥

తే॥ ఇతనిపుత్రికారత్నము రుక్మిణి - యెన్నదగిన గుణశీల
రతనంపు బొమ్మయనదగు సౌందర్య - మున సంశయంబేల
సకలహితులతో కిష్కింధకు ను - త్సాహంబున నేతెంచి
యొకవటువునకుం దనపుత్రికనిచ్చి - యుద్వాహంబొనరించి॥

వ. వ్యాపారము సేయుచు బూటపూటకు భోజనసామాగ్రి ఇం టికి బంపుచు దక్కిన ద్రవ్యమంతయు ధనయాధీనముగా నిడికొని కాల ము ద్రోయుచు.

కం॥ మఱువసాధువులకు బెట్టుటని యను - మానంబున విభుడొక్క
నగయైనను చేయించలేను మా - నవతికి ముక్కరదక్క॥

వ॥ లక్ష్మీబాయి పరమేశ్వర స్మరణకన్న తక్కినవగలు విలువ గలవి కావనియెంచి సంసారమొనరించుచు నొకదినంబున భర్త నాలో కించి.

చ॥ చేకుప్రన జెప్పబూనితిని సామి వినుండిదె నాగువిన్నపం
బును మనకున్ రమాప్రియుడు పూర్ణముగా ధనమిచ్చినాడు స
జ్జనులను బీదవారలను సత్కృప నెప్పుడు సత్కరించుమన్
మనిసదె ధన్యజీవనము మానవుడై జనియించినందుకున్॥

వ. ఇట్లన పురందరుండు విని.

బేహాగ్ - రూపకము.

చెలీ! యిటువంటిమాట వ చింపబోకుమా ॥చెలీ॥
అలధనము గూర్చుటండు - గలకష్టమెఱుంగవో ॥చెలీ॥
ధనమూలమిదం జగ । త్తనుచు బుధులన
వినమెలోకమునకు - విత్తంబె ముఖ్యమునుమా ॥చెలీ॥
బాలాజీదాసులకైన ద్రవ్య - వాంఛపోవుగ
నాలుగంటి! మనమెంతటి - వారము చెప్పుమునె ॥చెలీ॥

కం॥ ఏనరునకు విత్తముగల
దానరుడు కులీను డఘడు దాన్య డతండే
ధీనిధి ధన్యుడు నేర్పరి
నానాగుణగణము కాంచనంబున నిలుచున్॥

వ. అను సుభాషితము వినలేదా? కావున నింతటినుండి యిట్టి మాట లెన్నండును నాచెవిని బెట్టవని నానమ్మక, మన, నావెలంతి చెప్పిన లాభములేదని యూరకుండె; నంత నొక్కనాడు పాండురినాథుండు వృద్ధబ్రాహ్మణ వేషధారియై యొక్కవటువును వెంటబెట్టికొనివచ్చి పురందరుని సమీపించి.

తొ॥ తనయునకుం బెండ్లిసేయవచ్చితి - దాతవీవనుచునమ్మి
ఘనకార్యంబిది ద్రవ్యంబిడి వ - చ్చిన పుణ్యము చేకొమ్మి॥

వ. ఇట్లు యాచింప నాబ్రాహ్మణుని పురుందరుం డాలోకించి.

కమాచి - త్రిశ్రగతి.

లేర నీవువగలను సేసి - అగుడు పదరా పో ॥లేర॥
పారుడవని క్షమించితి - పాపికోపము హెచ్చెను చెచ్చర. ॥లేర॥
తిట్టకనినుబొమ్మనుకే - త్తిత్తిరాక లనుకొనుమా
కొట్టకపొమ్మనుటనె పది - కోట్లురాక లనుకొనుమా ॥లేర॥
అల్ల బాలాజిబ్రోవగలం - డనుచు నాగడమాడుచుంటి
వల్లనల్లనబోవకున్న - నర్ధచంద్రప్రయోగము కాగల ॥లేర॥

వ. ఇట్లు కఠినముగా బలుక, లాభములేదని తలంచి పారంగ చ్చోటువీడి లక్ష్మీబాయిని సమీపించి.

ఆనందభైరవి - ఆదితాళము.

అమ్మా! మాయమ్మా! ముద్దుగుమ్మా! ముద్దుగుమ్మా! పుత్తడిబొమ్మా!
కొమ్మా! జగన్నాథుడని - కోవిదులందరు నన్నందురు ॥రమ్మా॥
తనయునకు పెండ్లిసేయ - దలచితి బీదవాడ
ధనసహాయ్యముజేసి । తత్పుణ్యమ్మునుగైకొను ॥మమ్మా॥
దయబూని బీ. బాలాజీ - దాసునేలిన లక్ష్మి
ప్రియుడు చిరసుఖము ని - శ్చయముగ నొసంగు ॥నమ్మా॥

వ. అని పాడుచు సవినయుఁడై

చ॥ అనుగగ నావెలంది, సుగుణాకర! నాపతి బీదవారికె
న్నఁడు కిలనైన బెట్టఁడు; సనాతనుఁడాతనికిట్టి బుద్ధులె
వ్వఁడు దొలగించునో తెలియఁబోదు, మఱేమియులేదు చూడు మా
తను తెగుబత్తెముంపు తనదాసులచేతను పూటపూటకున్॥

వ. ఇట్లని పాడుచుండ మాధ్వికవాశి నాలోకించి.

తో॥ రొక్కమేమియును లేదనుచుంటివి - రోలంబాలక నమ్ము
ముక్కరనొసగితివేని కాగలదు - పుత్రునికల్యాణమ్ము
అన నీయుంగరమీగొసంగుటకు - నాటంకమేమిలేదు
విను డీగ్రామమ్ములోన దీనిని - విక్రయింపంగరాదు
నావిన్నపంబు మన్నింపుమని - నమ్మితినిదె కైకొనుము
వేవేచని మీగ్రామమ్ములోన - విక్రయమును సేసికొనుము॥

వ. అని చేతికీయన నాబ్రాహ్మణుండా నాసామణిని దీసికొని క్రన్నన పురందరుని సమీపించి.

కామాచి - త్రిశ్రగతి.

సాటిలేనికోపమూని - ధాటిజూపితివి ॥ సాటి ॥
మాటలుండుగాని కాకి - మానవు మంచికార్యములు ॥ సాటి ॥
నెలకు నూటికినాల్గువృద్ధి - నిర్ణయింపుచు
నలువందలనొసగి ప్రతిగ - నాసామణి నిడికొనుడు ॥ సాటి ॥
అగ్రజాతిపురుషరత్న - మయ్యాదీనికి స
మగ్రముగావిడిపింతు జు - మాస్వల్పకాలములో ॥ సాటి ॥
దారిసిబోవుచున్న నా - దైన్యముజూచి సత్కృ
పారసమున నిచ్చె నొక్క - బాలాక్షిధ కృపాలు ॥ సాటి ॥

వ. ఇట్లనుగ మంచిదియని పురందరుండా ముక్కర దీసికొని చూచి తన భార్య నాసికయందున్న దానివలెనున్నదని యనుమానించి యింటికివెళ్లి సొమ్ము తెచ్చెదనని ముసలిజన్నిగట్టాను తన మంగడియం దుండుమని నియమించి తనసేవకులకాపుంచి తానింటికేగి భార్యను జూచి నీముక్కరయేమ్మని యడుగ నావెలంది లోనడరి లోపలకునేగి మానమ్మున.

సలావ - రూపకము.

ఇకనేమిసేయుదాననో - శుకవాహజనక! సతిసనక! || యిక ||
వికసితకమలనేత్ర - విమలగాత్ర విరాట్పత్ర || యిక ||
అనుమానమునొంది నా - యజమానుడు నేడు
నను ముక్కరడెమ్మనుచు - కినుకబూని నా || యిక ||
మోసముగాశించె నల్ల - ముసలి బ్రాహ్మణుండు
నాసొమ్మునిచ్చగైకొని - నా నాధునకిచ్చియుండు || యిక ||
నగదెమ్మని యడుగగను - న్నదంటిసామి
దిగులుమాను నుపాయమూ - గ్రిహో చూపవేమి || యిక ||
జాలమైనచో మగండు - చాలకోపగించు
శాలాజీవరదా! నా - పలుకులనాలించు || యిక ||

వ. ఇట్లు దేవుని బ్రార్థించుచున్నతఱి పురందరుండు కోపమ్మున.

తే|| చానా! జాలంబేచేసెదవు - నయ్యన ముక్కరనమ్ము
దానిని జూపకయున్న నిప్పుడే - దండనచేసెద నమ్మ.

వ. ఇట్లనగ కోపమున సమీపమున నాసతీతిలకము.

తే|| జలఘటమున బెట్టినాననుచు హ - స్తపద్మమిడెనకాంత
జలజదళాక్షుని కరుణచేత నా-సామణి దొరికినయంత.

సీ|| సఖునిచే నిడనతనుసంశయము మాంపి

చేతగలనగ దీనితో జేర్చిచూడ
రెండునేకమై యొకటిగానుండునంత
వింతగొనిచూడ జ్ఞానమావిర్భవించె॥

వ. అంత నార్జించిన ద్రవ్యమును సుజనసత్కారంబుచేయుచు భక్తపరాయణుండై తీర్థాటనంబు సేయ నుద్యోగించి మనమ్మున.

కాఫి - మిశ్రగతి.

రారనమ్మినారా నన్నావరవేగ మానర! ॥ రార ॥
ధారాధరనిభదేహా - మారుతభుగ్వైరివాహా ॥ రార ॥
సామజావనుడనని - ప్రేమను వేడితిని
సామి; దయనామీ, దరాదేమి, భృతభూమీవేగ ॥ రార ॥
న్యాయమ నన్ను విడ - నాడు తులసీదాసుడ
బాయ, కశ్రమేయా, నాకిభయ, మియ్యరయమున ॥ రార ॥
దాసబాలాంబర - దాయక చామీకర
వాసా! నిజదాసా, ధనిరాస, కమలాస, చివ ॥ రార ॥

వ. ఇట్లు పాడింబాడుచు దాసుండు యాత్రలకరుగ నింతలో కిష్కింధలో నత్తవారింట రుక్మిణి ప్రథమ రజస్వలగాగ వారలు శుభవార్తనంప వచ్చిన వారండు లక్ష్మీబాయి నవలోకించి కుశలవార్తవిన్న వింప నామెవిని కడుసంతసించి దాసుగారు యాత్రలకు నరిగినారని పలుక నామెనుగాంచి వారు వచ్చినతోడనే రావలసినదని.

ఉ॥ చెప్పి వసుంధరామరుడు చెచ్చెరనింటికిబోవ కేశవుం
డప్పుడు దాసువేషమున నప్పురికిం జనుదెంచి యుత్సవం
బొప్పుగ జేసి యందరకు నూత్నవస్త్రవిభూషణంబులన్
గప్పురపున్ విడెంబులను కానుకలొసంగి యథేచ్ఛ నేగినన్॥

తో॥ అంత కొన్నినాళ్లకు పురందరుం - డావీటికి జనగాంచి
కొంతమంది భక్తాగ్రసరుసం - గొనియాడగ నూహించి

వారిజాక్షు డీ గతిగావించెను - పరులుగారని తలంచి
పారుడు పండరికివచ్చి సంత - ర్పణముగావింప నెంచి॥

వ. తగునేర్పాటులు గావించి నెయ్యిచాలమిని అప్పరాయండను శిష్యు నాగడికింబంప నాతండేగి నేతిపాత్రను బట్టికొనివచ్చునెడ శ్రీహరి మార్గమధ్యంబున హస్సింటుమెట్టు కల్పించి యొక్కఅణా సుంకమిమ్మనియడుగ నాతండు లేదనిన మరలనేగి సుంకమీయవలసిన డబ్బులు తీసికొనిరమ్మనన నాయప్పరాయండు ఘృతపాత్ర నచ్చటనుంచి డబ్బులకై వర్తకునియొద్దకుబోవ నాదేవుండప్పరాయని వేషంబున.

చ॥ హరి ఘృతపాత్ర నెత్తికొనియచ్చటికింగొనిపోయి యిచ్చినన్
సరగునదానిదీసి ద్విజసంతతి హస్తపుటంబుల న్పురం
దరు డిడినంత భోక్తలు యథావిధిగా భుజియించితృప్తులై
స్థిరసుఖమబ్బుగాక యనిదీవనలిచ్చుచు నేగిరిండ్లకున్॥

వ. అంత బురందరుని శిష్యుండగు అప్పరాయనిం జూచి

హిం - తోడి - త్రిశ్రగతి.

అప్పరావ్ జలముదెమ్మా - హస్తముల్గడగవలె ॥ నప్పు ॥
తెప్పుననంగవస్త్రమ్మా - దెమ్మా చేతుల్తుడుచుకొన ॥ నప్పు ॥

చ॥ అనవిని యప్పరాయడురయంబున దేశికు కేలుదమ్మిపై
వనమును బోయుచుండనది పైబడ దాసుడు కోపగించి యా
తనితలమీద మొట్టిడిన దామరసాక్షుడు "వచ్చినందు కీ
యనుభవమయ్యె"నంచు మదినల్కవహించి పురందరాకృతిన్॥

వ. నాటిరాత్రి దేవాలయంబునంగల స్వర్ణకంకణము దీసికొని కలవాణియను వేశ్యాంగనయింటికి నేగిదానిజూచి.

బేహాగ్ - త్రిశ్రగతి.

వాణీ యిటుగనుమా నా - పల్కులు వినుమా కల ॥ వాణీ ॥

జాణలలో జాణవని - సరసములాడవచ్చితి కల ॥ వాణీ ॥

అతనుసంగరమ్మున - నన్నానందింపజేసిన
ప్రతిఫలముగ పాండురంగని - వలయమ్మిదె నీకిచ్చెద
నతివమిన్న నీమనమున - ననుమానింపగవలదు
రతిశాస్త్రములో నీవు - ప్రౌఢవని వింటిని కల ॥ వాణీ ॥

వ. ఇటులపలుకు కలవాణి పురందరు నాలోకించి.

ఉ॥ ఏమని తెల్పుదాన, కులహీనులువచ్చిన జెంతజేరి నా
సామియటంచు వారలను సంస్తుతిసేయుచు వట్టిప్రేమలన్
వేమరుచూపి రూకలకు నెమ్మియు నమ్మెడి వేశ్యజాతికిన్
నేమము లేదుకావున గణింపరు మిమ్ముబోలు మానవుల్॥
వ. అన దాసుండువిని.

పూరికల్యాణి - ఆదితాళము.

కోరివచ్చినందుకు నీవిట్లు - గొణగిచెప్పనేల బాలా! ॥ కోరి ॥
ఈరహస్యమెల్ల నేనెరుంగుదు - నీరదనిభవేణీ కలవాణీ! ॥ కోరి ॥
నీకన్ననందముగల వేశ్య లనేకులిచటగలరు కొ
క్కోకశాస్త్ర నిపుణురాలవని నీకోసమువచ్చితి బాలాజిసాక్షిగ ॥కోరి॥

వ. ఇట్లన దాసుగారిని కలవాణిచూచి.

ఫీల్వా - త్రిశ్రగతి.

నమ్మ వేమయ్యా సామీ! ॥ నమ్మ ॥
నెమ్మియునమ్మి జీవించు - నీచకులజలము మేము ॥ నమ్మ ॥
నిప్పుదగిలినట్టియింట - నిలుచుననుగోడలైన
నప్పా! మాచేజిక్కిన - నామాత్రమైన నుండను ॥ నమ్మ ॥
విటులువచ్చెదరు మాయింట్లు - వీరిస్వర్గమని నమ్మి
తటుకున బాజారులలో - ధాన్యమాన్యాదుల నమ్మి ॥ నమ్మ ॥

భాగవతులు మాగృహములు - బాముపుట్టలుగ నెంచి
యేగెదరు బాలాజీదాసు - నేలినవానిస్మరించి ॥ నమ్మ ॥

వ. ఇట్లులనగ మాయాపురందరుడు కడియము తలక్రింద నుంచి యుధేచ్ఛాజనితమై సంత నుదయమున కలవాణి యాకడియమును జూచి భీతిచేయుండ నంత అర్చకవిప్రుండేగి కడియము కానరాకుని కడు భయమున గడగడ వణకుచు రాజుగారి సన్నిధికేగి.

సావేరి - ఆదితాళము.

ఏమని తెల్పుదునయ్యా, దేవా! ॥ యే ॥
సామి ఆదిభూపాల కాల - సకలసద్గుణాలవాల ॥ యే ॥
గుడితాళమ్ములు భద్రముగవేసి - పడక యింటికేనిబోయితి రాతిరి
నుదయమునగనో రాదను నామేను - గడగడగడగడ వణకుచున్నది ॥ యే ॥
ఏదోసమునేనెరుగను బాలా - జీదాసుని సత్కృపతో నేలిన
శ్రీదయితునిచేతి స్వర్ణకంకణ - మేగు న్యాసుడా దొంగిలించెను ॥ యే ॥

వ. ఇట్లనగావిని.

సీ॥ అమ్మహీపాలుడతి విస్మయమ్మునొంది
కడియమును దీసికొన్న తస్కరునిబట్టి
తెచ్చినట్టివారలకు సొమ్మిచ్చిమెచ్చి
పంపుదునటంచు నూర చాటించబడె॥

వ॥ చాటింపగా కలవాణి భీతిలి రాజుగారి సన్నిధిని తత్కంకణము నుంచి,

హిం॥ [illegible]హార.

1 మనపురందరదాసు నిన్నటిరాత్రి - మాయింటికి వేగమువచ్చి
తన[illegible] - కరజేసను కడియమునిచ్చి॥
2 పతితప్రవని[illegible]వారలకు - పాటిగాదని గోపించి
యాతడేగ నాకుదెలియకుండ కడి - యము తలగడచాటునయుంచి॥

ఉ॥ అని కలవాణి తెల్పగ నరాధిపు డాగ్రహ మొంది దుష్టవ
ర్తనుడని నేనెఱుంగకతలంచితి భక్తుడటంచు నద్దురా
త్మునిఁ గొని తెండు పొండనుచు దూతల కాజ్ఞ యొసంగ తద్భటుల్
ఘనకరవాలముల్ కరములందధరియించి బిరానబోవుచున్॥

ధన్యాసి - ఆదితాళము.

ఆరేభాయి ఆరేసిపాహి ఆవ్రుజీపోదాము ॥ఆరే॥
క్యారేరాననిజోరుజేసిన - నూరకరాను మేరాగూరాత్ దేఖో ॥ఆరే॥
దోసకారిని తోడ్తెమ్మనిమన - దొరహుకుమైనది సరగుననాతో ॥ఆరే॥

వ. ఇట్లనుకొనుచు నగరంబరసియరసి యొక దేవాలయమున భ
జనసేయుచున్న పురందరుని బట్టికొని గెంటుచు దీసికొనిపోవుచుండ
దాసుండు వారలంగని.

భట, పురందరుల సంభాషణ.

నాదనామక్రియ - ఆదితాళము.

పు— వినరయ్యమీరు - విశ్వము దెలిసినవారు
నన్నేల బాధించెదరు - న్యాయ్యముగాదు మనవి ॥విన॥
భ— మూయరనోరు నీ ముచ్చటలేమిజరూరు
శ్రీయరపీని - దొరహుకుమైనది ॥మూ॥
పు— దొరహుకుమైనన్ - సరగునరానేన్
సరిబాధింపవచ్చు - సరసముగాదు మనవి ॥విన॥
భ— సరసమునకేగద - స్వామి చేతికడియము
హరియించిపోయినా - వాటబోటి యింటికి ॥మూయ॥

వ. ఇట్టి మాటలాడుచు భటులు దాసును భూపతిమ్రోలనిలుప
నారాజశేఖరుండు పురందరు నాలోకించి కడియంబేమి చేసితివని యు
డుగ వలయంబేమో నేనెరుంగనన నృపాలుండు కలవాణిని జూచి.

కమాచి - అటతాళము.

రా— గణికాకన్యా! కంటివా యీతను
ఫణిరాజశయనుని । వలయము నెఱుంగడంట
క— ధరణీసురోత్తమ! - దబ్బరలాడదగునా?
సరసమునకు రానన - చిఱుచిఱులాడ లేదా ॥ధర॥
పు— మగువరో గోసవు - మాటలాడ జెల్లునె నీ
మొగి మైనజూచితిన - ముచ్చటలాడితిన ॥మగు॥
రా— నీరదవేణీ! - నిజము నెప్పకున్న
నేరము నీపై మోపి - నిను దండింపక మాన ॥నీ॥
క— దాసులకిట్టిపనులు - తగదని చెల్ప కనీను
మీసము మానననో - వేసెను తలగడక్రింద ॥దాసు॥

కం॥ ఈసంగతి బాలాజీ
దాసావను డెఱుగు గుణనిధానా! మామా
దోసములారసి మమ్మును
శాసింపుము భానువంశ సాగరచంద్రా!॥

వ. కలవాణి యిట్లులనగ పురందరునియందు కోపము స్థిరపడిచి పదిదెబ్బలు కొట్టవలసినదిగా నియమింప వాదాసు నెక్క చెట్టునకు గట్టి మూడుదెబ్బలు కొట్టినంత గొప్ప ధ్వనియొకటి పుట్టె నేమనిన.

తో॥ నేను పురందరదాసు వేషమున - వానియింటికినిబోయి
దానిపరపుక్రింద కంకణమ్మును - దాచివచ్చినానోయి
పాపరహితుడాతండుగాన యిక - బాధింపమానుడయ్యా
యీపగిదిని జేయుటకు కారణం - బేదెల్పెద వినుడయ్యా॥

సీ॥ ముసలిబ్రాహ్మణవేషమునబోయి యాతని యాచింప, లేమపొమ్మని
యెమొదట । అటమీద నితనిభార్యనుజూచి ప్రార్థింప నాతినాసాము
ణి వాకునిచ్చె । నద్దాని నితనియొక్క తాకట్టుపెట్టిన భార్యదని మన
మ్మున దలంచి । కోపమునబోయి వడలిమిన్నను జూచి నిను నా

సామణి యేదియనిన కడవలో వలసలికైనుంచి నేనందు కల్పించినట్టి ముక్కుఆనుదీసి । దానిభర్తకునీయ దనచేతిలోనున్న దదియును నో కరూప యగుటగాంచి । వైరాగ్యమొదవ ద్రవ్యము బీదలకుబెట్టి యాత్రలుసేవింప నునుగునంత । నతనికూతురు పుష్పవతియైనదని వార్తవిని పురందరు వేషమును వహించి । అతనవియ్యంకుగేహము సేరికోరినవేడుకలెల్ల గావించినాడ । తరువాత నలపురందరుడిల్లుసేరి సంతర్పణంబొనరింప దలప నప్పు। డాతనిముఖ్యశిష్యాకృతిబూని ముస్తకముపై ఘృతపాత్ర దాల్చివెళ్ళి । నేతిఘటం బాతనికి సమర్పించి హస్తమున్నదేశకుని హస్తములమీద ।

గీ॥ తోయములబోయ మేనబిందువులుపడగ
అలిగి నానెత్తిమీద మొట్టదిరికొట్ట
బదులుమమ్మాకుగొట్టింప మదిదలంచి
ఆచరించితి నిట్లతడనపరాధ॥

వ. ఈతెరంగున గొప్పధ్వని వినంబడ నందరాశ్చర్యమంది పురందరునికళ్లు విప్పితెచ్చిరి. రాజు దాసుని పాదమ్ములుపట్టి.

ఫీల్వా - త్రిశ్రగతి.

బాపనయ్యా కోపములను కాపునేయుమా వినుమా ॥బా॥
పాపవేశ్య మాటవిని - యీపగిదిని గావించితి ॥బాప॥
ఎట్టితపముసేసితివో - యెట్టిసుగుణవంతుడవో జగ
జ్జెట్టియగా బాలాజిని - సేవకుడై నటియించెదు ॥బాప॥

వ. ఇట్లు ప్రార్థింప దాసుండాతని జూచి నృపోత్తమా! భగవన్మాయయిది. దీనికినన్ను నుతింపనేలయని, సెలవుగొని నిజనివాసంబు జేరి, హరిభక్తి పరాయణుండై, పరమేశ్వర దయారసము వడసి యంతమున నుత్తమలోక సౌఖ్యమనుభవింప జనియె.

పురందరదాసు చరిత్ర సమాప్తము.

మోహన - త్రిశ్రగతి.

పాండురంగ! మంగళం - భవ్యచరిత మంగళం
అండజరాట్ప్రయనా! బ్ర - హ్మాండవాస చిద్విలాస ॥పాం॥
కమలాప్తస్వయభూషా! కమలామానసతోషా!
విమతజనతిమిరపూషా! శ్రీ. బాలాజీపోషా! ॥పాండు॥

ప్రకటన.

ఇందు గల పుస్తకములు వలయువారు విశాఖపట్టణజిల్లా అనకాపల్లి బీ. బాలాజీదాసు అండు కో., అని వ్రాసిన వచ్చును.

1	గయోపాఖ్యానము	రు.	0.6.0
2	ప్రియంవదాచరిత్రము		0.6.0
3	జయప్రద లేక పురూరవ		0.6.0
4	త్రైశంకువిజయము లేక హరిశ్చంద్ర		0.6.0
5	నలచరిత్రము		0.6.0
6	సీతాకల్యాణము		0.6.0
7	రుక్మాంగద లేక యేకాదశీ మాహాత్మ్యము		0.8.0
8	ద్రౌపదీమానరక్షణము		0.4.0
9	దయాకరవిజయము		0.8.0
10	సూరదాసుచరిత్రము		0.4.0
11	పురందరదాసుచరిత్రము		0.4.0
12	కర్ణానందదాయిని పద్యములు		0.4.0
13	హరికథేతిహాసమంజరి. మొదటిభాగం (పద్యములు)		0.4.0
14	డిటో 2 భాగం (కీర్తనలు)		0.4.0
15	కుచేలోపాఖ్యానము		0.6.0
16	రామదాసుచరిత్ర. చల్లా రామలింగయ్యగారి విరచితము		0.4.0
17	భామినీవిలాసము (పద్యములు) బులుసు పాపయ్య శాస్త్రి విరచితము.		0.4.0
18	వసంతయామినీస్వప్నము (నాటకము)	డిటో	0.12.0

శ్రీరస్తు.

శ్రీవిష్ణురాజాయనమః.

శ్రీ

హరికథేతిహాసమంజరి

మొదటిభాగము.

ఇయ్యది

అనంతాద్రి నామాంకము

శ్రీ భారద్వాజస గోత్రోద్భవ

కేశవదాస ద్వితీయ పుత్రుండగు

బి. బాలాజీదాసునిచే

ప్రకటింపబడె.

బెజవాడ నా[illegible] ముద్రాక్షరశాలయందు

బి. కే స్వామిచే

ముద్రింపబడెను.

మూడవకూర్పు 500 ప్రతులు.

1916

Registered Copy Right.

Price 0-4-0. వెల రూ 0-4-0.

శ్రీరస్తు.

శ్రీవిష్ణురాజాయనమః.

శ్రీ

హరికథేతిహాసమంజరి

మొదటిభాగము.

ఇయ్యది

అనకాపల్లి వాసుండును

శ్రీమద్భారద్వాజస గోత్రోద్భవ

కేశవరామ ద్వితీయపుత్రుండునగు

బి. బాలాజీదాసునిచే

ప్రకటింపబడి

బెజవాడ వాణీముద్రాక్షరశాలయందు

బి. కే. స్వామిచే

ముద్రింపించబడియె.

మూడవకూర్పు 500 ప్రతులు.

1916

Registered Copy Right.

Price 0-4-0. వెల రూ 0-4-0.

—• అల్లసాని పెద్దన్న •—

మ॥ సకలాశాగతి నర్మకోపవిరతి శ్రౌతక్రియారంభణా
త్మకవర్గత్రయికిన్మదుచ్చరిత శబ్దజ్ఞానమేమూల మిం
తకుజాలు న్వినుడంచు దెల్పుగతి చెంతన్గొండపైబల్లెలర్
గృకవాకుల్మొరసెన్ గృహోపరిత్రిభంగి న్భుగ్నకంఠధ్వనిన్॥ 4

చ॥ నిరుపహతిస్థలంబు రమణీప్రియదూతిక దెచ్చియిచ్చు క
ప్పురవిడ మాత్మకింపయిన భోజన ముయ్యలమంచ మొప్పు త
ప్పరయు రసజ్ఞు లూహదెలియంగల లేఖకపాఠకోత్తముల్
దొరకినగాక యూరకకృతుల్ రచియింపుమటన్న శక్యమే॥ 5

—• రామరాజభూషణుడు •—

శా॥ నానాసూన వితానవాసనల నానందించు సారంగమే
లా నన్నొల్లదటంచు గంధఫలి బల్ కాకందపంబూని యో
షానాసాకృతిదాల్చి సర్వసుమనస్సౌరభ్య సంవాసియై
పూనెన్ ప్రేక్షణమాలికా మధుకరీపుంజంబు లిర్వంకలన్॥ 6

—• బమ్మెర పోతరాజు •—

ఉ॥ బాలరసాలసాల నవపల్లవకోమల కావ్యకన్యకన్
గూళలకిచ్చి యప్పడుపుకూడు భుజించుటకన్న సత్కవుల్
హాలికులైననేమి గహనాంతరసీమల కందమూల కౌ
ద్దాలికులైననేమి నిజదారసుతోదర పోషణార్థమై॥ 7

ఉ॥ కాటుకకంటినీరు చనుగట్టులపైబడ నేలయేడ్చెదో
కైటభరాజమర్దనుని గాదిలికోడలయోమదంబ యో
హాటకగర్భురాణి నినునాకటికింగొనిపోయి యల్లక
ర్ణాటకిరాతకీచకుల కమ్మ త్రిశుద్ధిగనమ్మ భారతీ!॥ 8

ఉ॥ అరవిందాక్షుపదారవింద మకరందాసక్తులైనట్టి స
త్పురుషశ్రేష్ఠుల వృత్తముల్ వినక దుర్బుద్ధి న్విలంఘించి దు

ర్ణరవార్తాకథనప్రపంచములు గర్ణప్రాప్తముల్జేసి వా
సరముల్ వ్యర్థతఁ ద్రొబ్బుచుండ జనదే సంసారమోహంబునన్॥ 9

మ॥ హరినామస్తుతి జేయు కావ్యము సువర్ణాంభోజ హంసావళీ
సురుచిభ్రాజితమైన మానససరస్స్ఫూర్తిన్ వెలుంగొందు శ్రీ
హరినామస్తుతిలేని కావ్యము విచిత్రార్థాన్వితంబయ్యు శ్రీ
కరమైయుండ దయోగ్యదుర్మతినటత్కాకోలగర్తాకృతిన్॥ 10

— నెల్లూరు శంకరకవి —

ఉ॥ కోరిక లెల్ల జాలనొడగూర్చు ప్రియుండెడబాసినట్టి పం
కేరుహపత్రలోచనకు గీరము వైరము హారమెంతయున్
భారము మంచికప్పురపుబల్కులు ముల్కులు పచ్చవెచ్చ శృం
గారవనాంతరాళ శశికాంతపువేదులు సూదులారయన్॥ 11

— శ్రీనాథుడు —

చ॥ తొలకరిమెఱ్ఱుతీవవలె దోవ దుకాణముమీఁదనున్న యీ
యలికులవేణితో దమలపాకుల బేరములాడబోయి నే
వలచుట కేమి శంకరునివంటి మహాత్ముడు లింగరూపమై
కలికిమిటారి గబ్బి చనుగట్టులమధ్యను వ్రేలుచుండగన్॥ 12

చ॥ ఘనతర ఘూర్జరీకుచయుగక్రియ గూఢముగాక ద్రావిడీ
స్తనగతి దేటగాక నరచాటగు నాంధ్రవధూటిచొక్కపుం
జనుగవబోలె గూఢమయి జాటుతనంబును లేకయున్న జె
ప్పిన నదిబో కవిత్వమనిపించు నగించునుగాక యుండినన్॥ 13

క॥ పతిమఱదియు సహదేవుడు
పతిబావయు ధర్మరాజు బావలు మఱదుల్
పతులు నర నకుల భీములు
పతులేవురు సింగభూప పాంచాలికిలన్॥ 14

— చంద్రమ్మపాలెం కూచిమంచి తిమ్మకవి —

మ॥ బిసినీకాంత వియోగసంజనిత గర్భీభూత తాపజ్వరో

ల్లసదార్తిన్ గృశియించుచున్నయెడ గల్యప్రాజ్ఞనై ద్యుండు నే
ర్పెసగ నస్త్రబలోపతాపముడుపన్ హేలాగతింజెచ్చు బ్లల్
రససిందూరపుగుండ యోయనగ మార్తాండుండుదోచెంగదవే॥ 15

చ॥ కలువలుసుక్క వెన్నెలవికాసముచిక్క కొలంకుతామరల్
గలిమినిలిక్క జక్కవలుగంతులు ద్రొక్క చకోరపాళికల్
పొలపొలపొక్క పాంధులకు బోడిమిదక్కగ దాదనంతలో
బిలబిలవేగుచుక్క తెలిబిక్కటిలన్ దివినెక్కె నెక్కుగన్॥ 16

క॥ నదమాపొక్కిలి జాంబూ
నదమాన్మైచాయ కోకనద మాపద మా
పదమాజడ నడుము వియ
త్పథమా నూగారుగూఢ పదమా చెలికిన్॥ 17

క॥ దరమాగళము సుధాసో
దరమా కెమ్మోవి వారిధరమాజడ మం
థరమా చనుగవ కాకో
దరమానూగారు పొగడదరమా సఖియన్॥ 18

—• చేమకూర వేంకటకవి •—

క॥ వాతెరకు నమృతమేతుల
మేతుల కింపులపిసాళి మిసిమికి గ్రొమ్మిం
చేతుల చేతులకబ్జము
లేతుల లేతులవెలందు లీచెలి తులయే॥ 19

చిత్రా—ఉ॥ అల్లన గాధిరాజసుతు డర్మిలి మేనక ముద్దుబెట్టి రా
గిల్లుకుచంబులాని గమకించుట గంటివె రాకుమార యూ

సా—నల్ల నగాధిరాజసుతు దర్మిలి మేనకముద్దుబెట్టి రా
గిల్లుకుచంబులాని గమకించుట బాల్యముగాదె కోమలీ॥ 20

ఉ॥ రాజొకడూరలేడు చెలిప్రాయపు బిత్తరి నీవురూప రే
ఖాజిత మన్మథుండవలుగావున బోదగదయ్య తాళుమో

రాజకుమార యెక్కడిపరాకిటు జూడగదయ్య భామినీ
రాజులచిత్తము ల్దెలియరా వెటుబోయెటువచ్చునో కదా?॥ 21

—• సారంగ తమ్మయ్య •—

ఉ॥ కాకులు రానిపండ్లదిని గ్రక్కు-శిలామయదేవమందిరా
నీకములందు రావులుజనించును సజ్జనచిత్తవృత్తి య
వ్యాకులలీల రాతిగుడివంటిది లోకములోని వేశ్యలుం
గాకులవంటివార లటుగాన బ్రమాదము సేరనిచ్చిరన్ ॥ 22

శా॥ ఆవిప్రోత్తము వజ్రపంజరనిభంబై నిశ్చలంబైన స
ద్భావంబంగనసాహచర్య గుణసాంకర్యంబునన్ లోహమై
గ్రావంబై దృఢదారువై తరుణవృక్షంబై ఫలప్రాయమై
పూవై తన్మకరందమై కఱగి బోబో నీళ్ళకుంబల్చనై॥ 23

—* చెళ్ళపిళ్ళ నరసకవి *—

చ॥ ఘనకబరీస్తనాకృతులు కంధరమై ధరమై రమైక్యమై
జను మది కంఫవక్త్రిములు సాదరమా దరమా రమోకమా
దినుసుగవాక్స్మితాంగకము తేనెలతో నెలతో లతోక్తితో
నెనయగు నాభి జంఘు గతి హేమకరి న్మకరి న్గరి న్నగున్ ॥ 24

—* అడిదం సూరకవి *—

చ॥ నగరు పగాయె నింక విపినంబులకేగుడు రాజ్యకాంక్షకున్
దగరు కుమారులారయని తల్లి వగల్ మిగులంగ దోపగా
దొగరున రక్షగట్టి మదిదోపక గద్గదఖిన్నకంఠమై
వగరుచుచున్న జూచి రఘువంశవరేణ్యుడు దల్లికిట్లనెన్ ॥ 25

—* ఘట్టు ప్రభువు *—

చ॥ అసముని నీచుజేయు జతురంగబలాధిపు బీదజేయు సా
హసు నతిభీతిజేయు సుగుణాకరు దుర్గుణుజేయు ఘాసమం
జసలసమానమూర్తిని బిశాచముగానొనరించు నక్కటా
వసుధ దరిద్రతామహిమ వద్దుసుమీ పగవానికేనియున్ ॥ 26

—* కంకంటి పాపకవి *—

చ॥ సరసత దామునుం దెలియజాలరు చెప్పిన నీసులేక యా
దరణవహించియూఁకొనరు తప్పులుపట్టుదు రొప్పుగన్న మె
చ్చరు పెడయుక్తులెన్నుదురు శక్తులుగాకొకరైన నింపుజే
కురు రచియింపనట్టి చెడుగుల్వీనసేర్తురె సత్ప్రబంధముల్॥ 27

* తురగా రామకవి *

క॥ కాటికిగట్టెలు సేరగ
నేటావల నక్కలెల్ల నేడువసాగెన్
గూడికి గాకులుగూడెను
లేటవరపు పోతరాజు లేడా లేడా॥ 28

క॥ నాటి రఘురాముతమ్ముఁకు
పాటిగ సంజీవిచేత బ్రతికినరీతిన్
గాటికిబో నీకేటికి
లేటవరపుపోతరాజ ! లమ్మా రమ్మా॥ 29

—* తెనాలి రామలింగకవి *—

ఉ॥ లింగనిషిద్ధ కల్వలచెలింగని మేచకకంధరుం డ్రిశూ
లింగని సంగతాళిలవలింగని కర్దమదూషితన్మృణా
ళింగని కృష్ణచేలుని హలింగని సీలకచన్విధాతృనా
లింగని రామలింగకవిలింగని కీర్తిహసించు దిక్కులన్॥ 30

స్ర॥ వరబింబాధరము న్పయోధరములున్ వక్త్రాళికంబు ల్మనో
హరలోలాక్షులుజూప కవ్వలిమొగంబైనంత నేమాయె సీ
గురుభాస్వజ్జఘనంబు క్రొమ్ముడియు మాకుంజాలదే గంగక
ద్దరిమే లిద్దరిగీడునుంగలదె యుద్యద్రాజబింబాననా॥ 31

చ॥ వదలకమ్రోయు యాంధ్రకవి పామపదంబున సేంమనూపురం
బుదితమరాళికంఠసనదోద్ధతి నేమసిబల్కె దెల్పురా అ॥ పె॥

గుదియలకామి నున్నని________గల భాగ్యరేఖ ని
నుదుటను లేదు లేదని వినోదముతో నెలుగెత్తిపల్కెరా॥ తె॥ రా॥ 32

చ॥ స్తుతమతియైనయాంధ్రకవి ధూర్జటిపల్కులకేలగల్గెనో
యతులితచాతురీమహిమ(కృ॥ దే॥)హా తెలసెన్ భువనైకమోహనో
ద్ధతసుకుమారవారవనితాజనతా ఘనతాపహార సం
తత మధురాధరాధరసుధారసధారల గ్రోలగాఁజుమీ॥ 33

ఉ॥ రాజితకీర్తిశాలియగు రాయనభాస్కరు వేడబోయినన్
ఆజికినిట్లను న్బరునియాలికినిట్లను నర్థికిట్లనున్.
దేజము బెంపులేని గుణదీనుని సత్వరవేడబోయినన్
ఆనాజికినిట్లను న్బరునియాలికినిట్లను నర్థికిట్లనున్॥ 34

—* భాస్కరకవి *—

క॥ కోపులు గురువధ కోడరు
కోపులు పరనింద జేయ గొంకరు కోపం
బాపదలకెల్లమూలము
కోపము పాపములపొత్తు కోపానలమున్॥ 35

—* శేషం వేంకటపతి *—

చ॥ పెనిమిటివెన్కనిల్చినను బిత్తరిచూపులునీవుచూడ నే
మనుకొనిముద్దుబెట్టుటకు మోమటులొగ్గగ నీవు వేళగా
దని తలయూచ నేనటుగ నందుకు గన్నులనీవు మొక్కనౌ
నినుగని కౌగిటంబొదవ నీవరకన్నులు మోడ్పవాసఖీ॥ 36

—* సీతారామాంజనేయము *—

మ॥ శివజీవైక్యసహంసమొంది విలసచ్చిన్మాత్రతత్త్వంబు గా
నవలీలంగని పూర్ణుడై విదపమాయాసంస్మృతిజెందినన్
దవులన్నేర్పునె యోగి పాలు పెరుగై దగ్ధంగ వేరైపయో
నవనీతంబిక చల్లలోగలియునే నానాప్రకారంబులన్॥ 37

—* బిల్హణీయము *—

శా॥ అంధుండెక్కడ చంద్రుడెక్కడ తదీయంబైన యవ్వర్ణనా
బంధంబెక్కడ నిట్టివింతగలదే భావింపనెచ్చోటనై
నం ధాత్రీశుడు మాకునిర్వురకు నందాబొప్ప నన్యోన్యహా
త్సంధానంబగునంచు జేసె నిటులంజర్చింప వేరున్నదే॥ 38

—* విశాఖపట్నం పక్కి వేంకటనరసయ్య *—

గీ॥ అతివవదనంబు దనరె నబ్జారిలీల.
యన్నుగమనంబు దనరె నబ్జారిలీల
యబలనూగారు దనరె నబ్జారిలీల
నారిగళకటు లమరె నబ్జారిలీల॥ 39

—* పెద్దాపురం ఏనుగు లక్ష్మణకవి *—

మ॥ నరకద్వారము సాహసాకరము పుణ్యస్వర్గవిఘ్నంబు దు
స్తరమాయాశతపేటి దంభనిధి దోషస్థాన మప్రత్యయో
త్కరసుక్షేత్రము గాలకూటమమృతాకారంబు స్త్రీయంత్రముం
ధరనెవ్వాడుసృజించె బూరుషగళోద్బంధక్రియాపాశముం॥ 40

ఉ॥ నీరము తప్తలోహముననిల్చి యనామకమైనశించు నా
నీరము ముత్యమట్ల నలినీదళసంస్థితమై తనర్చు నా
నీరము శుక్తిలోబడి మణిత్వముగాంచు సమంచితప్రభం
బౌరుషవృత్తులి ట్లధమ మధ్యము నుత్తముగొల్చువారికిం॥ 41

చ॥ తెలివియొకింతలేనియెడ దృప్తుడనై కరిభంగిసర్వముం
దెలిసితినంచు గర్వితమతిన్విహరించితి దొల్లి, యిప్పుడు
జ్వలమతులైన పండితులసన్నిధ నించుకబోధశాలినై
తెలియనివాడనై మెలగితిన్గతమయ్యె నితాంతగర్వముం॥ 42

గీ॥ మొదలుచూచిన గడుగొప్ప పిదపగురుచ
యాదిశోంచెను తర్వాతనధికమగుచు

దనగు దినపూర్వ పరభాగ జనితమైన
ఛాయపోలిక గుజన సజ్జనుల మైత్రి॥ 43

మ॥ కరిరాజుఁ బిసతంతుసంతతులచే గట్టన్విజృంభించు వా
డురువజ్రంబు శిరీషపుష్పములచే నూహించు భేదింప దీ
పిరచింపఁ లవణాబ్ధికి న్మధుకణప్రాప్తి ప్రవర్తించు ని
ద్ధరణి న్మూర్ఖులదెల్పు నెవ్వడు సుధాధారానుకారోక్తులఁ॥ 44

గీ॥ తథ్యమువచింతు బకపాతమునగాదు
నిఖిలలోకంబులకు నిది నిక్కువంబు
తోయ్యలులకన్న రమ్యవస్తువులు లేవు
వారలే కష్టముల కెల్ల గారణములు॥ 45

గీ॥ పడతినొక్కదాని విడిచి యించుక యమృ
తంబులేదు భువి విషంబులేదు
అమృతలతలబోలు ననురాగవతియైన
గాక మెలగనేని గరళవల్లి॥ 46

—• బరంపురం జయంతి కామేశం పంతులు •—

చ॥ చుట్టును బాంధవుల్గిరిగిచూచెడువేళను వైద్యపుంగవుల్
బట్టిన యౌషధంబు దిగబారెడువేళను బ్రాణవాయువుల్
గట్టిగ గాలపాశమున గాలుడుగ్గై కొనువేళ నన్ను జే
పట్టగదయ్య యోపతితపావన నమ్మితి జానకీవరా॥ 47

ఉ॥ పట్టెడునామముంచినను బాగుగబట్టెడు బూదిబూసినన్
దిట్టరియై శరీరమును తీర్థములన్నిటిలోన ముంచినన్
గట్టిగలోననున్న మమకార మొకింతయుబోదు దుష్టుచే
బుట్టనుగొట్ట బాముమృతిబొందునె ధారుణి జానకీవరా॥ 48

—• జలుమూరు - మచ్చ లక్ష్మణకవి •—

ఉ॥ గానుగపుస్తకంబు మెడ కాడ్చి ప్రయోజనమల్ల వర్తులం
బానినరూళ్ళు నూనె దినసఖరపంక్తులు కండ్లగంతగా

గాన సులోచనంబులవి గానుగరోకలి చేతిపేన య
ద్దానికి బైసుపేరియురు ద్దైలకరుండుట చుట్టినచ్చు నా
గానుగయెద్దు నేనయితి గ్లర్కులజీవనమేమి దేవరా॥ 49

ఉ॥ వ్రాసినయెల్ల క్లర్కులట వ్రాసినపేన హాలంబు పల్పులన్
బాశములల్ల పద్ధతులు పంక్తులుచాలు కచేరిహెడ్డు దా
వాసిగగన్న వాహకుడు వంచనపల్కులుగోలపోట్లు దా
జేసినవర్క సేద్యమట క్షేత్రము దప్తరమయ్యె దేవరా॥ 50

—• కస్తూరి రంగయ్యగారు •—

చ॥ ఇలగలనేస్తులార! గణియించుడి నావచనంబు జూడుడీ
కలియుగతుల్యమౌయుగము గానగరాదదియేమియన్న ని
ర్మలహృదయంబుతో దలుచు మాధవునామము సంస్మరించినన్
గలుగునుము క్తియౌనుహిమగానము దక్కయుగాంతరంబులన్॥ 51

—• ఏలూరు దాసు శ్రీరామపంతులుగారు •—

ఉ॥ నీళ్ళకు నిట్టితోళ్ళకును నేతికరుళ్ళకు దొడ్డయుత్తరేణ్
వ్రేళ్ళకు దర్భముళ్ళకును వేదపునోళ్ళకు సన్నకట్టువి
స్తళ్ళకు రావిపేళ్ళ కనిశంబును ముళ్ళకు బప్పుకూర ప
చ్చళ్ళకు రాగిబిళ్ళలకు సంతసమొందుదురయ్య వైదికుల్॥ 52

—• ఏలూరు మల్లంపల్లి మల్లికార్జున శాస్త్రి •—

చ॥ ఎదనుగణించరాదభినయించెడిపాత్రను పాడునట్టి యా
పదమున కర్థమున్ రసము భావము నందలి నాయకత్వమున్
మొదలగువాని నొప్పెఱుగనోచదయేని ధరిత్రి పుట్టుగ్రు
డ్డిది లిఖియించు గంధకరటిగ్గనుచో గనుపండువెల్లగున్॥ 53

—• ఏలూరు గబ్బిట యజ్ఞనారాయణ •—

నా—మ॥ ముదితానామది భీతిదోచె

చె— నదియేమో దెల్పగారాదె

నా— నా

హృదయేశుం డళికీటకక్రియ దమిన్ స్త్రీరూపోయంచుంజుమీ

చె— మదిరాక్షి యటులైన నీవతనిరూపంబాదవా ప్రేమ నె
య్యది కానిమ్ము సతీమణీపతులుమీరై యుండు రెక్కాలమున్॥ 54

—• తుని - మర్ల సుబ్బరాయకవి •—

చ॥ ఇతరములైనదుఃఖముల నెన్నిటినైన లిఖింపు మొందెదన్
హితమతి బద్మగర్భ! రసహీనజనాళి సమక్షమందు బ్ర
చ్యుతవితతామృతప్రథితసూక్తి కవిత్వనివేదనంబునన్
బ్రతుకుమటంచు ఫాలమున వ్రాయకు వ్రాయకు వ్రాయ కెన్నడున్॥

—• రాజమండ్రి - వడ్డాది సుబ్బారాయకవి •—

ఆ॥వె॥ ఎంతదాక దాక విందీవరాక్షుల
సోయగంపు వాలుజూపుతూపు
లంతదాక నేకదా కసంబడు శాస్త్ర
భవవివేక మెట్టి ప్రాజ్ఞునకును॥ 56

—• రాజమండ్రి - చిలకమర్తి లక్ష్మీనృసింహంగారు •—

మ॥ చెలువై తేంట్లకుసోగలై వెడదలై చెంగల్వచుట్టంబులై
జలజాతంబుల నేలునట్టివారలై సౌభాగ్యపుందీవులై
కలుముల్ చిమ్మెడుప్రోవులై కఱకులై కందర్పువాల్దూపులై
చెలువొప్పారెడు నీకనుంగవకు నాశీర్వాదముజ్జానసా॥ 57

—• రాజమండ్రి - కందుకూరి వీరేశలింగంగారు •—

చ॥ అలరెడు కేవెలంది చెలువారగ గట్టినకావిరంగు దు
వ్వలువవదల్చి చందురుని వావిరిబొందగ గోరి మల్లెమొ
గ్గలుగల నీలిచీర మెయిగట్టిననంగను జూడనొప్పె జు
క్కలగమితోడ జీకటులు కన్నులపండువుగాగనయ్యెడన్॥ 58

చ॥ అతనికి బొట్టగోసినను నక్షర మొక్కటిలేదు కాగడ
న్నేతకిన తెల్విలేదు దయ వీసమును న్గలనైనలేదు ప్రా
న్నతనయవిద్యలేదు పదునాల్గుపుటంబులు వెట్టి కాల్చినన్
జతురత వాతబెట్టినను సత్యముజిహ్వకు రాదొకప్పుడున్॥ 59

—* తిరుపతి వేంకటేశ్వరకవులు *—

ఉ॥ రొక్కము లేకగాదు మది రోసియుగాదు మరొక్క లేమిచే
దక్కియుగాదు తెల్పెద యథార్థప్రసంగతిఁ జిత్తగింపుమో
కుక్కలరీతి నీవెనుక కోయని దుర్భటులుంటఁ జూచి షేన్
జిక్కులనేకమబ్బునని భీయనిపించి విరక్తిఁ జెందితిన్॥ 60

—* అనకాపల్లి బులుసు పాపయ్యశాస్త్రి *—

గీ॥ పాడుబండబూతు పాటలు పాడించి
గడుసురంకులాడి గత్తెలకును
తగనిరొక్కమిచ్చి తైతక్కలాడించు
పెద్దలార వినుఁడి విన్నపంబు॥ 61

క॥ దేవోత్సవాదికల్యా
ణావసరములందు లంజలాడుట మేలో
భావుకముగ సత్కథలను
గావించుట మేలో యెంచఁగా బ్రార్థింతున్॥ 62

—* శ్రీకాకుళం-గొర్జల్లి సంజీవరావునాయుడు *—

చ॥ నినుఫలరాజమంచు నిను నిచ్చలు హెచ్చుగ మెచ్చియాడఁగన్
విని త్రపసీలినిందనరె నేరెడు దాడిమగుండెపీడె న
వ్వనసెదలోన కొట్టుదిగఁ బారఁగ దాల్చెను నారికేళముం
దనమదిసీరుసేసికొనె తథ్యము చూతఫలామలాంబలా॥ 63

—• విజయనగరం-ఆదిభట్ల నారాయణదాసు •—

క॥ అంగనలకు శ్రమయయ్యెన్
గంగాధరులకును మిగుల గర్వంబయ్యెన్
రంగుచెడె స్నాననిష్ఠలు
నంగిలిభాండములశుద్ధి నిసుకయొనర్చెన్॥ 64

సీ॥ తొమ్మిదినూతులుల తోడితి బిందెకు సగమైన లేదని వగచునాఁడె
బిందెబోరగిలగఁ బెట్టికూర్చుండి నీరెప్పటికూరునం చెప్పునుకతె

యింతదూరమువచ్చియిక నెట్టులూరకపోదుసింటికనని పొగలునొకతె
తాటిచేదరుమడిదక్కమేత్తైన తి యింతమునుగదంచుమూల్గునొకతె
గీ॥ కాలుజారియు నూతిలో దూలకొక్క
నబడి ముదమునసింటికినడిచెనొకతె
కడవ నడుదారిలో బిందెపడిచెడి సీవ
మెత్తినట్టులనార్చుచు నేగనొకతె॥ 65

ఆ॥ వె॥ పగటిపూటదాగి నిగనిగయనిరాత్రి
దోచుచుక్కలగతి దోయజాస్య
లెల్ల గుసులుగూడి సిళ్ళకేతెంచెగా
వయసువారి కనులపండువయ్యె॥ 66

గీ॥ పొలము కాపులనాగళ్ళు మూలబడియె
ధాన్యరాసులు కొట్లలో దాగియుండె
నగలవర్తకులకు పెద్ద దిగులుపుట్టె
పశువు లెంగిలియాకులపాలుబడియె॥ 67

సీ॥ అలరుతేనియలూరు దలితులంగిమీరు పిన్నకఅపుదీగ బెంగులూరు
చిరుతమబ్బులకారు చెమటరానిషికారు వేడుకలింపారు బెంగులూరు
ఆవులపాలేరు తావులవేపూరు పిలువదగినపేరు బెంగులూరు
చెరకుతీయనినీరు చేలపచ్చనిపారు వేల్పునగరుగేరు బెంగులూరు
గీ॥ వింతనగనాణ్యములకారు బెంగులూరు
పెనుతెవులులకు మందేను బెంగులూరు
మెల్లదొరలనురావించు బెంగులూరు
విలువగల మేల్మిబంగారు బెంగులూరు॥ 68

—*భద్రాచల రామదాసుగారు *—

ఉ॥ నీసహజంబుసాత్వికము నిక్కడిపట్టునుధాపయోధ ప
ద్మాసనుడాత్మజుండు గమలాలయసత్ప్రియురాలు నీకు సిం
హాసనమీధరిత్రి గొడుగాగస మక్షులు చంద్రభాస్కరు

లీనసుఖతల్పమూంధఫణి నిమ్మనము న్స్వయము గొల్చినట్టి స
దాసులభాగ్యమెట్టిదయ దాశరథీ కరుణాపయోనిధీ! 69

—* కుమ్మర మొల్ల *—

ఉ॥ రాజులు కాంతియందు రతిరాజు సురూపమునందు వాహినీ
రాజులు దానమందు మృగరాజులు విక్రమకేళియందు గో
రాజులు భోగమందు దినరాజులు సంతతతేజమందు రా
రాజులు మానమందు నగరంబున రాజకుమారులందఱున్॥ 70

—* బాంధవకోటి శివరామకవి *—

ఉ॥ హెచ్చుగ దీనసంతతికి నిచ్చెదనంచు వచింప నింటికి
న్వచ్చిన రేపుమాపనుచు బల్కగ వారలు గొన్ని నాళ్లు బో
నిచ్చి యదేమమాయనిన నెక్కసకెక్కసమొగ్గమ్మటంచు బల్
గచ్చులు సేయువాడు గలకాలము నిందకు బాత్రుడౌ జుడీ॥ 71

—* జలుమూరు - మచ్చ వేంకటకవి *—

ఉ॥ శ్రీసలకౌగిటం దనిచి జీప్పుట గన్గొని నేలయుగ్గినన్
దాసికినోడి చేరఁజని తద్దయు జెక్కిలినొక్కి నిలయుం
దూనిక లేసియీసుగొనదోన జొహారిడి యన్నెలంతలన్
జానుగ నేలు గట్టిచెలి చల్లనిచూపుల నన్ను జూచుతన్॥ 72

ఉ॥ బాధురమైన సద్రసికభావము లెఱుంగనివారు సత్కళా
బంధముల దమ మిక్కిలిగ బ్రాజ్ఞతగన్నెనవాని జేరి సం
బంధము లెప్పుడున్మదిని బాయక భాసిలుచుండు నక్రియన్
బాంధవమాత్రియన్గలిగ బచ్చలకూరకు జింత కాయకున్॥ 73

—* నర్సారావుపేట మంగలపల్లి గుఱుబ్రహ్మగారు *—

సీ॥ మేడలమైనున్న [illegible] రానిడనీస్తువొ రాగిడబ్బ।
తల్లిబిడ్డలకైన దగసిపోర్వెట్టి చిత్రము జూపుచుందువొ రాగిడబ్బ।
పసిబిడ్డలైన సీసైమోహపడునట్లు రాజిల్లుచుందువో రాగిడబ్బ।
నీవుగల్గినయెడ నీచుడైనను మహారాజుగానిలుతువొ రాగిడబ్బ।

వేమన గ్రంథాలయము, ప్రోలు.

గీ॥ జననిగర్భమునుండి వచ్చినదిమొదలు
వల్లకాటికిజేనునంతవరకు ధరణి
ప్రజలకాధారమీవెకా రాగిడబ్బ
రాజసమువచ్చునీవబ్బ రాగిడబ్బ॥ 74

—* గుంటూరు. బాబు. పి. యస్. నవృసరుహ్మాంజిగారు *—

ఉ॥ రామకథల్ త్యజించి వెలరామలనృత్య వినోదమందగా
ధీమితితో మృదంగమిల ధిక్కరమంచువచించె దాళము
ద్దామకిణంకిణమ్మనెగిదాయని కామిని హస్తరాజిచే
గాముకులందుఁజూపె హరిగాథలనెల్లని వారియుక్తిగన్॥ 75

—* పిఠాపురం కూచి నరసింహంగారు బి. యే. *—

ఉ॥ కమ్మనితావులన్గొలుపు కల్వనుబెట్టినపేడపుర్వు పు
ష్పమ్మునవిల్వలేక తనపట్టునకున్ వగవెత్తుభంగి దై
వమ్మనుగూర్చి సూక్తులనుబల్కెడు తావులనుండలేక శీ
ఘ్రమ్మునగ బాఱిపోవు నిహకాంతులజిక్కు నరాధముండిలన్॥ 76

—* పిఠాపురం. ఓరుగంటి వేంకటశాస్త్రిగారు *—

ఉ॥ బత్తులచిత్తవృత్తి విను ప్రార్థనచేయగ కోర్కెలీయగా
సత్తుడవయ్యు నీవిపుడశక్తునిరీతిని జూచుచుండి ని
బత్తులపూర్వజన్మకృత పాపఫలంబని బొంకెదేమొ నీ
వృత్తికిలోపమయ్యు యది పీఠపురీశ్వర కుక్కుటేశ్వరా॥ 77

—• పిఠాపురం. ఆదిపూడి సోమనాథరావుగారు •—

ఉ॥ కాకము కావు కావుమని కర్ణకఠోరముగాంగ గూసినన్
వేకువదెల్పదే మఱియు వేయువిధంబుల దన్నుదెప్పు నా
కోకిలబెంపదేభువిని గుందులకున్నుగుణాళిగూర్చి యీ
శా! కృపజూపినావుగద సజ్జన జీవన లోకపావనా!॥ 78

—• పిఠాపురం. వుమ్రె అలీషాగారు •—

ఉ॥ ప్రాణి యశాశ్వతంబు దను వంబుకణంబు ప్రపంచవాంఛ లే
వేవియు పాపహేతుకము లిద్ధ సుఖంబులొసంగనట్టి య

జ్ఞానమహాంబుధిన్మునిగి చచ్చుటకున్నగుడుద్భవించ లే
దా నిఖిలాంతరాత్ము బరమాత్మునిగొల్చి తరించుచుంటకే॥ 79

—• కొత్తపల్లి, సత్యవోలు సుందరకవి •—

కారుమబ్బు. పేరుమంచిది. గుణములేనివాడు.

చ॥ కరమలరాజహంసలకు గాఢతిరస్క్రియ నాచరించి దు
ర్భరవిషపూర గర్భమునభాసిలుచున్ ధృతచంచలత్వమున్
దరుచుగజూపి గర్జిలి సదా మలినాకృతిగాంచు నీకు నీ
సరసఘనాహ్వయంబెవడొసంగెను దుర్దినమోద నీరదా! ॥ 80

—* నెమలి. విర్రవీగు యుద్యోగి *—

చ॥ పలుమరురంగులొప్పు తెగబారెడు పింఛమెసంగునప్పుడా
చెలువమెశాశ్వతంబనుచు సిగ్గఱి తెయ్యని యాడఁజొత్తు వ
య్యలఘుకలాపమూడి నపుడన్యఖగంబులునవ్వ గేకలన్
జెలువఱిమోండివై నిలుతు నీ యిది యే ఘనకృత్యమేశిఖీ॥ 81

—• కిర్లంపూడి. సత్యవోలు కామేశ్వరరావుగారు •—

చ॥ కపటములేక యొక్కరునికల్మికిమత్సరిగాక లోక మం
దపకృతిగల్గనీక యధికాశలజోకనుబోక దీనుపై
గృపమదిదాక మిత్రతతికిం బగడేక యశోలతాళి వి
స్తపములబ్రాక బ్రాకటరసజ్ఞతనొప్పు గృతజ్ఞుడై కడున్ ॥ 82

ఉ॥ న్యాయముబాసి ముష్కరజనంబులసంఘముడాసి సాధుల
న్యాయలద్రోసి సత్కులను,మంటనువేసి యమూల్యవిద్యలం
బోయలపాలుచేసికొను పొల్లుధనంబదియేల చక్కగా
గాయమువంచి కూర్చికొనగల్గినసొమ్ము లవమ్ముచాలదే?॥ 83

-* పిఠాపురం సంస్థానం దివాంజీ మొక్కపాటి సుబ్బారాయుడుగారు. *-

అంధస్తుతి.

ఉ॥ ఆరయనారుదోచె భువనావళి సాంద్రతమోవృతంబు కా
గారణమీవు పుల్గుగతిగాచుచు తొక్కలచాటుమాటుగా

గూరిచి లోననే బొందలి గ్రుచ్చుట జంకిక నేల పాపముల్
సేరవునన్ను నీయిరవు జెందితి బొందితి పావనత్వమున్॥ 84

-• పిఠాపురం రామకృష్ణకవులు •-

గీ॥ రాజు ధార్మికుఁడైన ధర్మంబు గలుగు
ప్రభువు పాపాత్ముఁడైన బాపంబు నిలుచు
నవనిపతి నెల్లవారలు ననుసరింత్రు
పార్థివుం డెట్టులాతని ప్రజలునట్లు॥ 85

—* ముక్కు తిమ్మన్న *—

చ॥ నను భవదీయదాసుని మనంబున నెయ్యపుగిన్క బూని తా
చిన యదినాకు మన్ననయ చెల్వగు నీపదపల్లవంబు మ
త్తనుపులకాగ్ర కంటకవితానము సోకిన నొచ్చునంచు నే
ననియెద నల్క మానవుగదా యికనైన నరాళకుంతలా! 86

—* అనకాపల్లి, శొంఠ్యాన అబ్బాయామాత్యుడు *—

క॥ సతతగతి యనాదృతి యవ
మతి యతిపరిచితిని గలుగు మలయక్షితిభృ
త్పతి భిల్లసతి పటీర
క్షితిజసమిత్తతిని వంట చెఱుకుగ గొనదే॥ 87

గీ॥ అడిగినప్పుడె యిచ్చువాఁడతఁడు ఘనుఁడు
అడిగినప్పుడె లేదను నతఁడు సరసుఁ
డడుగ నిచ్చెదనని కడ కీయనట్టి
వాని రక్కసుండందురు వసుధలోన॥ 88

—* బొబ్బిలి. మండపాక పార్వతీశకవి *—

తురంగవర్ణనము.

హొంబిగుల్ మొదల్ రొదల్ గుభుల్ గుభుల్ గుభుల్మనంగ
డంబుగా దృఢంబుగా హొంజడల్గ డల్గనంగ
నిల్వపెక్కలొక్క మొగి ఫడాల్ఫడాల్ఫడాల్మనంగ

కిల్పసిందికమ్మిడాల్ జిగే ల్జిగే ల్జిగే ల్మనంగ
గ్రమ్మగంటలొంటినంటి ఘల్లు ఘళ్ళు ఘళ్ళనంగ
కమ్మతావి ముమ్మరముగ ఘుమ్ము ఘుమ్ము ఘుమ్మనంగ
దండిరిపులగుండియల్ ఝురాల్ ఝురాల్ ఝురాల్మనంగ
దిండుదిరుగుచుండుతతి మదిం గుదించి హుమ్మనంగ
చాయనున్న రౌతురే హాటోహాటోహాటోయటంచు
డాయ నరుగునంతలన్ హుటాహుటింద్రుటిన్నటించు
యంగజుని తురంగమో కురంగమో యెఱుంగమంచు
నంగనల్ గనంగ భంగుభంగురన్ జెలంగిమించు
కంతుడో జయంతుడో వసంతుడో యితండటంచు
సంతసమున జనము లవనికాంతుజూడగాజనన్॥ 89

చంపకమాలిక.

కుదురుగ దావకీన గుణకోవిదులై యమృతంపుమాకు బ్రా
కుదురుగదా వివేకు లటకుంజని చిత్ఫలసారమాని ప్రో
క్కుదురుగదా తదాత్మదశకుం దొలుతన్ గురువర్యుజేరి మ్రొ
క్కుదురుగదా తదుక్తవిధి ఘోరగతపంబులొనర్చిమున్ను స్రు 90
క్కుదురుగదా తమోమయనికుంజము జ్ఞానమయాసిబూని చె
క్కుదురుగదా చిదంకుశముకోటిని నాటి మనోగజంబు నె
క్కుదురుగదా విమోహమయ కుచ్చితసాలముమూలమంట డె
క్కుదురుగదా దురింద్రియ నిగూహనజాలము ద్రుంచివైచి త 91
క్కుదురుగదా చిదాపథము గోరిభుజించి తమో విషంబు గ్ర
క్కుదురుగదా వినమ్రులయ గొప్పనగంబులకన్న బిట్టు ని
క్కుదురుగదా తనూధృతికి గోరక గల్గిన యోగిరంబు మె
క్కుదురుగదా కుసంఘమునకుం భయమంది గుహాదులందు న 92
క్కుదురుగదా మనంబు నెటకుంజనముండగ లక్ష్యమందు గ్రు
క్కుదురుగదా దయార్ద్రులయి గొబ్బునదీనుల నెల్లజూచి పొ
క్కుదురుగదా వరిష్ఠజనగోష్ఠిని దుష్టులగోష్ఠిమాని కు

ల్కుదురుగదా ప్రపంచమునకుఁ హితమై మితమైనపల్కు ప 93
ల్కుదురుగదా నిజాశ్రితులగూర్చి కటాక్షసుధారసంబు జి
ల్కుదురుగదా గురూక్తిగనుగొంచు నపారముదశ్రుపూర మొ
ల్కుదురుగదా భవానుభవ గుంభనమన్న మనంబునందు ను
ల్కుదురుగదా వివేకసుధగుత్తపుచిత్తపు వేల్పుటిల్లు న 94
ల్కుదురుగదా యసారమును గ్రూరమునై తగుపల్కుపల్కు జం
కుదురుగదా యనర్థకథకుం గలనైనను వీనులొగ్గ గొం
కుదురుగదా పరాంగనలకున్మనసీక తపోమయాగ్ని నిం
కుదురుగదా తదాత్తదశకున్నను బాత్రునిజేయుమీశ్వరా॥ 95

-* చళ్ళపిళ్ళ నరసకవి *-

ఉ॥ హారము లేల యౌవనవిహారము లేల మనోహరామృతా
హారము లేల జవ్వనపుటాలమిటారము లేల జిల్గుటా
య్యారము లేల మేలుపదియారవన్నియ జెన్నుమీఱుబం
గారము లేల చక్కనినిగారపుపెన్మిటి లేని నాకికన్॥ 96

-* కురుపాం - స్వేతాచలం కృష్ణదాసు *-

గీ॥ వయసుజారినవానికి బడుచుపెండ్ల
మున్నయెడ దరుచన్యుల కుపచరించు
తనకునై చేతబట్టులాంతరున వెల్గు
దీప మొరులకు మార్గమ్ము జూపినట్లు॥ 97

-• పెద్దాడ నాగరాజకవి •-

ఉ॥ పంకరుహాంబకుండు నిజపాణిధనుర్ఘటితాతిశాతచూ
తాంకురబాణసంకలితుడై శుకకోకిలషట్పదీ నిరా
తంక చమూజయాంకితనదంబులు భోరుకలంగగా కురం
గాంక సమీర మాధవసహాయులతో గెలిచెన్వియోగులన్॥ 98
సీ॥ శ్రీరత్నభర్మనిర్మితసౌధగోపురావరణాలయోద్భాసి వారణాసి
శ్రితజనమండలీహృదయసంతాప పర్వతసురేశవరాసి వారణాసి

పరిపూరితాఖిల పరయోగికుల మనోవాంఛితఫలరాశి వారణాసి
తృటితనానాహరిత్తటసమాగతసుఘవర ఘోరభవపాసి వారణాసి
గీ॥ శ్రీమహిత విశాలాక్షీసతీమనోధి
నాథమను జపనిష్ఠాసనాథ సకల
భక్తవర్గాపవర్గ సంపత్ప్రధాన
కారణనిరంతరోల్లాసి వారణాసి॥ 99

—* పిండిప్రోలు లక్ష్మణకవి *—

చ॥ హాయమది సీతపోతవసుధాధిపు డారయ రావణుండు ని
శ్చయముగ నేను రాఘవుడ జాహ్నవివారిధి మారుడంజనా
ప్రియతనయుండు సింగన విభీషణు డాగుడిమెట్టలంక నా
జయమును బోతరక్కసుని చంపును నేడవనాడు చూడుడీ॥ 100

—* కవి చౌడప్ప *—

క॥ మీసము పస మగమూతికి
వాసము పస యిండ్లకెల్ల వనితలకెల్లన్
వేసము పస బంబ్రాతుకు
గ్రాసము పస కుందవరపు కవిచౌడప్పా॥ 101

క॥ పగలాడికి ముసలాతడు
మగడైనన్ దానిచింత మరియింతంతా
జగదీశుడు దా నెఱుగును
ఖగరాట్బల కుందవరపు కవిచౌడప్పా॥ 102

—* సుమతీ శతకము *—

క॥ కూరిమిగల దినములలో
నేరములెన్నని దోఁచ నేరవు మరియా
కూరిమి విరసంబైనను
నేరములే తోఁచుచుండు నిక్కము సుమతీ॥ 103

క॥ పెట్టినదినములలోపల
నట్టడవుల కైనవచ్చు నానార్థంబుల్
పెట్టనిదినముల గనకపు
గట్టెక్కిన నేమిలేదు గదరా సుమతీ॥ 104

—* మానసబోధ శతకము *—

చ॥ నిలయము కాలగా జదువు నీటికినై యిలుద్రవ్వినట్లు నీ
విల నవసానవేళ బరమేశ్వరుగొల్చి తరింతునంచు నా
సలబడనేల యీతనువశాశ్వతమంచు మదిందలంచి ని
శ్చలమగుభక్తితోడ మనసా హరిపాదములాశ్రయింపుమా॥ 105

చ॥ తను పెనుబాముపట్టుకొన దద్వదనంబువనుండి యీగలన్
గని తిననేగు కప్పగతి గాలభుజంగము దన్నుమ్రింగగా
ఘనవిషయాళిగోరెడి జగంబిది నిత్యముకానిదంచు నీ
వనిశము నమ్మి భక్తి మనసా హరిపాదములాశ్రయింపుమా॥ 106

చ॥ విటుల వృథాభిలాషలను వేడుకదెల్పుచు చిత్త మర్థసం
ఘటనమునందు జేర్చు గణికాసతిరీతిని లౌకికక్రియా
పటిమను సర్వకార్యము లపారముదంబున నిర్వహించుచున్
జటులతరాత్మబోధ మనసా హరిపాదములాశ్రయింపుమా॥ 107

—* రాజకంఠీరవ శతకము *—

మ॥ విలసత్కావ్యకళారసజ్ఞతలు తద్విద్యాపరిజ్ఞానవే
త్తలకుంగా కతిమూఢచిత్తులకవేలా పుణ్యభాగీరథీ
దళితాంభోరుహమండసంభవపురంద్రగానమాధుర్యనాం
ఛలు జోరీగలకేల తేంట్లగతి గృష్ణా రాజకంఠీరవా॥ 108

—* సింహాద్రి రామాధిప శతకము *—

శా॥ శృంగారైకరసప్రధానకవితా శ్రీసూక్తిచే నంగనా
పాంగాలోకన భాషణాదికముచే భాసిల్లుగానంబుచే

సాంగంబౌచు గరంగ దేవ్వనిమనం బౌతండు లాంగూలముం
శృంగద్వంద్వము లేని యెద్దనబడుం సింహాద్రిరామాధిపా॥ 109

శా॥ రెండే వచ్చినబోవు పోయినయెడం రెండేసుమీ రావికం
రెండే వచ్చుచుబోవుచుండు నెపు డుర్విం మానవశ్రేణికిం
దండిన్బల్వగుకీర్తి నిందలును మానప్రాణముల్జూడ్కికిం
మెండౌ కష్టసుఖంబులు న్గ్రమమునం సింహాద్రిరామాధిపా॥ 110

—* దారేషణము *—

ఉ॥ చేక్కెరపూతపూసినవిషంబులు భామలవాక్యవైఖరుల్
చీక్కగ వెన్నమెత్తినసిల ల్వారిబోణులచిత్తముల్ మణుల్
చెక్కినసంకెలల్ సతులచేష్టలు కొమ్మల నమ్మవచ్చునా
యక్కట షేకవన్నెపులు లంగనలెన్నిట నెన్నిచూచినం॥ 111

—* పుత్రేషణము *—

చ॥ కొడుకులు గల్గలేదనుచు గొన్నిదినంబులు చింత బిడ్డల
న్బడసిన నాయువుం సిరిగుణంబులుగల్గునో గల్గవోయటం
చుడుగనిచింత యన్ని గడునొప్పిన నన్నము బెట్టి గారవం
బిడుదురొ లేదొయంచు వచియించుట కందనిచింత తండ్రికె
ప్పుడు గడుచింతసేయుదురు పుత్రులు శత్రులుగాక మిత్రులే॥ 112

—* ధనేషణము *—

సీ॥ కామరోషాదిదుష్కరశత్రువర్గప్రతాపప్రధానసాధనము ధనము
కైవల్యసంప్రాప్తి కారణవైరాగ్య ధర్మమార్గావరోధనము ధనము
జన్మపరంపరాసంపాదకానేక ఘనకర్మజాలవర్ధనము ధనము
సతతాన్యదేశసంచారసమయ పాంథజనచోరజనితప్రథనము ధనము
గీ॥ గలిగి గర్వంబుబెరిగి దుఃఖంబునదికి
బెనచు నజ్ఞానపావకేంధనము ధనము
స్వప్నలబ్ధపదార్థంబు పందమునను
దలచిచూడంగ వట్టిదంధనము ధనము॥ 113

—* చాటుధారలు *—

ఉ॥ కానిరసూనసరై తుదకు గాడిదనాలకనై వెసన్ రసా
భాసకు మూలమై వికటపద్ధతియై సికిపట్లగోత్రమై
చేసితివింతకాపురము సిగ్గునుమాలినదాన నేను నీ
కోసము మోసపోయితిని కొంగనునమ్మిన చేపపోలికన్॥ 114

చ॥ కలధనమెల్లనూడు చిరకాలము దుఃఖముమూడు దేహము
న్మలమలమాడు నున్సరవి మల్లశిమొది విరాళి నన్యులన్
గులసతిగూడు బంధుతతిగొంకుచువీడు పరంబునూడు సా
ధులకును కీడుమూడు బహుదుఃఖకరంబగు వేశ్యగూడినన్॥ 115

చ॥ తగబరికించిచూడ మరుతాపమునొందగజేసి రిత్తగా
నగవులు నన్నియల్నెఱపి వాంఛజనింపగజేసి చేతిలో
నగదుహరించి పిమ్మటను నాతని నక్కరసేయకుండ వే
వెగటులుచేయబూనెదరు వేశ్యకు నేమములేదొకింతయున్॥ 116

క॥ ధర శృంగారము హాస్యము
కరుణము వీరము భయానకము బీభత్సం
బురు రౌద్ర మద్భుతము శాం
తరసంబును కృతులదనరు దైత్యవిదారీ॥ 117

ఉ॥ నస్యము శీతమత్తకరి నానెనపెంతుగభీరధీరపం
చాస్యము గాఢసుప్రసిబిడాంధతమఃపటలార్కబింబ సా
దృశ్యము వేదశాస్త్రపరశేప్సిత పండిత వాగ్విచిత్రసా
రస్యము సర్వలోకజనరంజనదాస్యము రాజవశ్యమున్॥ 118

గీ॥ మొదల పెంపుతెలుపగన మెప్పుచూపు
పిదప గురియుంచుపట్టున బెదరుచూపు
దగిలి యెడబాయఁజేయుసి దిగులుచూపు
కనుల దోబూచిజూపు నాకన్నెచూపు॥ 119

ఉ॥ త్యాగము విక్రమంబు సుకృతంబు నిగర్వము బాధుమిత్రసం
యోగము పెత్తనంబు వినయోక్తులెఱింగి నటింపనేర్పు.ని
య్యోగులు; సంతతంబును గుయుక్తుల మాయల విఱ్ఱవీగు ని
య్యోగులు రాజయోగులవయోగులు రోగులు జోగులిమ్మహిన్॥

కం॥ నియ్యోగిలేనియోలగ
మయ్యయ్యో రసవిహీన మదియెట్లన్నన్
యొయ్యారిగబ్బిగుబ్బల
పయ్యెద లేనట్టి విధముపరికింపంగన్॥ 121

ఉ॥ నూతనకేళి బాలికమనోరథకేళుల క్రీడసల్పగా
నాతలమోము జేర్చి విభు డన్యవిచారము సేయుచుండగా
సీతరళాక్షినవ్వి సగమీసినసింహము క్రిందనేనుగన్
నాతిలిఖించిచూపి నిజనాథుడుసంతసమొందె నప్పుడున్॥ 122

కం॥ ఫలభూజంబులచెంతను
నిలువెల్లనుముండ్లతోడ నిలిచితివకటా
ఫలమీయసీయ వ్రసగవు
ఇలలో నోతుమ్మచెట్ట యేలపొడమితో॥ 123

మ॥ నయనానందకరంబు నందితముగా నానాద్విజశ్రేణి కా
శ్రయమైనట్టి మహీజమంచు నళులాసంజెంది తద్వాసన
క్రియకు న్బుష్పరసంబులేకడలుమాడ్కిన్ సుందరాకారుని
ర్గయునాశింతురుగా కెఱుంగుదురె యంతస్సారనిస్సారముల్॥ 124

సీ॥ క్షీరఘటాంబుధక్షితికుంభసంభవ బహుమూషకోరగ పక్షిరాజ
వృశ్చికదానవ విష్ణుసుదర్శన ధరగిటతిమిత మార్తాండతేజ। కుక్కు
టపర్వత ఘోరవజ్రాయుధ శలభసంకుల దవజ్వాలకేల। శుకకుల
మత్తేభ నికర కంఠీరవ యాజ్యసేరథ బడబాగ్నిరూప।

చనుఁడను నాకునీఁడగునా సాగుజనుంచును దోసుపల్కెన
స్లగఁ గుగ బంధిలోత్తముల నల్పులుపల్కెను రెంచిచూడఁగన్ ॥137

—* కోమటి గొల్లవాని సంభాషణ *—

ఉ॥ నల్లనిదేము శేరి
మృగనాభిర గొల్లఁడ
గొల్ల—దీని తిందురా।
కో—అల్లదికాదు స్త్రీల చనులందున బూతురు
గొల్ల—పూసినంతలో।
ఝల్లునచేపునా మొగసిరెన్నున సారెకుచౌకళించునా
పుల్లెలమేక సెన్నులకు బూసిన దూసిన చేపులిచ్చునా 138

ఉ॥ పీనసరోగి నిన్ను దిలపిష్టసమానముగా దలంచినన్
వాని వివేకశూన్యతకు నందగ నేల కురంగనాభమా
మానవతీలలామ కుచమండలమండిత చిత్రవల్లికా
సూనవిశేషవాసనల జొక్కెడి నిన్ను జగంబెఱుంగదే॥ 139

—* కొంగరాయంచల సంభాషణ *—

కొం-ఉ॥ ఎవ్వగుమీరు కాళ్ళు మొగమెఱ్ఱన
హం—మేము మరాళరాజులమ్
దవ్వులనుండి వచ్చితిమి
కొం—దానివిశేషములెవ్వి చెప్పుడీ
హం—మవ్వపు గాంచనాబ్జములు మౌక్తికముల్గల నన్న
కొం—నత్తలో
హం—యవ్విమెఱుంగమన్న
కొం—నహహాయనినవ్వె బకంబులన్నియున్॥ 140

ఉ॥ కొందరు పార్థుబెక్కెములు కొందరు కాలునివాహనంబులున్
గొందరు భైరవేశ్వరుని గుఱ్ఱము లీశ్వరవాహనంబులున్

గొందరు కృష్ణజన్మమున గూసిన ధన్యులు నెంచిచూడగా
నందఱికందరే మఱియు నందఱికందరె యందఱందరే॥ 141

శా॥ ఏకాలంబున నేవయస్సున నరుండేయూర నేభూమిలో
నేకర్మంబుసమాచరించునొ ఫలంబేమేమి సిద్ధించునో
యాకాలంబున నావయస్సున నరుండాయూర నాభూమిలో
నాకర్మంబుఫలంబునొందు స్థిరమయ్యా దీనసంరక్షకా॥ 142

—* అష్టకష్టములు *—

సీ॥ పరదేశయాత్రకై పరతెంచుటొక్కటితనకుదానై వాడుకొనుటరెండు
కులసతీమణిని దా దొలగియుండుట మూడు వివరింపయాచకవృ
త్తినాల్గు। సరివారియిండ్ల పంచలకుజేరుటయైదు గుసగుసలుగని
ప్రభుగొల్చుటారు। పేదువులేమిని రచ్చ నెదిరించుటయు నేడు నె
న్నగా దారిద్ర్య మెనిమిదవది।

గీ॥ అష్టకష్టములివి వీవి నాను మాన
వులకు సౌఖ్యంబెపుడులేదు తలచిచూడ
భానునిభ తేజ లక్ష్మణాంబాతనూజ
మనుజ మందార సింగనమంత్రివర్య॥ 143

క॥ పదివేలమాడలిచ్చిన
నిది కొమ్మని నూరువేలనిడినప్పటికిన్
దుదప్రియము పలుకకుండిన
మదిగుసుమీ గుంటుపల్లి ముత్తామాత్యా!॥ 144

ఉ॥ పాలకుగుండు కౌరవునిపాలిటికిబోయి యతండు లోభియై
పాలిడనంచుబల్కనెడ బాలు పెఱంగెఱిగింప భీమభూ
పాలునిపాలు తాను దన పట్టణరాజ్యములన్నపాలు భూ
పాలకుమారవర్గ మొకపాలది మాయభిమన్యుపాలు నా
పాలు సమస్తసైన్యమని పల్కెవె పంకజనాభ యచ్చటన్॥ 145

[illegible]

[illegible]

1 [illegible]
2 [illegible]
3 [illegible]
4 [illegible]
5 [illegible]
6 [illegible]
7 [illegible]
8 [illegible]
9 [illegible]
10 [illegible]
11 [illegible]
12 [illegible]
13 [illegible]
14 [illegible]
15 [illegible]
16 [illegible]
17 [illegible]
18 [illegible]
19 [illegible]

శ్రీ

శ్రీరస్తు.

శ్రీరంగమాహాత్మ్యము.

వచనకావ్యము.



ఇది,

శ్రీరంగమున మండపము యెదుట

పుస్తకవ్యాపారముచేయు

శ్రీనివాసపిళ్లైవారిచే

మురహరి ముద్రణాలయమునందు

ముద్రించి ప్రచురింపబడియె.

దీని ధర) 1922 (4-అణాలు.

శ్రీరంగమహాత్మ్యమునందలి విషయసూచిక.

విషయములు. పుట. సంఖ్య.

1 అధ్యాయము 5
2 అధ్యాయము 9
3 అధ్యాయము 15
4 అధ్యాయము 19
5 అధ్యాయము 21
6 అధ్యాయము 29
7 అధ్యాయము 33
8 అధ్యాయము 41
9 అధ్యాయము 47
10 అధ్యాయము 52

తీర్థమహాత్మ్యము.

గంగాదేవియు కావేరియు పంతమాడుట 50
1 చంద్రపుష్కరిణీ తీర్థమహాత్మ్యము 53
2 బిల్వతీర్థమహాత్మ్యము 54
3 జంబుతీర్థమహాత్మ్యము 55
4 అశ్వతీర్థమహాత్మ్యము 55
5 ఫలాసతీర్థమహాత్మ్యము 56
6 పున్నాగతీర్థమహాత్మ్యము 56
7 వకుళతీర్థమహాత్మ్యము 57
8 కదంబతీర్థమహాత్మ్యము 57
9 రసాలతీర్థమహాత్మ్యము 58

తీర్థమహాత్మ్యము-సంపూర్ణము.



శ్రీమతేరామానుజాయనమః.

శ్రీరంగ మహాత్మ్యము - వచన కావ్యమునకు

పీఠిక.

శ్రీరంగధామని మహాద్భుత సన్నివేశే ।
వ్యక్తస్స్వయం ప్రణవవర్ష్మణి వేశశృంగే ।
దివ్యేవిమాన తిలకే కృతనిత్యవాస ।
శ్రీరంగరాజచరణౌ శరణం ప్రపద్యే॥

శ్రియఃపతియై, శ్రీవైకుంఠ నికేతనుండై నిత్యముక్తానుభావ్యుడై నిరతిశయానంద యుక్తుడై ఆశ్రితవాత్సల్యుడైన శ్రీమన్నారాయణుని కొలచునట్టి వారును, దండకారణ్యవాసులును, పరమ భాగవత శిఖామణులగు పరాశర, పుండరీక, వ్యాసాంబరీష, శుక, శౌనక, వసిష్ఠ, వాల్మీకాది మహాత్ములందరు నిత్య నైమిత్తిక జప తప యజ్ఞ యాగాది షట్కర్మనిరతులగుచు భగవద్ధ్యాన పరాయణంబుగా కాలముగడుపుచుండ, నొక్కనాడు ఋషిపుంగవుండగు నారదమహర్షి యేతెంచుటంగని యెదుర్కొనిపోయి సాష్టాంగ దండప్రణామంబులాచరించి వెంటబెట్టుకొని వచ్చి యుచితాసనంబున గూర్చుండబెట్టి అర్ఘ్యపాద్యాది విధులచే పూజించి కుశల ప్రశ్నచేసి యిట్లనిరి.

అయ్యా మునికులతిలకా! మాపుణ్య తపోఫలముచేత ఇచ్చటికి జనుదెంచితిరి. మా జన్మంబు సఫలంబైనది మాకు అనేక కాలంబుగా నొక్కసందేహంబు జనించియున్నది అది యెట్లనిన.

శ్లో॥ అయోధ్యామధురామాయా కాశీకాంచీ అవంతికా ।
పురీద్వారవతీచైవ సప్తైతే మోక్షదాయకాః॥

అనునట్టి అయోధ్యమొదలగు పుణ్యక్షేత్రము లనేకములును,

శ్లో॥ గంగేచయమునేచైవ గోదావరీ సరస్వతీ।
నర్మదాసింధుకావేరీ జలేస్మిన్ సన్నిధింకురు॥

అనునట్టి గంగ మొదలగు పుణ్యతీర్థము లనేకములు కలవుగదా వాటినన్నిటిలో మిక్కిలి పవిత్రమైనదియు మోక్షదాయకమైనదియైన పుణ్యస్థలమును పుణ్యతీర్థము నెట్టిదోవాటిని తెలియచెప్పుమని ప్రార్థించిరి.

అందులకు నాబుషిశ్రేష్ఠుడు అయ్యా తాపసోత్తములారా! తొల్లి నాకును ఇట్టి సందేహముగలిగి స్వర్గమర్త్య పాతాళలోకంబుల సంచరించుచు నొక్కనాడు కైలాసంబునకు బోయి అందు పార్వతీసహితుడై ప్రమదాధి గణములతోగూడియున్న మహాభాగవత శిఖామణియగు పరమశివునిగూర్చి సాష్టాంగదండ ప్రణామంబులాచరించి వినయ విధేయుడై యాతని ఆజ్ఞానుసారముగ గూర్చుండి నాకుంగలసందేహమును విన్నవింప నాపరమశివుడు మిక్కిలిసంతోషించినవాడై నాయందను గ్రహించి అయ్యాతాపసోత్తమా త్రిలోకసంచారులగు మీకు తెలియనిదేమున్నది, అయినను నాకు తెలిసినంతమట్టుకు తెలియజేసెద నావధానుడవై వినుమని భూలోక వైకుంఠమనునట్టి శ్రీరంగ మహాత్మ్యమును జెప్పసాగెను.

శ్రీరంగమహాత్మ్య కథాప్రారంభము.

మొదటి అధ్యాయము.

అయ్యా తాపసోత్తమా! శ్రీమన్నిఖిలలోక చరాచరంబులకు కారణభూతుండును, ఆదిమధ్యాంతరహితుండును, దేవాదిదేవుడైన శ్రీమన్నారాయణమూర్తి పరవ్యూహ విభవాంతర్యామి అర్చారూపంబుల పరిగ్రహించి భూలోకమునందు బద్ధసంసారుల కడతేర్చుటకై రామకృష్ణాద్యవతారంబుల పరిగ్రహించినట్టి పుణ్యక్షేత్రములన్నిటిలో చోళదేశంబున కావేరీతీరమున చంద్రపుష్కరిణీ గట్టుననుండు శ్రీరంగక్షేత్రము యొక్క మహిమను వర్ణింప రెండువేల నాలుకలుగల ఆదిశేషునికిగూడ నలవికాదు, అట్టిపుణ్యక్షేత్ర మహిమను కొంతమట్టుకు వివరించెద నాకర్ణింపుము.

ఓమునికుల సార్వభౌమా! అట్టిశ్రీరంగమునకు బోయినవారును; అచ్చట నొకక్షణకాలము వసించినవారును, యాక్షేత్రమునపారునట్టి కావేటిలో స్నానముచేసినవారును లేక దర్శించినవారును, యమలోకమునకు దూరస్థులగు నదిగాక మరణోపద్రవములును అకాలమరణములును

జెందుదురు కాబట్టి మహాత్ములైన బుద్ధిమంతులగువారు అట్టి శ్రీరంగ క్షేత్రమునకుబోయి కావేటినదిలో జలకమాడి రంగవిమానమునుదర్శించి శ్రీభూనీళాసమేతులగు శ్రీరంగనాథుని నేత్రోత్సవముగదర్శించి తమకు గలిగినకొలది అతిథిఅభ్యాగతులకు దానముచేసి తమజీవితకాలములో తుమ్ముచునప్పుడు, దగ్గునప్పుడు, నిట్టూర్పులు విడుచునప్పుడు, అధికాయాసము జెందునపుడు, ఆవళించునపుడును, పాపాత్ములగువారితో మాటలాడునపుడును, కూడునపుడును, నిలచునపుడును, కూర్చుండునపుడును, తెలివితప్పి అసంగత కార్యములు చేకూడునపుడును, మనోవాక్కాయకములనెడి త్రికరణశుద్ధిగా శ్రీరంగనాథాయని చెప్పుచు గాలముగడపిన మోక్ష సామ్రాజ్యమును తప్పక జెందుదురు.

అదిగాక తమబిడ్డలకు అట్టిరంగనాథుని పేరుబెట్టి బిలచినట్లయినను యెగతాళిచే వానినామమును పలికినట్లయినను, దుఃఖముకలిగి నప్పుడు వెగటుచెచేప్పినట్లయినను యెవ్వరయినను చెప్పగా వినినట్లయినను పంచ మహాపాతకములు గూడతొలగించును.

మరియు, నాశ్రీరంగధాముని నామమును రెండుతేపలు రంగా! రంగా! యని పలికినట్లయిన పూర్వోత్తర జన్మములందు జేసినపాపములన్నియు సూర్యుని గన్న చీకటివలె నశించునదిగాక సప్తసముద్రములజే చుట్టబడిన సప్తద్వీపవాసులగు మహాత్ములచే కొనియాడబడుదురు.

మరియు వేయి యోజనములుగల దూర మందుండు వాడైనప్పటికిన్ని శ్రీరంగస్థలమును తలచిన మాత్రమున వానికి ముందు వెనుకటి యేడుతలమరల వారిపూర్వోత్తర జన్మములందు చేసిన పాపములన్నియు నశించి పుణ్యాత్ములగుదురు.

మరియు యేద్వీపవాసులయి నప్పటికిని ప్రత్యక్షవైకుంఠమనునట్టి శ్రీరంగముయొక్క దిక్కునసిలిచి చేతులుమోడ్చితలకుపై కెత్తుకొనిస్థిరచిత్తులై యుండి శ్రీరంగనాథాయని ధ్యానించిన జన్మాంతరములయందుచేసిన పాపములన్ని నిప్పునబడ్డదూదివలె భస్మమైబోవునదిగాక చంద్రపుష్కరిణిలో స్నానసంధ్యాద్యనుష్ఠానములను యజ్ఞయాగాది షట్కర్మములను చేసిన మహాత్ములు పొందునట్టిఫలములను తప్పకపొందువారగుదురు.

మరియు యేకాదశి అమావాస్య పున్నమ మొదలగు వ్రతకాలములందు శ్రీరంగధామునిగూర్చి వ్రతోపవాసములు సలుపుటకు శక్తిలేనివారైనప్పటికిన్ని ముక్కోటి యేకాదశినాడు మాత్రము త్రికరణ

శుద్ధిగలిగి తులసితీర్థముతో తృప్తిజెంది యాపగలుగడపి రాత్రియంతయు శ్రీరంగధాముని దివ్యమంగళ గుణకీర్తనలను పారాయణముచేసి పరమ భాగవతోత్తముల సాంగత్యముచేకాలముగడపినవారికి ఇహపర లోకసుఖముల ననుభవించునది గాక సకలపాప విముక్తులగుదురు. ఇంకను పితృదేవతలుగూడ మనవంశముననొక సుపుత్రుడుపుట్టి మంచి విద్యాభ్యాసాదిసకలగుణ సంపన్నుడై శ్రీరంగక్షేత్రమునకుబోయి కావేరినది మొదలగు పుణ్యతీర్థముల స్నానముచేసి శ్రీలక్ష్మీసమేతుడునునిత్య ముక్తులతో నమానులగు ఆళ్వారాచార్య పరివేష్టితుడునైన శ్రీరంగధామునియొక్క కల్యాణగుణములనెడి అమృతపానముచే ఆనందమగ్నుడై ఒకభాగవతునికైన అన్నదానము చేయగలడా, అంతకు శక్తిలేకున్న ఒకకాసైనప్పటికిన్ని నొకయతిథికి దాన మిప్పించగలడా, అంతకు శక్తిలేకున్న పిడికెడు గడ్డియైనకోసి ఆక్షేత్రమందుండు యావుకైనను భక్షింపజేయఁడానికిదివారాత్రములు మెడతెగక తపస్సు జేయుచుందురు.

ఇట్టి క్షేత్రమహిమ నానాటవృద్ధిబొందియుండగ యమపట్టణమును ...మూలలనున్నదోయనియు నరకమనునది ఎట్టిదోయని ఎఱుగక ...నులందరు శ్రీ రంగనామధ్యాన పరాయణులై ముక్తినిజెం... యమధర్మరాజు తన పట్టణమునకు భూలోకవాసులెవ్వరును ...డకుండుటచే తన యాధిపత్యమునకు వీలులేకుండుటను తలం...న యిట్లనిచింతించెను.

...దేవలోకవాసులగు దేవతాశ్రేష్ఠులుగూడ భూలోకమున జ...గనాధుని సేవప్రాప్తమగునాయని రేయుంబగళ్ళు భగవం...స్సుచేయుచున్నారు.

...యిట్లుండ భూలోకమునందే జన్మించిన వారి భాగ్యమేమన...యు భాద్రపదమాస కృష్ణపక్ష త్రయోదశి దినమున శ్రీరం...బోయి కావేరినదిలో పితృతర్పణంబు చేసినట్టయిన వారికి వి...ఫలము సిద్ధించునదిగాక పాపవిముక్తులై మోక్షమును జెందుదురు మాసములన్నిటిలో శ్రేష్ఠమైన మార్గశిర మాసమంతయు కా...ద్రపుష్కరిణి తీర్థముల స్నానమాచరించి దృఢచిత్తుడై నిలచి శ్రీ...ధు డాదిగాగల భాగవతోత్తములసేవించి భగవధ్యాన పరాయ...గావించినవాని వంశస్థులందరును విష్ణులోకమును పొందుదురు.

ఆషాఢ శ్రావణ భాద్రపద మాసములయందు వచ్చుటనే నివసించుచు ఉషత్కాలము లందు కావేరి మొదలగు తీర్థంబుల స్నానపానాది కృత్యములను దీర్చుకొను నట్టివారి పుణ్యవిశేష మింతింతయని లెక్కింప శక్యముకాదు.

ఇదిగాక నూటయెనిమిది దివ్య తిరుపతులకును ముప్పదిమూడుకోట్ల తీర్థములకును పోయివచ్చినవారి పుణ్యఫలము యీ శ్రీరంగముననొక్క రాత్రినసించిన అంతటిపుణ్యఫలము సిద్ధించునదిగాక,

మనపట్టణపుదిక్కును గూన తలంచనివారలై యున్నారుగదాయని యమధర్మరాజు మిక్కిలి చింతాక్రాంతుడై యుండెను. ఓనారదమౌనీ యింకను నొకవిశేషంబుకలదు అదెట్లనిన యెవ్వరైన శ్రీరంగక్షేత్రమునకు పోవుటకనుకూలించని పక్షమునందు శ్రీరంగయాత్రచేయ నపేక్షగల వారికి తనయథాశక్తినిఅన్నదానాది సత్క్రియలచే నాదరించిపంపినట్టియిన తానా క్షేత్రమునకు బోయినవారి ఫలమును బొందునదిగాక యీ భూలోకమునందును ధనకనక వస్తువాహనాది భాగ్యములనున్ను ఆ
రారోగ్యాభివృద్ధులనున్ను బొందికడపట దేహవిముక్తుడై దివ్యశ
బొంది సూర్యమండలమును భేదించుకొనిపోయి విరజానదిదా
కుంఠముననేగి నిత్యసూరులతో గలసి పునర్జన్మనములేక అ
మునననుభవించుచుండును,

ఆహా శ్రీరంగక్షేత్రముయొక్కయు, శ్రీరంగనాథుని
మహిమను యేమనికొనియాడ బోవుచున్నాను. పరమహా
లోకమున జన్మించినట్టి మహాపాతకులగు బద్ధసంసారులగు
క్షేత్రమునకు బోవలయునని తలంచిన మాత్రమున వారి
ములన్నియు నశించి యమలోకము నందిజూడకున్నారు.

మరియు శ్రీరంగక్షేత్రమునకు యాత్రచేయు క
తోత్తములకు లోహపాత్రప్రధానమిచ్చి నట్టయిన శ్రీరంగస్థ
చి నిరంతరము శ్రీరంగనాథునసనుభవించునట్టి వారిపుణ్యఫల
ధికఫలమును బొందుదురు.

మరియు శ్రీరంగక్షేత్రమున వసించెడి భాగవతోత్తము
ర్ణదాన మాదిగా దశవిధ దానములు మిక్కిలి ప్రియముతో చే
త్తమము. అంతకుశక్తిలేనియెడల శ్రీరంగక్షేత్రమున శ్రీరంగనాథ
చునట్టి భాగవతోత్తములకు కావేరిజలము నొకచెంబెడు నె

యుప్పించిన పైచెప్పిన దానములన్నియు చేసినవారేయగుదురు. అదిగాక యెట్టిపవిత్రమైన పుణ్యతీర్థములలోను పుణ్యనదులలోను స్నానముచేసిన పుట్టికిని ఆతీర్థము కావేరి చంద్రపుష్కరిణిగా భావించి స్నానసంధ్యాద్యనుష్ఠానములు చేసినట్లయిన యట్టివారు శ్రీరంగనాయకులయొక్క కృపావిశేషముచే మోక్షపదవిననుభవించు వారౌదురు.

పూర్వమొకప్పుడు కృపాసముద్రుడగు శ్రీమన్నారాయణమూర్తి యీ మాయాప్రపంచమునందుండు బద్ధసంసారులగువారు జనన మరణాద్యవస్థలచే బాధపడుచుండుటను జూచి మిక్కిలి కరుణగలవాడై యిట్లు చెప్పందొడంగెను.

సంసార చక్రమునబడి పొరలుచున్నట్టి బద్ధసంసారులగు ఓ పాపాత్ములారా! మీరీసంసార సంబంధమునువదలి మోక్షమును పొందుట కిచ్ఛయుండెనా భూలోక వైకుంఠమనునట్టి శ్రీరంగక్షేత్రమునకు బోయి విరజానదితో సమానమగు కావేటిలో స్నానాది కృత్యములను దీర్చికొని మంత్రములన్నిటిలో మిక్కిలి పవిత్రమైనటువంటి మూలమంత్రమగు తిరువష్టాక్షర మంత్రరత్నమును జపించి యాకావేటిలో నొకచెంబు జలమునుముంచి నొక భాగవతునకు దానముచేసినట్లయిన మహాపాతకముల నుండి విడిపింప బడుటయేగాక నాదు ప్రియుమైన భక్తుడగును.

ఇట్టిమహిమగల శ్రీరంగక్షేత్రము కావేరి మొదలగుపుణ్యతీర్థముల నెవ్వడైన దూషించినట్టయిన వాడు బ్రాహ్మణోత్తముడుగానుండినప్పటికిన్ని ఛండాలుడేయగును. కుక్కమాంసములు భక్షించునట్టి ఛండాళుడైనప్పటికిన్ని నాకు వాసస్థానమైన శ్రీరంగక్షేత్రమును ఒకతేప త్రికరణశుద్ధిగ ధ్యానించినట్టయిన యజ్ఞయాగాది షట్కర్మనిరతుడగు బ్రాహ్మణునికంటె అధికుడగు నదిగాక బ్రహ్మరుద్రాదులచే కొనియాడబడదగినవాడగునని తానే చెప్పియున్నాడు. దేవతలలో శ్రేష్టుడు శ్రీమన్నారాయణుడు, విద్యలలోగొప్పది వేదము, మంత్రములలో మొదటిది ప్రణవము, యెట్లో యట్లు క్షేత్రములలో నతిశయమయినది శ్రీరంగము, నదులలో శ్రేష్ఠమయినది కావేరి, గనుక బుద్ధిమంతులగువారు యీవిషయము నెరిగి యాతీర్థమున స్నానముచేసి శ్రీరంగధాముని సేవించినట్టయిన పరస్త్రీలగోరుట, కల్లుత్రాగుట, బంగారు దొంగలించుట, గురుపత్నీగమనించుట, బ్రాహ్మణునిచంపుట మొదలగు పంచమహాపాతకములను నశించి పరమపదమునకుబోయి నిత్యానందమగ్నులై యుందురు. పై నుదహరిం

చిన శ్రీరంగమహాత్మ్యమునందలి మొదటియాశ్వాసము నెవ్వరైన శ్రద్ధతో వినినట్టులైన లేక చదివినట్టులైన లేక వ్రాసినట్టులైన అట్టివారికి నాయురారోగ్య నైశ్వర్యాభివృద్ధులు గలుగునదిగాక వారి పుత్రకళత్ర బంధువులు మొదలగువారును నిత్యైశ్వర్యనిరతులై పాపవిముక్తులగుదురు. అమావాస్య పున్నమ ఏకాదశి మొదలగు వ్రతదినములందు ఈకథను చదివినవారును విన్నవారును శ్రీరంగనాథుని పరిపూర్ణానుగ్రహము గల్గి యిహమందుండునరకు యాయురారోగ్య నైశ్వర్యములననుభవించి దేహావసానంబున శ్రీవైకుంఠమునకేగి పునరావృత్తిలేక సుఖించుచుందురు.

శ్లో. లక్ష్మీ చరణలాక్షాంక సాక్షాత్ శ్రీవత్సరాక్షసే
క్షేమంకరయసర్వేషాం శ్రీరంగేశాయమంగళం

మొదటి అధ్యాయము - ముగిసెను.

రెండవఅధ్యాయము——ప్రారంభము.

అంత శ్రీమన్నారాయణ చరణారవిందయుగళధ్యాన పరాయణుండగు శ్రీనారద మహాముని శ్రీరంగధాముని చరిత్రమందలి ప్రథమఅధ్యాయమును శ్రవణానంద కుతూహలముగా విని పరమ భాగవత శిఖామణియగు పరమశివునిగూర్చి అభివందనము లాచరించి వినయ వినమితోక్తులచే యిట్లనియె.

అయ్యా! నిఖిల సురమునిగణవంద్యా! పరిపూర్ణానుగ్రహముచే శ్రీరంగక్షేత్రమహిమను కర్ణరసాయనంబు గావించితిరి, దానివలన నేనతి కృతార్థుండనయితిని. యింకను శ్రీరంగవిమానముయొక్క చరిత్రమును, శ్రీరంగధాముని యవతారమును చంద్రపుష్కరిణియొక్క మహిమను వినవలయునని కోరియున్నాడను, గాన పరమానుగ్రహముచే ఆనతీయవలయునని ప్రార్థింపగా పరమశివుడును సంతోషభరితాత్ముడై యెట్టి వృత్తాంతమును చెప్పందొడంగెను.

అయ్యా మునికుల సార్వభౌమా! నీవడుగునట్టి ప్రశ్నలన్నియు నామనస్సునకు సంతోషాతిశయమును బొడముచున్నది.

సర్వాత్ముఁడగువాడును, వాత్సల్య సౌమిత్య సౌశీల్య సౌలభ్యాది షడ్గుణైశ్వర్య పరిపూర్ణుండును, అగు శ్రీరంగధాముని చరిత్రమును విన్నవించుటకు అనేకకోట్ల కల్పములుగూడ చాలదు గనుక సాతరముగునంత విన్నవించెదె వినుమని యిట్లనియె.

తాపసోత్తమా! మహాప్రళయంబున అనేకకోట్ల జీవరాసులున్ను, సప్తకులపర్వతంబులు, అనేక వృక్షజాలములు మొదలగు చరాచరముల న్నియు లయించి అంతటను జలార్ణవమైయుండునపుడు సర్వాంతర్యామి యగు శ్రీమన్నారాయణమూర్తి యొక్కఁడు మాత్రము అండాండ బ్రహ్మాండములన్ని గర్భమందుంచుకొని ఒకచిన్న మఱ్ఱిచిగురాకుపై పరుండి తేలుచు జగద్రక్షణ చింతగలవాఁడై మాయానిద్రజెంది కొంతసేపటికి మేల్కాంచి మాయాప్రపంచంబంతయు నిబిడాంధకారముగ నుండుట నుగని మరల యథావిధిగ సృష్టింపతలచిన మాత్రమున గాఢాంధకార మంతయు తొలగి మిక్కిలి ప్రకాశమానములై యుండె నంతలో తన గర్భస్థంబగు బ్రహ్మాండంబు బయలువెడలునట్లుజేయ వానియందు మొదటబయలును, పిమ్మట వాయువును, దానివల్ల అగ్నియు, దానివలన జలమును గలిగి నాజలమంతయు నాభిస్థలమందు చొచ్చి పృథ్విలోగలసి యా నాభినుండి బంగారుకమలమును బుట్టించె నందు సృష్టికర్తయగు చతుర్ముఖబ్రహ్మను సృష్టించిన నాబ్రహ్మయు దన జన్మస్థితి కారణము లెరుగనివాఁడై మిక్కిలి భ్రమగొని నెల్లదిక్కులం జూచుకొనుచు కేవల రజోగుణయుక్తుఁడై యుండగా పరమకారుణికుఁడగు శ్రీమన్నారాయణుండు హంసరూపమునుబొంది సహస్రకిరణములతో గూడిన సూర్యునివలెను, మహామేరుపర్వతమువలెను నానావిచిత్ర రూపములనుబొంది మిక్కిలి ప్రకాశమానములై తనపుత్రుఁడగు బ్రహ్మదేవుని యెదుట కరకర మను ధ్వనితోవచ్చి నిలచెను.

అంత నాచతుర్ముఖుడు మిక్కిలి యాశ్చర్యమునుబొంది అతులిత సంతోషాన్వితుఁడగుచు ధైర్యము నవలంబించి యాహంస రూపధారి యగు హరినిజూచి నీవెవ్వఁడవనియడుగ దానికామహాపురుషుడు (తోంకామి) యని చెప్పెను. అదిమొదలు నామకరణముచేసినట్లుగా ఆపేరు వృద్ధిబొందుచుండెను.

పిమ్మట హంసరూపియైన నారాయణుండు బ్రహ్మదేవునిచూచి అప్పా! నేను నీతండ్రియైన హరి, నీవు నాపుత్రుఁడవు యనిచెప్పెను.

తోడనే బ్రహ్మదేవుడు తనకుగల సకలభ్రాంతులను విడిచి సాష్టాంగ దండప్రణామం బాచరించి స్వామీ! జగన్నాథా నన్నేలపుట్టించినావు నాకేమిఆనతిచ్చెదవు, ఇక నేచేయవలసిన పనియేమి, అనుగ్రహింపవలయునని ప్రార్థింప నారాయణుదేవుడు మహదానందమగ్నుడై యేకాక్షర మంత్రమును ప్రణవమంత్రము నుపదేశించి దీని నీవు వదలక జపించుచుండుమని చెప్పి అంతర్థానమై పోయెను.

అంత నాచతుర్ముఖుడు ఆప్రణవమంత్రమును హరియనేరెండక్షరముల చేర్చి యెడతెగక జపించుచుండెను, గనుకనే వేదాభ్యాసముచేయువారు మొదట ప్రణవసహిత హరినామమును వుచ్చరించి అంతమునందును యీవాక్యమ్ముతోనే గమనించుచున్నారు.

కాబట్టి వేదాధ్యయనమువలన గలిగెడి దోషములన్నియు నివర్తించి నిరాటంకముగ మోక్షమును బొందుచున్నారు.

అంతట బ్రహ్మదేవుడు తన జన్మస్థానమగు తామరకమలముపై గూర్చుండి తారకమైనట్టి మహామంత్రమును వేయిసంవత్సరముల కాలము యెడతెగక జపించుచుండి దానిమహిమవలన ఆబ్రహ్మయొక్క ముఖమునుండి భూలోకము, యజుర్వేదము, యజ్ఞమునకు కావలసినతొమ్మిదిమంత్రములు, దేవతలలో అగ్నిదేవుడు, వేదములలో గాయత్రియు, మనుష్యులలో బ్రాహ్మణులును, చతుష్పాదజంతువులలో యాగపశువగు తెల్లమేకయు గలిగెను.

మరల వేయి సంవత్సరములు జపింప రెండవ వ్యాహృతియొక్క మహిమవలన బ్రహ్మదేవునియొక్క చేతులనుండి ద్యులోకమును సామవేదమును రాక్షసులు యజ్ఞమునకు కావలసిన పంచాక్షర యుక్తమగు కొన్ని మంత్రములును, దేవతలలో యింద్రుడు, మనుష్యులలో క్షత్రియులు, చతుష్పాద జంతువులలో మరికొన్ని యాగపశువులును వుద్భవించెను.

మరల వేయి సంవత్సరములు జపియించగా మూడవవ్యాహృతియందు చతుర్ముఖుని తొడలనుండి ఋగ్వేదము, సోమయాగమంత్రము అశ్వినీమంత్రమగు సప్తమంత్రములు మనుష్యులలోవైశ్యులు చతుష్పాదులలోనున్ను వుత్పత్తియాయెను.

మరల కొంతకాలము జపించి బ్రహ్మదేవుని పాదములనుండి అథర్వణవేదము యజ్ఞాయజ్ఞ్యమగు ఇరువదియొక్క మంత్రములును, ముప్పది

రెండు అక్షరముయొక్క సంజ్ఞలును మనుష్యులలో శూద్రులును, చతుష్పాదులలో గుఱ్ఱములును పుట్టెను.

అంతనాచతుర్ముఖుడు తన తపోమహిమవలన స్వర్గమర్త్యపాతాళలోకము లాదిగా సకల చరాచరములను సృష్టింపబడెనని గర్వింప సకల జగత్కారణభూతుండగు శ్రీమన్నారాయణుని కర్ణములనుండి మిక్కిలి భయంకరుడగు మధువనే రాక్షసుడును, మిక్కిలి కోపావేశముగల కైటభుడను రాక్షసుడునుపుట్టి సకలలోకములున్న నాశముచేసి కమలజుని కడనున్న నాలుగు వేదముల నపహరించుకొని సముద్రమునమునిగి దాగినవారయిరి. అంత, నాచతుర్ముఖుడు వేదములను పోగొట్టుకొనుటచే నొకటియు తోచక పిచ్చివానివలె సంచరించుచు మిక్కిలి భయభ్రాంతులుగలవాడై తన జన్మస్థానమైన తామరయొక్క నాళముకొనను కనిపెట్టి యానాళమార్గము చొరబడి పోవుచుండగా వాటిపైనున్న కంటకములొరసికొని యటపైనిబోవుటకు వల్లగాక మరల యథాస్థానముచేరి చేయునది యేమియుతోచక మిక్కిలి చింతాక్రాంతుడై మనస్సు దృఢపరచుకొని సర్వేశ్వరునిగూర్చి మొఱబెట్టసాగెను.

ఇట్లు కొన్నికల్పములుగడచుచుండ సర్వపరాత్పరుడగు శ్రీమన్నారాయణుండు క్షీరాబ్ధియందు వటపత్రశాయియై జగద్రక్షణ చింతచేయుచుండ కమలాసనుని ఆర్తధ్వని చెవినిసోకెను. తక్షణము క్షీరాబ్ధినాథుడు దిగ్గునలేచి తన దివ్యదృష్టిచే యాబ్రహ్మయొక్క అభిప్రాయమునెరిగినవాడై మత్స్యరూపమునుబొంది అతివేగమున యెదుర్కొనివచ్చి చతుర్ముఖుని చెంతజేరి అప్పా! యేల యేడ్చదవు భయపడకుము నేను నీ తండ్రిని, పుత్రుడవు గనుక నీవు కోలుపోయిన వేదములను కొనివచ్చి నీకిచ్చెదనని అభయమిచ్చి హయగ్రీవావతారమునుపొంది మధుకైటభులనెడు రాక్షసులనునరకి వారితో కొంతయుద్ధముచేసి రూపుమాపి వేదములనుకైకొని తన విరాట్స్వరూపమును పరిగ్రహించి శంఖుచక్రాదిఆయుధములను పూని గరుడవాహనారూఢుడై కోటిసూర్యప్రకాశమానముతో శ్రీమహాలక్ష్మీసమేతుడై కమలజునిమ్రోలవచ్చి నిలచి యావేదములతనిచేతికిచ్చి అప్పా! యికనైన భద్రముగా కాపాడుకొనుచుండుము సృష్టిస్థితులకు కారణభూతుండ నేననిగర్వించుటచే నీకట్టియవస్థగలిగెను, గనుక అట్టితలంపువుంచ నే నుపదేశించిన మంత్రమును మిక్కిలి భయభక్తులతో జపించుకొనుచు విశ్వసించియుండుమని చెప్పి మరియునిట్లనియె.

శ్లో॥ మంత్రేతద్దేవతాయాంచ తథామంత్రప్రదేగురౌ।
త్రిషుభక్తిస్సదాకార్యా సాహిప్రథమసాధనం॥

అన్నట్లు మంత్రమునందు ఆమంత్రమునందున్న ప్రతిపాదించెడి దేవునియందును ఆమంత్రమును వుపదేశించినగురువునందును, యీ మూడు విషయములందు యెవరయితే భక్తివిశ్వాసములుగలిగి యుండుదురో అట్టివారికి ఆమంత్రము సమస్తమును నెరవేర్చి యిచ్చును.

మరియు యీవేదము గురూపదేశము లేనివారికి ఫలించదు, వేదము సర్వాతిశయమై సకలమంత్రములకు కారణమైనది అట్టి వేదమును నిందింపగూడదు నిందించువాడు బ్రాహ్మణోత్తముడయినను బ్రహ్మహత్యాది పాతకములు జేసినవాడేయగును.

బ్రాహ్మణుడై జన్మించి వేదాభ్యాసము జేయనివాడు సురాపానముసేయునంతటి పాపమును బొందును, వేదము నభ్యసించి దానికి విరుద్ధములయిన అరోపన్యాసములు చేసిన శిశుహత్యాది పాపములను చేసిన వాడగును.

వేదాంతార్థము లుపదేశించిన గురువునందు భక్తివిశ్వాసములు లేనివాడు కూరమృగముల యోనులయందు బుట్టుచు ఉత్తమమైన నరజన్మములెత్తుట కారణములేక నశించును.

శ్లో॥ శ్వపచోపిమహీపాలా ద్విష్ణుభక్తద్విజాధికః।
విష్ణుభక్తివిహీనస్తు యతీచశ్వపచాధమః॥

వేదశాస్త్రాభ్యాసములన్నియును నాయందు భక్తివిశ్వాసమును లేనివాడు మహాపాతకములు జేయునట్టి ఛండాలుడగును.

పంచమహాపాతకములు జేయునట్టి ఛండాలుడై నప్పటికిన్ని నాయందు భక్తిశ్రద్ధలుగలవాడు యతీశ్వరునికంటె అధికుడగును గనుక చతుర్వేదములను అధ్యయనముచేసి నాయందు భక్తివిశ్వాసముగల నాభక్తుని గర్భమందు బుట్టినవానికి సకలపదవుల నొసంగెదను.

ఓ నాప్రియపుత్రకా! నీకుధర్మశాస్త్రము, కామశాస్త్రము, శిల్పశాస్త్రము, వైద్యశాస్త్రము మొదలగునవి యిప్పించితిని ఇక నీవు నాయందు భక్తివిశ్వాసములు గలవాడై యుండి నాచే వుపదేశింపబడిన

మంత్రమును జరిపించుకొనుచు గరుడ, గంధర్వ, కిన్నర, కింపురుష, సిద్ధ, విద్యాధరాది దేవతలను మనుష్యులలోనగు అనేకకోట్ల జీవరాసులును, కొండలు, నదులు, సముద్రములు, మొదలగునవియును వారివారికి తగినట్టి స్వర్గాదిభోగములను వారివారికి తగినట్టి వర్ణాశ్రమ ధర్మములను సృష్టింపుమని యాజ్ఞాపించి శ్రీమహాలక్ష్మీసమేతుడై తనవిరాట్ స్వరూపముతో వైకుంఠమున కేగెను.

నారదాది మహర్షులు ఇవియంతయు శ్రవణానందహృదయారవిందకందళిత భావానంద కందళితులై యుండిరి. శ్రీరంగమహాత్మ్యముననీ రెండవ అధ్యాయమును జదివినవ్రాసిన వినినట్టివారికి ఆయురారోగ్యఅయిశ్వర్యాభి వృద్ధులు గలవారలై శ్రీరంగధామునికృపకుపాత్రులగుదురు.

శ్లో॥ సైకతేసంహ్యాకన్యాయా స్తరంగానిలశీతలై।
అధిరంగభుజంగేంద్ర సుఖసుప్తాయమంగళం॥

రెండవ అధ్యాయము - ముగిసెను.

మూడవ అధ్యాయము—ప్రారంభము.

పిమ్మట నామునిసత్తముండు వుమాపతికి ప్రదక్షిణనమస్కారములుచేసి అయ్యా! భగవంతుడగు శ్రీమన్నారాయణుని కథా ప్రసంగముచే శ్రవణానంద కుతూహలుడనైతి, యికచతుర్ముఖుడుసృష్టిచేసినప్రకారమును వానికి శ్రీమహావిష్ణువు తోడునడిచినవిధమును సవిస్తరముగాఆనతీయవలయునని ప్రార్థింప నాచంద్రశేఖరుం డిట్లనిమె

అయ్యా మునికులసార్వభౌమా! నాకమలాసనుడు శ్రీమన్నారాయణునియాజ్ఞచేత తపస్సుజేయుచు సకలలోకములను సృష్టించి జ్యోతిషశాస్త్రమును పరిశోధింప యింద్రునిఅధికారైశ్వర్యములు కొంతకాలములోనశించిపోవుటనుగ్రహించినదిగాక గరుడ, గంధర్వ, యక్షులు మొదగువారి ఆయురారోగ్య అయిశ్వర్యాభివృద్ధుల కార్యములున్ను మానవులఅల్పాయు అల్పభోగములనున్ను విశదముగ తెలిసికొనవలయునని యి

చ్చయించినవాడై క్షీరాబ్ధియందు వటపత్రముపై శయనించి యోగనిద్రను జెందియున్న తన తండ్రియగు శ్రీమన్నారాయణుని కడకుబోయి నిలబడి బహుకాలము అతిఘోరముగ తపస్సుచేయుచుండెను.

అంతట మిక్కిలి కరుణాకరుడగు శ్రీమన్నారాయణుండు బ్రహ్మదేవుని తపస్సునకుమెచ్చి కూర్మావతారమును పరిగ్రహించి ప్రత్యక్షమాయెను,

చతుర్ముఖుండును శ్రీకూర్మావతారుడగు పరమపురుషుని సేవించి ఓమహానుభావా! నీయొక్క నిజరూపమును దర్శింపచేయుము ఇదివరకు యెన్నడు తమయొక్క విరాట్ స్వరూపంబుయెట్టిదో యెరుగనివాడను గాన నిప్పుడు తమ నిజరూపమును సేవించునట్టి శక్తిని యిప్పించి నా కన్నుల పండువుగ సేవసాయించి నన్ను కృతార్థునిగా జేయుమని ప్రార్థింప శ్రీమన్నారాయణమూర్తి ఓ వత్సా! నీవంటి బ్రహ్మలు యెందరయినను నాయొక్క నిజస్వరూపమును కనుగొనశక్తులుగారు నేను తలంచిన మాత్రమున అనంతరములయిన బ్రహ్మాండములను కల్పించుటకును రక్షించుటకును సమర్థుడను అట్టినేను నాభక్తులుకాని వారెంత బలాఢ్యులైననప్పటికిన్ని నన్నుచూచుటకే అశక్తులగుదురు.

నాభక్తజనులను రక్షించుటకొరకై మొదట మత్స్యమైనది కూర్మమైనది, హంసయైనది, బిడ్డలను ఆలింగనాదులచే తృప్తిపరచునటుల నా వలన సృష్టింపబడిన నిన్ను తృప్తిపరచుటకై పైజేసిన యవతారములు మూటిని నీకు కనబరచితిని నాచే వుపదేశింపబడిన మంత్రమును నీవుజపించుటచేఋగ్యజుస్సామాథర్వణములగు నాలుగువేదములు ఇచ్చితిని.

దానికొక నాశములేక వృద్ధియగునట్లు హయగ్రీవావతారమును పరిగ్రహించి నీకుప్రత్యక్షమైతిని నీకింతటి కార్యయను జేసియిచ్చియును నాయొక్క మహిమను దెలిసికొనలేక యున్నావు,

ఇంకను కొంతకాలమునకు ప్రణవమంత్రమును తిరువష్టాక్షరి మంత్రమునుకూర్చి జపించినట్లులైన నానిజరూపమును యెఱుంగునట్టి సామర్థ్యముకలుగునదిగాక సకల వేదాంతార్థముల సారసమునుగ్రహించగల వునాభక్తులందరును తారకమైన యీతిరువష్టాక్షరి మంత్రమును జపించియే నారాజధానియగు పరమపదమును జేరి నన్నుగూడి యెడతెగనిపరమ

బ్రహ్మానందము ననుభవించుచున్నారు, గాన నీవును అదేప్రకారము అష్టాక్షరిమంత్రమునుజపించుచుండుమనిచెప్పిఅంతర్ధానమాయెను. అంత నాహిరణ్యగర్భుడగుబ్రహ్మ భగవంతుడైన శ్రీమన్నారాయణమూర్తియొక్కయాజ్ఞనుశిరసావహించి తిరువష్టాక్షరి మంత్రరాజమును వేయి దివ్య సంవత్సరములు మరల పునస్మరణ జేయుచుండగా కృపా సముద్రుండగు శ్రియఃపతియు, ఆశ్రితవాత్సల్యుండగు రంగధాముడు కరుణార్ద్ర సమేత ఆకారముగాగలిగినట్టి శ్రీరంగనాయకిసమేతుడై తనపుత్రుడగు చతుర్ముఖునకు ప్రత్యక్ష సాక్షాత్కారముజేయుటకై కోటిసూర్య ప్రకాశమయమైన దివ్య విమానారూఢులై కాంస్య తాళ వేణు వీణా మృదంగాది మంగళవాద్యములుమ్రోవగను, నిత్యముక్తులు పరివేష్టించి వేదాధ్యయనపరాయణులగుచుండగను. నారదాది దేవర్షులు నానావిధములస్తోత్రము జేయగను, తుంబురులుగీతములుపాడగను,గరుడ గంధర్వ యక్షకిన్నరకింపురుషాది దేవగణములు పుష్పవర్షము గురియింపగను, చంద్రసూర్యులు భయపార్శ్వముల వింజామరలువీవగను, దేవదుందుభులుబ్రహ్మాండంబు తూటుపడునట్లు శంఖకాహళ భేరి మృదంగాది వాద్య విశేషములు ధ్వనించగను,విష్వక్సేనుడు బంగారుబెత్తముచేతబట్టుకొని నాతఃరవముతో బిరుదులుచెప్పుచు హెచ్చరికలుపాడగాను, యిట్టి మహోన్నతములగునట్టి మిక్కిలిఘోరమగుతపస్సుచేయుచున్నట్టి కమలాసనుడగు బ్రహ్మకెదుట నిలిచెను అంతట నాబ్రహ్మ మిక్కిలి దేదీప్యమానములగు యీదివ్య విమానమునుజూచి వెఱగుపడి ఒక్కటియుగోచక చంచల హృదయుండై యుండ దేవకట్టియగాడగు నందుడనువాడు బంగారు బెత్తమును చేతంబూని చతుర్ముఖునిజూచి ఓఅనఘాత్మా! లెమ్ము, దేవాదిదేవుడును,అవ్యయుండును,ఆద్యంతరహితుండు నైన శ్రీరంగధాముడు బహుకాలముగ నీవుజేయుచున్నట్టి తపస్సునకు మెచ్చి దివ్య విమానారూఢుడై నీమ్రోల నిలచియున్నాడు, కనులపండువుగ కనుగొనుమని దివ్యదృష్టినిప్పించి సకల వేదాంతసారమగు ప్రణవమంత్రమే యీవిమానమును వానిమధ్య కోటిసూర్యప్రకాశమానమైవెలుగుచున్నవాడేశ్రీరంగధాముడు,ఆప్రక్కబెత్తమును జేతబూనియుండునట్టి మహాపురుషుడే శ్రీరంగధాముని పరిచారకులలోమొదటివాడగువిష్వక్సేనుడు, అని ప్రత్యేకప్రత్యేకముగ అందరిని తేటబడ నెఱింగించిచెప్పిన యాబ్రహ్మదేవుడు మిక్కిలివెఱగంది యింతకు ముందు తనచేసృష్టింపబడిన చంద్రసూర్యులుమొదలగు నవగ్రహములు

ఇంద్రుడు మొదలగు దిక్పాలకులును, అశ్వినిమొదలగు దేవతలునుగాక యేకాదశరుద్రులును, నవబ్రహ్మలు, ద్వాదశాదిత్యులును, సనకసనంద నాదిబ్రహ్మమానస పుత్రులును, సప్తసముద్రములును, స్వర్గమర్త్య పాతాళాదిలోకములును, భూలోకములును, సప్తకులపర్వతములును, సప్తద్వీపములును, వినాయకుడుమొదలగు గణాధిపతులును, అనేకకోట్ల జీవవృక్షరాసులును, ఇవియన్నియు అందుండు బ్రహ్మాండసంబంతయు నందు కనుబడుటనుజూచియాశ్చర్యపడి మితిలేనియానందసాగరమునమునిగియా మధ్యవెలుగునట్టి శ్రీరంగధామమును ప్రదక్షిణములుచేసి సాష్టాంగ దండ ప్రణామం బాచరించి లేచినిలువంబడి అంజలిబద్ధుడై పడమటి దిక్కున శిరస్సును, తూర్పుదిక్కున పాదములును, దక్షిణపుదిక్కున ముఖమును, ఉత్తరదిక్కున వీపునుగానుండి, ఆదిశేషుని శయ్యాతల్పముగానుంచుకొని యెఱ్ఱతామరలవంటి కుడిహస్తమును, కోటిసూర్యప్రకాశమానమగు తనకిరీటమును జూపునట్లుంచుకొని యుండుటను, యెడమహస్తమును పాదకమలములను జూపునట్లుంచుకొని యుండుటను శ్రీభూనీళాది దివ్యమహిషులు పాదకమలములును ఒత్తుచున్నట్లు వుండుటను పూర్ణచంద్రుని తిరస్కరించునట్టి ముఖారవిందమున్ను, చంద్రహారవంటి నెత్తియున్ను, శంఖచక్రాది దివ్యాయుధములడగియుండు పరాక్రమముగల భుజములున్ను, కరుణారసముప్పొంగుచున్నట్టి కమలనేత్రమునున్ను పగడపు తీగవలెప్రకాశించుచున్నట్టి పెదవులున్ను, మిక్కిలి దీర్ఘమగు నాసికమున్ను, సమస్త లోకములను భ్రమింప చేయునట్టి మందహాస విలాసమున్ను, శ్రీమహాలక్ష్మికివునికి బట్టయిన విశాలమగు వక్షస్థలమున్ను, అండాండ బ్రహ్మాండములన్నియణగియున్నట్టి తిరువుదరమున్ను, కమలనాళమువంటి నాభియున్ను, మిక్కిలి దేదీప్యమానములగు కౌస్తుభాభరణమును, మిక్కిలి మనోహరమైయధికపరిమళముతో గూడినతులసి పుష్పమాలికలున్ను, శిరోపాద భాగములందు దుర్గగణపతి సరస్వతులుకొల్చుచున్నట్లుండుటను, మరకతమణిచ్ఛాయను తిరస్కరించునట్టి శరీరకాంతియును, మహామేరువుపై పొదుగబడిన నీలరత్నమువలె ప్రకాశించుచుండుటను, శిరస్సుమొదలగు పాదములవరకు నేత్రానందముగ దివ్యదృష్టిచే దివ్యమంగళ విగ్రహమును దర్శించిసంతోషమును బొంది యారంగవిమానమును ప్రణవముగాను పైశిఖరములునాల్గింటిని నాలుగువేదములు గాను, నాగపర్యంకానన్న మాదిగాగల పీఠమును, బ్రహ్మరుద్రాది దేవతలుగనుభావించి సకలవిధదేవోప

చారము అను విద్యుక్తప్రకారము సాంగముగ నెరవేర్చి ప్రదక్షిణ నమస్కారములుజేసి మిక్కిలి భయభక్తివిశ్వాసములతో అనేకవిధములు గస్తుతించుచుండెను.

ఓతాపసోత్తమా! కమలాసనుడు తనకు ప్రత్యక్షమైనట్టి శ్రీరంగ ధాముని విరాట్ స్వరూపమును అవయవ సౌందర్యాతిశయములను ప్రతిపాదించునట్టి యీ అధ్యాయమును చదివినను వ్రాసినను లేక వినునట్టి మహాపురుషులకు ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధులున్ను శ్రీరంగ ధామునియనుగ్రహముచే పొందుదురని చెప్పి మరల నిట్లనియె.

మంగళం.

శ్లో॥ రజితాద్రినిషణ్ణేంద్ర నీలశైలానుకారిణీ।
శేషేశయాయశ్యామాయా శ్రీరంగేశాయమంగళం।

మూడవ అధ్యాయము - ముగిసెను.

నాలుగవ అధ్యాయము—ప్రారంభము.

అంత నాగాయక సార్వభౌముండగు నారదమహర్షి శ్రీరామనామ పరాయణుండగు పరమ శివునిచే జెప్పబడిన శ్రీరంగధాముని యవతార చరిత్రములు శ్రవణానంద కుతూహలుడై యాలకించి యావలి వృత్తాంతమును అనుగ్రహించి జెప్పవలయునని ప్రార్థింప నాభాగవతశిఖామణియగు చంద్ర శేఖరుడు చెప్పందొడంగెను.

అమ్మా మునికుల సార్వభౌమా! పరమపవిత్ర చారిత్రుండగుకమలగర్భుండు తనకు ప్రత్యక్షసాక్షాత్కారమైన శ్రీరంగధాముడు జగద్రక్షణచింతగలిగి శేషతల్పమున శయనించి యుండుప్రకారము, కన్నుల పండువుగ సేవించుచు ఇంతింతనరాని బ్రహ్మానందమున మునిగి పులకాంకురములు గలిగి ఆనంద భాష్పములు కన్నులు జారుచుండ మైమరచి తనకు సన్నిహితమైయుండు అంతరింద్రియములు బహిరింద్రియములను గూర్చి మొఱలిడుటయెట్లనిన శ్రీరంగసుధాముని పాదకమలములను స్మరించుము, ఓం నుంచలమనస్సాయనియు, రంగధాముని దర్శించు కన్నులు కన్నులుగాని యివికన్నులు గావనియు, సర్వరక్షకుడగు శ్రీరంగనాథుని చరిత్రములు వినునట్టిదే చెవులుగాని యీచెవులు చెవులుగావనియు, శ్రీరంగధాముని

యర్చించుహస్తము లేహస్తములుగాని అవి లేని చేతులుగావనియు, శ్రీరంగధాముని కీర్తించు జిహ్వజిహ్వయేగాని తక్కిన జిహ్వనాలుక కాదనియు, శ్రీరంగనాథుని సన్నిధానంబున కేగునట్టి పాదము లేపాదములుగాని తక్కినది పాదములు కావనియు, శ్రీరంగధాముని మ్రొక్కినట్టి శిరమే శిరముగాని తక్కినది శిరస్సుగాదనియు, ఇట్లునానావిధముల ప్రస్తుతింపుచు నాలుగు వేదములు నాలుగు నాలుకలందు నాట్యములు జేయునట్లు జయజయకంసాంతక, జయజయ దివ్యహంస స్వరూప, జయజయ దేవాదిదేవ జయజయహయగ్రీవ, జయజయ కమలేంద్రా, జయజయ శ్రీఆదివరాహా, జయజయ త్రివిక్రమ స్వరూపా, జయజయ నారసింహా, జయజయరఘురామా, జయజయ బౌద్ధకల్కి స్వరూపా, జయజయ సత్యసంకల్పా, జయజయఫణిరాజశయనా జయజయ సాధుజనాధారా జయజయ సర్వార్థసారా, జయజయ మాధవాచ్యుత, యాదిమధ్యాంత రహిత, జయజయ సహస్రనేత్ర, సహస్రహస్త సహస్రపాదా, జయజయ అఖిలాండకోటి బ్రహ్మాండనాయకా, జయజయ సహస్ర నామాభియుక్తా జయజయదుఃఖవిరహితసుముఖండ జయజయశ్రీరంగనాయకి సమేత, శరణుశరణు నీ ముఖమున బ్రాహ్మణోత్తములును భుజముల క్షత్రియులును, తొడలయందు వైశ్యులును, పాదములశూద్రులు, చంద్రసూర్యులు, నేత్రములయందు నుద్భవించిరి. అదిగాక ఇంద్రాదిదేవతలు నీముఖమున నీపాదయుగ్మము భూలోకము నీనాభికమలము ఆకాశము నీశిరము వైకుంఠము నీచెవులు దిక్కులు మేఘంబువరుణుడను భూదేవి ఇల్లాలును మన్మథుడు మనస్సును, నీరెండు పార్శ్వములును రాత్రిపగళ్లున్ను నీశరీరమంతయు వేదవేదాంగములును యెటుజూచిననీవేకాని వేరేమియుగుపడకున్నయది ఇట్టిసర్వాంత రాత్మకుడగు నిన్నుబొగడ నేనెంతవాడనని వుప్పొంగి గొనియాడుచుండ నంతిపరమకారుణికుడగు శ్రీరంగధాముడు నిరతిశయానందయుక్తుడై పొగడునట్టి కమలజునిజూచి వో నాప్రియపుత్రరత్నమా, నీశస్సున్నకుమెచ్చితిని నీస్తోత్రంబులకు సంతోషించిన వాడనైతిని నివు ప్రపంచంబు సృష్టించి నందులకు సంతుష్టాంతరంగుడనైతిని నానాముములనుపలుకుటజేతను, నాచారిత్రములు బొగడుటవలనను, నివుపరమ పవిత్రుడవైతివి నాకరుణారసముప్పొంగి నియందుప్రవర్తించినది యికనీయభీష్టములనడుగుకొనుము కొఱతలేక యిప్పించుచున్నానని పరమహర్షుడై చెప్పెనని వరమశివుడు సంతోష కలితచిత్తుడై తాపసోత్తమునకెరిగింప నాముని

సత్తముండు పరమానంద కుతూహలుండై శ్రీరంగధాముని కల్యాణ గుణ చారిత్రములును విశేషాతిశయములు గతనమనస్సున వితర్కించి పులకాంకుర గాత్రుడై మెలగుచుండెను. మంగళం.

శ్లో॥ బహుమేకం ప్రసార్యాత్మా ముపధాయాదిపన్నగం।
నిద్రాణీయజగద్రక్షా జాగరూకాయమంగళం॥

నాలుగవ అధ్యాయము - ముగిసెను.

అయిదవ అధ్యాయము—ప్రారంభము.

అంతట మునికుల సత్తముండగు నారదమౌని యుమాపతినిగూర్చి తరువాత చతుర్ముఖుడు శ్రీరంగధాముని వలన పొందినట్టి వరముల ప్రభావములను, వానియొక్క సర్వమంగళ కరమైన గుణాతిశయములను కరుణించి చెప్పవలయునని ప్రార్థింప నాతడు చెప్పుటకు నుద్యోగించెను.

అంత నా శ్రీరంగధాముడు బ్రహ్మయొక్క స్తోత్రములకు మిక్కిలి సంతోషాంతరంగ చిత్తుండై యుండ నాకమలజుండు ఓ దేవాదిదేవా! జగద్రక్షకా! ఆశ్రితవ్యామోహా నీకు నాయందు కృపగలిగియుండునది నిజమే అయినట్లయిన నీవిశ్వరూపముతో నీదివ్యరూపముతో కూడా నాకుదర్శనమిప్పించుచుండ వలయును. అదియునుంగాక యీదివ్యస్థలము ననేయుండి త్రికాలముల యందును నాచేతనే సకల విధోపచార పూజలును కైకొనవలయును యీక్షేత్రమునకు వచ్చియీదివ్య విమానము తోకూడియున్న నిన్ను సేవించెడి భక్తజనులకు ఆయురారోగ్యాదిఅష్ట అయిశ్వర్యములనిచ్చి రక్షించునది గాక వారి దేహావసాన కాలమునగలుగునట్టియాపదలనివారణజేసి నీదియగు వైకుంఠపదవినను గ్రహించి దయజేయువలయునని ప్రార్థింప నా శ్రీరంగనాయకుడు యాతని వాక్యములకు మిక్కిలియుప్పొంగి ఓకమలసంభవా ఇంకనునీవు నూరుసంవత్సరములకాలములందునన్ను భక్తి విశ్వాసములతో పూజించినట్లైనయావలనీవు నాకు నివాసస్థలమగు వైకుంఠమునకు వచ్చినన్ను పరివేష్టించియుండు నిత్యముక్తులతో గూడి నిరతిశయానంద యుక్తుడై పునర్జన్మములేక వర్తింతువు గాకయని ఆనతిచ్చి మరలనిట్లనియె, ఓకమల సంభవా! మఱియు నేను ఈభూమండల ఆకాశమండల వాయుమండల మేఘమండల చంద్రమండల సూర్యమండల మాదిగాగల సప్తావరణ

ములపైనుండు త్రిగుణంబులును, అటమీదనున్న మూలప్రకృతియు, యటమీదనుండు పరమ పురుషుడనగు నాయొక్క పరమపదమనునట్టి శ్రీవైకుంఠమునందు శ్రీభూనీళాది మహిషులతో గూడి అనంతగరుడ విష్వక్సేననిత్యముక్త పరివేష్టితుడనై జయవిజయులాదిగాగల ద్వార పాలకులచేసదా సేవింపబడినవాడై పరబ్రహ్మస్వరూపుడై యుండు నట్టి నేను యీమాయా ప్రపంచమున కుత్పత్తిస్థితియలకు కారణ భూతుడనై యుండి అనవరతము లీలార్థముగ చేతనాచేతనములను సృష్టింపుచు అగ్నియందుండు జ్యోతివలెను సూర్యునియందుండు చాయ వలెను, నువ్వుల యందుండు నూనెవలెను, పుష్పములయందుండు వాసన వలెను, అన్నిటికినేను ఆధార భూతుడనై అన్నియునునాకు ఆదేయమై యుండి బ్రహ్మరుద్రాది దేవతలాదిగాగల సకలజీవరాసులయందును అంతరాత్మనై మెలగుచుండుదును వారివారి పుణ్యాపాపకృత్యముల నెరుగుచు ఆయా పుణ్యపాపములకు తగిసఫలముల ననుభవింపచేయుచు కంటిని రెప్పవలె గాపాడుచుండుదును, ఇదియునుగాక నాకు వసింప దగినస్థలములు ముఖ్యమైనది మూడుగలవు, అవియెవ్వియనిన క్షీరసము ద్రసూర్యమండలము స్వర్గలోకము గనుకనే నాకుత్రిధాముండని పేరు బరగుచున్నది యిట్టి నన్ను దేవతలు మొదలగు సకలచేతనా చేతనము లును మాయాప్రపంచంబున చిక్కబడి నన్నెరుంగజాలరు అందులో మానవులు గర్వాభిమానమను అజ్ఞానముచే మైమరచి నాయొక్క మహిమ నెరుగక సంసార సముద్రమునమునిగి కడతేరలేక యుండు టనుజూచి మిక్కిలి పరితాపముగలవాడనై నీమూలముగ యీయవ తారమును పరిగ్రహించితిని ఇప్పుడైనను నన్నుక్రోధలోభ మోహమద మాత్సర్యాదులచేతనయినను నానామమును పలికినట్టులయిన అట్టివాని చేయివదలక తోడనే రక్షింతును.

ఇకనాయర్చావతార మహిమను కొంతదెలిపెద నాలకింపుమని యిట్లనియె.

నాయొక్క అవతారములు లెక్కలేనివి నాగుణములున్ను అట్టివి యే, ఎవ్వడెవ్వ డేయేరూపమగు దైవమునుకోరిభజించునో వానివాని యభిమతదైవముల కంతరాత్మనైయుండి వాడువాడు చేయునట్టిపూ జ నమస్కారాదులు నాకుచెందుచున్నవి అదెట్లన్నను ఆకాశమున మేఘ మండలి శుద్ధజలము యేలాగున సముద్రమున కలియుచున్నదో ఆలాగే

సర్వదేవ నమస్కారములు తుదకు నన్నే చెందుచున్నది.

అదిగాక మత్స్య కూర్మ వరాహ నారసింహాది తిర్యక్కులరూప ములనుగూడ పరిగ్రహించు నాభక్తులకు గలిగినయాపదల నివారింప చేసెడి వాడనై యుందును

మరియు అచేతనములగు మృత్తుశిలా ద్రుమాను లోహములలో దేనిచేనైన నాయొక్క స్వరూపమును ప్రతిరూపముగ చేసి అందునానావు రూపములు నా హింపజేసి భజించునట్టులయిన వాటిలోనుండి వారు చేయునట్టి పూజలను గ్రహింతును, అట్టివారికి అర్చావ తారమనిపేరు యిగాయర్చావతారమును ఎవ్వడయిన మన్ను రాయి లోహముద్రుమాను అనిభ్రమచే పూజింపక పరిహాసము చేసినవాడు మాతృయోని పరీ క్షించినట్టిపాపము చేసిన వాడగునదిగాక మహాఘోరమైననరకము ననుభవించును మరియు యేలోహముచేత నయినగాని యేమన్ను చేత నయినగాని యేమ్రాని తోగాని నాయొక్కదివ్యస్వరూపమును విగ్రహ రూపముగజేసి నిర్మలుడై యుండి హరియనిధ్యానించి తులసిపుష్ప మాలి కలతో భక్తి విశ్వాసములుగలిగి పూజించినట్టులయిన వానిని వానిపై కిృంది యేడు జన్మములవారిని రక్షించునదిగాక పరమ పవిత్రులనుగా చేయుదును మరియుఎవ్వడైనను మృత్తుశిల లోహదారువులతో నా దివ్య స్వరూపమును విగ్రహ రూపములుగచేసి నానావురూపములను అందుల ఆహింపచేసిన నేను దానియందు నాపూర్ణమగు కళలతో ప్రవేశించి అందునిండియుండుదును.

అట్లు నాభక్తులచే జేయబడిన విగ్రహములు మిక్కిలి పరిశుద్ధ వస్తువులనెత్తి మిక్కిలియందముగను అవయవ పూర్తిగ నుండునట్లును సమదృష్టివల్ల నేత్రములును చిరునవ్వుతో గూడిన ముఖవిలాసముండు నట్లును శంకచక్రాద్యాయుధములు బాహువులందు ప్రకాశించునట్లును శ్రీవత్స కౌస్తుభములు వక్షస్థలమున ప్రకాశించునట్లును మిక్కిలి అద్భు తముగ ప్రకాశించునట్టి పాదకమలములను శిల్పశాస్త్రమున విధించి నట్లుగ యొనర్చి బుధగురు సాధువులగు భాగవతోత్తములచే మంత్ర పూరితంబుగ ప్రతిష్టచేయించి యెడతెగక పూజించుచుండవలయును, అదిగాక నేను నాయొక్క దివ్యస్వరూపములతో నేనాదాసుల మనో రథము లీడేర్చుకొరకు భూలోకమునందు స్వయముగా నావిర్భవించు చున్నాను, వానికి స్వయం వ్యక్తస్థలములనిపేరు బరగుచున్నది అట్టి

స్థలములలో దివ్యసైంధవ స్వయం వ్యక్తమానుషంబులని నాలుగు విధములు అందుప్రసిద్ధమైనది స్వయంవ్యక్తస్థలములు యెనిమిది, ఆ యెనిమిదింటిలో మొదటిది శ్రీరంగక్షేత్రము, రెండవది శ్రీముష్ణము మూడవది శేషాచలము, నాలవది సాలిగ్రామము, అయిదవది నైమిషము, ఆరవది పుష్కరము, యేడవది తోతాద్రి, ఎనిమిదవది నరనారాయణాశ్రమము, అని యీయెనిమిదిని స్వయంవ్యక్తస్థలములందు నేనుగానే నాదివ్యస్వరూపముతో ప్రకాశించువాడను అదిగాక దేవతలచే నిర్మింపబడునట్టి స్థలములుకొన్నిగలవు అవియేపనిన కొన్నిదినములకు వెనుక నీవు వేగవతీ తీరమునను౦డు కాంచీపురమున గొప్ప యాగము చేయబోవుచున్నావు అప్పుడు నేను ఆయాగమున నుద్భవించి వరదరాజను నామముతో హస్తిగిరి మీదజేరి నీచే పూజింపబడబోవుచున్నాను, మరియు దక్షిణసముద్రతీరమున ఆదిశేషుని ప్రేరేపణచే అనంతపద్మనాభుడను నామముతో నుద్భవించి ఆదిశేషునిచే పూజింపబడబోవుచున్నాను యీశౌమని ప్రార్థనచే కృష్ణకాపురమును విశ్వకర్మచేనందిపురముపందును, అశ్వినిదేవతలచే అశ్వతీర్థమునను, ఇంద్రునిచే దర్భశయనము నందును, వరుణునిచే కృష్ణమంగళ క్షేత్రమునను భూదేవతచే పుష్కలావర్తమునను, అగ్నిదేవునిచే ద్వారకా నగరమునను, వాయుదేవునిచే తిరుపతియందును, ఆకాశవాణిచే విష్ణుతీర్థమునను, దేవతలచే కుంభకోణమునను, స్వర్గవాకిట అతిథులచేతను కుత్తాలమున ఏకాదశీరుద్రులచేతనున్ను మేల్కోటయందు వేదపురుషునిచేతనున్ను అవతారముచే పూజింపబడబోవుచున్నాను గాన ఆస్థలమునను దేవనిర్మిత పుణ్యక్షేత్రములని చెప్పబడును అదియునుగాక ఋషుల్యాదులచే నిర్మింపబడిన దివ్యస్థలములు కొన్నిగలవు అవియేవన్నను పాండ్య దేశమునభృగుమార్కండేయులచేతను. కేరళరాజ్యమున మరీచిమహర్షిచేతను, చిత్రకూటమున పతంజలిమహర్షిచేతను, తామ్రపర్ణతీరమున అగస్త్యమహర్షిచేతను సహ్యగిరియనుశైలమధ్యమున ఇంద్రద్యుమ్నునురాజఋషిచేతను, కొంగుదేశమునపాండవులచేతను, త్రిశిరమున కుబేరునిచేతను, నందిగ్రామమున శిబిచక్రవర్తిచేతను, కుంభద్వారమున మహోవరునిచేతను, వ్యాసతీర్థమున శ్రీవేదవ్యాసులచేతను, సగయూనదీ తీరమున మైత్రేయులచేతను శౌనకాశ్రమమున శ్రీ శౌనకమునిచేతను పూజింపబడుచును. వీటికన్నిటికి సైంధవమనునట్టి పుణ్యక్షేత్రములని

బరగుచుండును ఈస్థలములు మహాత్ములచే ప్రతిష్ఠించబడినవి ఇదిగాకనా దాసులగు మనుష్యులు తమ యభిప్రాయమునకు తగినట్లుగానాయవతా రస్వరూపమును దర్శింపగోరి భజించుటచేనేను వారివారికోరికను నెరవే ర్చుటకై హరివారిచే నియమింపబడిన స్థలములందు వారిచేప్రతిష్ఠించిపూ జింపబడ బోవుచున్నాను అట్టి స్థలములకు మానుషంబులని చెప్పబడును యీమూడు విధములగు పుణ్యస్థలములను జేరి నూటయెనబది దివ్యతిరుప తులగుచున్నది పై జెప్పిన పుణ్యక్షేత్రములలో మొదటిదియగు దివ్యక్షేత్ర మొకటియుండినదానికి రెండు యోజనముల చుట్టునుండు భూములంత టికి పుణ్యక్షేత్రమన పిలువబడును, సైంధవమునట్టి పుణ్యక్షేత్రమొక్క టియుండినదానికీచుట్టు యోజనపర్యంతభూమికి దివ్యక్షేత్రమనియు స్వ యంవ్యక్తస్థలము వొక్కటియుండిన దానికిచుట్టు అర్థయోజనములుగలప ర్యంతభూమికి మహాక్షేత్రమనియు, మానుషంబులగు నొక్కక్షేత్రమున కు క్రోశమాత్రచుట్టునుండు భూమిని దివ్యదేశమనియును చెప్పబడును, అది గాక సాలిగ్రామమూర్తినై యుండునట్టి నాదివ్యస్వరూపమును యెవ్వర యినను పూజించునట్టివారికి జ్ఞానభక్తి విశ్వాసములును కలుగజేసియై హికైశ్వర్యములసంతతియు కొఱతలేక యిప్పించునదిగాక శరీరావసానం బును పరమపదమునకు గొనిపోయి పునరావృత్తిలేక కాపాడుచుండును. మరియు సాలిగ్రామములనుగాని సాలిగ్రామములను పూజించునట్టివారిని గాని దూషించినట్టులయిన మిక్కిలిభయంకరమగు నరకము ననుభవించు నదిగాక నిత్యదరిద్రులై యుందురు.

అట్టిస్థలములకు చుట్టుననుండు ప్రదేశమున్ను పై జెప్పినవాటితో సమానములగును, అట్టి క్షేత్రముల వాసముచేయునట్టివారును పరమపవి త్రులై యుందురు వారికొక దోషమున్ను అంటనేరదు, మరియు నాకు వాసయోగ్యమగు నూటయెనిమిది దివ్య తిరుపతులలో ఆదిగానెన్నదగు శ్రీరంగక్షేత్రమున శేషశాయినై పరమపవిత్రమగుతిరుపతివెంకటేశుడ నై వారివారి కామక్రోధలోభ మోహమదమాత్సర్యములనణచి అనేక కోట్లద్రవ్యము నార్జించుచుండుదురు, మహాయజ్ఞవాటంబగు శ్రీహస్తిగిరి యందు నాదాసులకోరిక కోర్కెలీడేర్చు వరదుడనునట్టి బిరుదాంకముగ వరదరాజునై ప్రయాగయందు జలక్రీడలుపువాడనై శ్రీబదరి కాశ్ర మమునందుజేర నాసూత్రశిష్యులకొక యాపదయున్ను గలుగకుండునటుల ననునానందమున్నద్వైతముచేయుచును శ్రీపురుషోత్తమునందు మిక్కిలి

మనోహరంబులగు బదార్థముల నాయాశరీరము ఆరగించును. పతితపావనములగు శ్రీఅయోధ్య, శ్రీమధురాపురి, బృందావనాదిస్థలములందుఅతిమానుషచరిత్రంబులగులీలావిహారంబులు సలుపుచునుస్వామిత్వ సౌశీల్య సౌలభ్యాదిసమస్తకల్యాణ గుణములును కలిగి అసంఖ్యాతములగు అవతారములును ఆయవతార విశేషంబులకుదగిన అసంఖ్యేయములగు కల్యాణగుణపరిపూర్ణుండనై ప్రకాశించుచుండుదును. అట్టిపుణ్యక్షేత్రములందు జన్మించునట్టి మృగనరపశుతిర్యక్ స్థావరంబులన్నియును మిక్కిలి పవిత్రములై సుఖించుచుండిస్వర్గాదిభోగముల ననుభవించుచుందురు. అదిగాక యీపదునాలుగు లోకములందు వుత్పత్తియైన కాసము, శ్వాసము, గార్ధభము, శూకరము, చండాలుడు, వేదాపహారియగు మహాపాతకుడను మొదలగు పాపాత్ములు పైచెప్పిన శ్రీరంగాది దివ్యస్థలములకు బోయినలేకస్మరించిన పాపములన్నియు సూర్యునిగన్నమంచువలె నాశమై దేవత్వమును బొంది సంతోషించుచుందురు మరియు అట్టిమహాపుణ్యక్షేత్రములందు జన్మించుకుండినప్పటికిన్ని అట్టిక్షేత్రములందు జన్మించి అచ్చట అర్చావతారమును పరిగ్రహించియుండునట్టి నన్నుగొలచెడు భాగవతోత్తములనుపూజించి గోదానభూదానసర్వదానాదిదశ విధదానములచే తృప్తిచేసినట్టులైన వారనుభవించెడి పుణ్యఫలములను వీరును అనుభవించునదిగాక సకలపాపవిముక్తులగుదురు.

మరియు ఆస్థలములయందు యజ్ఞయాగాది షట్కర్మనిరతులైవ్రతోపవాసముండి పితృతర్పణాదులు చేసినట్టులైన వానివంశమందు యేడేడు జన్మములవారును నిత్యానంద పదవిని బొందుదురు.

గనుక లోకములగర్భుడా, ఇంతమహాత్మ్యముగలపుణ్యక్షేత్రములందుండు అర్చారూపములగు నాయొక్కదివ్యస్వరూపములందు భక్తివిశ్వాసములుగలిగి పూజించుచుండినట్టులైననీవునునాలోకమగు వైకుంఠమునే జేరినిత్యముక్తులతోగూడియానందించుచుందువని చెప్పిననాచతుర్ముఖుడు విని పరమానందమగ్నుడై యిట్లనియె ఓ దేవాదిదేవా ఇదివరకు నాకు కలిగియున్న సందేహంబులన్నియు తెలియబడ ఆనతిచ్చితిరి ఇక అండాండబ్రహ్మాండంబు లన్నియు గర్భీకరించి యుండునట్టి నిన్ను ఆరాధింపదగిన ప్రకారంబును ఆరాధించుటకుతగినకాలంబులును అట్లారాధించుటవల్లకలుగుఫలమును తెలియపరచి నన్నుకృతార్థునిగచేయుమని ప్రార్థింపయిట్లు పల్కుటకారంభించెను.

ఓహిరణ్యగర్భుడా, జ్ఞానభక్తివైరాగ్యములుగల భాగవతోత్తము లగువారుపాంచరాత్రవిధిచే ప్రతిదినము అయిదుకాలంబును లేకత్రికాలంబులును పూజించవలయు ఆపాంచరాత్ర శాస్త్రమునిస్తాత్యతముపుష్కరము అను రెండుప్రకారముగలవు వాటిలో యేవిధినెరిగినవారైనప్పటికిన్ని అర్చింపవచ్చును, అట్టివారు అష్టాంగ విధానముచే ద్వాదశాక్షరిమంత్రమగువాసుదేవమంత్రమునుధ్యానించుచు మమ్మునారాధింపవలయును అట్లు అర్చించునట్టి మహాత్ముల కోరికలన్నియు నెరవేరుటగాక కడపట నాపదవిని జెందుదురు.

పాంచరాత్రవిధి యెట్టిదనిన వుదయాత్పూర్వమున లేచి స్నానసంధ్యాద్యనుష్టానములుదీర్చుకొని అనర్ఘ్యములగు సుగంధపుష్పతులసిమొదలగు పూజాద్రవ్యములను తాముగా ఆర్జించికొని వచ్చియుంచుకొనిజపతపయజ్ఞయాగాదులన్ని యుతిరువష్టాక్షరియం దేనిలిపిధ్యానించుకొనుచునన్నారాధించుట పాంచరాత్రవిధియనబడును అట్లుచేయుటచే నిరవధికైశ్వర్యములననుభవించుచు మోక్షసాంబ్రాజ్యమునను భవింతురు స్వర్గాదిభోగములను కోరినట్టిబ్రహ్మాలనేకులును సప్తఋషులును వారివారిఆజ్ఞాధిక్యమువలనగలిగిన అల్పసుఖముల ననుభవించెడిపదవినిబొంది కర్మశేషమున ననురవరతిర్యక్స్థావరయోనులందుపుట్టుచుచచ్చుచుందురు ఆహారవ్యవహారములందు ఆపేక్షమాని మోక్షమును ఇచ్ఛయించినవాడై విశ్వాసముతోనన్నుపూజించిన మానవుండైనలేక అమరుండైనను పోకకొదువలేక అన్నిపదవులలో శ్రేష్టమైననాలోకముగు వైకుంఠమును జేరిసుఖానుభవమునుసదాచేయుచుందురు. వో కమలసంభవా, నాచేనుపదేశింపబడిన తిరువష్టాక్షరి మంత్రరత్నమునుజపించుటమాని యితరములైన మంత్రములును జపించుటచే యేడుజన్మములకు పిమ్మట బ్రాహ్మణజన్మమునుపొంది ఆ జన్మమున వేదాధ్యయన పారాయణుడై అనేకయజ్ఞములనుచేసి సోమయాజియై ఆమీదనాకు క్రమక్రమమున భక్తుడగును యీతిరువష్టాక్షరి మంత్రములు విశ్వసించిన నాభక్తులుమిక్కిలి పూజనీయులును పాపరహితులునైయుందురు, ఒకవేళ యేదైన పాపకార్యములు చేసినప్పటికిన్ని నా పాపములను నేను భోగొట్టుదును జగత్సృష్టిలోయెంతటినీచకులమునపుట్టి నప్పటికిన్ని గుణహీనుడైనను ఆచారశూన్యుడైనను రక్షింతును యజ్ఞయాగాది షట్కర్మనిరతుడగు సోమయాజియైన నాయందునుసమస్తకల్యాణగుణప్రపాద్యంబగు తిరునష్టాక్షరి యందును భక్తివిశ్వాసములు

లేక ప్రపత్తిచేయువాడు భూమిలో ఖండాలుదైపుట్టి అనేకములయిన పాతకాదులకు లోబడినట్టివాడగును, ఇదిసత్యముగసమ్మతము. ఓచతుర్ముఖుడా, దేవతలు మనుష్యులు మృగములు పక్షులు సరీసృపముల కీటకాదులు మొదలగు జంతువులును చెట్టు పుట్ట మొదలగు స్థావరములోగాగల జన్మములలో మానవ జన్మమెత్తుట యరుదు, వానిలో ఆడుదిగాపుట్టక పురుషుడుగాబుట్టుటదుర్లభము, పురుషుడుగాబుట్టియు గూని గుడ్డి చెవుడు మూగ కుంటి మొదలగు అంగహీనములులేక యుండుటఅరుదు అందు గొప్పవంశమునందు పుట్టుక గలిగియుండుట కష్టము, బహు కుటుంబీ గాకయునుండుటను కష్టము అట్లన్నిగుణములుకలిగిన్ని వివేకముకలుగుట దుర్లభము, వివేకవంతుడైనప్పటికిన్ని శ్రీవైష్ణవుడుగాబుట్టుట మిక్కిలి నద్భుతము, వైష్ణవజన్మముకలిగినప్పటికిన్ని నాజాయమాన కాలకటాక్షము నుపొందుట దుర్లభము,అటులనొకవేళ నాకటకంటిచూపుఆయాత్మయం దుపరిసరించి నట్టులయిన తోడనే సత్వవాహాసమున్ను సదాచార్యసమాశ్రయణమును వేదశాస్త్రపురాణాదులందు విశ్వాసమున్ను చిత్తు అచిత్తు ఈశ్వరుడు అనునట్టి తత్వత్రయజ్ఞానసంపన్నతయున్ను స్వస్వరూప పరస్వరూప పురుషార్థస్వరూప ఉపాయస్వరూప పురోధి స్వరూపములనునట్టి అర్థపంచక జ్ఞానమున్నుగలిగిన పురుషుని శ్రీవైష్ణవుడనిన్ని శ్రీమహాభాగవతుడనిన్ని పుణ్యపురుషుడనిన్ని మహాయోగియనిన్ని బ్రహ్మజ్ఞానియనిన్ని చెప్పబడును గనుక నీవున్ను యింతటి జ్ఞానపరపాకములుగలవాడై నాయొక్క తిరుమస్త్రాక్షరిని అనవరతము జపించుచుంటివేని నీవునునాయొక్కభక్తులలో నొకడవై నాచే అనుగ్రహింపబడుదువు ఇక నన్నారాధించునట్టివియతని తెలియ చెప్పెదను అనివెండియు నిట్లనియె.

అనియిట్లు పరమశివుడు నారదమహర్షికి కెరగించిన నాతాపసోత్తముండు పరమానందంబు నొందియుండెను.

ఓం శ్రీరంగనాథాయనమః

మంగళం

శ్లో॥ పరిష్కృతాసరాంభోజ పరస్పురతులాంగిశ్రయే।
స్ఫురత్పీతాంబరాయాస్తు శ్రీరంగేశాయమంగళం॥

అయిదవ అధ్యాయము - ముగిసెను.

ఆరవ అధ్యాయము—ప్రారంభము.

అంత భగవత్కల్యాణ గుణామృత పానుండగు శ్రీనారదభగవానుడు భగవత్కల్యాణ గుణామృత ప్రదుడగు భవానీపతినిగూర్చి అయ్యా శ్రీరంగధాముని కల్యాణ గుణామృతమును గ్రోలగ్రోల నాశ్రవణంబులకుమహోన్నతిగలిగి జన్మసాఫల్యంబయ్యెను.

ఇంకను శ్రీరంగధాముని చరిత్రమును దయచేసి వినిపింపవలయునని ప్రార్థింప నాపశుపతి యిట్లుజెప్పుట కారంభించెను.

అయ్యా తాపసోత్తమా, భగవత్కటాక్ష పాత్రుండగు బ్రహ్మదేవునకు పరమకారుణికుడగు రమాపతి కరుణారస కలితచిత్తుడై ఓకమలగర్భుడా నేనిదివరకు నాదాసుల మహిమను కొంతవరకు జెప్పితిని, ఇకనాదాసులచే పొందునట్టి పూజాక్రమమును విశదముగ జెప్పెదనాకర్ణింపుము వాణీపతి, పైజెప్పిన పాంచరాత్రవిధులలో సాత్వతపుష్కర విధులను రెంటును చక్కగ పరిశీలించినట్టి పెద్దలయొక్క అజ్ఞాన పరవశతంత్రుడై యుండి శిల్పశాస్త్రప్రకారము నృసింహాకారు లోహములచేత చేయబడిన అర్చావతారముగల దివ్యమంగళ విగ్రహములకు పాంచరాత్ర శాస్త్రోక్తప్రకారము వేదమంత్ర పూరితముగానన్ను అందు ఆవహింపజేసి జపతప హోమములాదిగాగల సత్క్రియలు జేయుచు బ్రహ్మవేత్తలగు భాగవతోత్తములను పంచభక్ష్య పరమాన్నములతో ఆరాధింపజేసి అతిథిఅభ్యాగతులకు గోదానభూదాన స్వర్ణదానాది దశవిధదానములచే తృప్తిపరచినట్టియున నాదివ్య స్వరూపముతోనే ఆయర్చావిగ్రహములందు పరిపూర్ణానందముతో వసింతును, పిమ్మట నాయొక్క అర్చావతారమును భక్తిశ్రద్ధతో సుగంధ కుసుమ తులసిదామములతోను, ధూపదీపనైవేద్యాదులచేతను ఆరాధించినట్టియున వారివారి యిష్టకామ్యములను నెరవేర్చుచుందును మోక్షపదవిన్ని చేకూర్చును అట్లొకరిచే ప్రతిష్టింపనాకునేనేవచ్చి యావిర్భవించినట్టి స్వయంవ్యక్త స్థలములలో మొదటిదియైన శ్రీరంగస్థలమును ఒక్కతూరిగధ్యానించి అర్ఘ్యపాద్యాదిధూపదీపనైవేద్యములచే పూజించినను నూటయెనిమిదితిరుపతుల యాత్రజేసివచ్చినను ఇందరికి ఒకేఫలములభించును.

శ్రీరంగధాముని తలచి అర్చించినవారికి స్వర్గాదిభోగములన్నియు అరచేతిలోనుండును, శ్రీరంగధాముని భజించనివానికి పెట్టినఅన్నమును శ్రీరంగక్షేత్రమున వాసముచేయునట్టి శునకమునకు పెట్టిన మోక్షమును పొందవచ్చును ఘోరనరకమనుభవించునట్టి మహాపాతకుడైనప్పటికిన్ని శ్రీరంగధామా యను వాక్యమును విన్నమాత్రమున సహింపగూడని అగ్నిగుండము చల్లనితటాకముతో గూడిన ఉద్యానవనమగును, పూర్వమొకప్పుడు యముడును ముద్గలుడును చేరి శ్రీరంగధాముని చరిత్రమును ప్రశంసించుటచే మహాఘోరమగు నరకము ననుభవించునట్టి పాపాత్ములచేవిని శోకశాపవిముక్తులై ఆయమధర్మరాజును భంగపరచి నాదియగు పరమపదమును జెందిరి కాబట్టి కమలగర్భుడా నీవును మిక్కిలి పరిశుద్ధుడై భక్తివిశ్వాసములతో పాంచరాత్ర ఆగమోక్తప్రకారమును గంధములు తులసిపుష్పమాలికలచేతను ధూపదీప నైవేద్యములచేతను నన్నారాధించుచుండుము అనియానతిచ్చిన నాచతుర్ముఖుడు పరమహర్షముచే పులకాంకురగాత్రుడై సేవించియనేకవిధముల స్తోత్రములను చేయుచు ఆశ్రీరంగవిమానమును త్రిశిరసావహించి తననాలుగు నోళ్లచేనాలుగువేదములును పారాయణము జేయుచు సకలమంగళవాద్యములు మ్రోయగను తుంబురు నారదులు గీతములుపాడగను దేవదుందుభులు పుష్పవర్షములుగురియుచుండగను గొనిపోయివిరజానదిప్రాంతమందుండు సత్యలోకమున బెట్టి విశ్వకర్మచే దివ్యమగు నవరత్నఖచితగోపుర మణిమంటప ప్రాకారములును నిర్మింపచేసి అందు ఆశ్రీరంగవిమానమును ప్రతిష్ఠజేసి తులారాశిని చంద్రసూర్యులురోహిణినిగూడియున్న ఆశ్వయుజబహుళ షష్ఠి విదియనుండి దానును ఆవిరజయందుస్నానసంధ్యాద్యనుష్ఠాన జపతపహోమాది షట్కర్మనిరతుడైయుండి దివ్యమంగళపూజాద్రవ్యములచే నిర్భరుడై పూజించుచుండి పిమ్మట పుష్యమీనక్షత్ర పుణ్యకాలమున శ్రీరంగవిమానమునకు అభిషేకముజేయ యత్నించిస్వాయంభువాదిగాగల పదునాలుగుమనువులనున్న మనుపుత్రులగు దక్షప్రజాపతులాదిగాగల ప్రజాపతులును ఇంద్రుడు మొదలుగాగల సకలదేవాదిదేవతలరప్పించి యాపుణ్యతీర్థంబున స్నానానికృత్యంబులదీర్చి నారాయణవాసుదేవవిష్ణుమంత్రములతో గూడిన గాయత్రినుపదేశించి యారంగవిమానమహాత్మ్యమును వారికినెఱింగింప వారదివిని పరమానందమగ్నులై యుండునంతట దనకుశ్రీరంగధాముడుపదేశించిన మంత్రమహత్త్వము నెఱింగించి వారలచే శ్రీరంగధాముని షోడశోపచారము

లచే సత్కృతముగ పూజించునట్లుచేయించి తానా శ్రీరంగవిమానమున కభిషేకముచేసి తులసి గంధపుష్పములచే శ్రీరంగధాముని సహస్రనామములతో నర్చించి ధూపదీపనైవేద్యములొనర్చి శ్రీరంగనాథుని సుప్రసన్నునిగాజేసి తనదగు బ్రహ్మపట్టణముమేలుచు భగవద్ధ్యానపరాయణుడై యుండెను పిమ్మట రుద్రేంద్రాదిదేవతలు క్రమక్రమముగా పూజించుచు వచ్చి కడపట సూర్యభగవానునికొప్పగించిన నాతడును శ్రీరంగవిమానమహిమనెరిగి దివ్యతేజోవిశేషముతో ప్రకాశించెడి శ్రీరంగధామునిభయభక్తివిశ్వాసములతో పూజించుచు కొంతకాలముగడపి తరువాత తనపుత్రుడగు వైవస్వతమనువునకొప్పగించి యాతనికి ఆశ్రీరంగవిమానమహత్వమాదిగాగలవిశేషమునుచెప్పి తిరువష్టాక్షరియను మంత్రరాజమునుపదేశించి యెడతెగకపూజజేయుచుండుమనిఆజ్ఞాపించిన నావైవస్వతుడును కొంతకాలము శ్రీరంగవిమానమునందుండు శ్రీరంగనాథునియందు భక్తివిశ్వాసముకలవాడై యుండి ఆయాకాలమునందు క్రమముతప్పకపూజించుచుపిమ్మటతనపుత్రుడగు ఇక్ష్వాకుమహారాజును రప్పించి వానికి అప్పుయీశ్రీరంగవిమానముయొక్క తేజోవిశేషమున్ను దీనియందువెలుగుచుండు శ్రీరంగధామునిమహత్వమున్ను వర్ణింపకెట్టివారికిన్ని తరముగాదు ఇది తొలుత బ్రహ్మదేవునిచేతను వెనుక సూర్యభగవానునిచేతను యావలనాచేతను క్రమక్రమముగా పూజింపబడినది ఇది దేవమనుష్యనిర్మితముగాదు సర్వేశ్వరుని యనుగ్రహముచే తనకు తానేఉత్పత్తియైనది ఇంతటిమహత్వముగల యీవిమానమును దీనియందువెలిగెడు శ్రీరంగధాముని పూజించుకొనుచుండుము అనివానిచేతికొప్పగించి మహామంత్రమునుపదేశించి పూజాక్రమమగు పాంచరాత్రవిధిని తెలియజెప్పెను అంతనా ఇక్ష్వాకుమహారాజును తనతండ్రి యాజ్ఞనతిక్రమింపకమిక్కిలిభయభక్తివిశ్వాసములతో పూజించుచుండి కొంతకాలమునకు పిమ్మట యావిమానమును భూలోకమునకు కొనివచ్చి మోక్షదాయకమైన అయోధ్యాపట్టమున పెట్టుకొని బ్రహ్మోత్సవము లాదిగాగల వుత్సవముల నెరవేర్చుకొనుచుండి కొంతకాలమునకు శ్రీరంగధాముని పాదకమలములనుజేరెను పిమ్మట ఆ ఇక్ష్వాకు మహారాజు వంశమునందు బుట్టినరాజులందరుక్రమక్రమముగా వొకరివెంటనొకరు ఆరాధించుచుండగాపరమకారుణికోత్తముడగు శ్రీమన్నారాయణుడు దుష్టనిగ్రహ శిష్టపరిపాలనముజేయుటకొరకు యత్నించి మహాక్రూరులగు రావణ కుంభకర్ణాదులయిన రాక్షసవిపక్షుల సంహా

రింప శ్రీరామావతారమును పరిగ్రహించి యారాక్షసాధిపతుల సంహరించి రావణుని తమ్ముడగు విభీషణాళ్వారునకు శ్రీరంగవిమానమును కొనిపోయి పూజించుకొనుచుండుమని యిప్పింపనావిభీషణుడు ఆవిమానమునెత్తుకొని తనదగు లంకాపట్టణమును గూర్చి పోవుచుండగా ఆమార్గమధ్యమందు పరమపవిత్రమగు వుభయకావేరిమధ్యమున బెట్టిపూజించుచుండునంతలో కలియుగ మాసన్నమగుటచే మనుష్యమాత్రులచే పూజింపబడుచు ప్రకాశించుచున్నది యని వుమాపతి నారదమునికెరిగించిన నాతడు పరమానందమగ్నుడై యాలకించి శ్రీ రంగవిమానమును మనస్సునధ్యానించుకొనుచుండెను.

మంగళం.

శ్లో॥ దర్శితోభయముద్రాయ భక్తానాంసద్వరోధినాం।
ప్రదేదివ్యాయదాయాస్తు శ్రీరంగేశాయమంగళం॥

ఆరవ అధ్యాయము - ముగిసెను.

ఏడవ అధ్యాయము—ప్రారంభము.

అంతనారదమౌనివరేణ్యుండు వుమా మహేశునిజూచి అయ్యా ప్రమథాధిగణాధిపా! సత్యలోకమున బ్రహ్మదేవునిచే నారాధించబడిన శ్రీరంగవిమానము భూలోకమునకు వచ్చుటయునుదాని యిక్ష్వాకుమహారాజు పూజించుటయును, సూర్యవంశమున శ్రీరాముడవతారముచేయుటయును శ్రీరంగరాజ విమానమును రావణానుజుడగు శ్రీవిభీషణుడు గొనివచ్చి మహాపుణ్య నదియగు కావేరిగట్టున బెట్టి పూజించుటయును యిది మొదలగు వృత్తాంతములచే శ్రవణ రసాయనంబుగావింపుమని ప్రార్థింపనాపశుపతి పరమ కుతుకంబున నిట్లు జెప్పందొడంగెను అయ్యా తాపసోత్తమా బ్రహ్మదేవునిచే పదునాలుగు మనువులను సృష్టింపబడి ఒక్కొక్క మనువు ఒక్కొక్క కల్పమును పాలింపుచుండునట్లు జేయ అందు శ్వేతవ

రాహకల్పములో త్రేతాయుగాంతమున వైవస్వత మనువునకు అయో
ధ్యాపతియగుపరమభాగవతోత్తముడైనయిక్ష్వాకుమహారాజుపుట్టిసూర్య
భగవానుచే చతుర్వేదములు ఆరుశాస్త్రములుపదునెనిమిదిపురాణములు
అరువదినాలుగువిద్యలు యిరువదినాలుగుతత్వములనభ్యసించి గొప్పభుజ
పల పరాక్రమములుగలవాడై రాజ్యపరిపాలనము చేయుచుండి ఒక్కనా
డేకాంతంబున నిట్లుచింతించె ఓమహాత్మా మాతాతలుతండ్రులు మనుష్యు
లకు గోచరముగాని బ్రహ్మలోకమునకేగి శ్రీరంగధామునిసేవించియానం
దించుచుండిరి కాబట్టిమాకును మాసంతతివారికిని ఆరీతిగా దేవలోకమున
కుపోయి శ్రీరంగధాముని సేవించుసంతతిభాగ్యము కలుగఁబోవునా యని
యుమొదటకమలాసనునుమహాఘోరముగతపస్సుచేసి శ్రీరంగనాథునిమె
ప్పించిసకలదేవతలుమెచ్చుకొనునట్లుమూడువేళలపూజించుచుతనయింట
నుంచుకొనియున్నాడు కామ క్రోధ లోభ మోహమాత్సర్యాదులు గల
మానవులకు అట్టిమోక్షపదవికలుగనేరదు గనుక శ్రీరంగధామునిగూర్చిత
పస్సుజేసి మనము మనసంతతివారును అట్టినిరతిశయానంద మహిమగ
ల మోక్షసాంబ్రాజ్యము ననుభవింపవలయునని నిశ్చయించుకొని తమకు
లగురువగు వసిష్ఠమహాఋషికడకుబోయి ఆయనపాదారవిందములకు సా
ష్టాంగ దండప్రణామంబాచరించి మిక్కిలివినయవిధేయుడైయుండితనమ
నస్సునందు అభిప్రాయమును విన్నవింప నాతాపసోత్తముడు తనప్రి
యశిష్యుని మనోభిప్రాయమునకు నిత్యసంతోషాన్వితుడై తనదివ్యదృష్టిచే
యాతని పూర్వీకుల జన్మపారంపర్యము లెరిగి ఓ నాప్రియశిష్యపుత్రకా!
రమ్మా,అనిజ్ఞానముకలుగునట్టిసకలశాస్త్రములనునీతులును దెలిపిమహామం
త్రమగుతిరుఅష్టాక్షరి మంత్రరాజమునుపదేశించి అనేకములగు ఆచారమ
తతత్వములను బోధించి యిక నీవు సత్యధర్మ పరాక్రమములు వదలక
రాజ్యపరిపాలనముజేయుచుశాస్త్రములందువిధింపబడినప్రకారముగపర
బ్రహ్మవేత్తలగు పెద్దలగొని యజ్ఞయాగాదిసత్కృతములు నెరవేర్చుకొను
చుకొంతకాలమునకుపిమ్మటజితేంద్రియుడై కామక్రోధలోభమోహమద
మాత్సర్యములను వదలి శ్రీరంగధామునిగూర్చి తపస్సుచేసినట్టులయిన నీ
వునునీపూర్వులగువారుపొందినట్టిమహత్తైనమోక్షసాంబ్రాజ్యముననుభ
వింపగలవాడని చెప్పెను సత్యలోకమునందుండు శ్రీరంగవిమానము నీవు
జేయునట్టి తపోమహిమచే భూలోకమునకు రాబోవుచున్నది నీసంతతివా

రు ఆవిమానమునుపూజించి నిత్యానందపదవి ననుభవించగలరు కొంత కాలమునకు వెనుక శ్రీరంగధాముడే శ్రీరామమూర్తిగానివంశమునందు దశరథచక్రవర్తికితనయుడైపుట్టిమహాక్రూరులగు రావణకుంభకర్ణాదులను సంహారించి శ్రీరంగవిమానము విభీషణునకిప్పింప నాతడిది గొనిపోయి చోళదేశమునకావేరితీరప్రాంత్యమునందు చంద్రపుష్కరిణిగట్టునప్రతిష్ఠింపజేయ బోవుచున్నాడు మరియుభూలోకవైకుంఠమునట్టియా శ్రీరంగక్షేత్రమునందు శ్రీరంగవిమానమును త్రేతాయుగాంతమువరకు బ్రహ్మదేవునివల్ల ఆరాధింపబడుచుండ బోవుచున్నది నాయొక్కజ్ఞానదృష్టిచే యివియన్నియు తెలిసికొనబడినది కాబట్టి నీకిప్పుడుగలిగిన తలపుకొనసాగునట్లుదృఢచిత్తుడై ఈయాశ్రమమునందుండికొంతకాలముకందమూలఫలములును, కొంతకాలముజలమును, కొంతకాలమునిరాహారుడై యింద్రియములనుజయించి నాచేనుపదేశింపబడిన తిరువష్టాక్షరిమంత్రమునుజపింపుము అట్లునీవుతపస్సుజేయునప్పుడు యింద్రాది దేవతలునీతపోభంగముజేయయత్నింతురు దానికినీవు వెరువకుమనియాజ్ఞాపింప నాయిక్ష్వాకుమహారాజు (శుభస్యశీఘ్రం) అనునట్లు తక్షణమే తనకు వెనుకటికి కావలసినవస్తువులను సేకరించుకొని తనభార్య తనకుశుశ్రూష జేయునట్లు ఏర్పాటుజేసినవాడై గ్రీష్మఋతువునందు పంచాగ్ని మధ్యమందును వర్షఋతువునందు జలమధ్యమునందును హేమంతఋతువునందు బట్టబయలు ననిలిచి స్పష్టనిద్రాభూమధ్యమునిలిపి మహాఘోరముగతపస్సుజేయుచుండయాతపోమహిమ మిక్కిలిజాజ్వల్యమానముగాఅన్నిదిక్కులవ్యాపించినయముడుభయ గుపడిగడగడవణకగను,దిగ్గజములు నేలగూలగను, భూమియదరిపడగను,నక్షత్రములుచెదరగను,గొప్పకులపర్వతములు బ్రద్దలగునట్లుచీలగను,సప్తసముద్రములుఅల్లకల్లోలముగ కలవరపడుచుండగను, చంద్రసూర్యులు గతులు తప్పిపోవునట్లుదహింప జేయుచుండుటను దేవేంద్రుడుచూచి ఓహో! యిదేమి ప్రమాదముగనున్నది యీతాపాగ్ని నెట్లుచల్లార్పవలెగునని మనస్సున వితర్కింపుచు తనకు విధేయులగు దేవతలరప్పించి సభగూర్చివారె నిజూచి ఓయీసురులారా! భూలోకంబున యిక్ష్వాకువను సూర్యవంశపురాజు యెవరి లోకాధిపత్యమును పొందుటకో యిట్టి ఘోరమగు తపస్సును చేయుచున్నాడు. యికమనమూరకుండుట న్యాయము కాదు తక్షణముపోయి ఏ వుపాయముచేతనయిన వారి తపోభంగమును కావింపవల

యునని మన్మథునిజూచి వానికివృత్తాంతము నెరింగించి సహాయుడవగుమ ని ప్రార్థింప నామన్మథుడును నోహో నాకిదియొక కార్యమా మంచిది ఈక్షణముపోయి వానితపస్సును అనాయాసముగ భంగపరచి వచ్చెదను, చూడుడని శపథముచేసి మలయమారుతమను రథము నెక్కి చంద్రునిసార థిగాచేసి దేవతాప్సరసులు వెంటనడువచెఱకువిల్లునందు పూవుటమ్ముల నుదొడిగి చేతబూని మహోల్లాసముతో బయలువెడలిమిక్కిలిమనోహర ములగు వసంతకాలమునందు మల్లెలు మొల్లలు విరజాజులు సంపెంగులు మొదలగు పుష్పములచేనిండినదియుమధురములైనసిటిచేనిండిన తటాకము లనుఆతటాకములందు అప్పుడుపూచిన కెందామరలును, ఆకెందామరల ధిక్కరించునట్టికలువలును, ఆకలువలనాశ్రయించియుండుకోకిలలును, గ లిగి ప్రకాశించుచుండు యాతీరములందు చంద్రకాంతమణులచే నలంక రింపబడినతిన్నెలును, తిన్నెలచేరువనుండు సురపొన్నలు సంపెంగులు తి య్యమామిడికదంబక్రముకములు మొదలగువృక్షములును, యావృక్షము లపై చిలుకలు నెమళ్లు భరద్వాజములాదిగాగలపక్షులు మనోహరముగ ధ్వనించునట్టి వసిష్ఠులయాశ్రమమునకువచ్చిఅతిఘోరముగతపస్సుచేయు చున్న ఇక్ష్వాకుమహారాజును చేరి నానావిధ పుష్పసుగంధములతో మల యమారుతము వీవగను అప్పుడుపూచిన పుష్పములచే నలంకరింపబడిన తీగలుగలపొదరిండ్లచేప్రకాశించుచుండగను, తేనెలచేనిండిన పుష్పముల పై ఝుంకారములుచేయుచున్నట్టి తుమ్మెదలుగలశృంగారవనమునందు దేవాంగనలగు రంభ,ఊర్వశి,మేనక,ఘృతాచి,తిలోత్తమ మొదలగువా రు అతి చిత్రముగ భరతనాట్యములుచేయగను మన్మథుడుతనచేతనుండు చెఱకువిల్లునందు అరవిందపుష్పములు అశోకపుష్పములుతియ్యమావిడి పుష్పములుమల్లెపుష్పములునీలోత్పలపుష్పములు మొదలగు కుసుమబా ణములనుసంధించిప్రయోగింపజేసి పలువిధములగుసంగీతములచేతను నృ త్యగీతవాద్యాలంకారములచేవశబడు ప్రయత్నించుచుండ నాయిక్ష్వాకు మహారాజు యిట్టికపటోపాయములనులక్ష్యపెట్టక తన తపోవ్యాపారము నం దేకాగ్రచిత్తుడై యుండునట్టి సమయమునందు రంభ పూర్వశి మొద లగువారు తమతమచాతుర్యములకొలది సంభాషింపదొడంగియు నానా విధరూపములచే రంజింపజేసి తమసామర్థ్యమును నంతయు బయలుపెట్టి నారాజును వశబరచుకొనుటకు చేతగాక భంగపడినవారై మన్మథునిజూ

చి వోయసంగుడా! మావల్లఅయినంత సామర్థ్యముచే శృంగారహాస్య రసగీతనాట్యములచే రమింపజేసియు ఈతడు దేనికిచలింపకున్నాడు యీ తపోసామర్థ్యము నెట్టివానికిని గలుగనేరదు ప్రతిసృష్టిచేయునట్టి తాపసోత్తములగు వసిష్ట వాల్మీకి విశ్వామిత్రులుకూడా యీతనికి సరిపోలరు, స్థావరమాత్రుడుగా నుండువాడయినప్పటికిన్ని మాయొక్క రూపలావణ్యములకును మా నృత్యగీత నాటకాలంకారమునకును మా వాక్చాతుర్య సరససల్లాపములకును వోడి వశవర్తులై యుందురు. భూలోకవాసులగు మహర్షులు మొదలగువారందరు మాపొందుగోరి అనేకములగు యజ్ఞయాగ తపోధ్యాన దేవపూజ లాదిగాగల సత్కర్మములనొసర్చి తుదకు మాకడజేరుదురు. ఇట్లుండ మనముగా నీతనికడకు వచ్చి ప్రార్థించియు ఇతను కడకంటితో చూడకనిశ్చలుడై యుండుటను జూడ మిగుల ఆశ్చర్యకరముగానున్నది ఇకమనమూరకయుండరాదు అనిమిగులకోపావేశముగలవారై మిక్కిలిశృంగారమగు ఉద్యానవనమంతయు నాశముచేసి తటాకమును అల్లకల్లోలముగాకలయబెట్టి రాజుతపసిపైబడిబాధింప నాతడు వీరినిజూచి వినయవిధేయుడై సాష్టాంగదండప్రణామం బాచరించి శాస్త్రోక్తప్రకారముగా అర్ఘ్యపాద్యాదులచే మిక్కిలి భయభక్తులతో పూజించి అంజలిబద్ధుడై నిలిచి, నానావిధస్తోత్రములుచేయసాగెను, అంతనా దేవకన్యలు యీతనివుచితసత్కారములకువెరగంది మిక్కిలిభీతిచే గడగడవణకుచు సిగ్గుచే తలవంచుకొని యెదుటనిలచి వోయనఘాత్మ మాతప్పులన్నిమన్నించిమమ్మనుగ్రహింపవలయునని ప్రార్థింప నారాజు యేమియుపలుకకనూరకుండెను. పిమ్మట అప్సరసలు యికమనము యిచ్చటనుండవగదు ఇంతటిజితేంద్రియత్వమున్ను శాంతశమదమాదిఅంతరింద్రియబహిరింద్రియగుణములనణచి జ్ఞానభక్తివైరాగ్యములున్ను తపోనిష్టయున్ను యెవ్వరియందునుజూడలేదు ఈతనిముందునిలచుటకుగూడ మనకుయోగ్యతలేదు ఈమహానుభావుండలిగెనేనిమనదేవత్వమున్నుపంచవింశతివార్షికత్వము మొదలగునవి పోగొట్టికొనవలసివచ్చును అనియోచించి తమ త్రోవనుపోయిరి మన్మథుడున్ను తనచేతనున్నపుష్పబాణముల క్రిందబడవయిచ్చి ముకుళితహస్తుడై వో యితాపస మహారాజా నేనునీయొక్క జ్ఞానభక్తివైరాగ్యము లెట్టివియని తెలిసికొనలేక నిన్నతిసులభుడుగానెంచి వంచింపవచ్చితినినాకోరికతుదముట్టకపోయెను

నాతపమున్నెంచి నన్ననుగ్రహింపవలయును అని ప్రార్థించి ఓమ
హారాజా! యిక నీతపస్సునకొకకీడును గలుగకచేయాడి నీకోరికలీడేరును
గాక యని ఆశీర్వదించి వెండియు నిట్లనియె.

ఓమహారాజా! యిదివరకు నన్నెట్టివారును జయించినదిలేదు, గ
ణాధిపతియగు ఈశానుడు నన్నుజయింపదలచి నానావిధముల పోరుచు జ
యింపలేక కడకు తననేత్రాగ్నిక్రుప్పించి అంగహీనునిగా దహింపజేసెను
పిమ్మట కొంతకాలమునకు యాతనికోపముచు చల్లార్చి జయమును బొంది
తిని గనుక బ్రహ్మరుద్రేంద్రాది దేవతలును సకలమైనభూతగణములున్ను
మిక్కిలి తాపసోత్తములగు మహర్షులును నన్నుజయింపలేక యెంతటిక్లే
శచిత్తుడుగానున్నప్పటికిన్ని నిమిషమాత్రమున జయించిరాగలను అట్టి న
న్ను సకలజగత్కారణకర్తయగు శ్రీరంగధాముని అనుగ్రహము నీయం
దు పరిపూర్ణముగనుండుటవల్ల జయించితివి, ఇక నేనుపోయివచ్చెదను నీ
వును యిష్టానుసారముగ తపస్సుచేయుము నిర్విఘ్నముగ నీకోరిక నెర
వేరునని చెప్పి తనదగు స్వర్గలోకమును గూర్చిపోయి యింద్రునిజూచి ఓ
దేవాధినాథా! భూలోకమున తపస్సుచేయునట్టి మహాపురుషులనెల్ల అతి
సులభముగా జయించితినిగాని పరమభాగవతశిఖామణియగు యిక్ష్వాకు
మహారాజును జయింపలేక భంగపడివచ్చినవాడనైతినని చెప్పి సెలవుపొం
ది తనచోటుచేరెను, అంతట దేవేంద్రుడు మిక్కిలి యాగ్రహముతో సక
లదేవతలున్ను పరివేష్టించికొలువ తనవాహనమగు ఐరావతము నెక్కి నూ
రుమొనలుగల వజ్రాయుధముచేతబూని భూలోకమును గూర్చి వచ్చుచు
వసిష్ట ఆశ్రమమునకు చేరువ తపస్సుచేయుచున్న యిక్ష్వాకు మహారాజు
నెదుటవచ్చినిలిచి మహారాజునుజూచి జయభేరి వేయించి కఠినపుమాటల
తో నోరీ నీకిది తగునా మేమిచ్చట వచ్చియుండ కొంచమైన సరకుచేయక
తపస్సుచేయుచున్నావు నీవెంత నీతపస్సెంత మిక్కిలిగర్వాంధుడవైననిన్ని
ప్పుడేఖండించెదనని పలికెను, నారాజు యింద్రాది దేవతలనుజూచి భయ
భక్తివిశ్వాసములతో దండప్రణామంబాచరించి ఉచితసత్కారాదులచే
పూజించి ఓయమరులారా! నాభాగ్యవిశేషమువల్ల ప్రత్యక్షమైతిరి నాత
పస్సుఫలించినది నేను కృతార్థుడనైతినని ప్రార్థించుచుండగా నా
యింద్రుడున్ను మిక్కిలి యాగ్రహముతో తనచేతనున్న వజ్రాయుధము
నెత్తి యాతనిపై విసరివేసెను, అవజ్రాయుధము ప్రళయకాలమేఘ గర్జ

నమువలె గొప్పధ్వనిచేయుచు యాతని తాకుటకు వీలులేక అంతకటాహ
మును భేదింప బ్రహ్మరుద్రాదులాదిగాగల దిక్పాలురు మిక్కిలిదిగులుపడి
గడగడవణుకుచు నోహో యిదేమి ప్రళయముగానున్నదని భ్రమగొని
యుండిరి మహారాజు కొంచెమైనను వదలక నిశ్చలుడైయుండి తనయిష్టదై
వమునుగూర్చి వో ఆదిమధ్యాంతరహితా! అఖిలాండకోటి బ్రహ్మాండనా
యకా! ఆశ్రితవ్యామోహా, అనాద్యంతా, దీనరక్షకా యనిమొఱబె
ట్టగా నాథ భక్తవత్సలుండగు శ్రీరంగధాముడు ఆమొఱనాలకించి తనచేత
నుండు చక్రాయుధమునువదలిపెట్టెను, ఆచక్రాయుధము సర్వేశ్వరుని ఆ
జ్ఞగైకొని కోటిసూర్యప్రకాశముతో దగద్ధగాయమానముగా ప్రజ్వరిల్లు
చు మిక్కిలివేగముతో నూరుయోజనముల విస్తీర్ణమును వ్యాపించి సర్వది
నములువెలిగెడి సూర్యునిపగిది విపరీతముగా దహింపసాగెను, నాచక్రా
యుధముయొక్క ప్రతాపాగ్నిని యింద్రునిచే విసరబడిన వజ్రాయుధము
ను చెదరగొట్టుచు సూర్యునికెదురుబడ్డ మిణుగురు పురుగువలె నిలువబడి
వజ్రాయుధము నోర్వజాలక భూమిపైగూలెను, యింద్రుడును సిగ్గుచే తల
వంచుకొని తడబడుచు యింద్రుడు మొదలగు సమస్తదేవబృందములును
చక్రాయుధముయొక్క తేజోవిక్రమపరాక్రమములనుజూచి భయభ్రాంతు
లై గడగడవణుకుచు మిక్కిలివినయముతో ప్రదక్షిణనమస్కారములుచే
సియనేకవిధముల స్తోత్రములుచేయుచు తమలోకమునుచేరిరి, యిక్ష్వాకు
మహారాజును కొంతసేపటికి తననిజస్థానముచేరి నిశ్చయుడై తపస్సుచేయు
చుండెను, యింద్రుడు మొదలగు దేవతలు తమకుకలిగిన యవమానమును
తలంచి పరితపించుచు కొంతసేపటికి ధైర్యము నవలంభించి బ్రహ్మదేవుని
తోమొరబెట్టుకొనయత్నించి సత్యలోకమునకుపోయి చతురాననునిజూచి
నమస్కరించి హే జగత్సృష్టికి కారణభూతుండగు దేవాధినాథా, భూ
లోకమునందు వసిష్ఠులయాశ్రమముచేరువను యాతని ప్రియశిష్యుండును,
సూర్యవంశపురాజగు యిక్ష్వాకువనువాడు మనయాధిక్యములందు యే
దోనొకదానికోరి అతిఘోరముగ తపస్సుచేయుచున్నాడు ఆతనినుభం
గపరచుటకు మావల్లనైన ఉపాయములుజేసియు వీలుపడక యాతని తా
పాగ్నికి వెరగుపడి సహింపలేక గొప్ప యవమానముతో తమ పాదములు
నునమ్మివచ్చితిని తామేరీతిగ ఆజ్ఞాపించెదరో ఆప్రకారముల ప్రవర్తించు
వాడనని విన్నవించెను, చతురాననుడు ఆవాక్యములనువిని అదరిపడి వో

డలుపడఁజేచి మూర్ఛపోయి క్రిందపడి కొంతసేపటికిలేచి పరమ దయాళు వగు శ్రీరంగధాముని ధ్యానింపగా నా శ్రీరంగధాముడు కనుల గర్భుడా భయపడకుము నీవేలచింతించెదవు భూలోకమునందు సూర్యవంశపురా జయిన యిక్ష్వాకుమహారాజు నాకుపరమభక్తుడైయుండి నన్ను పూజించి నాలోకముగునైకుంఠమునుజేరి నిత్యానందము ననుభవింపగోరి తపస్సే చేయుచున్నాడు యాతని తపస్సును భంగపరుప యత్నించిన మన్మధుడు మొదలుగాగల దేవతలుగూడ అవమానపడి యాతనితాపాగ్నికియెదుట నిలుపలేక నీయొద్దకువచ్చి మొఱపెట్టుచున్నారు కావున నేనాతనికి ప్రత్య క్షమై యాతనితోగూడి అయోధ్యాపట్టణమునకుబోయి అచ్చటనాలుగు యుగములువసించి పిమ్మట నుభయకావేరిమధ్యనందు చంద్రపుష్కరిణి తీరమున యేడుమన్వంతరములు వసించబోవుచున్నానుగాన వగటిపూజ ను నిచేతులారగయికొందును, యాతలిపూజలు సూర్యవంశపు రాజులచే తను గయికొందును,పూజాకాలముతప్పక ప్రతిపూటయుయిచ్చటికివచ్చు చుపోవుచుందును, కాబట్టి నీకల్పమువరకు నన్ను భక్తిశ్రద్ధలతో పూజిం చి వెనుకమోక్షపదవినిబొందుము దీనికి నీవు సందేహించవలదు పాద్మో త్తరపురాణముజూచిన నీకు నిశ్చయమగును నాదివ్యస్వరూపమగుకళలచే పూర్ణమగుఅర్చాసమాధిని వొక్కనాడు పూజించకుండినతక్షణము ప్రా యశ్చిత్తముజేసి మరల పూజించవలయును, అట్లుగాక ఆరునెలలు పూజ లేకుండిన మరల నూతన ప్రతిష్టచేయించవలయును.

నేనట్టిభక్తుల యభిమతవ్యక్తిగాక స్వయంవ్యక్తు డగుటవలన నా కెంతకాలము పూజలేకున్ననుదోషంబులేదు కాబట్టి నీకడకుఅనవరతము వచ్చుచున్నాను కాలమతిక్రమింపక నన్నుపూజింపుచుండుము యిప్పుడీవి మానముతో నన్నుగొనిపోయి నాప్రియభక్తుడగు యిక్ష్వాకునకొప్పగిం చిరమ్మని యాజ్ఞాపించెను అంతనాచతుర్ముఖుడు మిగులసంతోషించిగరు డగంధర్వకిన్నర కింపురుషులాదిగాగల దేవతలనున్ను ప్రమదాదిభూతగ ణములనున్నురప్పించి శ్రీరంగనాథునికి సకలదివ్యోపచారములచేపూజలొ నర్చి గరుత్మంతుపై యావిమానమును నెత్తించి దేవదుందుభులు జయజయ ధ్వనులుజేయుచు కుసుమవర్షముగురియింపగను తుంబురునారదులు గీ తములుపాడగను, దేవాప్సరసలు నాట్యముజేయుగను, నానావిధమంగళ వాద్యములుమ్రోయగను హంసవాహనారూఢుడై భూలోకమునకువచ్చి

వసిష్ఠ ఆశ్రమమువద్దనుండు ఇక్ష్వాకుమహారాజు నెదుటబెట్టి యీ విమాన మహాత్మ్యము నెఱింగించిన నా రాజకేసరి మహానందమగ్నుఁడై సంత ప్రణామంబులుచేసి శ్రీరంగధాముని తేజోవిశేషాతిశయ సౌందర్యసౌకుమార్యములను రెప్పపాటులేక సేవించి పులకాంకితశరీరముగలవాఁడై కన్నుల నానందబాష్పములు తొలంగ అంజలిబద్ధుఁడై నిలచియుండ కమలగర్భుడును శ్రీరంగవిమానముయొక్కయు శ్రీరంగధాముని అనంతకల్యాణగుణ యవతారవిశేషములను తెలియజెప్పి కర్ణరసాయనంబుగా వింప యపరిమితసంతోషాన్వితుఁడై ఆచతుర్ముఖునకు ప్రదక్షిణనమస్కారములుచేసి అర్ఘ్యపాద్యాదివిధులచేపూజించి తృప్తిజేసి అనేకవిధములపొగడుచునిలవంబడెను అంతట నా బ్రహ్మదేవుడు చక్రవర్తినిజూచి ఓయనఘాత్మా! నీయొక్క తపోమహిమచే నీ శ్రీరంగవిమానము ప్రత్యక్షమైనది గాక శ్రీరంగధాముని పరిపూర్ణానుగ్రహమును నీయందు ఫలించినది యిక నీవు యాతపస్సుచాలించి యీవిమానమునున్న శ్రీరంగనాథునిన్ని మిక్కిలిభక్తివిశ్వాసములతో త్రికాలములున్ను పూజించుచుండుము యిక నీకొక కొఱయున్ను కలుగనేరదు నీవంశమునందుజన్మించినవారందరును పాపవిముక్తులై పుణ్యలోకములనుబొందుదురు అనిచెప్ప భగవంతునిచే తాను లభించిన మంత్రరాజమును ఉపదేశించి భగవదారాధన క్రమముగు పాంచరాత్రవిధిని తెలియజెప్పి హంసవాహనారూఢుడై సకల దేవబృందములు వెంటనడువ సత్యలోకమునుజేరెను, పిమ్మట చక్రవర్తియు చతుర్ముఖుని యాజ్ఞాపరతంత్రుఁడై శ్రీరంగధాముని భయభక్తి విశ్వాసాదులతో పూజజేయుచుండెను వసిష్ఠుడు నారదమహర్షి కెఱింగించిన నారదమహర్షి పరమానందమగ్నుఁడై శ్రీరంగధాముని ధ్యానించుచుండెను.

శ్లో॥ సుస్మితాయ సునాసాయ సత్కృశే సుందరభ్రుగే
సులలాటకిరీటాయ శ్రీరంగేశాయ మంగళం॥

ఏడవ అధ్యాయము——ముగిసెను.

రవేర్చి శ్రీరంగధాముని అనుగ్రహము చేత శ్రీవైకుంఠపదవిని యనుభవింపగోరి తత్క్షణము బయలుదేరి తన దేశమున చేరి పరమపవిత్రమగు చంద్రపుష్కరిణీతీరమున శ్రీరంగనాథునిగూర్చి ఘోరమగు తపస్సు చేయుచుండెను ఈ వృత్తాంతము వచ్చటనుండు తాపసోత్తములగు మహర్షులెరింగి ధర్మవర్మకడకువచ్చి యో నిజితేంద్రియ శ్రేయమున కాశ్చర్యపడుచు ఓ మహాప్రభూ తామేల ఇట్టిఘోరతప మాచరించెదరు మాయొక్క తపోఫలమునందు ఆరింట నొకభాగము తమకు యిప్పించెదము మాయొక్క తపస్సునకు హానికలుగకయుండునట్లు కాపాడుచుండిన మీరును తపస్సుచేసిన వారేయగుదురు అదిగాక రాజనీతి క్రమము తప్పక రాజ్యపరిపాలన చేయుటనే చాలును యిక వేరే వుపాయమును యోచించెదరని తెలియజెప్పిన నా ధర్మవర్మ యామహామునులకు నమస్కారములు చేసి ఉచితాసనంబుల గూర్చుండనియమించి విధివృష్టి విధానంబునం బూజించి లేచినిలచి అంజలిబద్ధుడై తపస్సంపన్నులగు తాపసులారా! సూర్యవంశపు చక్రవర్తియగు యిక్ష్వాకుమహారాజు స్థిరచిత్తుడై అనేక కాలము తపమాచరించి బ్రహ్మలోకంబుననుండు శ్రీరంగధాముని దివ్యవిమానముతో భూలోకంబున కుదెచ్చి పూజించుచు తానును తనవంశస్థులును పరమభాగవతశిఖామణులై నిత్యవిభూతిని జెందిరి గాన నేనును ఆలాగు తపోనిరతుడై శ్రీరంగధాముని దివ్యవిమానముతో నిచట నెలకొనునట్లు యీరీతిగ జేయ నారంభించితినని విన్నవించెను అంత నామునీంద్రులు ఓ రాజా! పేలయిటుల శ్రమపడెదవు ఇకనుకొంతకాలమునకు వెనుక శ్రీరంగధాముడు తన దివ్యవిమానముతో వెడలి ఉభయకావేరీ మధ్యమునందు చంద్రపుష్కరిణీతటమునకు విజయముచేయబోవుచున్నారు అని పురాణప్రసిద్ధముగ నున్నది నీవేల చింతించెదవు యిక నీతపముచాలించి నీరాజ్యమునుచేరి సుఖముగ రాజ్యమును పాలించుచుండుము అదెట్లనిన యాచంద్రపుష్కరిణికి ఉత్తరమున రెండుఘడియలదూరమునందు ఒక పెద్దపట్టణముగలదు దానినిఖరతాతలగువారు పాలించుచుండిరి అదిపల్లి హరవేత్తానల భస్మీకృతుడైన మన్మథుడు బూడిదయై దిబ్బగాబడియుండుటవలనే యిప్పుడది అందముచెడి పాడుపడియున్నది దానికు త్తరమున అరఘడియదూరమున దుష్టులు త్రయపహర్షియొక్క శిష్యులగు దాల్భ్యమునీంద్రునియాశ్రమమున్నది అందా మహరుషి కాలనియమాతిక్రమింపక యజ్ఞయాగాదిసత్కర్మనిరతుడై యుండ

మేమురాక్షసుల కపటోపాయకృత్యములకువెఱచి ఆయాశ్రమముచేరి సుఖముగ జీవించుచు దార్ఢ్యమునిచే కాపాడబడుచుంటిమి దానికుత్తరము నందు అర్ధయోజనదూరమునందు విలిచనంబను నొక్కయరణ్యంబుగలదు అందు వ్యాఘ్రశీర్షుడనపేరుగల క్రూరరాక్షసుడొక్కడు జీవుల నంతేయువేటాడుచు మునిసత్తముల బాధించుచుండగా కరుణాకరుడగు శ్రీమహావిష్ణువు భూలోకమునకవతరించి విలిచనమునకు బోయి తపస్సంపన్నులగు మహాత్ములహృదయారవిందంబులు పల్లవించునట్లు యారాక్షసుని జంపి యావనంబుననుండు మునిపుంగవులకు తనదివ్యస్వరూపముదర్శింప చేయగోరి దార్ఢ్యమునియాశ్రమంబునకువచ్చిన మేమందరము భగవంతుని రాకకు మిక్కిలిసంతోషించి యెదుర్కొనివచ్చి వెంటగొనిపోయి ఉచితాసనంబునకూర్చుండబెట్టి అర్ఘ్యపాద్యాదివిధులచేపూజించి అంజలిబద్ధులై నిలుచుండి అనేకవిధముల స్తోత్రములుచేయుచు ఓ భక్తపరాధీనుడా! మాతపంబుఫలించె. మాకోర్కె లీడేరెను. మాభాగ్యవశమున నిచ్చటికేతెంచి కృతార్థులనుగాజేసితివి ఇక నీవు యీలీలావతారముతో నిచ్చట నెలకొని దర్శనమిప్పించుచు మేము సమర్పించునట్టి పూజనస్వీకారాదుల నంగీకరింపవలయునని ప్రార్థింప ఆశ్రితరక్షకుడగు శ్రీరంగధాముడు ఓ మునులారా! జడియకుడు ఇక నేను కొంతకాలములో అయోధ్యాపట్టణమును పాలించునట్టి సూర్యవంశపురాజైన దశరథుడు చేయునట్టి పుత్రకామేష్టి యాగమునకు సంతసించి అతనికి పుత్రుడై జన్మించి త్రిలోకకంటకుడగు రావణకుంభకర్ణాదులసంహరించి శరణుజొచ్చిన విభీషణాదులను లంకాపురాధులకు అభిషిక్తులనుగాజేసి నాయొక్క లీలామానుషవిగ్రహంబగు శ్రీరంగధాముని దివ్యవిమానముతో యతనికిప్పించిన నా విభీషణునిచే ఈశుభయాత్రాపేర మధ్యదేశమునకుకొని రాబోవుచున్నాడు గాన నప్పుడు నాయొక్క స్వరూప రూపగుణవిభవాదులన్నియు నిచ్చట ప్రకాశింపబోవుచున్నదని వాక్రుచ్చి జనుచు మేమందరము వెంటనంటి బహువిధముల స్తోత్రములుచేయుచు సూర్యమండలమువరకు పోయిన నా భగవంతుడు, ఇక మీరలు యిచ్చటనే నిలువుండని యాజ్ఞాపించి దేవోత్తములతో అంతర్ధానమయ్యెను అంత సూర్యభగవానుడు మమ్ములజూచి మిక్కిలి యాదరించి ఓ తాపసోత్తములారా! మీరు సకల జగత్కారణకర్తయగు శ్రీమన్నారాయణమూర్తి యానతిచ్చిన విషయా

మునకు సందేహింపవలదు యింకను యాతని మహిమను కొంత చెప్పె
దవినుము పూర్వము నాకును ఇట్టి సందేహము కలిగి మెలగుచు ఒక్కనా
డు సత్యలోకమునకు బోయి దివ్యతేజముగల రంగవిమానమునందు శేష
తల్పమున సుఖనిద్ర చెందునట్టి శ్రీరంగధాముని గూర్చి యనేకవిధముల ప్రా
ర్థింప నాయాశ్రిత వాత్సల్యుడు నాయందు కరుణించి యిట్లు చెప్పటకా
రంభించెను కొంతకాలమునకు పిమ్మట నీవంశస్థులగు ఇక్ష్వాకు మొదలగు
వారు ఈదివ్య విమానముతో గూడ నన్ను భూలోకమున మిక్కిలి ప్రసిద్ధి
చెందిన అయోధ్యాపురమున బెట్టి పూజించుచుండి పిమ్మట విభీషణునికి
య్యబడి యాతనిచే చోళదేశమునకు గొనిపోయి కావేరిచంద్రపుష్కరణు
లగట్టునుంచబడి ఆదేశపురాజులగు ధర్మవర్మ మొదలైనవారిచే పూజిం
పబడబోవుచున్నాను అని ప్రతిజ్ఞ పూర్వకముగ చెప్పియున్నాడు కాబట్టి మీ
రందరు మీవాసస్థానమగు పరమ పవిత్రంబైన కావేరితీరమున కృతస్నాత
లై దీక్షవహించి శ్రీరంగధాముని గూర్చి తపస్సుచేయుచుండుడని ఆజ్ఞాపిం
చెను అదిమొదలు మేము ఆదాల్భ్య మునియాశ్రమమునందే శ్రీరంగనాథు
నిరాకకు ఎదురు చూచుచున్నారము ఓరాజా నీవును శ్రీవిభీషణాళ్వారు
శ్రీరంగవిమానమును కొనితెచ్చువరకు నీతితప్పక నీరాజ్యమగు నిచుళాపట్ట
ణమును పాలించుచుండుము అతడు వచ్చినతోడనే యాతని రాకను నీకు
తెలియజేసెదము అని చెప్పిన నాధర్మవర్మ అమితానందముతో తాపసోత్త
ములకు ప్రదక్షిణనమస్కారములు చేసి సెలవొంది తనపట్టణముచేరి సత్య
ధర్మములను వదలక రాజ్యము నేలుచుండెను అంతట అయోధ్యాపట్టణము
నేలునట్టి దశరథచక్రవర్తి భార్యలగు కౌసల్యసుమిత్రకైకయను వారి గర్భ
ములందు శ్రీరంగధాముడు శ్రీరామచంద్రుడుగాను శంఖచక్రములు భరత
శత్రుఘ్నులుగాను ఆదిశేషుడు లక్ష్మణుడుగాను జనకమహారాజు గర్భ
మందు శ్రీరంగనాయకి సీతగాను దుష్టనిగ్రహ పరిపాలనము చేయ జన్మించి
సకలవిద్యలను నేర్చి రామలక్ష్మణులు తండ్రియనుమతిచే విశ్వామిత్రుని వెం
ట దనుర్బాణములతో జని తాటకిని సంహరించి యజ్ఞముకాపాడి పాషాణ
ప్రాయమగు అహల్యను పాదధూళిచే శాపవిముక్తి జేసి రుద్రుని విల్లు విరిచి
సీతను పెండ్లాడి పరశురాముని భంగపరచి కైకేయి నిష్టమును దీర్ప స
న్యాసియై యడవికిబోయి కందమూలముల భక్షించుచు దండకారణ్యము జొ
చ్చి ఖరదూషణాద రాక్షసుల సంహరించి మారీచునిద్రోలి జటాయువునకు

మోక్షమొసఁగి కబంధుఁడను రాక్షసుని జంపి వాలినిఁ దెగటార్చి సుగ్రీవునకు
పట్టాభిషేకము చేసి సముద్రమున వారధిఁ గట్టి లంకఁ జొచ్చి రావణకుంభకర్ణా
దుల విదళించి శరణుఁ జొచ్చిన విభీషణునకుఁ బట్టాభిషేకము చేసి సీతనుగూడి
సనకాదిమహర్షులు సన్నుతింపఁగ సురగంధర్వకిన్నరకింపురుషులు ఆది
గాఁగల దేవతలు నృత్యగీతవాద్యములు సలుపఁగ వానరసైన్యములు పరివే
ష్టించి కొలువఁ బుష్పకమున నయోధ్యకేతెంచి ధర్మవర్మ మొదలగు సకల
దేశాధీశులను సామంతరాజులను రప్పించి వసిష్ఠవాల్మీకిమునులు దీవిం
పఁగ నువిభీషణుఁడాదిగాఁగల భక్తబృందము సేవింపఁగ తమ్ములు తన్ను సన్ను
తింపఁగ భద్రసింహాసనముపైఁ గూర్చుండి రాజ్యము సేయుచుండ శ్రీరామచంద్రు
డు శ్రీరంగచంద్రుని గూర్చి అశ్వమేధయాగము చేసి సకల దేవగణములను
తృప్తిపరచి తాపసోత్తముల సన్మానించి సకల సంపదలచే పురజనుల తృప్తి
జేసి ఆయారాజులను వారివారి నెలవులకుఁ బోవ నాజ్ఞాపింప ధర్మవర్మయు
శ్రీరాముని వద్ద సెలవుపొంది తన దేశమునకు వచ్చి విశ్వకర్మతో సమానుల
గు వారిని రప్పించి మీరలు అతిశీఘ్రముగ దివ్యాలయములను గోపురమణి
మంటపప్రాకారములను యాగశాలలను అన్నశాలలు మొదలగువాటిని ని
ర్మించునట్లుత్తరవు చేసి శ్రీరంగధాముని పూజించుటకుఁ దగిన వస్తువులు సేకరిం
చి విభీషణుని రాకకెదురుచూచుచు మహోత్సవముతో నుండెను. అంత
నా అయోధ్యాపురంబునందు శ్రీరామభద్రుఁడు రాక్షసాధిపుఁడగు విభీష
ణుని బిలచి యికనీవును నీరాజ్యమగు లంకాపట్టణమునకుఁ బోయి సుఖముగా
నుండుమని ఉత్తరవు చేయుఁగా నావిభీషణుఁడును మిక్కిలి దుఃఖాక్రాంతుఁడై
కన్నీరు వరదలై పారఁ భూమిపైఁ బడి మొఱ్ఱలేకుండెను. శ్రీరాముఁడు ఆశ్రితుల
ను స్నేహితులను సుగ్రీవుఁడు మొదలగువారిని బంపి నాఁగిలఁబడియున్న విభీషణు
ని లెమ్మనియుత్తరవు చేసి నీవేల ఇచ్చట వుండియున్నావు ఈశ్రీరంగనాథుని
నిక్కిచ్చెద ఈవిమానముతో నీరాజ్యమునకుఁ గొనిపోయి పూజించుకొను
చుండుమని యానతిచ్చిన నావిభీషణుఁడును ఫాల్గుణశుద్ధ విదియ రోహిణీనక్షత్ర
ము శనివారదినము సూర్యోదయకాలమున లేచి శ్రీరాముని పాదార
విందంబులకు సాష్టాంగదండప్రణామంబు చేసి సెలవుపొంది శ్రీరంగవి
మానమును శిరస్సుపై నుంచుకొని అతివేగమున బయలుదేరి మధ్యాహ్నకా
లమగు అభిజిల్లగ్నమందు శుభయుక్తకావేరీ మధ్యమునందు చంద్రపుష్కరిణి
గట్టున శ్రీరంగవిమానమును క్రిందికిదింపఁగా నచ్చటి మహర్షులదియెఱిం

గధర్మవర్మకు తెలియబరుప నాతండు ఆమహర్షుల తోడంగూడి మిక్కిలి సంతోషించి రాక్షసేశ్వరుండగు విభీషణునెదుర్కొనిపోయి అర్ఘ్యపాద్యాదివివిధదృష్టవిధానంబులచే పూజించి యాతని పరిజనంబులకు షడ్రసోపేతంబుగ అన్నపానాదులచే తృప్తిపరచిన నారాక్షసేంద్రుండు మిక్కిలి సంతోషించిచంద్రపుష్కరిణిలో స్నానముచేసి జపతప నిత్యనైమిత్తికాది మధ్యాహ్నిక వందనంబులు సలిపి శ్రీరంగధామునిచేరి మధ్యాహ్న కాలోచిత పూజలను సమర్పించుటకు యత్నించిన ధర్మవర్మ మొదలుగాగల మహర్షులందరు ఆపూజాక్రమములను సేవించి యానందించుచు విభీషణుని మహిమను కొనియాడుచుండిరి.

అని గంగాధరుడు వేల్పు తపసియగు నారదుని కెరింగించిన యాతపసి పరమ సంతుష్టాంతరంగచిత్తుడై శ్రీరంగధాముని కొనియాడుచుండెను.

ఓం శ్రీరంగచంద్ర పరబ్రహ్మణేనమః.

మంగళం.

శ్లో॥ తరంగితదస్యోర్వోశ్వ
మపాంగైరభిషించతే।
సాంబ్రాజ్యేసర్వలోకానాం
శ్రీరంగేశాయమంగళం॥

ఎనిమిదవ అధ్యాయము - ముగిసెను.

తొమ్మిదవ అధ్యాయము—ప్రారంభము.

తదనంతర మావేల్పు తాపసోత్తముండగు శ్రీరంగనాథ పదారవిందసేవితుండగు ఉమామహేశునిగూర్చి విభీషణుండు శ్రీరంగవిమాన

మును కావేరితీరంబున కొంతకాలముపూజించుచుండెను లంకాపట్టణము నకెప్పుడుపోయెను యావద్వృత్తాంతము సవిస్తరంబుగ దెలియ జెప్పవే యని వేడుకొన నాఉమాపతి యిట్లనియె.

ఓమునికులసార్వభౌమా, అనంతరము రాక్షసాధిపుడగువిభీషణుండు కావేరిజలంబుల స్నానమాడి యింద్రాది దేవతలకుతర్పణలిచ్చి పరిశుద్ధుడై శ్రీరంగధాముని చెంతజేరి యుండునంతధర్మవర్మయు శ్రీరంగనాథునిమధ్యాహ్నికా నారాధనకొఱకు బంగారుకలశంబుల కావేరి జలంబు దెచ్చి ఏలాలవంగతులసి చందనాదిదివ్యసుగంధంబులునుఅప్పుడుపూచిన పద్మములును మల్లెలు మొల్లలుజాజులువిరజాజులుకలువలుపొన్నలుమాదవీ సంపంగిమొదలగుపుష్పములును ఏలాలవంగకస్తూరిపచ్చకప్పురము మొదలను పూజాద్రవ్యములును కదళీ చూతకపిత్థ పనసాదినారికేళక్రముక తాంబూలములును సమర్చియుంచిన నాలంకాధిపుడుపరమానందమగ్నుడై పాంచరాత్ర క్రమంబున అర్ఘ్యపాద్యాది ఆచమనీయ స్నాన ధూపదీప నైవేద్య తాంబూలాది షోడశోపచార పూజలచే నారాధించి కర్పూర నీరాంజనములిచ్చి అంజలి బద్ధుడైనిలిచి వేదవాక్యములచే స్తోత్రములు చేయుచు ప్రదక్షిణములుచేయుచుండుసమయంబున సత్పురుషులు మొదలగు బ్రాహ్మణోత్తములును ధర్మవర్మ మొదలగురాజవీరులనుఇంకనుండగల శ్రీమహాభాగవతోత్తములును పూజించునట్టి పాంచరాత్రక్రమమును సేవించి నిరతిశయానంద మగ్నులై విభీషణునిజూచి భాగవతాగ్రగణ్యులగు దేవరయొక్క కృపావిశేషమువలన శ్రీరంగధామునిసేవించి కృతార్థులమైతిమి మాజన్మంబు సఫలంబయ్యెను మాప్రారబ్ధసంచిత కర్మములు ఫలాయనమయ్యెను మహనీయులగుమీరిచ్చటకొంతకాలంబుండి శ్రీరంగనాథుని విభవాతిశయములన్నియు తేటతెల్లముగ నెరిగింపవలయునని ప్రార్థించగా నావిభీషణుండుధర్మవర్మ మొదలగువారలచూచి మీఅభ్యర్థన ప్రకారము మీకోరిక నెరవేర్చెదము అదియెట్లనిన రేపుమొదలు శ్రీరంగధామునకు తిరుకల్యాణ మహోత్సవమును జరుపవలయును ఇదివరకు ఆఉత్సవము ఇక్ష్వాకు మొదలగు సూర్యవంశపు రాజులచే నడిపింపబడుచుండెను గాన ఇప్పుడా ఉత్సవమును నిలుపుట ధర్మముగాదుగాబట్టి యీయుత్సవమును సక్రమముగ నెరవేర్చి నాపురమును గూర్చిపోవలయునని వాక్రుచ్చిన ఆవాక్యములనువినిపరమానందమగ్నులై స్వామియీయామును

లుయీపరమభాగవతోత్తములు సేవించినట్టుల దేవరవారిఇచ్చ చొప్పునఆ
యుత్సవమును నెరవేర్చి మాకన్నులకు పండుగ గావింపుమనిప్రార్థించి
చిననారాక్షసేంద్రుండు బ్రహ్మరుద్రేంద్రాది ముప్పదిమూడుకోట్లదేవత
లనురప్పించి వారివారికితగిన సన్మానములచే పూజించి ఆయాదిక్కులం
దుంచి శ్రీరంగనాయకి సమేతుండగు శ్రీరంగనాథులాదిగాగలపరివారంబు
లకురక్షగట్టి అంకురారోపణ ధ్వజారోహణము మొదలు అవరోహణఅవభృ
తము శ్రీపుష్ప యాగాంత్యముపరకు కొఱతలేక సకలవిధోపచారములతో
నుపాయసాన్నంగుడాన్న ముద్గాన్నచిత్రాన్నములతోడను భక్ష్యభోజ్య
చోష్యలేహ్యపానీయాద్యుపచారములతోడను సుగంధకుసుమ తాంబూ
లాదులతోను భేరిమృదంగాదిసకలమంగళగీతవాద్యములతోడను దేవా
ప్సరసులనాట్యవైభవములతోడను పదిదినములు నెరవేర్చి బ్రహ్మరుద్రేం
ద్రాది సకలదేవతలును యజ్ఞయాగ బలిద్రవ్యములచేతృప్తిపరచి ఆయా
లోకములకుపోవునట్లాజ్ఞాపించి సకల పరిజనంబులనుతగుమైనసన్మానముల
చేయాదరించి యచ్చటనుండు శ్రీమహాభాగవతోత్తముల నేత్రములందు
ఆనంద భాష్పములు ప్రవాలునట్లును పులకాంకురములచే యానంద మ
గ్నులగునట్లుచేసి ఒక పక్షము దినములుగడపి పిమ్మట తనపట్టణమునకు
బోవయత్నించి ధర్మవర్మను జూచి ఓరాజవర్యా యికనాకు సెలవిప్పించి
నట్టులయిన నాపట్టణమునకు బోయెదనని చెప్పి శ్రీరంగవిమానమునుకొని
పోవయత్నించి ప్రదక్షిణముచేసి దండము బెట్టి తనచేతులను ఆవిమాన
ము క్రిందబట్టి కైలాస పర్వతమును రావణుడు పెల్లగించినట్లు శ్రీరంగవి
మానము లేవనెత్తుటకుయత్నింపగా నావిమానము పైకిలేవక భూమిలోనం
టికొనిపోయెను అట్లుండునట్టి యావిమానమునుతనయావత్శక్తికొలది లే
వనెత్తజూచియు వల్లకాక భూమియదర సాగెను.

అంత నావిభీషణుడు ఆదిగాగల పరిజనులు మిగుల చింతించిమూ
ర్ఛబోయి కొంతవడికి మెలకువగలిగి కిరీటాది భూషణములన్నియు చెదరి
అల్లకల్లోలముగ నుండునదిగూడ లక్ష్యబెట్టక తలవెంట్రుకలు వీడిపెడవు
లుతడబడ కన్నీరు వరదలైపారగ క్రిందపడి పొరలియేడ్చుచు తన పరిజన
మునుజూచి అయ్యో నాప్రాణపదమగు రంగధామము నిచ్చట దారపోసి
కొంటినిగదా శ్రీరామునిచే నివ్వబడిన శ్రీరంగనాథుని ఇచ్చటి కేలదెచ్చి
తిని,తమతమ వివాదంబులు జెప్పుకొనుచుండిరి యిట్లుండగా నాగంధ

ర్పుడు దక్షిణసముద్రమునకుబోయి స్నానముచేసి అంతాంగబ్రహ్మాండం
బంతయు తన కుక్షియందిడుకొని ఆదిశేషునిపై శయనించియుండు అ
నంతపద్మనాభునిదర్శించి భూపాలరాగమున శ్రీహరినామకీర్తనములు.పా
డుచు ఉత్తరాయణపుణ్యకాలము నెదురుచూచుకొనుచుండి పిమ్మట అ
నంతపద్మనాభునియొక్క సెలవుపొందివుత్తరాభిముఖుడై వింధ్యపర్వతము
చేరినదులకన్నిటికిని మునుపటివలెనే దండముబెట్టి అందు కొంతకాలము.
విశ్రమించియుండగా నదీకన్యలందరును యాతనిచేరి వోగంధర్వాధిపా
ఇప్పుడు నీవుపెట్టిన ప్రదోషంబులెవరికనియడిగిరి అందులకాతడు మాలో
యెవరుగొప్పమహిమగలిగి పూజ్యులై యున్నారో వారికవిచెప్పిపోయెను.

గంగాదేవియు కావేరియు పంతమాడుట.

తర్వాత నదులలో మొదటిదగు గంగాదేవి తానుఅందరికంటే
గొప్పదనిన్ని తనకుసరియైనవారొకరు లేదనిన్ని మిక్కిలిగర్వముతో పొగడు
కొనుచుండెను, ఇట్లుండుటను కావేరితప్ప నర్మదమొదలగు నదులన్నియు
విని మనకంతటియాధిక్యములేదుగదాయనిచింతించుచు ఊరకుండిరి కా
వేరినదిమాత్రము గంగానదియొక్క ఆధిక్యమునకు సమ్మతింపక గంగా
నదినిజూచి మనమిద్దరము సత్యలోకమునకుబోయి సృష్టికర్తయగు బ్ర
హ్మదేవునిజూచి మనలోయెవరుగొప్పవారు యావృత్తాంతమునెరింగి ని
శ్చెదమురమ్ము అతను మనతగవుతీర్పగలడు అని యిద్దరును గూడి చతు
ర్ముఖునికడకుబోయి దండప్రణామంబుచేసి వినయవిధేయులై స్వామిమా
యిద్దరిలో అధికులెవ్వరు మాకుగల యీసందేహమును విశద పరపుమని
విన్నవించిన చతుర్ముఖుడు యావాక్యము''నువిని చిరునవ్వుగలవాడై కా
వేరినిజూచి గంగానది శ్రీమహావిష్ణుదేవుని పాదకమలమునందు జనించిన
దిగాన ఆమెనే గొప్పయని చెప్పెను కావేరి యావాక్యమువినిమిగులలజ్జిం
చిముఖము చిన్నపుచ్చుకొని హిమవత్పర్వతమునకుత్తరభాగముచేరి కమ
లగర్భునిగూర్చి అతిఘోరముగ తపస్సుచేయుచుండెను పిదప కొంతకాల
మునకుచతురాననుడు కావేరి తపమునకు సంతసిల్లి ప్రత్యక్షమై కావేరిని
జూచియేలననతిఘోరముగు తపస్సును చేసెదవు నీవుకోరినవరమునుఅడు
గుమిచ్చెదననిపలికెను దానికామె వోమహాత్మా నేనుగంగకంటెఅధికము
గలదానిగా ననుగ్రహించవలయునని వేడెను అంత బ్రహ్మదేవుడు జూచి

వో చిన్నదానా గంగాదేవి శ్రీహరిపాదమందుబుట్టి శివునితలయందు వ
సించుటచే అదిగొప్పతనము వహించెను గనుక యిప్పుడునాయనుగ్రహ
మునుబొందిననీవును నేటినుండి ఆమెకు సమానురాలవైతివి ఇకనాచేత
నివ్వబడిన వరమునుపొంది లోకమునందు కొనియాడదగిన దానవుగా బ
రఁగుచుండుమని చెప్పి యంతర్ధానమైపోయెను పిమ్మట కావేరిఅంతమా
త్రమునకు సహింపక మరలయాపర్వతముననుండి బయలుదేరిచోళమునం
దుండు సారక్షేత్రమనునట్టి తిరుచ్చేరయను పుణ్యస్థలమునకు వచ్చినాయొ
క్క స్వరూపమును నొకవిగ్రహముగాజేసి అనేకదివ్య సంవత్సరములుఅ
తిభక్తితో పూజించుచుండ నేనామెకు ప్రత్యక్షమై నీవింతకాలమునన్నా
రాధించినందుకై కోరిన వరమును వేడుమిచ్చెదనని అనినమిక్కిలి సంతో
షించిననాకావేరివో భక్తపరాధీనా నదులలో బ్రహ్మాదులచే పొగడొందిన
నీ పాదకమలమునందు బుట్టుటవలన గంగాదేవి నదులలో మిగులప్రఖ్యా
తినొందెను అట్టిగంగాదేవికంటె అధికురాలను నట్లు లోకమునందుకీర్తిం
పదగిన వరమునాకిప్పించునదిగాక నాగర్భవాసమునందు మీరెడతెగక
నుండవలయునని ప్రార్థించిన నామెకు నేనట్లుజేసెదనని అభయమిచ్చియు
న్నాను చేసినప్రతిజ్ఞను తప్పినడుచుట పాడిగాదు గనుక నేనిచోటునువద
లకుండవలయును గాన నేను లంకాపట్టణమునకు వచ్చుటను సమ్మతింపను
అయినప్పటికిన్ని నీకుశ్రీరామునిచేనివ్వబడిన నేను లంకాపట్టణము నేజూ
చుచుండును గనుక నీకొకతక్కువలేదుపోయిమాయందు భక్తిశ్రద్ధలనుం
చి నీరాజ్యమును పాలించుచుండుమని యుత్తరవుజేయు నావిభీషణుండు
ఓభక్తవత్సలా దేవరచిత్తమట్లుండగా నేనేమిజేయగలవాడను మీయా
జ్ఞప్రకారము బోయివచ్చెదను సెలవిప్పించుడనిన శ్రీరంగనాథుడుమంచి
దిపోయిరమ్ము నేను యిచ్చటనేయుండి నాభక్తజనులకు దర్శనమిప్పించు
చునీరాజ్యమునకొకతక్కువలేక కాపాడుచువచ్చెదనని నీవునుచిరంజీవివై
చంద్రసూర్యులుండు వరకు సుఖముగానుండుము పిమ్మటమహాప్రళయం
బుననావైకుంఠమునకే తెంతువుగాక యనియాశీర్వదించిన నావిభీషణుడు
పలుతెరగుల ప్రార్థించుచు ఓదేవదేవేశా యీసంసారబంధంబును నిప్పుడు
విడిచి నీయందు భక్తివిశ్వాసములు గలుగుననిన శ్రీరంగనాథుండు జప
తప యజ్ఞయాగ సంధ్యా వందనాది సత్క్రియలను మాకర్పణము
జేసి మాయాజ్ఞ నతిక్రమింపక రాజ్యపాలనము జేయుచుండిన యీమా

యాప్రపంచంబుననిన్నొకటియంటదు పౌష్మనివ వెంటనేబయలుదేరిలంకాపట్టణమునకు బోయి సుఖంబుగ రాజ్యమేలుచుండెను.

శ్రీరంగనాథుడును ఇగద్రక్షణచింతచేయుచుసహస్రఫణములుగల ఆదిశేషునిపై పవ్వళించి మాయనిద్ర జెందియుండెను.

అంత ధర్మవర్మయు పరమ సంతుష్టాంత రంగుడై శ్రీరంగధామునకు గోపుర మణిమంటపములు సప్త ప్రాకారములు ఋష్యాశ్రమములుగర్భగృహఅంతరాళవిమానములు ఛత్రచామరములునాటయెనుబది తిరుపతులునానావిధంబులగు సుగంధకుసుమములుగల వుద్యానవనములు మధురములగు చల్లనితటాకములు కోనేరులు పరమ భాగవతోత్తముల గు శ్రీవైష్ణవులకు అగ్రహారములును అనేకచిత్రములగు తిరువీధులను పాకశాలలును మజ్జనభోజనశాలలును సకల పదార్థసంపన్నులగు దుకాణములును బ్రహ్మక్షత్రియ వైశ్యశూద్రులాదిగాగల చతుర్వర్ణములవారికి తగునట్టిన గృహములనునానావిధచిత్రహర్మ్యంబులును హజారములును గట్టించి మహా వైభవముతో పాంచరాత్రాగమోక్త ప్రకారము దిన మయిదుకాలంబుల పూజించుచుండెనని పరమశివుడు నారదమునికెరింగించిన నాతడు పరమానందకుతూహలుడై శ్రీరంగధామునిమహిమాతిశయముల కొనియాడుచుండెను.

శ్లో॥ విధేరిక్ష్వాకురభ్యాయ విభీషణకృతేవున।
విశ్రాణితాయరామేణ శ్రీరంగేశాయమంగళం॥

తొమ్మిదవ అధ్యాయము — ముగిసెను.

పదియవ అధ్యాయము ప్రారంభము.

తదనంతరము నారదమునిపుంగవుండు శూలపాణిని జూచి పార్వతీ మనోహరా తొల్లిజరిగిన యుగములందు శ్రీరంగధాముని యేయే రాజులు యేయేరీతిగ కొలుచుచుండిరి పిలసిల్లెడి గోపురమణిమంటపప్రాకారములు యెవరెవరిచేత నిర్మింపబడెను కావేరి మొదలగుపుణ్యతీర్థంబుల మహిమలెట్టిది అదియంతయు తేటబడజెప్పి నాజన్మసాఫల్యంబుగా వింపుమని ప్రార్థించిన నామహేశుండు సావధానుడై వినుమనియిట్లనియె

ఓ మునికుల తిలకా వొక్కొక్క యుగప్రళయమందునుండును వొక్కొక్క విమానమును వేయియేండ్లను తప్పకుండ నిలచి యుండును పిమ్మట ఆయారాజులు పరంపరల ఆ యా యుగారంభమున గట్టించుచుందురు యిట్లు యిప్పుడి నాలుగు చతుర్యుగములు కడచి కలియుగం బాసన్నమయిన పిదప పాండ్యమహారాజు లోపలి గర్భగృహ ప్రాకారమును, రాజమహేంద్ర చోళభూపతి రెండవ ప్రాకారపుమంటపములును, పరకాలులను తిరుమంగయాళ్వారు అత్యంతభక్తిపరవశులై యావలి రెండు ప్రాకారములను తిరుమలపిళ్ళెయు, దాస్యకోటారములైదును విజయరంగశొక్కనాథుడను మహాప్రభువు, అయిదవ తిరువీథులను విక్రమచోళుండను రాజు, నారవ ప్రహరియును తక్కిన ప్రాకారమంటపంబులును ఘనమైన గోపురములున్ను శ్రీరంగధాముని భక్తులగు మహాప్రభువులున్ను ప్రేమమీర నేర్పరచి పరమ పవిత్రమగు కావేరిజలంబులందున ప్రవహించునట్లు జేసి ఆయాతీరములందు నానావిధంబులగు సుగంధకుసుమములతో గూడిన తులశీవనంబులును, మల్లెలు మొల్లలు విరజాజులు సంపెగలు మరువము దవనము కురువేరు మొదలుగాగల పుష్పములచే నిండిన తిరునందవనములును కదళీ కదంబ నారికేళ క్రముక జంబీర కపిత్థ పనస బీజనింబ సహకార మందార దాడింబ బదరీ మొదలగు ఫలవృక్షములుగల తోపులును మహోన్నతంబులగు భక్తిపురస్సరముగ నేర్పరచిన నేడుకోటలును నలువదియేడు గోపురంబులును చుట్టుడెబ్బదిమంటపంబులు భక్తిపూర్వకముగ నెరవేర్చిరి. మరియు ఆ శ్రీరంగక్షేత్రము సకలపాపవిముక్త కారణంబగు తొమ్మిది పుణ్యతీర్థంబులతో గూడి విరజానదినడుమ వెలుంగుచుండు శ్రీవైకుంఠమువలె ఉభయకావేరినడుమ వెలింగెడు శ్రీరంగంబు రంజిల్లుచున్నది మరియు నచ్చటి తీర్థమహిమల నెఱింగించెద ఆలకింపుమని యిట్లనియె.

౧. చంద్రపుష్కరిణి తీర్థమహాత్మ్యము.

మొదటిది చంద్రపుష్కరణి ఆదికశ్యప ప్రజాపతియొక్క శాపమువలన చంద్రుని కళలన్నియు నశించి దిక్కులేక దుఃఖాక్రాంతుడై శ్రీరంగక్షేత్రమునకు వచ్చి యీతీర్థనందొక పొన్నవృక్షమునుంచి అందుండి నిత్యనైమిత్తిక జపతప హోమములు చేయుచు శ్రీరంగధాముని చరణకమలములను ధ్యానించుచుండగా శ్రీరంగధాముని యనుగ్రహాతిశయమునను

రల తనపదియారు కళలనుపొంది యథాస్థానముచేరిసుఖించుచుండెగాన ఆతీర్థమునకు నాటనుండి చంద్రపుష్కరిణియని పేరుబరగుచున్నది అట్టి తీర్థమునందు స్నానముచేసి పితృతర్పణాదులొనర్చిన సకలపాపవిముక్తులై మోక్షపదవి ననుభవింతురు యీతీర్థమునందుండు పొన్నవృక్షమునుజూచినమాత్రమున సకల పాపములున్ను నశించునదిగాక దానినీడయందుండి జపతప యాగములుచేసి దానధర్మము లొనర్చిన నిరతిశయానంద ఆయురారోగ్య అయిశ్వర్యాభివృద్ధిచే ప్రకాశించుచుందురు.

మరియు నాతీర్థమున కధిపతి వేదవ్యాసులు అధిదేవత వాసుదేవ పెరుమాళ్ళు, పుష్కరుడు, పుష్కరాక్షుడు, కుముదుడు, కాలుడు, అనినలుగురు కావలియుండునట్టి ద్వారపాలకుడు మొదట వీరిని స్మరించి పిమ్మట శంఖుచక్రగదాధరా, అఖిల జగదాధారా, సకలగీతావినోదా శ్రీరంగనాయకీమనోహరా, ఓపరవాసుదేవా, "అనజ్ఞాం దేవిమే దేవయుష్మత్తీర్థ నిషేవనే" యనిప్రార్థించి స్నానమాడి పితృతర్పణాదులనిచ్చి యాక్షేత్రపాలకులగు వాసుదేవ పెరుమాళ్ళను శ్రీవేదవ్యాసులను పుష్కరు లాదిగాగల తీర్థరక్షకులను బ్రహ్మ, సూర్యుడు, వైవస్వతుడు, ఇక్ష్వాకు, శ్రీరామ, విభీషణధర్మవర్మమొదలుగాగలవారిని యతిభక్తితోనర్చించి సకలదానములిచ్చిప్రదక్షిణనమస్కారములుచేసిశ్రీరంగధాముని సేవించినసకలపాతకములు తొలగి పునరావృత్తిలేని మోక్షసాంబ్రాజ్యముననుభవించుచుందురు. ఈతీర్థమహిమను వినినవారును అంతటిపుణ్యఫలముననుభవింతురు.

౨. బిల్వతీర్థ మహాత్మ్యము.

రెండవది బిల్వతీర్థము ఇది చంద్రపుష్కరిణి తీర్థమునకు తూర్పున సప్తప్రాకారములకుబైటనున్నది దీనిమహిమయెట్టిదనిన, తొల్లి శ్రీమహావిష్ణువు బలిచక్రవర్తి యాగకాలమునందు వామనమూర్తియైమూడడుగుల భూమిని యాచింపగా బలిచక్రవర్తి మహాత్ముని మాయనెరుగక మూడడుగులిప్పించుటకు సమ్మతించి ధారపోయుచుండుసమయమున యాతని గురువగు శుక్రాచార్యులు ఇది శ్రీమహావిష్ణుయొక్క కపటకార్యమని తెలిసికొని చక్రవర్తి చేతనుండు దంశీముఖద్వారమునసుండునీళ్ళుదారపడకుండునట్లుతినకంటిని అడ్డపెట్టిన నాయెడ వామనమూర్తి యెరిగిన నొక దర్భపుడకచే యాకంటిని పొడిచిన శుక్రునికన్ను లొట్టయై వోహోయన

యొక్క కపటమును సకలోకరక్షకుండెరిగెనుగదా యింతటిపాతకమునకొడిగట్టితిమిగదాయని చింతించుచు యీపాతక నివారణమునకై శ్రీరంగక్షేత్రమునకు వచ్చి అచ్చటనొక బిల్వవృక్షమునుబెట్టి బహుకాలమువిష్ణువునుగూర్చి తపస్సుచేయుచుండెను గనుక దానికిబిల్వతీర్థమనిపేరుకలిగెను ఆ తీర్థమునకధిపతి శుక్రభగవానుడు, అధిదేవత శ్రీనివాసుడు, తిలరక్షకులు ముకుంద గణనాథులు మొదట వీరినిస్మరించి యింతట స్నానసంధ్యాది కృత్యంబులు దీర్చుకొని పరమభాగవతోత్తములగు వారికి రజిత దానము జేసినట్లైన బ్రహ్మహత్యపాతకము భగవద్భాగవతాపచారములు తొలగి కోరికలన్నియీడెరును యీబిల్వతీర్థమహిమను స్మరించినవారికినియట్టి ఫలమునుబొంది మోక్షపదము ననుభవింతురు.

3. జంబుతీర్థ మహాత్మ్యము.

మూడవదిజంబుతీర్థము,చంద్రపుష్కరిణికిఆగ్నేయభాగంబునమా పేరుచే బరగుచు యిప్పుడు జంబుతీర్థమనివ్యవహరింపబడుచున్నదిమరియు నాచేఅందొకజంబువృక్షములుంచబడి వేద్యబాహ్యకు ద్రుష్టులగు భగవచ్ఛాస్త్ర విరక్తులై వారిపాపములను నశింపబూని యాజంబువృక్షంబు వృక్షంబుక్రింద శ్రీరంగధాముని గూర్చి తపస్సుచేయుచుంటినిగనుక అధిపరమపవిత్రంబయ్యె యీతీర్థఋషి బుద్ధి తీర్థదేవత నేను అధిదేవత అనంతశయనుడు తీర్థరక్షకులు నంద సునందులు అందుస్నానముచేసినదురాచారలభక్ష్యభక్షణాది దోషంబులెల్లబాయును యాతీర్థమును దర్శించిప్రదక్షిణముచేసిభాగవతోత్తములగువారలకు ఆరాధనచేసినశ్రీరంగధాముని పరిపూర్ణానుగ్రహము సిద్ధించును.

౪. అశ్వతీర్థ మహాత్మ్యము.

నాలవది అశ్వతీర్థము,యిదిచంద్రపుష్కరిణికి పశ్చిమమందుకావేరికి ఉత్తరమందును పరమపవిత్రమగు పుణ్యస్థలంబున నొక అశ్వత్థవృక్షముక్రింద తీర్థమున్నది అదిస్వర్గలోకాధిపతియగు దేవేంద్రుడుపరమ పతివ్రతయగు గౌతమునిభార్యయైన అహల్యాదేవినిపొందగోరిమహాపాతకమును సంపాదించుకొని యాపాతక నివారణకై యాకాలమునగ

ట్టున నొక అశ్వత్థవృక్షమును ప్రతిష్ఠచేసి దానియందు చిరకాలము శ్రీరంగేశునిగూర్చి తపస్సుచేసి తనకుగలిగిన పరస్త్రీగమన పాతకమును పోగొట్టుకొనెనుగాన నీతీర్థమునకు గౌతమఋషి దేవత, యింద్రుఁడు తీర్థరక్షకుఁడు, అనంతుఁడు వాసుదేవుఁడు అధిదేవతలు ఇట్టిమహిమగలపుణ్యతీర్థంబున నీయాదేవతలును స్మరించి స్నానాదికృత్యంబులదీర్చుకొని శ్రీరంగధాముని చరణారవింద సేవామత్తులగు శ్రీవైష్ణవోత్తములగు వారికి కన్యాదాన వస్త్రదానములుచేసిన విశ్వాసఘాతమును నట్టిపాపముతొలగిపరమపావనుఁడగును మరియు నావృక్షరాజమును పతివ్రతలగువారుప్రదక్షిణనమస్కారంబులుచేసిన వారిపాతివ్రత్యమహిమ ప్రకాశించునట్లునకలకోరికెలు సాఫల్యమగును.

౫. పలాసతీర్థ మహాత్మ్యము.

అయిదవది పలాసతీర్థము,ఇదిచంద్రపుష్కరిణికి వుత్తరమునను కావేరికినడుమ పలాశవృక్షముక్రింద నొకతటాకమున్నది అందుపూర్వమునాపుత్రుఁడగు గుహుఁడనువాఁడు అనేకసంవత్సరములు ఘోరముగ శ్రీరంగధామునిగూర్చి తపస్సుచేయ భక్తవత్సలుండు ప్రత్యక్షమైవానికోరికనిడేర్చెను దానిగట్టున నొకపలాసవృక్షముండుటచే పలాసతీర్థంబని ప్రసిద్ధికెక్కెను.తీర్థలోపమ అహిర్బుధ్నుఁడు దేవత, గుహుఁడుఅధిదేవత, గోవిందమూర్తి తీర్థరక్షకుఁడు, భద్రుఁడు యిట్టిమహాత్మ్యముగల తీర్థంబున నిత్యానందమగ్నుఁడై జలకంబాడి శ్రీరంగధామునిపాదసేవనిరతులగువారికి గోదానంబుచేసిన గోవిందుని యనుగ్రహముచే పరద్రవ్యాపేక్షవలన బుట్టెడిపాతకము నివర్తించి శ్రీరంగధామునియందు జ్ఞానభక్తివైరాగ్యంబులువృద్ధిబొందుచుండునుఆపలాసవృక్షమును జూచినమాత్రమున హరిభక్తిఅతిశయించియుండును.

౬. పున్నాగతీర్థ మహాత్మ్యము.

ఇదిచంద్రపుష్కరిణి తీర్థమున కుత్తరమునకావేరికి నడుమను పున్నాగములను సర్పములచేచుట్టుబడి యలంకృతమైయుండ పున్నాగతీర్థమనిపేరుబరగుచున్నది అందుయింద్రుడుఋషికన్నెకలను గూడినట్టిపాతకమునుతొలగించుకొనుటకై వొకపొన్నచెట్టుబెట్టిదానిక్రింద శ్రీరంగధాము

నిగూర్చి ఘోరంబుగ తపస్సు జేసి శ్రీరంగచంద్రుని యనుగ్రహము పొందెను తీర్థరుషి మరీచి, దేవత అగ్నిభగవానుఁడు, అధిదేవత శ్రీపతి, తీర్థరక్షకుడు సుభద్రుఁడు అచ్చట బ్రహ్మజ్ఞానులకు శ్రీశౌ ప్రీతిగ స్వర్ణదానము చేసి స్నానమాచరించి తర్పణంబులు జేసిన పరభార్యాపరిగ్రహాది పాపములు తొలగిపోవును మిక్కిలి శ్రద్ధలుగలిగి యాతీర్థమును కండ్లారదర్శించిన సకలసంపదలు వృద్ధిపొందును

౭. వకుళతీర్థ మహాత్మ్యము.

యేడవది వకుళతీర్థము చంద్రపుష్కరిణికి వాయువ్యభాగంబున పాకశాసనుఁడు వృత్రాసురుఁడను రాక్షసుని జంపిన పాపమును పోగొట్టుకొనుటకై ఆతీర్థపుగట్టున నొక పొగడచెట్టునుంచి దానినీడను శ్రీరంగనాథు నిగూర్చి చిరకాలము జపముచేసి పాతకమును పోగొట్టుకొనెను. యాతీర్థరుషి కశ్యపుడు. దేవత యింద్రుడు అదిదేవత మాధవుడు తీర్థరక్షకుడు చండకోపుడు యేమానవుడైనను పై చెప్పిన దేవతల నుపాసించి యాతీర్థమున జలకమాడి పిత్రాదులకు తర్పణాదులొనర్చిన స్త్రీహత్యాదిపాతకములన్నియు మాధవుని కరుణచేత నివారించును మరియు నేత్రోత్సవముగ సేవించిన బుద్ధిమాంద్యము వదలి వివేక సిరతులగుదురు.

౮. కదంబతీర్థ మహాత్మ్యము.

మహాఘనత కెక్కిన చంద్రపుష్కరిణికి వుత్తరంబున సకలపాపక్షయంబగు కదంబతీర్థమనునది ముల్లోకములయందు ప్రసిద్ధినొంది యుండ నచ్చటనుండు నొకక శిబిమాన్యునిడను చక్రవర్తి హరిహర బ్రహ్మాదిదేవతలను తృప్తిపరుప నొకయాగమును జేసి కృతార్థుఁడాయెను గాన నాతీర్థంబు పవిత్రంబయ్యెను.

తీర్థరుషి జనకుడు, దేవత పరమేశ్వరుడు, అదిదేవత పురుషోత్తముడు తీర్థరక్షకుడు గరుత్మంతుడు, అచ్చట శ్రీవైష్ణవులకు అన్నదానము చేసిన శ్రీరంగధాముని యనుగ్రహము పొందిగలుగును అందు మజ్జనంబొనరించి

దశదానము జేసిన భూతప్రేత పిశాచాది గ్రహదోష విముక్తులగుదురు యీవృక్షంబును కనుగొన్నమాత్రముననసకలసుఖములుం బొందగలుగుదురు.

౯. రసాలతీర్థ మహాత్మ్యము.

యిదిచంద్రపుష్కరిణికి యీశాన్యభాగ్యమునను కొల్లడమునకు ఉత్తరపుగట్టునందు నొక్కసరోవరంబు గలదు దానిగట్టున సూర్యభగవానుడు రసాలంబనునొకమామిడిచెట్టుక్రింద శ్రీరంగధాముని గూర్చి తపసు చేసి మహదనుగ్రహముబడసెను.

గనుక రసాలతీర్థంబని బరగుచున్నది తీర్థరుషి వసిష్టభగవానులు, దేవత సూర్యభగవానుడు, అధిదేవత సకలకిల్బిష హారుడగుహృషీకేశుడు తీర్థరక్షకుడు విష్వక్సేనుడు, యిట్టిమహిమగల పుణ్యతీర్థంబును పనరుడైనపైనుదహరించిన దేవతయందుభక్తిశ్రద్ధలుగలిగి స్నానంబు సలిపి దానధర్మంబులు వొనర్చిన భూదానమునుచేసినపుణ్యము పొందును.

మాతాపితాదులకుద్రోహముచేసినట్టి పాతకమునివర్తించును నాచూతకవృక్షకమును దర్శించినమాత్రమున సకలపాతకములన్నియు నశించును యిట్టిమహిమగల యాతొమ్మిది తీర్థములందును ఒక్కద్వాదశి దినమందు స్నానముచేసి పితృదేవతలకు తిలతర్పణములిచ్చిన సకలపాపవిముక్తులై నిత్యానంద పదవిని జెంది పునర్జన్మము లేకుండుదురని బ్రహ్మకపాల శిరస్థులైన పరమశివుడు కలహాసనులైన నారదునకెరిగించినాతడు పరమానంద కుతూహలుడైయుండు నంత పరమశివుడు వోమునిపుంగవా! నీవును యిప్పుడు భూలోకవైకుంఠమనెడి శ్రీరంగక్షేత్రమునకుబోయి పరమపవిత్రంబగు కావేరిమొదలగు నవతీర్థంబులందు స్నానముజేసి పిత్రాదులకు తర్పణాదులిచ్చి మహత్తైన తొమ్మిది వృక్షములను ప్రదక్షిణనమస్కారాదులుజేసిరమ్ముమరియుసేవాక్రమంబు విన్నవించెదను నాలకింపుము.

మొదట బయటనున్న నారసింహునకు మ్రొక్కి యావల వెలుటనుండు చూడికుడుత్తమ్మకునమస్కరించి పడమటనుండుపట్టాభిరాముని గీర్తించి యాప్రక్కనుండు శ్రీరంగవిమానశిఖరముగని సాగిలబడిదర్శించి శ్రీలక్ష్మీవల్లభుడగు యాదివరాహంబుగనుతించికావేరియుత్తరతటంబుననుండు దశావతారములను సేవించి యాప్రక్కనుండుపరకాలురను భక్త

నకు ప్రణుతియొనర్చి యావలనుండు పుష్కరమున కేశవునికనుంగొని మరలలోజొచ్చి భక్తాంఘ్రిరేణువులను పరమభక్తునిగీర్తించి నాలోననుతికెక్కువేంకటేశునిగొనియాడి తూర్పుభాగంబుననుండు రామునిజేరికులశేఖరాళ్వారును అతిభక్తితోసేవించియాపక్కనుండు సర్వేశ్వరుండగు దామోదరుని గోపురంబుజొచ్చి గురుడు రామానుజునకు మ్రొక్కి వైష్ణవులగూడి లోపలనుండు శఠగోపాదిసద్భక్తులనరసి సాగిలబడిమ్రొక్కి చంద్రపుష్కరణిమార్గమున బోయి శ్రీరంగనాయకిని ప్రార్థించి పైనుండు నరసింహపతినిగొనియాడి ప్రదక్షిణంబుగావించి పార్థసారథి మొదలగు శ్రీవిష్ణుకోలంబులను స్మరించి నాలోనవిలసిల్లు పాండురంగవిఠలునిగని మ్రొక్కి యాపైనవెలయుచుండు గరుత్మంతునిగొనియాడి ధ్వజస్తంభమునుసేవించి యావలనుండుధన్వంతరిని గాంచి ప్రదక్షిణంబుగావచ్చి పరవాసుదేవుని ప్రణుతియొనర్చి యాప్రక్కబరగు విష్వక్సేనునకు మ్రొక్కి బంగారుపాదుకల పన్నుగలదనొత్తికొనుచు జయవిజయులకు అతనిపై శయనించియుండు శ్రీరంగధాముని కండ్లారసేవించి సవ్యముగ బైటవచ్చి యాక్షేత్రవాసులగు పరమ భాగవతోత్తములకు శక్తికొలది దానములను చేసిపచ్చునట్టి మహాత్మునియొక్క జన్మములువర్ణింప వేయు నాలుకలుగల యాదిశేషునికిగూడ తరముకాదు అట్టి మహామహుడు శ్రీరంగధాముని యనుగ్రహముచే పరమపదమునకుబోయి నిత్యముక్తులగూడి నిరతిశయానందము ననుభవించుచు పునర్జన్మదుఃఖమునుబడి యెట్టిదో యెరుగకుండురు అని పరమేశ్వరుండు నారదమహర్షికి తెలియంగించిన నాతడు తక్కినమహర్షుల కెరింగించెను.

యింతటి మహాత్మ్యముగల యీ శ్రీరంగనాథుని చరిత్రములను నెవ్వరైనవినినదుపఠించుటను వ్రాసినస్మరించినవారికి ఆయురారోగ్యవిశ్వ ఐశ్వర్యాదులు శ్రీరంగనాథుని యనుగ్రహముచే సిద్ధించును.

మరియుపున్నమ అమావాస్య యేకాదశి మొదలగు వ్రతదినములందు యీచరిత్రమును శ్రవణచేయువారికి సకలపాతకములను సూర్యునిగన్నమంచువలె ఫలాయనమగును ఈచరిత్రము ద్వీపాంతరమందైననులేక యెట్టిదేవాలయములందును పారాయణంబుచేసిన సకలభాగ్యములుచేకూడును మఱియు యీచరిత్రమును బ్రాహ్మణులువిసినట్లులైన సక

లయజ్ఞములుచేసినఫలమును క్షత్రియులు వినినట్టులయినరాజ్యలక్ష్మీసాంబ్రాజ్యమును వైశ్యులు వినినట్టులైన సకలైశ్వర్యంబులును శూద్రులు వినినట్టులైన గొప్ప దేవజన్మమునుగలుగును మరియు యీచరిత్రమునిత్యమున్ను సాయంప్రాతః కాలంబులందు పఠించిన మంచివిద్యాబుద్ధిశాంతిశమదమము మొదలగు సద్గుణసంపన్నుడై అయిశ్వర్యమునందునుకుబేరునితోసమానుడగును.

శ్లో॥ శ్రీమన్మహాపురుష పద్మభవన్సంకాశా।
ఇక్ష్వాకులీతసురార్చి తసూర్యవంశ్యైః।
రామేణదిత్తనిజభక్తవిభీషణాయ।
శ్రీరంగరాజచరణౌ శరణంప్రపద్యే॥

శ్లో॥ శ్రీమత్సుందరజామాత్ర్య మునిమానసవాసినే
కావేరితీర్థవాసాయ శ్రీరంగేశాయమంగళం॥

ఓం శ్రీగంగనాథాయ నమోనమః.

శ్రీరంగ మహాత్మ్యము

సంపూర్ణము.

శ్రీ శుభమస్తు.

హరికథేతిహాసమంజరి

రెండవభాగము.

ఇయ్యది

నిజాం ఖమ్మమ్మెట్టుజిల్లా ఉనకొప్పవాస్తవ్యుఁడగు

బి. బాలాజీదాసునిచే

వ్రాయబడినది.

ప్రకటనకర్త:

బి. బాలాజీదాసుడు

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు

బి. కే. స్వామిచే

ముద్రింపబడియె.

మూడవ కూర్పు: 500 ప్రతులు.

1917

Registered Copyright.

Price 0-4-0. వెల రూ 0-4-0.

II

శ్రీ శుభమస్తు.

హరికథేతిహాసమంజరి

రెండవభాగము.

ఇత్యాది

విశాఖపట్టణ జిల్లా లంకాపల్లివాసుండగు

బీ. బాలాజీదాసునిచే

వ్రాయబడినది.

ప్రకటనకర్త:

బీ. బాలాజీదాసుడు

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు

బి. కే. స్వామిచే

ముద్రింపబడియె.

మూడవ కూర్పు: 500 ప్రతులు.

1917

Registered Copy-right.

Price 0-4-0. వెల రూ 0-4-0.

పీఠిక

చదువరులారా!

పలుచోట్ల హరికథామధ్యంబున సామాన్యుల చిత్తములు రంజిల్లునటుల పట్టికశైల కనుగుణ్యమగు కీర్తనలం బాడుచుండ వాటిని వ్రాసియిమ్మని పెక్కండ్రు బాధింపగా వలయువారల కొసంగుటకై అచ్చొత్తించితి. నిండు నెరసులున్న చక్క జేసికొని యుపయోగింపుడు.

విధేయుడు,

అనకాపల్లి. బీ. బాలాజీదాసు.

ప్రకటన.

ఈక్రింది గ్రంథములు వలయువారు విశాఖపట్టణజిల్లా అనకాపల్లిలో బీ. బాలాజీదాసు అండు కో., అని వ్రాసిన బడయగలరు.

1	గయోపాఖ్యానము	రు. 0-6-0
2	ప్రియంవదాచరిత్ర	0-6-0
3	జయప్రద లేక పురూరవ	0-6-0
4	త్రిశంకువిజయము లేక హరిశ్చంద్ర	0-6-0
5	నలచరిత్ర	0-6-0
6	సీతాకల్యాణము	0-6-0
7	రుక్మాంగద లేక యేకాదశీ మాహాత్మ్యము	0-8-0
8	ద్రౌపదీమానసంరక్షణము	0-4-0
9	దయాకరవిజయము	0-6-0
10	సూరదాసుచరిత్రము	0-4-0
11	పురందరదాసుచరిత్ర	0-4-0
12	కర్ణానందదాయిని పద్యములు	0-4-0
13	హరికథేతిహాసమంజరి. మొదటిభాగం పద్యములు	0-4-0
14	డిటో 2 భాగం కీర్తనలు	0-4-0
15	మహేశోపాఖ్యానము	0-6-0
16	రామదాసుచరిత్ర. చల్లా రామలింగయ్యగారి విరచితము	0-4-0

శ్రీ

హరికథేతిహాసమంజరి.

కీర్తనలు.

బాలాజీదాసు విరచితము.

హిం॥ భైరవి - ఆదితాళము.

1 ఇంతనే వేసుకుంటి, తమ్మికంటి, కనుడంటి, మొరవినుచుంటి॥ ఇం ॥

2 కంతుజనక, స్వాంతము నన్ను రంతు నయము వంతమేల సంతరించ
మంతనమురా, మగ, నగ, పగ, తుగ జరాజునుగా, రవమునగా, చితి
వనిగ ॥ ఇంత ॥

3 సకల చరాచరవాస ! సన్నుతవరదివిజేశ !
ప్రకటితమందహాస భక్తజనాధినిరాస
రవిభాస జగదీశా ! భవనాశ ॥ ఇంత ॥

4 హరవిధిపురందర స్మరవృకో ! దరనరదైవ్యమా ! సురనుతచక్ర
ధరాధరాధరధరాధరధర ! విజితాసుర త్రిజగద్భాసురభజిత
భూసుర బాలాజీ దాసార్చితచరణా భవతరణా శ్రితభరణా మిత
కరుణ ॥ ఇంత ॥

హిం॥ భైరవి ఆది.

1 గాలి ! నిప్పురాబోకుమ మా జోలి చలి ॥ గాలి ॥

2 వాలాయముగ వినుటకువచ్చిరితాళమృదంగాదులతోడను, బీ. బా
లాజీదాసునుసెప్పెను, హరిసుకృతులు ప్రభువులుగలపెద్దలు ॥ గాలి ॥
3 హాటకాంబరుని మేటికథవినక । ధాటిగమన్మథకూటాసక్తిని
బోటులకౌగిటసూటిగజేరెడి సిటుగాండ్రున్నచోటికి బోచలి॥ గాలి॥

సువ్విపాట.

1 సువ్విరార సుందరాంగ సువ్వి ధీర సుగుణసాంద్ర
సువ్విసీతా రామచంద్ర సువ్విలాలీ ॥ సువ్వి ॥
2 సంసారమనునట్టి సాగరంబులోన నెట్టి
హింసబెట్ట తగునటకు కంసమర్దనా ॥ సువ్వి ॥
3 ఆసించియున్నాను । వాసుదేవా ! బాలాజీ
దాసపోష దోషనాశ దశవేషా ॥ సువ్వి ॥

దంపుళ్ళపాట.

1 హుం, హుం, హుం, హుం, హుం, హుం,
2 వల్లభుడిలుసొచ్చి వేడి । సిళ్ళుబెట్టి లచ్చి యన
సిళ్ళకేమి ముందునా । కాళ్ళు బట్టమందు ॥ హుం॥
3 అత్తనన్ను దిట్టినట్టు । తైన బీట బట్టి
నెత్తిమీద గోనుగు వట్టి । నిందలు పైబెటును ॥ హుం ॥
4 అతిథివచ్చి భిక్ష మిమ్మనియడిగిన దక్షిణ
మతనినోట దరుమునుర । క్షితి బాలాజీ ! స్థిరము ॥ హుం॥

నాటకురంగ ఆది.

1 ఎంతగతివచ్చెనే దమ్మిడికి ని । న్నెట్లువిడిచియుందునే దమ్మిడి॥ ఎం॥
2 అన్నిటికిని వేగడదమ్మిడి ని । న్నెన్నదరమెమానవులకు దమ్మిడి॥ఎం॥
3 గంతసూపుమీదవేస । సంతలంటదిరిగి మంచి
సరుకులమ్మగడించిలి దమ్మిడి ఆహా ! ఎం॥

4 సెంచ్చుపకీని పుచ్చుకొని । పిచ్చసేయగిద్దలం
నిచ్చి నిన్ను గొంటినే దమ్మిడి అయ్యో ॥ యెం ॥

5 వన్నెకాండ్రు వచ్చి మంచి । కూన్నునసుగ తప్పుత్రాసు
బన్ని నిన్నుగొంటినే దమ్మిడి ఆహా॥ యెం ॥

6 నాసిమీర బాలాజీ । దాసులైన నీమీద
నాసవిడువ లేరుగదా దమ్మిడి యయ్యో ॥ యెం ॥

లక్ష్మి, గౌరి సంవాదము.

భైరవి - రూపకము.

ల- భిక్షుకుడెటకుసరుదెంచెనో । తక్షణంబుదెల్పు శాంభవీ !
గౌ-అక్షయపాత్ర నేతబూని శ్రీబలి । యాగస్థలికిని వైష్ణవీ !
ల- నటుడెచ్చటికి నరుదెంచెనో । చటుకున నెల్పు శాంభవీ !
గౌ-కటుకున నతడేగెను శ్రీబృం । దావనమునకు వైష్ణవీ !
ల- ఇచ్చటవృద్ధ వృషభముండవలె । నెచ్చటికేగెనె శాంభవీ !
గౌ-పచ్చికమేపింప దోకొనిచనె గో - పాలుడుదానిని వైష్ణవీ !
ల- లేడిపిల్ల యిచ్చటచూడవలె ! లేనిహేతువేమొ శాంభవీ !
గౌ-లేడిని నే నెఱుగ పందిని నే నెఱుగ । పోడిమిగావిను వైష్ణవీ !
ల- తనరగ బాలాజీదాసు నేలిన ధన్యుడెంతగడసరి శాంభవీ !
గౌ-అనియనిపించుకొనుటలత్తా । నస్వభావమనుమాటవినలేదా వైష్ణవీ !

చంపకారము - ఆది.

1 నయమున చిన్నప్రాయమున నల్లనిచీమలు బ్రాకుచుండగా
భయమునజూచి బూచియని పల్కుచుబల్కుచు రానురానుయీ
వయసు వసంతకాలగతి ॥

2 వర్ధిల్లగను జ్ఞానకుజాతమున ॥ వర్ధి ॥
ఆశయ నెడిచీడపురుగుదాని । న్నాశ్రయించికలచుచు తుదవిఱచును॥
వర్ధి ॥

3 కనుక బాలాజీదాసుని బ్రోచిన గరుడగమనుఁదలచుచున్ ప్రత్యాశ
మనమున నెంచని మనుజుఁడు త్వరితగ । తీసి పరసౌఖ్యమొందు నేమం
ను ॥ వద్ది ॥

గడుసు పెండ్లము.

ఝుంఝూటి । ఆదితాళము.

నీ కేల యీగండెతనము, సుగుణ ॥ నీ కే ॥

టీకు, టాకు, జూపిన । నా కేమిఘనము ॥ నీ కే ॥

పున్నమ్మగారి యాచిన్న సూరిమగఁడు
గున్నయ్యయెంతో మంచివాఁడు, దాసి
పున్నెముకొద్ది కోరికనాఁడు, పగ
లెన్నెన్నో చేయించినాఁడు, ఊర
కున్న దానే వాఁడుతాఁడు, దాని
కన్నము బెట్టుతాఁడు । తిన్నాకుడుసుతాఁడు ॥ నీ కే ॥

తెల్లవారగలేచి యిల్లుగుమ్మములూడ్చి
కల్లాపుతో జల్లుతాఁడు, ముగ్గు
తెల్లతానే బెట్టుతాఁడు, పెరుగు
చల్లపాలు దెచ్చుతాఁడు, కడవ
నీళ్ళు కాచియిచ్చుతాఁడు, దాని
గొల్లెల్లబట్టుతాఁడు । పిల్లలనుదీసుతాఁడు ॥ నీ కే ॥

అమాయకపు భర్త.

ఏలోపము జేసినానె, ఓ ॥ కేలో ॥

బాలా ! నిందించుట మేలా గుణశీల ॥ యేలో ॥

మీగాళ్ళపై వెన్న మెత్తి నల్లగారాచి
బాగమెటి కెలువిరువలేదా ? నీ
సోగకురులు కువ్వలేదా ? హంసా

లాగి నిగారబుచ్చలేదా ? యాను
రాగమ్మానుండలేదా ? ని
వాగుమన్నచోట నాగుచుంటిగద ॥ యేలో॥
కాపినిళ్ళుగాచి తీపిహల్వాజేసి
నిపొట్టనింపుటలేదా ? నిన్న
[illegible]పుచీరకొనలేదా ? నగల
రేపు నేపర్మాయించెద నాపై
కోపించుటిదిమర్యాద మాని
నిప్పున్యాముంటుంది నాపరువుదీయకె ॥ యేలో॥

కోడి పాట.

ఝంఝూటి-ఆదితాళము.

కోడి నాకోడి నే । వేడకేగిలివో ముద్దు ॥ కోడి ॥
పాడుపందెముగట్టి, యాల । వానిపొట్టకొట్టి, తి ॥ కోడి ॥
సాజుపిడునుంచి, బల్ । మోజుతో గ్రహించి
రోజుతప్పుడుదినిపించి । గాజుకాయవలెబెంచి, ని ॥ కోడి ॥
అందమైనయారె, నీ । క్రిందిచూపులితో
మందపరువుబోయె, పరి । పంధికిజయమాయె ॥ కోడి ॥
వందలాదినిచ్చి, ని । న్నిందాగోనితెచ్చి, తి
పందెగాళ్ళుమెచ్చి, పై । పందెముకినొచ్చి, రి ॥ కోడి ॥
బొడ్డుముల్లులాగి, మంచి । బుద్ధిసారాత్రాగి, హై
కోడ్డుమీదకోగి, పోలీస్ । గుడ్డపోటుకాగి, తి ॥ కోడి ॥

నాదనామక్రియ - ఆదితాళము.

అస్సు - అస్సు
కరకంచు చీరమేన । గట్టితే చిన్నదాన
గరితనిన్నలలోన । నెరసిటుగనుండువు చాన ॥ అస్సు ॥

నాసి ష గ నారుమూరి । సల్లా త్రాచుచీర
కీరవాణి యిచ్చేద । కృపనింపుమానామీద ॥ అస్సు ॥

కమాచి - రూపకము.

1 Dear come near kindly see me little cool me
my "Dear."

2 Hear I dint hurt you on any occasion
Yet alo ! why are you going in passion ? "Dear."

3 I shall not forget you my lovely dear how often I told you my lady. Yet alo ! how is that you seem to be sad and sorry, you have not ornamented your body. Your heart and my heart should not at all vary, then what for passion is going so weary, why do you steal my mind and carry, who have given you the grounds to be sorry ? "Dear."

Areperala Venkatanarayana Rao, B.A.,
COCONADA.

ఖమాంచి . ఆదితాళము.

1 Omnipotent and the omniscient and the
omnipresent Him we always should obey "The one"

2 Honorable Creator assembled we should adore
Him God evading even high minds pervading
"The one"

3 His one career there is none say here sure
whole of His history 'is full of much mistry' "The one"

4 Full loved by us children be loved to His well drawn
forgives and paternally gives bliss eternal "The one"

శిష్యురాలింగూడనోచిగురుప్రయొలుగుబాటిచే దెబ్బలుతినుచు.

కల్యాణి - ఆదితాళము.

బ్రా—తలుపువేగతీయుమా ముసలమ్మ అయ్యా ॥ తలు ॥
పొలతిమిన్నగారి పెద్ద । మొలుగుబంటి జుమ్మా ॥ తలు ॥
ము—సంగనాచి వంగముల్లులే వయ్యా ॥ సంగ ॥
అంగనామనస । యాటలాడి రావయ్యా ॥ సంగ ॥
బ్రా—అబ్బడీని గోరుతెంత పెద్దవి
గొబ్బున నదిగోట్టమేన గ్రుచ్చుకొనుచున్నవి ॥ తలు ॥
ము—ఇంత కల్లలాడ మీకుచెల్లునా
చింతపిక్కవంటి రాచ । చిన్నదాని చెంతనుండి ॥ ఇం ॥
బ్రా—దండమిడెదవేగరమ్మా ముసలమ్మ
కొండలాడకింక ప్రాణము । కబళించుచున్నది ॥ తలు ॥
ము—దండమిడెదనుట మీకున్యాయమా
కొండపాపువంటి తనయుగంగల్గు నమ్ము నమ్ము ॥ సంగ ॥

చాలు.

ఝంఝూటి - ఆదితాళము.

అయ్యాకోయ్యోడ వో ॥ రయ్యా ॥
సయ్యాలిపరాయిదిగాక । బుట్టుప్రకూతుర్రో ॥ అ ॥
ఇరుగుపొరుగువారిమాట । లెన్నపచెవినిబెట్టకురో ॥ అ ॥
ఈసజ్జోసుగలదని । యింతమారిముచెప్పిలిరో ॥ అ ॥
చిట్టెమ్మక్కిన నబ్బురుబాడి । సీలజారిపోయింది ॥ అ ॥
చీలజారిపోయినగాని । బాలకుని చ్వాలేరో ॥ అ ॥
కురుచమొక్కలపీటవంటి । కుందనాయుడుకూతుర్రో ॥ అ ॥
ఇటుంచినలువది యటుంచినలువది । మొరబదిమూకలు పోయినగా
ని । యిల్లుసిడిచి పెళ్ళిరో ॥ అయ్యా ॥

బొంపల్లి కాంతయ్యగారు.

పీల్వా - ఆదితాళము.

1 ఎంతమోహమగే సకి సెమ్యెత్తినుకొల్ల కనకాంగి ! ॥ మొం॥

2 ఇంతఫికర్ లేకి మాకి గొంతుకోసినావ్ గే కనకాంగీ ! ॥ మెం ॥
3 మాకిప్రుంచిందిరాణీపారా । మామీద బెదిలివి తమ్మనిక్ పార
రాశికంటెనీ వేయెక్వ నీకి మొక్కాల కనకాంగి ॥ మెం ॥
4 ప్రేమల్కి సూపించి ముద్దుల్కి తినిపించి
పెస్తాల్కి సూపించి పోయిందిప్యారి
నమ్మఖరాంలో బోగవోల్కి । నమ్మకూడ్తంషి, యాక్ సు ॥ మె ॥
5 ఆన్కి సిమీదతల్గిందిశానా । ఆన్కి నాకిభి చేసనావ్రదివాన
కోన్కి తయ్యార్ జేసనికి లోన్కి పోయినావ్ గే కనకాంగీ ॥ మెం ॥

గజల్ - రూపకము.

1 ఆపక్కు, ఛోడ్కే కాబెకు, జాదేసె, కుచ్, నహి
యహా, పర్, మేరియార్ కు, కాబా, బనాయింగె ॥ ఆపక్ ॥
2 బయితుల్, సనమ్కి ఛోడ్ కె, క్యా, కాబ, జాయింగే
వహాబి, ప్రెహి, సనమ్, హుయింగో, ము, క్యా, దిఖాయింగె॥ ఆపక్॥
3 జోషే, దినోమె, హమ్, కబీ, అపనేజో, ఆయింగె
మజునూ, బనింగె, హమ్, తుజె, లయిలీ, బనాయింగె ఆపక్ ॥
4 వోరిమ్కె, గుల్ జో, బాగ్ మె, తపకీసి, లాయింగె,
బుల్ బుల్, కరింగె, షోరతు, గుల్ ఖాన్, బనాయింగె ॥ ఆపక్ ॥

బేహాగ్ - ఆది.

1 క్యాబోలుమ్, సఖీకా, కుప్ సూరత్, మై ॥ క్యా ॥
2 పూరవ, పశ్చిమ, ప్రుత్తర, దఃక్కన్, డిల్లి, షహార్, ఫిర్కే, దేఖా,
హు, మై ॥ క్యా ॥
3 రంభా, యూర్వసి, రామ్కసతీ, రతి, యేరామాకు సమాన న
హీమై ॥ క్యా ॥
4 బనపంకజమా యతలాకిగి నే । సారంగఅఖియ్యా అరణ్యాస్ నే
మృగరాజగికుహారే విహారే । గజరాజదశోదితేవాసక నే
ముఖలోచన, లంకి, పయోధర । ప్యారికెదేఖీసబీమనమాహెడరె

నీవమూఁజూపానపయూనికె । అధివానినా దూరహెజాయగిరి ॥
నై ॥ క్యా ॥

వేసవి వర్ణనము.

హిం॥ భైరవి - త్రిశ్రగతి.

1 చెలరేగ కేయుక్క నీ । తలబట్టి చలినొక్క
తలకకుమాచిట్టి నిను । దరుము విసరుకట్టి ॥

2 అనుసరించ కెనల్లి నిన్ను బ్రెమింగు బల్లి
ననుదాక కే యింగ నిను । బనసజిగట లాగ ॥

3 పగబూన కే చిమ నిన్ను । బట్టి నేలపాము
పొగరెంకు కే దోమ నిను । బొగజంపును జామ ॥

4 ఎగకుమాధూళి యి । ల్లిదిగోవర్షాళి
మొగరికె మొంగిలాక ని । న్నింసుకుక్క పీక ॥

పీల్వా - రూపకము.

1 ఎంతకురాపెళ్లి మొంకుకురా ! ॥ మొం ॥

2 అందగత్తె గ । య్యాళి పెండ్లమయిన
అద్దాని మూరెట్టి । పెద్దమగండయిన ॥ నెం ॥

3 నిసించి లేవ । నేసకశంకించి
కోపమూపులుజూచి । గ్రుక్కిళ్లమింగుటల ॥ కెం ॥

4 వడితినవిబిల్వ । నుండవలుపుతాప్ర
పిండముదింటాప్ర । పంకుకొనిలేవలే ॥ వెం ॥

5 పుట్టతల ముగ్గు । బుట్టవలె నెపసి
నట్టటనున్నట్టి । నావవంటివాని ॥ కెంకు ॥

సావేరి - ఆది.

1 చెల్లబో చిన్నతనమునన్న యల్పసంతుష్టి ॥ చె ॥

2 గుల్లలు మూటలుముల్లెలు పగ । పళ్ళు వెన్నెలమళ్ళు
నవ్వునోళ్ళు చిప్పచిప్పగోళ్లు బొమ్మ । లెవ్వి గుజ్జనగూళ్ళాట ॥ చెల్ల॥

పీలూ - ఆది.

1 భామామణులపాంగ గుణ । ధాములుగనరెండు ధర ॥ భా ॥
2 పామరులకువిందు । పరమార్థమునకు బంధ ధర ॥ భా ॥
3 అంగిటనమృతంబు మరి । నాత్మలో విషంబు వా
రాంగనసంగంబు మో । క్షార్థకిభంగంబు॥ భా ॥
4 మొగముజూడనింపు దాని । మూతి విప్పినకంపు
ముసుగులోనసొంపు దాని । ముట్టిన మరిచంపు॥ భా ॥

బిళహరి - ఆది.

1 సొగసెల్లకెపొగచుట్టనే । పొగసెల్ల తగలబెట్టు॥ సొగ ॥
2 తగనికంపు ఛీపొమ్మని మగలను । మగువలచేఁగొట్టించెదవింక ॥ సొగ ॥
3 వినవే డబ్బెక్కువ వ్యయమౌట । విబుధాలిలోపల వెలిమాట
మొనబడిసారులు దాహంబౌట । మొలని పెదవులు మసిబొగ్గౌట
ఘనులసభాస్థలి నపూజ్యమౌట । చిట్టుబట్టలెల్లదగమౌట
తినునప్పుడరుచిగల్గి నుమియుట । దీనజనులనైన ద్వేషించుట
ఘనుడగుశ్రీనందివాడ జ । గన్నాథరాట్ప్రసెలిన శ్రీహరి
గుణకిధనంబాలకింపవచ్చిన । కోవిదులిటనుండిరి ఛీఛీపో॥ సొగ ॥

మ॥ ఆ॥ నారాయణదాస రచితము, విజయనగరం.

నాటక్ - నాదనామక్రియ - చతురశ్రగతి.

1 శ్రీకృష్ణునినామామృతపానము । చేయ బ్రతుకుడన్న భక్తిసి
ద్ధికొనిమనుడన్న, ముక్తిని । డైకొనగనన్న, యీ
లోకమందతని గొల్చినవారి । శోకము లేదన్న,
యిహపరలోకసౌఖ్యమన్న । విన్న ॥ శ్రీ ॥
2 అన్నలార ! హరిదేవకీకడుపున । జన్మికొమరుడైబుట్టి తా
నున్నచోటువెడబెట్టి నందుని । చిన్నిపాపకపుపట్టి రక్కసి
చన్నుగుడచి జమునింటికిగులాముగ
నున్నయింపకముబెట్టిముస్తుల । మూటగట్టితోల్గొట్టియాట్టి॥ శ్రీ ॥

3 బొమ్మదేవరను బుట్టించినతన । బొమ్మపొక్కిలికొక గుడ్డయున్నగ
గ్రమ్మగపాత్రితిటనిడ్డదైతన । యమ్మకునయ్యకు దొడ్డ[illegible]
ముమ్మడిగాని త్రామ్మనుసల్పుచు । నుసులు సెప్పదొడంగెగ బిలిచిన
నెమ్మినిజూడగడంగెగ ధీఫ । పొమ్మన నవ్వుచునుండెగ యశో
దమ్మకు భాగ్యముపండెగ దానుండగ ॥ శ్రీ ॥

4 మొలకనగవుల ముద్దుమొగము
తలిరుమోవి కెంజిగి నొసటను
నెలయ కురులు నిగనిగలు బుగ్గను ।
దొలుగుచుక్క ధగధగలు యాగుల
తలిరులంపు తేనియగాగనను । దాల్చుతల్లడతనయుమ్మపుడిసెడు
జలమునుతనపై జమ్మస్నానము । సలపినాడు వేగమ్మయట్టి ॥ శ్రీ ॥

5 ధరనకిసభయంబిచ్చు సెలంగున । దాబోగిలంజొచ్చెగ శకటా
సురుని జముపురికిబుచ్చెగ ఉనెసిలకరమయ్యదిగని మెచ్చెగ నందుని
గరితయలరి చన్నిచ్చెగ ద[illegible]
బరమునకుంగొనిపోవనాత్రుణా । సురునిజంపి దిగివచ్చెగ నానా
టరహాసెలుగుచు నవ్వచ్చెగ గనుగొందరికినద్భుతము హెచ్చెగ బుచ్చి ॥

6 అందముగాబంగారుతాయెతులు । సందిటపైగనుపింపశిరము
నందు తురాయిచెలింప నాసక । యందు బులాకినటింప యడుగుల
నందెలు ఘల్లరవశింపయురము
నందలపులిగోరులపతకముదెస । లనిగనిగనింపదేవుని
నందనునిగభావింప తల్లిక । ముందటనానుబ్బులింప నాక
మందరము దరియింప నడచిన ॥ శ్రీ ॥

7 జవ్వులకందరకన్నముబెట్టిన । దప్పుండన్నము ముట్టిలని
ల్లావలకుంబరువెట్టె నసురరావళవేబడకొట్టెగ పిల్లన
గ్రోవినితనచేబట్టె న
న్నాసవగ్గిరమన్నెలదినెదవన । నమ్మకుమోమున నట్టె లో
కావళులంజూపెట్టె నాగడ । మీవరుసనుసమకట్టె మన
దేవుడిటుల గన్పట్టెనట్టి ॥ శ్రీ ॥

బాలాజీదాసవిరచితము.

కపోతవాక్యములు.

ఉ. గువ్వలు రెండు కూతునకు గొబ్బున బెండిలిసేయనెంచి బల్
యౌవన రూపధైర్య వినయంబులుగల్గు కపోతపోతము
స్వస్థలమునుండి తోకొని ముదంబున యత్నముఁ జేయుచుండగా
చివ్వన వేటకాడలుగుచే మగపక్షిని ద్రుంచ నత్తరిన్.

బలహంసరాగము - త్రిశ్రలఘువు.

అయ్యయ్యొ నాకెట్లుజతగూడు, నాసగొన్న నాడు
చయ్యన నాకాలపద్మా, సనుడు వ్రాసినాడు॥ అ॥
2 యేపుమీర వేటకాడు, ఇచ్చతీరు దెంచెనా
పాపమనుచు నెంచకనీ, ప్రాణములు ద్రుంచెనా॥
3 ధర్మసులేని విభవమేల, తనువదేలముందు
పవనసఖునిండ గలిసి, పరమును, గనుగొందు॥ అ॥
4 అని కృపీటవోనిని ఇం, ధనములంకు బెట్టి
వినయంబున రెక్కలచే, వీచుచుండ నట్టి॥ అ॥
5 తన తలిదండ్రులును, రాగ, దద్విధంబు దెల్పి
పరిపాలిత బాలాజీ, పలు హృదయము నిల్పి॥ అ॥

వ. యుండ నంత తల్లి గూతుంజూచి.

ఉ. అమ్మక చెల్లి నీతనువు నగ్నికిదత్తము చేయనేల సూ
త్రమ్ముప్రియుండు నీదగుగళంబునగట్టమి దప్పు లేదు రా
రమ్మిక రూపయవ్వన విలాసముగల్గినవానిదెచ్చి ని
కిమ్ముగ బెండ్లిజేతునని ఇచ్చకమాడిన దానిజూచి తాన్.

కమాచిరాగము - ఆదితాళము.

నాతిరో నిపతీరునబల్కనీతియె॥ వో॥ నా॥
2 మాతరో విధాత వ్రాయు వ్రాతకేమందు గుణవ్రాత॥ నా॥

3 యెప్పుడైతెనాహృదయము తనయందొప్పినదో యప్పుడె[illegible]
నికినే దప్పకసతినై తిని సుగుణాలకుప్పా, ఇదిటప్పా[illegible]ప్పా॥ నా॥
4 తనువశాశ్వతము గాపున బాలాజిని బ్రోచిన పరమేశుని సత్కృప
గనుట జన్మసాఫల్యము కపోతకిశోరమా, ధృత యశోనిమా॥
యో॥ నా॥

క. అని చెప్పియాకపోతము
ననలములోనురికి మోక్షమందెను గాన
న్వనితలు భర్తను దైవము
గనుదలచి నటింప బరము గందురు జగతిన్.

వ. రెండుగువ్వలు పిల్లల మేతనిమిత్తమువచ్చి వేరొకచెట్టుపయిం గూర్చునియుండ నంత వాటినింజంప నుద్యుక్తుడయి వ్యాధుండు క్రింద బాణము గురిజూచుచున్నంత పయిని డేగయాడ నంత నాడుగువ్వ మగగువ్వంజూచి.

ఉత్పలమాలిక.

అక్కట డేగ మింటిపయి నాడుచునున్నది క్రిందజూడగా
బక్కన వేటకాడు తన బాణముచే గురిజూచుచుండెనో
చక్కనివల్లభా మనకు చాలప్రమాదమువచ్చె నయ్యయో
రెక్కలురాపుపిల్లలకు రేపటినుండియు మేతలేమిచే
బొక్కుచు గూటిలో నెగసిపోవగ నేరవు తల్లిమేత నే
దిక్కునదెచ్చెనోయనుచు దీనతజూచుచునుండు నిప్పుడే
ప్రక్కనుబోదమన్నను యుపాయముగోచదనంగ గ్రక్కున
న్మరువపక్కి దానిగని మాధురివాక్యతి[illegible]డ నిట్లనున్.

మాయామాళవగౌళ - రూపకము.

అందకాడ బాగారుమామ యను వర్ణమెట్టు.

కిరాపులకు మేతలేదని డెందమున గుందుటల
సుందరి కాధారుడయినట్టి, యోయిందువదన కుందరదన
మందరాద్రి ధరుండుండగ॥ కం॥

2 పు నజీవరాసులెల్ల । గిట్టునిక్కోవికులు
గట్టిగ ... న విని లేదా, యో । చిట్టిపిల్ల, వట్టికల్ల
లట్టివానికి నాశలేలనా॥ ॥

3 యీపుడబాలో బాలాజి । నపుమీరొబ్బోచిట్టి
శ్రీపతి మనపాలను ..., నో ..., కపటమూపకే, యీ
యాపదలెన్నైన నకుగుసే॥ క ... లకు॥

వ. అని యిట్టుల నాడగువ్వ ... చెల్ప ... త సాతంచి భగవంతుని
గూర్చి.

హిందూస్తాని భైరవి - ఆదితాళము.

దేవరా కావరారా॥ దేవ॥

2 స్థావరజంగమాలలకు గలిసినరా సుస్వభావరారా॥ దేవ॥

3 శ్రీవరా, సనేసద్గతికి । ... వరా, విషదాంబురాసికి
నావరా, పాపాధముకకు ... । ... వరా, నగసుసేవరా, రా॥ దే॥

4 పీవర, గ్రాహాంబునరిచే । గానస, మాడించి ...
... వరా, న ... లిక ధా । ... వరా, నా ... కేవరారా॥ దేవ॥

5 యీవరా, వనిలోన బాలా । జీవరాశి నిచ్చినట్టి
శ్రీవరా, హరూపార్చితనగ । జా ... దరాజీవరారా॥ దేవ॥

వ. అని యిట్టుల.

ముఖారి - త్రిశ్రలఘువు.

పరమేశుని గువ్వలుగం ... జేము । సృపము వ్యాధునిం య
నంబనముక నా ... డేగకు ... ముమలా । దాడ । ధరునినికా
యముకకు డేగకడిచె. ... । ములు వ్యాఘుసువిడిచె । నాపద
గువ్వలుగడచె॥ తకిట, తకగణ, ..., గణత, ... గణత ॥ పర ॥

గీ. కాన దైవంబుపై భక్తి గలిగినట్టి
వారికేవిపత్తులురావు వచ్చనేని
యరసు ... యలో దొలగు సంశయంబులేక
తలపగా ... యే యుదాహరణము॥

సుదర్శనదాస రచితము.

ఆంజనేయస్తుతి

రాగము - కాంభోజి - ఆదితాళము.

1 నన్ను నింక శోధించుటధర్మమా - నాదుపూర్వకర్మమా॥ ...మా॥

2 నన్ను గమీాపదపద్మయుగళము - భక్తిబూజించియు బహుదినము
లుగను - నన్ను జెందిన వ్యసనము బాపిక్రుపతోడ - నలువుగమీాసు
దర్శనమునిచ్చికాపాడ కున్న నీకన్న నాకున్నెవరయ్యాయీాభూమి -
లోపలదిక్కు -
పన్నశరణ్య ప్రసన్నముగావిదియేమి- నేజేయుతప్పు-
లన్నికనెన్నక గ్రన్ననేలుమిసామి - భక్తవత్సల-
తన్నాదావిన్నప మున్నాలకింపు జితకామి- సహస్రకిరణ-
తపనతనయప్రియ సఖరిపుమధనా-అపరిమితసుగుణమణిగణసదనా-
దనుజవంశ - మదవిధ్వంస - దినకర - వినుతధైర్య - బహుళశౌ
ర్య - శుభకర - త్వన్నామసంకీర్తన నెడబాయ - కన్నేను జేసిన
గాని ఆంజనేయ॥ నన్నునింక॥

3 శ్రీరామచంద్రముదిత సచ్చరితా- చిత్సుఖానందసహితా- శ్రీరామ

4 స్థిరంబుగను దశరథభూపతికిని - ధరంబునుతయయి బుట్టినగుణఖని-
శ్రీరామ

5 సిద్ధసాధ్యప్రముఖ సురావళికిని - శ్రద్ధతోడనభయమొసగి భువికిని-
సేమమొప్ప విచ్చేసిసేవకుల - ప్రేమమీార బ్రోచినట్టి యినకుల -
శ్రీరామ

6 చిరుతను బనుపుమనుచు గుశికసుతుడు - నరపతి దశరథుని నడుగ
నతడు - చిరుతరముగ ననుపగను జనునపుడు - గురుతరవిపిన
ములగడచుచునుగడు - జేవమీారియెదిరించిన యాతాటక - జా
వగోలగూలదన్నిన నిష్కంటక॥ శ్రీరామ

7 చెన్నుమీరగాశికు – చరించు – జన్నమున్నతంబుసేతమంచు – నె
న్నిక్కెట్టె త్రిని నేగుదెంచు – నన్నురాంతకావళి యొక్క – సంచు – క్ష
మహానటుల గోదండమునెక్కు – బెట్టి – బాణవృష్టిగురిపించి దైత్యు
పచున్నెట్టి చెంతనున్న మునిగణములుదొగట గాథేయు – డంతర
గమున నుప్పొంగ సవనరక్షణసేయు ॥ శ్రీరామ

8 దేవసిపతాని నాయికు నిరు – రారనాకుమార నేనుమిథిలకు –
గోదిపోదమంచు దోసుకొనిచన – దారిలో రాతిరూపు కనుబడి –
తాపమంచుచు గౌతముడన్వర – శాపసుంప కోపము నిపు –
శాపదగ్ధమైయున్న యహల్యను – బ్రాపుగాబదరేణుప్రచేతను –
బడతి జేసు ధన్యని చ్చి ముని నెదబెనంగ – వడిగవచ్చి మిథిలజొచ్చి
జనకుని నవంసదమనుని విలువిరుప్రమని సభవిడగ – దనకరమున
గొని నశిరప్రలడంగ – ధరణియెల్ల గిర గిర గిర గిర గిర గిరుమన –
దిరుగగాను ఫెళ ఫెళ ఫెళ ఫెళ్ళునివిరచి – శ్రీరామ

9 మేరుశైలసమానధీర విశ్వాకార – మేదినిపుత్రికాహృదయానంద
కర – సారరహితసంసారఘోరదూర । సజ్జనౌఘ మానసాంబుజాతవి
హార – జానకి జాడను – మానుగ – చెమ్మని ఫానుకు – లేశుకు
వానర – రాజును – సరాళముగననుమతియ సేయగ – ఆరానము
ద్రికగొని శాఖామృగ – సంఘుమంతయును దక్షిణజలనిధికి – రం
గుమీర నుత్తరంబున నిలిపియట – ఘంగునంజలధిదాటి యలలం
ఘించిని – బొంగడంచి లంకాపట్టణముగట్టుజొచ్చి – సాహసమున న
ప్పట్టణంబెల్లద్రిమ్మరివై – దేవగానక నష్టటపడుచును వ్య – సనం
బుంది మదిగుందుచునొక యశోక – వనంబును ఘోరరూపులైయు
న్న – దైత్యసతులమధ్య నతులబుద్ధి రఘువరుదేవిని – వెతలుదీర
హితప్రమీరం గనుగొని వీరల జంపం – గంబ – క్వాబిది – యనివె
స – సరభసముగ నయననయుగమున నింగ – లంపుం – గుంపుల్గ్రి
మ్మగ – నురవడినసురసతులు జనకజమదిగలగ – గ్రంపుం – డం
చుం – దిట్టుచు – నిటుపరి – పరివిధములను భయమునుపరుపంగ –
గపిం – చుంభూ – పుత్రిని – గనుగొని – గసురయమున బహుముదమును

సకలక్షేమ-ములనురామ-పత్నికి - నొకటజెప్పి - ముడి
ికె-జాల్గా ప్రేమమెసగ - సీతకు మ్రొక్కి - సం[illegible]వ
- యచ్చోటువాసి వి-చక్షుణుండ[illegible]శోక వనముభం
,యాది దానవవరులనెల్ల ద్రుంచి - రాక్షసాధిపుడౌ రా
గాంచి - తక్షణంబ రామదూతనేనంచువచించి-చారు
ాలముననగ్ని - జ్వాలనంటింప - గోలాహలముగ - సక
ు నందర జిందర వందర జేసియు - బ్రకటితంబులగు సిం
క్షను విండ్లను గాల్చియు - చారుతరమణిమయా - గౌర
ల బ్రా-కారములనెల్ల భస్మీ-కారముగావించి యతి-సంబ
ము నంబుధి-దాటివె-సంగపి-పుంగవ[illegible]గని రాముప్య-స
రఘువరునిదోకొనివచ్చి - మొనసడుజుపురమపుడు వే
- జననిద్రోహి రావణునిజంపించి మహిమ - జెనగొనం
ఞగూర్చిన హనుమ ॥

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః.

శ్రీ శోమన గ్రంథాలయము,
తేలప్రోలు.

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA124B162
పుస్తకం పేరు	హరికథ సంపుటము
తారీఖు	29/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	549
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	4,4,8,16,24,80,II,IV,II,II
లేని పేజీలు	7,8,13-16,19-22,33,34
తయారు చేసినది	Rehana
పేజీలు విడదీసినది	Ruksana
స్కాన్ చేసినది	Haseema
పరీక్ష చేసినది	HASEEMA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good